# ఆధునిక తెలుగు కవిత్వంలో మానవతావాదం- విభిన్న ధోరణులు

జి. అరుణ కుమారి

పర్యవేక్షకులు :

ఆచార్య కొత్తపల్లి వీరభద్రరావు

తెలుగుశాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయమువారి
పిహెచ్.డి. పట్టానికై సమర్పించిన సిద్ధాంతవ్యాసము

1985

# పరిశోధన హామీ పత్రం

'ఆధునిక తెలుగు సాహిత్యం - మానవతావాదం విభిన్న ధోరణులు' డాక్టరేటు పట్టాకై సమర్పించిన సిద్ధాంత గ్రంథం. ఈ సిద్ధాంత గ్రంథాన్ని కాని, భాగాన్ని కాని మరేతర పట్టాల, డిప్లొమాల కోసం గాని సమర్పించ లేదు

అరుణ కుమారి. జి

తేది: 28 - 1 - 86.

జి. అరుణ కుమారి

ఆచార్య కొత్తపల్లి వీరభద్రరావు
అధ్యక్షులు, అధికార భాషా సంఘం
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

తెలుగుశాఖ
కేంద్రీయ విశ్వ విద్యాలయం
గోల్డెన్ త్రెషోల్డ్, ''స్వర్ణదేహళి''
హైదరాబాదు - 500 001

## యో గ్య తా ప త్రం

'ఆధునిక తెలుగు సాహిత్యం - మానవతావాదం విభిన్న ధోరణులు' అనే ఈ పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథం జి. అరుణ కుమారి, హైదరాబాదు విశ్వ విద్యాలయంలో పరిశోధకురాలుగా నా పర్యవేక్షణలో కృషిచేసి నేను తెలుగు శాఖలో ఉన్న కాలంలో డాక్టరేటు పట్టాకై సమర్పించినది.

తేదీ: 29-1-1986

కొత్తపల్లి వీరభద్రరావు

కొత్తపల్లి వీరభద్రరావు
పరిశోధన పర్యవేక్షకులు
ఆచార్యులు, తెలుగు శాఖ
మానవ శాస్త్ర అధ్యయన కేంద్రం
కేంద్రీయ విశ్వవిద్యాలయం
హై ద రా బా దు - 500 001

# కృ త జ్ఞ తా  ని వే ద న ం

ప్రాకృతోచే విజ్ఞానాన్ని ఆకళింపు చేసుకున్న ఆచార్య వర్యులు కొత్తపల్లి వీరభద్రరావు గారి పర్యవేక్షణలో మానవతావాదానికి పరిమితమైన పూర్వపశ్చిమ దర్శనాల తులనాత్మక అధ్యయనం ప్రాతిపదికగా 'ఆధునికాంధ్ర కవిత్వంలో, మానవతావాదం' అనే విషయాన్ని పరిశీలించడం జరిగింది. విషయ నిర్ణయంలో విషయ వివరణంలో సామగ్రి సేకరణలో అడుగడుగున అండగా పూజ్యగురుపాదులు నిలిచి ఉండకపోతే ఈ కృషి జరిగేదికాదు.

మనువు మొదలు మార్క్స్ వరకు ఉన్న వాదాలన్నింటిని విప్పి చెప్పి, మానవతావాదం కేవలం మార్క్స్ 'వేదం' మీదనే ఆధారపడి ఉందనుకోవడం న్యాయంకాదని భారతీయ వైదిక సంప్రదాయం మొదలు నేటి దాకా మన తాత్త్వికులు మానవతావాద పరికల్పనకు మూలసూత్రాలనిచ్చారని సోపపత్తికంగా నాకు నిరూపించి నాలోని దాస్యంగా ఉన్న జిజ్ఞాసను మేల్కొల్పి నా పరిశోధనా కాలంలో సత్సందేశాల్ని ఇచ్చి నన్ను నడిపించిన ఆచార్యులకు కృతజ్ఞతలు.

భారతీయ దర్శనాన్ని సంపూర్ణంగా సాక్షాత్కరింప జేసుకుని తద్దర్శనాన్ని భావి ప్రపంచానికి అందించాలని నిరంతర కృషి చేస్తున్న ఆచార్యులు జి.వి.సుబ్రహ్మణ్యం గారు, నా పరిశోధన విషయ నిర్ధారణలో ఆసక్తిని కనబరచి ప్రోత్సహించిన

పూజ్య గురువర్యులకు కృతజ్ఞతలు.

సహృదయ మూర్తులు డా. సి ఆనందా రామం, డా. రవ్వా శ్రీహరి, శ్రీ రామనర్సింహము గారలకు కృతజ్ఞతలు.

మూడు సంవత్సరాల పాటు విశ్వవిద్యాలయ విరాళాల సంఘ (యు.జి.సి) ఉపకార వేతనాన్ని కేటాయించిన ఉపాధ్యక్షులు ఆచార్య బి.ఎస్. రామకృష్ణ గారికి, తదితర అధికారులకు

నా పరిశోధన సుగమనానికి సహకరించిన మిత్రులకు -

నాలో పరిశోధనాభిలాషని అంకురింపజేసి అండగా నిలిచిన ఆచార్యులు పి. నారాయణ చరణ్ రెడ్డి, శ్రీమతి రత్నాకరణ్ లకు

ప్రత్యేకంగా శ్రీ చైతన్య కు

కృ త జ్ఞ త లు

జి. అ రు ణ కు మా రి

## వి ష య సూ చి క


I ప్ర వే శి క 1 - 21

మానవతావాదం ఒక ఉద్యమంగా పరిణమించిన కాలం - మానవతావాదం - జీవకారుణ్యవాదం - నిర్వచనం - మానవతావాదంలో సర్వ సాధరణంగా కనిపించే కొన్ని సిద్ధాంతాలు - మానవతావాదం పాశ్చాత్య దృక్పథాలు

II మానవతావాదం ముఖ్య తాత్విక సిద్ధాంతాలు 22 - 53

మానవుడే అన్నింటికి ప్రమాణం - మానవుని సుఖశాంతులు ఈ ప్రపంచంలోనే ఇమిడి ఉన్నాయి - మానవ శ్రేయస్సే అందరి అభిమతం - జీవకోటిలో అత్యుత్తమ జీవి మానవుడు - మానవ ప్రేమే మానవ ఆదర్శం - ఇతర విలువల కంటే మానవ విలువలే మిన్న - వసుధైక కుటుంబ నిర్మాణమే మానవ వాంఛితం - సాంప్రదాయిక మత సిద్ధాంతాలకు అతి ప్రాకృతిక దృక్పథాలకు విరుద్ధమయినది - మానవతా వాదం పరిణామ సూత్రంగా అన్ని అవరోధాల్ని అధిగమిస్తుంది - మానవ పరిపూర్ణత, సమైక్యతలు మానవత్వ సిద్ధికి దోహదాలు.

III మానవతావాదం - పాశ్చాత్య తాత్విక దృక్పథాలు 54 - 106

అతీత మానవతావాదం - సృజనాత్మక మానవతావాదం -
విశ్వజనీన మానవతావాదం - శాస్త్రీయ మానవతావాదం
- సమగ్ర మానవతావాదం - క్రైస్తవ మానవతావాదం -
ఆధ్యాత్మిక మానవతావాదం - నైతిక మానవతావాదం -
పునరుజ్జీవన మానవతావాదం - మౌలిక మానవతావాదం

IV మానవతావాదం - సంప్రదాయ ప్రస్థానం 107 - 129

వేదాలు - ఇతిహాసాలు - పురాణాలు - ఆధ్యాత్మిక సాధన
మానవసేవ మార్గమని విశ్వసించాయి - విశ్వమానవతావాదం
ప్రాపంచిక మానవతావాదం - ధర్మ మానవతా వాదం - సుశిక్షిత
మానవతావాదం - నైతిక శీల సంపదకి, మానవజాతి వికాసానికి
తోడ్పడ్డాయి - భగవద్గీత - మహాభారతం - రామాయణం -
షడ్దర్శనాలు - భారతీయ తత్త్వ శాస్త్రం బౌద్ధ దర్శనం -
సాంఖ్య దర్శనం - కాళిదాసు - శ్రీహర్షుడు - కావ్యాలు

| | | |
|---|---|---|
| V | ప్రాచీనాంధ్ర సాహిత్యంలో మానవతావాదం | 130 - 140 |
| | నన్నయ - తిక్కన - ఎఱ్ఱన - శ్రీనాథుల కావ్యాలలో మానవతా దృక్పథం ఽ సూచనా ప్రాయంగా ఽ భక్తి కవులు - వేమన | |
| VI | ఆధునిక తెలుగు కవిత్వంలో మానవతావాదం - విభిన్న ధోరణులు | |
| | భావ కవులు | 141 - 243 |
| | తెలంగాణ పోరాట కవులు | 244 - 250 |
| | అభ్యుదయ కవులు | 251 - 326 |
| | దిగంబర కవులు | 327 - 333 |
| | స్వగంబర కవులు | 333 - 334 |
| | తిరుగబడు కవులు | 334 - 336 |
| | విప్లవ కవులు | 336 - 339 |
| | చేతనావర్త కవులు | 340 - 345 |
| | అనుభూతి కవులు | 346 - 365 |
| | ఉ ప సం హా రం | 366 - 378 |
| | విజ్ఞాన శాస్త్ర సాహిత్యాల సమన్వయం | |
| | భవిష్యత్ కవిత్వం - భవిష్యత్ ప్రయోగాలు | |
| | పారిభాషిక పద కోశం | 379 - 383 |
| | ఉపయుక్త గ్రంథసూచి | 384 - 401 |

ప్రపంచ సాహిత్యంలో మానవతా దృక్పథం ప్రత్యక్షంగానో పరోక్షంగానో కనిపిస్తుంది. మానవత అనే తాత్త్వికాంశం లేని సృజనాత్మక సాహిత్యం చాలా అరుదుగా ఉంటుంది. తత్త్వశాస్త్రంలో మానవతా వాదాన్ని విశిష్టమైన తత్త్వంగా పరిగణించారు. కాబట్టి అది తత్త్వశాస్త్రంతో సరితూగగల ఉత్తమాదర్శం. భాషా సాహిత్యాలలో ముఖ్యంగా ఆధునిక యుగంలో మానవతావాదం విభిన్న దృక్పథాలతో, వివిధ ధోరణులతో ప్రతిబింబిస్తుంది. ఆధునిక తెలుగు సాహిత్యం కూడా ఇతర భాషా సాహిత్య ప్రక్రియల్లాగే మానవతాభావాన్ని స్ఫురింపజేస్తుంది.

మౌలికంగా మానవుడే అన్నిటికి ప్రమాణమనే మానవతావాదం యూరప్ పునరుజ్జీవనకాలంలో మొట్టమొదటి సారిగా వెలుగులోనికి వచ్చిందని కొంత కాలానికి అది ఒక ఉద్యమంగా పరిణమించిందని భావించవచ్చు. మధ్య యుగంలో మానవునికి అంతగా ప్రాముఖ్యమివ్వక మతపరమయిన అధికారాలకే విలువిచ్చారు. కాని మధ్యయుగానికి ఆధునిక యుగానికి మధ్యనున్న పునరుజ్జీవన కాలంలో మానవ విలువలకి ప్రాముఖ్యమిచ్చి మానవతా వికాసానికి పాటుపడ్డారు. ఈ ఉద్యమ ప్రభావం ఆధునిక ధోరణులన్నిటిలోనూ వ్యక్తమవుతుంది. ఈ మానవతా దృక్పథం మానవుని పయినా, వెలుగులోనికి రాని ప్రాచీన గ్రీకు రోమనుల సంస్కృతి పయినా కేంద్రీకరింపబడిఉంది. ముద్రణాయంత్ర ఉత్పాదనతో మానవతావాదం మరింత విజృంభించి నలుమూలలా వ్యాపించింది. ముఖ్యంగా ఇటువంటి తాత్త్విక దృక్పథం గ్రీకు, లాటిన్ సాహిత్యాలవల్ల ప్రభావితమయ్యిందని చెప్పవచ్చు. ఇటలీలో పటార్క్ (PATRIARCH) వంటి గొప్ప

తాత్త్వికుల నాయకత్వంలో మానవతావాదం ఒక క్రమబద్ధమయిన తత్త్వ శాస్త్రంగా పరిణమించి ఇటలీ నుండి ఉత్తర యూరప్‌కి వ్యాపించింది. ఇదే కాలంలో ఎరాస్మస్ (ERASMUS C 1466 - 1536 ) అనే డచ్చి మానవతావాది ఈ ఉద్యమాన్ని శక్తివంతమయిన ఉద్యమంగా రూపొందించారు. ఇంగ్లండులో మానవతావాద వ్యాప్తికి మూలపురుషుడు సర్ థామస్ మూర్ ( SIR THOMAS MORE 1478 - 1535 ) బ్రిటిష రచయిత అయిన ఛాసర్ కూడా ( CHAUCER 1340 - 1400) తమ రచనల మూలంగా మానవతావాద సిద్ధాంతాలను రూపొందించారు. చరిత్రాత్మకంగా మానవతావాద ఉద్యమం పదిహేనవ శతాబ్దం తరువాత క్రమంగా క్షీణించసాగింది. యూరప్‌లోనూ, ఇతర జాతీయ రాష్ట్రాలలోనూ మానవతావాదం ఒక ఉద్యమమనే భావం క్రమంగా క్షీణించనారంభించింది [1]. దీనికి ముఖ్య కారణం ఆనాటి మతకలహాలే.

మొట్టమొదటి సారిగా ఆక్స్‌ఫర్డ్‌కి ( OXFORD ) చెందిన ఎఫ్.సి.యస్. షిల్లర్ ( F.C.S. SCHILLER 1750 - 1805 ) మానవతావాదం (Humanism ) అనే పదాన్ని సమకూర్చారు. షిల్లర్ ప్రతిపాదించిన వ్యావహారిక వాద ( Pragmatism ) రూపాంతరమే మానవతావాదంగా భావింపబడింది. మానవుడే అన్నిటికి ప్రమాణమనే

------------

1. Ed. Jess Stein, The Basic Everyday Encyclopedia, Random House, New York, 1954, p. 255.

# ప్రవేశిక

(Homomensura) ప్రసిద్ధోక్తిని అలంబనగా చేసుకొని దీన్ని మానవతావాదంగా పేర్కొన్నారు. మానవుడే కేంద్రమనే మానవతావాదం మానవుని లక్ష్యాలను నెరవేర్చాలని ఆశిస్తుంది. మానవతావాదం వ్యావహారిక వాద రూపంలో కేవలవాదాన్ని (Absolutism) అనుభవపూర్వవాదాన్ని (Apriorism) తిరస్కరిస్తుంది. అనాటి మానవతావాదంలో కొన్ని ముఖ్యలోపాల్ని వేలెత్తి చూపారు. సమకాలీన కాలంలోని కొందరు రచయితలు మానవతావాదం కార్యనిర్వహణకి, ఇచ్ఛాశక్తికి ప్రాముఖ్యమిస్తుందని విశ్వసించారు. ఇది మనోవిజ్ఞాన దృష్ట్యా శక్తివంత మయినది కాని ఆధ్యాత్మిక దృష్ట్యా బలహీనమయినది. మతాన్ని నిరసించి ఉన్నత మానవతను బోధించిన ఫ్రెంచి దార్శనికుడు అగస్ట్ కోమ్టే (AUGUSTE COMTE 1798-1857)తోటి మానవుడిని సేవించాలని ప్రబోధించే మానవసేవా ధర్మాన్ని (Religion of Humanity) వీరు ఉద్బోధించారు. కొన్ని సందర్భాలలో ఈ తాత్విక సిద్ధాంతాన్నే అనుకూలతావాదం (POsitivism) గా పేర్కొన్నారు.[1]

మానవతావాదమంటే మానవునికి సంబంధించిన తత్వశాస్త్రమని, మానవుడినే కేంద్రంగా భావించే ఉత్తమాదర్శమని చెప్పవచ్చు. మానవ విలువలు, లక్ష్యాలు, ఆదర్శాలు - వీటి మూలంగా మానవతావాదం సర్వ ప్రపంచాన్ని వీక్షిస్తుంది. దీనినే విశ్వసమైక్యత అనికూడా చెప్పవచ్చు.

---

1. Maurice A. Canney, An Encyclopedia of Religions, George Routledge and sons Limited, London, 1921, p. 183.

మరికొందరు సాహితీ సంపన్నులు మానవతావాదాన్ని సమగ్రమయిన పరిపూర్ణతగా వాఖ్యానించారు. సార్వత్రిక, సార్వజనీన మానవతా వాదం తత్వశాస్త్ర, సాహిత్య ప్రక్రియల్లో వివిధాంశాలుగా వర్ణీకరింప బడింది. మానవ సంక్షేమాన్ని కోరే మానవతాంశాన్ని జీవకారుణ్యవాద మని (Humanitarianism) ఈ జీవకారుణ్యవాదం విశ్వవాదానికి (Universalism) సమాన మయినదని కొందరి అభిప్రాయం. పాశ్చాత్య తత్వశాస్త్రంలో అత్యధిక సంఖ్యాకుల అత్యధిక సంతోషమే జనకార్యైకావధి అనే సిద్ధాంతాన్ని సామాన్యంగా ఉపయోగితావాదమని (Utilitarianism) పేర్కొన్నారు. భారతీయ ధర్మంలోని ఆత్మనిర్వాణంతో బాటు పరులకు కూడా నిర్వాణమార్గాన్ని చూపించాలనే ఉద్దేశమున్న మహాయాన బౌద్ధమతం కూడా ఈ భావాన్నే బోధిస్తుంది. ఈ కారణం వల్లనే బౌద్ధధర్మ ప్రతిపాదకుడయిన బుద్ధుడు మహాకారుణి కుడని, బోధిసత్వుడని పేరు పొందాడు. పిటిరిమ్ ఎ. సోరోకిన్ (PITIRIM A SOROKIN) మానవతావాదాన్ని నిస్వార్థతత్వమని సృజనాత్మక పరహితత్వమని వ్యాఖ్యానించారు. ఆధునిక యుగంలో సర్ జూలియస్ హక్స్లే (SIR JULIAN HUXLEY 1887 - 1975) విశ్వజనీనతను, మానవతాతీత గుణాలను వివరించేందుకు అతీత

మానవతావాదమనే ( Trans - Humanism )
పదాన్ని సృష్టించారు. టిల్ హార్డేన్(TEIL HARDE CHARDIN)'Phenomenon of ma
అనే గ్రంథంలో ప్రతిపాదించిన 'హొమినైసేషన్' (Hominisation)
సిద్ధాంతంలో మానవతావాదాన్ని ఒక కొత్త మలుపుకు మళ్ళించారు.

అతి సామాన్యంగా కనిపించే మానవతావాదాన్ని సాహిత్య పరంగా నిర్వచించడం ప్రయాసతో కూడిన కార్యమయినప్పటికిని విద్యాత్మక సాధన పరిశోధనలకు మానవతావాదాన్ని ఈ విధంగా నిర్వచింపవచ్చు: మానవుని ప్రాథమిక సమస్యలతో వ్యవహరించు తత్వమే మానవతావాదం. మానవ సంక్షేమాన్ని కోరే వాడినే మానవుడిగా గుర్తిస్తాం. ఏ వ్యక్తి మానవ శ్రేయస్సుని ఆశిస్తాడో, ఏవ్యక్తి ఈ భూమిపయినే మానవుని సంక్షేమాన్ని అపేక్షిస్తాడో, ఏ వ్యక్తి ప్రస్తుత మానవుని అభ్యుదయానికి ప్రత్యక్ష

---

మానవతావాదం ప్రతి విద్యారంగంలోనూ విభిన్న రూపాలను సంతరించుకుందని చెప్పవచ్చు. ఉదాహరణకు మానవతావాదం విజ్ఞాన శాస్త్ర రంగంలో శాస్త్రీయ మానవతావాద రూపంలోనూ, సాహిత్య క్షేత్రంలో జీవకారుణ్యవాద రూపంలోనూ, సాంఘిక శాస్త్రంలో అనుకూలతావాదం, ఉపయోగితావాదం, వ్యావహారిక వాదం అనే రూపాల్లోనూ ప్రతిఫలిస్తోంది.

సంబంధాన్ని కలిగియుంటాడో-అతడే నిజమయిన మానవతావాది అతడే నిజమయిన మానవతావాది అని నిర్ణయించవచ్చు. ప్రపంచ వ్యాప్తమయిన మానవతావాదంలో తాత్త్విక స్థాయి ఉంది. మానవత్వమున్న మానవుడిలో సంకుచితత్వం ఉండదు. అనేక రచయితలు, తాత్త్వికులు ప్రస్తుతకాలాన్ని మానవతాయుగంగా పరిగణిస్తున్నారు. ఆధునిక యుగంలో అన్ని ఆచారాలను, నమ్మకాలను, విలువలను పునర్వ్యాఖ్యానించి పునర్నిర్మించాలని ప్రయత్నిస్తున్నారు. సహజ సిద్ధమయిన ధార్మిక విశ్వాసాలకు తావులేదు. ఈ ప్రపంచంలోనే వ్యక్తిగత పరిష్కారాలను ఆశిస్తుంది మానవతావాదం. దీనివల్ల మానవుడు జీవన్ముక్తుడవుతాడు// ఆధునిక సాహిత్యం అందులోనూ ముఖ్యంగా ఆధునిక కవిత్వం ప్రసిద్ధమానవతావాద ధోరణులవల్ల ప్రభావితమయ్యిందని చెప్పవచ్చు.// అన్ని సాహిత్యాలలో ఈ ధోరణులు వ్యక్తమగుట సర్వ సాధారణం. ఈ ప్రస్తుత పరిశోధన కేవలం ఆధునిక తెలుగు కవిత్వంలో మానవతా వాదానికి సంబంధించినది. ఈ పరిశోధనలో ఆధునిక తెలుగు కవుల రచనలపరిశీలించాల్సిన అవసరం ఎంతయినా ఉంది. గురుజాడ అప్పారావు మొదలుకొని సమకాలీన తెలుగు కవుల రచనల్ని పరిశీలించి ఈ ప్రణాళికను అనుశీలించుటే ఈ పరిశోధన ప్రధాన లక్ష్యం. మానవతావాదం దాని విభిన్న ధోరణుల ప్రభావం ఆధునిక తెలుగు కవులపై ఎంతవరకున్నది అనే అంశం పరిశీలించదగినది. ఈ సందర్భంలో ఆధునిక తెలుగు కవిత్వంలో మానవతావాద ధోరణులను జీవకారుణ్యాదర్శాలను వర్గీకరించే ప్రయత్నం కొంతవరకు కొనసాగింది.

మానవతాభావాన్ని తాత్త్విక దృక్పథంతో, నిశిత దృష్టితో పరిశీలించట సులభ సాధ్యం కానప్పటికీ సాహిత్య దృక్పథంతో పరిశీలించినట్లయితే మానవతావాద సిద్ధాంతాల్ని కొన్నింటిని పేర్కొనవచ్చు. మానవ సంక్షేమాన్ని,

మానవ ప్రగతిని, మానవ వ్యవస్థని, మానవుడు మానవుని గురించి శుభకామనతో చేసే ఆలోచనా సరళిని మానవతా వాదంగా పరిగణింపవచ్చు. ఆధునిక తెలుగు కవిత్వంలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఈ కింది సిద్ధాంతాలననుసరించి కేంద్రీకృతమయిన మానవతా భావాల్ని మనం సర్వ సాధారణంగా గమనించవచ్చు.

1 మానవుడే అన్నింటికి ప్రమాణం

2 మానవుని సుఖశాంతులు ఈ ప్రపంచంలోనే ఇమిడి ఉన్నాయి.

3 మానవ శ్రేయస్సే అందరి అభిమతం

4 జీవకోటిలో అత్యుత్తమ జీవి మానవుడు

5 మానవ ప్రేమే మానవ ఆదర్శం

6 ఇతర విలువలకంటే మానవ విలువలే మిన్న

7 వసుధైక కుటుంబ నిర్మాణమే మానవ వాంఛితం

8 మానవతా వాదం సాంప్రదాయిక మత సిద్ధాంతాలకు అతి ప్రాకృతిక దృగ్విషయాలకు విరుద్ధమయినది.

9 మానవతావాదం పరిణామ సూత్రంగా అన్ని అవరోధాల్ని అధిగమిస్తుంది

10 మానవ పరిపూర్ణత, సమైక్యతలు మానవత్వసిద్ధికి దోహదాలు

---

°మానవతావాద సిద్ధాంతాలివి అని ఇదమిత్థంగా చెప్పలేం. అవి కాలగమనంతో

సర్వోన్నతమయిన మానవతావాదం ఆధునిక ఆలోచనా ప్రక్రియల్ని శాసిస్తుంది. ఆధునిక కవులు మానవతా దృక్పథంలో విభిన్న ప్రయోగాల్ని కొనసాగించి సమకాలీన యుగంలో మానవునికి చెప్పుకోదగినంత ఉన్నత స్థానాన్ని కల్పించారు. ప్రాక్పశ్చిమ దేశాల్లో మానవతావాదం ప్రసిద్ధ మయినది. సాహితీ సంపన్నులు, తాత్త్వికులు సాంప్రదాయిక యుగం నుండి ఆధునిక యుగం వరకు మానవతావాదాన్ని ఒక ప్రధానమయిన ధోరణిగా భావించారు. పదహారవ శతాబ్దం తరువాత పశ్చిమ దేశంలో బ్రిటిష్ దార్శనికుడయిన ఫ్రాన్సిస్ బేకన్ ( FRANCIS BACON 1561-1626) తమ రాజకీయ తత్త్వశాస్త్రంలో మానవతావాదాన్ని మానవ విజ్ఞాన శాస్త్రంగా వ్యాఖ్యానించారు. మానవునికి సంబంధించిన విజ్ఞానం స్వాభావికంగా మానసికములని, భౌతికములని వీరి అభిప్రాయం. పశ్చిమ దేశంలో ఇదే తాత్త్విక మానవ శాస్త్రానికి (Philosophical Anthropology) పునాదిరాయి. సాంప్రదాయిక మానవతావాదానికంటె భిన్నమయిన-బేకన్-మానవతావాదాన్ని శాస్త్రీయ మానవతావాదంగా పరిగణించారు.

---

పాటు సమాజాన్ని ఆధారంగా చేసుకొని పలు శాఖలుగా విస్తరిస్తాయి దేశాన్ని బట్టి, సాంఘిక రాజకీయ ఆర్థిక వ్యవస్థలను బట్టి ఈ సిద్ధాంతాలు రూపు దిద్దుకుంటాయని చెప్పవచ్చు.

ఇరవయ్యో శతాబ్దంలో అమెరికాదేశ తాత్త్వికుడు జాన్ డ్యూయీ (JOHN DEWEY 1859 - 1952 ) ఈ భావాన్నే పునరాఖ్యానించారు.

గ్రీకు దర్శనంలో జ్ఞానానికి సంబంధించిన సమస్యలని మానవతావాద ధోరణిగా భావించారు. పునర్వికాస గమనంలో ప్రాచీన గ్రీకు తత్త్వశాస్త్రజ్ఞులు మానవుడినే కేంద్రంగా భావించే తత్త్వశాస్త్రాన్ని గౌరవించారు. సృష్టి పరిణామానికి, మానవోత్పత్తి, పరిణామానికి సంబంధించిన విషయాలకంటె మానవుడి జ్ఞానానికి, గుణానికి సంబంధించిన సమస్యలకే ఎక్కువ ప్రాముఖ్య మిచ్చారు. క్రీ. పూ. ఐదవ శతాబ్దంలో సోఫిస్టుల ఉద్యమంలో ప్రోటాగోరస్ (PROTOGORAS), గార్జియస్ (GORGIAS) బోధనలతో పాటు మానవ తత్త్వశాస్త్రానికి సంబంధించిన విషయాలను కూడా ప్రబోధించారు. సోక్రటీసు (SOCRATES C 471 - 399 B.C.) బోధనలలో మానవతకు, నీతికి సంబంధించిన ఆలోచనా ప్రక్రియలనేకం పాశ్చాత్య దేశంలో 15 వ శతాబ్దాన్ని పునరుద్ధరణ కాలంగా, పునరుజ్జీవన యుగంగా విశ్వసించారు. ఇటలీ, రోము దేశాలు సాహిత్యంలో నవ్యమార్గం వైపు మొగ్గు చూపించాయి. క్రైస్తవ మత ధర్మ శాస్త్రం మానవుడు సాధించే కార్యాలపయి ఆసక్తిని ప్రకటించింది. జర్మనీ దేశంలో పడమటి భాగంలో హెర్డర్ (HERDER 1744 - 1803 ) మానవతావాదానికి చెందిన జీవకారుణ్యవాదాన్ని ప్రవేశ పెట్టారు. హెర్డర్ జీవకారుణ్య వాదాన్ని గురించి విశ్వజాతీయ దృష్టి గురించి తమ రచనల్లో అభివ్యక్తీకరించారు. ఫిచే (FICHTE 1762 - 1814 ) భావ స్రవంతి మానవతా సంభరితమయినది. వీరి ప్రబోధాలు దేశభక్తిని, దేశాభిమానాన్ని, మానవత్వాన్ని స్థూలంగా వ్యక్తపరుస్తాయి. దీనినే నవ్యభావవాదంగా

నమ్మకాలనిక వాదంగా పరిగణించారు. దార్శకుడయిన జీనో (ZENO) (C336 - C264 BC) లాగే స్టాయిక్ ( STOIC )అనే తాత్వికుడు కూడా పడమటి దేశంలో మానవతావాదాన్ని ప్రవచించారు. వీరు మూఢ విశ్వాసాలను, మానవునికి సంబంధించిన ప్రాథమిక అంశాలను వ్యతిరేకించారు. తరువాత కాలంలో కోమ్టే వివేచన, విజ్ఞానాని కంటె ఆచరణకు,భావాలకు ఎక్కువ ప్రాముఖ్యమిచ్చి మానవతావాదాన్ని శక్తివంత మయిన మతంగా మలచి అందరికీ ఆమోదయోగ్యంగా తీర్చిదిద్దారు. పశ్చిమ దేశమందంతటా మానవతా తత్వశాస్త్రం సాహిత్యాల్ని ఇతర విజ్ఞాన ప్రక్రియల్ని ప్రభావితం చేసింది.

భారతదేశంలో తత్వశాస్త్రపు పుట్టుకే మానవతావాదానికి ప్రారంభదశ. వేదో పనిషత్తులలో మానవతాభావంఅణువణువునా నిక్షిప్తమయి ఉంది. ఈ సాహిత్యంలో దేవుని పరమయిన చర్చను మానవ పరమయిన చర్చగా భావించవచ్చు సంస్కృత సాహిత్యంలో కాళిదాసు, భవభూతి వంటి మహాకవులు మానవతాభావ ప్రాముఖ్యాన్ని వివరించారు. ప్రేమ, జాలి, కరుణ, దయ మొదలయిన భావాల్ని రసస్థాయిలో నిలిపారు. సంప్రదాయ కవుల దృష్టిలో ఐహిక ప్రేమే దివ్య ప్రేమకి సోపానం అని భావించారు. మానవతా వాదానుసారం మానవుడు సహజసిద్ధంగా ఉత్తముడే కాని అతడు బాహ్య పరిస్థితులకి కట్టుబడి ఉండాల్సి వస్తుంది. ఈ పరిస్థితులు మానవునిలో మార్పుల్ని కల్పిస్తాయి. ఈ సత్యాన్ని మానవుడు గుర్తించగలిగితే అతనిలోని మంచితనం దానంతటదే బాహ్య పరిస్థితుల పయి అధిక్యాన్ని గడించి, ప్రాబల్యాన్ని పొంది, పగతిని సాధిస్తుంది. సంప్రదాయ మతం మానవ విలువల కంటే మతానికే

ఎక్కువ ప్రాముఖ్యాన్నిస్తుంది. దేవుని అను గ్రహం లేనిదే గడ్డిపోచయినా కదలదని సంప్రదాయవాదుల అంధ విశ్వాసం. వీరి మతం దుష్టచర్యల్ని నీచ భావాల్ని విశేషంగా వ్యక్తపరుస్తుంది. దీనికి వ్యతిరేకంగా ఆధునిక మానవతావాదం మానవుని అంతరంగిక శక్తి, సామర్థ్యాలపయి ఆధారపడి ఉంటుంది. సహజ సిద్ధంగా మానవుడు సాత్వికుడు. మానవుడు తన సంకల్పసిద్ధితో ప్రపంచంలోని మంచితనాన్ని పెంపొందింప జేయగలడు. యూరపులో 3వ శతాబ్ది నుండి 15 వ శతాబ్ది వరకు మతానికే అధిక ప్రాముఖ్యమిచ్చారు. దీనికి వ్యతిరేకంగా మానవతావాదులు మతపరమయిన మూఢ విశ్వాసాల ప్రాబల్యానికి చింతించారు. జీవిత లక్ష్యాలకు, ప్రయోజనాలకు మానవుడే మూల కారకుడు. మానవుని సమస్యలని మానవుడు తీర్చ గలిగిననాడే అతడు ప్రగతిని సాధించి జీవితంలో తాను పొందాలనుకున్న అమితానందాన్నీ సంతృప్తినీ అవలీలగా పొందగలుగుతాడు. యూరప్ లో మానవతావాదం 15వ శతాబ్దము తరువాత స్వయం ప్రతిపత్తిగల సిద్ధాంతంగా రూపొందింది.*

మానవతావాదం సాంప్రదాయిక ప్రాకృతిక వాదానికి, కేవల వాదానికి విభిన్న మయినది. మానవతావాదం విషయ పరిజ్ఞానంమూలంగా పొందే అనుభవాలకు, శక్తి, సామర్థ్యాలకు, లక్ష్యాలకు ప్రాముఖ్యమిస్తుంది. ఈ సందర్భంలో సాంకేతిక విజ్ఞాన శాస్త్రధోరణులు మానవతావాదాన్ని మరింత ప్రోత్సహిస్తున్నాయి. పునరుజ్జీవన కాలంలో మానవతావాదం, పయిన పేర్కొన్న ధోరణులకు సంబంధించిన భావ ప్రకటనేఅని చెప్పవచ్చు. అర్వాచీన

---

* మానవ హక్కుల ప్రకటన, ఫ్రెంచి విప్లవం ఈ రెండు మానవతావాదాన్ని మానవ సంక్షేమాన్ని సూచించే చక్కటి నిదర్శనాలు.

కాలంలోని తాత్విక సిద్ధాంతాల సముదాయం కాదు. దీన్ని ఆలోచనా ప్రక్రియగా, అఖండ విశ్వాసోద్యమంగా, సునిశ్చిత ప్రగతిగా భావించవచ్చు. మానవతావాదం అతి భౌతిక వాదానికి విరుద్ధమయిన ఉద్యమంగా పరిగణింప బడింది. ఇది మానవ స్వభావాదులను సదూర లక్ష్యాలను విశ్వసిస్తుంది. త్వరితగతి ఫలితాల వల్ల సత్యాన్ని నిర్ణయించవచ్చు. ఆధునిక మానవతా వాదంలో మానవునికి సంబంధించిన నిరపేక్ష విలువలపయి విశ్వాసముంచి అదే సమయంలో అత్యవసరాలను, సాపేక్ష ప్రయోజనాలను ఆశించవచ్చు. కనినే సమకాలీన యుగంలో సమగ్ర మానవతావాదంగా పేర్కొన్నారు.

పాశ్చాత్య దేశంలో సెయింట్ థామస్ ఎక్వినాస్ (St. THOMAS AQUINAS )(1225) జేక్స మారిటేలు (JACQUES MARTAIN ) మానవతాభివృద్ధికి పితామహులు. శ్రీ అరవిందులు సమగ్ర మానవతా వాదానికి ఒక రూపాన్ని తీర్చిదిద్దేనంత వరకు ఈ దృక్పథం షెపు ఎవరూ దృష్టిని మరల్చలేదు. మానవుడే అన్నిటికి మూలమనే నూతన మానవతా వాదానికన్నా ఈ సమగ్ర మానవతావాదం భిన్నమయినది. మానవతావాదాన్ని గురించి పలువురు పలు రకాలుగా పేర్కొన్నారు. ఉదాహరణకు ఇటలీలో 14వ శతాబ్దంలో ప్రారంభమయిన పునరుజ్జీవనకాల మానవతా వాదం మధ్య యుగంలోని క్రైస్తవ మత ప్రాబల్యంపయి జరిపిన తిరుగుబాటు ధోరణియే. లియోనార్డో డావిన్సి (LEONARDO DAVINCE) (1452-1519) మైకేల్ ఏన్జిలో (MICHEL ANGELO)(1475-1564) పునరుజ్జీవన కాలంలోని మానవతావాదులు. పునరుజ్జీవన కాలంలో మానవతావాదం అనేక విలక్షణ గుణాలతో విలసిల్లింది.* మతాత్మక జ్ఞానం లేకపోవుట,

---

*కొందరు కళాకారులు, రచయితలు, వాగ్గేయకారులు తమ కళానైపుణ్యం మూలంగా మానవతావాదానికి ప్రతినిధులుగా నిలిచారు. వేరు కళాత్మక ప్రక్రియల మూలంగా సృజనాత్మక శక్తిని, మానవతా స్ఫూర్తిని చాటి చెప్పారు. ఆ కాలం నాటి సమాజానికి, భావి తరాల వారికి ఆదర్శంగా నిలిచారు.

జ్ఞానపునరుద్ధరణ, ప్రాపంచిక ప్రగతికోసం సాధన, వ్యక్తిగత చైతన్యం, నిత్య జీవితంలో పరిపూర్ణ జీవనానికి పరిణత చెందని శాస్త్ర విజ్ఞానాన్ని వినియోగించడం మొదలయిన నిర్దిష్ట లక్షణాలతో పునరుజ్జీవన మానవతావాదం భావిస్తోంది. ఇవే కాకుండా మరెన్నో రూపాలతో కూడియున్న మానవతావాదాన్ని షిల్లర్ సిద్ధాంతీకరించిన ఆత్మాశ్రయ మానవతావాదానికి కార్లిస్ లమెస్ట్ ప్రతిపాదించిన ప్రాకృతిక మానవతావాదానికి రూప సామ్యమున్నప్పటికిని ఈ రెండింటికి తేడా లేక పోలేదు. ఈ మానవతావాదులు అతి ప్రాకృతిక నమ్మకాలను, మతాత్మక ప్రమాణాల్ని నిరాకరించారు. వీరినే మార్క్సిస్టు మానవతావాదులని పేర్కొన్నారు. వీరు ఈ ప్రపంచంలోనే అప్పటికప్పుడే సమస్యల పరిష్కార మార్గాన్ని, మానవాళి సంక్షేమాన్ని ఆశిస్తారు. వీరు మానవ శ్రేయస్సు కోసం సాంకేతిక శాస్త్ర విజ్ఞానాలపయి ఎక్కువగా ఆధారపడిఉన్నారు.

మానవతావాదమనే మౌలిక తత్వం బుద్ధి చైతన్యమే ఈ సృష్టికి పునాది అనే భావాన్ని నిరసిస్తుంది. పదార్థ మొక్కటే యథార్థమని వాటి చలనాత్మక రీతులే వాస్తవములని మానవతావాదుల అభిప్రాయం. తత్వశాస్త్రంలో ఈ భావాని వస్త్వాశ్రయభావమని అంటారు. ఈ వస్త్వాశ్రయ సత్యం వ్యక్తిగతంగా సార్వత్రిక వివేచనా రూపం నుండి సంభవిస్తుంది. మానవ జీవితానికి సంబంధించిన చెడు తప్ప ఇతర దోషాలేవీ లేవని మానవతావాదుల దృఢవిశ్వాసం. చెడు పనుల కు స్వతంత్రమయిన అస్తిత్వంలేదు. ఈ విధమయినటువంటి విశ్వాసాలతో మానవతావాదం మానవ జీవితంలో ఒక కొత్త ఆశాపూరిత జీవిత దృక్పథాన్ని నెలకొల్పుతుంది.

శ్రీ అరవిందులు సమగ్ర మానవతావాదంలో మానవతను ఉన్నత దైవాంశంగా భావించలేదు. దైవాంశమన్నది మానవత కంటె సర్వోన్నత మయినది. మానవత్వంలో మానవత మూలంగా మనం దేవుని దర్శించి సేవించాలి. శ్రీ అరవిందుల మానవతా దృక్పథంలో దేవునికి - మానవులకు

పరిమితాపరిమితములకు, అంశాంశులకు, ఏకత్వ బహుత్వములకు మధ్యగల సంబంధాన్ని అవినాభావ సంబంధంగా పేర్కొన్నారు. అందువలన ఇక్కడ ద్వైతభావానికి చోటులేదు. దయ, సహనం, త్యాగం, ప్రేమ, సహాయ స్వభావం, స్నేహ భావం, సౌభ్రాతృం, ఐకమత్యం, వ్యక్తిగత పరిపూర్ణత సామూహిక పరిపూర్ణతలనేవి విశిష్ట లక్షణాలు.[1] శ్రీ అరవిందుల సమగ్ర తత్వశాస్త్రంలో మానవతావాదం విస్తృతార్థ భావ స్వరూపం గలది. మానవుడు మానవుడిని సేవించటం, మానవుని సంక్షేమాన్ని ఆశించటం, మానవునికి మంచి జరగాలని వాంఛించుట - ఈ విధమయిన అంతులేని భావ వాహిక మానవుని ఆత్మస్థితిని, చైతన్య స్థితిని ప్రగతి పథంవయిపు నడిపిస్తుంది. అప్పుడే అది యదార్థ మయిన మానవ సేవగా పరిగణింపబడుతుంది. దివ్యావరోహణ మూలంగా మానవుడు మానవసేవా ప్రక్రియని చేపట్టినప్పుడు మానవక్రమ పరిణామ వికాసం కొనసాగుతుంది. శ్రీ అరవిందుల అభిప్రాయంలో భౌతిక దృష్టితో కూడిన మానవ ప్రేమకు అంత ప్రత్యేక స్థానం లేదు. ఆత్మ చైతన్యంలో మానవుడు చూపించే ప్రేమే మానవ పరిణామానికి దారి తీస్తుంది. దీనికే స్వచ్ఛంద మానవతావాదం అని చెప్పవచ్చు. ఆధునిక కాలంలో మానవతా వాదానికి శ్రీ అరవిందుల నవ్యోపగమనం. మానవజన్మ దివ్యమయినది. మానవత అనేది పరిమితా పరిమితముల కలయిక వంటిది. భౌతిక జన్మ అనేది కేవలం జననమరణాలు మాత్రమే కానేరదు. ఇది అతీత మానసిక అభివ్యంజనాత్మక జీవిత సందేశం.[2] దివ్యత్వమే మానవులందరి ముఖ్యోద్దేశం.

---

1. Sri Aurobindo, The Supramental Manifestation, Birth Centenary Volume - 16, Sri Aurobindo Ashram, Pondicherry, 1971, Page : 248

2. Sri Aurobindo, The Supramental Manifestation, Birth Centenary Volume-16, Sri Aurboindo Ashram, Pondicherry 1971, Page-241

ఇది వ్యక్తిలో అంతర్వర్తితమయితే సమష్టిని ప్రభావితం చేయగలదు. ప్రతి మానవునిలో అంతర్నిహితమయిన అవ్యక్త గుణం నిబిడమయి ఉంది. దీని ఆధారంగా మానవుడు కేవలం అపరిమితమయిన కార్యశక్తిని కలిగి ఉన్నాడు. మానవుడు కేవలం ప్రజ్ఞా విశేషాలు గల మానవ జాతిగా కాక దివ్య చైతన్యానికి పీఠంగా, అపరిమిత శక్తిమంతునిగా భాసిస్తాడని పాశ్చాత్య విద్యావేత్తల అభిప్రాయం. ఈ భావనే శ్రీ అరవిందుల మానవతా భావాభివృద్ధికి మూలహేతువు. మానవునికి మానవుడే ప్రమాణమని, మానవుడు సృష్టికి మూలపురుషుడని, మానవుడు మానవుని సంక్షేమానికి సూత్రధారిగా ఉన్నాడని సూచించే భావాలు వీరి సిద్ధాంత ప్రతిపాదనలో నిక్షిప్తమయి ఉన్నాయి.

మానవతావాదానికి మానవ మతమని పిలువబడే జీవి కారుణ్యవాదానికి నిర్దిష్టమయిన భేదం వ్యక్తమవుతుంది. "Humanism is an implicit faith in Human Values and man-centred beliefs. On the other hand Humanitarianism is considered as the most prominent emotional result of Humanism".[1]

మానవజాతిపట్ల ప్రేమ, ఆచరణలో వ్యక్తమయ్యే పరోపకారశీలం సామాజిక సంక్షేమం, మానవ శ్రేయస్సు మొదలయిన గుణాలన్నీ జీవ

---

1. Sri Aurobindo, Social and Political thought, Birth Centenary Volume-15, Sri Aurobindo Ashram-1971.P.541

శ్రీ అరవిందుల సమగ్ర మానవతావాదం ఒక వినూత్న ప్రయోగమని చెప్పవచ్చు. మానవ విలువ పయి విశ్వాసాన్ని ప్రకటించడంతో ఆగిపోలేదు. వీరి మానవతా దృక్పథం మరింత ముందుకు నడచి సమాజంలోని అన్ని వ్యవస్థల పరిపూర్ణతని పరిపూర్ణ మానవతా సిద్ధిని కోరింది.

కారుణ్య వాదానికి సంబంధించినవి. మానవతావాదుల దృక్పథం మానవుల మంచితనం పయినా జీవకారుణ్యవాద దృక్పథం మానవుల సంక్షేమంపయినా కేంద్రీకృతమ్మై ఉంటుంది. కొన్ని సమయాలలో జీవకారుణ్యవాదం మానవతా వాద అను ప్రయుక్తాంశంగా భావింపబడుతుంది. మానవతావాదం ఒక మతానికి, ఒక సమాజానికి సంబధించినది కాదు. అది అన్ని మతాలకు సామాజిక వ్యవస్థలకు అతీతమయినది. సర్వ స్వతంత్రమయినది. జీవకారుణ్యవాదం మానవీయ విశ్వాసాల్ని, క్రైస్తవ విశ్వాసాల్ని కూడా ప్రతిబింబింపజేసే ఆదర్శవాదంగా పరిగణింపబడుతుంది.

అగ్రమతాలుగా పేరెన్నిక గన్న బౌద్ధ క్రైస్తవ మతాలు తత్వానికి ప్రాముఖ్యమిస్తాయి. బుద్ధుని జీవకారుణ్యవాదం నైతిక ఆదర్శాన్ని ఆధారంగా చేసుకొని యున్నట్లే క్రైస్తవ జీవకారుణ్యవాదం వైయక్తిక వైశిష్ట్యాన్ని ఆధారంగా చేసుకొని ఉంది. మానవుడు ఈ ప్రపంచంలోని సామాన్య జీవులకు సేవ జేయుటవలన ముక్తి పొందగలడని సూచిస్తుంది బౌద్ధ మతం. మానవ సేవయే మాధవసేవ అనునది క్రైస్తవ మతసూక్తి. క్రైస్తవ మతం దైవపితృత్వాన్ని మానవ సౌభ్రాతృత్వాన్ని బోధిస్తుంది. పిత, సుత పరిశుద్ధాత్మల ఏకత్వాన్ని ప్రతిపాదిస్తుంది. బౌద్ధ క్రైస్తవమత జీవ కారుణ్యవాద లక్షణాలలో కొద్దిపాటి వ్యత్యాసమున్నప్పటికిని చాలా వరకు సంబంధమున్నదని చెప్పవచ్చు.

ఈ సందర్భంలో జీవకారుణ్యవాదాన్ని గురించి భిన్నాభిప్రాయాలున్న ఇద్దరు గొప్ప దార్శనికులను పేర్కొనవచ్చు. జర్మన్ కవి ప్రవక్తయయిన నీచే (NIETZSCHE) ( 1844 - 1900 ) . అభిప్రాయంలో

మానవుడు తన పొరుగింటివానికి సహాయపడేందుకు ముందడుగు వేసి దాని మూలంగా పేరు ప్రతిష్ఠలను ఆర్జిస్తాడు. ప్రత్యక్షాత్మను సేవించుట సాధ్యము కాని కార్యం. ఈ కార్యానికి అంతరంగిక సాధన దీక్ష అవసరం కాబట్టి సామాన్య మానవునికిది అంత సులభంగా అవగతమయ్యేది కాదు. అందువలన మానవుడు సామాజిక సేవ, సమాజ సంక్షేమం పట్ల, చూపవలసిన వ్యక్తి, పరిపూర్ణత నుండి, వాస్తవికతనుండి దూరంగా తొలగిపోతున్నాడు. ఇది ఉన్నత జీవన విధానంలో ఉత్తమమయినదని, విశిష్ట మయినదని చెప్పడానికి వీలులేదు. ఇదే విధంగా శ్రీ అరవిందులు మానవజాతికి మానవుడెంతవరకు ప్రయోజనకాయనే సామాన్యభావానికంత ప్రాముఖ్యమివ్వలేదు. దేవుని కొరకు సాధన చేయాలిగాని మానవుని కొరకు కాదని వీరి అభిప్రాయం. దివ్యాతిమానసిక చైతన్యాన్ని ఈ భౌతిక ప్రపంచానికి తీసుకొని వచ్చినట్లయితే మానవజాతి, మానవ జీవితం క్రమపరిణామ వికాస మొందినట్లే దివ్యచైతన్యానుభూతిని కూడా పొందవచ్చని ఇదే వీరి సాధన లక్ష్యమని ప్రస్ఫుటమవుతుంది. కాబట్టి శ్రీ అరవిందులు మానవజాతి కోసం యోగసాధన, దివ్యాత్మకోసం యోగసాధన అని రెండింటి మధ్య తారతమ్యాన్ని గుర్తించి వర్గీకరించారు. శ్రీ అరవిందుల దృక్పథంలో మానవతా వాదమనేది దివ్యసిద్ధిని పొందే మార్గంలో ఒక ముఖ్యాంశం.[1]

---

1. Sri Aurobindo, Letters on Yoga, Birth Centenary Volume 22, Sri Aurobindo Ashram, Pondicherry, 1970, page: 148

సమకాలీన యుగంలో భారతీయ దార్శనికుడయిన సర్వేపల్లి రాధాకృష్ణన్ (S. RADHAKRISHNAM)(1888 - 1975) మానవతా వాదాన్ని గురించి నిశిత దృష్టితో తమ భావాలను వ్యక్తపరచారు.* శాస్త్రీయ భావాల్ని రూపుదిద్దిన తత్త్వమే మానవతావాదం. అన్నిటికి ప్రమాణ మయిన మానవుడే ఈ వాదానికి ప్రాణం. మానవుడిని కేవలం భౌతిక పదార్థ జీవిగా, మానసిక పరివర్తనాన్ని కలిగించే జీవిగా పరిగణించరాదని భావించారు. మానవునికి ఆధ్యాత్మిక స్వభావ ఇతర గుణాలలాగే అత్యవసరమయినది. ఈ విధమయిన మానవతావాదాన్నే రాధాకృష్ణన్ తమ జీవితకాలంలో ప్రబోధించాలని ప్రయత్నించారు. దీనినే వీరు అధ్యాత్మిక మానవతావాదంగా వ్యాఖ్యానించారు.[1] భారతీయ తత్త్వశాస్త్రాన్ని మానవతా దృక్పథంతో వీక్షించి నిత్యగమన జీవానికది అనువర్తించే విధంగా చేయాలని వీరు ఆరాటపడ్డారు. మానవతావాదం అధ్యాత్మిక దృక్పథాన్ని, మానవత దృక్పథాన్ని కలియుండవచ్చని వీరి అభిప్రాయం. వీరి దర్శనంలో సమన్వయ దృక్పథమొక లక్షణంగా వ్యక్తమవుతుంది. భిన్నత్వంలోని ఏకత్వాన్ని

---

1. Sri Aurobindo letters on Yoga, Birth Centenary Volume - 22. Sri Aurobindo Ashram, Pondicherry-1970 P.148

*ఆధునిక కాలంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ INTEGRAL EXPERIENCE అనే గ్రంథంలో ఆధ్యాత్మిక మానవతావాదాన్ని సుపరిచయం చేసారు. మానవునిలోని ఆత్మ చైతన్యమనే సిద్ధాంత ప్రతిపాదనమే వీరి మానవతావాదానికి ప్రాతిపదిక అయి నిలిచిందని చెప్పవచ్చు.

మానవ స్వభావం మరుగుపడియున్న దివ్యత్వాని మేల్కొలపాలని భావించారు. కొన్ని సమయాలలో ఈ మానవతావాదాన్ని విమర్శనాత్మక మానవతావాదంగా Critical Humanism) పేర్కొన్నారు. బహు గ్రంథకర్తలయిన రాధాకృష్ణన్ గారి ' ప్రాచ్యమతములు - పాశ్చాత్య దర్శనములో (Eastern Religions & Western Thouth ) మానవతావాదానికి సంబంధించిన వీరి అభిప్రాయాలు గోచరిస్తాయి. ఈ ప్రపంచం కేవలం భౌతిక ప్రపంచం మాత్రమేకాదు అన్ని ఇది, అంశాలలోనూ అంతర్నిహిత మయిన రూపంలోదాగి ఉంది. దేవుడు ఈ ప్రపంచంకోసం కార్యనిర్వహణ భారాన్ని వహిస్తున్నప్పు మానవుడు కూడా ఈ ప్రపంచం కోసం పాటుపడక తప్పదు. నమ్మేదాంతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రాచ్య పాశ్చాత్య వివేచనా పద్ధతులలోగల తారతమ్యాన్ని స్పష్టంగా సూచించారు. పాశ్చాత్యులు విజ్ఞాన శాస్త్రానికి, తర్కానికి, మానవతావాదానికి ప్రాముఖ్యమివ్వగా మన ప్రాచ్య విద్యా విషయిక దార్శనికులు అధ్యాత్మికతకు, సృజనాత్మక అంతర్దృష్టికి ప్రాముఖ్యమిచారు. ఈ విధమయిన భేదాభిప్రాయాలు తొలగి ఒక సమన్వయ దృక్పథాన్ని కలిగియుండాలి. మానవతావాదం రాధాకృష్ణన్, టాగుర్, గాంధీజీలను బిన్న పరిధులలో విభిన్న రీతులుగా ప్రభావితం చేసింది. పాశ్చాత్య మేధావి జాన్ డ్యూయీ మానవతావాదాన్ని సాంస్కృతిక మానవతావాదమని (Cultural Humanism ) సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి మానవతావాదాన్ని అధ్యాత్మిక మానవతావాదమని పేర్కొన్నారు.

జాతీయకవి రవీంద్రనాథ టాగూర్ (Rabindra Nath Tagore) (1861 - 1941 ) మానవతావాదాన్ని ప్రత్యేక దృక్పథంతో దర్శించారు. ఒకానొక సంధర్భంలో 1921 లో మానవజాతి పుణ్యక్షేత్ర దర్శనార్థం తీర్థయాత్రకి పోవాలని వాంఛించారు. ఎక్కడయితే మానవుని మనస్సు చిత్తశుద్ధితో,

చైతన్యంతో నిండియుంటుందో అక్కడే మానవునిలోని విశ్వజనీనతను దర్శించాలని ప్రయత్నించారు. ఇది అధ్యాత్మికమయిన మానవతౌన్నత్యాన్ని సూచిస్తుంది. వీరు మానవతావాదానికి ఎక్కువ ప్రాముఖ్యమిచ్చారు. అధ్యాత్మిక మార్గానికి మానవతావాదం ప్రాథమిక మార్గమని భావించారు. మానవుని ఆలోచనా చరణలను ప్రదర్శించే దివ్య వ్యక్తిత్వాన్ని దర్శించాలనే ప్రశ్న రవీంధ్రనాథ టాగుర్‌ని వెన్నంటినది. వీరి అభిప్రాయంలో మానవత దివ్యత్వానికి పీఠంవంటిది: దివ్యత్వంలో మానవత్వమెంత ఉందో మానవత్వంలో దివ్యత్వం కూడా అంతే ఉందని చెప్పవచ్చు. సూర్యుడిని మబ్బులడ్డగించవచ్చు గాని వెలుతురుని తుడిచివేయలేవు. ఈ విధంగానే మానవత కూడా హరించి పోదని వీరి దృఢ విశ్వాసం. మానవులు ఒకరికొకరు చేరువకావాలి. ఆ విధంగా లేకుంటే అటంక పరచే మానవ జాతిగా ముద్ర వేయబడుతుందని హెచ్చరించారు. మానవతావాదానికిదే రవీంద్రనాథ్ టాగుర్ ఇచ్చిన సందేశం.

మానవతావాదం మానవుడు పుట్టినప్పటినుండి అంతర్నిహితమై ఉన్నటువంటి స్వాభావికమయిన భావన. మానవతకు అద్యంతాలు లేవు. అది అనాటి మానవ జాతి చరిత్రలో మానవుని ఆలోచనలు, సంవేదనలు నిక్షిప్తమై ఉన్నాయి. మానవతా తత్త్వం కవితాగర్భంలో చిరకాలంగా స్థిరపడిఉంది. మానవుడి అంతర ప్రవృత్తిని వ్యక్తీకరించేది కవిత్వం. కవిత్వంలో మానవుని భావావేశాలు ఏదో ఒక రూపంలో ప్రతిబింబిస్తాయి.* కవి కొన్ని సంఘటనలకు, పరిస్థితులకు,

---

*ఇతర భాషాసాహిత్యాల లోనూ, ఆధునిక తెలుగు కవిత్వంలోనూ ప్రత్యక్షంగానో పరోక్షంగానో మానవతత్త్వాన్ని, మానవునికి సంబంధించిన విషయాల్ని సూచించే ప్రయత్నమే కొనసాగుతుందని చెప్పవచ్చు. మానవ భావోద్వేగాల జనితమే కవిత్వం. సామాజిక వ్యవస్థకు అద్దంపడుతుంది నేటి తెలుగు కవితా ప్రక్రియ. ఈ విధమయిన కవితా ప్రక్రియ విభిన్న ధోరణులతోనేటి సాహిత్యంలో విశిష్ట స్థానాన్ని ఏర్పరచుకుంది.

వ్యక్తులకు అలవాటు పడి ఉండుట వలన అతడు భిన్న సంఘటనలను, పరిస్థితులను, వ్యక్తులను ఎదుర్కొన వలసి వచ్చినప్పుడు ప్రతిఘటిస్తాడు. మానవుడు పుట్టినప్పటి నుండి మానవజాతి నుండి సహజ సిద్ధంగా సంక్రమించిన పరిమిత మానవతకు నిర్బంధితుడయి ఉన్నాడు. కవులందరిని మానవజాతి సంస్కర్తలనీ, మానవ శ్రేయోభిలాషుని, పరార్థ దృష్టి కలవారని భావించవచ్చు. సాహిత్యం మానవతా దృక్పథం లేనిది కాదు. ఆధునిక తెలుగు కవిత్వంలో మానవతావాద విభిన్న ధోరణు ప్రభావం మనకు స్పష్టంగా విశదమవుతుంది. సాంప్రదాయిక భావాలున్న కవులు మానవతావాదానికి సంబంధించిన విభిన్న ప్రయోగాన్ని చేశారు. ఈ అధ్యయనంలో కేవలం ఆధునిక కవుల రచనల వరకే పరిశోధన చేయాలని పరిమితిని ఏర్పరచుకోవడం వలన ఆధునిక తెలుగు కవిత్వంలో మానవతావాద ధోరణులను సూచించడమే ఈ సిద్ధాంత వ్యాస ప్రధాన లక్ష్యం. ''ఆధునిక తెలుగు కవిత్వంలో మానవతావాదం విభిన్న ధోరణులు'' అనే ప్రణాళికలో విస్తృతార్థ సమన్వయం కోసం పూర్వోత్తర కవులను గురించి స్పృశించబడింది.

# మానవతావాదం ముఖ్యతాత్త్విక సిద్ధాంతాలు

మానవతావాద మొక విశ్వజనీన తత్వం. మానవుడినని నిరూపించుకోడానికి ప్రకృతి ధర్మ స్వరూపుడయిన ప్రతి మానవుడిలో సర్వసామాన్యంగా ఉండే తత్వం మానవత్వం. మానవతావాదం ఏదో ఒక రూపంలో ప్రపంచాన్ని సర్వేక్షిస్తుంది. ప్రపంచంలోని కవులు, తాత్వికులు మానవతావాదాన్ని తాత్విక సిద్ధాంతంగా అంగీకరించిన వారే. మానవుని ఔన్నత్యాన్ని ప్రదర్శించడమే మానవతావాద లక్ష్యం. ఏ కోణంలో నుండి చూసినా మానవతావాదం మానవ సంక్షేమాన్ని మాత్రమే కాకుండ మానవాభివృద్ధిని, మానవ ప్రేమాన్ని కూడా ఆశిస్తుంది. ఈ ప్రపంచంలో మానవతావాదాన్ని గురించి అనేక తాత్విక వ్యాఖ్యానాలు ప్రచారంలో ఉన్నాయి. వాస్తవానికి మానవతావాదానికి ఆధారం ప్రేమ. ప్రేమ అనే పదానికర్థాన్ని స్ఫురింప జేయడం ఎంత కష్టమో 'మానవత' అనే పదానికి భావాన్ని అందజేయడం కూడా అంత దుర్లభమే. తరువాతి కాలంలో మానవ సంక్షేమాన్ని కోరేదే మానవతావాదమని పేర్కొన్నారు. కాలానుగుణంగా మానవతావాదమనే పదానికి భిన్నార్థాలు వ్యవహారంలోకి వచ్చాయి.[*] మధ్యయుగంలో కొందరు మానవతావాదాన్ని వ్యావహారిక

---

[*] సాహిత్యంలోనూ తత్వశాస్త్రంలోనూ మానవతావాద మొక విస్తృతార్థభావంగా అవలోకింపబడింది. తోటి మానవుని ప్రేమించాలన్నదే ప్రాచీన కాలంనాటి మానవతావాద సిద్ధాంతం. తరవాతి కాలంలో అది అతి భౌతికవాదానికి విరుద్ధమయిన సిద్ధాంతంగా పరిణమించింది. నేడది అనువర్తిత తత్వ శాస్త్రంగా రూపొందింది.

వాదమని ( Pragmatism ) . పునరుజ్జీవనకాలంలో మరికొందరు చైతన్య వికాసమే మానవతావాదమని సమర్థించారు.

కొంతకాలంపాటు మానవతావాదాన్ని మతనిరపేక్షతత్వమని, అది భౌతిక తత్వానికి విరుద్ధమయినదని ఉగ్గడించారు. నేడిది మానవ పరిణామానికి బాటలు వేసిందని భావిస్తున్నారు.

మానవుడే అన్నింటికి ప్రమాణం

మానవతావాదం దాని భావస్రవంతి విస్తృతమయినది గాబట్టి దీని విభిన్న సిద్ధాంతాన్ని వివరించడం కష్టసాధ్యం. ఒక ఉద్యమంగా పరిణమించిన మానవతావాదం విభిన్న సిద్ధాంతాలతో అభివ్యక్తమవుతుంది. ఇది మధ్య యుగంలోని సిద్ధాంతాన్ని త్రోసిపుచ్చి విరుద్ధ సిద్ధాంతాన్ని ప్రబోధించింది. ప్రాచీన గ్రీక్, రోముల సంస్కృతి మానవతావాద సిద్ధాంతాలకి అలంబనగా నిలిచింది. ఈ సాంస్కృతి కాంశాల వ్యాప్తి, మానవ శ్రేయస్సుని ఆశించే మానవతావాద సిద్ధాంతాలకి చక్కని బాటలు వేసింది. పునరుజ్జీవనకాలంలో గ్రీక్, లాటిన్ సాహిత్యాలు మానవతావాదాన్ని పరిరక్షించే సాహిత్య క్షేత్రాలుగా నిలిచాయి. ఈ సాహిత్యం మానవ సంస్కృతిని ప్రతిబింబింప చేసే సిద్ధాంతాలు వ్యాపించాయి. తరువాతి కాలంలో దీన్ని పికోడెల మిరాండోలా (MIRANDOLA) బొకియోలు (BOCCIO) అనుసరించారు. ...త్తర యూరప్ లో ఇది సాహిత్యపరమయిన మానవతావాదంగా పేరుపొందింది. ఇన్ని వైవిధ్యాలున్నప్పటికి మానవతావాదం అన్ని తత్వశాస్త్రాలకి సాధారణమయినది. మతధర్మ శాస్త్రాలకు రాజకీయాలకు అతీతులయిన వివేచనాపరుల సంస్థని అంతర్జాతీయ స్థాయిలో ఏర్పరచడంలో విజయాన్ని సాధించింది మానవతావాదం. గ్రీకు మానవతావాదం సంప్రదాయబద్ధమయిన మానవతా వాదంగా పేరుమోసింది. ఈ దర్శనం వయిపు మొగ్గు చూపిన వారు సోఫిష్టులు.

మానవుడే అన్నిటికి మూలమనే తాత్త్విక దృక్పథాన్ని చేపట్టినవారు సోక్రటీస్. మానవతావాదోక్తుల్ని ప్రత్యక్షంగా ప్రబోధించిన మానవతావాది ప్రొటాగోరస్ అని ప్లేటో పేర్కొన్నారు. మానవతావాద వ్యాప్తికి తాము చేపట్టిన మార్గం సరిఅయినదనే భావం, ప్రగాఢ విశ్వాసం వీరిలో కనిపిస్తుంది. రోజు రోజుకు మానవుడుగాని, మానవజాతిగాని అభ్యుదయం చెందవలసిందేగాని వెనక్కి పోవడానికి అవకాశంలేదు. ' నా సాహచర్యాన్ని పొందిననాడే నీవు అంతకు మునుపున్న వ్యక్తిగా కాక అంతకంటె కొంత మేలయిన వ్యక్తిగా రూపొందుతావు ' అని ప్లేటో ఉదాహరించారు.

ప్రాచీన గ్రీకు సోఫిజమ్‌లో మానవ తత్త్వశాస్త్రాన్ని గురించి ప్రవచించారు. ఈ కాలంలో మానవతావాద సిద్ధాంతాన్ని ' హోమోమెన్సుర ' ( MENSURA) అని పేర్కొన్నారు.[1] మానవుడే అన్ని వస్తువులకి ప్రమాణమని దీని భావం. ప్రాచీన గ్రీకు దర్శనంలో ప్రొటాగోరస్‌కి పూర్వమున్న తాత్త్వికులు కొందరు జ్ఞానసముపార్జనానికి హేతువు ప్రధాన సాధనమని భావించారు. దీని ఆధారంగా అనేక కొత్త ఆలోచనలు మొలకెత్తాయి. కాని సోఫిష్టులు, ముఖ్యంగా ప్రొటాగోరస్ హేతువుకి మూలం మానవుడని మానవుడికి బ్రహ్మరథం పట్టారు.[2] మానవుడికి జీవకోటికి అధిపతిగా పరిగణించుట కంటె మానవుడిని మానవుడిగా గుర్తించుట మేలని భావించారు. ప్లేటో అందరి లోనూ మనిషిని గుర్తించాడు. కాని ప్రొటాగోరస్ ప్రతివ్యక్తిలోని మనిషిని గుర్తించాడు. ఒకరి దృష్టి సమష్టి పరమయినది. మరొకరిది

---

1. Frank Thilly, A History of Philosophy Central Book Depo, Allahabad, 1965 , Page: 57

2. "Man is the measure of all things, of things that are that they are, and of things that are not that they are not"

Diogenes Laertius, 'Lives of Eminent Philosophers Translated by R.D. Hicks, Harvaard University Press 1925 - IX, P. 51

వ్యష్టి పరమయినది. ఒకరు విశ్వమానవుడిని దర్శిస్తే, మరొకరు ప్రత్యేక మానవుడిని దర్శించారు. మానవుడిని మానవుడుగా పరిగణించడమే మానవతావాద లక్షణం. సమష్టి కంటె వ్యష్టికే ప్రాధాన్యమెక్కువ. 'ఇంటగెలిచి రచ్చ గెలువు' అన్నట్లు వ్యక్తిగత మానవుడిని తీర్చి దిద్దినట్లయితే సమాజాన్ని రూపు దిద్దినట్లవుతుంది. తోటి మానవుని పట్ల ప్రేమ అనేది సోఫిష్టులలో ముఖ్యంగా ప్రొటాగొరస్‌లో కనిపిస్తుంది. విశ్వానికంతటికీ కేంద్రం మానవుడయితే, విశ్వానికి మూలం దైవం. మానవుడు మానవుని మూలంగానే దేవుని అస్తిత్వాన్ని తెలుసుకోగలడు. ఈ విధంగా ప్రొటాగొరస్ మానవుడికి ప్రాముఖ్యమిచ్చి మానవుడే అన్ని వస్తువులకి మూలమని ప్రమాణీకరించారు.

2 మానవుని సుఖశాంతులు ఈ ప్రపంచంలోనే ఇమిడి ఉన్నాయి.

ఐహిక జీవితమే ఆముష్మిక జీవితం కంటే వాస్తవమయినది.

ఈ జీవితానికంటే అతీతంగా మరెక్కడో మానవునికి సుఖశాంతులు లభిస్తాయని అనుకోవడం పొరపాటు. మానవుడు ఈ ప్రపంచంలోనే సుఖశాంతులను అనుభవిస్తాడు.[*] మానవతాదృక్పథంలేని మానవుడు సుఖశాంతుల నన్వేషించలేడు. మానవ ప్రేమని పొందినవాడు విశ్వాన్ని జయించినవాడు.

---

[*] మానవుడు ఈ ప్రపంచంలోనే సుఖశాంతుల్ని అనుభవించగలడనే సిద్ధాంతాన్ని బుద్ధుడు, గాంధీ వంటి కర్మయోగులు కొందరు విశ్వసించారు. మానవుడు ముక్తిని పొందాలంటే సామాన్య మానవుని విముక్తికి బాటలు వేయాలి. మానవ సంక్షేమాన్ని ఆశించి చేసే మానవ సేవ మూలంగా సత్ఫలితాలను ఆశించవచ్చు. అప్పుడు మానవతావాదమనేది ఆచరణ యోగ్యమయిన తత్త్వంగా రూపొందుతుంది.

మానవ ప్రేమని పొందినవానికి శాంతి లభిస్తుంది. సుఖశాంతులు యథార్థ మయినవి, శాశ్వత మయినవి. ఇవి జీవిత సుఖానుభవాలకంటే భిన్నమయినవి. ఆనందం ఆనందం కొరకే అని అనడం అర్థరహితం. సంకల్పసిద్ధికి సుఖశాంతులే సోపానాలు. లక్ష్యం సిద్ధించినపుడు సుఖశాంతులు కలుగుతాయి. వాస్తవ సుఖశాంతులు కోసం మానవుడు తనకు తానే అన్వేషణ కొనసాగించాలి. ఆత్మపరిశీలనసే పరమధ్యేయంగా భావించాలి. ఇదే మానవతావాదంలోని మౌలికసత్యం.

గ్రీకు తాత్వికులయిన ఎపిక్యూరస్ మానవతావాదాన్ని గురించి పేర్కొన్నారు. సుఖశాంతులే జీవిత పరమార్థాలని వీరి సిద్ధాంతం. సమరస పద్ధతితో సుఖశాంతులననుభవింపవచ్చు. తత్త్వశాస్త్రానికి సుఖశాంతులే లక్ష్యమనే సిద్ధాంతంగా పేర్కొనవచ్చు. ఎపిక్యురస్ తరువాత అరిస్టాటిల్ మధ్యమార్గ తత్త్వ శాస్త్రంలో ప్రశంసాపూర్వక సమరస తత్వాన్ని బోధించారు. యుక్తా యుక్త వివక్షణతో కూడిన జీవనమే ఉత్తమమని అదే సుఖశాంతులనిస్తుందని అరిస్టాటిల్ పేర్కొన్నారు. మానవ ప్రకృతిని పరిశీలించి చూసినట్లయితే దేన్ని పొందాలో దేన్ని విడిచిపెట్టాలో మనకు అవగతవుతుంది. భారతీయ దర్శనంలో లోకాయతునదగిన చార్వాకులు మానవతావాద సిద్ధాంతాన్ని గురించిరెండు భిన్న దృక్పథాల్ని పేర్కొన్నారు. మొదటి తెగవారు ధూర్తచార్వాకులు. వీరు ఆనందం ఆనందం కొరకేనని ప్రబోధించారు. మానవుడు తనకు తాను తృప్తిచెందితే చాలు ఇతరుల ఆనందం కోసం తాను పాటు పడనవసరంలేదన్న దృక్పథం గలవారే ధూర్తచార్వాకులు. రెండవతెగకు చెందినవారు సుశిక్షిత చార్వాకులు. [1] వీరు ఆనంద సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు.

---

1 . Reddy V.N.K. Easter and Western Philosophy Bharateeya Vidya Prakasam, Varanasi, 1980 Page : 13

ఆత్మల నిర్మాణమే తమ లక్ష్యమని భావిస్తారు. కృత్రిమ మానవతావాదంలోనూ, సుఖవాదంలోనూ భావసామ్యాన్ని మనం గమనించి చూడవచ్చు. బుద్ధునిలోనూ, ఎపిక్యురస్‌లోనూ ప్రాపంచిక సుఖాలకి ప్రాముఖ్యమిచ్చే మానవతా దృక్పథమే మనకు స్ఫురిస్తుంది. ఈ విధమయిన మానవతావాదం సామాన్య మానవుడిలో నూతన చైతన్యాన్ని కలిగిస్తుంది. మానవుడు దేవుని అనుగ్రహం కోసమో, అతి ప్రాకృతిక శక్తుల కోసమో ఆశించనవసరంలేదు. మానవతావాదం ఈ ప్రపంచానికి అతీతమయిన భావన కాదు. మానవుడి సహృదయతానికి సంకేతం మానవత్వం. ఆధునిక కాలంలో ఈ మానవతావాదాన్ని వ్యావహారికవాదమని ( Pragmatism ) కొందరు వ్యాఖ్యానించారు.

3 మానవ శ్రేయస్సే అందరి అభిమతం:

ఆంగ్ల నీతి శాస్త్రజ్ఞుడు, బ్రిటిష తత్వవేత్త, జరిమిబెంతమ్ (JERMY BENTHEM) మానవతావాదాన్ని ప్రతిపాదించారు. ఈయన నైతిక సంస్కరణవాది. వీరి మానవతా వాద సిద్ధాంతం నైతిక సిద్ధాంతాలని ఆధారంగా చేసుకొని ఉంది. వీరి మానవతావాదం ప్రజలందరికోసం ఉద్దేశింపబడింది. సర్వమానవ సంక్షేమమే ఆనాటి సర్వమత సిద్ధాంతంగా భాసించింది. మానవసేవ, మానవ సౌఖ్యమన్నవి పరస్పర సంబంధంగలవి. మానవసేవని ఆదినుండి అంతం వరకు కొనసాగించాలి. ఈనాటి సర్వోదయ, అంత్యోదయ ఆదర్శవాదాలకు సంబంధించిన భావాలకు ఈ మానవతావాద భావాలకు పోలిక ఉంది. అందరి సౌఖ్యాన్ని, మానవసేవని ఆశిస్తుంది మానవతావాదం. ఈ మానవతావాదతత్వంలో ఏదో ఒక రూపంలో ప్రాకృతిమ దర్శనాల్ని అధిగమిస్తుంది. మానవతావాదంలో మానవధర్మాని కంటే మించిన ఉన్నత ధర్మం మరొకటి లేదు. అందువల్ల ఈ సిద్ధాంతం సమానత్వాన్ని సమావకాశాన్ని, వ్యక్తిగత ప్రగతిని నిర్దేశిస్తుంది. మానవ ప్రగతిని మానవుడు పొందే సుఖశాంతులని బట్టి ప్రమాణ

కరించవచ్చు. రవీంద్రుని తత్వదర్శనంలో మనమీ అంశాల్ని గుర్తించవచ్చు. 'మానవసేవే మాధవసేవ' అన్నది మహాత్మా గాంధి, రవీంద్రనాథ్ ప్రవచనాల సారాంశాం.

ఈ మానవతావాద సిద్ధాంతసారం మానవ సంక్షేమం. ఈ సిద్ధాంతం నైతికంగా సమాజ పురోగమనాన్ని సాధించేందుకు ప్రయత్నిస్తుంది. మానవ జాతి శ్రేయస్సు నాశించి వ్యక్తిగత పరిణామానికి బాటలు వేస్తుంది. బెంతమ్ మానవ సంక్షేమ సిద్ధాంతంలో ప్రత్యేక మత ధర్మాలనన్నింటినీ తోసిపుచ్చారు. నైతిక విలువలు మానవుని దృక్పథంలో మార్పుల్ని కల్పిస్తాయి. ఇది మానవుడిని విశ్వమానవుడిగా తీర్చిదిద్దుతుంది. మత సంబంధమైన అంశాలు మానవుడిని సంకుచిత భావాలున్న స్వార్థపరునిగా చేస్తాయి. భౌతిక సుఖానుభవం సరుషులు అపేక్షించేది. ఈ సుఖం అందరికీ అందుబాటులో ఉండాలి. మనం సుఖాన్ని కాంక్షించే కొద్దీ మనకది దూరం కావచ్చు. కోరికలు ఎక్కువయ్యే కొద్దీ సుఖం మననుండి మరింత దూరం కావచ్చు. మానవుని కోరికలకి అంతం లేదు. దీని మూలంగా బెంతమ్ తమ తత్వశాస్త్రంలో సుఖాలనన్నింటినీ సార్వత్రిక సుఖాలుగా రూపొందించాలని ప్రయత్నించారు. అధిక సంఖ్యాకుల గుణ సంపన్నతే అత్యధిక సంఖ్యాకుల అత్యున్న తానందంగా పర్యవసాన మొందుతుంది. అందరి సహృదయత అందరి సౌఖ్యానికి మూలకారణమవుతుంది. ఆనందం నైతికప్రయోజనాన్ని సమకూరుస్తుందంటారు బెంతమ్. ఈ సుఖాలకు సంబంధించిన అతి భౌతిక ఆధారాలు బౌద్ధమతంలో కనిపిస్తాయి. కోరికలే దుఃఖ హేతువులన్నది బుద్ధుని ప్రవచన సారాంశం. మానవ శ్రేయస్సే తమమతమని సర్వోదయంకోసం కలలుగన్న గాంధీ అభిప్రాయం. మానవతావాదం సర్వమానవ మతాన్ని ఆశిస్తుంది. మానవతావాదం వ్యక్తిగత ప్రగతినే కాక సామాజిక ప్రగతినికూడా

---

1. Benthem, Principles of Morals and Legislation, Chpater - 1

అభిలాషిస్తుంది. వ్యక్తిగత ప్రగతి, సామాజిక ప్రగతి అన్నవి భిన్నాంశాలు కావు ఇవి పరస్పర సంబంధంగలవి. మానవుడు తన జాతికి ఉపయోగపడే విలువల్ని ముఖ్యంగా సామాజిక విలువల్ని పెంపొందింప జేయడానికి యత్నిస్తాడు. ఇదే జీవకారుణ్యవాదంగా ప్రసిద్ధి చెందింది. అందరి సౌఖ్యమే అందరి శ్రేయస్సు అనే భావం మానవతావాద సిద్ధాంతాలో, అతి ముఖ్యమయిన అంశం. టాల్‌స్టాయ్(TOLSTOY) ( 1828 - 1910 ) కూడా వ్యక్తిగత పరిణామాన్ని, సామాజిక పురోభివృద్ధిని ఆశించే మానవతావాదాన్నే ప్రబోధించారు. మానవతావాదంలో సంఘ సేవ దైవోపాసనగా భావింపబడింది.[1]

సంస్కృత సాహిత్యంలో సౌభ్రాత్రం స్ఫురింపజేసే మానవతాదీపికలు అనేకం. కాళిదాసు, భవభూతి వంటి మహా కవుల కావ్యకల్పనలలో ప్రకృతి ప్రణయ భావాలేకాక సామాజిక, జీవకారుణ్య తత్వాలతో కూడిన భావాలు కూడా ఉన్నాయి. మానవుని సహృదయతకు, కారుణ్యానికి, కల్పనాశక్తికి నిలయమయిన సాహిత్యంలో మానవతావాదభావాలు ప్రతిబింబించడం సహజమే కదా. అందువల్ల, తెలుగు సాహిత్యం కూడా మానవతాభావాలకు నిలయం కావడంలో ఆశ్చర్యంలేదు.

4 జీవకోటిలో అత్యుత్తమ జీవి మానవుడు

మానవునికున్నటువంటి స్థానం, అస్తిత్వం ఈ సృష్టిలోని జీవరాశులన్నింటికంటే అత్యున్నతమయినవి.[2] అన్ని జీవులలోనూ అత్యుత్తమ జీవి మానవుడన్న విషయం

---

1. WILBUR MARSHALL URBAN, HUMANITY AND DEITY, George Allen and Unwin Ltd., London 1951. Page 424

2 మానవుడు ఈ సృష్టిలో ఇతర జీవరాసులకు లేని ఒక ప్రత్యేకతని సంతరించు కున్నాడు. ప్రజ్ఞావిశేషాలే మానవుడిని ఇతర జీవరాసులకంటే ఉన్నతంగా ఉద్దీపింపజేసింది.

అందరికీ సుబోధమే. ఈ సృష్టి పరిణామ వికాసగమనంలో మానవుని అస్తిత్వానికి ప్రాధాన్యం ఇవ్వబడింది. అన్ని జీవులకంటె మానవునికే ఒక ప్రత్యేక స్థానం కల్పింపబడింది. మానవుడు జన్మించడం, మరొకరికి జన్మనివ్వడమనేది జీవిత పరమార్థంకాదు. మానవుని జీవిత లక్ష్యానికి, పరమార్థానికి అంతం లేదు. మానవ ప్రకృతి, విలువలు, అస్తిత్వం, ఆదర్శాలు మానవుడిని ఈ సృష్టి లోని ఇతర జీవరాశులనుండి వేరు చేస్తున్నాయి. మానవుడు దివ్యజీవి. నిత్య పరిణామశీలి. మానవుడు విశ్వాత్మకు ప్రతిబింబం. నిత్యచైతన్యశీలి. స్పందలకి మానవుడొక వాహిక. గుణ సంపన్నతకి మూలపురుషుడతడే. దివ్యజీవనానికి మానవుడే మార్గదర్శి.

బ్రిటిష దార్శనికుడయిన ఫ్రాన్సిస్ బేకన్ ( BRANCIS BACON 1561 – 1626 ) తమ తత్వశాస్త్రంలో మానవునికొక విశిష్ట స్థానాన్ని కల్పించారు.[1] బేకన్ శాస్త్రీయ మానవతావాదం ( Scientific Humanism ) ఇతర తాత్వికుల సంప్రదాయ మానవతావాద ( Classical Humanism ) సిద్ధాంతాన్నే కాక మానవ విలువలకు కూడా మానవుడే ప్రమాణమన్న (Homomesura) ~~సిద్ధాంతాన్నే కాక మానవ విలువలకు కూడా మానవుడే ప్రమాణమన్న (Homodeco- [illegible]~~ ) సిద్ధాంతాన్ని కూడా ప్రతిపాదించారు. ఇష్టసాధనకి మానవుడొక ఉపకరణం వంటివాడు. మానవ పరిపూర్ణతకి, పరిణామానికి హద్దులు లేవు. మానవుడు పరిపూర్ణుడుగా రూపొందడానికి మానసిక పరిపూర్ణతని ఆశ్రయించాలి. ఈ మానసిక వికాసానికి అంతమంటూ ఉండదు. మానవుడు బహుముఖ వ్యక్తిత్వం గలవాడు అతడొక ప్రకృతి కావ్యం. ప్రకృతి సౌందర్యాన్ని ఉపాసించే కళాపిపాసువు. అసాధారణ అస్తిత్వమున్నవాడు మానవుడు. మానవుడే కర్త, కర్మయని

---

1. NOVUM ORGANUM

సర్వజనుల సౌఖ్యమే వీరి సిద్ధాంతానికి ఊపిరి పోసింది. మానవుడు తానొక్కడే సుఖశాంతులతో తులతూగడం గాదు. అందరు సుఖ సంతోషాలతో జీవితాన్ని గడపాలన్న ఉద్దేశం గలవాడే అసలయిన మానవుడు. దీనినే అత్యధిక సంఖ్యాకుల అత్యున్నతానందమని పేర్కొన్నారు. కాని ఈ ఇరు తెగలవారికి భావ వైరుధ్యమున్నప్పటికిని కొంత భావ సామ్యం లేకపోలేదు. మానవుడు సుఖశాంతుల్ని మరెక్కడో కాదు ఈ భూప్రపంచంలోనే అనుభవిస్తాడన్న భావంలో వీరు ఏకీభవిస్తారు. చార్వాకులు మానవతావాదాన్ని ఈ ప్రపంచానికే సంబంధించిన సుఖవాదంగా (Hedonism) పేర్కొన్నారు. ఈ మానవతావాద సిద్ధాంతం సాంప్రదాయిక జ్ఞానాన్వేషకుల్లో దృఢ విశ్వాసాన్ని పెంపొందింపజేసింది. మానవతావాదులు మత ధర్మశాస్త్రాలపయిన అతి భౌతిక సిద్ధాంతాలపయిన ఆధారపడి ఉండనవసరం లేదు. ఆనందమే ఉత్తమ పురుషార్థం. ఆ ఆనందం ఈ ప్రపంచంలోనే ఉంది. మానవుడు సుఖశాంతుల్ని స్వయంకృషివల్ల, సాధనవల్ల పొందగలుగుతాడు.

గౌతమ బుద్ధుడు బౌద్ధమతంలో కొంత భేదసాదృశ్యాలతో ఈ సిద్ధాంతాన్నే ప్రతిపాదించారు. బౌద్ధమత మొక నైతిక తత్త్వశాస్త్రం. ప్రాపంచిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వడం, విచక్షణతో సమస్యల్ని పరిష్కరించుకోవడం, దేవుని గురించి ప్రస్తావించకపోవడం బౌద్ధధర్మ ప్రతిపాదకుడయిన బుద్ధునిలోని విశేషాంశాలు. ప్రపంచానికతీతమయిన సమస్యలకు ప్రాధాన్యమివ్వకపోగా ప్రాపంచిక సమస్యలయిన దుఃఖం, దుఃఖ సముదాయం, దుఃఖనిరోధం, దుఃఖ నిరోధ మార్గమనే నాలుగు ఆర్య సత్యాల్ని వివరించి పిదప దృష్టిని కేంద్రీకరింపుడని ప్రజలకి బోధించారు. ఏ విధంగానయితే పాశ్చాత్యుల సుఖవాదానికి మనోవైజ్ఞానిక సుఖవాదం అని, సార్వత్రిక సుఖవాదం అని రెండు శాఖలున్నాయో ఆ విధంగానే బౌద్ధమతంలో హీనయాన, మహాయానమని రెండు ప్రముఖ శాఖలున్నాయి. వ్యక్తిగత ఆత్మ నిర్వాణమే హీనయానుల లక్ష్యం. ఎవరికి వారు నిర్వాణాన్ని సాధించుకోవాలని కాక అందరి

భారతీయ తాత్త్వికదర్శనం బోధిస్తుంది. మానవుడే లక్ష్యం. మానవుడే సాధన. అతడు బహుముఖ మూర్తి, మత్వంగల వ్యక్తిగా రూపొంది, అనంతరాశిగా, పరిణమిస్తాడు. మానవుడు జీవన్ముక్తుడయి పరిపూర్ణతని సాధించగలడన్నది ఉపనిషత్సారాంశం. మానవుడు జీవలక్షణమున్న జీవి మాత్రమే కాదు. అతడు ప్రత్యేక వ్యక్తిత్వమున్నవాడు. మానవుడు ఎంతటి అంతర్ముఖుడో అంతటి బహిర్ముఖుడుకూడా. ప్రకృతితో సంభాషిస్తాడు. తాదాత్మ్యాన్ని పొందుతాడు. తన అనుభవాన్ని వ్యక్తీకరిస్తాడు. ఈ ప్రక్రియలో మానవుడు ఉన్నత స్థాయి చేరుకుంటాడు. మానవుడిలో ప్రేమకి విశిష్ట స్థానముంది. అతనిలోని మానవత పాలు ప్రంతవంది. ఈ ప్రేమ తత్త్వమే ఇతరుల్ని ప్రేమించే శక్తినిస్తుంది. స్వేచ్ఛ, సమ్మతం, సమగ్రత అనేవి మానవునిలో అంతర్ముఖంగా ఉండే గుణాలు. మానవునిలో స్వయంకృషి, స్వయంసిద్ధి, స్వయం సంకల్పమనేవి ఇతర అసాధారణ గుణాలు. మానవ స్వభావం విస్పష్టతార్థబోధకం. మానవ స్వభావంలో మానవతాధర్మం జీవిత పరమార్థం, చరమ లక్ష్యమనే భావాలు నిక్షిప్తమై ఉన్నాయి. మానవుడు అనంత గుణ సంపన్నుడు. ఈ గుణరాశిలో కొన్నింటినే పేర్కొనవచ్చు. అవి సేవా సంకల్పం, అంతర్నిహితశక్తి, సామాజిక భావం, ఇతర జీవులకు లేని కొన్ని గుణాలు మానవునికి సిద్ధించాయి. అవి మానవ లక్షణం, ధర్మం, ఇవే కాకుండా బహుముఖత్వం మానవునిలో కనిపించే సాధారణ గుణం. మానవ సేవా సంకల్పమన్నది మానవ స్వభావంలోని ప్రత్యేకమయిన ఒక గుణం. మానవుడు హేతువాది. సంఘజీవి. ఇతరులకు సేవ చేయాలనే తలంపున్న గుణ సంపన్నుడు మానవుడు. కొవ్వొత్తి తాను హరించుకు పోతూ లోకానికి వెలుతురునిచ్చి నట్లు మానవుడు కూడా నిస్వార్థపరుడయి పరులకోసం తన జీవితాన్ని త్యాగం చేయగల సమర్థుడు. మన దేశ చరిత్రలో ముఖ్యంగా సాహిత్య చరిత్రలో ఈ విధమయిన దృష్టాంతాలనేకం. మానవతావాదంలో మానవునికి సేవా సంకల్పం, సామాజిక భావమనే కొన్ని ప్రత్యేక గుణాలు ఒక విశిష్టస్థానాన్ని

కల్పించాయి ఇంతేకాక అతనిలో అంతర్నిహితనిగూఢ శక్తియుంది. స్వతస్సిద్ధంగా అతడు పుట్టుకతో కొన్ని గుణాల్ని ఆర్జిస్తాడు. ఈ కారణంగానే జీవకోటిలో మానవుడే అత్యుత్తమ జీవిగా పరిగణించబడి ఇతర జీవరాసులకంటె తాను ఉన్నతుడని నిరూపించు కున్నాడు. ఇతర జీవరాసులతో పోల్చడానికి వీలులేనంత ఉన్నతంగా ఎదిగిపోయాడు మానవుడు. దీనివల్లనే మానవునికొక ప్రత్యేకత సిద్ధించింది. మానవతావాదం మానవుని విశిష్టతను స్థాపించి అతనికొక ప్రత్యేక స్థానాన్ని కల్పించేతత్వంగా స్థిర పడింది. ఆధునిక కాలంలో మానవుని ప్రత్యేకతను గురించి రవీంద్రనాథ టాగూర్ వివరించారు. సంఘ జీవి అయిన మానవుడు తన జాతిలో ఒక వ్యక్తిగా గుర్తింపబడుతాడు. పరస్పర సహకార మనేది మానవుల నైసర్గిక గుణం. సాముదాయిక భావం, సామాజిక భావం ఉన్నవాడు మానవుడు గాబట్టి మానవతావాదంలో సమిష్టి భావ మొక ఉత్తమ లక్షణంగా భావిస్తుంది. మానవునిలోని అంతర్నిహిత శక్తి మూలంగా అభివృద్ధిని, ప్రగతిని ఆశించవచ్చు. మానవుడు తనలోని అంతరంగిక సంపత్తి వలన అనంత ప్రగతిని సాధిస్తాడు. సాధన సంపత్తికి కావలసిన బుద్ధికుశలత మానవునిలో నిక్షిప్తమయి ఉంది. ఈ చారిత్రాత్మక పరిణామ చక్రంలో మానవుడు ప్రధాన పాత్ర వహించాడు. అంతర్నిహిత శక్తిని ఆధారంగా చేసుకొన్న మానవుడు ఒక ప్రముఖ స్థానాన్ని సాధించగలిగాడు. అతనిలోని వైవిధ్యం, మరికొన్ని ప్రత్యేక గుణాలు ఈ సృష్టిలోని ఇతర జీవులకంటె మానవుడు ప్రత్యేక జీవి అని నిరూపించాయి. మానవుని లో ప్రకృతి భావాలు రెండు విధాలుగా పెంపొందాయి. మొదటిది సమాజ పరమయినది. రెండవది ఆధ్యాత్మిక పరమయినది. మానవుని పురోభివృద్ధికి, వికాసానికి అంతరంగిక ఆకాంక్షే మూలం. మానవతావాద మొక మానవతత్వం. మానవుడు సమత, సహనత, సంపూర్ణతల మూలంగా తన స్వాభావికతను వృద్ధి చేసుకుంటాడు. ఈ తాత్త్విక దృక్పథానే సారాంశవాదమని ( Essentialism ) పేర్కొన్నారు. విలువలకు ప్రాముఖ్యాన్నిచ్చే

తత్వమే సారాంశ వాదం. ఇది సమాజంలోని మానవ ప్రగతిని అన్ని అంశాల్లోనూ అన్ని దృక్పథాల్లోనూ ఆశిస్తుంది.

## 5 మానవ ప్రేమే మానవ ఆదర్శం

మానవ ప్రేమే మానవ ఆదర్శం అన్నది మానవునికి సంబంధించిన అతి ప్రాచీన సిద్ధాంతం. తరతరాలుగా మానవుల సంఖ్య అత్యధిక మవుతున్న కొలదీ మానవునిలోని ప్రేమతత్వం అడుగంటి పోతుంది. సంప్రదాయ కవులు ముఖ్యంగా మన భారతీయ సంప్రదాయకవులు ప్రేమ తత్వానికి అద్దం పట్టారు. మానవుడు తన తోటి మానవులను ప్రేమించాలన్న భావమే ఈ సృష్టిలోని ఇతర జీవరాసుల్ని కూడా ప్రేమించాలన్న భావానికి ఊపిరి పోసింది. ఈ భావమే విశ్వకవి రవీంద్రనాథ టాగూర్ లో మానవ మతమనే పేరుతో పరాకాష్టనందుకొంది. మానవుడంటే కేవలం శరీరం, మనస్సు మాత్రమే కాదు. అతడు భావోద్రేకాలకి, సంవేదనలకి, ప్రతి చర్యల కలితమయినవాడు. మానవుడు ప్రేమ, త్యాగ గుణాలకు మూలపురుషుడు. మానవులనిలో వ్యక్తిగత మానవుడున్నాడు. ఆ వ్యక్తిగత మానవుడే ఉన్నత మానవుడు. మానవులలోని అంతర్గత మూర్తి, మత్వమే ఈ బాహ్య ప్రపంచంలో సహజంగా సిద్ధమయిన సంబంధాన్ని నెలకొల్పుతుంది. విశ్వప్రేమకి మానవుడే కేంద్ర మన్నది రవీంద్రనాథ్ టాగూర్ సిద్ధాంతం. మానవుడు పుట్టుకతో సజ్జనుడే. మానవుడు పరిపూర్ణ మానవునిగా, రూపొందడానికి అవకాశముంది గాని అతనిలోని అహం మనోవికాసానికి అడ్డుగోడగా నిలుస్తుంది. తానొక మానవతానేతనని తెలుసుకొన్ననాడు అతడు ప్రేమ జీవిగా పరిణమించుట సత్యం. వ్యక్తిగత ప్రేమని గౌరవించినవారు విశ్వకవి రవీంద్రనాథ టాగూర్. వీరి ' The Religion of Man ' అనే గ్రంథం వ్యక్తిగత ప్రేమకి కరదీపికవంటిది. ఈ ప్రేమ కోసం స్వర్గం

భూతల స్వర్గంగానూ, దేవతలు మానవులుగానూ రూపొందాలనే ఆకాంక్ష కనబడుతుంది.[1] సంస్కృత సాంప్రదాయకవి కాళిదాసు మానవ ప్రేమ కి ప్రాముఖ్యమిచ్చారు. మేఘ సందేశ కావ్యం, శాకుంతల నాటకం ప్రేమ తత్వానికి ఎత్తిన పతాకలు. మానవుడు మరణించిన తరువాత పొందే ఫలితానికంటె మానవుడు ఈ లోకంలో పొందే ఫలితాలే మిన్న. మానవునికి మానవుడే గీటురాయి అన్నది మానవతావాద సిద్ధాంతం. కేవలం మానవునికి మాత్రమేకాదు, మానవ విలువలకి, ఆత్మాభివ్యక్తికి కూడా మానవుడే ప్రమాణం ఈ భావమే క్రమంగా మానవతావాదానికి మరో మలుపుగా పరివర్తించింది. అన్ని సత్యాలకి మానవుడే సామాన్యాంశాంగా అంగీకారయోగ్యమయిన వాటికన్నింటికి మానవుడే సామాన్యాంశంగా, అంగీకారయోగ్యమయిన వాటికన్నింటికి మానవుడే కేంద్రంగా భాసిస్తున్నాడు. ఈ వ్యాఖ్యానాలన్నీ టాగుర్ నవ్యతత్వశాస్త్రానికి ఆలంబనాలయ్యాయి. మానవతే వీరి ఆదర్శం. మానవత్వంలో దైవత్వం, దైవత్వంలో మానవత్వం కాంక్షించి లక్షించడం మానవతావాదంలో ఉంది. మానవునికి దేవునికి మధ్య అంతర్గత ప్రేమ బంధం నిత్యమై ఉంటుంది. దైవత్వ సిద్ధిని పొందాలనుకున్నవారు మానవుని మూలంగానే దానిని పొందగలుగుతారు. మానవుడు ఆధ్యాత్మికంగా ఎదగదలిచినపుడు ముందుగా మానవతాంశాన్ని గుర్తించాలి. దేవుని అనుగ్రహం వలన కొంత మంది యోగులకి అధ్యాత్మికత సహజగుణంగా అబ్బుతుంది. కాని సర్వసాధరణంగా సామాన్య మానవులలో మానవతా తాత్వికానుభూతికి లోనైన వారే ఆధ్యాత్మిక సిద్ధిని పొందగలుగుతారు వీరిలోని మానవతాద్యుత్కృష్టం ఆధ్యాత్మికోన్నతాదర్శాలకి చేరుకోడానికి మార్గదర్శిగా ఉంటుంది. మానవుడు దివ్యమానవుడుగా రూపొందడానికి పూర్వం మానవుడు మానవునిగా అతిశయించాలి.

---

(1). 'For the sake of this Love, heaven longs to become earth and Gods to become men'. – Tagore, The Religion of Man : Page No. 69

బౌద్ధమతంలోనూ, గాంధేయ వాదంలోనూ మానవ ప్రేమే సేవా రూపంలో ప్రసిద్ధాంశమై భాసిల్లుతుంది. మానవ జాతికి చేసే నిరంతర నిస్వార్థ సేవ వలన మానవుడు జీవన్ముక్తుడవుతాడు. మానవుడు మానవసేవ వలన ఈ ప్రపంచంలోనే ముక్తిని సాధించవచ్చు. ఈ విధమయిన మానవునికి పునర్జన్మంటూ లేక దేహముక్తుడవుతాడు. మానవతావాద సిద్ధాంతాలు మానవ సేవకి, మానవ క్షేమకి సమప్రాధాన్యాన్ని ఇస్తాయి. రెండూ సమతాదర్శాలే. ఈ కారణంగా మానవతావాదంలో మానవ క్షేమే మానవాదర్శంగా నిలిచింది. సాహిత్యంలో కవులు, రచయితలు ఈ ప్రక్రియకి ప్రాముఖ్యమిచ్చారు. వ్యక్తిగత ప్రేమ సాహిత్య క్షేత్రంలో కీలక పాత్ర వహిస్తుంది. వ్యక్తి ప్రేమ దివ్య ప్రేమగా రూపొందటం సహజం. వ్యక్తిగత ప్రేమని పరహిత మానవతావాదమని (Altruistic Humanism) అధ్యాత్మిక దివ్య ప్రేమ ని అధ్యాత్మిక మానవతావాదమని (Spiritualistic Humanism) చెప్పవచ్చు. ఒక వ్యక్తికి మరొక వ్యక్తి పట్లుండే సంబంధ ప్రేమే వ్యక్తిగత ప్రేమ. మానవునికి దేవునికి మధ్యనుండే అధ్యాత్మిక ప్రేమే దివ్యప్రేమ. మానవుడు మానవుని పట్ల ప్రదర్శించే ప్రేమే యదార్థమయినది. దీనికి అంతిమ ఆదర్శాలంటూ ఏవీలేవు. కాలగమనంతో బాటూ ఆధునిక సాహిత్యంలోని మార్పులకూ, పరిస్థితులకూ లోబడి మానవతావాదం భిన్న అభివ్యక్తులకు లోనయింది.

6 ఇతర విలువలకంటే మానవ విలువలే మిన్న:

విలువల సమస్య కేవలం తత్వశాస్త్రంలోనేకాదు, సాహిత్యంలో కూడా ఒక ముఖ్యమయిన అంశంగా భావించవచ్చు. విలువల్ని గురించి చర్చించే విషయాంశాన్ని మూల్యశాస్త్రమని (Axiology) పేర్కొనవచ్చు. విలువల్ని

బహిర్గత విలువలని, అంతర్గత విలువలని వర్గీకరించవచ్చు. భౌతిక విలువలు, ఆర్థిక విలువలు, మానసిక విలువలు ఇవన్నీ సాహిత్యపరంగా మనం చర్చించే విలువలు కవిత్వంలో విలువల్ని ఈ విధంగా వర్గీకరించవచ్చు. బౌద్ధిక విలువలు, నైతిక విలువలు, సౌందర్య విలువలు, బౌద్ధిక విలువల్ని సత్యమని, నైతిక విలువలు శ్రేయమని, సౌందర్య విలువ సుందరమని పేర్కొనవచ్చు. కవిత్వంలో సౌందర్య విలువలు ఇతర విలువల్ని అధిగమించిందని చెప్పవచ్చు. బహిర్ముఖ విలువలు, అంతర్గత విలువలన్న వర్గీకరణమేకాక విలువల్ని మరొక వర్గంగా కూడా విభజించవచ్చు. వస్త్వాశ్రయ, ఆత్మాశ్రయ విలువలని సాపేక్ష, నిరపేక్ష విలువలని పేర్కొనవచ్చు. కవిత్వం విలువల చైతన్యాన్ని గుర్తిస్తుంది. ఈ కారణం వల్ల మానవ జాతిని తీర్చిదిద్దే ప్రయత్నంలో కవిత్వమొక ఉన్నత పాత్రను ధరిస్తుంది. విలువలకు నిర్వచనం చెప్పడం కష్టసాధ్యం. తాత్విక దృక్పథం గల సాహిత్యంలో 'విలువ' 'శ్రేయం' 'శ్రేష్ఠం'. 'పరిపూర్ణం' అనే పదాలు విలువ అనే పదానికి సమానార్థకాలుగా ప్రయోగింపబడ్డాయి. లాటిన్ భాషలో (VALEO) పదానికి శక్తి అనే భావాన్ని, ఫ్రెంచ్‌లో VALEUR పదానికి శ్రేష్ఠమని, ఇటాలియన్ భాషలో VALORE పదానికి విలువ, వెల అనే భావాన్ని వ్యక్తీకరించాడు. ఈ విధంగానే భారతీయ దర్శనంలో విలువల చైతన్యానికి ఇష్టసాధన అనే భావాన్ని స్ఫురింపజేస్తుంది. మానవ విలువలు అనగా మానవునికి గౌరవాన్ని సంపాదింపజేసే విలువలని భావం.[8] మానవుని సుగుణం, మానవ సంక్షేమం, మానవ ప్రేమ, మానవాభివృద్ధి మొదలయిన గుణాలు మానవతావాదంలోని ముఖ్యాంశాలు.

---

[8] ఆధునిక కాలంలో విలువల ప్రాముఖ్యాన్ని పునర్వ్యవస్థీకరించారు. నేటి రచయితలు తమ రచనల్లో విలువల ప్రాముఖ్యాన్ని సహరిచితంగావిస్తున్నారు. ఈ మధ్యనే భారత ప్రభుత్వం యు.జి.సి విలువల ఆధారంగా విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని ఒక కమిటీని ఏర్పాటు చేసారు.

అన్ని విలువలకంటే మానవ విలువలే ఉత్కృష్టమయినవి. దీనికి ప్రధానంగా రెండు ముఖ్య కారణాలున్నాయి. ఈ ప్రపంచంలోని అన్ని విలువలు మానవ విలువలకు ఉపకరిస్తుందనేది మొదటి కారణం. అన్ని విలువలలోనూ నిరపేక్ష విలువలకు తరువాతి దయిన దైవమానవ విలువలు అధిక ప్రాముఖ్యాన్ని వహిస్తాయి. భారతీయ దర్శనంలో పురుషార్థాల్ని తెలుసుకోవడమే ఉత్తమ ధర్మంగా, ఉన్నత విలువగా పేర్కొన్నారు. మానవాత్మ సాక్షాత్కారమే సర్వాత్మభావంగా శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు పేర్కొన్నారు. ఆధునిక రచయితలు మానవ విలువలే ఉత్కృష్టములని వివరించేందుకు అనేక కారణాల్ని పేర్కొన్నారు. మానవుని సంవేదనలు మానవ పరిపూర్ణతకి దారి తీస్తుందనేది., మొదటి కారణం. మానవ సేవే మాధవ సేవ అనేది రెండవ కారణం. సంప్రదాయ సాహిత్యంలో వసుధైక కుటుంబ భావం మనకు సుపరిచితమయినదే, వేదకాలంలోని ఆర్యులు ఈ భావాన్ని విశ్వసించారు. ఈ భావమే అన్ని దేశాలలోనూ ఉందన్న విశ్వాసం రాధాకృష్ణన్ లో కనిపిస్తుంది. ఈ కారణం వలననే మానవత్వమతమే వీరి అభిమతంగా పరిగణిస్తున్నాం. ఆధునిక కాలంలో మానవ విలువలు ఇతర విలువలనుండి వేరు చేయబడ్డాయి. మత విలువల నుండి కూడా వేరు చేసారు. మానవ సంవేదనలకన్న మానవవిలువలు ఉన్నతమయినవి కావని భావించారు. కాని శ్రీ అరవిందులు తమ సమగ్ర తత్త్వశాస్త్రంలో మానవ విలువలు మానవ పరిపూర్ణతగా వ్యాప్తి చెందాయని విశ్వసించారు. నేడు మానవ విలువలు నిరపేక్ష విలువలకన్న సామాజిక విలువ లే సన్నిహితంగా ఉన్నాయి. ఈ కారణం వల్లనే ఆధునిక కాలంలో మానవతావాదం వ్యావహారిక వాదానికి సన్నిహితంగా కనిపిస్తుంది. వైజ్ఞానిక సాంకేతిక శాస్త్ర విజ్ఞాన పరిజ్ఞానం అభివృద్ధి చెందే కొద్దీ మానవ విలువలపట్ల గౌరవం సన్నగిల్లుతుంది.

యాంత్రిక విద్యుత్ వ్యాపారాలు నానాటికి వృద్ధిచెందుతున్నాయి. ఈ కారణం మూలంగానే ఆధునిక మానవునిలో మానవతా లక్షణాలు అడుగంటుతున్నాయి.

మానవుని వికరణకు సమకాలీన సాహిత్యం తోడ్పడాలి. ప్రాచీన కాలంలో సాంప్రదాయిక సాహిత్యం శ్రవణ, మనన, నిధిధ్యాసనమనే మూడు భూమికలకు కట్టుబడి ఉంది. ఆధునిక కాలంలో కవిత్వం మానవాభివృద్ధి, మానవ పరిపూర్ణత, మానవ ఆశయ సిద్ధి అనే మూడు భూమికలను ప్రధానంగా ఆశ్రయించిందని చెప్పవచ్చు. మానవ విలువలు ప్రధాన విలువలుగా దర్శింప బడ్డాయి. మానవ విలువలు కాక మరేతర విలువలన్నీ గౌణములని ఆధునిక మానవతావాదులు అభిప్రాయపడ్డారు. మానవుడే అన్నింటికీ గీటురాయని, మానవుడే అన్ని ప్రమాణాకరాలకు మూలమని, మానవుడు దినదినాభి వృద్ధి చెందాలనే విషయాలు మానవతత్వ శాస్త్రంలోని కొన్ని ప్రముఖ అంశాలు. మానవతావాద సిద్ధాంతాలు దేన్ని ఉద్దేశిస్తున్నాయో వాటిని మన ఆధునిక మానవులు ఆచరణలో ప్రవేశపెట్టలేక పోతున్నారు. ఇది నేటి ఆధునిక మానవునికి పట్టిన దుర్గతిని తెలియజేస్తుంది. ఈ పరిస్థితిని విలువల అరాచకత్వమని చెప్పవచ్చు. ప్రతిమానవుడు ఆర్థిక, సామాజిక, మానసిక, బౌద్ధిక విలువలలో ఏదో ఒక విలువకి ప్రాముఖ్యమివ్వాలని యత్నిస్తున్నాడు. దీని వలన మానవుని ఉపగమనంలో సమతకు స్థానం లేకుండా పోయింది. కొందరు ఆధునిక కవులు, రచయితలు రాజకీయ ఆదర్శాలను మార్గదర్శకాలుగా భావించడం వల్ల కొన్ని ప్రత్యేక విలువలకే ప్రాముఖ్య మిచ్చారు. దీని మూలంగా సమన్వతతో తులతూగవలసిన ఆధునిక కవిత్వం విలువల్ని ముఖ్యంగా మానవ విలువల్ని చిన్న చూపు చూస్తుందని చెప్పవచ్చు.

## 7 వసుధైక కుటుంబ నిర్మాణమే మానవ వాంఛితం

మానవ దృక్పథంలో వసుధైక కుటుంబ భావాన్ని పెంపొందింపవచ్చునని గాంధీజీ అభిప్రాయం. అన్ని జీవులలో నిక్షిప్తమయిఉన్న సంశ్లేషక శక్తిని ప్రేమ అని పేర్కొన్నారు. మానవ జాతిలోని ఈ ప్రేమ భావమే వసుధైక కుటుంబ భావాన్ని జనింప జేస్తుంది. మానవ సమాజోద్ధరణకి నడుంకట్టిన మానవతావాది అయిన గాంధీ ప్రేమ భావాన్ని జీవిత ధర్మంగా భావించాడు. ప్రేమ శక్తి, ఆత్మశక్తి, అనే ఈ రెండు గుణాలు వీరి అభిప్రాయంలో సమభావాలే. అవివేక శక్తిని, ప్రేమశక్తికి ఉన్న తారతమ్యాన్ని తరచి చూసారు. అవివేక శక్తి అసూయా దౌర్జన్యాలకి దారితీస్తుంది. ప్రేమ శక్తి అహింసా భావానికి, వసుధైక కుటుంబ నిర్మాణానికి పునాదిగా నిలుస్తుంది. వసుధైక కుటుంబమనగా మానవజాతి పయినున్న విశ్వాసం. మానవతావాదం సహన సహకారాలని ఉద్బోధిస్తుంది. ఏ కాలంలోనయినా ఏ దేశంలోనయినా మానవుడు మానవుడే. కులమత వర్గాలవలన మానవ జాతిని, ధర్మాన్ని వర్గీకరింపలేము. మానవ జాతి ప్రాదుర్భావం, గమ్యం, ఉద్దేశాలు ప్రతిచోటా ఒకే విధంగా ఉంటాయి. మానవునిలోని చైతన్య భావ సంకల్పం అతడు ఏ దేశంలో ఉన్నా ఒకే విధంగా ఉంటుంది. ఆకాంక్ష, కృషి ఈ రెండూ మానవుని తీర్చిదిద్దే సాధకాలు, మానవజాతి సమైక్యతని, మానవ జాతి అంతా ఒకటేనన్న భావాదర్శాన్ని స్ఫురింపజేసేదే వసుధైక కుటుంబభావం. మానవ జాతిపట్ల ప్రేమ భావాన్ని జీవిత ధర్మంగా భావించారు. మన జాతిపిత గాంధీ మానవ ప్రేమ లేనినాడు ఈ భూమిపయి మానవునికి మనుగడలేదు. ప్రేమ భావం వలన మానవునిలో మానసిక సమగ్రత పరిపక్వస్థితికి చేరుకుంటుంది.

మానవునిలోని ఈ సంశ్లేషక శక్తి, మానవులందరిని సన్నిహితుల్ని చేసి, సమైక్యతని ఆశిస్తుంది. మానవ జాతి సమైక్యతాభావం మానవుని ఉపచేతన(Sub-conscious) స్థితిలో నిగూఢమయి ఉంటుంది. ఈ సమైక్యతాభావాన్ని ఆధరించడమే మనందరి కర్తవ్యం. అప్పుడే మనమీ భూమిపయి స్వర్గ సామ్రాజ్యాన్ని స్థాపించవచ్చు. ఈ సందర్భంలో మనం టాల్‌స్టాయ్ మానవతా వాదాన్ని గాంధీజీ మానవతావాదంతో సరిపోల్చి చూడవచ్చు. మానవ సేవ మూలంగా మానవుడు ఈ ప్రపంచంలోనే సంపూర్ణసిద్ధిని పొందుతాడని గాంధీ, టాల్‌స్టాయ్‌ల దృఢ విశ్వాసం. ప్రేమ, అహింసా భావాలకు సౌమ్యగుణాలున్నాయని గాంధీజీ అభిప్రాయం. అవివేక శక్తికి విరుద్ధమయిన మానవ ప్రేమకే వీరు అత్యధిక ప్రాముఖ్యమిచ్చారు.

అవివేక శక్తికి వ్యతిరేకంగా ఆత్మశక్తిని ప్రయోగించాలని, ఆత్మ శక్తియన్నది ప్రేమ శక్తికి మరో పేరని వీరి అభిప్రాయం. మహాత్మాగాంధీ సాపేక్షకరమయిన మానవతావాదాన్ని ప్రబోధించారు. యదార్థమయిన ప్రార్థనలు అంతరంగిక వాక్కుకి లోబడి ఉంటాయి. మానవుని జీవిత విధానం ఉన్నతంగా రూపొందాలంటే మానవుడు మానవుడిలా ప్రవర్తించాలి. మానవసేవే సంపూర్ణసిద్ధికి మార్గమని విశ్వసించారు. దేవుని సిద్ధిని పొంద దలచిన వారు ఆ సిద్ధిని మానవ సేవ మూలంగానే పొందగలుగుతాడు. ఇదే బుద్ధుని జీవనస్మృతి, ఆదర్శం. గాంధీ గారి మానవతావాదం ప్రేమ, అహింసల్ని అలంబనగా చేసుకొని ఉంది. జెరెమి బెంతమ్ కూడా జనులందరి శ్రేయస్సుని ఆశించాడు. గాంధీజీ అందరి శ్రేయస్సుతోబాటు స్వచ్ఛత, వ్యక్తిగత సంపూర్ణతలు కూడా అవసరమని ఉద్బోధించారు. ఇతరులకు సేవ చేయుట వలన మానవుడు తనను తాను తెలుసుకోగలుగుతాడు. ఇదే వ్యక్తిగత సంపూర్ణతాదర్శానికి మార్గంగా భావించారు. గాంధీమానవతావాదం స్వయం సంపూర్ణతని, సామాజిక సిద్ధిని ఆధారంగా చేసుకొని ఉంది. మానవులలోని

ప్రేమ తత్వం దేవుని అస్తిత్వాన్ని అన్వేషిస్తుందని వీరు భావించారు. సహకారం, అన్యోన్యతలు మానవుని కనీస ధర్మం. 'అందరి శ్రేయస్సు' అనే భావం కొందరి శ్రేయస్సు కన్నా, అనేకమంది శ్రేయస్సు కన్నా ఉత్కృష్టమయినదని గాంధీ అభిప్రాయం. అందరి శ్రేయస్సు అనే భావంలో యధార్థ ముక్తి ఉందని వీరి సర్వోదయ ఆదర్శం ప్రబోధిస్తుంది. అంతేకాకుండా వీరి అంత్యోదయ ఆదర్శం బీద బిక్కి, అడుగు బడుగు వర్గాలవారి శ్రేయస్సుని ఆశిస్తుంది. వీరి మానవతావాదం సర్వోదయ, అంత్యోదయ ఆదర్శాల్ని విలోకిస్తుంది. గాంధీ మానవతావాదం విశ్వజనీన సహకారంతోబాటు పరస్పర సహనాన్ని కూడా ప్రోత్సహిస్తుంది. ఈ సందర్భంలో గాంధీజీ హృదయాన్ని అనంత సముద్రంలా వైశాల్యాన్ని పెంచడని ప్రవచించారు. కనుక ఇతరులకు మనం న్యాయనిర్ణేతలము కాకూడదు. ఎందుకంటే మన న్యాయాన్యాయాల్ని నిర్ణయించే పరమ న్యాయ నిర్ణేత మరొకడున్నాడన్న సంగతి విస్మరించకూడదు. గౌతమ బుద్ధుడు, మహాత్మాగాంధీ క్రోధాన్ని క్రోధ నిరోధక శక్తితో జయించాలని ప్రవచించారు. క్రోధ నిరోధక శక్తి అనగా ప్రేమతత్వమని వీరి భావం.

వ్యక్తిగత స్థాయిలోని సత్యం జాతీయ స్థాయిలోని సత్యంగా భావిస్తుంది. అన్ని దేశాల ప్రగతికి ఈ సత్యమే మహాప్రస్థానం. గాంధీ మానవతావాదం సార్వత్రికమయినది. మానవజాతి కంతటికీ సంబంధించిన తత్వమిది. వ్యక్తిగత పరిపూర్ణత మానవ జాతిలోని ప్రేమతత్వంతో సమీకృతమయి ఉంది. గాంధీగారి ఈ మానవతావాదాన్ని విశ్వజనీన మానవతావాదంగా పేర్కొనవచ్చు.

8. సాంప్రదాయిక మత సిద్ధాంతాలకు, అతి ప్రాకృతిక దృగ్విషయాలకు విరుద్ధమయినది

స్వామి వివేకానందులు తమకాలంనాటి సనాతన మత సిద్ధాంతాలని వ్యతిరేకించారు. జనసమ్మతమయిన మతంలోని అతి ప్రాకృతిక దృగ్విషయాలను బాహాటంగా విమర్శించారు. ఇతని అభిప్రాయంలో మానవతావాద మన్నది ప్రకృతి సిద్ధమయిన నదీజలం వంటిది. స్వచ్ఛంద నదీజలంలో మార్మిక మతాంశాలనే రంగులు రంగరించి పోయరాదని వీరి భావం. మానవునిలో మానవుని దర్శించడమే వీరి తత్త్వదర్శనం. వివేకానందుడు ఆచరణ యుక్త మానవతావాదంలో ప్రగాఢ విశ్వాసమున్నవాడు. ఏ తత్త్వమయితే మానవుడి భుక్తికి కూడా సన్మార్గాన్ని చూపుతుందో అదే మానవుడి యాథార్థ్యజీవితత్వం. తత్త్వశాస్త్రం అమూర్తభావం కాదు. వివక్షతకి, క్రియాశూన్యతకి వ్యతిరేక భావాలున్నవాడు శ్రీ వివేకానందుడు. నూతన మతంలో మానవుడిని ఒక నిస్సహాయ జీవిగా కేవలం దేవుని అనుగ్రహంపయి ఆధారపడిన వ్యక్తిగా చిత్రించారు. గతిశీల మత సిద్ధాంతంలో వివేకానందులు మానవుడు దైవ భావానికి ప్రతిమని భావించారు. వీరి మానవతావాదం మానవుడిలో ఒక దృఢవిశ్వాసాన్ని కల్పిస్తుంది. వీరి మానవతావాదం సామాజిక, వ్యక్తిగత శ్రేయస్సుల మూలాధారంగా ప్రోత్సహింప బడింది. వీరి మానవతావాదంలో మానవ స్వేచ్ఛకి ప్రాముఖ్యమివ్వబడింది. సనాతన మత సంప్రదాయం మానవుడిని అసమర్థుని చేసి కీడు తలపెట్టిందని

వీరి అభిప్రాయం.* వివేకానందుని గతిశీల మానవతావాదం (Dynamic Humanism) మానవుడిలోని ఆత్మని మేల్కొల్పి అతనికి భవిష్యత్తుపై దృఢ విశ్వాసాన్ని అంకురింపజేసింది. వివేకానందుని మానవతావాదం ప్రజ్ఞ ఆవేశాల, ప్రేమ దయాగుణాల మిశ్రమం. వీరి మానవతావాద సిద్ధాంతంలో విజ్ఞాన మత శాస్త్రాలు, కవిత్వం తత్వశాస్త్రాలు సన్నిహిత సంబంధమున్నవి. వీరి మానవతావాదం భవిష్యత్ మానవతావాదం. వివేకానందుల మానవతావాదం అన్ని కాలాలకీ అందరికీ సంబంధించిన తత్వం. వీరి తత్వం శోషణ విహీన సమాజంపయి ఆధారపడిఉంది. సమానత వీరి మానవతావాదంలోని ఉద్దిష్టఫలం. వీరి మానవతావాద ధోరణిని అనుశీలించినట్లయితే అది జీవకారుణ్య వాదంగా పర్యవసించిందన్న సత్యాన్ని మనం గమనింపవచ్చు.

అతి ప్రాకృతిక శక్తులలోనూ, వివేచనా రహిత మార్మిక సత్యాలలోనూ విశ్వాసంలేని మానవతావాదమే యదార్థమయిన మానవతావాదం. ఈ జీవితంలో కష్టాలనన్నింటిని తొలగించే మతమే వాస్తవమయిన మతం. వీరి మతంలో మానవతకి, ఆధ్యాత్మికతకి వ్యత్యాసంలేదు. మానవుడు ఆధ్యాత్మిక సిద్ధిని పొందదలచినపుడు మానవత మూలంగానే దానిని సాధించగలుగుతాడు. వీరి మానవతావాదం జన సంబంధమయి, జనసమ్మతమయిన అనేక ఆచార వ్యవహారాలకు విరుద్ధమయినది. భిన్న మతాలలోని

---

* వివేకానందులు తమ ఉపన్యాసాలలో అనేక సార్లు సాంప్రదాయిక మతాన్ని విమర్శించారు. ఇది మానవ ప్రగతి నిరోధకమని భావించారు. మతం, మానవ ప్రగతిని సూచించేదిగా ఉండాలని ఆశించారు. అందుకే నూతన హిందూ మతం ఉద్భుద్ధం కావాలని ఆరాటపడ్డారు. కొన్ని శాస్త్రీయ విలువల్ని, సంప్రదాయ విలువల్ని సమాదరించారు. మతం పేరుతో జరిగే మూఢాచారాలను తీవ్రంగా ఖండించారు.

'Vivekananda warned India, that a religion rooted in custom and convention becomes a "Shop-keeping religion" in which God becomes a means rather than the end'

Narvane, Modern Indian Thought, AsiamPublishing House 1964 - Page 101

మౌలిక సమ్మేకృతే వేరి మానవతావాదంలోని ముఖ్యసిద్ధాంతం. మానవ మతమే యధార్థమయిన మతం. సామాజిక సంబంధంలేని మతం యధార్థమయినది కాదు. మానవతా దృక్పథంతో అందరి శ్రేయస్సుని ఆశించే మతమే వాస్తవమయినది. సామాజిక ఆశయ సిద్ధికి మానవతావాదం ఎంత కృషి చేస్తుందో వ్యక్తిగత ఆశయ సిద్ధికి పరిపూర్ణతకి కూడా అంత తోడ్పడుతుంది. మానవ జాతికి సంబంధించిన వాస్తవాన్ని తెలుసుకోవాలంటే ఈ మత సంప్రదాయాలు అడ్డుగోడలుగా నిలుస్తున్నాయి. సూర్యుని సహజ కిరణాల్ని మబ్బులు ఏ విధంగా అడ్డగిస్తాయో ఆ విధంగానే ఈ మత సంప్రదాయాలు మానవుడిలోని సహజ మానవతని మానవాకాంక్షని అడ్డగిస్తున్నాయి. ఈ కారణం వలననే మానవతావాదం అనువర్తిత భావాలయిన సామాజిక భావ. ఉపయోగితావాద భావాల నుండి విభక్తింపబడింది. మానవునిలో సహజఅంతర్నిహిత ఉద్బుద్ధం చేసేది మానవతావాదం. సామాజిక శ్రేయస్సుని పెంపొందింప జేసే మానవతా వాదమే ఆదర్శ మానవతావాదం. సనాతన సంప్రదాయ భావాల నుండి సామాన్య మత భావాల నుండి మానవతావాదం సర్వ స్వతంత్రమయినదనే సిద్ధాంతం మానవతా వాద సిద్ధాంతాలలో అతి ముఖ్యమయిన అంశం. మతం ఉత్సాహాన్ని దివ్యావేశాన్ని కలిగించవచ్చు గాని మానవతావాదం మానవునిలో అనంత మానవతాభావాన్ని ఉత్సా పరుస్తుంది. మానవుడు లక్ష్య సిద్ధిని పొందుటే మానవతావాద పరమ లక్ష్యం. పాశ్చాత్య మానవతావాదం దాని సిద్ధాంతాలు, మతాన్ని, మానవతావాదాన్ని భిన్నాంశాలుగా పరిగణిస్తాయి. మానవతావాదం మతాంశంతో కలిసినపుడు తనకున్న శక్తి, సామర్ధ్యాన్ని పోగొట్టుకుంటుంది. మతం నుండి వేరయిన మానవతావాదం. స్వతంత్రంగా అనేక ఫలితాల్ని సాధిస్తుంది. ఈ కారణంగానే మానవతావాదం పాశ్చాత్య యూరప్‌లో పునరుజ్జీవనకాలంలో అంతగా అభ్యుదయ ప్రగతిని అందుకుంది.

తోటి మానవునిపయి తనకుండే విశ్వాసం మూలంగానే మానవుడు తననుతాను తెలుసుకోగలుగుతాడు. ప్రతి మానవునిలోనూ అంతర్నిహితంగా కొన్ని శక్తులుంటాయి. మానవుడు అనంత శక్తి స్వరూపుడు. మానవుడు ఏనాడయితే నిగూఢమ్మైన ఈ అనంత శక్తుల్ని గుర్తిస్తాడో ఆనాడే అతని కష్టాలనన్నింటినీ తొలగించుకొనే శక్తి మంతుడవుతాడు. మానవత్వమే మానవతావాద సిద్ధాంత లక్షణం. ఈ విధమయిన మానవతావాదం భారత దేశంలో బుద్ధుని బోధిసత్వ ఆదర్శాల మూలంగా ప్రబోధింపబడింది. బుద్ధుడు అతి భౌతిక సత్యాలకి సంబంధించిన వాటిని గురించి ప్రశ్నించవద్దని తమ అనుచరుల్ని ఆదేశించాడు. బుద్ధుని మానవతా వాదం వివేకానందుని మానవతావాదంలో ఈ ప్రాపంచిక సమస్యలకు, సంఘటనలకు ప్రాధాన్యమిచ్చింది.

9 మానవతావాదం పరిణామ సూత్రంగా అన్ని అవరోధాల్ని అధిగమిస్తుంది

మానవతావాద సిద్ధాంతాలలో అతి ముఖ్యమయిన సిద్ధాంతం పరిణామాత్మక ఆదర్శం. ఈ పరిణామాత్మక ఆదర్శం వలన మానవజాతిలో, దేశాలలో మానవతావాద దృక్పథంలో ప్రతి బంధకాలుండవు. మానవతావాదంలోని ప్రేమభావం మానవజాతిని, మానవ పాక్షికాభిప్రాయాల్ని అధిగమించింది. ఈ కారణం వలన మానవతావాదాన్ని పరిణామాత్మక మానవతావాదమని (Evolutionary Humanism) లేక అతీత మానవతావాద మని ( Trans-Humanism ) పేర్కొన్నారు. మానవుని జీవిత పరమార్థ సిద్ధి మానవుడి భవిష్యత్ పరిణామాన్ని బట్టి ఆధారపడి యుంటుంది. ఈ సృష్టిలోని జీవరాసులన్నింటి కంటె మానవుడు సర్వోన్నతుడై ఉన్నాడు. మానవుడు పరిణామాత్మక సాధనని ఎంతవరకుపయోగించుకోవాలో అంతవరకు దానిని ప్రయోగించుకున్నాడు. ఉదహరణంగా ప్రాకృతిక వరణం (Natural Selection)

అనుకూలనీయత.( Adoptation ) జీవన సంగ్రామం - ఇవన్నీ మానవుని లక్ష్యసిద్ధిని పరిపూర్తిగావించాయి. జీవ పరిణామం ఆధునిక మానవునికి పరమార్థ సాధనలో స్పష్టతని చేకూర్చి అతనికి మరింత వన్నె తెచ్చింది. మానసిక పరిణామం సామాజిక పరిణామం, సాంస్కృతిక పరిణామం - ఇవన్నీ జీవ పరిణామం కంటే అతి ముఖ్యమయినవిగా భావింపబడుతున్నాయి. ప్రతి మానవుడు తనలోని చైతన్యవంతమయిన ఉద్దేశాలతో పరిపేక్షింపబడుట వలన అతడు స్వభావసిద్ధమయిన ఆదర్శాల వయిపు ఆకర్షింపబడుతాడు. కొంత కాలం వరకు ఈ విశ్వ ప్రపంచంలో మానవునికి ప్రత్యేక స్థానమంటూ లేకుండా పోయింది. ఈ సృష్టిరాశిలో అతడూ ఒక అంశంగా భావింపబడ్డాడు. కాని ఈ జీవపరిణామం వలన మానవుడు ప్రత్యేకతని సంతరించుకున్నాడు. తన బుద్ధి కౌశలం వల్ల ఈ సృష్టిలోని జీవరాసులకంటే తానే ఘనుడను భావాన్ని కలుగ జేసుకొన్నాడు. జీవాజీవులలో తానూ ఒకడన్న భావాన్ని ఛేదించుకొని తానొక ప్రత్యేక లక్ష్యమున్న విశిష్ట వ్యక్తినని నిరూపించుకున్నాడు. అతడు అంతరాలోచనా సముదాయానికి చెందినవాడు. ఈ భావాలన్నీ పరిణామాత్మక మానవతావాదంలో నిక్షిప్తమై ఉన్నాయి. పరిణామాత్మక లేదా అతీత మానవతావాదంలో మానవ పరిణామం ఒకే రీతిలో కాక అనేక రీతులలో కొనసాగుతుందని భావిస్తున్నారు. మానవ పరిణామం రెండు విధాలుగా ఏర్పడుతుంది. మొదటిది మానసిక - సామాజిక పరిణామస్థాయి రెండవది సామాజిక - సాంస్కృతిక పరిణామ స్థాయి. మానవుడు స్వయంభ నియమాధీన సాధనవంటివాడు. క్రమ వికాస జీవి మానవుడు. అధిక విస్తృతికి, నిశ్చిత విస్తృతికి మానవుడే మూలకారణం. మానవతావాదం ఉన్నత సూత్రాలతో మానవుడు అభ్యుదయ పథంవయిపు నడిపింపబడుతాడు. కష్టాలకి ఎదురొడ్డి పోరాడుటే మానవ జీవితం మానవాభివృద్ధి కోసం నడిపే పోరాటమే మానవ జీవిత

లక్ష్యం. వీటన్నిటిని మించిన మరొక సత్యం మానవునిలోని అంతర్నిహితమయిన భావ్యతాశక్తి. ఈ శక్తిని గుర్తించుటే మానవ చరిత్ర పరమార్థం. హేతుబద్ధమయిన ఆలోచనలు, భాషా సాహిత్యోపదేశాలు అంత ముఖ్యమయినవి కావు. మానవునిలోని అంతర ఇచ్ఛ, అంతర స్వభావమన్నవి ప్రధానమయినవి. ఈ ప్రస్తుత ప్రపంచంలోని మానవుని పాత్రకంటె అతని భవిష్యత్ లక్ష్యాలకే అతీత మానవతావాదం అధిక ప్రాధాన్యమిస్తుంది. మానవుల అభివృద్ధి, భవిష్యత్తులు అనంత పరిణామం కలవి. అనుభవ జ్ఞానం మూలమయిన జ్ఞానం అతీత మానవతావాదంలోని ఒక ముఖ్యాంశం. ఈ అనుభవ జ్ఞానం పరిణామ ప్రక్రియలో ప్రధాన పాత్ర వహిస్తుంది. మానవుడు చైతన్యశీలి. చైతన్యంతో కూడిన మానవతావాదంలో మానవ చైతన్యం రెండు విధాలుగా వ్యాప్తిలో ఉంది. ఒకటి ఆధ్యాత్మిక పరమయిన ప్రగతిని సూచిస్తుంది. మరొకటి ప్రాపంచిక ప్రగతిని నిర్దేశిస్తుంది. పరిణామాత్మక మానవతావాదం మానవజాతి సమగ్ర సమైక్యభావాన్ని ఆశిస్తుంది. సామాన్య ఆదర్శాల సంగమమే దీని లక్ష్యం. ఈ మానవతావాదం రెండంశాలకి ప్రాముఖ్యమిస్తుంది. వైయక్తిక మానవుడిని, నూతన సదవకాశాలని గుర్తిస్తుంది. ఆధునిక కాలంలో ఆధ్యాత్మిక, విజ్ఞాన శాస్త్రాల సమన్వయమే అతీత మానవతావాదం. మానవుడి సహజ స్వభావ నిర్ధారణ లపదే మానవునికి మానవుడే ప్రమాణం, విశ్వానికంతటికి మానవుడే గీటు రాయి అనే ఈనాటి మానవతావాద సిద్ధాంతాలకు విలువ లేకుండా పోతుంది. మానవుడు సంఘ జీవి. సంస్కృతికి సాధనం. ప్రకృతి పరిణామానికి మానవుడే ప్రమాణం. ఇవి ఆధునిక మానవతావాద సిద్ధాంతాంశాలు. పై ఆదర్శాలతో మేళవించిన

మానవతావాదం మానవ తత్వశాస్త్రంగా పరిపూర్ణతని సాధించింది. సామాన్య జీవిత పరిధుల్ని మించిన మానవ ప్రేమని అతీత మానవతావాదమని పేర్కొనవచ్చు. తాత్విక మానవశాస్త్రంపయి ( Philosophical Anthropology ) పరిణామాత్మక జీవశాస్త్రం నెరపిన ప్రభావ ఫలితమే ఈ మానవతావాద ధోరణి ఈ మానవతావాదంలో మానవుని లక్ష్యసిద్ధికి తుది యన్నది లేదు. అన్నింటి కంటె మానవుడికే ప్రాముఖ్యమిచ్చుట ఈ సిద్ధాంత ప్రథమ లక్షణం. పరిమిత పరిణామ లక్ష్యం ఈ మానవతావాద సిద్ధాంతపు ద్వితీయ లక్షణం. ఆంతర సన్నిహితత్వం, పరస్పర ప్రేమతత్వాలు కులమతాల కట్టుబాట్లు లేనపుడే సాధ్యమనేది మానవతావాదం చెప్పే మరో ముఖ్య విషయం. ఈ ప్రపంచంలోనే మానవుడు పరిపూర్ణ సిద్ధిని పొందుతాడనే సత్యం ఈ సిద్ధాంతంలోని మౌలిక గుణం. పరిణామ జీవశాస్త్రం అతీత మానవతావాదాన్ని ప్రభావితం చేసినందువలన కొందరు తాత్వికులు, శాస్త్రజ్ఞులు దీనిని శాస్త్రీయ మానవతావాదమని ( Scientific Humanism) కూడా పేర్కొన్నారు.

10 మానవ పరిపూర్ణత, సమైక్యతలు మానవత్వ సిద్ధిక దోహదాలు

మానవ ఐక్యతాదర్శమనే నూతన మానవతావాదాంశాన్ని శ్రీ అరవిందులు తీర్చిదిద్దారు. ఈ మానవతావాదాన్నే సమగ్ర మానవతావాదంగా పేర్కొన్నారు. సమాజంలో మానవుడు పరిపూర్ణుడుగా రూపొందుటే ఈ సమగ్ర మానవతావాద మౌలిక లక్షణం. శ్రీ అరవిందులు తమ తత్వదర్శనంలో ఐదు మానసిక పరిపూర్ణతల్ని వివరించారు. అవి శ్రద్ధ, విశ్వాసం, అకాంక్ష, భక్తి, శరణం. ఈ ఐదు మానసిక పరిపూర్ణతలు ఆధునిక కాలంలోని మానవతావాద ధోరణికి అత్యవసరం. సమగ్రవాదంలో ( Integralism ) మానవతా వాద మొక అంశంగా భావిస్తుంది. కాని మానవతావాదంలో సమగ్రవాదం నిర్దిష్టంగా ఎంతవరకుందో చెప్పలేం. ఈ రెండూ పరస్పర ఆధారాలు.

ఈ రెండింటికీ మధ్య అంశాంశులసంబంధముంది. ఈ సన్నిహిత సంబంధం మానవ సమాజ మానవీకరణకు అవసరం. సమాజ పరిణామానికి ఇదొక్కటే కాదు దేవుని అనుగ్రహం కూడా ముఖ్యమే. ఈ మానవతావాద సిద్ధాంతాలు మానవ జాతి సంపూర్ణతకి ముఖ్యాంశాలు. మానసీకరణ (Psychicisation ) కూడా మానవతావాదంలోని ఒక అంశమే. మానవ మానసీకరణం మానవ ఐక్యవాదానికి దారితీస్తుంది. మానవ జాతినంతటినీ సామూహిక సముదాయంగా ఏర్పాటు చేసినంత మాత్రాన యదార్థమయిన మానవ ఐక్యతని నెలకొల్పలేము. దేశాల మధ్య ఒడంబడిక, వ్యక్తుల మధ్య ఒప్పందాలు మానవ ఐక్యతని స్థాపించలేవు. మానవ ఐక్యతని పెంపొందింప చేయాలనే సమస్యకిది పరిష్కార మార్గం కాదు. నిర్దిష్ట విషయాన్ని క్రమ పద్ధతిలో నిర్వహించుట వలన, యథార్థ సత్యాలవలన ఈ సమస్య పరిష్కృతంకాదు. మానవ ఐక్యతని పెంపొందింప చేయడానికి వ్యక్తిగత సంసిద్ధత పరిణామం ముఖ్యమయినవి. వ్యక్తిగత పరిపూర్ణత ఈ మానవతావాదంలోని మరొక ముఖ్య సిద్ధాంతం. మానవ పరిపూర్ణత వ్యక్తిగత పరిపూర్ణతని నిర్దేశిస్తుంది. ఈ మానవతావాదంలో మానవత్వం, దివ్యత్వం అనే అంశాలకు సంపూర్ణంగా సమాన ప్రతిపత్తి ఉంది.*

---

*సమగ్ర మానవతావాదం ఒక నూతన సిద్ధాంతం. ఇది వ్యక్తిగత వికాసాన్ని తద్వారా సామాజిక ప్రగతిని ఆశిస్తుంది. ఈ రెండు పరస్పరం ఆధారపడి ఉన్నాయి. మానవుడు ఏ విషయాన్ని అవగతం చేసుకోవాలన్నా దానికి సమాజమే ప్రధాన రంగం. సమాజం మూలంగానే మనవతా భావాన్ని ఆధ్యాత్మిక భావాన్ని దర్శించగలడు.

పదార్థం, జీవం, మనస్సు - వీటి ఆదర్శ సమన్వయమే మానవుడు. మనస్సనేది ఒక స్థాయి. మనస్సు మూలంగా మానవ ఐక్యతాదర్శాన్ని సాధించలేం. మనస్సు కంటె అతీతమయినది. జ్ఞేయచ్చైతన్యం , అదే అధి మనస్సు (Supermind) అధి మానవ భావం ( SUPERMAN )ప్రస్తుత మానవునికి కొత్త ఆశని, జీవితాపేక్షని కలుగజేస్తుంది. చిత్పురుషుడు లేక మానసిక జీవి సమైక్య మానవతావాదానికి కీలకం వంటివాడు. అన్నమయ, ప్రాణమయ, మనోమయ పురుషుపయి చిత్పురుషుని ప్రత్యక్ష ప్రభావముంది. ప్రస్తుత సమాజం అమానుషత్వానికి, దానవత్వానికి లోనయ్యింది. ఈ కారణం వలననే మానవుని అంతరంగిక జీవిత పరిశోధన సమగ్ర ప్రక్రియలు అతి ముఖ్యమయినవిగా భావిస్తున్నాయి. సమగ్ర మానవతావాదంలో మానవుని అస్తిత్వానికి మూడు భూమికలున్నాయని పేర్కొనవచ్చు. సత్య స్థానము సత్య, అసత్యల స్థానము, అసత్య స్థానాలలో మానవీకరణ సుసాధ్యము. మానవుడు మానవ ఐక్యతాదర్శాన్ని, దేశాలు ప్రపంచ సమైక్యతని ఆశించవచ్చు. సమగ్ర మానవతావాద దృక్పథంలో మానవుని ఇచ్ఛకి, జీవితాపేక్షకి అనంత శక్తి ఉంది. ప్రేమ శక్తి, ఐక్యతాదర్శ భావాలు మానవునిలో నిక్షిప్తమయి ఉన్నాయి. మానవత, మానవ జాతి ఆకాంక్ష. సమగ్ర మానవతావాదంలో శ్రీ అరవిందుల చైతన్యవ్యాప్తిని ఆశించారు. ఈ మానవతావాదంలో మానవుడు ఉన్నత విజ్ఞానం వల్ల ప్రోత్సహింపబడే అవకాశాలున్నాయని, హేతువు అప్రధానమని, మానవ పరిణామానికి జీవిత విలువలే ప్రధానమయినవని పేర్కొన్నారు. ఈ మానవతావాదంలో మానవ జీవన విధానం సుఖదాయకము శ్రేష్ఠదాయకము. చైతన్యం సహజ ప్రక్రియని అధిగమిస్తుంది.

చైతన్య వ్యాప్తి, సమగ్ర మానవతా వాదానికి మూలం ప్రకృతి సర్వోన్నతమయి ఎన్నడూ మానవునిపయి అధిపత్యాన్ని వహించలేదు కొన్ని మానవుడే ప్రకృతిని స్వాధీనపరచుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. సమగ్ర మానవతావాద దృకృథంలో మానవుడు మానసిక సంఘర్షణ నుండి విముక్తిని పొందగులుగుతాడు. పరిణామ సూత్రాలతో అంతరంగిక, వ్యక్తిగత మానవుడు పర్యవేక్షింపబడుతాడు.

సమగ్ర మానవతావాదంలో మానవుడు మానవునిగానే అంతంకాడు. అతడు నిత్యం ఉన్నత మనిపించే ఏదో ఒక అంశాన్ని పరమావధిగా గోచరిస్తాడు. ప్రకృతి సజీవ ప్రయోగశాలలో జంతువు నుండి మనిషి ఉద్భవించినట్లు మానవుని నుండి అది మానవుడు ఉద్భవిస్తాడు. సమగ్ర తత్వశాస్త్రంలో సమగ్ర మానవతావాదం ఒక నూతన స్థానాన్ని ఆక్రమించుకుంది. మానవుడు ఆధ్యాత్మిక జీవి. మానవుడు కేవలం మానసిక జీవి మాత్రమే కాదు. మానవుడు అధ్యాత్మిక సత్యవాది, అధిమానసిక జ్ఞానాన్వేషి. ఈ మానవతావాదం అహంకారపూరిత అజ్ఞానాన్ని బహిష్కరిస్తుంది. ఈ మానవతావాదంలో సామాన్యంగా మనం అనుకునే మానవతావాద సిద్ధాంతాలకు ఉన్నత స్థానం కల్పింపబడింది. పరిపూర్ణ సిద్ధికోసం మానవునికి మానవునికి మధ్య సన్నిహిత సంబంధమొక్కటే చాలదు. తోటి మానవుని పట్ల చూపే ప్రేమ వలన ఐక్యతని పెంపొందింపజేయవచ్చు. ఐక్యత అనేది మానవుని పరమ లక్ష్యంకాదు. అతడు అధ్యాత్మిక గమనాన్ని పొందదలిచినపుడే అతనిలోని ఐక్యతాదర్శం భాసిస్తుంది. శ్రీ అరవిందుల అభిప్రాయంలో మానవుడు మానవతాంశాన్ని మించి ఒక అడుగు ముందు ఉన్నట్లయితే అతడే అసలయిన మానవునిగా గుర్తించబడతాడు. శ్రీ అరవిందుల అభిప్రాయంలో మానవుడు దివ్య పరిణామానికి భూమికగా

ప్రవర్తిల్లుతున్నాడు. ఈ భూమిపై దివ్య జీవనానికి అతడే లక్ష్యం. దివ్య సూత్రాల ననుసరించుటే మానవ ధర్మం. ఆ విద్యనుండి స్వతంత్రించిన మానవుడు సమగ్ర జ్ఞానాన్ని సాధించగలుగుతాడు. సమగ్ర మానవతావాదంలో చైతన్యవంతమయిన ఐక్యత అసలయిన ఐక్యతాదర్శంగా భావింపబడుతుంది. సమగ్ర మానవతావాదం చైతన్యవ్యాప్తికి, వ్యక్తిగత పరిణామానికి, మానవుడు ఉన్నత మానవునిగా రూపొందడానికి అధిమానసిక బోధకి ఎక్కువగా ప్రాముఖ్యమిస్తుంది.

# మానవతావాదం ప్రాక్పశ్చిమ తాత్త్విక దృక్పథాలు

మానవతావాద మొక విశ్వమానవతత్వం. ఆధునిక సాహిత్యంలో మానవతా వాదం అనేక విధాలుగా ముందడుగు వేసింది. ఆధునిక కవిత్వంలో ఈ వాదం విభిన్న రూపాలతో ప్రవర్తిల్లింది. మానవతావాదంలోని సమకాలీన ధోరణులు * సమకాలీన తెలుగు సాహిత్యాన్ని ప్రభావితం చేసాయి. ఉదా.

1 అతీత మానవతావాదం (Trans Humanism )
2 సృజనాత్మక మానవతావాదం (Creative Humanism)
3 విశ్వజనీన మానవతావాదం (Universalistic Humanism)
4 శాస్త్రీయ మానవతావాదం (Scientific Humanism)
5 సమగ్ర మానవతావాదం (Integral Humanism)
6 క్రైస్తవ మానవతావాదం (Christian Humanism)
7 ఆధ్యాత్మిక మానవతావాదం (Spiritual Humanism)
8 నైతిక మానవతావాదం (Ethical Humanism)
9 పునరుజ్జీవన మానవతావాదం (Renaissance Humanism)
10 మౌలిక మానవతావాదం (Radical Humanism)

మొదలయిన రూపాలతో మానవతావాదం ప్రత్యక్షంగానో తెలుగు కవిత్వాన్ని ప్రభావితం చేసిందని చెప్పవచ్చు. కాలక్రమంగా మానవతావాదం విభిన్న రూపాలుగా అభివృద్ధి చెందింది. ఈ విభిన్న రూపాలన్నీ పరస్పర భేదాన్ని పేర్కొనడానికి వీలులేనంతగా వికాస మొందింది. మానవతావాద ధోరణులలోని తారతమ్యాన్ని గుర్తించే సౌలభ్యం లేకపోయినప్పటికిని మానవతావాదంలోని దృక్పథాలని వివిధ కోణాల నుండి దర్శించే ప్రయత్నం అవసరం.

---

* అభివృద్ధి చెందే విజ్ఞానం వలన మానవతా వాదంలోని వివిధ రూపాల వర్గీకరణకు సౌలభ్యం లేకుండా పోయింది. కొందరు ఆస్తికుల అభిప్రాయముల ఆధారంగా కొన్ని ధోరణులను మాత్రమే ఇక్కడ అధ్యయనం చేయడం జరిగింది.

## అతీత మానవతావాదం[1]

ఈ తత్వానికి మూలపురుషులయిన సర్ జూలియన్ హక్స్లే (Sir Julian Huxley) ఆధునిక యుగంలో పరిణామాత్మక జీవ శాస్త్రానికి మైతాళికులు. మానవుడు పరిణామజీవి అని, భవిష్యత్తు పరిణామానికి మానవుడే మూలమని వీరి అభిప్రాయం. రెండున్నర కోట్ల సంవత్సరాల పరిణామాత్మక చరిత్ర తరువాత మానవుడు ఒక ఉన్నత స్థాయికి చేరుకో గలిగాడు. పరిణామ శక్తుల్ని అత్యధికంగా వినియోగించుటం వలన మానవుడు నేడీ స్థితికి చెరుకోగలిగాడని చెప్పవచ్చు. మానవుడు అనేక విధాలుగా వృద్ధిచెందాడు. జీవధర్మానుసారమయిన పరిధిలోనే కాక ఇతర రంగాలలోకూడా అభివృద్ధి చెందాడు. పరిణామ రూపాలు కొన్ని వ్యక్తిలో నిర్దిష్ట పద్ధతిని కల్పించాయి. ఉదా. జీవ సామాజిక రూప పరిణామం (Bio-Social form of Evolution) సామాజిక - సాంస్కృతిక రూప పరిణామం (Socio- Cultural form of Evolution) వ్యక్తిలో నియతిని కల్పించి, అతనికొక నూతన రూపాన్నిచ్చి, చైతన్యవంతునిగా రూపుదిద్దాయి. చైతన్యస్ఫూర్తి మానవునికి మార్గదర్శక మయింది. మానవ జాతి పట్ల మానవునికి ప్రేమ, సంబంధ బాంధవ్యాలు పెంపొందాయి. సృష్టిలో మానవుడు ప్రధానవ్యక్తిగా, వక్తగా రూపొందాడు. మానవ ప్రేమ కేవలం మానవ జాతికే పరిమితం కాలేదు. ఈ ప్రేమభావం ఈ సృష్టిలోని జీవజాలానికి అనువర్తిస్తుంది. ఆంతరంగిక ఆలోచనా సరళికి మానవుడే మూల పురుషుడు. హేతుబద్ధమయిన ఆలోచనా విధానాన్ని అతడుపయోగించుకొన్న ప్పటికీ దానిమీదే పూర్తిగా ఆధారపడి ఉండలేదు. తన చైతన్య శక్తినే అలంబనగా చేసుకొని ఉన్నాడు. నూతనమయిన పరిణామాత్మక దృష్టితో మానసిక - సామాజిక దృక్పథాన్ని పెంపొందింప జేయడానికి మానవుడు యత్నిస్తున్నాడు. కేవల జ్ఞాన (Absolute

---

1. Sir Julian Huxley, New Wine for New Bottles, Chatto and Windus, London 1957

Knowledge) సముపార్జనానికిదే మార్గం. మానవ పరిణామానికి పరిమితిలేదు. మానసిక - సామాజిక పరిణామ రంగంలో అభివృద్ధి చెందినంతగా మరి ఏ ఇతర రంగాలలోనూ మానవుడు ప్రగతిని సాధించలేదు. సాంస్కృతిక స్థాయిలో మార్పుని ఆశించటం మానవ నైజం. లౌకికంగా భిన్నత్వ ఏకత్వాలని గురించి తెలుసుకోవాలనే కుతూహలం మానవ జాతికి సహజం. మానవుడికి బాహ్య జీవన విధానానికంటే అంతరంగిక జీవిత విధానమే ప్రధానం. మానవుడు కరుణార్ద్ర హృదయుడు. మానవతా దృక్పథమున్న మానవుడు మరొకరి ప్రేమకి అర్హుడని నిరూపించవచ్చు. తన జాతి అభివృద్ధిని, సంసిద్ధిని కాంక్షించేవాడు మానవుడు.

మానవుడు బాధ్యతాయుత నైతిక జీవి. తనలోని అంతర్నిహిత శక్తిని గుర్తించేందుకు ప్రయత్నిస్తాడు. మానవుడు ఒక వయిపు నుండి తనలోని ఈ శక్తిని గుర్తించేందుకు ప్రయత్నిస్తూ మరొక వయిపు ప్రేమాభిమానాల మూలంగా మానవజాతిని సేవించాలని సంకల్పిస్తాడు. ఇదే అతీత మానవతా వాదంలోని సారాంశం. మానవుడు మౌలిక సత్యానికి మూల పిండంగా, నూతన పరిణామానికి భూమికగా, నూతన చైతన్యానికి ఆలంబనగా భాసిస్తున్నాడు అవకాశమిస్తే మానవుడు ఈ లోక సామాన్యమయిన పరిమితుల నన్నింటినీ దాటివేయాలని ప్రయత్నిస్తాడు. ఇది అతని ఇచ్ఛకు సంబంధించిన కార్యం. అతీత మానవతావాదంలో అంతరంగిక ఇచ్ఛా ప్రధాన మయినది. ప్రస్తుత పరిణామ ప్రక్రియలో మానవునికి విశిష్ట స్థానం కల్పించబడింది. అతడు తన లక్ష్య సాధనలో అభ్యుదయ మార్గాన్ని చేస్తాడు. మానవ పరిణామానికి మానసిక - సామాజిక ప్రక్రియలు, సామాజిక సాంస్కృతిక ప్రక్రియలు తోడ్పడతాయి. అతీత మానవతావాదం ఈ ప్రక్రియలకు ప్రాధాన్యమిస్తుంది. ఏ అంశాన్ని ఆధారంగా తీసుకొని ఈ మానవతావాదాన్ని పరిణామాత్మక మానవతావాదమని గాని

అతీత మానవతావాదమని గాని పేర్కొనవచ్చు[1]. ఇది వివిధ దేశ భాషలపయి కూడా ప్రభావాన్ని నెరపింది. చార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన ప్రాకృతిక వరణము (Natural Selection) యోగ్యతా జీవనము (Survival of the fittest) అనే జీవశాస్త్ర సంబంధమయిన సిద్ధాంతాల్ని అతీత మానవతావాద సిద్ధాంతం మెరుగుపరచింది. మానవుడు ప్రకృతి ధర్మాను సారమయిన విషయాల్లోనే శ్రద్ధాసక్తులు కలిగి ఉంటాడు. మానవుని భవిష్యత్తుని మానవుడే దర్శించగలడని అతీత మానవతావాద సారాంశం. మానవ వ్యక్తిత్వ నిరూపణ, ఆధునిక మానవుడి శక్తి, సామర్థ్యాలని గుర్తించుటం, జ్ఞానాభివృద్ధి దాని ఆవశ్యకత, నూతన చైతన్యాన్ని గురించి జాగృతి - మొదలయిన అంశాలన్నీ అతీత మానవతావాదంలోని మౌలిక సూత్రాలు. ఈ వాదం అంధ విశ్వాసాల్ని విశ్వసించదు. ఆధునిక పరిస్థితులకనుగుణమయిన వాటినే విశ్వసిస్తుంది. మానవుడు తన బాహ్య స్వభావానికి సరియయిన పద్ధతిలోనే శిక్షణ నివ్వగలడని అతీత మానవతావాదం ఆశిస్తుంది. విలువల్ని గురించి నీచే, జూలియన్ హక్స్లేలు అభిప్రాయంలో భావసామ్యముందని చెప్పవచ్చు. వీరిరువురూ ఏదో ఒక మార్గాన్ని చేపట్టి ఒక పద్ధతిని ఆశ్రయించి మానవ మూల్యాలకు విలువ కట్టాలని నిర్ణయించారు. వీరిరువురూ మానవతావాదంలో ఆశావాదాన్ని కూడా ప్రవేశపెట్టారు. మానవుడు స్వయం కృషితో తన భవిష్యత్తుని తానే తీర్చిదిద్దుకోగలడని వీరి అభిప్రాయం. అతీత మానవతావాదం నిర్దిష్టమయిన మానవ లక్ష్యాల్ని గురించి పేర్కొనలేదు. ఆధునిక కాలంలో ఆధ్యాత్మిక, విజ్ఞాన శాస్త్రాల సమన్వయాన్నే అతీత మానవతావాదంగా పరిగణించవచ్చు. ఆధునిక సాహిత్యంలో దీని ప్రభావం ప్రత్యక్షంగా కనిపిస్తుంది. ప్రపంచ రచయితలందరూ ఈ ఆలోచనా ప్రక్రియను స్వీకరించిన వారే. సాంకేతిక

---

1. Julian Huxley, New Bottles for New Wine, Chatto & Windus, London, 1957 Page No. 260-62

విజ్ఞాన శాస్త్రాలు, వాటి దుష్ప్రభావ ఫలితాలతో విసిగిపోయిన కొందరు రచయితలు సాహిత్య సేవకోసం, అభివృద్ధికోసం అతీత మానవతావాద ఆదర్శాలవైపు దృష్టిని మళ్ళించారు. ఇది మానవుడిలో దృఢ విశ్వాసాన్ని అంకురింప జేసింది. మానవునికి మానవుడే ప్రమాణం, అన్ని వస్తువులకూ మానవుడే గీటురాయి అనే భావాలకంటె అన్ని విలువలకూ మానవుడే ప్రమాణమన్న భావం శ్రేష్ఠమయిన దృక్పథ మని చెప్పవచ్చు. జూలియన్ హక్స్లే ఆధునిక యుగ సాహిత్యానికి ఒక నూతన ప్రస్థానాన్ని ఏర్పరచారు. పరిణామాత్మక మానవతావాదం మూలంగా సాహిత్యంలో విప్లవాన్ని సృష్టించారు. ఆధునిక ఆంధ్ర సాహిత్యంలో విశ్వవ్యాప్త మయిన ఈ భావాల ప్రభావం ప్రబలంగా ఉందని ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు.*

---

నోబెల్ బహుమతి గ్రహీత సర్ జూలియన్ హక్స్లే ప్రతిపాదించిన మానవతావాదం జీవ శాస్త్రంపయి ఆధారపడి ఉందని చెప్పవచ్చు. ప్రతి మానవునిలో అంతర్నిహిత శక్తి దాగి ఉందని , ఆ శక్తే మానవుని పురోగమనానికి ప్రోత్సాహక అని వీరి అభిప్రాయం. వీరు మానవతావాదానికి పరిమితి లేదని, అది మానవజాతి సామాజిక పరిస్థితులని మార్చగలదని విశ్వసించారు.

## సృజనాత్మక మానవతావాదం

ఈ మానవతావాదానికి మరో పేరు పరహితమానవతావాదం ( Altruistic Humanism) పిటిరిమ్ ఎ సోరోకిన్ అనే సోవియట్ తాత్త్వికుని దృక్పథంలో మానవుడు కేవలం భావ బోధనలకి కేంద్రమనిగాని, శాస్త్రీయ యాంత్రికతకి, అన్ని చర్యలకి ఆధారమనిగాని, ఆంగిక పరిణామాలకి ఆంగిక శక్తి సామర్థ్యాలకి మాత్రమే నెలవని భావించరాదు. వీటన్నిటితోబాటు మానవునిలో పరహిత భావాలు కూడా ఉన్నాయి. మానవుడు సృజనాత్మక శక్తిగల జీవి. సౌందర్యోపాసకుడయిన మానవుడు సద్గుణాన్ని కూడా అన్వేషిస్తాడు. నూతన విలువలని కనిపెట్టే మానవునికి స్వేచ్ఛ కూడా ప్రధానమే. పరిమిత పరిధిలో నివసించే మానవుడు కొంత స్వేచ్ఛను కూడా అనుభవిస్తాడు. అతడు కేవలం ఆకలి, దాహం, బాధ, ఆనందాలకు మాత్రమే పరిమితుడుకాడు. మానవుడు, మానవ జీవితం కేవలం వీటి కోసమేనన్న అవగాహన ఉన్న మానవుడిని మౌలిక వ్యక్తిత్వాన్ని కోల్పోయిన వ్యక్తిగా, నైతికంగా పతనమయిన వ్యక్తిగా భావించవచ్చు. సౌందర్యోపాసకుడయిన మానవుడు నిరాధారుడయి ప్రవర్తిస్తుంటాడు. మానవుని గురించి ఇటువంటి అవగాహన ఉన్న సోరోకిన్ మానవునిలో చైతన్యాతీత సత్యమే (Supra Conscious Truth) మానవుని వ్యక్తిత్వానికి ప్రాధాన్యమిచ్చే లక్షణంగా భావించారు. వీరి సృజనాత్మక మానవతావాదం సామాన్యమానవునికంటె పరహిత భావమున్న మానవునికే ప్రాధాన్యమిచ్చింది. సామాన్య మానవుడు అహంతోనూ, పరహిత మానవుడు ప్రేమతోను ప్రవర్తిస్తుంటారు. మానవుడు తన వ్యక్తిత్వ నిరూపణకి ప్రాముఖ్యమిస్తు తన వ్యక్తిత్వాన్ని పెంపొందింప జేసుకోవాలని ఆశిస్తాడు. ఈ వ్యక్తిత్వ నిరూపణని రెండు విధాలుగా పేర్కొనవచ్చు. ఒకటి ప్రవర్తనకు సంబంధించిన వ్యక్తిత్వ నిరూపణ. మరొకటి ఆదర్శాలతో కూడిన వ్యక్తిత్వ నిరూపణ. సోరోకిన్ చను

సృజనాత్మక మానవతావాదంలో అనాదరిక అహంకారానికంటె (Tribal Egoism) మానవపరహిత భావానికే అధిక ప్రాధాన్యమిచ్చారు.[1] ఈ భావాన్ని గ్రహించిననాడు మానవజాతిలోని చైతన్యాతీత శక్తుల్ని జాగృతి పరచే అవకాశం లభిస్తుంది. సొరోకిన్ తమ సృజనాత్మక మానవతావాదంలో మానవుడు తన పరిమిత బాహ్యప్రవర్తనతో ఆంతరంగిక నియతిని మెరుగుపరచుకోలేడని వివరించారు. మానవుడు తనలోని పరహిత భావాల్ని పెంపొందింపజేసుకోవాలి. అతనిలోని తెలివితేటల్ని మేల్కొల్పి మానవ నైజాన్ని అభివృద్ధి పరచాలని సొరోకిన్ భావించారు. మానవునిలోని ఈ తెలివి తేటలు అతనిలోని చైతన్యాతీత శక్తికి నిదర్శనం. గతకాలం నుండి నేటి వరకు అధిక సంఖ్యాకులు అల్ప సంఖ్యాకులయిన ప్రజలపయి ఆధారపడి ఉన్నారని సొరోకిన్ అభిప్రాయం. గతకాలంలో రాజులు, మత ప్రవక్తల, ఆజ్ఞాను సారం ప్రజలు నడచేవారు. న్యాయం, స్వేచ్ఛ అనేవి వారిపయి ఆధారపడి ఉండేవి. సామాన్య మానవుని మనుగడ కూడా వారి దయాదాక్షిణ్యాలపయినే ఆధారపడి ఉండేది. ఇదే విధంగా నేటి ప్రజా స్వామ్య వ్యవస్థలో కూడా చాలా వరకు ప్రజలు కొంతమంది నాయకులపయి ఆధారపడి ఉన్నారని చెప్పవచ్చు.

నేటి ఆధునిక మానవుడు సాంఘిక వ్యవస్థపయి దృష్టిని కేంద్రీకరించాడు అతడు సామాజిక వ్యవస్థని విశ్వసించినంతగా మానవజాతి స్వభావాన్ని విశ్వసించలేక పోతున్నాడు. మానవునిలోని సహజ స్వభావ వ్యక్తీకరణ మూలంగా మానవాభివృద్ధితో బాటు సాంఘికాభివృద్ధి కూడా పెంపొందుతుంది. మానవుడు పరహిత భావాల్ని కలిగి ఉన్ననాడు సామాజికాభివృద్ధిని కూడా ఆశించవచ్చు. ఈ విధమయిన మానవతావాదాన్ని సృజనాత్మక మానవతావాదమనిగాని పరహిత మానవతావాదమనిగాని పేర్కొనవచ్చును.

1. Pitiriasm A. Sorokin, Sane Sex Order, Bharatiya Vidya Bhavan, BOMBAY 1961 Pages: 126 - 128

ఈ మానవతావాదం కేవలం సోవియట్ సాహిత్యాలనేకాక ప్రపంచ సాహిత్యాలన్నింటి పయిన ప్రభావాన్ని నెరపింది. వ్యావహారికవాదం ( [illegible] ) యదార్థవాదం (Realism) ఆశావాదం (Optimism) మొదలయినవి ఆధునిక యుగంలో సృజనాత్మక మానవతావాద ప్రభావంగా [illegible] చెప్పవచ్చు. గోర్కీకిన్ ప్రతిపాదించిన [illegible] మానవుని ఆత్మవిశ్వాసాన్ని బలపరుస్తుంది. [illegible] ప్రభావితం చేసిన జీవ పరిణామ భావాన్ని ఖండించింది. మనో విశ్లేషణా[illegible] పరిశీలనలను, వాటి ధోరణులను, సాహిత్యాలని సృజనాత్మక మానవతావా[illegible] ప్రభావితం చేసిందని చెప్పవచ్చు. మానవ చైతన్యానికి [illegible] భావోద్వేగాలు మానవునిలో ఇమిడి ఉన్నాయి. దీని మూలంగా మానవుడు [illegible] సృజనాత్మక శక్తిగల జీవిగా పరిణమిస్తున్నాడు. ఈ పరిణామం కొనసాగక పోయి నట్లయితే మానవుడు అభివృద్ధి చెందిన జంతువుగానే భావింపబడు. కాని గోర్కీన్ దృష్టిలో మానవుడికి, జంతువుకి వ్యత్యాసముంది. మానవుడు జంతువునుండి పరిణమించాడని భావించనట్లయితే ప్రస్తుత పరిస్థితుల్లో మానవుడిని పరిణామం చెందిన జంతువుగా పేర్కొనవలసి ఉంటుంది. కాని అది సమంజసమయింది కాదు. మానవుడు సన్నిహిత స్వభావం కలవాడు. స్వభావంతో పాటు [illegible] వ్యక్తి. సృజనాత్మక మానవతావాదం ప్రపంచ ఆధునిక సాహిత్యాలపయి [illegible] ఆధునిక కవితాప్రక్రియలపయి తన ఆధిక్యతని చూపింది. సృజనాత్మక మానవతావాదం మానవుడిని ప్రాణిగానే మాత్రమే కాక మేధాశక్తి [illegible] మానవుడు ప్రత్యక్ష పరోక్షానుభూతులతో పాటు ఆధ్యాత్మికానుభూతిని కూడా కలిగి ఉన్నాడు. దీని మూలంగా మానవుడు తన జీవితంలో ఉన్నత స్థితి [illegible] అవకాశాలు ఉన్నాయి. మానవుడు తన వ్యక్తి గత ప్రయత్నాల ఫలితంగా తాను

చేరదలచిన ఉన్నత గమ్యానికి చేరుకోగలుగుతాడు. సృజనాత్మక శక్తికి పీఠం మానవుడు. చైతన్య శక్తికి కేంద్రమయిన ఆ మానవుడే తనలోని శక్తి, సామర్థ్యాలని బహిర్గతం చేసుకోవాలి కాని సామాన్య మానవుడు తన నియతిని తనంతతానుగా పెంపొందింపజేసే మార్గాన్ని అన్వేషించడంలేదు. సామాన్య మానవుడు తాను సృజనాత్మకతకు కేంద్రమని భావించిననాడు తన నియతిని తనంతతానుగా పెంపొందింప జేసుకోగలడు. మానవుడు తనలోని శక్తి, సామర్థ్యాలని గుర్తించి అభివృద్ధి మార్గాన్ని చేపట్టాలి. ఈ జాగ్రదావస్థని మేల్కొల్పి తన స్థితిని మెరుగు పరుచుకొనే ప్రయత్నాన్ని కొనసాగించాలి. స్వతంత్ర జీవిగా మనగలడు మానవుడు. సృజనాత్మకత మూలంగా సోరోకిన్ తత్త్వం సామాన్య మానవ నపుంసకత్వం అవిష్కృతమవుతుంది. అప్పుడే మానవులందరు గొప్ప వ్యక్తులుగా, మంచి వ్యక్తులుగా పరిణమిస్తారు. మానవ జీవితాభివృద్ధికి సృజనాత్మకత మూలం. రష్యన్ రచయిత సోరోకిన్ సామాన్య మానవుని గురించి అతని అమాయకత్వాన్ని గురించి మథనపడ్డారు. సామాన్య మానవులు తమలోని ఆంతరంగిక సంపత్తిని గుర్తింపలేకపోతున్నారు వారిలో సహజమయిన శక్తి, సామర్థ్యాలున్నాయి. కాని వాటిని గుర్తించిననాడు సామాన్య మానవులు ఉన్నత వర్గాలవారిమీద ప్రత్యక్షంగానో ఆధారపడి యుండ నవసరంలేదు. వారు ఆధారపడి ఉన్నారంటే అది కేవలం వారిలోని నిర్లక్ష్యానికి నిదర్శనం మాత్రమే. వారిలోని సృజనాత్మక శక్తిని మేల్కొల్పలేని నిర్లక్ష్యభావమే ప్రస్తుత పరిస్థితికి కారణమని భావించవచ్చు.

సృజనాత్మక మానవతావాదం నేటి ఆధునిక సోవియట్ సాహిత్యాన్ని అత్యధికంగా ప్రభావితం చేసింది. ఈ తత్త్వం సోవియట్ సాహిత్యాన్నే కాక ప్రపంచ సాహిత్యాలని కూడా ప్రభావితం చేసింది. తెలుగు సాహిత్యాన్ని ఆధునిక తెలుగు కవిత్వాన్ని కూడా

ఈ భావం కొంతవరకు ప్రభావితం చేసిందని చెప్పవచ్చు. సృజనాత్మక మానవతా వాదం ప్రముఖమయిన ఒక ఆలోచనా సరళిగా నేటి ఆధునిక భావాలని ప్రభావితం చేసిందని చెప్పవచ్చు.[*]

---

[*] సోరోకిన్ సృజనాత్మక పరహిత భావం మానవతావాదానికి పునాది అని చెప్పవచ్చు. వీరి ఉద్దేశాలకు లక్ష్యాలకు మానవతావాదమే మౌలిక సూత్రమని చెప్పవచ్చు.

## విశ్వజనీన మానవతావాదం

విశ్వకవి రవీంద్రనాథటాగురు విశ్వజనీన మానవతావాదాన్ని ప్రబోధించారు. మానవునకు శరీర ధర్మంతోబాటు అంతర్గతమయిన ఆత్మధర్మం కూడా ఉంది. వివేచనాత్మక భావస్ఫూర్తిని కలిగియున్నాడు. భావాలకు, వివేచనలకు అతీతమయిన వాడు అంతః ప్రవృత్తి. ప్రతి మానవునిలో అంతర్నిహితమయిన అంతరంగిక మానవుడు ఉన్నాడు. స్థూల రూపాన్ని ధరించిన మానవునికంటె నిరవధిక రూపాన్ని ధరించిన అంతరంగిక మానవుడే మహోన్నతుడు. ఈ అంతరంగిక మానవుని మూలంగా మానవుడు బాహ్య వాస్తవిక ప్రపంచంలో తనకున్న సంబంధాన్ని తెలిసికొని, జీవిత వాస్తవిక ప్రపంచంతో తనకున్న సంబంధాన్ని తెలిసికొని, జీవితా చరణకు యోగ్యమయిన విధానంలో రూపొందించుకొంటున్నాడు. ప్రేమ, స్వేచ్ఛ సృజనాత్మక శక్తి, మొదలయినవి అంతరంగిక మానవుని గుణాలుగా గోచరిస్తున్నవి. ఆలోచనా సరళి, భావ స్రవంతిగల మానవుడే విశ్వజనీన మానవుడిగా గుర్తింప బడుతున్నాడు.

రవీంద్రనాథ టాగురు ప్రబోధించిన విశ్వజనీన మానవతావాదాన్ని సౌందర్యాత్మక మానవతావాదమని ( Aesthetic Humanism ) కూడా పేర్కొన వచ్చును. విజ్ఞాన శాస్త్రం మానవుని శక్తి సామర్థ్యాలను పెంపొందింప చేస్తుంది. దీని మూలంగా మానవుని భౌతిక స్థాయి వృద్ధి చెందుతుంది. మానవుడు విజ్ఞాన శాస్త్ర ప్రయోజనాన్ని గుర్తించక పోయినట్లయితే అది అతని స్వేచ్ఛకి ప్రతిబంధకంగా పరిణమిస్తుంది. ఆధునిక మానవుడు నేటి శాస్త్ర పరిజ్ఞానాన్ని సక్రమ పద్ధతిలో వినియోగించే మార్గాన్ని చేపట్టాలి. సద్వినియోగ పరచుకోలేని పరిస్థితిని ఎదుర్కోవాల్సి వచ్చినపుడు ఆ శాస్త్రమే అతని పాలిట కాలపాశమయి నర్తిస్తుంది.

టాగూరు మానవతా వాదం మానవ జీవిత విధానాన్ని రెండు విధాలుగా ప్రతిబింబింపజేసింది. మానవుడు ఈ భౌతిక ప్రపంచంలో అడుగు పెట్టిన తరువాత తన ప్రయత్నంతో చైతన్య శక్తితో నైతికంగా అత్యున్నత స్థితికి ఎదిగిన ప్రపంచాన్ని చేరుకోవాలని ప్రయత్నిస్తాడు. మానవ నైతిక జీవితం సందేశపూరితం. క్రమ శిక్షణతో కూడిన జీవితం అర్థవంతం. మానవుని నైతిక జీవిత విధానం అన్ని వాంఛలను ఆవేశాలను అణచివేసి అంతరంగ వ్యక్తిత్వాన్ని మెరుగుపరచేందుకు కృషి చేస్తుంది. ప్రేమ అనేది నైతిక జీవి మౌలిక లక్షణం నైతిక సంకల్పమే పరమ సంకల్పంగా పరిణమిస్తుంది. టాగూరు తమ విశ్వ జనీన మానవతావాదంలో కొన్ని ముఖ్యమయిన భావాలని పేర్కొన్నారు. స్వేచ్ఛ, సృష్టిలో సమైక్యత, ఆధ్యాత్మిక భావం, విశ్వజనీన ప్రేమ మొదలయినవి విశ్వజనీన మానవతావాదంలోని మౌలిక గుణాలు.

టాగురు దృక్పథంలో మానవుడు పరిమితాపరిమిత లక్షణాలు కలవాడు. మానవుడు కేవలం పదార్థ చిదాత్మల సమ్మేళనం మాత్రమే కాదు. అతడు అతీత శక్తికి ప్రతి రూపంగా భాసిస్తాడు. అతడు భూమికి స్వర్గానికి వారసుడు. ప్రకృతితో, విశ్వాసంతో తాదాత్మ్యాన్ని పొందగలడు. వ్యక్తావ్యక్తముల మేలుకలయికయే మానవుడు. మానవుడు కొన్ని సందర్భాలలో స్వార్థపరుడు. స్వార్థగుణం మానవ చైతన్య పురోభివృద్ధికి ప్రతిబంధకంగా నిలుస్తుంది. మానవునిలోని ఈ స్వార్థగుణమే దుష్టచర్యలకు హేతువు. టాగూరు దృక్పథంలో నేరం స్వార్థానికి పర్యాయపదం. అది మానవుని మనస్తత్వానికి వ్యతిరిక్తమయినది. మానవుని గుణాలని గుర్తించే విధానంలో ప్రతిబంధకంగా నిలుస్తుంది. స్వార్థమున్న మానవునిలోని మంచితనం మరుగున పడిపోతుంది. టాగూరు ప్రతిపాదించిన మానవతావాదం

సంవేదనలతో కూడిన కోరికలనన్నింటిని ఖండించింది. కోరికలు ప్రగతిపథానికి నిరోధకాలని టాగూరు భావించారు. స్వచ్ఛంద జ్ఞానం మంచి మార్గానికి దారి తీస్తుందని అజ్ఞానం, మరియు, అప మార్గానికి దారి తీస్తుందని వివరించారు. అనేక ప్రయత్నాల వలన మానవుడు కార్యసిద్ధిని పొందగలడని వీరి అభిప్రాయం. తద్వారా మానవుడు తనను తాను మెరుగుపరచుకొన గలడు. దీనినే టాగూరు జాతీయాభివృద్ధిగా పేర్కొన్నారు. జాతీయత విశ్వజనీన మయినది. దీని మూలంగా మానవునిలోని మానవాత్మ విశ్వాత్మగా రూపొందుతుంది. ఆ విశ్వాత్మ అపరిమిత చైతన్యావస్థను చేరుకుంటుంది. వీరి మానవతావాదం ఆత్మ చైతన్యాన్ని పరమ చైతన్యాన్ని విశ్వసిస్తుంది. ఆత్మ చైతన్యమే పరమ చైతన్యానికి మార్గమని భావించారు. ఆత్మ మూలంగా పరమాత్మను చేరుకోగలరని వీరి అభిప్రాయం. ఆత్మైక్యము జ్ఞానైక్యముకన్న భిన్నమయినది కాదు. జ్ఞాన మొక్కటయి నిలచి ఆత్మ ఏకాకృతితో భాసిస్తుంది. మానవత్వమూలంగా మానవుడు పారమార్థిక విషయాలను తెలుసుకోగలుగుతాడు. టాగూరు మానవతావాదం కోరికలని త్యజించిందింది. దీని మూలంగా మానవుడు ఆత్మ సిద్ధిని పొందగలడు. ఈ ఆత్మ సిద్ధిని పొందే మార్గంలో బుద్ధునికి, రవీంద్రనాథ టాగూరులకు భావ సామ్యముందని చెప్పవచ్చు. ప్రపంచ లక్షణభంగురతను బోధించే బుద్ధుని మార్గంలో నిర్లిప్తత, ఉపేక్షిత భావం స్ఫురిస్తుంది. మానవుడు స్వర్గాన్ని విసర్జించి. ఇటువంటి స్వర్గాన్ని మానవుడు మరెక్కడో కాదు ఈ ప్రపంచంలోనే పొందవచ్చునని ప్రబోధించారు. ప్రాపంచిక విషయాలకు అతీత మయిన పరమాత్ముడు మానవునిలోనే నెలవయి ఉన్నాడని, భగవదాంశం మానవునిలోనే ప్రవర్తిల్లుతుందని అభివర్ణించారు. కాని అంతటిలో అంతం కాలేదు వీరి మానవతా ప్రబోధం. అది, అపరిమితమయిన భావ

సంకల్పసిద్ధికి దారి తీస్తుంది. ఈ సంకల్పసిద్ధి మానవునిలోని మానవాత్మగా పరిణమించి
ఆ మానవాత్మే ముక్తి మార్గానికి మార్గదర్శకమయి భాసిల్లుతుంది. మానవాత్మ మూలంగా
మానవుడు దైవసిద్ధి పొందగలడని విశ్వజనీన మానవతావాదం విశ్వసిస్తుంది.
కాబట్టి ఈ మానవతావాదాన్ని ఆధ్యాత్మిక మానవతావాదమని కూడా పేర్కొనవచ్చు. మన
జాతీయ కవులలో అగ్రగణ్యుడయినవిశ్వకవి రవీంద్రుడు ప్రతిపాదించిన మానవతావాదం
లౌకిక ప్రపంచానికి పరమార్థిక ప్రపంచానికి వారధి వంటిదని చెప్పవచ్చు. వీరి
మానవతావాదం సామాజిక సిద్ధిని, ఆధ్యాత్మిక సిద్ధిని కాంక్షించింది. శాశ్వత
వ్యక్తిత్వం, పరిపూర్ణతత్వం, అపరిమిత తత్వం అనేవి మానవునిలోని విశిష్ట శక్తులు.
ఈ తత్వాలు, వ్యక్తిత్వాలు మానవునిలోని దివ్యత్వాన్ని ఆవిష్కృతం చేయగలవు.
ప్రాకృతికమయిన జీవన ధర్మాలలో మానవుడు ప్రత్యేక ప్రతిపత్తిని కలిగి ఉన్నాడు.
పదార్థ స్వభావ స్వరూపం కలిగి ఉన్నాడు కాబట్టి ప్రాకృతికమయిన జీవులన్నింటిలో
ప్రత్యేకతని సమకూర్చుకొని ఉన్నాడు. మానవుడు స్వభావ సిద్ధంగా మానవతావర్తన
ప్రియుడు. మానవునితో సరితూగదగిన జీవి మరొకటి లేదని నిస్సందేహముగా
చెప్పవచ్చు. మానవుడు తన నిత్య జీవితంలో నూతన జాగ్రదావస్థను కాని, నూతన
చైతన్యావస్థను కాని ఎదుర్కొన్నప్పుడల్లా అతడు మరల పునర్జీవిస్తున్నాడని
భావించవచ్చు. రవీంద్రుని మానవతావాద తత్వంలో మానవాత్మే పరిపూర్ణ
మానవునిగా రూపొందుతుంది. ఈ పరిపూర్ణ మానవుడే విశ్వ మానవుడిగా
పరిణమిస్తాడు. మానవ జాతిలో పరిపూర్ణ రూపం విశ్వవ్యాప్తమయినది.
ఆనందమే అతని సంపత్తి. సమ్మైత్రా సుహృద్భావాలతో మానవుడు చరిస్తున్నాడు
కాబట్టి అతని వ్యక్తిత్వం విశిష్టమయినదని చెప్పవచ్చు. రవీంద్రుని మానవతావాదం
విశిష్టగుణ సమ్మిళితం. విశ్వ జనీనత, మానవ సేవ, ఆత్మ సిద్ధి, నిస్వార్థ

పరాయణత మొదలయిన గుణాలు వీరి మానవతా తత్త్వంలో లీనమయి ఉన్నాయి. అజ్ఞానాంధకార తిమిరంలో కొట్టుమిట్టాడే మానవుడిని, అందరికీ దూరంగా ఏకాకిలా బ్రతకాలని భావించే మానవుడిని, కవి ఈ ప్రకృతిలో లేని వింత జంతువుతో పోల్చారు. రవీంద్రుడు ఆత్మను విత్తనంతో పోల్చాడు. చిన్న విత్తనం మొక్కై మాన్లై ఏ విధంగా విస్తరిస్తుందో ఆ విధంగానే ఆత్మ నుండి మానవాత్మ రూపొంది పరమాత్మగా వికాసమొందుతుంది. ఈ దశలో విశ్వజనీన మానవుడు తత్త్వ సిద్ధిని పొందగలుగుతాడు. రవీంద్రనాథటాగూరు వివేకవంతుడిని, ఉన్నత వ్యక్తిత్వమున్న మానవుడిని భిన్న దృక్పథాలలో చూసారు. కార్యసాధకుడు స్వార్థ చింతనతో ధనసంపత్తిని, కీర్తి ప్రతిష్ఠలని సంపాదించుకోవాలని ప్రయత్నిస్తాడు. జ్ఞాని యుక్తాయుక్తాలపయి ఆధారపడక పరిశుద్ధితో ప్రవర్తిస్తాడు. మొదటి కోవకు చెందిన వ్యక్తి మొగ్గనుండి వికసించి సువాసనను వెదజల్లే పుష్పం వంటివాడు. రెండో కోవకు చెందిన వ్యక్తి దీపం వంటివాడు. దీపం వెలుతురుని ప్రసాదించడానికి తనకు జీవనాధారమయిన తైలాన్ని పరిత్యజిస్తుంది. పుష్పమిచ్చే సువాసనఆనందాన్ని మాత్రమే కలిగిస్తే, దీపమిచ్చే వెలుగు ఆనందాన్నే కాక ప్రయోజకతాన్ని కూడా కలిగి ఉంటది. ఈ ప్రక్రియలో మానవుడు విశ్వంతో అంతర్లీనమవుతాడు. ఇదే రవీంద్రుని విశ్వజనీన మానవతావాదంలోని సారాంశం.[1]

---

1. Rabindranath Tagore, Sadhana Macmillan & Company Limited., London 1957 Page 70

## శాస్త్రీయ మానవతావాదం

ఆధునిక తత్వశాస్త్ర ఆవిర్భావ దశలో ఫ్రాన్సిస్ బేకన్ (B Francis Bacon) శాస్త్రీయ మానవతావాదాన్ని ప్రతిపాదించారు. జీవశాస్త్ర సిద్ధాంతాలు, ఆగమనాత్మక సిద్ధాంతాలు ( Theory of Induction ) వీరి పరిశోధనకు ప్రేరకాలు.

గతంలో మానవులు ప్రగతిని అంతగా సాధించలేక పోయారని వీరి అభిప్రాయం. శాస్త్రీయ విజ్ఞానాన్ని సక్రమ పద్ధతిలో సద్వినియోగ పరచు కోలేక పోవటమే దీని ముఖ్యకారణం. బేకన్ శాస్త్రీయ మానవతావాదం ఆశావాదంతోను, ఆత్మస్థైర్యంతోనూ, కన్పిస్తుంది. గతంలో ప్రయోజనం లేని విజ్ఞాన శాస్త్రమే భవిష్యత్ సమాజ ప్రగతికి మూలకారణమయినదని వీరు భావించారు. సాంకేతిక విజ్ఞాన శాస్త్రాల ఆధారంగా బేకన్ ' న్యూ అట్లాంటిస్ ' అనే గ్రంథంలో ' సామాజిక వ్యవస్థ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. బేకన్ తమ శాస్త్రీయ మానవతా వాదంలో మానవ ప్రగతి కోసం, సమాజ శ్రేయస్సుకోసం కొన్ని విలువల్ని సంస్కరించే సందర్భంలో చరమ లక్ష్యాలని గురించిన తాత్కాలిక ఆలోచన కూడదని హెచ్చరించారు. తన కాలంనాటి సామాజిక పరిస్థితులకు అనుగుణ్యమయి నటువంటి శాస్త్రీయ దృక్పథాలనే తమ మానవతావాదంలో ప్రతిపాదించగలిగారు. కాబట్టి ఆ కాలంలో బేకన్ శాస్త్రీయ మానవతావాద సిద్ధాంత ప్రవక్తగా పేరు గడించారు. సత్కాల నిష్ఫల విజ్ఞాన తత్వశాస్త్రాలు నిరుపయోగమని భావించారు. వీరు జ్ఞానసము పార్జనకు ఒక కొత్త మార్గాన్ని ( Novam Organum ) కనిపెట్టారు. అంతకు పూర్వమే ఏర్పడిన అపోహలని మన మనస్సులనుండి తొలగించి వేయాలని బేకన్ తమ సిద్ధాంతంలో ఉద్ఘాటించారు. వీరు ఈ అపోహలని నాలుగు విభాగాలుగా వర్గీకరించారు. అనాగరిక అపోహలని, వ్యక్తిగత అపోహలని, సామూహిక

అపోహలని, బహిరంగ అపోహలని విభజించారు. పుట్టుకతో వంశపారంపర్యంగా వచ్చిన అపోహలని అనాగరిక అపోహలుగా పేర్కొన్నారు. మానవుడికి వ్యక్తిగత సంబంధాల మూలంగా ఏర్పడిన అపోహలని వ్యక్తిగత అపోహలుగా పరిగణించారు. సమాజ సాంగత్యం వలన మానవుడు అలవరచుకొనే నమ్మకాల్ని సామూహిక అపోహలుగా గుర్తించారు. తప్పుడు సిద్ధాంతాల మూలంగా మానవుడు విశ్వసించిన నమ్మకాల్ని బహిరంగ అపోహలుగా సూచించారు. స్వచ్ఛంద జ్ఞాన సాధనకు మానవుడు ఇటువంటి అపోహలన్నింటిని మనస్సునుండి తొలగించి వేయాలని ఇదే శాస్త్రీయ జ్ఞాన పరిపక్వతకు మార్గమని వివరించారు. వీరి మానవతావాదం నవీన తాత్త్విక మానవ శాస్త్రంపయి ఆధారపడి ఉందని చెప్పుచ్చు. సమగ్రమయిన మానవ శాస్త్రానికి, విశాల దృక్పథానికి శాస్త్రీయ మానవతా వాదమే మూల కారణమని భావించవచ్చు. పునరుజ్జీవన కాలంనాటి తాత్త్వికులు ప్రతిపాదించిన సంప్రదాయ మానవతావాదానికి కలిపే శాస్త్రీయ మానవతావాదం భిన్నమయినది. సామాజిక ప్రేమను, సామాజిక సత్ప్రవర్తనా మానసి భిన్న దృక్పథాలతో వీక్షించారు. సామాజిక సేవని తమ కర్తవ్యంగా భావించారు. సక్రమ పద్ధతిలో సామాజిక పరివర్తన, న్యాయ సంరక్షణలనేవి ప్రభుత్వ కర్తవ్యాలని తలచారు. ఇదే శాస్త్రీయ మానవతావాద సారాంశం.

సర్వ విజ్ఞానాలకు తత్త్వ శాస్త్రమే ప్రధాన భూమికగా భాసిస్తుంది. తత్త్వ శాస్త్రాల మూలంగా మానవుడు తన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. బేకన్ తమ మానవతావాదంలో ధర్మాన్ని (Theology) ప్రాకృతిక ధర్మమని (Natural Theology) పరమ ధర్మమని (Revealed Theology) రెండు విధాలుగా వర్గీకరించారు. ఈ సృష్టిలోని సమస్త జీవుల శ్రేయస్సును

ఆశించటే ప్రాకృతిక ధర్మమని భావించారు. ఈ ధర్మ సిద్ధాంతం దైవ సంబంధ మయిన విషయాలని కాకుండా ఈ సృష్టిలోని జీవరాశులపయి దృష్టిని కేంద్రీకరిస్తుంది. సృష్టి రహస్యాలని, వాటి మూలాన్ని గ్రహించాలని కుతూహల పడే వ్యక్తి పరమ ధర్మాన్ని ఆశ్రయించక తప్పదు. ఈ పరమ ధర్మం దైవ వాక్యంపయి ఆధారపడి ఉంటుంది. బేకన్ మానవతావాదంలో సంప్రదాయ ధర్మం తత్వశాస్త్రం అనేవి భిన్నమయినవి. శాస్త్రీయ మానవతావాదం మూఢ నమ్మకాల్ని విడమరచి తత్వ శాస్త్రాన్ని సంస్కరించాలని ప్రయత్నిస్తుంది.

బేకన్ మానవతావాదంలో జ్ఞానం అనేది వివేచనాత్మకం ప్రయోగాత్మకం. ఆత్మలో వివేచనాత్మక ఆత్మ అనేది ఒకటుందని పేర్కొన్న వ్యక్తులలో అగ్రగణ్యుడు. బేకన్. సంప్రదాయ ధర్మం , భౌతిక తత్వ శాస్త్రాలకంటే భిన్నమయినదని బేకన్ వివరించారు. ఈ సంప్రదాయ ధర్మాన్ని అది భౌతిక శాస్త్రంలోని అంశంగా పరిగణించారు. పదిహేనవ శతాబ్దాంతంలో బేకన్ శాస్త్రీయ మానవతావాదం తత్వ శాస్త్ర రంగంలో కొన్ని మార్పుల్ని కల్పించింది. వీరి ఆగమనాత్మక పద్ధతి జ్ఞాన సిద్ధాంత రంగంలో (Theory of Knowledge) ప్రత్యేక స్థానాన్ని ఆక్రమించిందని చెప్పవచ్చు. సంప్రదాయ ధర్మాన్ని తత్వ శాస్త్రం నుండి వేరు చేసారు. కాబట్టి బేకన్ ప్రతిపాదించిన మానవతావాదం శాస్త్రీయమయినదని చెప్పవచ్చు. స్వచ్ఛంద జ్ఞాన సాధనకు ప్రతిబంధకాలుగా నిలిచే అపోహలని ఖండించారు. చరిత్ర, తత్వశాస్త్ర, సాహిత్య రంగాలలో జ్ఞాన సముపార్జనకి బేకన్ ప్రతిపాదించిన మార్గాన్ని వ్యావహారిక వాదులు విమర్శించారు. మానవుని మనస్సుకి సంబంధించిన లక్షణాలని వీరు జ్ఞాపకశక్తి అని, కల్పనా శక్తి అని, వివేచనాశక్తి అని అభివర్ణించారు. వీరి మానవతావాదానికి మానవుడే మూల విరాట్టు. మానవుడిని కొన్ని

సందర్భాలలో వ్యక్తిగత మానవుడిగానూ, మరికొన్ని సందర్భాలలో సమాజంలోని వ్యక్తిగానూ దర్శించారు. వీరి మానవతావాదం మానవ విజ్ఞాన శాస్త్రంగా పరిణమించిందని చెప్పవచ్చు. మానవుడిని మానసిక, భౌతిక వ్యక్తిగా పరిగణించి మానవ శక్తులకి అధిక ప్రాముఖ్య మిచ్చారు. వీరి సిద్ధాంత ప్రతిపాదనకి తర్క శాస్త్రం దోహద కారి అయింది. ఈ తార్కిక పద్ధతి వీరి ఆలోచనా సరళి వీరి తార్కిక దృక్పథం సంప్రదాయ అంధ విశ్వాసాలని విమర్శిస్తుంది. మధ్య - యుగంలో మానవునికి సంబంధించిన భావాలని అంగీకరించక ఒక కొత్త దృక్పథానికి మూలకారకుడయ్యాడు. నైతిక శాస్త్రం సద్భావాన్ని కలిగిస్తుందని బేకన్ సుస్పష్టం చేసారు. నైతిక పరివర్తనకు కొన్ని నియమాలను సూచించారు. స్వార్థ పూరిత మయిన కోరికలు మానవునికి ప్రతిబంధకాలు. వ్యక్తిగత, సామాజిక ప్రయోజనాల కోసం మానవుడు మొగ్గు చూపించటం వాస్తవమే. కాని స్వార్థపూరితమయిన కోరికలు వ్యక్తిగత ప్రయోజనానికి, ఆత్మ సంరక్షణకి తోడ్పడతాయి. వ్యక్తిగత ప్రయోజనానికి ఉన్న లక్షణాలకంటే సామాజిక ప్రయోజనాని కున్న లక్షణాలు భిన్న మయినవి. ఈ రెంటికీ సంఘర్షణ తప్పదు. కొన్ని సందర్భాలలో వ్యక్తిగత ప్రయోజనం సామాజిక ప్రయోజనం ఒకటయినపుడు వీటి మధ్య సంఘర్షణ ఉండదు. దీనికి బదులు సన్నిహిత సంబంధమే ఉంటుంది. ఇటువంటి సందర్భాల్లో స్వార్థచింతన సామాజిక చింతన కంటెభిన్నమయినది కాదని చెప్పవచ్చు.

బేకన్ ప్రవచనాలు శాస్త్రీయ మానవతావాదానికి ప్రేరకాలు. వీరి ప్రబోధాలు జీవకారుణ్యవాదాన్ని తలపింపచేస్తాయి. వీరి మానవతావాదం మానవ శక్తి, సామర్థ్యాలకి ప్రాముఖ్యమిచ్చింది. పదిహేనవ శతాబ్ది చివరికాలంలో వీరి శాస్త్రీయ దృక్పథం మానవ మూల్యాలని ప్రోత్సహించింది. మనచరిత్రలో

మొట్టమొదటి సారిగా శాస్త్రీయ మానవతావాదం తత్త్వశాస్త్ర భూమికలో ఒక మానవ పరిణామాన్ని, విప్లవాత్మక భావాన్ని సృష్టించింది. వీరి లౌకిక [illegible]లు ఆత్మవిశ్వాసానికి, మానవ ఆశావాదానికి నాంది పలికాయి. వీరి మానవతావాదం వివేచన, జ్ఞాన, నైతిక గుణాల మేలు కలయిక. ఇది శరీరాత్మల సంబంధాన్ని నొక్కిస్తుంది. మనస్సు శరీరాలపయి పరస్పర ప్రభావముంటుందని మొట్టమొదటి సారిగా బేకన్ తమ శాస్త్రీయ మానవతావాదంలో విశ్లేషించారు. వివేచనానుభవాలతో కూడిన వీరి సిద్ధాంతం మానవ జాతి శ్రేయస్సుని ఆశిస్తుంది.

బేకన్ తమ శాస్త్రీయ దృక్పథంలో మానవాత్మ అనేది రెండు విధాలుగా భాసిల్లుతుందని పేర్కొన్నారు. 1. వివేకం 2. అవివేకం వివేచన, ఊహా, అవగాహనా శక్తులు కలది వివేక వంతమయిన ఆత్మ. ఇది తార్కిక నైతిక పద్ధతులతో కూడిఉంటుంది. అవివేకపూరిత ఆత్మ జీవ స్వభావంలో సంవేదనతో నిబద్ధమయి ఉంటుంది. బేకన్ శాస్త్రీయ మానవతా దృక్పథం ఆధునిక చింతనకి మార్గదర్శనమయి పదహారో శతాబ్దంలో ఆంగ్ల సాహిత్యాలలో తలమానికమయి నిలిచింది.[1] వీరి ఆధునిక తాత్త్విక చింతన ఇతర భాషా సాహిత్యాలపయి కూడా ప్రభావాన్ని నెరపిందని చెప్పవచ్చు.

---

1. FRANK THILLY, A HISTORY OF PHILOSOPHY, Central Book Depot, Allahbad, 1965 Page 290

## సమగ్ర మానవతావాదం

సమగ్ర మానవతావాదానికి నాంది పలికిన భారతీయ యోగి శ్రీ అరవిందులు. మానవ ప్రకృతి దైవాంశాలకు సంబంధించిన సమగ్ర దృక్పథమే వీరి మానవతావాద సారాంశాం. శ్రీ అరవిందులు తమ తత్వశాస్త్రంలో పదార్థజీవాత్మల సంసిధానమే మానవుడని పేర్కొన్నారు. వీటితో బాటు చైతన్యానికి కూడా ప్రముఖ స్థానమిచ్చారు. వీరి సమగ్ర మానవతావాదానికి పరిపూర్ణ చైతన్యమే ఆలంబనమని చెప్పవచ్చు.

శ్రీ అరవిందుల విశ్వ పరిణామాత్మక ప్రక్రియ మానవుడిని ఒక భూమికగా దర్శించింది. మానవుడొక్కడే దీని లక్ష్యంకాదు. మానవునితోబాటు మానవ మూర్తి మత్వానికి కూడా విశిష్ట స్థానాన్ని కల్పించారు. జ్ఞాన సముపార్జనకి మనస్సే సాధనమని, సత్యసాధనకి అధిమనస్సు ( Super Mind ) కారణమని భావించారు. వీరి సమగ్ర మానవతావాదం సమగ్ర పరిపూర్ణతని ఆశిస్తుంది. శ్రీ అరవిందులు ఐదు మానసికావస్థలని సూచించారు. సత్యహృదయత, విశ్వాసం, భక్తి, ఆకాంక్ష, సమర్పణలనే ఐదు గుణాలు మానసిక మూర్తి మత్వానికి దోహదకారులని పేర్కొన్నారు. వీరి మానవతావాదం మానవ పరిణామాన్ని ఆశిస్తుంది. ఆకాంక్ష మూలంగా చైతన్యవంతమయిన అనుగ్రహాన్ని పొందవచ్చునని శ్రీ అరవిందులు భావించారు. వీరి మానవతావాదం మానవునిలోని ప్రాణశక్తికి ప్రాముఖ్యమిస్తుంది. ఈ ప్రాణశక్తినే చిత్త పురుషునిగా పేర్కొన్నారు. ఈ శక్తి, భౌతిక, ప్రాణ, మానసిక మూర్తి మత్వాలకి రూపురేఖలిచ్చి తీర్చిదిద్దుతుంది. అన్ని సమస్యలకి మానసిక సత్తే పరిష్కార మార్గాన్ని సూచిస్తుందని శ్రీ అరవిందులు పేర్కొన్నారు. వీరి మానసిక మూర్తిమత్వం అన్నింటికి ఆధారభూతమయి పరిఢవిల్లింది. వీరి మానవతావాదం చైత్యపురుషుని మానవులనిలోని దివ్యాంశంగా దర్శించింది. మానవుడిని మానవుడిగా

రూపొందించే సాధనలో మానవీకరణకు విశిష్ట స్థానముందని శ్రీ అరవిందులు భావించారు. మానవుని అస్తిత్వానికి మూడు దశలున్నాయని పేర్కొన్నారు. మానవుడు రెండవ దశలో అనగా సదసత్సుల స్థితిలో ఉద్భవించాడని వీరి అభిప్రాయం. సమగ్ర మానవతావాదానుసారం మానవుడు స్వేచ్ఛా పిపాసువు. తాను ఉన్నత స్థితికి చేరుకోవాలని, అనంత పరిణామానికి మూలపురుషుడు కావాలనే తపన మానవుడిని అనునిత్యం వెన్నంటుతుంది. మానవుడు చైతన్యశీలి. వివేచన ఆకాంక్షలనే గుణాలు మానవునిలోని మౌలిక లక్షణాలు. ఉన్నత పరిణామాన్ని, జీవిత పరిపూర్ణతని సాధించడానికి మానవుడు ప్రయత్నిస్తాడు. ప్రకృతిక ప్రతిరూపంగా పూర్ణదగ్ధా నిలిచి అన్ని సమస్యలని సంఘర్షణలని పరిష్కరిస్తాడని శ్రీ అరవిందులు భావించారు. మానవుడు తన అంతరంగిక స్వభావానికి లోను కాలేడు. ఈ స్థితిలో మానవుడు ఆత్మ పరివర్తనకి లోనవుతాడు. ఉన్నత పథాలకు చేరాలని ప్రయత్నించే శక్తి, లౌకిక సంవేదనల కెన్నడూ దాసిస కాలేదు. అహంకార పూరితమయిన అవిద్య మానవ పరిణామానికి ఆటంకంగా నిలుస్తుంది. మానవుని మూలంగా మానవుడు పరిపూర్ణసిద్ధిని పొందగలడని సమగ్ర మానవతావాదం విశ్వసిస్తుంది. పరిపూర్ణ సిద్ధి సాధనలో మానవునిలోని అహం, అజ్ఞానం దూరంగా నెట్టివేయబడతాయి. మానవుని ఉన్నత పథాధిరోహణకి అవకాశముందని దాని మూలంగా ఆధ్యాత్మిక గమ్యాన్ని చేరుకోగలుగుతాడని శ్రీ అరవిందులు సూచించారు. ఈ దివ్య రూపాంతరానికి మానవుడే ప్రధాన భూమిక. సంప్రదాయ ధోరణులకు సంబంధించిన వివేచనా జ్ఞానం భావనాత్మక జ్ఞానం, ఇంద్రియ జ్ఞానం వంటి పరిజ్ఞానాలకు శ్రీ అరవిందులు ప్రాముఖ్యమివ్వలేదు. ఉన్నత సిద్ధికి ఈ పరిజ్ఞానం కొంత మేలు కలిగించినప్పటికీ ఇదే ఉన్నత సిద్ధికి మూల కారణమని భావించరాదు. శ్రీ అరవిందులు సమగ్ర మానవతావాదం మానవుడిని అధర్మ మార్గంనుండి ధర్మమార్గం వయిపు లౌకిక

స్థితినుండి అలౌకిక స్థితి వయిపు మళ్ళిస్తుంది. ఈ స్థితిలో మానవుడు పరిపూర్ణ జ్ఞానాన్ని పొందగలడు. ఈ స్థితిలోనే మానవునిలోని అవిద్య కూడా తొలగిపోతుంది. ఈ సమయంలోనే ప్రకృతికి మానవుడికి దేవునికి మధ్య అంతర్గత సమైక్యత చేకూరుతుంది. ఈ సమైక్యత సామాన్యమయినది కాదు. చైతన్య పూరితమయిన ఈ ఐక్యత సమగ్ర జ్ఞానం మూలంగా సిద్ధిస్తుంది. సమగ్ర పరివర్తన, భౌతిక, ప్రాణ, బౌద్ధిక, మానసిక ఆధ్యాత్మిక రూపాంతరాలపయి ఆధారపడి ఉంటుంది. శ్రీ అరవిందుల దృక్పథంలో సమగ్ర మానవతావాదమనగా పరిపూర్ణసిద్ధి అని చెప్పవచ్చు. వీరి మానవతావాదం వ్యక్తిగత ఆకాంక్షని ఆధ్యాత్మిక సిద్ధిని ఆశిస్తుంది. వీరి మానవతావాదం ఇతర మానవతావాద ధోరణులవలె అతి భౌతిక వాదాలకి వ్యతిరిక్త మయినది కాదు. వ్యక్తిగత మానవుడు ఆకాంక్ష మూలంగా, చైతన్యం మూలంగా ఉన్నత పథాలకు పోవాలని, పరిపూర్ణత్వాన్ని సాధించాలని ప్రయత్నిస్తాడు. దేవుని అనుగ్రహం వలన మానవుడు దివ్య మానవుడుగా రూపొందే అవకాశముందని చెప్పవచ్చు. శ్రీ అరవిందుల తత్వంలోని ఆరోహణావరోహణ పద్ధతులను పరిపూర్ణ సిద్ధిగా పరిగణించ వచ్చు. వీరి మానవాతానాదం నూతన జాతికి మార్గదర్శకమయి నిలిచింది. ఈ నూతన జాతి దివ్య సమాజంగా, ఆధ్యాత్మిక సమాజంగా రూపొందింది.

శ్రీ అరవిందుల దివ్య మానవ భావానికి, నీచే దివ్య మానవ భావానికి కొంతవరకు భావసామ్యముందని చెప్పవచ్చు. వీరి మానవతావాద తత్వంలోని మౌలిక అంశాలని అనుశీలించినప్పుడు వీరి భావాల్లో కొంత తారతమ్యం కనిపిస్తుంది. ప్రేరక శక్తులని అణచి వాటిని సన్మార్గంలో సద్వినియోగపరచటం వలన మానవుడు దివ్య మానవుడుగా రూపొందగలడని నీచే భావించారు. ప్రేరక శక్తుల ఉదాత్తీకరణవలన మానవుడు దివ్య మానవుడుగా పరిణమించగలడని వీరి ఆశయం.

మానవుని ఆకాంక్ష, దైవానుగ్రహం తోడయినపుడు మానవుడు దివ్య మానవుడుగా రూపొందగలడని శ్రీ అరవిందులు భావించారు. దివ్య మానవ భావాన్ని వీరిరువురూ విశ్వసించారు. ప్రేరక శక్తులని స్వాధీన పరచుకొని పరిపూర్ణతని సాధించిన మానవుడే దివ్యమానవుడని నీచే భావించారు. కృషి, ఆకాంక్షలతో బాటు దైవానుగ్రహం తోడయినపుడు మానవుడు దివ్యమానవుడుగా రూపొందగలడని శ్రీ అరవిందుల అభిప్రాయం. మానవ ప్రేమ దివ్యప్రేమల సమన్వయమే సమగ్ర మానవతావాదం.

శ్రీ అరవిందుల సమగ్ర మానవతావాదానుసారం నేటి మానవుని పరిస్థితిని ఉన్నతంగా తీర్చి దిద్దాలంటే మానవుడు ఉన్నత మానవునిగా రూపొందాలి. మానవుని పరిస్థితి దిగజారిపోయినట్లయితే దివ్యమానవుని అవతరణ అత్యవసరమని శ్రీ అరవిందులు భావించారు. ఇట్టి పరిస్థితులలో నేటి మానవుడు దివ్య మానవుడుగా పరిణమించాలి. కొన్ని సందర్భాలలో ఇటువంటి పరిణామ వికాసం కొనసాగక పోయినట్లయితే కనీసం భవిష్యత్తులో అయినా దివ్యమానవ అవతరణకి అవకాశమివ్వాలని శ్రీ అరవిందులు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. మానవుడు పరిపక్వమయిన సాధన మూలంగా దివ్యసమాజాన్ని ఆశించవచ్చని శ్రీ అరవిందులు సమగ్ర మానవతావాదంలో పేర్కొన్నారు. గతంలో అనేకులు, ఈ మానవ పరిపూర్ణత్వ సాధనని గురించి వక్కాణించారు. చైతన్యం మూలంగా ఉన్నత మానవ పరిణామాన్ని సాధించవచ్చుననే సందేశాన్ని సిరి మానవతావాదం తెలియజేస్తుంది. మానవ పరిణామం ఒకే మార్గంలో, నియమిత పరిధిలో కొనసాగదు. నిర్ణీత పద్ధతిలోనే ఈ పరిణామం కొనసాగాలనే నియమాలు లేవు. సమగ్ర పరిపూర్ణతకి మానవుడే మూలాధారం. ఆధ్యాత్మిక పరిణామానికి కూడా మానవుడే ప్రధాన పాత్ర వహిస్తాడు. నైతిక సిద్ధాంతాలు, నైతికభావాలు మానవ పరిపూర్ణతకి సాధనాలు. మానవ పరిణామం రెండు సూత్రాలపయి ఆధారపడి ఉంది. మానవుడు తనను తానే మెరుగు పరచుకోవాలని చేసే ప్రయత్నం మొదటిది. తనలోని శక్తులకంటె

ఆధ్యాత్మిక దివ్యశక్తులని స్వీకరించే స్థితి మానవుడు ఎదగాలని చేసే ప్రయత్నం రెండవది. ఈ ప్రయత్నాలే మానవజాతి పరిపూర్ణతకి మూలాధారమని శ్రీ అరవిందులు తమ సమగ్ర మానవతావాదంలో పేర్కొన్నారు. వీరి సిద్ధాంతంలో దయాదాక్షిణ్యాలకు స్థానం లేదు. ఈ నైతిక భావాలని సామాన్యమయిన భావాలుగా పరిగణించారు. వీరి మానవతావాదం భక్తి, సమర్పణ, అనుగ్రహం, రూపాంతరీకరణ మనే భావాలకు ప్రాముఖ్యమిస్తుంది. సమగ్ర మానవతావాదాన్ని పోలిన మరొక సిద్ధాంతాన్ని అంతకు పూర్వమున్న తాత్వికులెవ్వరూ ప్రతిపాదించలేదని చెప్పవచ్చు. ఉపనిషత్తులో ఇటువంటి మానవతావాదానికి సంబంధించిన సూచనలు అస్పష్టంగా పేర్కొనబడ్డాయి. కాని నిర్దిష్టంగా పేర్కొనబడలేదని చెప్పవచ్చు. ఆధునిక కాలంలో ఇటువంటి ఉద్యమానికి శ్రీ అరవిందులు వైతాళికులుగా భావించవచ్చు. శ్రీ అరవిందులు తమ తత్వశాస్త్రంలో సమగ్ర మానవతావాదానికి ఒక విశిష్టస్థానాన్ని కల్పించారు. దీనికి బలమయిన కారణాలు లేకపోలేవు.

సమగ్ర మానవతావాదం మానవ పరిపూర్ణతకి ప్రాముఖ్యమిస్తుంది. మానవునితో బాటు మానవుని చుట్టూ ఉన్న పరిసరాలు కూడా పరిణతి పొందాలని ఆశిస్తుంది. భౌతిక రూపాంతరానికెంత ప్రాముఖ్యముందో మానసిక పరిణామానికి కూడా అంత ప్రాముఖ్య ముందని భావించారు. మానవుడు తోటి మానవుడిని ప్రేమించి, ఆ ప్రేమతో మానవజాతి సమైక్యతా భావాన్ని రూపొందించి ఆదర్శనీయమయిన ఆధ్యాత్మిక సమాజం వైపు మొగ్గు చూపించాలని ఆశించారు. వీరి తత్వశాస్త్రం ఆధునిక భారతీయ గద్యంపయి ప్రభావాన్ని వేసిందని చెప్పవచ్చు. ప్రస్తుత రచయితలు కొందరు ఈ సమన్వయ భావాలని ప్రవేశపెట్టారు. ఆధునిక కవులలో కొందరు సమగ్ర పరిపూర్ణతకి సంబంధించిన గుణాలను అభివర్ణిస్తున్నారు. సాధారణమయిన మానవ ప్రేమకంటె ఉన్నత ఆదర్శాలకోసం మానవ ప్రయత్నాల వయిపు తమ దృష్టిని మళ్ళించారు.

ఈ ఉన్నత ఆదర్శ భావాలు దివ్య మానవజాతి లక్ష్యాలుగా నిలిచాయి. ఈ ఆలోచనా ధోరణి స్వాతంత్ర్యానంతర తాత్త్వికులపయి ప్రభావాన్ని నెరపిందని చెప్పవచ్చు. ఈ ప్రభావం కేవలం మన భారత దేశంలోనే కాక ఇతర దేశాలలో కూడా ఉన్నదని చెప్పవచ్చు. సమగ్ర మానవతావాదం మానవ పరిపూర్ణతకి నిదర్శనం.[1]

---

1. SRI AUROBINDO, The Life Divine, India Library Society New York City, 1965 Pages 582 - 583

## క్రైస్తవ మానవతావాదం

జాలి, కరుణ, దయా గుణాలతో కూడిన తత్త్వమే క్రైస్తవ మానవతావాదం. మానవ ప్రగతికి పాప వినాశక చర్యలు ప్రతిబంధకాలని కొందరు భావించారు. మానవుని స్వర్గాధిపతి అయిన దేవుని నుండి దూరంగా నెట్టివేయడానికి కారణం ఈ పాపమే. అన్న భావం క్రైస్తవ మతంలో సర్వసాధారణమయింది. మానవుడు దేవునికి ప్రతిరూపమని భావించారు. దేవుడు మానవుడిని మట్టినుండి మలచి ప్రాణం పోసాడని వారి మత తత్త్వం సుస్పష్టం చేసింది. మానవుడు పుట్టుకతో పరిపూర్ణుడుకాడు కాని మానవుడిని పరిపూర్ణుడిగా రూపొందించవచ్చునని వారి సిద్ధాంతం ప్రతిపాదిస్తుంది. దైవ సంకల్ప సిద్ధికి నైతిక వ్యవస్థకి మూల పురుషుడు మానవుడు. అన్ని నైతిక విలువలు మానవుని బాహ్య పరిస్థితుల నుంచి ఉద్భవిస్తాయి. మానవుడు దివ్యాంశ సంభూతుడు. జీవితానందానుభవాలకోసం, పేరు ప్రతిష్ఠలకోసం ధన సంపత్తికోసం మానవుడు సృష్టించబడలేదు. పాస్కల్ ( PASCAL ) దృక్పథంతో మానవుడు దర్శనమనే విత్తు నుండి మొలకెత్తిన మొలకవంటివాడు. మానవునిలో మానవత్వం, దానవత్వం అనే రెండు గుణాలున్నాయి. మానవ హృదయ సంస్కారమే మానవత్వం. దివ్యానుగ్రహంకోసం పరితపించని మానవుడిని దురదృష్ట వంతునిగా భావించారు. ఆధ్యాత్మిక భావాలున్న మానవుడు గుణవంతుడు. ఆధ్యాత్మిక స్థాయిలో మానవుని సద్గతి మార్గానికి మళ్ళించడానికి దైవ సంకల్పం అత్యవసరం. మానవుడు దేవుడు చేసిన బొమ్మ అని, ఈ సృష్టికి దేవుడే అధిపతి అని వారు విశ్వసించారు. ఈ విశ్వమంతటికి భూస్వామి భగవంతుడు. ఈ భూస్వామి భూమికి సేద్యగాడు మానవుడు. అవిద్య వలన దేవుడు అగమ్య గోచరుడనే విషయాన్ని విస్మరించిన మానవుడు ఈ సృష్టికి తానే అధిపతినని గర్విస్తున్నాడు. ఈ ప్రస్తుత పరిస్థితులని ఎదుర్కొనడానికి, ముక్తిని పొందడానికి మానవుడు

ఆశ్రయించదగిన మార్గమొక్కటే. ప్రాయశ్చిత మొందిన హృదయంతో దేవుని అనుగ్రహాన్ని పొందటమే ముక్తికి మార్గంగా సూచించారు. పరిస్థితులకు మూల కారణం మానవుడు చేసిన తొలి పాపం.

మంచి చెడ్డల మార్గాన్ని ఎన్నుకునే నేర్పు మానవుడిలో నిక్షిప్తమయి ఉంది. క్రైస్తవ మతంలో అంతరంగిక విలువలకు ప్రాముఖ్యమివ్వలేదు. అన్ని విలువలు సాధనోపయోగ్యమయినవి. దాతృత్వం మూలంగా మానవుడు ముక్తిని పొందవచ్చని, మతాత్మక చైతన్యం మానవుడిని పరిరక్షిస్తుందని వీరు భావించారు. ప్రతి చర్యకు మానవుడే మూలకారకుడు. క్రైస్తవ మతంలో ఎందరో పండితులు మానవతావాదాన్ని వివిధ దృక్పథాలతో దర్శించారు. మానవ జీవితాన్ని గౌరవించుట క్రైస్తవుల అభిమతం. జీవ నిర్జీవ రాశులన్నింటికి మానవుడే అధిపతి అని గుర్తించారు. ప్రేమ భావం, జీవన భావం, విశ్వాస భావం అనేవి క్రైస్తవ మానవతావాదంలోని ముఖ్యాంశాలు. అంతరంగిక సంపూర్ణ మానవ పరిపూర్ణతకి దారి తీస్తుంది. స్వేచ్ఛ లేక పోవడం, మానసిక ఏకాగ్రతలేక పోవడం, చిత్తవైకల్యం అనేవి ఆధునిక మానవునిలో కనిపించే లోపాలు. మానసిక పరిపూర్ణత, స్వయం సిద్ధి వంటి లక్షణాలని మానవునిలోని మౌలిక గుణాలుగా లెక్కించేవారు. మానవుడు తన వైయక్తిక ఆలోచనలని, స్వేచ్ఛా సంకల్పాన్ని సామాజిక వ్యవస్థకి సమర్పించుట వలన స్వయంగా తాను నైతిక నిర్ణయాలని తీసుకోలేక పోతున్నాడు. ఈ కారణం వలననే మానవుడు ప్రస్తుత సమాజానికి బానిసగా మారాడు. క్రైస్తవ మతం మానవులని లోని ఆంతర సిగ్గిని మౌలిక లక్షణంగా గుర్తించింది. మానవుడే మానవ జాతికి లక్ష్యమని విశ్వసించింది. మానవులందరూ సమానులని భావించారు. క్రీస్తు ఈ భూమినే స్వర్గ సామ్రాజ్యంగా మార్చునని క్రైస్తవులు తమ ప్రగాఢ విశ్వాసాన్ని ప్రకటించారు. ఈ సామ్రాజ్యం ప్రేమ ధర్మాలపయి ఆధారపడి

ఉంటుందని, సత్యవాక్కు వీరి జీవిత ప్రధానాంశమని చాటి చెప్పారు. వీరు తమ మతంలో స్వచ్ఛంద హృదయానికి విశిష్ట స్థానాన్ని కల్పించారు. దుష్టవర్తలనుండి దూరంగా తొలగుట వలన మోక్షాన్ని సాధించవచ్చునని ఆశించారు. క్రైస్తవ మానవతావాదంలో అసూయ, కోపం, ప్రతీకారం వంటి గుణాలకు తావులేదు. శత్రువులను కూడా ప్రేమించే శక్తిని కలిగి ఉండాలని, ఇతరులకు కీడు కలిగించి తాను మేలు పొందుట కంటే స్వయంగా తానే ఆ కీడు భరించి, అనుభవించటం మేలని క్రైస్తవ మానవతావాదం ప్రబోధిస్తుంది. పగ, ప్రతీకారాలకు బదులుగా ప్రేమ, క్షమా గుణాలను ప్రవేశ పెట్టటం మేలని భావించారు. ప్రతి మానవుడిని తన పొరుగు వానిగా భావించి, తనను తాను ప్రేమించు కొన్నట్లుగా ప్రతి పొరుగు వాడిని ప్రేమించాలని వీరి మత తత్వం తెలియజేస్తుంది. క్రీస్తు బోధనలపయి ఆధారపడిన తత్వ సారాంశమే క్రైస్తవ మానవతావాదానికి మూలం. క్రైస్తవ మతాన్ని గురించి క్రైస్తవ మానవతావాదాన్ని గురించి నేడే చేసిన విమర్శలు, మానవతావాదానికి సంబంధించిన నేటి పరిశోధనల ఫలితాలతో ఏకీభవిస్తాయని చెప్పవచ్చు. క్షమ, జాలి, దయ ప్రేమ గుణాలు క్రైస్తవ మతంలోని ముఖ్య గుణాలని నేడే భావించారు. రోమను రాజ్యంలో క్రైస్తవ మతావలంబకులయిన బానిసలలో ఈ భావాలు సర్వసాధారణమయినవని వీరి అభిప్రాయం. వీరు రోమనుల బానిసనీతిని ఈజిప్టు, ఏథెన్సుల వంటి నాగరిక ప్రాంతాలలోని అధికార నీతితో పోల్చి చూసారు. క్రైస్తవ మతంలోని అన్ని విలువలను పునఃపరిశీలించి అనుశీలించమని ఉద్బోధించారు. ప్రాచీన బానిస నీతిని కొత్త లక్ష్యాలతో తీర్చి దిద్దాలని ఆదేశించారు. అప్పుడే మత సంప్రదాయం నుండి ఆధునిక వ్యవస్థని కాపాడగలిగిన వారమగుదమని హెచ్చరించారు. క్రైస్తవ మతంలో పొరుగు వాని

పట్ల చూపే సాధారణమయిన ప్రేమ భావాన్ని నీచే పలాయన వాదంగా విమర్శించారు.
మానవుడు తనను తాను పరిపూర్ణ మానవునిగా తీర్చి దిద్దుకునే ప్రయత్నం
అసాధారణమయినది కాబట్టి మానవుడు తన పొరుగు వానికి తోడ్పడి తద్వారా
సునాయాసంగా పేరు పొందాలని యత్నిస్తాడు. పరిపూర్ణతని సాధించాలని తలచే
మానవుడు తన ఆత్మను తానే సేవించాలి. ఈ పద్ధతిని అనుసరించుట అసాధ్యమని
భావించే మానవుడు తన పొరుగు వానికి సహాయపడి, సామాజిక సేవ మూలంగా
పేరు ప్రఖ్యాతులను గడించవచ్చని తలపోస్తాడు. కాని జీవిత సమస్యలని ఎదుర్కో
నటమే నైతిక జీవిత విధానమని తెలుసుకోలేడు. ఆధునిక కాలంలో నీచే మానవతా
వాదాన్ని పునరుద్ధరించారు. క్రైస్తవ మానవతావాదం దేవునికి ప్రాముఖ్యమిచ్చింది.
అన్ని వస్తువులు దేవుని మూలంగా ఉద్భవించాయని విశ్వసించింది. దేవుడు ఈ
సృష్టి రక్షకుడని ప్రబోధించింది. యేసు క్రీస్తు దేవుని కుమారుడు. యేసు
క్రీస్తు మానవ జాతి కోసం సిలువను మోసి బలై పోయాడు. క్రైస్తవ మానవతా
వాదంలో క్రీస్తుని నమ్మిన వారు ముక్తిని పొందుతారు.

క్రైస్తవ మతం వ్యాప్తిలోకి వచ్చిన తరువాత అది ప్రపంచ సాహిత్యాన్ని
ప్రభావితం చేసిందని చెప్పవచ్చు. బైబిల్ మతగ్రంథంలోని భాష సాహిత్యం, బైబిల్
గ్రంథంలోని సత్యాలు అనేక పాశ్చాత్య రచయితలను ప్రభావితం చేసాయి. సంప్రదాయ
ఆధునిక భావాలపయి కూడా తన ప్రభావాన్ని నెరిపింది. పునరుజ్జీవన మానవతా
వాదంపయి క్రైస్తవ మానవతావాద ప్రభావం ప్రత్యక్షంగా విశదమవుతుంది. క్రైస్తవ
మానవతావాద ప్రాబల్యంలో పునరుజ్జీవన మానవతావాదం విస్మరించబడిందని చెప్పవచ్చు.
క్రైస్తవ మానవతావాదం నేటి ఆధునిక భావాలలో ముఖ్యంగా యూరోపియన్ భావ

పరంపరలో చోటు చేసుకుందని చెప్పవచ్చు. దైవాత్మ అనేది మానవునిలోనే ఉందని క్రైస్తవ మానవతావాదం విశ్వసిస్తుంది. మానవుడు కేవలం జడ పదార్థం మాత్రమే కాదు, అతనిలో ఆత్మకూడా ఉందని ప్రకటించింది. మానవులందరూ దేవుని బిడ్డలని, అందరూ తమ ప్రేమ వాత్సల్య భావాలని ఇతరులకు పంచి పెట్టాలని నిర్దేశించింది. మానవులందరూ ఈ సృష్టికి వారసులని, మానవులందరూ దేవుని కుమారులని క్రైస్తవ మానవతావాదం పరిగణించింది. మానవుడు దేవునికి నిలయమని, దైవాత్మ మానవునిలోనే నిక్షిప్తమయి ఉన్నదని క్రైస్తవ మానవతావాదులు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. మానవుడు భౌతిక పదార్థాలకి విలువనిచ్చుట వలన ఈ ప్రపంచంలోని అన్ని సమస్యలు తలయెత్తుతున్నాయని వీరు భావించారు. ఏసు క్రీస్తు పొందిన పాప పరిహారం మూలంగా మానవులకు విముక్తి కలుగుతుందని తమ ప్రగాఢ విశ్వాసాన్ని ప్రకటించారు. దైవాత్మని పవిత్రాత్మగా భావించారు. దేవుడు పితామహుడని, అన్నింటికి మూలకారకుడని, జీవన సారాంశమని విశ్వసించారు. ఈ భావాలన్నీ ఆధునిక కవిత్వంలో ప్రత్యక్షంగానో పరోక్షంగానో ప్రతిబింబితమవుతున్నాయి. క్రైస్తవ మానవతావాదం వాస్తవ సత్యాలకంటే మానవ ప్రేమ, సౌభ్రాతృ భావాలకే అధిక ప్రాముఖ్యమిస్తుంది. సంస్కరణోద్యమవాదులు మానవతా భావానికే విశిష్ట స్థానమిచ్చారు. ఈ మానవతాదర్శాలు మానవజాతి సమైక్యతకి తోడ్పడుతాయి. ఈ విశ్వమంతా భగవంతునిసృష్టి అనే సత్యం కేవలం ఒక్క క్రైస్తవ మతంలోనే కాదు, ఇది అన్ని మతాలకు సంబంధించిన దివ్య సత్యం. మానవులందరూ దేవుని బిడ్డలని, దేవుడు ఈ విశ్వరక్షకుడనే భావాలు క్రైస్తవ మతంలోని ప్రధాన సిద్ధాంతాలు.

ఈ సిద్ధాంతాలన్నీ సంప్రదాయ సాహిత్యాలని ప్రభావితం చేసాయని చెప్పవచ్చు. క్రైస్తవ మానవతావాదం అంతర పరివర్తనని, రూపాంతరాన్ని విశ్వసిస్తుంది. దేవుడు ఈ ప్రపంచంలోనే ఉన్నాడని, మానవులందరి మూలంగా తన క్రియాశీలతని నిరూపించు కుంటున్నాడని, తమ గమ్యాన్ని చేరుకునే ప్రయత్నంలో మానవ జాతికంతటికి అతడు చేయూతనిస్తాడని క్రైస్తవ మానవతావాదులు తమ విశ్వాసాన్ని చాటి చెప్పారు.[1]

1. Kyle M. Yates, Preaching from the Prophets, Harper & Brothers Publishers, New York, 1942, Pages 16-17

## ఆధ్యాత్మిక మానవతావాదం

ఆధ్యాత్మిక మానవతావాదానికి నిర్వచనాన్ని అందజేయటం కష్ట సాధ్యం. ఆధ్యాత్మిక వాదం, మానవతావాదం ఈ రెండూ పరస్పర విరుద్ధ స్వభావాలు కలసి, కొన్ని సందర్భాలలో ఆధ్యాత్మికమయినది మానవత్వం కాకపోవచ్చును. కాని శ్రీ రామకృష్ణ పరమహంస, శ్రీ వివేకానందులు, సర్వేపల్లి రాధాకృష్ణుల దృక్పథంలో వీటి మధ్య తారతమ్య భావంలేదు. ఆధ్యాత్మికత మానవత్వం, మానవత్వంలో ఆధ్యాత్మికత ఉందని వీరు నిరూపించారు. మానవుడిలో దేవుడు, దేవునిలో మానవుడు నెలకొని ఉన్నారు. మానవత, ఆధ్యాత్మిక భావాల సమన్వయాన్ని శ్రీ రామకృష్ణ పరమహంస తత్వంలో దర్శించవచ్చు. ఈ రెండు భావాల అత్యంతమయిన కలయికని ఈ తాత్వికులలో సందర్శించవచ్చును. రామకృష్ణ మఠం వారు శ్రీ రామకృష్ణ పరమహంస సిద్ధాంతాలను ప్రపంచమంతటా విరివిగా ప్రచారం చేసారు. శ్రీ రామకృష్ణుని జీవితంలో జరిగిన అనేక సంఘటనలు వీరి ఆధ్యాత్మిక సిద్ధిని సుస్పష్టంగా చూపించాయి. శ్రీ రామకృష్ణ పరమహంస వీరి శిష్యులయిన శ్రీ వివేకానందులు సత్యోపాసకులు. వీరిరువురూ సత్యాన్ని అమితంగా ప్రేమించిన తాత్వికులు. రామకృష్ణ పరమ హంస గొప్ప తాత్వికులుగా, ఆరాధనీయులుగా గణించబడ్డారు. మంచిని పెంచే మానవతావాదం ఆధ్యాత్మిక సిద్ధికి మార్గమని భావించవచ్చు. దైవత్వ మానవత్వాల సమన్వయ రూపం వీరిలో ప్రదర్శితమవుతుంది. స్వామి వివేకానందులు మన భారతీయ సంప్రదాయ మతాచారాలని విమర్శించారు. ఒక నూతన మానవతావాద ధోరణిని ప్రవేశపెట్టాలని ఆశించారు. ఆ నూతన పద్ధతి ప్రస్తుత పరిస్థితులనుండి దేశాన్ని సంరక్షించేదిగా ఉండాలని వాంఛించారు. స్వామి వివేకానందులు ఆధ్యాత్మిక మానవతావాదానికి

వైతాళికులు. ఈ మానవతావాదాన్ని గురించి అనేక ప్రబోధాలు దేశమంతటా ప్రచరించారు. దేవుని అనుగ్రహ లేనిదే గడ్డిపరకయినా కదలదనే భావం వీరి ఆధ్యాత్మిక మానవతావాదంలోని మౌలిక సిద్ధాంతం. దేవుని అనుగ్రహం లేనిదే జీవనిర్జీవరాశులు లేవనే సత్యం వీరి ఆధ్యాత్మిక మానవతావాదంలోని ముఖ్యాంశం. మానవుడు తన జీవితంలో మానవతని చవిచూడవచ్చు. దాని వలన ఆధ్యాత్మికానుభూతిని పొందవచ్చు. ఈ మానవతావాదంలో ఆధ్యాత్మిక ఐక్యత అనంత ఐక్యతకి మూలకారణం. వివేకానందులు క్రమశిక్షణ, ఏకాగ్రత, సమర్పణ వంటి గుణాలు ఆధ్యాత్మిక మానవతావాదంలోని ప్రముఖ గుణాలుగా పేర్కొన్నారు. మానవుని ఉన్నత సిద్ధికి వ్యక్తిగత నియమాలు ప్రధాన పాత్ర వహిస్తాయని ఆదేశించారు.

ఆధునిక కాలంలో శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ కూడా ఇటువంటి మానవతావాదాన్నే ప్రతిపాదించారు. వీరి మానవతావాదంలో ఆత్మతత్వం పదార్థతత్వం అనే ఈ రెండు గుణాలు సమ ఉజ్జీలుగా పరిగణింపబడ్డాయి. మానవాత్మ పదార్థం, శరీరం, మనస్సు చైతన్యం, ఆత్మ చైతన్యం వంటి రూపాలలో ప్రదర్శితమవుతుంది. వీరి అభిప్రాయంలో మానవుడు కేవలం శరీరం మనస్సుల సంధానం మాత్రమే కాదు. మానవుడొక చైతన్య వాహిక, ఆత్మ చైతన్యం మానవాత్మకి ప్రకృష్ట రూపమని తలచారు. దీని ఆధారంగా ఈ సృష్టిలోని జీవరాశులన్నింటికంటే మానవుడు విభిన్నంగా సృష్టింపబడ్డాడని చెప్పవచ్చు. ఆధ్యాత్మిక సిద్ధి సాధనకి మానవుడే మూలపురుషుడు. ఆధ్యాత్మికానుభూతి మార్మికానుభూతికి దారి తీస్తుంది. భవిష్యద్దర్శనానికి మానవుడు సమర్థవంతుడని ఆధ్యాత్మిక మానవతావాదం ఉద్ఘోషించింది. తాంత్రిక సాధన మూలంగా కూడా ఈ దర్శనాన్ని పొందవచ్చు. ఈ సృష్టి సమస్తం దేవుని అనుగ్రహ ప్రసాదితమని ఆధ్యాత్మిక మానవతావాదం విశ్వసిస్తుంది. ఈ సిద్ధాంతం జగదభిన్నదైవవాదాన్ని (Pantheism) సూచిస్తుంది.

ఆధ్యాత్మిక మానవతావాదం ప్రతి మానవునిలో దేవుని ప్రతిరూపాన్ని దర్శిస్తుంది. సామాజిక వ్యవస్థనుండి మానవుడు పురోగమించాలి కనుక మానవుడే మార్గదర్శి అయి దివ్య జీవిత విధానానికి తాంత్రిక, యోగ సాధనని ప్రముఖాంగంగా భావించారు. ఆధ్యాత్మిక మానవతావాదం మానవుని ఆధ్యాత్మిక ఇచ్ఛపయి ఆధారపడి ఉంది. మానవాత్మని అవగాహన చేసుకొనే శక్తి, ఆధ్యాత్మిక ఇచ్ఛలో నిబిడమయి వున్నది. ఈ మానవతావాదం మానవునిలోని అనంత శక్తి, సామర్థ్యాలని గుర్తించేందుకు ప్రయత్నిస్తుంది. మానవుడు తన మానవ జాతినే కాకుండా ఈ సృష్టిలోని సమస్త జీవరాసులని ప్రేమించే శక్తిని కలిగి ఉండాలని వీరి సిద్ధాంతం వెల్లడిస్తుంది. ప్రతి జీవి దేవుని ప్రతి రూపమని శ్రీ రామకృష్ణ పరమహంస భావించారు. స్వామి వివేకానందులు గూడా తమ గురువు అడుగుజాడలోనే నడిచారు. వారి ఉపదేశాలతో బాటు దైనందిన జీవితంలోని నిత్యావసరాలపయి కూడా తమ దృష్టిని కేంద్రీకరించారు.

---

దైవవాదం (Theism) జగదభిన్న దైవవాదం (Pantheism) జగదైక్యవాదం (Panantheism) వేదాంత సాహిత్యంలో సర్వ సాధారణంగా కనిపించే ఈ మూడు తత్త్వాలు ప్రపంచ సాహిత్యంలో సుపరిచితమే. Panantheism అనే పదాన్ని పరిచయం చేసిన మొదటి వ్యక్తి మాక్స్ ముల్లర్. దేవునిలో సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించేది దైవవాదం. దేవుడు సర్వాంతర్యామి అని విశ్వసించేది జగదభిన్న దైవవాదం. ఈ విశ్వమంతా దేవునిలో లీనమయి ఉందని చాటి చెప్పేది జగదైక్యవాదం.

ఆధ్యాత్మిక మానవతావాదం దేవుని ప్రేమను మూడు విధాలుగా దర్శించింది. మొదటి దశలో దేవునిపయి భావతత్పరతని ప్రకటించటం. ఇది భక్తుని మనస్సుపయిన, ఆలోచనలపయిన ఆధారపడి ఉంటుంది. రెండో దశలో సాధకుడు ఉన్నత భావాన్ని కలిగి ఉంటాడు. ఈ దశలో భక్తుడు భక్తి, పారవశ్యాన్ని అనుభవిస్తాడు. ఈ దశలోని మానవుడు దైవభావంతో పునీతుడవుతాడు. ఈ భావాన్ని శ్రీ రామకృష్ణ పరమహంస చక్కని ఉధాహరణతో వివరించారు. ఒక పెద్ద ఏనుగు ఒక చిన్న పూరి గుడిసెలో ప్రవేశించినట్లయితే అది ఆ గుడిసెను పునాదిలోటు కదిలించినట్లవుతుంది. ఈ విధంగానే దైవభక్తినే ఉన్నతావేశం మానవుడిని ఆశ్రయించినపుడు అది ఆ భక్తుని ప్రవృత్తినే మార్చి వేస్తుందని అభివర్ణించారు. ఈ మార్గంలో మూడవది ప్రేమ. ఈ ప్రేమకు రెండు గుణాలున్నాయి. మొదటిది ఈ ప్రపంచాన్నే విస్మరించగలది. రెండవది నాది అనే స్వార్థ చింత లేనిది. ఈ ప్రేమ భావం వలన మానవుడు దేవునితో ప్రత్యక్ష సంబంధాన్ని పెంపొందించుకోవచ్చు. ఈ భావ వికాసాన్ని సాధారణమయిన ఉదాహరణని పేర్కొన్నారు. ఒక తాడుకిరువయిపుల అటు దేవుడు ఇటు మానవుడున్నాడని భావించినట్లయితే మానవుడు తాడును తనవయిపుకు లాగినపుడల్లా అతని ఎదుట దేవుడుండుట సహజం. ఈ విధమయిన కోవకు చెందినదే మూడవ దశలోని ప్రేమ.

ఆధ్యాత్మిక మానవతావాదంలో ప్రేమను మూడు రకాలుగా వర్గీకరించారు. అవి సాధారణం, సమంజసం, సమారాధనం. మొదటి రకం ప్రేమలో భక్తుడు తన సుఖం కోసం దేవుని ప్రేమిస్తాడు. దీనినే ఏకాంగి ప్రేమగా పేర్కొన్నారు. సమంజస ప్రేమలో ఇరువయిపుల సమత పాటింపబడుతుంది. ఇరువురు పరస్పర

ప్రేమ భావాన్ని కలిగి ఉంటారు. సమారాధన ప్రేమను ఉన్నత ప్రేమగా పరిగణించవచ్చు. ఈ సమారాధనలో భక్తుడు దేవుని కొరకే జీవిస్తాడు. ఈ ప్రేమ భావాన్ని రాగభక్తిగా, అనన్య భక్తిగా పేర్కొన్నారు. ఉన్నత ప్రేమ అనంత సిద్ధికి నిదర్శనమని ఈ దశలో భక్తుడు తన లక్ష్యాలని విస్మరించి ఉన్నత జీవిత సిద్ధిలో తాదాత్మ్యాన్ని పొందగలడని భావించారు. కాని యోగస్థితిలో, సమారాధన దశలో భక్తుడు దేవుడూ ఒక్కడే. దీనినే అసంప్రజ్ఞాత సమాధి అని పేర్కొన్నారు. కొన్ని సందర్భాలలో ఆధ్యాత్మిక మానవతావాదాన్ని సంప్రదాయ బద్ధమయినది కాదని చెపువచ్చు. ప్రేమ భావంలో మానవుడు దివ్యభావాన్ని పొంద గలుగుతాడు. ఆధ్యాత్మిక మానవతావా భావాల్ని మానవతా స్రవంతిలో విశ్వజనీన వాదంగా పరిగణింపవచ్చు. మానవజాతి చైతన్యాన్ని పెంపొందింపజేస్తుందే మానవతావాదం. ఈ వాదం దేవునికీ ప్రపంచానికి సన్నిహిత సంబంధాన్ని ఏర్పరుస్తుంది. కొందరు తాత్త్వికులు ఈ స్థితిని ఆధ్యాత్మిక సంఘమని, ఆధ్యాత్మిక మానవజాతి అని పేర్కొన్నారు. మానవుల మధ్య ఉన్న మమకారమే స్వార్థానికి మూల మయి మానవతావగాహనకు అవరోధాన్ని కలిగిస్తుందని భావించారు. సామాజిక స్పృహ, అంతరంగిక సంబంధాల మూలంగా నేడు మానవతావాదం ఒక కొత్త మలుపు కు మళ్ళిందని చెప్పవచ్చు. నేడు మానవతావాదం ఆధ్యాత్మిక మానవతా వాదంగా పేరు పొందిందని చెపువచ్చు.[1 *]

---

1. The Complete Works of Swami Vivekananda Advaita Ashram Almora, 1950 Page Nos 45 - 50

* వివేకానందుడు సామాజిక ప్రగతికి గతిశీల ఆధ్యాత్మిక భావాన్ని ప్రతిపాదించాడు. ఆధ్యాత్మికత సామాన్య మానవుని నిత్యావసరాన్ని తీర్చేదిగా ఉండాలని భావించాడు. శాస్త్రీయ, ఆధ్యాత్మిక భావాల సమ్మేళనమే వీరి వాదం

## నైతిక మానవతావాదం

ఈ మానవతావాదాన్ని ప్రోత్సహించిన మొట్టమొదటి తాత్వికుడు, అల్బర్ట్ ఫూజర్. నైతిక శాస్త్రమంటే నీతికి సంబంధించిన అధ్యయనం వరకే పరిమితమని భావించరాదు. ఈ సృష్టిలో జీవరాశుల పట్ల మానవుని బాధ్యతని తెలియజేసేది నైతిక శాస్త్రం. ఈ మానవతావాదానుసారం మానవుడు రెండు విధాలయిన సంబంధాలని పెంపొందించుకుంటాడు. తన జాతి వారితో సంబంధాన్ని పెంచుకోవడం మొదటి అంశం. ఇతర జీవరాశుల పట్ల తనకున్న సంబంధాన్ని పెంపొందించుకోవడం రెండవ అంశం. ఇదే నైతిక మానవతావాద సారాంశంగా భావించవచ్చు. నైతిక మానవతావాదం సాంఘిక వికాసాన్ని పరిరక్షిస్తుంది. సాంఘిక వికాసాని కది దోహదకారి అయి నిలుస్తుంది. మానవుడు తన భావాలకు అనుగుణమయినటువంటి జీవితాన్ని గడపాలని నైతిక మానవతావాదం ఆదేశించింది. ప్రయోజనంలేని విషయ చింతన వ్యర్థమని ప్రకటించింది. మానవుడినే ఒక్కొక సత్యంగా భావించిన అల్బర్ట్ ఫూజర్ జీవిత లక్ష్య సాధనకి ప్రాముఖ్యమిచ్చారు. మానవ జీవితాలు ఎడతెగని ప్రవాహం వంటిదని, జీవ నిర్మాణాంశులకు మానవుడే మూలాధారమని వీరు గ్రహించారు. మానవుడు తన జాతి వారినే కాక ఇతర జీవరాశులతోనూ, తన చుట్టూ ఉన్న ప్రపంచంతోనూ సబంధ బాంధవ్యాలని పెంచుకోవాలని ఉపదేశించారు. యాంత్రిక ఆలోచనలు, యాంత్రిక జీవిత విధానం, యాంత్రిక నాగరికత నేటి మానవుని దుస్థితికి మూలకారణమని నైతిక మానవతావాదం తెలియజేస్తుంది. నేటి మానవుని అశాంతిని ఆధ్యాత్మిక స్వేచ్ఛ ఒక్కటే తొలగించగలదని వీరు విశ్వసించారు. ఆదరణ యోగ్యమయిన ప్రేమ నైతిక మానవతావాదానికి జీవం వంటిది. జీవిత

విధానానికి అనుకూలమయిన సూత్రాలను కేవల జ్ఞానంగా పరిగణించారు. మానవునిలో ప్రధానంగా ఉండవలసిన అంశాలు రెండు. ఒకటి జీవించాలనే ఇచ్ఛ. మరొకటి ప్రేమించాలనే ఆసక్తి. ఈ మానవతావాదంలో మానవుడు తనకు ప్రకృతికి దేవునికి మధ్య సమసంబంధాన్ని ఏర్పరచుకుంటాడు. భారతదేశంలో ఈ నైతిక మానవతా వాదాన్ని మొదటి సారిగా ఒక క్రమ పద్ధతిలో ప్రబోధించిన మహనీయుడు గౌతమ బుద్ధుడు. వీరి సిద్ధాంతాలు మతో కారుణ్య వాదంపయి ఆధారపడి ఉన్నాయని చెప్పవచ్చు. అల్బర్ట్ షూజర్ సిద్ధాంతాలను, గౌతమ బుద్ధుని ప్రబోధాలను నిశిత దృష్టితో పరిశీలించినట్లయితే కొంతవరకు పోలికలున్నాయని చెప్పవచ్చు. కష్టాల పరంపర నుండి కోరికలు నుండి మానవుడు విముక్తి పొందాలని [illegible] ఆశించారు. షూజర్ నైతిక మానవతావాదం మానవ [illegible] ప్రాముఖ్యమిచ్చింది. వివేచన ఒకటే కష్టాల నుండి మానవుడిని తప్పించలేదని విశ్వసించారు. వివేచనతో బాటు నిస్వార్థత్యాగం కూడా వీరి సిద్ధాంతంలోని ప్రధాన లక్షణం. వ్యక్తిగత పరిపూర్ణత మానవ లక్ష్య సాధనకు దోహదకారి అని భావించారు. వైయక్తిక నీతి, నైతిక వివేచన గుణాలు వీరి తత్త్వంలో సమ ప్రాధాన్యం కలవి. వీరి నైతిక మానవతావాదం జీవిత దుఃఖాన్ని పోషించక దుఃఖాన్ని సమన్వయ పరిచింది. వీరి మానవతావాదంలో పరిపూర్ణత అనగా అంతరంగిక సంపూర్ణత అని అర్థం. స్వేచ్ఛారాహిత్యం, యాంత్రిక జీవిత విధానం, మానసిక ఏకాగ్రత లోపించటం వంటి భావాల్ని వీరి మానవతావాదం ఖండిస్తుంది. ఈ భావాలన్నీ నైతిక మానవతావాదానికి వ్యతిరేకమయినవి. ఆదర్శం, ఆత్మగౌరవం, మానసిక ఏకాగ్రత, మానవ విలువల్ని పెంపొందింప జేయటం వంటి గుణాలు నైతిక మానవతావాదంలోని ప్రసిద్ధ లక్షణాలు. ఆధునిక సాంకేతిక సంస్కృతి నేటి ఆధునిక మానవుని జీవిత విధానాన్ని. ఆధ్యాత్మిక

జీవిత విధానాన్ని కలవరపెడుతుందని ఇటువంటి సందర్భాలలో నైతిక జీవిత విధానాన్ని, ఆధ్యాత్మిక జీవిత విధానాన్ని ప్రవేశ పెట్టడం అత్యవసరమని భావించారు. మానవతా భావం ఆధ్యాత్మిక భావం అనేవి మానవునిలోని ఆంతర సత్యాలు. నైతిక మానవతా వాదం ఆధునిక మానవుని వ్యక్తిగత ఆలోచనలని, స్వార్థ సంకల్పాన్ని విశ్లేషిస్తుంది. మానవుడు సమాజం కోసం తన వ్యక్తిగత ఆలోచనలని విడిచి పెట్టాడు. సమాజం గతమైన ఆలోచన అనే తన వ్యక్తిగత ఆలోచనలుగా భావిస్తున్నాడు. ఈ కారణం వలననే ఆధునిక మానవునిలో వైయక్తిక ఆలోచనలకు తావులేదు. నైతిక నిర్ణయాలను కూడా నిర్ధారించలేక పోతున్నాడు నేటి మానవుడు. ఈ కారణం మూలంగా మానవుడు దినదినం నైతికంగా పతనమయిపోతున్నాడు. మానవుడు తన వ్యక్తిత్వాన్ని గుర్తించి సామాజిక ప్రగతికి తోడ్పడిననాడే నాగరికతాభివృద్ధి పెంపొందుతుంది. "నైతికాదర్శాన్నే ముఖ్యమైనదిగా భావించి అది కేవలం ఒక్క మానవునికే కాదు మానవజాతి కంతటికీ ఆదర్శమని భావించాలి. మానవత్వాన్ని మానవజాతి ధర్మంగా పరిగణించాలి. కష్టాలని సహనంతో సహించిన వారే పవిత్ర సేవకు పాత్రులని ష్వైజర్ తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

మన జాతిపిత గాంధీ మహాత్ముడు కూడా నైతిక మానవతావాదాన్ని బలపరచారు. ష్వైజర్ వలనే గాంధీ మహాత్ముడు కూడా మానవసేవ మూలంగా సామాన్య మానవుని ప్రగతిని సాధించవచ్చునని ఆశించారు. వీరందరూ పేద ప్రజల సేవకోసం తమ జీవితాలను ధారపోసిన మహనీయులు. ఈ కారణం వలననే ఆల్బర్ట్ ష్వైజర్‌ని పాశ్చాత్య గాంధీగా పేర్కొన్నారు. నైతిక మానవతావాదంలో మానవుడు నిర్వహించవలసిన బాధ్యతలు రెండు. ఒకటి వ్యక్తిగత మానవునికి సంబంధించిన బాధ్యత మరొకటి ఆది మానవునికి సంబంధించిన బాధ్యత. నైతికమానవతావాదాన్ని

గౌతమ బుద్ధుడు, గాంధీ మహాత్ముడు, ఆల్బర్ట్ ష్వైజర్ వంటి గొప్ప తాత్వికులేకాక బెంథమ్ అనే పాశ్చాత్య తాత్వికుడు కూడా ఈ మానవతావాదాన్ని ప్రోత్సహించారు. బెంథమ్ మానవతావాదం అధిక సంఖ్యాకుల అత్యధిక ఆనందాన్ని ఆశిస్తుంది. వీరి మానవతావాదం విశ్వజనీన దృక్పథం కలది. నైతిక మానవతావాదం జర్మన్ తాత్వికోప దేశాలను, సాహిత్యాలను ప్రభావితం చేసింది. భారతీయ సాహిత్యాలు కూడా ఈ మానవతావాదాన్ని ప్రత్యక్షంగానో పరోక్షంగానో ఉద్బోధిస్తున్నాయి. అనేక ఆధునిక కవులు సామాన్య మానవుని గురించి, సామాన్య జనుల ప్రగతిని గురించి అనేక రచనలు గావించారు. వీరు సామాన్య మానవుల ప్రగతిని ఆశించి సామాన్య మానవ సంక్షేమాన్ని ఆశిస్తూ, అనేక రచనలను కొనసాగించారు. దీనిని సమకాలిక నైతిక మానవతావాదమని పేర్కొనవచ్చు.

నైతిక మానవతావాదంలో మనకు అనేక తాత్విక సిద్ధాంతాలు సుబోధకమవుతాయి. ఈ సృష్టిలోని జీవరాశులన్నింటిలో మానవుడినే అత్యుత్తమ జీవిగా పరిగణిస్తున్నారు. మానవుని పట్ల మానవుడు సౌభ్రాతృ దృక్పథాన్ని కలిగి ఉండాలని వాంఛిస్తున్నారు. కేవలం మానవుల వరకు మాత్రమే ఈ ప్రేమ భావాన్ని పరిమితంచేయ్యకుండా సమస్త జీవరాశులకు సమ ప్రాధాన్యమిచ్చి వాటికి కూడా ఈ ప్రేమ భావాన్ని పంచి పెట్టమని నైతిక మానవతావాద సిద్ధాంతం తెలియ జేస్తుంది. కష్టాల బారి నుండి మానవుడు ముక్తి పొందాలని ఆశిస్తుంది మానవతావాదం. నైతిక జీవిత విధానాన్ని వ్యక్తిగత జీవిత విధానంతో సమన్వయ పరచాలనే సిద్ధాంతం నైతిక మానవతావాదంలో మరో ముఖ్య సిద్ధాంతంగా గణింపబడింది. ముక్తి అనేది ఒక వ్యక్తికి, ఏదో ఒక సముదాయానికి మాత్రమే పరిమిత మయినదికాదు. ప్రతి ఒక్క జీవి ముక్తిని పొందాలనే విశ్వజనీన దృక్పథం నైతిక మానవతావాదం విశిష్టగుణం. సామాన్య మానవులనందరిని

దృష్టిలో పెట్టుకుని బెంతమ్ మానవతావాద సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ప్రజలకు సేవ చేయుటం వలన ముక్తిని పొందవచ్చునని తద్వారా నిర్వాణ మార్గాన్ని అనుసరించవచ్చునని బుద్ధుని నైతిక మానవతావాదం బోధిస్తుంది. వసుధైక కుటుంబమనే భావమున్న వ్యక్తి, సమాజానికి సేవచేసి, విశ్వసమైక్యత కోసం పాటుపడి దాని మూలంగా వ్యక్తిగత పరిపూర్ణతని సాధించవచ్చునని నైతిక మానవతావాదం ప్రబోధిస్తుంది. మానవుడు తనకు ఆనందాన్ని ప్రసాదించే ఉన్నత జీవిత విధానాన్ని అనుసరించాలని అల్బర్ట్ షూజర్ భావించారు. నైతిక మానవతావాద ధోరణులు ప్రపంచ సాహిత్యాలని ప్రభావితం చేసాయని చెప్పవచ్చు. స్వాతంత్ర్యానంతర భారతీయ సాహిత్యంలో రచయితలు కొందరు ఈ వాదాలతో ప్రజలని ప్రభావితం చేయాలని భావించారు. నైతిక మానవతావాదం నియమబద్ధ మయిన జీవిత విధానానికి దారితీస్తుంది. నైతిక మానవతావాదం మానవుడిని మకుటంలేని మహారాజుగా పరిగణిస్తుంది. ఇంతేకాకుండా మానవుని పునర్వినిర్మాణాన్ని కూడా ఆశిస్తుంది. వ్యక్తిగత శ్రేయస్సు ఆత్మ పరిశీలనం సామాజిక పునర్నిర్మాణం అనే భావాలు ముఖ్యమయినవని భావించారు. ఈ మానవతావాదాలన్నింటికీ మధ్య భేదసాదృశ్యాలని, నిర్దిష్ట నిర్వచనాలని పేర్కొనుట సాధ్యం కాక పోయినప్పటికి అధ్యయనం కోసం నైతిక మానవతావాదానికి నిర్వచనాన్ని అందజేయవచ్చు. ప్రస్తుత సమాజంలోని సంఘర్షణలను పరిష్కరించవచ్చునని నైతిక మానవతావాదం ఆశిస్తుంది. ఈ సృష్టిలోని ప్రతి మానవుడు సమాన స్థితిని కలిగి సమతను పాటించాలని నైతిక మానవతావాదం భావిస్తుంది. సుఖ దుఃఖాలను పంచుకుని, కలిసి మెలిసి జీవించటం మేలని నైతిక మానవతావాదం బోధిస్తుంది.[1]

---

1. Albert Scheweitzer, The Decay & Restoration of Civilization, Unwin Books, 1961 Vide-preface.

## పునరుజ్జీవన మానవతావాదం

సాంప్రదాయిక విలువల పునర్వ్యవస్థీకరణనే పునరుజ్జీవనమానవతావాదంగా పేర్కొన వచ్చును. ప్రాచీన గ్రీకు రోమను తత్వ గ్రంథాల పునఃపరిశీలనమే ఈ మానవతావాదానికి మూలకారణం. పదిహేనవ శతాబ్దంలో రెండు ప్రశ్నలు తల యెత్తాయి. కళలలోనూ, చింతనలోనూ, జీవిత విధానంలోనూ ఒక కొత్త మార్గాన్ని ప్రవేశ పెట్టాలా లేక సాంప్రదాయిక పద్ధతులనే పాటించాలా అనే సమస్యలని ఎదుర్కొనాల్సి వచ్చింది. ఆ కాలంనాటి వారు ప్రాచీన పద్ధతుల వయిపు మొగ్గు చూపారు. మధ్య యుగంలోని మానవుడు సాంప్రదాయిక మతాధికారాల వయిపు దృష్టిని మల్చాడు. ఆదిలో ఈ కొత్త మార్గాన్ని అవలంబించుట తప్పనిసరి అయింది. మానవునికిది శ్రమతో కూడిన కార్యంగా పరిణమించింది. కాని కొందరు మేధావులు సంప్రదాయికవిలువల్ని, కొత్త జీవిత విధా నాన్ని ప్రోత్సహించారు. వీరు గ్రీకు రోమనుల సంస్కృతిని పునర్నిర్మించారు. ఈ కారణం వలననే దీనిని పునరుజ్జీవన మానవతావాదంగా పేర్కొన్నారు. మానవతా ప్రతిష్ఠాపనని ఆశించారు. వీరు క్రైస్తవ మతధర్మశాస్త్రాల అధ్యయానాని కంటే సంప్రదాయ సిద్ధమయిన అధ్యయనానికే ముందంజ వేసారు. మానవ నైపుణ్యానికి, మానవ ప్రగతికి ప్రాముఖ్యమిచ్చారు. చరిత్రకారులకు, కవులకు, వక్తలకు గౌరవమిచ్చారు. కళలను, వాస్తు, శిల్ప శాస్త్రాలను సజీవ కళలుగా భావించి ప్రత్యేక స్థానాన్ని కల్పించారు. మధ్యయుగంలోని కళలు చావు పుట్టుకల పయినా, బాధలను వ్యక్తం చేసే విషయాలపయినా, ఈ ప్రపంచం శూన్యమని తెలియజేసే విషయాల పయినా దృష్టిని కేంద్రీకరించగా. ఈ కళలే పునరుజ్జీవన కళలకు అవలంబనమయ్యాయి. పునరుజ్జీవన కళ ప్రాకృతిక జీవిత ధర్మానికి ప్రతిబింబమని చెప్పవచ్చు. ఈ కళ దేవుని కంటే మానవునికే ప్రాముఖ్యమిచ్చింది.

గ్రీకు యుగ ప్రారంభ దశలో ఈ మానవతావాద ధోరణి గోచరిస్తుంది. అన్నిటికీ మానవుడే మౌలిక ప్రమాణమని భావిస్తుంది. వీరి సిద్ధాంతం, మధ్య యుగంతో గతవాస్తవిక పరిశోధనలపయి, ధర్మశాస్త్రవేత్తలపయి, మార్మికవాదులపయి తిరుగుబాటు చేసారు. మానవతావాదరఘయి కొత్త నమ్మకాలను పెంచుకొన్నారు. ఈ కారణం మూలంగానే మానవతావాదాన్ని పునరుజ్జీవన మానవతావాదంగా పేర్కొన్నారు. పునరుజ్జీవన మానవతావాదంపయి ప్లేటో ప్రభావం స్పష్టంగా విశదమవుతుంది. ఇటలీలో పునరుజ్జీవనానికి మూలకారకులయిన ఫోరెన్స్ అకాడమీ వారు ప్లేటో కృతులన్నింటిని చదివి వెలుగులోనికి తెచ్చారు. నియోప్లేటోనిజమ్ (Neoplatonism) ,అవే సిద్ధాంతాన్ని పునరుద్ధరించి విరివిగా ప్రచారం చేయాలని భావించారు. ఈ ప్రభావ ఫలితంగా మానవతావాదం మరింత అభివృద్ధి చెందింది. ఈ కాలంలోనే క్రైస్తవ ధర్మాలని బోధించే చర్చిలో అరిస్టాటిల్ ప్రబోధాలని ప్రవేశ పెట్టారు. అరిస్టాటిల్, ప్లేటో ప్రవచనాలని తులనాత్మక పద్ధతిలో చర్చించి ముగించారు. నియోప్లేటోనిజమ్ పునరుజ్జీవన మానవతావాద వికాసానికి ఆలంబనమయ్యిం కూసాలో నికొలస్ (Nicolas) అనే తాత్త్వికుడు కూడా 15 వ శతాబ్దంలో మానవతా వాద ప్రచారానికి దోహదం చేసాడు. నికొలస్ పాండిత్యవాదాన్ని (Scholasticism) ఎన్నడూ ప్రోత్సహించలేదు. మాధ్యమిక ఆధునిక చింతనా సమన్వయమే వీరి మానవతా వాదానికి ప్రమాణమయ్యింది. జర్మన్ మార్మిక వాదంతోనూ, నియోప్లేటోనిజమ్‌తోనూ, పైథాగరస్ సంఖ్యల సిద్ధాంతంతోనూ, నికొలస్ ప్రభావితుడయ్యాడు. పునరుజ్జీవన మానవతావాదాన్ని తీర్చిదిద్దాడు. వివేచన ఒక్కటే దైవ సంబంధమయిన జ్ఞానానికి మూలకారణం. కాదని వివరించారు. అంతర్బుద్ధి దివ్యజ్ఞానానికి సాధనం వంటిది. వివేక వంతమయిన ఆలోచనలు లేకుండానే పరవశత్వంతో దివ్యదృష్టిని సాధించవచ్చునని

నికొలస్ పేర్కొన్నారు. ఈ దివ్యసాధనకి వివేచనాత్మక బుద్ధికి ఏ విధమయినటువంటి సంబంధం లేదని చెప్పవచ్చు. భక్తి మూలంగా ఈ దివ్యసాధనని సాధించవచ్చు. ఈ స్థితినే వివేచనతో కూడిన అవిద్యగా పేర్కొన్నారు. ఈ స్థితిలో వివేక బుద్ధి అంతర్బుద్ధిని అధిగమిస్తుంది. సర్వ వస్తువుల సారాంశం, వాటి అస్తిత్వం, వస్తువుల శక్తి సామర్థ్యాలు, వాటి వాస్తవికత అనేవి ఈ స్థితిలో ఒకటేనన్న భావం మానవునికి కలుగుతుంది. ఈ స్థితిలోనే మానవునికి దేవుడు సర్వాంతర్యామిగా, అనంత సత్యంగా సంపూర్ణ జ్ఞాన సంకల్పంగా భాసిస్తాడు. అప్పుడే సత్యం శివం సుందరమనే భావాలు కలుగుతాయి. ఇటువంటి సందర్భంలో మానవుడు విరుద్ధ భావాలకు అవకాశ మివ్వడు. అమూర్త దర్శనం మూలంగా దేవుని దివ్యత్వాన్ని గుర్తించటం అసాధ్యం. దేవుని విస్మరించానని మానవుడు గుర్తించినప్పుడే దేవుని గురించి తెలుసుకోవాలని ప్రయత్నిస్తాడు. మానవునిలో 'నేను' అనే అహం తొలగినప్పుడే దేవుడే దివ్యసత్యమని గుర్తిస్తాడు.

నికొలస్, అరిస్టాటిల్ వంటి గొప్ప తాత్త్వికులు పునరుజ్జీవన మానవతావాదాన్ని బలపరచారు. అరిస్టాటిల్ సంప్రదాయవాదాన్ని పద్ధతులని విమర్శించారు. మత సిద్ధాంతాలని హేతుబద్ధంగా వ్యవస్థీకరించాలనే సంప్రదాయ వాదాన్ని ఖండించారు. కొన్ని సందర్భాలలో అరిస్టాటిల్ సంప్రదాయ పద్ధతులని ప్రోత్సహించారని కొందరు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. విద్యారంగంలో మానవతావాదాన్ని గురించి అరిస్టాటిల్ చేసిన కృషి అపరిమిత మయిందని కొందరు భావించారు. అరిస్టాటిల్ ప్రతిపాదించిన 'మాధ్యమిక మార్గ' సిద్ధాంతంలో సంప్రదాయవాదానికంటే మానవతావాదానికి అధిక ప్రాముఖ్యమిచ్చారన్న విషయం గమనించదగింది. వీరు

ప్రాకృతిక తత్వ శాస్త్రానికి కూడా ప్రత్యేక స్థానాన్నిచ్చారు. అరిస్టాటిల్ శాస్త్రీయ మానవతావాదాన్ని తార్కిక పద్ధతులని పునరుద్ధరించారు. మానవ విలువల్ని గురించి వీరు చేసిన కృషి సామాన్యమయినదికాదు. ఈ కృషి ఫలితాలను పునరుజ్జీవన మానవతావాదంలో గమనించవచ్చు. తొలి గ్రీకు తాత్త్వికులు నైతిక మానవతా వాదాన్ని ప్రోత్సహించారు. గ్రీకు తత్వశాస్త్రంలో నైతిక మానవతావాద ఆవిర్భావానికి మూలకారకులు ప్రోటాగోరస్, సోక్రటీసు, పునరుజ్జీవన మానవతావాదాన్ని ప్లేటో అరిస్టాటిల్ వంటి ప్రముఖ తాత్త్వికులు ప్రతిపాదించారు. నైతిక మానవతావాద పునర్వ్యవస్థీకరణే పునరుజ్జీవన మానవతావాదానికి దారి చూపింది. వ్యావహారిక వాదానికి మూలకారకుడయిన షిల్లర్ (Schiller) మానవతావాదానికి ఆంగ్లంలో సమానార్థక పదంగా ప్రయోగింపబడే ( Humanism ) అనే పదాన్ని మొట్ట మొదటి సారిగా ప్రయోగించే వీరు మానవ స్వభావానికి, అనుభవానికి ప్రాధాన్యమిచ్చారు. మానవుడి సంతృప్తే తప్పొప్పులని నిర్ణయిస్తుంది. మానవతావాదం అనుభవ పూర్వవాదాన్ని (Apriorism) కేవల వాదాన్ని (Absolutism) ఖండిస్తుంది. ఇది అతి ప్రజ్ఞావాదాన్ని (Extreme Intellectualism) కూడా విమర్శిస్తుంది. మానవునికి ఉండవలసింది హేతువాద దృక్పథమొక్కటేకాదు. దీనితో బాటు మానవునికి భావావేశాలు కూడా ప్రధానమయినవే. సత్యమనేది ప్రయోగాత్మకమయినది. ఇది వివేచన కంటే క్రియా సంకల్పానికే ప్రత్యేక స్థానాన్ని కల్పించింది.

మానవతావాదం మనవ జాతి ధర్మంగా భాసిస్తుంది. కాంట్ నైతిక భావవాదానికి, షిల్లర్ నైతిక మానవతావాదానికి పేరు పొందిన ప్రముఖులు సేయింట్ థామస్ అక్వినాస్ (St. Thomas Aquinos) ఆధ్యాత్మిక మానవతావాదానికి ప్రతిరూపంగా నిలిచారు. ప్లేటో, అరిస్టాటిల్‌లు పునరుజ్జీవన మానవతావాదానికి వైతాళికులు.

పునరుజ్జీవన మానవతావాద విలువలు ఆధునిక సంప్రదాయ విలువలకంటే భిన్నంగా కనిపిస్తాయి. ఆధునిక సంప్రదాయ విలువల సమన్వయమే పునరుజ్జీవన మానవతావాదమని పేర్కొన్నారు. ఆధునిక సంప్రదాయ విలువల మధ్య జరిగిన వివాదం పదిహేను పదహారవ శతాబ్దాల మధ్యనున్న రచయితలతో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ రచయితలు చర్చి సిద్ధాంతాలకు అంతగా ప్రాముఖ్యమివ్వలేదు. కానీ బదులుగా మానవతావాద ధోరణినే ప్రచారం చేసారు. ఈ మానవతా దృష్టే ఆ కాలంలో ప్రధాన వాహికగా కొనసాగింది. ఈ ప్రధాన వాహికను పునరుజ్జీవన మానవతావాదం ఉపవాహికగా చేరింది.

మానవుని ప్రాముఖ్యం, మానవుని అవసరాలు, అతని క్రియలు, సంక్షేమం, మానవ ప్రేమ, సౌభ్రాతృ దృక్పథం - ఇవన్నీ పునరుజ్జీవన మానవతావాదంలోని కొన్ని ముఖ్య లక్షణాలుగా పేర్కొనవచ్చు. ఈ మానవతావాదం సంప్రదాయ పద్ధతులని, మత సంబంధమయిన అంధ విశ్వాసాలని, అతి భౌతిక భావాలని నిర్లక్ష్యపరచింది. ఈ వాదం సంప్రదాయ విలువలని సంస్కరించి నూతన మార్గాన్ని చేపట్టింది. ఈకాలంలో అనేక తాత్త్వికులు రచయితలు, మేధావులు పునరుజ్జీవన మానవతావాద వికాసానికి తోడ్పడ్డారు. ' Old Wine in New Bottle ' అనే భావం ఈ మానవతావాదానికి మరో నిర్వచనం అని చెప్పవచ్చు. సంప్రదాయ పద్ధతిని సంస్కరించి నూతన మార్గాన్ని చేపట్టిన మానవతావాదాన్ని పునరుజ్జీవన మానవతావాదంగా వ్యాఖ్యనించారు. ఆధునిక మానవుడు సాంకేతిక విజ్ఞాన శాస్త్ర రంగాలలో ఎంతగా పురోగతిని సాధించినా

సంప్రదాయ విలువలని పూర్తిగా విస్మరించడానికి వీలులేదు. ఆధునిక మానవుడు సంప్రదాయ విలువలకి కొంత వరకు ప్రాముఖ్యమిస్తాడు. ఆధునిక మానవునిలో ఈ మానవతావాద ధోరణి ఉండటం సహజం. మానవ విలువలు లేని క్రియలు వ్యర్థమని కొందరు రచయితలు భావించారు. ఆధునిక కవిత్వంలో ముఖ్యంగా చారిత్రాత్మక కావ్యాలలో ఈ భావాలు వ్యక్తమవులాయి. అన్ని సాహిత్యాలకి మానవతావాభావం మౌలికాంశం కాబట్టి మానవతావాదం జీవిత శాశ్వత తత్త్వ శాస్త్రమని చెప్పవచ్చు.[1]

---

1. Frank Thilly, A History of Philosophy, Central Book Depot Allahabad, 1965 Pages 262

## మౌలిక మానవతావాదం

ఎమ్. ఎన్. రాయ్ ప్రతిపాదించిన మానవతావాదాన్ని నవ్య మానవతావాదమని, మౌలిక మానవతావాదమనిపేర్కొన్నారు. రాయ్ జీవిత చరిత్రని పరిశీలించినట్లయితే వీరి దృక్పథంలో మూడు దశలని గమనించవచ్చు. మొదటి దశలో విప్లవవాదిగా, రెండవ దశలో మార్క్సిస్టుగా, మూడవ దశలో మౌలిక మానవతావాదిగా గోచరిస్తారు. ఆర్థిక సమానత్వం, న్యాయం, సమాజ అభివృద్ధి లేని స్వాతంత్ర్యాన్ని విశ్వసించనని రాయ్ తమ రచనల్లో పేర్కొన్నారు. మెక్సికోనుండి వచ్చిన రాయ్ భారతదేశానికి జాతీయ విప్లవ శక్తుల ఆవశ్యకతని గుర్తించి వాటిపయి తమ విశ్వాసాన్ని ప్రకటించారు. రాయ్ కాంగ్రెసు పార్టీని ఖండించారు. గాంధీ జాతీయ పెట్టుబడిదారి వ్యవస్థకు నాయకుడని జవహర్‌లాల్ నెహ్రూని జాతీయ సాంఘిక వాద కపట నాయకునిగా పేర్కొన్నారు. వాస్తవానికి వీరిరువురూ ఏక నాయక పరిపాలనా పద్ధతిని ( Fascism ) చేపట్టారని ఎమ్.ఎన్. రాయ్ విమర్శించారు. వీరు మార్క్స్ తత్వ శాస్త్రంలోని ద్వంద్వ తార్కిక పద్ధతులని ఖండించారు. వీరు అతి ప్రాకృతిక భావాలపట్ల మార్క్సిస్ట దృక్పథాలపట్ల విముఖతని ప్రదర్శించారు. ఈ భావాలన్నీ మానసిక ఉన్మాదానికి ఆనవాలని పేర్కొన్నారు. మార్క్సిస్టుల అత్యధిక విలువలని ఖండించారు. దోపిడీ విధానాన్ని వేరొక్క చూపారు. పెట్టుబడిదారుల పొదుపు సామాజిక ప్రమాణాలను మెరుగు పరుస్తుందని ఆశించారు. పెట్టుబడుదారులు కార్మికులనే భావం లేకుండా కార్మికుల వర్గాన్ని సమాజంలోని ఒక భాగంగా భావించినపుడు పెట్టుబడి దారుల పొదుపు సమాజానికి వినియోగకరమని ఉపలక్షించారు. వ్యక్తి స్వాతంత్ర్యాన్ని ప్రధాన లక్షణంగా పేర్కొన్నారు.

ఎమ్.ఎన్.రాయ్ మానవతావాద తత్వం మానవత్వానికి సంబంధించింది. వాస్తవికంగా భౌతిక మూల పదార్థాలే మానవ సృష్టికి మూల కారణమని జీవ పరిణామ ప్రక్రియ

---

1. Memoirs, Page No. 219 -220

భావించారు. మానవుడు తన ప్రజ్ఞా విశేషాలతో ఈ భౌతిక విశ్వంలో ఒక భాగంగా నిలిచాడు. ఈ భౌతిక విశ్వం విశ్వధర్మానికి కట్టుబడి ఉంది. ఈ విధంగా మానవుడు కూడా ఆర్థిక సామాజిక పద్ధతులకు కట్టుబడి ఉన్నాడు. ప్రకృతిలోని నియమాలు మానవునిలో కూడా ప్రదర్శితమవుతాయి. కార్యకారణ సంబంధాలు మానవుని వివేచనగా సంతరిస్తుంది. వివేచన అనాది మానవుని మున్న విశిష్ట లక్షణం. ఈ వివేచనే మానవునిలో ఆలోచనలకు, ఆవేశాలను, సంకల్పాలను స్థిరకరిస్తుంది. మానవునిలో అంతర్గర్భితంగా ఉన్న ఈ వివేచనను వెలికి తెచ్చి ఆధిక్యత వహించేటులుగా యత్నించాలి. మానవునిలోని ఈ వివేచన విశ్వసమైక్యతకు ప్రతిరూపమని చెప్పవచ్చు. మానవునిలోని హేతువాద దృక్పథం నైతిక విలువలతో కూడియుంది. ఈ దృక్పథం సమైక్యతకి ఆర్థిక సామాజిక క్రమానికి ఆధారభూతమయి నిలుస్తుంది. ఈ క్రమ వికాసమే నైతిక వికాసానికి బాట వేస్తుంది. మానవుని వ్యక్తిగత భావాలు సామాజిక భావాలకు లొంగిపోకూడదని రాయ్ ఉద్బోధించారు. మార్క్స్ ప్రతిపాదన పెట్టుబడి దారీ వర్గం, బానిస వర్గం అనే వర్గీకరణని ఎమ్. ఎస్. రాయ్ ఖండించారు. మధ్య తరగతికి చెందిన వరమే ప్రముఖమయినదని ఆ వర్గంవారే సామాజిక విప్లవానికి వారసులని భావించారు. ఈ విధంగానే భవిష్యత్తులో కూడా మధ్య తరగతి వర్గాలే సామాజిక విప్లవానికి నాయకత్వాన్ని వహిస్తాయని వీరు ఆశించారు. అన్ని వర్గాలకంటే బానిస వర్గమే హీనమయినదని వీరు ఊహించారు. మార్క్స్ ఊహించిన పీడిత తాడిత ప్రజల మధ్య సంఘర్షణని ఎమ్. ఎస్. రాయ్ విమర్శించారు. వీరు సామాజిక శక్తిని విశ్వసించారు. సామాజిక శక్తిలేని సమాజం పురోగమించదని వెల్లడి చేసారు. వర్గ సంఘర్షణ వలన సామాజిక విప్లవానికి చోటులేదని వ్యక్తం చేసారు. విద్యా విధానం మూలంగానే ఈ విప్లవాన్ని ప్రోత్సహించ వచ్చని స్పష్టంగా వివరించారు. ఈ కారణం వలననే ఎమ్. ఎస్. రాయ్ ని నవ్యమానవతావాదానికి సృష్టి కర్తగా పరిగణించారు.

సామాన్య ప్రజలలో ధార్మిక విశ్వాసాన్ని కలుగ జేసేదే విద్య - స్వతంత్ర భారతదేశ రాజ్యాంగ పద్ధతిని ఎమ్. ఎన్. రాయ్ సంబోధితం గావించారు. ఈ రాజ్యాంగ పద్ధతిలో పరిపాలనాధికారం సామాన్య ప్రజల ఆధీనంలో ఉండాలని, గ్రామాలలో పట్టణాలలో ప్రజా సమితులను ప్రవేశ పెట్టాలని ఉద్ఘోషించారు. రాయ్ తమ సిద్ధాంత ప్రతిపాదనలో అనేక నూతన మార్గాలని ఆశ్రయించినప్పటికి అది అంతగా ప్రజాదరణని పొందలేక పోయింది. మానవ నైతిక శాస్త్రానికి మారుగా మార్క్స్ భౌతిక వాదాన్ని ప్రవేశ పెట్టాలని ప్రయత్నించారు. మానవుడే సమాజానికి మూలరూపమని వేరు నవ్యమానవతావాద సిద్ధాంతంలో నిర్ణయించారు. సమాజ ప్రగతికి వ్యక్తిగత మానవుడే మూలపురుషుడని భావించారు. వ్యక్తిగత మానవుడు లేకపోయినట్లయితే సమాజమనే ప్రసక్తి తలెత్తదు. వ్యక్తి శ్రేయస్సునే సమాజ శ్రేయస్సుగా భావించి సమాజ ప్రగతికి ముందంజ వేయాలి. దీని మూలంగా మనం నవ్యమానవతావాదంలోని అనేక కొత్త సిద్ధాంతాలను గ్రహించవచ్చు. సమాజానికి మానవుడే మూల విరాట్టని, మానవుడు స్వేచ్ఛా పిపాసువు అని సత్యాన్వేషకుడని నవ్యమానవతావాదం తెలియజేస్తుంది. సక్రమ విద్యావిధానాన్ని, విజ్ఞాన శాస్త్రాల పరిపూర్ణతని, సామాజిక వ్యవస్థీకరణని ప్రోత్సహించారు. శాస్త్రీయ దృక్పథమున్న వేరి మానవతావాదం మానవుడే అన్నిటికీ ప్రమాణమని విశ్వసిస్తుంది.[1]

---

1. M.N. Roy 22 Thesis, Principles of Radical Democfacy, vide 'New Humanism' Renaissance Publishers Limited., Calcutta, 1953 Page No. 53

రాయ్ మానవ స్వాతంత్ర్యాన్ని ఆశించి మార్క్సిజంలోని అవకతవకలను గుర్తించి సరికొత్త రూపును తీర్చిదిద్ది మానవ సమాజాభివృద్ధికి తోడ్పడ్డారు. రాజకీయ, ఆర్థిక, మానసిక వికాసంకోసం వ్యక్తి స్వేచ్ఛకి ప్రాముఖ్యమిచ్చి నవ్య మానవతావాద సిద్ధాంత రూపకల్పనకి పాటు పడ్డారు. ఆదర్శాలను వ్యాపింపజేయడానికి అధికారం, పార్టీల ప్రమేయం అవసరం లేదని ఆదర్శాలు సఫలీకృతం కావడానికి మానవునికి స్వేచ్ఛ ముఖ్యమని వివరించారు. అనుకూలమయిన రాజకీయ ఆర్థిక నైతిక వ్యవస్థలని నిర్మించుకోవాలని నీతి దాయకమయిన సాంఘిక వ్యవస్థను నిర్మించడానికి కృషి చేయాలని బోధించారు. ప్రపంచంలో యదార్థమయిన శాంతి స్థాపనకి అంతార్జాతీయ మానవతాతత్వాన్ని పెంపొందించటానికి కృషి చేయాలని ఆశించారు.

హిందూ మతాన్ని, హిందూ సమాజంలోని మూఢ విశ్వాసాల్ని విమర్శించాడు బానిస భావాలతో మూఢ విశ్వాసాలతో కృశించి మానవుడు మానవునిగా పరిగణింపబడని హిందూ సమాజం వికాసం పొంది, భావ విప్లవం జరుగనిదే రాజకీయ స్వాతంత్ర్యం పొందినా నిష్ప్రయోజనం కాగలదు. [illegible]య స్వాతంత్ర్యానికి భావ దాస్యం పోవాలని బోధించాడు. గాంధీ సిద్ధాంతాలు కేవలం హిందూ మత పునరుద్ధరణకి సంస్కరణకి పరిమితమై వున్నవి భారత సమాజాన్ని బానిస భావం నుండి విముక్తి కలిగించటానికి ఏమాత్రం ఉపకరించవని హెచ్చరించారు. స్వేచ్ఛా సత్యాన్వేషణ మానవ మనుగడకి ప్రేరకాలని నవ్యమానవతావాదులు విశ్వసించారు. నైతిక విలువల్ని

సృజనాత్మక శక్తులతో సమ్మిళితమయిన జీవిత విధానాన్ని, వ్యక్తి వికాసాన్ని లక్ష్యంగా భావిస్తుంది. మారుతున్న సమాజానికి అనుగుణంగా అభ్యుదయ పథంలో అనుసరించదగిన ఐహిక జీవిత సూత్రం ఇది.*

---

* మానవతావాదంలో విభిన్న ధోరణులను వర్గీకరించటం కష్టసాధ్యం. మానవతావాదం ఈనాటిది కాదు. అది మానవజాతి మనుగడ సాగించినప్పటి నుండి ఉన్న తత్త్వం. మానవ మూర్తిమత్వంలో వివిధ గుణాలు కనిపిస్తాయి. ఏ కోణం నుండి చూసినా మానవుని మూర్తిమత్వం సూచితమవుతుంది. మానవునిలోని ఈ విభిన్నాంశాలని గణించటం అసాధ్యం. గాబట్టి ప్రసిద్ధ తాత్త్వికులు పేర్కొన్న కొన్ని దృక్పథాలను మాత్రమే ఇక్కడ అధ్యయనం చేయడం జరిగింది.

# మానవతావాదం - సంప్రదాయ ప్రస్థానం

భారతీయుల మానవతా దృక్పథం పాశ్చాత్యుల మానవతా దృక్పథాన్ని కంటే వ్యతిరిక్త మయినది కాదు. కాని మానవతావాద అనుశీలనలోనూ అవగాహన పద్ధతులలోనూ భేద సాదృశ్యాలు లేకపోలేవు. ప్రాచ్య మానవతా దృక్పథం ఆధ్యాత్మిక భావంలో ప్రవేశించి రూపుదిద్దుకుంది. ఆధ్యాత్మిక సాధన మానవసేవకుమార్గమని భారతీయ తత్త్వ దర్శనం విశ్వసిస్తుంది. ఆర్య భాషలలో ఆది భాషగా ఆమోదించబడిన సంస్కృత భాషకూడా మానవతాంశాలతో గూడి ఉందన్న విషయం అందరికీ అంగీకార యోగ్యమే.* ఇది సంప్రదాయ భాష అయినప్పటికిని మానవతాంశాల్ని అనుకూల రీతిలో వెల్లడించింది. పాశ్చాత్య దేశంలో గ్రీకు తత్త్వ శాస్త్ర మూలంగా మానవతా వాదం వ్యాప్తిలోకి వచ్చింది. భారతీయ నాగరికత భారతీయులమానవతకు పతాక. భారతీయుల సంస్కృతి విశ్వమానవ వ్యవస్థకు ప్రతి రూపమని చెప్పవచ్చు.

హైందవ సంస్కృతికి మూలమయిన వేదాలలో మానవతా భావమున్నది అతి ప్రాచీనమయినది. ఆర్యులు వేద సాహిత్యాల పయిననే ఆధారపడి ఉండేవారు. ఈ వేదాలే మానవజాతికి ప్రమాణంగా నిలిచాయి.[1] వైదిక మానవతావాదం ప్రత్యేకతని ఆపాదించుకుంది. వైదిక సాహిత్యంలో వేదాలని స్థూలంగా మంత్ర రూపమని బ్రాహ్మణ రూపమని రెండు విధాలుగా వర్గీకరించవచ్చు. బ్రాహ్మణాలని విధి రూపాలని, ఉపనిషత్తు రూపాలని రెండుగా విభజించవచ్చు.

---

* శాస్త్రీయ సాహిత్యంలో మానవతావాద మొక ప్రముఖాంశం. సంస్కృత సాహిత్యం మానవతాంశతో నిండి ఉంది. సాహిత్యంలో నిత్యం కనిపించే తోటి మానవుని పట్ల ప్రేమ, ప్రకృతి ఆరాధన, విశ్వ సమైక్యత అనే అంశాలు మానవ ప్రేమకు ప్రబల నిదర్శనాలు.

1. 'వేదో ధర్మ మూలమ్' - మనుస్మృతి, పీఠిక, వాసిష్ఠ ప్రకరణ.

ఏయే యజ్ఞాలలో ఏయే మంత్రాన్ని ఏ విధంగా వినియోగించాలో వివరించేవి బ్రాహ్మణాలు. రెండవది తత్వ చర్చా రూపాలను విస్తారంగా చర్చిస్తుంది. వేద భాష్యాలనే సంహితలని, వేదాంశాలని కూడా పేర్కొన్నారు. వేదాంగాలలోని మానవతా దృక్పథం ఉపనిషత్తులలోని మానవతా దృక్పథాని కంటే భిన్నమయినది. వేదాంగాలలోని మానవతా దృక్పథం శాస్త్రీయ మయినది సంప్రదాయబద్ధమయినది. ఉపనిషత్తులలో మానవతావాదం తాత్త్విక చర్చలో తర్క బద్ధమయిన సంభాషణా రూపంలో కూడి యుందని చెప్పవచ్చు. మానవునికి దేవునికి మధ్యనున్న సంబంధాన్ని ఋగ్వేదంలో వివరించారు. బహుదేవతల్ని ఉత్సాలంగా పేర్కొన్నారు. ఋగ్వేద మంత్రాలు దైవ కీర్తనలతో కూడి ఉన్నాయి. వేదాలన్నీ అపౌరుషేయాలు. కొందరు ఋషులు తమ కవితాధారతో దేవుని ప్రత్యక్షంగా స్మరించారు. మరికొందరు పరోక్షంగా దే వుని కీర్తించారు. ప్రత్యక్ష, పరోక్ష స్థితులను మానవతావాద రూపాలు భిన్న రూపాలుగా ప్రదర్శితమవుతాయి. రెండు విభిన్న ధోరణులు చెందిన మానవతావాదం సుస్పష్టమవుతుంది. మొదటిది విశ్వ మానవతావాదం (Cosmic Humanism ) రెండవది ఐహికేతర మానవతావాదం (Acosmic Humanism ) వీటినే ప్రత్యక్షానుభూతి, పరోక్షానుభూతి అని కూడా వివరించారు. వైదిక కాలంలో వేద పురోహితులు మానవతా వాదాన్ని మతాత్మక మానవతావాదంగా భావించారని చెప్పవచ్చు.

ఇతిహాసాలలోనూ పురాణాల్లోనూ మానవతా దృక్పథాన్ని మనం స్పష్టంగా నిరూపించవచ్చు. వేద కావ్యాల నాటికి మానవతావాదం భక్తి మార్గాన్ని అనుసరించింది. బ్రాహ్మణాలలో కూడా మానవతా దృక్పథం గోచరిస్తుంది ఈ బ్రాహ్మణాలు వేదాలకు వ్యాఖ్యానాలు, మంత్రాలు ప్రత్యక్షంగా వేదాలనుండి స్వీకరింపబడినవి. మంత్రాలలో, బ్రాహ్మణాలలో ప్రదర్శితమయ్యే మానవతా భావం బుద్ధుని కాలం నాటికి మరింత వికసించిందని చెప్పవచ్చు. బౌద్ధులలో కూడా ప్రాచీన బౌద్ధులు,

అర్వాచీన బౌద్ధులని ఇరు తెగలు వారున్నారు. వీరు మానవతావాదాన్ని, కరుణ భావాన్ని ప్రబోధించారు. ఋగ్వేద అధర్వ వేదాలు మానవతావాదాన్ని ఇతిహాస రూపంలో రామాయణ మహాభారతాలుగా పున: సాక్షాత్కరింప జేసాయి. తదనంతరం సంస్కృత సాహిత్యంలో మానవతావాద ధోరణులు పురాణ కావ్యాలలో పొందుపరచారు ఇతిహాసాలు మహావీరుల చారిత్రకాంశాలు. ఆ కాలం నాటి ప్రజలపయి నెరపిన మానవతా భావ ప్రభావాన్ని తెలియచేస్తాయి. పురణాలు సృష్టిలని, ప్రపంచో త్పత్తిని, సృష్టి ప్రళయాన్ని నిర్దేశిస్తాయి. పురాణాలు ప్రపంచోత్పత్తి, వికాస క్రమాన్ని మానవజాతి వికాసాన్ని దర్శింప జేసాయి.[*] పూరాణేతిహాసాలు రాజులని, రాజవంశ కర్తని, విశిష్ట గుణ సంపన్నతని నిర్దేశిస్తాయి. పూరాణేతిహాసాలలో మానవతా దృక్పథం నియత లక్షణంగా నిలిచి ఉందని చెప్పవచ్చు. ఇవి మానవునికి సంబంధించిన ధర్మోపదేశాలను, మానవ ప్రకృతి లక్షణాలను, మానవసృష్టి సంబంధాలను గురించి చర్చిస్తాయి. మానవునికి అతీతమయిన వాటిని గురించి మానవుని కంటే హీనస్థితిలో ఉన్నవారిని గురించి పురాణాలు నిర్దేశిస్తాయి మానవుని కన్న ఉన్నత స్థితిలో ఉన్నవారిని దేవతలు మానవుని కన్న హీన స్థితిలో ఉన్నవారు రాక్షసులు. ఉన్నత స్థితిలోని వారి కంటే వీరు అధమ మయినవారు. వీరిలోని మానవతాంశాని ఈ విధంగా గుర్తించారు.

---

* " సర్గశ్చ ప్రతి సర్గశ్చ వంశోమన్వన్తరాణిచ వంశానుచరితం చేతి లక్షణానాంతు పంచకమ్. - అమరసింహుని నిర్వచనం

" పంచమ లక్షణ విశిష్టములైన పూరాణములు ప్రపంచోత్పత్తి, వికాస క్రమమును ప్రదర్శించుటయే కాక వేదాది ధర్మములు దేవ మానవ సంఘములందనుష్ఠింపబడిన విధులు ను నిర్దేశించుచు వేద శాస్త్రేతి హాసాదులతో తమ ప్రత్యేకతను నిలుపుకొనినవి " - జి.వి. సుబ్రహ్మణ్యం, పురాణ వాఙ్మయము, ప్రపంచ తెలుగు మహాసభ ప్రచురణ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాదు , 1975 పేజీ. 6

రాక్షసులలోని మానవతాంశని ధూర్త మానవతావాదమని (Crude Humanism) మానవునికంటే ఉన్నత స్థితిలోని వారై యున దేవతలలోని మానవతాంశని శిష్ట మానవతావాదమని (Refined Humanism) పేర్కొన్నారు.

భారతీయ సాహిత్య సంప్రదాయంలో ఇతిహాసాన్ని పద్ధెనిమిది పురాణాలను వేద వ్యాసుడు రచించాడు. వేదవ్యాసుని కృష్ణద్వైపాయనుడని, బాదరాయణుడని సార్థకనామధేయుడు. వైదిక నాగరికతలో మానవతా దృక్పథం దేవస్తుతి, దేశ స్తుతి, నాయకస్తుతి, మానవస్తుతి అనే రూపాలలో వ్యక్తమవుతుంది. వేద కాలంలో యజ్ఞ యాగాదులకు ఒక ప్రముఖ స్థానముండేది. ఇవి మానవతను వృద్ధిపరచేవిగా రాణిల్లాయి. ఉదాహరణకు సోమయజ్ఞం మానవతను, జాతీయ భావాన్ని పెంపొందింప జేసేందుకుగాను నిర్వర్తింపబడిందని చెప్తారు. స్తుతులతో దేవుళ్ళని మెప్పించి దేవుళ్ళను ప్రతిరూపాలుగా విగ్రహారాధన చేసేవారు. ఇటువంటి సందర్భాలలో రాజుకి సామాన్య ప్రజలకి మధ్య భేదభావం అంతగా ఉండేదికాదు. కవులు పండితులు ప్రధాన పాత్ర వహించేవారు. కవుల మానవతా దృక్పథం అడుగడుగునా కనిపిస్తుంది. పురాణేతిహాసాలలోని మానవతా దృక్పథం సాధించిన దృక్పథం కలది. ఈ సందర్భంలో గమనించదగిన విషయం ఒకటుంది. రాజశాసనాలు, ప్రశంసాలేకాక పేదప్రజల జీవితాంశాలు ప్రాముఖ్యతపొందాయి. వేద కాలంలోని ఈ మానవతా ధోరణిని అనుసరణమయిన మానవతా వాదంగా పేర్కొనవచ్చు. ఈ విధంగానే పురాణాలు కూడా మానవజాతి వికాసానికి తోడ్పడ్డాయి ఉదాహరణకు. 'పద్మపురాణంలో

' అహింసా ప్రథమ పుష్పం, పుష్పమింద్రియ నిగ్రహః
సర్వభూత దయా పుష్పం, క్షమా పుష్పం, విశేషతః
శాంతి పుష్పం, తపః పుష్పం, ధ్యాన పుష్పం తథైవచ
సత్య మష్టవిధం పుష్పం విష్ణోః ప్రీతికరం భవేత్ ''[1]

1 పద్మపురాణం

రాక్షసులలోని మానవతాంశని ధూర్త మానవతావాదమని (Crude Humanism) మానవునికంటే ఉన్నత స్థితిలోని వారే యైన దేవతలలోని మానవతాంశని [illegible] మానవతావాదమని (Refined Humanism) పేర్కొన్నారు.

భారతీయ సాహిత్య సంప్రదాయంలో ఇతిహాసాన్ని పద్దెనిమిది పురాణాలను వేద వ్యాసుడు రచించాడు. వేదవ్యాసుని కృష్ణద్వైపాయనుడని, బాదరాయణుడని సార్థకనామధేయుడు. వైదిక నాగరికతలో మానవతా దృక్పథం దైవస్తుతి, దేశ స్తుతి, నాయకస్తుతి, మానవస్తుతి అనే రూపాలలో వ్యక్తమవుతుంది. వేద కాలంలో యజ్ఞ యాగాదులకు ఒక ప్రముఖ స్థానముండేది. ఇవి మానవతను వృద్ధిపరచేవిగా రాణిల్లాయి. ఉదాహరణకు సోమయజ్ఞం మానవతను, జాతీయ భావాన్ని పెంపొందింప జేసేందుకుగాను నిర్వర్తింపబడిందని చెప్పవచ్చు. స్తుతులతో దేవతని మేల్కొలిపి దేవతలను ప్రతిరూపాలుగా విగ్రహారాధన చేసేవారు. ఇటువంటి సందర్భాలలో రాజుకి సామాన్య ప్రజలకి మధ్య భేదభావం అంతగా ఉండేదికాదు. కవులు పండితులు ప్రధాన పాత్రను వహించేవారు. కవుల మానవతా దృక్పథం అడుగడుగునా కనిపిస్తుండేది. పురాణేతి హాసాలలోని మానవతా దృక్పథం ప్రాపంచిక దృక్పథం కలిగి. ఈ సందర్భంలో గమనించదగిన విషయం ఒకటుంది. రాజశాసనాలు, ప్రసంగాలేకాక మేధావుల సిద్ధాంతాలు ప్రాముఖ్యతపొందాయి. వేద కాలంలోని ఈ మానవతా ధోరణిని అనుస్యూతమయిన మానవతా వాదంగా పేర్కొనవచ్చు. ఈ విధంగానే పురాణాలు కూడా మానవజాతి వికాసానికి తోడ్పడ్డాయి ఉదాహరణకు. 'పద్మపురాణంలో

' అహింసా ప్రథమ పుష్పం, పుష్పమింద్రియ నిగ్రహః
సర్వభూత దయా పుష్పం, క్షమా పుష్పం, విశేషతః
శాంతి పుష్పం, తపః పుష్పం, ధ్యాన పుష్పం తథైవచ
సత్య మష్టవిధం పుష్పం విష్ణోః ప్రీతికరం భవేత్ ''1

---

1 పద్మపురాణం

ఈ సృష్టి పరిణామ వికాసగమనంలో మానవజాతి విశిష్టమయినది. దీనికి మూలకారణం మానవజాతి సంస్కృతి. జంతు జాతినుండి క్రమపరిణామం వలన మానవ జాతి ఉత్పన్నమయింది. ఉన్నత సంస్కృతి ద్వారా ఆ మానవ జాతి దేవ జాతిగా పరిణమించడానికి ముఖ్య సాధనం అహింసావాదం. పరస్పర సౌహార్ద్రం మానవుల సహజ స్వభావం అహింస, సర్వ భూతదయ, క్షమ, శాంతి వంటి గుణాలే విష్ణుపూజకు సాధనాలని తెలియజేస్తున్నారు. జ్ఞాన మార్గ ప్రబోధకాలైన ఉపనిషత్తులు జ్ఞానానికి సర్వులూ అర్హులే అని చెప్పడం వల్ల తరువాతి కాలంలో బయలు దేరిన వర్ణ ద్వేషాలకు తావులేదని వివిధ వర్ణాలు వర్ణ విధులు సంఘానికి చేయవలసిన కర్తవ్యాలని నిర్దేశిస్తున్నాయి. అసలయిన వ్యక్తులను బట్టి వర్ణాలు ఏర్పడి నాయని చెప్పడానికే అస్కారం ఇస్తున్నాయి. బ్రాహ్మణత్వ జన్మవల్ల కాక శీలంవల్ల ఆధారపడి ఉందని అన్ని తత్త్వ శాస్త్ర గ్రంథాలు నిరూపిస్తున్నాయి. ఈ సత్యాన్ని హారిద్రుమతుడయిన గౌతమునికి సత్యకామునికి జరిగిన సంభాషణ మూలంగా విశదమవుతుంది.[1]
ఉన్నత మత తత్త్వాలు బ్రాహ్మణులకే పరిమితం కాలేదు. క్షత్రియ ప్రతినిధులయిన రాజులు తత్త్వ సమస్యలని గురించి బ్రాహ్మణుల కుపదేశించే ఆచారముంది. వీరు అనేక మత, తాత్త్విక చర్చలు జరిపించేవారు. ఈ మత సభలకు, తాత్త్విక చర్చలకు సామాన్య జనులుకూడా అభిరుచి చూపేవారు. ఉపనిషత్సంకలన కర్తలలో వివిధ వర్ణాలవారున్నారు. తత్వాన్వేషణలో క్షత్రియులు కూడా పాల్గొన్నారు. ప్రముఖ పాత్రను స్వీకరించారు.[2] క్షత్రియ చక్రవర్తులయిన జనకుడు, అజాత శత్రువు క్షత్రియుల ప్రతినిధి అయిన సనత్కుమారుడు తాత్త్విక చర్చలని పరమార్థోపదేశాలని కావించారు.

---

1. ఛాందోగ్యము ౪ అ ౪.౧.౪
2. కౌషీతకుపనిషత్తు ౧ అ ౪ ౨.
   బృహదారణ్యకము ౩ అ ౨
   ఛాందోగ్యము ౫ అ ౩ ౨

ఉపనిషత్తులు నైతిక శీల సంపదలో అంతశ్శుద్ధికి, బాహ్యాంగాలకంటే అంతరంగిక ఉద్దేశాలకి ఎక్కువగా ప్రాముఖ్యమిచ్చాయి. ఉపనిషత్తులు దొంగతనం చేయవద్దని, హింస చేయరాదని, పరధన కాంక్ష కూడదని, కామక్రోధ రాగ ద్వేషాలకు లొంగ కూడదని బోధిస్తుంది. అంతశ్శౌచమే ప్రధాన మయినదని ఉపనిషత్తులు తెలియచేస్తున్నాయి. స్వార్థరహితమయిన జీవితాన్ని లోక కల్యాణం కోసం అర్పించి సర్వజీవరాశి క్షేమంగా లేనిదే తనకు ప్రత్యేక వ్యక్తిత్వముండదని వివేకవంతుడు భావిస్తాడు. తనకు ప్రత్యేక వ్యక్తిత్వముండదని స్వార్థ చింతనని సంఘ క్షేమం కోసం త్యజిస్తాడో అతడే సత్పురుషుడు. తద్విరుద్ధ ప్రవర్తన గలవాడు దుష్టుడు. ఉపనిషత్తులు ఆత్మసిద్ధిని మానవ కళ్యాణానికి అంకితమయిన జీవనాన్ని ఆశిస్తుంది.[1]

ఇతరుల ద్రవ్యాన్ని ఆపేక్షించకు. ఈ లోకంలో త్యజించి అనుభవించు అనే భావాలు మానవతావాదంలో ముఖ్యమయినవి. ప్రపంచంలో నీవి అనే స్వార్థచింతన లేనప్పుడు ప్రపంచాన్ని మనిషిని ప్రేమించ చేసేదేముంది. ఉపనిషత్తులలో మానవతావాదం పార్థివ జగత్తుకు అర్థసంపదకు అతీతమయినది. ఈ ఉపనిషత్తులు ఆధ్యాత్మిక భూమికలలో మానవత్వాన్ని ప్రతిపాదిస్తుంది. మానవులంతా ఒకటేనని భావం కంటే జగత్తులో ఏదీ ఏ మానవునిదీ కాదని అంతా ఆ పరమేశ్వరునిదేనని మానవులంతా జగన్మోహన రూపులేనని భావించినట్టయితేను తాత్త్వికులకు దార్శనికులకు ప్రపంచంలో మానవతావాదం కాక మరొకటి ఉండడానికి వీలులేదని చెప్పవచ్చు. ప్రపంచానికి సంబంధించిన ఈ సిద్ధాంతానికి ఆత్మీక శక్తి, నేపథ్యం ఉంది గనుక అది ఏకైక సత్యంగా నిలుస్తుంది.

---

ఈశోపనిషత్తు . ౧ .

మన పురాణాల్లో కూడా వివిధ గాథలలో మానవ వ్యక్తిత్వ స్వభావ [illegible] చోట్ల మానవతావాదమనే ఉన్నత ఆశయమే ప్రాతిపదికగా [illegible]. పురాణాల్లో అన్నదాన మహిమ వర్ణించే కథలన్నిగాని, పరుల సుఖం కోసం పరుసర్వస్వ [illegible] త్యాగం చేసే వ్యక్తుల జీవిత చరిత్రల్ని గాని పరిశీలించినపుడు వారి జీవిత కథల వెనుక దాగియున్న మానవతా దృష్టి వ్యక్తమవుతుంది. మనవారి దృష్టిలో మానవతావాద మన్నది పాశ్చాత్యప్రకృతి నుండి ఉద్భవించినది కాదు. పురాణ పాత్రలు సంకుచితాలుగా ఒక్కొక్కప్పుడు కనిపించినా వాని వెనుక దాగియున్న మానవతా దృక్పథం గుర్తించవలసి ఉంటుంది. వివిధవర్ణ విషయాలని గురించి ప్రస్తావించే చోట కూడా వాటి వెనుక పూసలలో దారంలా అంటి పెట్టుకొని ఉన్న నిశ్చయమైన లక్షణం మానవతా స్ఫూర్తిలో ఉందని చెప్పవచ్చు.

యోగం సర్వులకు ఉపాదేయం అనే దృఢ విశ్వాసం ఉన్నవాడే ఉత్తమ యోగి కాగలడు. అతనికి మానవ సమాజంలోని అడ్డుగోడలు అసహజాలని కల్పితాలని దృఢ విశ్వాసం కలుగుతుంది. కనుక అతని మనుగడకు కూడా మానవతావాదమే పునాది అవుతుంది. తాత్విక సిద్ధాంతం ఏదయినా మానవ సమానత్వాన్ని అంగీకరించని వాడు అది మానవతావాదానికి పునాది కాలేదు.

" న కర్మణా న ప్రజయా
ధనేన త్యాగేనైకే అమృతత్వ మానసుః "

(ఉపనిషత్తు)

పనులవలన గాని, సంతానం వలనగాని, ధనం వలనగాని మానవునికి [illegible] సిద్ధించదు. అది ఒక్క త్యాగం వలననే లభిస్తుంది. త్యాగమే మానవతా [illegible].

మానవత్వ సిద్ధిలో స్త్రీ పురుషులిద్దరూ భాగస్వాములేనని విస్మరించరాదు. స్త్రీ హింసితురాలయి ఉన్న సమాజంలో మానవత్వానికి నిలువనీడ ఉండదు. సంసార శకటాన్ని సక్రమంగా పయనింప చేయడానికి స్త్రీ పురుషులిద్దరూ చక్రాలుగా సాధన లయినట్లే మానవత్వ వికాసానికి ఈ ఇరువురి పూర్ణ సహకారం అవసరం. సాదరపూర్వకం గా స్త్రీ ఇచ్చే సహాయం మానవాభ్యున్నతికి ప్రథమ సోపానం. స్త్రీ గౌరవింపబడని సమాజంలో మానవత్వం కొరవడి ఉంటుందనటంలో సంశయంలేదు.

జీవిత పోషణావసరాలకి సంపాదించాలనే అవసరం స్త్రీలకు లేకుండా [illegible] మోక్ష సంపాదన కవసరమయిన బ్రహ్మజ్ఞాన పరిశ్రమలో వారికి పురుషులతో సమాన స్థితి కల్పింపబడింది. గార్గి, మైత్రేయినంటి స్త్రీలు బ్రహ్మజ్ఞాన సమస్యలను చర్చించి తత్త్వ చర్చా ప్రసంగాలలో పాల్గొన్నారని బృహదారణ్యకం తెలియజేస్తుంది.[1] పురుషులకంటె అధిక ప్రజ్ఞాధురీణులుగా స్త్రీలు ప్రకాశించిన ఘట్టాలు మన వైదిక, పురాణ లౌకిక సాహిత్యాలలో చాలా ఉన్నాయి.

'పరస్యహేతోరిహజన్మనాథ' పరులకోసం జన్మను వినియోగించాలని 'మా హింస్యాత్ సర్వభూతాని, అహింసాపరమో ధర్మః' అని సర్వ భూతదయను, అహింసను మన శాస్త్రాలు ప్రధానాశయంగా పేర్కొన్నాయి.

మహాభారతంలో శాంతి పర్వంలో 'అహింసా పరమోధర్మః అహింసా పరమ తపః అహింసా పరమం సత్యం తతోధర్మః ప్రవర్తతే' అని అహింసను ప్రబోధించారు. 'సర్వే జనాః సుఖినోభవన్తు' 'సర్వేత్ర సుఖినస్సంతు సర్వేసన్తు నిరామయాః' అందరూ సుఖంగా ఉండాలని ఆ సర్వేశ్వరుని ప్రార్థిస్తున్నారు. 'సమానో మంత్రః సమితిః సమానీ' మనమంతా ఒకటని, మన ఆలోచనలు ఒకటని, మన ఆచరణ ఒకటని ఈ

---

1. బృహదారణ్యకం ౨ ౮ ౪

ఋగ్వేద మంత్రం చాటి చెబుతుంది.

పూరాణ యుగంలో కూడా సమానత్వం కోసం సంఘర్షణలు కొనసాగాయి. ఆర్యులకు మాత్రమే వేద విజ్ఞానం పరిమితమయి ఉండాలనగా ఇప్పుడు అది సమస్త జనులకు సమభోగ్యమని విశ్వామిత్రుడు పట్టుపట్టాడు.

వాల్మీకి రామాయణానికి గురుతు సిద్ధి ఉన్న ఈ శ్లోకం అహింసా తత్వాన్ని తెలియజేస్తుంది.

" మానిషాద ప్రతిష్ఠాం త్వ మగమః శాశ్వతీః సమాః
యత్ క్రౌంచ మిథునా దేక మవధీః కామ మోహితమ్ ." [1]

లోకంలో సత్యమే ప్రత్యక్ష దైవ భావమని, సత్యం వల్లనే ధర్మం సుప్రతిష్ఠితమయి ఉందని, అంతటికీ సత్యమే మూలమని, సత్యానికంటే ఉత్కృష్టమయినది మరొకటిలేదని రామాయణంలోని ఈ శ్లోకం ప్రబోధిస్తుంది.

" సత్య మే వేశ్వరో లోకే, సత్యే ధర్మః ప్రతిష్ఠితః
సత్యమూలాని సర్వాణి, సత్యాన్నాస్తి, పరం పదమ్ ". [2]

రామాయణంలో సీతారాముల మధ్య సర్వసాధారణమయిన సమాన భావాలని చిత్రించారు. దైవ స్వరూపులుగా భావించే సీతారాములు కూడా మానవ జీవిత ధర్మానికి కట్టుబడి ఉండాల్సి వచ్చిందన్న సత్యం విశదమవుతుంది.

జటాయువు, సుగ్రీవుడు, హనుమంతుడు మొదలయిన వానర మానవులతో పాటు సమానమయిన స్థానాన్ని కల్పించాడు.

---

1 రామాయణము

2 రామాయణము

రామాయణం మహాభారతం మానవ జాతికి ధర్మ సందేశాన్ని అందించాలనే ఆశయంలో రచింపబడ్డాయి. రామాయణం ఒక ఆదర్శ మానవుడు ధర్మవీరుడు అయిన రాజకుమారుని జీవిత గాథను తెలియజేసింది. ఆదర్శ జీవిత మార్గాన్ని సూచించింది.

భారతం కురువంశ గాథకి సంబంధించింది. ద్వాపర యుగ సాంఘిక రాజకీయ చరిత్రను స్వాభావిక స్థితులను చిత్రించింది.

రామాయణం మానవ జీవిత ఔన్నత్యాన్ని చిత్రించి మానవుని నిమ్నోన్నతాలను సూచించింది. ఆదర్శ మెంత ఉన్నతమయినదో తత్సాధన మార్గం కూడా అంత ఉన్నతమయినదని రామాయణం తెలియజేసింది.

ఈశావాస్యోపనిషత్తులోని ప్రథమ శ్లోకం పరమాత్మ దత్తమయిన సంపదలో అవసరమయినంతవరకు అనుభవించి మిగిలిన దానిని త్యాగం చేయమని ఉద్బోధిస్తుంది.

'' ఈశా వాస్యమిదం సర్వం యత్కించ జగత్యాం జగత్
తేన త్యక్తేన భుంజీథాః మాగృధః కస్యస్విద్ధనమ్ ''

సంపాదించిన దాన్ని త్యాగం చెయ్యాలని సంపాదించిన ధనానికి త్యాగమే సరియయిన రక్షణని కల్పిస్తుంది మన శాస్త్రాలు తెలియజేస్తున్నాయి. 'త్యాగాయ సంభృతార్థానాం', 'ఉపార్జితానాం విత్తానాం త్యాగ ఏవహి రక్షణం' అని పరోపకారణాన్ని బోధిస్తున్నాయి రామాయణ భారత భాగవతాది గ్రంథాలు సార్వజనీనములయి సర్వసంగ పరిత్యాగులయినవారి జీవిత గాథలను తెలియజేస్తున్నాయి. దధీచి, శిబి చక్రవర్తి, రంతి దేవాదులు త్యాగం మూలంగా అమృతత్వ సిద్ధిని పొందారన్న సత్యం సుబోధ మవుతుంది.

హిందువులలో జాతి మత భేదం, పండిత పామరభేదం లేక సకల జనులకు పురుషార్థ సిద్ధికి సాధన భూతంగా నిలిచిన మహాద్గ్రంథం భగవద్గీత. సర్వవేదాల ఉపనిషత్తుల సారమంతా ఈ గ్రంథంలో ఇమిడి ఉందని చెప్పవచ్చు శ్రీ శంకరాచార్యులు అద్వైత పరంగానూ, రామానుజాచార్యులు విశిష్టాద్వైత పరంగానూ, మధ్వాచార్యులు ద్వైత పరంగానూ గాంధీజీ కర్మయోగ పరంగానూ భగవద్గీతకు భాష్యాలు చెప్పారు. ఈ విధంగానే స్వామి వివేకానందులు భగవద్గీతకు భాష్యాలు చెప్పారు. ఈ విధంగానే స్వామి వివేకానందులు లోకమాన్య తిలకు, అరవింద ఘోష వంటి మేధావులు గీతకు వ్యాఖ్యానాలను చెప్పారు.

భగవద్గీత మానవవాభ్యుదయానికి, విశ్వ శ్రేయస్సుకు పరమార్గాన్ని తెలియచేస్తుంది. 'జీవత్వము మానవత్వమును, మానవత్వము బ్రహ్మత్వమును పొందగల విధమును వేదాంత సారమైన భగవద్గీతలు సులభగ్రాహ్యము చేయుచున్నవి.'[1] అని శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పేర్కొన్నారు. భగవద్గీత పరహిత భావాన్ని ప్రబోధిస్తుంది మానవతని, పరోపకార బుద్ధిని, మానవజాతి మత ఐక్యతని, ఆశిస్తుంది. మానవ దేహమొక క్షేత్రమని, దాన్ని ఆశ్రయించిన ఆత్మను క్షేత్రజ్ఞుడని వ్యాఖ్యానించారు. భగవద్గీత అమరత్వ సిద్ధికి, పరిపూర్ణత్వ సాధన మార్గదర్శి అని చెప్పవచ్చు. పాశ్చాత్యుల మానవతావాదం దివ్యత్వానికి అతి ప్రాకృతిక విషయాలకు ప్రాముఖ్యం అంతగా కేంద్రీకరించక సర్వసాధారణంగా మానవుని సుగుణాలను మానవ శ్రేయస్సు ఆశించి వాటివయిపు దృష్టిని మళ్లిస్తుంది. భగవద్గీతలోని మానవుడు ఆధ్యాత్మిక దృక్పథమున్నవాడు. త్రికరణశుద్ధితో ముక్తిని సాధించగలడు. అహంభావాన్ని జయించినవాడు పరిపూర్ణత్వ సిద్ధిని సాధించిన వాడని భగవద్గీత వెల్లడిస్తుంది.

1. వ్యాఖ్యాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు, శ్రీ మద్భగవద్గీత, ఉపోద్ఘాతము, ప్రథమ ముద్రణ 1937, సప్తమ ముద్రణము 1962 పే.8

మానవునికి ఉండాల్సిన గుణాలను గురించి తెలియజేస్తూ

'' అహింసా సత్యమక్రోధ స్త్యాగశ్శాంతి రపైశునమ్,
దయాభూతే ష్వలోలుప్త్వం మార్దవం హ్రీ ... ''[1]

అని దైవ సంపన్నుల లక్షణాన్ని తెలియజేసారు. అభయం, అంతఃకరణశుద్ధి జ్ఞాన సాధన, జ్ఞానయోగనిష్ఠ, దానశీలం ఆత్మసంయమం, యజ్ఞానుష్ఠానం, సతిప్రవర్తనం మతాచారపాలనం, అహింసా, సత్యమార్గానుసరణం, క్రోధం లేకుండటం సుఖాది త్యాగం శాంతి స్వభావం, లోభత్వం లేకుండటం, సర్వభూతదయ, విషయచాపల్యం లేకుండటం, స్థిరత్వం నమ్రత, ప్రతిభ వీటితో బాటు ఆధ్యాత్మిక తేజస్సు క్షమాగుణం, దృఢనిశ్చయం, ... ద్రోహచింతన లేకుండటం, స్వాతిశయం లేకుండటం - ఈ గుణాలన్నీ ... గలవారికి ఉండవలసిన లక్షణాలని పేర్కొన్నారు. ఈ భావాన్నే విభూతి యోగంలో కూడా ... చారు.

'' బుద్ధిర్జ్ఞానమసమ్మోహః క్షమా సత్యం దమః శమః
సుఖం దుఃఖం భవోఽభావోఽ భయం చా భయమేవచ
అహింసా సమతా తుష్టిస్తపో దానం యశోఽ యశః
భవన్తి భావా భూతానాం మత్త ఏవ పృథగ్విధాః ''[2]

బుద్ధి, జ్ఞానం, అసమ్మోహం, సహనం, సత్యం, ఓరిమి, సుఖదుః
ఖాలు, జనన మరణాలు, భయాభయాలు, భూతదయ, సర్వ సమత, సంతుష్టి తపస్సు దానం, కీర్త్యపకీర్తులు అనే వివిధ భావాలు జీవులకు ఉత్పత్తి అగునని వివరించారు. ... దేవుని మూలంగా మానవులకు సంప్రాప్తించేవివిధ గుణాలని విశదమవుతుంది. మానవుడు ఈ మౌలిక సత్యాలను గుర్తించి ఆచరణలో పెట్టినట్లయితే దివ్యత్వసిద్ధిని పొందిన వాడవుతాడు కాని అవిద్య అధ్యాసల మూలంగా మానవుడీ దివ్యసత్యాలని తెలుసుకోలేక పోతున్నాడు.

1. భగవద్గీత, దైవాసుర సంపద్విభాగయోగము, పదునారవ అధ్యాయము శ్లో.
2. భగవద్గీత, దశమాధ్యాయం, విభూతియోగం, శ్లో. 4 -5

కాళిదాసుని నాటకాలలో మానవతావాదం ప్రేమ, ప్రజ్ఞ రూపాలలో ప్రకటిత మవుతుంది. ఈ వ్యక్తిగత ప్రేమ భావావేశం కలది. ఈ కారణంగా కాళిదాసుని మానవతావాతావాదాన్ని భావావేశ ( Sentiments ) మూలమయిన మానవతావాదంగా పేర్కొనవచ్చు. ఈ విధమయిన మానవతావాదభావాలు కాళిదాసుని చారిత్రాత్మక నాటకమయిన మాళవికాగ్ని మిత్రములో స్పష్టంగా విశదమవుతుంది. ఈ నాటకంలో రెండు విధాలయిన రాజలక్షణాలు గోచరిస్తాయి. మొదటిది విక్రమోపేతుడు, ధీమంతుడయిన రాజలక్షణాలు, రెండవది లలిత స్వభావంతో మానవ భావాలున్న రాజలక్షణాలు ఈ నాటకంలో ధీరగుణం, కరుణ భావం ఈ రెండు సమాన ప్రతిపత్తి కలవి. విక్రమోర్వశీయ నాటకంలో ఈ విధమయిన మానవతావాద ధోరణినే ప్రతిబింబింపజేశారు. విక్రమోర్వశీయ నాటకంలోని కథా వస్తువుని ఋగ్వేదంనుండి గ్రహించారు. ఉర్వశీ పురూరవుల ప్రేమ వృత్తాంతంలో కాళిదాసుని భావేశ మూలమయిన మానవతావాదం ధ్వనిస్తుంది. భూస్వర్గలోకాలు ప్రేమభావాలని తప్పించుకొని పోలేవన్న సత్యాన్ని నిరూపించారు. దేవ లోకంలోని వారు మానవతాభావాలని, మానవలోకంలోని వారు దైవభావాలను కలిగి ఉంటారనే భావాన్ని స్ఫురింపజేశారు. ప్రకృతి సౌందర్య వర్ణనల సందర్భంలో కూడా మానవతా భావ ఉద్భవనని విస్మరించలేదు భూ స్వర్గలోకాలలో జీవిత విధానం ఒకటేనని, సార్వత్రిక మానవతాభావం కూడా ఒకటేనని వర్ణించారు.

కాళిదాసుని శాకుంతల నాటకం జర్మన్ కవి గోథే (Gothe ) మన్ననలను అందుకుంది. తల్లిదండ్రుల ప్రేమని నోచుకోలేని శకుంతల కణ్వ మహాముని ఆశ్రమంలో పెరిగి అంటున ప్రేమ వాత్సల్యాలకి పాత్రురాలయింది. కాళిదాసు ఈ నాటకంలో వంశధర్మానికి, మానవధర్మానికి, మానవ ప్రేమకి ప్రాముఖ్యమి చ్చారు.

వాదాన్ని ప్రతిబింబింపజేశారు. జీవితం వాస్తవికమని, విలువయినదని, సుందరమయినదని, అనుభవించదగినదని భావించారు. ఈ ప్రాపంచిక లౌకిక మానవతావాదంలో ఈ భావాలన్నీ సర్వ సాధారణమయినవి. ఈ కావ్యంలోని వీరి మానవతావాదంలోని మరో దృక్పథం పరిశీలించ తగినది. దేవతలు మానవ జీవిత ధర్మాన్ని నిర్వర్తించారన్న సత్యాన్ని తెలియ జేసారు. మానవ, మానవతాతీత లక్షణాలను సమన్వయ పరచారు. మేఘదూత కావ్యంలో మానవ భావోద్వేగాలను ప్రకృతి వర్ణనలని పొందుపరచారు. ఋతుసంహార లఘుకావ్యం ఆరు ఋతువుల వర్ణనలతో బాటు మానవ స్వభావ చిత్రీకరణను కూడా సూచించారు. ఆయా ఋతువుల ప్రభావం మానవులని ఏ విధంగా ప్రభావితం చేస్తుందో వివరించారు.[1]

వేదకాలంలో దేవతలు రాజులు సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉండేవారు. కొన్ని సందర్భాలలో పండితులు ప్రధాన పాత్ర వహించేవారు. ఈ పండితులు లౌకిక ప్రపంచానికే ప్రాముఖ్యమిస్తూ ఉన్నతాదర్శాల వయిపు తమ జీవితావిధానాన్ని మార్చుకొమ్మని ప్రోత్సహించేవారు. కాళిదాసుని కావ్యాలలోని నాయకులందరూ దైవభక్తి కలవారే గాని నాస్తికులు కారని చెప్పవచ్చు. కాళిదాసు దివ్యత్వానికి, మానవత్వానికి సమ ప్రాధాన్యమిచ్చారని భావించవచ్చు.

కుమార సంభవంలో తపోనిష్ఠలో ఉన్న శివుడు పార్వతిని పతిగా పరిణయించుట గమనించదగినది. దివ్యత్వం నుండి మానవత్వ ఆరోపణని పరిశీలించవచ్చు. నిశిత దృష్టితో పరిశీలించినట్లయితే కాళిదాసుని కావ్యాలలో దైవత్వంతో పాటు భావనాశక్తి కూడా అద్భుతమయింది. ప్రకృతి వర్ణనలలో వాల్మీకి తరువాత కాళిదాసుని పేర్కొనవచ్చు. అచేతనాలను సచేతనాలుగా చూపించి రసవ్యంజక సామాగ్రిగా ఉపయోగించుకోవటంలో వీరి నేర్పు సాటిలేనిది. మానవత్వాన్ని, మానవత్వంలోని

---

1. A.B. Keith, A History of Sanskrit Literature, Oxford University Press, London 1953

కాళిదాసుని నాటకాలు సంప్రదాయ సాహిత్యానికి ప్రతిరూపాలు. వీటిలో సంప్రదాయాన్ని సంస్కృతిని పరిరక్షించారు. మానవ ప్రేమ ప్రాధాన్యాన్ని వివరించారు. ఉత్తమ రాజ ధర్మాన్ని, వంశ ధర్మాన్ని అభివర్ణించారు. కాళిదాసుని నాటకాలలో భిన్న దృక్పథాలు నిరూపితమయినప్పటికి కొన్ని సామ్యభావాలు గోచరిస్తాయి. మానవతావాదం విశ్వజనీన మయినది. సత్య సాధనకు జీవం మానవత్వం, మానవతావాదం కాళిదాసుని ఆదర్శం.

రఘువంశం, కుమార సంభవం, మేఘదూతం, ఋతు సంహారమనే కావ్యాలు కాళిదాసుని విరచితాలు. ఈ కావ్యాల్లో ఏదో ఒక రూపంలో మానవతాభావం సుబోధమవుతుంది. వీటి కావ్యాలన్నింటిలోనూ ప్రాచీన మయినది రఘువంశానికి చెందిన ముగ్గురు నాయకులు, వారి పరిపాలనా విధానాన్ని వర్ణించారు. మొదటి రాజు ప్రజల కోసం తన రాజ్యం కోసం తన జీవితాన్ని ధారపోసాడు. ప్రజలకోసం అరణ్యంలో పశువులకాపరిగా జీవితాన్ని గడిపాడు. రెండవ రాజు ప్రజల కోసం ప్రజలను జయించి రాజ్య రక్షణ కోసం దేవతలతో పోరాడి రాజ్యాధికారాన్ని స్థాపించి మహావీరునిగా నిలిచాడు. మూడవరాజు ఈ ప్రపంచంలోనే సుఖభోగాలన్ని గడిపి స్వర్గప్రాప్తినొందాడు. మొదటి పాత్ర విశ్వజనీన మానవతాభావాన్ని రెండవ పాత్ర రాజధర్మానికి చెందిన మానవతాభావాన్ని, మూడవ పాత్ర లౌకిక మానవతాభావాన్ని స్ఫురింప చేసాయి. కాళిదాసుని మానవతావాదం ప్రకృతి భావానికి ప్రతిబింబమని భావించవచ్చు. వీరి మానవతావాదం జీవరాశులన్నిటిపయి ప్రేమ భావాన్ని సమతాభావాన్ని ప్రదర్శిస్తుంది.

రఘువంశ కావ్యం మానవతాదృక్పథంతో నిండివుంది. ఈ కావ్యంలో కొంత వాస్తవికతతో బాటు మానవతాభావంకూడా జోడింపబడింది. కుమార సంభవ కావ్యం ఉపద్రవాన్ని శమింపజేయడానికుద్దేశింపబడింది. కాళిదాసు ఈ కావ్యంలో లౌకిక మానవతా

దివ్యత్వాన్ని దర్శించవచ్చు. శివుని అర్ధనారీశ్వరునిగా భావించారు. స్త్రీ పురుషులకు సమ ప్రాధాన్యం ఇవ్వాలనే విషయం విశదమవుతుంది. ఈ సందర్భంలో కాళిదాసు మానవతావాదాన్ని కూడా సమగ్ర మానవతావాదంగా పేర్కొనవచ్చు. కాళిదాసు రామాయణ, మహాభారతాలను రచించిన వాల్మీకి, వేదవ్యాస మహర్షులతో పోల్చి చూడదగినవారు. కాళిదాసు తమ కవిత్వంలో జీవితార్థానికి ఒక లక్ష్యాన్ని ఏర్పరచారు. కాబట్టి ఈనాటికి మన భారతదేశ సాహిత్య చరిత్రలో చిరస్మరణీయులుగా నిలిచారు.

సంస్కృత సాహిత్యంలో మహాకావ్యాలుగా పేరు పొందిన కొన్ని కావ్యాలలో మానవతా దృక్పథం గోచరిస్తుంది. అశ్వఘోషుని 'బుద్ధచరితంలో' ప్రకృతి స్వభావాన్ని కరుణ భావాన్ని ప్రతిబింబింప చేసారు. సౌందరనంద కావ్యంలో సుందరి నందుల మానసిక పరిణామాన్ని సూచించారు. అశ్వఘోషుని దృక్పథంలోనూ, కాళిదాసుని దృక్పథంలోనూ తారతమ్యం కనిపిస్తుంది. అశ్వఘోషుడు తమ రచనలలో మోక్ష మార్గాన్ని సూచించారు. అశ్వఘోషుడు మానవుని కోరికల కంటే, మానవధర్మాని కంటే పవిత్ర ధర్మానికే ఆధిక్యమిచ్చారు. జీవితంలో మానవుడూహించే సుఖాలన్నీ నిజమయినవి కావని అశ్వఘోషుని తత్త్వం తెలియజేస్తుంది. కాళిదాసుని తాత్త్విక దృక్పథం దీనికి వ్యతిరిక్తమయినది. ఈ ప్రపంచం సుందరమని [illegible] జీవితానుభవమే పరమ లక్ష్యమని భావించారు. జీవితంలో 'చేదు నిజాలు' అనే తత్త్వమే లేదని కాళిదాసు విశ్వసించారు.

సంస్కృత సాహిత్యంలో కాళిదాసుని 'రఘువంశం', 'కుమార సంభవం', భారవుని 'కిరాతార్జునీయం', మాఘుని 'శిశుపాలవధ', శ్రీహర్షుని 'నైషధ చరిత్ర'లను పంచ మహా కావ్యాలుగా పేర్కొన్నారు. భారవి రచించిన 'కిరాతార్జునీయం' మానవ [illegible] ఉద్వేగాలకు

ప్రతిబింబం. ఈ కావ్యంలో వీరం అంగిరసం. వీరాన్ని ప్రదర్శించి శత్రువుల బారి నుండి రాజ్యాన్ని సంరక్షించాలనే దృక్పథం దీనిలో ప్రదర్శితమవుతుంది. కాళిదాసు ప్రకృతికి మానవ స్వభావ చిత్రీకరణకి ప్రాముఖ్యమిచ్చారు. భారవి కేవలం మానవ స్వభావ చిత్రీకరణకి మాత్రమే ప్రాముఖ్యమిచ్చారని చెప్పవచ్చు. భారవుని మానవతా దృక్పథం కొనుగా కూడ ఉంది. మాఘుని శై. సరళ ప్రసన్నం, మధురం. వీరి రచన ధారాశక్తి శోభితమయి భాసిల్లుతుంది. మాఘుని శిశుపాల వధ మహాకావ్యం విశ్వజనీనతని దర్శింపచేస్తుంది.

శ్రీహర్షుని నైషధ చరిత్ర పంచ మహా కావ్యాలలో చివరిది. ఈ కావ్యంలో నలదమయంతుల చరిత్రనే చిత్రించారు. శ్రీహర్షుడు నైషధ చరిత్రతో బాటు అద్వైతవేదాంతాన్ని కూడా రచించారు. ఈ అద్వైత వేదాంతాన్ని ఖండన ఖాద్యమని కూడా పేర్కొన్నారు. ఖండన ఖాద్య మనేది న్యాయతాత్త్విక సిద్ధాంతాలపయి చేసిన విమర్శ.

మానవుడు కేవలం ఆవేశాలకు ఉద్వేగాలకు మాత్రమే కాక ప్రజ్ఞా విశేషాలకు కూడా ఎదిగినాడు. మానవునిలో భావోద్వేగాలని ప్రజ్ఞావిశేషాలని గుర్తించినపుడు ముందడుగు వేసే అవకాశముందని శ్రీహర్షుడు భావించారు. మానవుని హృదయానికి, మేధస్సుకి సంబంధించిన కావ్యమే ఈ నైషధ చరిత్ర. వీరి కావ్యంలో సౌందర్య స్ఫూర్తి కనిపిస్తుంది. ఈ విధంగా సంస్కృత సాహిత్యంలో అనేక కావ్యాలున్నాయి. కాని వాటిలో కొన్నింటిని మాత్రమే విషయపరం కోసం పరిగణించటం జరిగింది.

సంస్కృత సాహిత్యంలో భక్తి, ప్రేమ, నీతి మొదలయిన అంశాలు ప్రధాన పాత్ర వహించాయి. శంకరాచార్యులు, జయదేవులు భక్తి సాహిత్యానికి ఆద్యులు. వీరు దైవ భక్తి తో బాటు మానవ ప్రేమని కూడా స్మరించారు. కర్తవ్య పరాయణతకి కూడా సమ ప్రాధాన్య మిచ్చారు. 'అమరశతకం' ప్రేమ సాహిత్యానికి దర్పణం వంటిది.

సంస్కృత సాహిత్యంలో నీతి శాస్త్రానికి కూడా ప్రత్యేక స్థానం కల్పించబడిందని చెప్పవచ్చు. గుణాఢ్యుని బృహత్ కథామంజరి హితోపదేశాలతో కూడినది. విక్రమార్క చరిత్ర కూడా ఇటువంటిదే.

పంచతంత్రం నీతిదాయకమయిన కథలతో నిండింది. ఈ కథల్లో జీవితంలో మంచి చెడుల చిత్రీకరణ, మానవుల్లో కనిపించే నడతే జంతువుల్లోనూ, పక్షుల్లోనూ కనిపిస్తుంది. సమాజంలోని మంచి చెడు అనే ఈ రెండు వర్గాల వారి నడవడిని తెలియజేస్తాయి. స్నేహం విలువని, దురాలోచన వలన కలిగే ఫలితాలని అజాగ్రత్త వలన కలిగే నష్టాలని, ఒండొరులకు సహాయం చేసుకోవడం వలన కలిగే లాభాలను వివరిస్తుంది.

'హితోపదేశము'[1] కూడా నీతి ప్రధానమయిన గ్రంథం.

'' అయం నిజః పరోవేతి గణనా లఘు చేతసాం
ఉదార, చరితానాం తు ! వసుధైక కుటుంబకమ్ '

సృష్టిలోని సర్వ వస్తువులను సమదృష్టితో దర్శించువాడే ప్రాజ్ఞుడు, ప్రతి ప్రాణిలో భగవదంశను గుర్తించే వాడే పూర్ణ పురుషుడు. సమ దర్శనం పరమ సోపానం వంటిది. ఈ పూర్ణ సత్పురుషుల ఉనికి వలన లోకం పునీతమయి ఏక కుటుంబంగా భాసిల్లుతుందని ఆశీర్వదించింది.

బౌద్ధ మత ప్రభావం సంస్కృత సాహిత్యం పయి ఉందన్న సత్యం అందరికీ ఆమోదయోగ్యమే. కరుణభావ ప్రధానమయిన బౌద్ధమతం మానవలా దుఃఖానికి ఏిథం

---

1. హితోపదేశము

వేసింది. శుక సప్తతిలో చిలుక చెప్పిన డెబ్బై కథలు నీతిని, మానవతాన్ని ఉద్బోధిస్తుంది. సంస్కృత సాహిత్యంలో న్యాయ వైశేషిక యోగ సాంఖ్యతత్వాలు ఉన్నత సత్యాల్ని ప్రబోధిస్తాయి. శంకరాచార్యుని తత్వశాస్త్రం దేవుడు, ప్రపంచం ముక్తి అనే దివ్య సత్యాలని ఉపదేశిస్తుంది. ప్రేమకు ప్రముఖ స్థానమిచ్చింది. సంస్కృత సాహిత్యం, వాత్స్యాయనుని కామశాస్త్రం ప్రేమకు కామశాస్త్రం ప్రేమకు ప్రాముఖ్యమిచ్చింది. కామశాస్త్రానికి శ్రీ శంకరాచార్యులు జయమాంగల్యమనే వ్యాఖ్యానాన్ని రచించినట్లుగా తెలియవస్తోంది. సంస్కృత భాష భారతీయ భాషలన్నిటికి మూలమని కొందరు భావించారు. అన్ని భావాలకు ఆదర్శాలకు సంస్కృత సాహిత్యమే మూలాధారమని వీరివాదం. ప్రాధానమైన సంస్కృతభాష ఈ నాటికీ దేవభాషగానే పరిగణింపబడుతోంది. మానవతా భావ సౌరభం సంస్కృత సాహిత్యమందంతటా నిండి ఉందని చెప్పవచ్చు.

భారతీయ తత్వశాస్త్రంలో షడ్దర్శనాలని నిశిత దృష్టితో పరిశీలించినట్లయితే మానవతా దృక్పథం దాని ప్రాముఖ్యాన్ని గమనించవచ్చు. సాంఖ్య తత్వంలో మానవతా దృక్పథానికి సంబంధించిన విషయ చర్చ కొంతవరకు స్పష్టంగా కనిపిస్తుంది. ముక్తిని గుర్చించి సాంఖ్య తత్వం మూడు ప్రధాన మార్గాలని సూచిస్తుంది. అవి జ్ఞాన యోగం, కర్మయోగం. ఈ మార్గాలని మానవతా దృక్పథానికి మానవతాసిద్ధికి మార్గదర్శనాలుగా నిలుస్తాయి. మానవునికి బాధలనేవి ఉండవని ఈ ముక్తి మార్గావలంబికులు విశ్వసించారు. సాంఖ్య తత్వంలో వివేకజ్ఞానం, తత్వజ్ఞానం మానవతావాదానికి సంబంధించిన అంశాలుగా సూచించారు. మధ్వాచార్యులు సర్వదర్శన సంగ్రహం అనే తత్వ గ్రంథంలో సాంఖ్య తత్వ శాస్త్రంలో మానవతా సిద్ధాంతాన్ని ఉద్బోధించారు. మానవ స్వేచ్ఛని ఆశించారు. బాధలనుండి మానవుడు విముక్తిని పొందాలని సూచించారు. న్యాయ తత్వంలో

మానవతావాద సాంఖ్య తత్వ దృక్పథాల కంటే భిన్నమయింది. న్యాయ లేక తర్క సంగ్రహం ఆధ్యాత్మికతను ప్రాధాన్యతనిస్తుంది. స్వచ్ఛ మయిన జ్ఞానం, బుద్ధి గలవాడే యోగి, అతడే అసలయిన మానవుడు. భవిష్యత్తును దర్శించగలవాడు తత్వ జ్ఞాన మార్గంలో శ్రద్ధ కలిగినవాడు అసలయిన మానవుడు. ఇతడు శ్రవణ, మనన, నిధిధ్యాసలలో విశ్వాసాన్ని కలిగి ఉంటాడు. ఈ ప్రక్రియ లో న్యాయతత్వం అంతర్దృష్టికి సంబంధించిన మానవతా దృక్పథాన్ని అభివృద్ధి పరుస్తుంది. ఈ మానవతావాదం విధ్యా జ్ఞానానికి బదులు సత్యజ్ఞానాన్ని ప్రవేశపెట్టింది. న్యాయ దర్శనంలో ఆధ్యాత్మికానుభూతికి సంబంధించిన మానవతావాదాన్ని తలపింపజేస్తుంది. వైశేషిక తత్వ శాస్త్రంలో ' ఉదయుడు అనే ఋషి తార్కిక పద్ధతితో కూడిన మానవతావాదాన్ని చర్చించారు ఈ మానవతావాదం కాంట్ మానవతావాద సిద్ధాంతాన్ని పోలిఉంది. వైశేషిక దర్శనంలో మానవుని విశేష గుణాలని పేర్కొన్నారు. సృష్టి ప్రళయాన్ని వైశేషిక తత్వం రెండు విధాలుగా దర్శించింది. మొదటిది అవాంతర ప్రళయం. రెండవది మహాప్రళయం. వైశేషిక సూత్రంలో ' కన్నడొ అను గురువు ఆత్మను జీవాత్మ పరమాత్మలని రెండు రీతులుగా వివరించారు. మనస్సు అంత రింద్రియంగా పేర్కొన్నారు.[1]

ఈ అంతరింద్రియ శక్తి మూలంగానే మానవుడు సృష్టిని భిన్న దృక్పథం లో చూడ గలుగుతున్నాడు. ఈ సృష్టిలోని పరాపరములని గుర్తించగలుగుతున్నాడు. వైశేషిక దర్శనంలో మానవతావాదం ఒక కొత్త దృక్పథాన్ని కలిగి ఉంది. మానవభావం తార్కికమయిన గాను మానవతావాదం తాత్త్విక సిద్ధాంతాలవయి విశ్వాసాన్ని దైవ భావాన్ని వెల్లడించేది గాను కనిపిస్తాయి. షడ్దర్శనాలలో యోగదర్శనాన్ని ప్రవచించినవారు పతంజలి మహర్షి. వ్యాసమహర్షి యోగ శాస్త్రంపయి వ్యాఖ్యానించారు. దీనినే వ్యాసభాష్యమని పేర్కొన్నారు.

---

1. Radhakrishnan, History of Philosophy, Volume No. One George Allen and Unwin, London 1957

మానవతాభావం కృతకమయిన విమర్శలకి లోనయ్యింది. ఈ తాత్త్విక పద్ధతిలో సమాధి పాద, సాధన పాద, విభూతి పాద, కైవల్యపాద అనే చతుర్పాదాలు ముక్తికి మార్గాలు. దీనిని అతీత మానవతావాదంగా పరిగణింపవచ్చు. మానవుడు యోగ సాధన మూలంగా ఉన్నత సిద్ధిని పొందగలడు. యోగదర్శనంలోని అష్టవిధాలయిన యోగ మార్గం మానవతా దుఃఖాన్ని పెంపొందింప చేస్తుంది. ఈ యోగ మార్గాన్ని అష్టాంగిక మార్గంగా పేర్కొన్నారు. మానవుడు సత్ప్రవర్తన వలన పరిపూర్ణత్వాన్ని సాధించవచ్చు. ఆంతరంగిక సాధనమూలంగా కూడా పరిపూర్ణతను సాధించవచ్చు. ఈ మార్గం చిత్తవృత్తి నిరోధ మార్గానికంటే భిన్నమయింది. యోగ శాస్త్రంలోని మానవతా దుఃఖం మానవాభివృద్ధికి మానవ ప్రగతికి తోడ్పడుతుంది. షడ్దర్శనాలలో ముఖ్యమయిన దర్శనంగా భావింపబడే మీమాంస తత్త్వం కూడా మానవతా వాదాన్ని సంప్రదాయ దృక్పథంతో సమీక్షిస్తుంది. మీమాంస తత్త్వం ద్వైతాంశాన్ని విశ్వసిస్తుంది. కాని అనంతర కాలంలో వచ్చిన మీమాంస తత్త్వాలు లోకాయుత వాదంలో ద్వైతాంశాలని విస్మరించాయి. ఈ విధమయిన మానవతావాదం నిత్యకర్మానుష్ఠానం మూలంగా పరిపూర్ణత్వాన్ని పొందవచ్చునని తెలుస్తుంది. పాపాన్ని త్యజించి పుణ్యాన్ని వరించిన వానికి ముక్తి లభిస్తుందని మీమాంస శాస్త్రం బోధిస్తుంది. మానవ జీవితంలోని ధర్మాధర్మాలను వివేచిస్తుంది. విధి ధర్మాన్ని పరిరక్షిస్తుందని, యజ్ఞమే ధర్మానికి మూలమని, కర్మకాండను అనుసరించకపోవుట అధర్మమని ఉద్ఘోషించింది. మీమాంస తత్త్వంలో సాంప్రదాయిక మానవతావాదమే ప్రోత్సహింపబడింది. షడ్దర్శనాలలో వేదాంత దర్శనమే కడపటి దర్శనంగా గుర్తించారు. ఈ వేదాంత దర్శనంలో కూడా మానవతా దృక్పథానికి ఒక కొత్త నిర్వచనాన్ని ఇచ్చారు. మానవుడే పరమాత్మునికి ప్రతిబింబమని, భవిష్యత్ వృక్షం వర్తమాన బీజంలో దాగి ఉందని

ఈ ప్రపంచమంతా శూన్యమని, పరబ్రహ్మమే పరమ సత్యమని బోధించారు. ఈ వేదాంత దర్శనంలో మానవునికి సంబంధించిన భావాలే ప్రముఖాంశాలుగా నిర్దేశింప బడ్డాయి. మానవుడు ఆత్మ, పరమాత్మలపయి ఆధారపడి ఉన్నాడు. మానవుడు పరలోకానికి, పరగతికి పేస్థితికి చేరుకున్నాడని, వ్యావహారిక పారమార్థిక సత్యాలు మానవుడిని పర్యవేక్షిస్తాయని సూచించారు. వేదోపనిషత్తులలో పాప పరిహారార్థం దానం చేయటం ఉచితమని పేర్కొన్నారు. వేదాంత దర్శనమనేది మహా సముద్రం వంటిది. జ్ఞానోపాసనవల్లనిది అనంత జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది. శ్రీ శంకరుని బ్రహ్మ సూత్ర భాష్యం వేదాంతానికి సంబంధించిన మానవతావాదాన్ని సూచిస్తుంది. కాంతికి మూలాధారమయిన వస్తువు నుండి కాంతి జనించినట్లు, మానవునికి మూలాధారమయిన మానవుని నుండే మానవుడు జన్మిస్తాడు. ఈ సిద్ధాంతాన్ని పరిణామ మానవతావాదంగా పేర్కొనడానికి వీలులేదు. దీన్ని అగోత మానవతావాదంగా పేర్కొనవచ్చు. ఈ సందర్భంలో శంకచార్యునికి కాంట్ సిద్ధాంతాలకి మధ్య భావసామ్యముందని చెప్పవచ్చు.

భారతీయ తత్వ శాస్త్రంలో నాస్తిక శాఖలో మానవతా దృక్పథానికి సంబంధించిన వ్యాఖ్యానాలు, కొన్ని విశదమవుతాయి. చార్వాక తత్వంలో మానవతా వాదం సుఖవాదంగా కనిపిస్తుంది. జైనతత్వంలో మానవతావాదం దిగంబర శ్వేతాంబరాల సిద్ధాంతంగా వ్యక్తమవుతుంది. బౌద్ధమతంలోని మహాయాన శాఖలో మానవతావాదం విశ్వజనీనవాదంగా గోచరిస్తుంది. చార్వాక దర్శనాన్ని లోకాయుక్త తత్వంగా పేర్కొన్నారు. ఇది అధిక సంఖ్యాకుల అత్యధిక ఆనందాన్ని ఆశిస్తుంది. మానవతావాదం సుఖసౌఖ్యాలతో రంగరించుకుంది. వాత్స్యాయనుడు తనదైన ఒక తత్వాన్ని ప్రతిపాదించాడు. జైనమతం కోరికలను స్వాధీనపరచుకొనే విధానంలో

విశ్వాసాన్ని ప్రబోధించింది. మహావీరుడు స్యాద్వాద మంజరిలో నిగ్రహ బద్ధమయిన శిక్షణలని, త్రిరత్నాలని పంచ మహా వ్రతాలని పేర్కొన్నారు. సమ్యక్ దర్శనం, సమ్యక్ జ్ఞానం, సమ్యక్ - చరితం అనేవి త్రిరత్నాలు - సత్యం, అస్తేయం అహింస, బ్రహ్మచర్యం, అపరిగ్రహం అనేవి పంచ మహా వ్రతాలని పేర్కొన్నారు. జైన మతం మానవ పరిపూర్ణతని అపేక్షిస్తుంది. నిర్వాణ మోక్ష మనే దృక్పథాలు జైన తత్వంలోని మానవతా భావానికి అలంబనాలని చెప్పచ్చు. బౌద్ధమతం వ్యక్తిగత పరిపూర్ణతకి సామాజిక పరిపూర్ణతకి ప్రాముఖ్యమిస్తుంది. బౌద్ధమతంలోని మానవతావాదంలో మహాకారుణిక దృక్పథం బోధిసత్వుని దృక్పథం ప్రముఖమయినవి. ఈ మానవతావాదం దుఃఖ నిరోధ మార్గానికి దారి తీస్తుంది. వ్యక్తిగత సామాజిక పరిపూర్ణతలని సమన్వయ దృష్టితో వీక్షిస్తుంది. బౌద్ధమతం తెలుగు సాహిత్యంలో ముఖ్యంగా ఆధునిక తెలుగు కవిత్వంలో ఈ మానవతా ధోరణులు ప్రత్యక్షంగానో పరోక్షంగానో కనిపిస్తున్నాయి.

# ప్రాచీనాంధ్ర సాహిత్యంలో మానవతావాదం

'ఉభయ భాషా కావ్య రచనా శోభితుఁ' యైన నన్నయ విశ్వజనీనమయిన భారతాన్ని ఆంధ్రీకరించారు. 'ప్రసన్న కథా కలితార్థయుక్తి' పయి దృష్టిని కేంద్రీకరించి సంస్కృత భారతంలోని విషయాంశాలను నిగూఢార్థాలను తెలుగు ప్రజలకి సుబోధం చేయాలని ప్రయత్నించారు.

నన్నయ కొన్ని సందర్భాలలో అమూలకాలయిన ప్రబోధాలను చేసాడు. సర్వ దేశకాలాలకు అన్వయింపగిన లౌకిక నీతి ప్రబోధాలు, రాజనీతి ప్రబోధాలు, ఆధ్యాత్మిక ధర్మ ప్రబోధాలు, లోకజ్ఞతా సూచకాలు నన్నయ ఉపజ్ఞకు ప్రతిబింబాలు.

పైన పేర్కొన్న మహా... దేశంలో వ్యాపించి అలజడిని మతోద్యమాన్ని ఉద్భవించాయి ఇటువంటి సందర్భంలో తిక్కన భారత రచనను ఉపక్రమించవలసిన పరిస్థితి ఏర్పడింది. 12వ శతాబ్ది మధ్యభాగంలో బసవేశ్వరుడు భక్తి ప్రధానమయిన వీరశైవ మతాన్ని స్థాపించారు అగ్రవర్ణాలవారికే పరిమితమయిన ముక్తి మార్గాన్ని సకలజనులకు యోగ్యమయినదని ప్రకటించారు ఆధ్యాత్మిక తత్వాన్వేషణకు అందరూ సమానులేనని కులభేదం స్త్రీపురుష భేదాలు లేవని కులప్రసక్తి, మత ప్రసక్తి మోక్షసాధనకి లేదని, ఇవి ఆధ్యాత్మిక సాధనకి అడ్డుగోడలు కావని విశదీకరించారు. నిశ్చలమయిన శివభక్తి ఉంటే మోక్షం సిద్ధిస్తుందని యజ్ఞయాగాది కర్మాచరణలవల్ల ప్రయోజనం లేదని, వేద ప్రామాణ్యాన్ని, వర్ణాశ్రమాచార భేదాల్ని అంగీకరించవలసిన అవసరం లేదని ప్రచారం చేసారు.[1]

వీర శైవమత ప్రచారంలో గురుపీఠమని చెప్పదగినవారు పాల్కురికి సోమనాథుడు. వర్ణవ్యవస్థను బాహాటంగా ప్రతిఘటించారు. సోమనాథుడు 'సోమనాథ భాష్యంలో' వీరశైవ దీక్షను పొందినట్లయితే వర్ణాలవారు సమానులేనని, శూద్రుడు వేదాధ్యయనానికి

---

1 ప్రసన్నభారతి, ఆచార్య దివాకర్ల వేంకటావధాని, యువభారతి, పే 48

అనర్హుడు కాదని పేర్కొన్నారు. పాల్కురికి సోమనాథుడు వైష్ణవ రచనలను కొనసాగించి శైవేతరుల రచనల్ని ఖండించాలని ప్రయత్నించారు. ఈ [illegible] వర్ణనం భక్తి, ప్రధానమయిన మతంగా వర్ణించింది. శివభక్తులు తమ మత ప్రాధాన్యమును, తత్వమును పరిమితం చేయడం వలన భారత భాగవతాలకు వచ్చినంత ప్రాచుర్యం సోమనాథుని రచనలకు రాలేదు.

సోమనాథుడు వర్ణవ్యవస్థను ఖండించారనడానికి నిదర్శనం 'బసవన్న [illegible] సాహసం చేసి అతని ఇంట భుజిస్తున్నాడని' బిజ్జలుడు బసవన్నని [illegible] బసవన్న అస్పృశ్యతను ఖండించిన విధానాన్ని పాల్కురికి సోమనాథుడు [illegible].

"కరిష్మరి తొర గుర్రలు వచ్చునయ్యా
కొరితోడ గ్రామ [illegible] నొసగు
[illegible]
వడిగంగలో పడవం [illegible] "

— బసవపురాణం, ద్వితీయాశ్వాసం

బసవపురాణంలో బసవేశ్వరుని జీవితగాథ వర్ణింపబడింది. బసవన్న [illegible], అస్పృశ్యతా నివారణని, స్త్రీలకు సమాన గౌరవాన్ని, శ్రామిక విజయాన్ని, ఆర్థిక సమానత్వాన్ని కులవ్యవస్థ నిర్మూలన వంటి సాంఘిక, ఆర్థిక సంస్కరణలని ఏ విధంగా చేపట్టాడో తెలియజేస్తుందీ బసవపురాణం.

బసవపురాణంలో [illegible] సంగయ్య కథ, తిన్నడి కథ, బెజ్జ మహాదేవి కథ దయకు ప్రేమకు నిదర్శనాలు. దయాగుణాలను వరిష్ఠ మనస్సులకే పరిమితం [illegible].

---

1 పాల్కురికి సోమనాథుడు, బసవపురాణము, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ హైదరాబాద్, 1969

2 డా. ముదిగొండ శివప్రసాద్, పాల్కురికి [illegible], [illegible], [illegible]

రామానుజ ప్రతిపాదితమయిన విశిష్టాద్వైతం ప్రజలను ఆకర్షించింది. 12వ శతాబ్ది చివరి పాదంలో బ్రహ్మనాయుడు వైష్ణవం పేరుతో సంఘ సంస్కారాన్ని తలపెట్టి వర్ణభేదాన్ని పాటించక అన్ని వర్ణాలవారు సమపంక్తిలో 'చాపకూడు' భుజించే ఆచారాన్ని ప్రవేశపెట్టారు. వైష్ణవ మత ప్రచారానికి ప్రతియోగంగా ప్రతిస్పర్ధిగా వీరశైవం ప్రబలింది. ఈ భిన్న శాఖలు అనైక్యానికి రాజకీయ మత సారస్వతాల విచ్ఛిన్నతకు అంతః కలహాలకు కారణమయి నిలిచింది. ఇటువంటి సందర్భంలో ఈ వైరుధ్యాల్ని సమన్వయం చేసి సర్వధర్మ సమన్వయానికి ఏకైకుడయి నిలిచిన తిక్కన భారతాంధ్రీకరణకు పూనుకోవాల్సిన అవసరం ఏర్పడింది. '' తన జాతి తన భాష నాటి అభివృద్ధి, తన యెదుట నున్న సమాజం ఆ సమాజంలో వ్యాపించి యున్న చీకటి, ఆ చీకటిని తొలగించి వెలుగును చూపించవలసిన అక్క ఏర్పడి భారత రచనకు పూనుకున్నాడు.[1]

తెలుగుదేశంలో మతకలహాలు ఏర్పడ్డాయి. జైన శైవ వైష్ణవ మతాలు ప్రాబల్యం కోసం పోరులాడాయి. ఎంత కలహించుకొన్నా వీటిలో సామాన్యంగా కనిపించే ధర్మం, కుల నిర్మూలన. మత ప్రచారం కోసం తమ సిద్ధాంతాలని ప్రజల భాషలలో ప్రచారం చేసారు. ఈ కాలంలోనే అనులోమ, ప్రతిలోమ వివాహాలు కొనసాగాయి. ఉదాహరణకు బ్రహ్మనాయుడు బహుకుల భాంధవ్యమున్న వ్యక్తి. క్షత్రియ స్త్రీకి పుట్టిన బాలచంద్రుడికి, హరిజన స్త్రీకి పుట్టిన కన్నమనేడుకి సమగౌరవ స్థానాలను ఇచ్చారు.

సర్వమత సమన్వయం కోసం ఆంధ్రజాతికి మార్గదర్శకులుగా నిలిచిన తిక్కన తమ జీవితాన్ని ఆంధ్రుల శ్రేయస్సు కోసం అంకితం చేసారు. మానవునికి ధర్మాచరణ ఎంత అవసరమో వివరించారు. ధర్మాచరణ మనేది పుణ్యంకోసం కాదు. ధర్మాన్ని ధర్మంకోసమే ఆచరించాలని ఉద్బోధించారు. ధర్మమొక్కటే నిలుస్తుందని విశ్వసించారు.

---

1 దేవులపల్లి రామానుజరావు, నేను గుర్తించిన తిక్కన, తిక్కన తిరునాళ్ళ స్మరణ సంచిక, 1980 పే. 62

" ఒరులేయవి యొనరించిన
నరవర, అప్రియము తన మనంబున కగుదా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ పథముల కెల్లన్ " [1]

అహింసా ప్రాధాన్యాన్ని తిక్కన వివరించిన తీరు :

" దానమును తపంబు ధర్మంబు యజ్ఞంబు
శౌచ మంత్ర తంత్ర సత్యములును
బుధు లహింస రూపములుగాగ జెప్పుదు
రెల్ల కలిమి నహింస కలిమి " [2]

దానం, తపస్సు, ధర్మం యజ్ఞం, శౌచం, మంత్రం, తంత్రం, సత్యమనేవి అహింసా రూపాలు కాబట్టి అన్నిటికంటే అహింసే ఉత్కృష్టమయినదని, అహింస విశిష్టతని వర్ణించారు.

తిక్కన అహింసను గురించి బోధించిన తత్త్వమిది

" వినుమహింస ధర్మ వితతి కెల్లను మేటి
మదియు సత్యయుక్తమైన వెలయు
ననఘ శిష్ట వరితలందు సత్యము కడు
సద్గుణ మనిరి శ్రుతు నరసి బుధులు " [3]

" హింస సేయనివాడు లేడిజ్జగమున
నొకనికొకడైనను దమ తమ యోపినట్లు
హింస దెరవున కెడగల్గ యేగవలయు
నడియుచూప యహింసనా నలిశయిల్లు "

---

1 తిక్కన, ఆంధ్రమహాభారతము

2 తిక్కన, ఆంధ్ర మహా భారతము, అనుశాసనిక పర్వము, సప్తమ సంపుటము చతుర్థాశ్వాసము, పే 310

3 ఎర్రన, ఆంధ్ర మహాభారతము, అరణ్యపర్వము, పంచమాశ్వాసము పే. 48

మంచి చెడ్డలే కులాలని గుణగరిష్ఠతని మెచ్చుకున్నారు.

" పాపవర్తనుండు బ్రాహ్మణుండయ్యును, నిజము శూద్రు కంటె నీచతముడు
సత్యశౌచ ధర్మశాలి శూద్రుండయ్యు
నతడు స  ండ యనిరి మునులు " [1]

నాచన సోమనాథుడు ఉత్తర హరి వంశంలో హితానికి ఎగ్గు చేసే వాడు లేడని వర్ణించారు.

" ఉత్తముండు హితము చేసి యూరకుండు
మధ్యముండు హితము చేసి మాఱు వేడు
నధము డోగు చేయు హితమైన నడిచి పుచ్చు
హితమునకు నెగ్గు చేయు వాడెవ్వడగును " [2]

– ఉత్తర హరివంశము పంచమాశ్వాసము

ఆంధ్ర సాహిత్య చరిత్రలో కవిత్రయం తరువాత కావ్య యుగకర్తగా నిలిచిన శ్రీనాథుడు ఆగర్భకవి. శ్రీనాథుడు కాశీ ఖండంలో అతిథి సత్కారాలను గురించి వర్ణించారు.

" అతిథి గడు నల్పుడైన నత్యధికుడైన
నింటికేతేర ప్రియ మందు నెవ్వడేని
వాని గౌరవ మది గౌరవంబు గాని
తాను గౌరవ మతని గౌరవంబు " [3]

– కాశీఖండం

---

1 ఎఱ్ఱన, శ్రీమదాంధ్ర మహాభారతము, ఆరణ్య పర్వము పంచమాశ్వాసము పే. 137

2 నాచన సోమనాథ ప్రణీతము, ఉత్తరహరి వంశము, సం. యశోధారెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాదు, ప్రథమ ముద్రణ, 1979 పే. 210

3 శ్రీనాథుడు, కాశీఖండము, ప్రథమాశ్వాసము, పే. 98

ఈ విధంగా శ్రీనాథుడు శ్రీమంతుడిని అగర్వ దరిద్రుడిని సమతా దృష్టితో చూడమని వర్ణించారు. యాచించిన వారికి దానం చేయలేనివాడు ఈ భూమికి భారం అవును పెను అడవులు, కొండలు, సముద్రాలు ఈ భూమికి భారం కావు కాని దానగుణం లేని మానవుడే భూమికి భారమని శృంగార నైషధంలో వివరించారు.

"దాన కళా కలాప సముదంచిత సారవివేక సంపదన్
మానిత మోదమందని మానసమున్నతకీర్తి పూర్తి, బుద్ధియే
వానికి లే దొకింతయును, వాడొకరుండు భరంబు ధాత్రి కిం
గానలు గావు, శైలములు గావు, పయోధులు గావు భారముల్" 1

శ్రీ కృష్ణదేవరాయలు సాహితీ సమరాంగణ సార్వభౌముడు. సమకాలిక ప్రబంధ కవులందు కనపడని సామాన్య గృహస్థుల ఇళ్ళనూ, వాకిళ్ళనూ వీరు ఆముక్తమాల్యదలో వర్ణించారు. వర్షాకాలంలో వానకు తడిసి రైతులు, స్త్రీలు బాధలని వర్ణించారు. సామాన్య జనుల స్థితిగతులకు దర్పణం పట్టారు. వర్షాకాలంలో కట్టెలు మండని గృహిణులు పడే బాధలను, తినడానికి ఉన్నా లేకున్నా అతిథి మర్యాదలు చేసే గృహస్థుల సంస్కారాన్ని వర్ణించారు.

"పోసంబు ప్రాణము జన్నులు
ఓసంబులే యయ్యె దీర్ఘ హోగ యమి మషిన్" 2

శ్రీ కృష్ణదేవరాయలు ఆముక్తమాల్యదలో ఆనాటి వైష్ణవుల జీవన విధానాన్ని నిశిత దృష్టితో చిత్రించారని చెప్పవచ్చు. ఉష్ణకాలంలో బ్రాహ్మణులు వస్త్రాలను పిండి మరిచి పోయారని భావించి ఊరివారలు ఆ వస్త్రాలను వారి వారికి ఇచ్చివేయాలనే తలంపుతో ఆనాటి

---

1 శ్రీనాథుడు, శృంగార నైషధము, తృతీయాశ్వాసము, పే. 56
2 శ్రీ కృష్ణదేవరాయలు, ఆముక్తమాల్యద, పంచమాశ్వాసము పే. 126

గ్రామీణులు అకలుషిత మనస్తత్వాన్ని తెలియజేస్తుంది. ఆ కాలంలో స్త్రీలు ఉషఃకాలంవరకు పంటపొలాలకు కాపలా కాసేవారని. దీని మూలంగా స్త్రీల నిర్భీతిని స్వేచ్ఛా ప్రవృత్తిని గమనించవచ్చు [1].

శ్రీ కృష్ణదేవరాయల ఆముక్త మాల్యద మౌలికమైన వ్యవస్థ చట్రాన్ని మార్చకుండానే భక్తి సిద్ధాంతం లో ప్రధాన విషయమైన ప్రేమను స్వీకరించి భక్తి తీవ్రతను తగ్గించి, దానికి సర్వ నాదరణను కల్గించి అధిక సంఖ్యాకులు దాన్ని ఆచరించే తీరుగా ప్రతిపాదించింది.

దక్షిణాంధ్ర యుగంలో నాయక రాజులు, వర్ణాశ్రమ ధర్మాలను కాపాడారు. ఎవరి కులవృత్తులను వారు నిర్వహించేవారు. ఆనాటి రాజులు బ్రాహ్మణులకు దానధర్మాలు చేసేవారు. తంజావూరు అన్నదానాలకు ప్రసిద్ధి చెందినది. బ్రాహ్మణులు ఎల్లవేళలా యజ్ఞయాగాదులు చేస్తుండేవారు. దినమొక లక్ష భూసురులకు సత్రంబు పెట్టుటే సామిప్రాయమని' 'ధరణి సురలకు ననివారితముగ నన్నదాన మొసరించు ప్రాసము నిత్యమున' అని ఆ కాలంనాటి నాయక రాజుల దానాలను గురించి ప్రశంసించారు.

నాయక రాజుల పాలనలో స్త్రీలు ప్రధాన పాత్రను వహించారు. ఆనాటి సమాజంలో స్త్రీల ప్రాధాన్యాన్ని గుర్తించేందుకు నిదర్శనం రంగాజమ్మకి రాజు చేసిన కనకాభిషేకం.

---

1 ఆముక్తమాల్యద, వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, ప్రథమ ముద్రణ 1869, ఎనిమిదవ ముద్రణ 1969 పు. 54

మధ్య యుగంలో కూడా కొందరు మత పరమయిన సంస్కరణ దృష్టితో ఉద్యమాలు ప్రారంభించారు. మత వ్యవస్థలో భాగంగా నిలిచే భక్తిని ఆధారంగా చేసుకొని ఆనాటి వ్యవస్థలోని నిరంకుశత్వాన్ని వ్యతిరేకించారు కొందరు. సామాజిక దృష్టితో అసమానతలను విశ్లేషించారు. వ్యవస్థను విదిరించిన ఏ కవి అయినా సమాజ కవిగానే గుర్తింపబడతాడు.

మానవీకరణం భక్త కవుల్లో కనిపించే మరొక ప్రధాన లక్షణం, కర్మకాండలకు ప్రాధాన్యం ఇవ్వకపోవటం, రాజాశ్రయాన్ని నిరాకరించటం, కులభేదాన్ని నిరసించటం భక్తి కవులలో ప్రత్యక్షంగానో పరోక్షంగానో కనిపిస్తుంది. [1]

త్యాగయ్య రాజాశ్రయాన్ని నిరాకరించాడని చరిత్ర తెలియజేస్తుంది. ఆత్మాభ్యున్నతికి స్త్రీ కంటకమని భావించని భక్తి కవులు కొందరు స్త్రీకి సమ ప్రాతినిధ్యం ఇచ్చారు. [illegible], క్షేత్రయ్యలను దీనికి ఉదాహరణంగా చెప్పవచ్చు. కులభేదాన్ని తిరస్కరించిన భక్త కవులలో ప్రముఖులు కృష్ణమాచార్యులు, అన్నమయ్య.

'కృష్ణభక్తిలోని విజ్ఞానమని పంచి హరికీర్తనము సేయునతడె కులజుండు. శ్వపచుండైన నేమి ? ఏ వర్ణుండైన నేమి ? ద్విజుని కుంటె నతడె కులజుండు' అని సింహగిరి వచన కవులకు మార్గదర్శకుడయిన కృష్ణమాచార్యులు కుల వివక్షను నిరసించారు.

'ఏలయ హరిదాసు లే జాతియైన నేమి ? కులముల ? కులమేల ? [illegible]' అని అన్నమాచార్యులు పేర్కొన్నారు.

భక్త కవులు మానసిక పరివర్తనను కోరారు. శ్రమ జీవన ప్రాధాన్యాన్ని గుర్తించారు. ఈ విధమయిన సంస్కరణ భావాలు వేమనలోనూ వీర బ్రహ్మంలోనూ సిద్ధప్పలోనూ కనిపిస్తాయి.

---

1. కె. కె. రంగనాథాచార్యులు, తెలుగులో తొలి సమాజ కవులు, సంపాదకీయ వ్యాసం ఆంధ్ర సారస్వత పరిషత్తు, హైదరాబాదు, ప్రథమ ముద్రణ, 1983

వేమన మానవీకరణ కోసం, సంస్కృతీకరణ కోసం పాటు పడిన వారన్న విషయం అరదరికీ తెలిసిందే సరఘంలోని దురాచాలని ఖండించిన వేమన మానవత్వపు విలువల్ని గురించి, ఆత్మీకాంశాల గురించి చాటి చెప్పారు. సమాజంలోని మూఢ విశ్వాసాలను అమానవత్వాన్ని ఖండించిన తెలుగు కవి వేమన.

జీవహింస చేయరాదని తెలియజేసే ఈ పద్యం కారుణ్యవాదానికి నిదర్శనం.

" జీవి జీవి జంపి జీవికి వేయగా
జీవి వలన నేమి జిక్కి యుండె
జీవి హింసకులకు దక్కునా మోక్షంబు
విశ్వదాభి రామ వినురవేమ "[1]

హింస చేయకూడదని నీతులు వల్లించే జనులే జంతు బలులను కొనసాగిస్తున్నారు. హింసించి చంపిన పశువుని తినే చండాలుడే మేలని వర్ణించారు.

" హింస చేయకుండుట యే ముఖ్య ధర్మంబు
యనక హింస చేయు రనని నరులు
చావు చంపి దినెడు చండాలుడే మేలు "[2]

అని ఆనాటి సాంఘిక పరిస్థితులని విమర్శించారు మానవుల సమానత్వాన్ని ఆశించారు.

" మాలవాని నంటి మరి నీళ్ళముని గేరు
మాల వర్మ చేత మాలగయ్యె
ఏల తెలియలేరో యీ నర పశువులు "

ప్రవర్తన వలన మాలగాని జన్మ చేత గాదని అస్పృశ్యతని ఖండించారు. సమానతను ప్రబోధించారు.

---

1. సి.పి. బ్రౌన్ , వర్సెస్ ఆఫ్ వేమన, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాద మొదటి ఎడిషన్. 1967, రెండవ ముద్రణ 1977 పే. 83

2. ఇబిడ్ పే. 207

" మా మాలగాడు, మహి మీదనే పొందు
మాట తిరుగువాడె మాలగాక
వాని మాల యన్న వాడెపో, వెనుమాల "

అని హృదయ పరివర్తనని కోరింవారు. చిత్తశుద్ధిలేని ఆచారాలు, పూజలు పనికిరావని ఖండించారు. **ఆ నాటి సాంఘిక పరిస్థితులను కూడా విమర్శించారు.**

' As a Social Philosopher, Vemana is an Advocate of Human equality. He believes fervently that there [illegible] be no equality so long as the caste system, with i[illegible] many gradations and degradations, its totems and taboos, is not done away" [1]

వేమన సర్వ మానవ సౌభ్రాతృత్వాన్ని, సర్వమానవ సౌహార్ధాన్ని కాంక్షించారు. కులంకన్న గుణం గొప్పదని చాటి చెప్పారు. జనులకు అర్థమయ్యే భాషలో తమ భావాలను వ్యక్తీకరించి తెలుగు జాతికి వెలుగుబాటగా నిలిచారు.

వీరబ్రహ్మం కూడా కర్మకాండను, ఆచారాలను నిరసించారు. విగ్రహారాధనను ఖండించారు. వీరబ్రహ్మం [illegible] పతనం చేసేందుకు, ఒక [illegible] కోసం కాలజ్ఞానాన్ని ప్రచారం చేసారు.

---

1. V.P. Narla, Vemana, Sahitya Academy , New Delhi 1969, Page No. 56

భారతదేశం పునరుజ్జీవితమయ్యేందుకు కొన్ని ముఖ్య కారణాలున్నాయి. ఆంగ్లవిద్యావిధానం, 1828 లో రాజారామ మోహన రాయలు స్థాపించిన బ్రహ్మ సమాజం, 1875 లో ఆర్య సమాజం 1879 లో దివ్యజ్ఞాన సమాజం, 1867 లో ప్రార్థన సమాజం ఆధునిక రచయితలను ప్రభావితం చేసింది. కందుకూరి వీరేశలింగం 1874 లో స్థాపించిన వివేకవర్ధని పత్రిక భారతీయ పునరుజ్జీవన కాలం ప్రధాన పాత్రను నిర్వహించింది. బ్రహ్మ సమాజం విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని ఆర్య సమాజం అస్పృశ్యత, వర్ణ వ్యవస్థని ఖండించింది. ఆర్య సమాజం, ప్రార్థన సమాజాలు వితంతు వివాహాలను ప్రోత్సహించారు. దివ్యజ్ఞాన సమాజం హైందవ సంస్కృతిలోని ప్రాశస్త్యాన్ని తెలియజేసింది. భారత దేశ పునరుజ్జీవనానికి జాతీయోద్యమం, వగో ముఖ్య కారణంగా నిలిచింది. ఈ ఉద్యమాలు ఆధునిక కవులకు స్ఫూర్తిని కలిగించాయి.

# ఆధునిక తెలుగు కవిత్వంలో మానవతావాదం - విభిన్న ధోరణులు

1 భావకవులు

2 తెలంగాణా పోరాట కవులు

3 అభ్యుదయ కవులు

4 దిగంబర కవులు

5 పైగంబర కవులు

6 తిరగబడు కవులు

7 విప్లవ కవులు

8 చేతనావర్త కవులు

9 అనుభూతి కవులు

మానవుడే అన్నిటికి ప్రమాణమనే సిద్ధాంతమే ఆధునిక భావవికాసానికి మూల కారణం. పూర్వం ధర్మరక్షణార్థం దేవునికి నివాళులర్పించి ఆధ్యాత్మిక ప్రచారము ప్రధానంగా పరిఢవిల్లింది. నేడు సామాజిక అవగాహనకి ప్రాధాన్యమిచ్చి మానవతా ప్రబోధము సాంఘిక సిద్ధాంతంగా పరిణమించింది. సంఘ సంస్కరణ కోసం, మానవతా ప్రబోధం కోసం తెలుగు కవిత్వంలో అనేక రచనలు వెలుగులోనికి వచ్చాయి.

కొత్తపాతల మేలు కలయికలో, నూతన ఆలోచనా విధానాలతో ఆధునిక తెలుగు కవిత్వానికి నాంది పలికారు గురజాడ అప్పారావు. వీరి సంఘ సంస్కరణ భావాలకి నిదర్శనం 'ముత్యాల సరాలు'. "అప్పారావు వ్యక్తిత్వంలో ఉన్న మానవత్వ ఆయన కవిత్వంలో ఉన్న విశ్వతోముఖత్వం" అని వీరి కవితాతత్త్వాన్ని ఒక్క ముక్కలో చెప్పగలిగారు డా. కొత్తపల్లి వీరభద్రరావుగారు.

సంఘ సంస్కరణ భావం మానవతా దృక్పథానికి నిదర్శనం. అప్పారావు లోకానికి మానవతను గురించి ఉపదేశించే ధోరణిలో సంఘ సంస్కరణ ప్రధానంగా భావాలు సంప్రదాయికంగా నిలిచిన మూఢ విశ్వాసాన్ని ఖండించిన ప్రగతిశీలి. ఆయన ఆశించిన దేశ సంపద ఎట్లా ఉండాలో ఈ ఖండికలో విశదమవుతుంది.

" చూడ ముందు ముందు మేటివారల
మాటలని చెడి మంత్ర మహిమగు
జాతి బంధములన్న గొలుసులు
జారి, సంపదల వీడును. "

---

1 చైతన్యలహరి, ఉపన్యాసమంజరి, యువభారతి ప్రచురణలు, 1972 పే.

2 గురజాడ అప్పారావు, ముత్యాల సరాలు, పే. 4. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ, ప్రథమ ముద్రణ, 1953, ఆరవ ముద్రణ 1972

వర్ణభేదం రూపుమాసిపోవాలని ఆశించారు. ప్రపంచాన్ని ప్రేమబంధమనే ఒక్క తాటి మీదుగా నడిపి ఎల్లలోకాన్ని ఒక్క ఇల్లుగా దర్శించిన ప్రతిభావంతుడు గురజాడ (1861 - 1915)

" యెల్ల లోకము ఒక్క యిల్లై
వర్ణ భేదము లెల్ల కల్లై
వేల నెరుగని ప్రేమ బంధము
వేడుకలు కురియ " [1]

వసుధైక కుటుంబ భావాన్ని, సహోదరభావాన్ని, విశ్వమానవ ప్రేమ భావాన్ని చాటి చెప్పుతున్నారు. కులమతాలు రూపు మాసిపోయి జ్ఞానమున్నది. వికసించిననాడే ఈ భూమి భూతల స్వర్గంగా భాసిల్లుతుందని భవిష్యత్తుని దర్శించారు. వీరి కవిత్వంలో అడుగడుగునా మానవతా దృక్పథం గోచరిస్తుంది. వీరి మానవతా దృక్పథానికి అభ్యుదయ భావాలకి పతాక ' లోకదృశ్యం '.

మతము లన్నియు మాసి పోవును
జ్ఞాన మొకటి నిలిచి వెలుగును
అంత స్వర్గ సుఖంబు లన్నవి
యవని విలసిల్లున్ " [2]

వర్ణనాపి అయిన భర్త మాటలకి కోపగించిన కమలేశ్వరి పలికిన మాటల్లో సత్యం లేకపోలేదు. కలిసి మెలిసి తిరిగినంత మాత్రాన కులమత భేదం సమసిపోదని ఐకమత్యం కలుగబోదని హెచ్చరించింది. ఆదర్శాలని వల్లించడం వలన కలిగేది ఏమీ

---

1, 2. గురజాడ అప్పారావు ముత్యాల సరాలు పే. 4

లేదని [illegible]సి ఆచరణలో పెట్టడమే అసాధ్యమయినదని భావించింది. ఆదర్శాలని ఆచర పెట్టిననాడు స్వర్గ సుఖాలు భూమ్మీద నిలసిల్లడం సత్యం. వర్ణ భేదం రూపుమాసి పోవడానికి వర్ణాంతర వివాహాన్ని సరియైన మార్గంగా సూచించింది.

" కలిసి మెలసిన యంతమాత్రాన
కలుగ బోదే మైక మత్యము
మాల మాదిగ కన్నె నెవతెనొ
మరులు కొనరావో ? (తోకచుక్క)[1]

ప్రేమ తత్వానికి ప్రాధాన్యమిచ్చి, ప్రేమని పవిత్రబంధంగా వేల నెరుగని వి ప్రేమగా భావించారు. దేశభక్తికి, మానవీయత కెత్తిన పతాక వీరి కవిత. దేశమ మ్మానికి 'ప్రేమమను పూలెత్తవలె' నని వాంఛించారు. "పావురంలాగ పూనాంత రహిస్తున్నే సింహం చేసే కృపాణాగ్రసుని స్ఫురింపజేస్తుంది. ఈ గీతం"[2] అని మానవత్వాన్ని ఉపదేశింపదయే ఈ గీతం ప్రత్యేకత అని శ్రీ శ్రీ పేర్కొన్నారు.

" అన్నదమ్ముల వలెను జాతులు
మతములన్నీ మెలగవలెనోయి
మతం వేరై తేను యేమోయి ?
మనసు లొకటై మనుషులుండే "[3]

" మానవుని ప్రేమాస్పదుడుగ [illegible] జీవిత సూత్రం. [illegible] వల్ల మానవునికి నిరవధికానందం సిద్ధిస్తున్నది. మనం వొకరికి యిచ్చే ప్రేమ మరో

1. గురజాడ అప్పారావు, ముత్యాల సరాలు పే. 6.
2. వరిసర్ణం - ముత్యాల సరాలు, విశాలాంధ్ర ప్రచురణాలయం విజయవా. ప్రథమ ముద్రణ 1953, ఆరవ ముద్రణ 1972
3. గురజాడ అప్పారావు, ముత్యాల సరాలు పే. 63

మనకు క్షేమము కొని తెస్తుంది. ఒకరినొకరు క్షమించుకోవడం ఎంత మహోత్కృష్టమైనదని ఈ భూమి మీదకు స్వర్గం దిగి వచ్చినంత'' [1] అని విశ్వమానవ ప్రేమగల వ్యక్తికి జాతి మత విచక్షత ఉండదని ఉద్బోధించారు. మతం కోసం మానవుడు మనస్పర్థలు పెంచుకొని కలహించుట తగదని జాతి మత కులాలకు అతీతంగా 'చెట్టపట్టాల్ పట్టుకొని' అన్నదమ్ములు కలసి మెలగాలని వాంఛించారు. విశ్వమానవ సౌభాగ్యాన్ని ఆశించారు.

'' స్వంత లాభం కొంత మానుకు
పొరుగు వానికి తోడుపడవోయ్
దేశమంటే మట్టి కాదోయ్
దేశమంటే మనుషులోయ్ '' [2]
(దేశభక్తి)

విశ్వసించి జనం విశ్వసించని వారల కలిమికి ఓర్వలేడు పాపి అని భావించారు. ఇరుగు పొరుగు నన మేలుగా భావించి ఐకమత్య భావాన్ని పెంపొందింప చేయాలని అని పరోపకారం ఉత్తమ మానవ ధర్మం. విశ్వమానవ ప్రేమవిధి సిద్ధాంతం. విశ్వజనీన మానవతే ధ్యేయం. త్రికరణ శుద్ధితో ప్రజలకు సేవ చేసి దేశాభిమానాన్ని నిలుపు కొమని ఉద్బోధించారు.

గురజాడ అప్పారావు 'కాసులు' అనే ఖండికలో ప్రేమతత్వాన్ని బోధించారు. బాహ్యేంద్రియ సుఖాలకి సంబంధించిన ప్రేమ తాత్కాలిక

---

1. మనోగని లేఖలు, పేజీ. 95
2. గురజాడ అప్పారావు, ముత్యాల సరాలు పే. 62 మరియు 63

మాయినదం మాయ మర్మము లేని ప్రేమ స్త్రీ పురుషుల జీవన సౌఖ్యపథమ్మని [illegible]ప్పించారు.

> “ మరులు ప్రేమ మాపి దలంచకు
> మరులు మరలును వయసు పోయిన
> మాయా మర్మము లేని నేస్తము
> మగువలకు వంగవారి కొక్కడి
> బ్రతుకు సుఖమునకు రాజ మార్గము ” [1]

మగవ[illegible] భావించారు. దంపతుల సుఖజీవితానికి స్నేహమే రాజమార్గమని [illegible]పించారు. [illegible]ము లేని జీవితం చేదు [illegible]దని ప్రేమ తత్వాన్ని విశదీకరించారు.

సంఘ సంస్కరణ దృక్పథంలో కవిత్వానికి కుల వివక్ష లేదని 'లవణరాజు కలలో 'మాల[illegible]'ని, 'కన్యక'లో సెట్టి కూతురుని 'పూర్ణమ్మ'లో పూజారి [illegible] కావ్యనాయికలుగా ప్రవేశ పెట్టారు. ప్రత్యేక స్థితిలో నుండు సజ్జనుడు [illegible]' అనే వర్ణ వ్యవస్థని నిరసించారు.

> “ మలిన దేహుల మాలలనుచు
> మలిన చిత్తుల కధిక కులముల
> నెల వొసంగిన వర్ణ ధర్మమధర్మ ధర్మంబే ” [2]
> (లవణరాజు కల)

[illegible] ప్రాధాన్యమిచ్చే సంఘాన్ని విమర్శించారు. చిత్త శుద్ధి లేని వారిని అగ్రకులజులని, మలిన దేహులని మాలలనే వర్ణ ధర్మం అధర్మమని

---

1 గురజాడ అప్పారావు ముత్యాల సరాలు పే. 9

2 గురజాడ అప్పారావు ముత్యాల సరాలు పే. 10

హృదయ సంస్కారం ప్రధానమని బోధించారు. బాహ్య సౌందర్యానికి విలువనివ్వక అంతరంగిక సౌందర్యానికి విలువనిచ్చారు. పశువులని హింసించేవానికి కులం లేనప్పుడు మనుష్యులని హింసించే వానికి మాత్రం కులమెందుకని ప్రశ్నించారు. మానవత్వం లేని మానవుడి అమానుషత్వాన్ని వెలెత్తి చూపారు. మలిన వృత్తులని కొందరు మానవులకు అంటగట్టి మాలలని, హరిజనులని, అస్పృశ్యులని పేరు పెట్టిన వర్ణధర్మాన్ని సమాజాన్ని ఖండించారు. వృత్తి ధర్మాన్ననుసరించి వర్ణీకరణ చేయుట వంటి మంచి, చెడ్డలు అనేవి రెండే కులాలని భావించారు గురుజాడ అప్పారావు.

"కులము లేదని వొక్క వేటున
పసరముల హింసించువారికి
కులము కలదట నరుల హింసెడి
క్రూర కర్ములకున్" [1]

" మంచి చెడ్డలు మనుజులందున
యెంచి చూడగ, రెండె కులములు
మంచి యన్నది, మాలయైతే
మాల నే అగుదున్" [2]

మనిషికి కులవ్యవస్థ అన్నది లేదని అది స్వార్థంలో కూడినదని మానవులంతా ఒకటే కులమని మానవతా సిద్ధాంతాన్ని ప్రబోధించారు. హరిజనోద్ధరణకు ప్రోత్సహించిన పేర 'లవణరాజుకల'. సంఘ సంస్కరణ దృక్పథంతో 'పూర్ణమ్మ

---

1. గురజాడ అప్పారావు ముత్యాల సరాలు పే. 11
2. గురజాడ అప్పారావు, ముత్యాల సరాలు పే. 19

'కన్యక' అనే గేయాన్ని రచించారు. బాల్య వివాహాన్ని, కన్యాశుల్కాన్ని ఖండించారు. కాసులకోసం తల్లిదండ్రులు బాలికల్ని ముసలివాళ్ళకి అంటగట్టడం అమానుషం. బాల్య వివాహాన్ని, కన్యా శుల్క దురాచారాన్ని నిరసించి సంఘ సంస్కరణ కోసం, మానవతా పరిరక్షణ కోసం 'పూర్ణమ్మ' కథా కావ్యాన్ని చేపట్టారు. ఈ సంఘ సంస్కరణ మానవతావాదంలోని ముఖ్యాంశం. మానవుడినే తమ కవిత్వానికి మూలకాంశంగా మానవుడినే మాధవుడిగా భావించారు.

"మనిషి చేసిన రాయిరప్పకి
మహిమ కలదని సాగి మ్రొక్కుతు
మనుషులంటే రాయి రప్పల కన్న కనిష్టం
గాను మాస్తివేల బేలా ?
దేవుడెక్కడో దాగెనంటూ
కొండ కోనల వెతుకులాడే వేలా ?
కన్ను తెరచిన కానబడడో ?
మనిషి మాత్రుడి యందు లేడో ?
యెరిగి కోరిన కరిగి యీడో ముక్తి"

[1] మనిషి

మానవుడు అజ్ఞానంతో చేసిన రాయిరప్పలకి మహిమ ఉందని భయపడి సాగి మొక్కుతున్నాడు. తనతోటి మానవులని రాయిరప్పల కన్న హీనంగా చూస్తున్నాడు. మానవుడిలోని దైవాంశని చూడలేని మానవుడు దేవుడు ఎక్కడో దాగెనంటూ

---

1 గురజాడ అప్పారావు, ముత్యాల సరాలు పే. 59

కొండకోనలలో వెతుకుతున్నాడు. జ్ఞానచేతానికి మానవుడిలోని దేవుడు కనిపించక మానడు అని మానవతా సందేశాన్ని ప్రబోధించారు. దేశభక్తి, ప్రబోధం, సంస్కరణ భావం, ప్రేమతత్త్వం వీరి మానవతా దృక్పథానికి నిదర్శనాలు .

గురజాడ అప్పారావు గారి మానవతా దృక్పథాన్ని గంధం అప్పారావుగారు ఈ విధంగా వివరించారు. " మానవతావాది కష్టాలను విన్నవెంటనే కంట తడి పెడతాడు ఆ కష్టాలకు కారణమేమిటా అని వాటిని గూర్చి తెలుసుకోడానికి గట్టి కృషి చేస్తాడు ప్రగతిశీలుడు కారణాలు తెలుసుకొని అక్కడతో ఆగకుండా అతడు వాటి పరిష్కార మార్గాలను కనుక్కోడానికి ప్రయత్నిస్తాడు. ఇదే ప్రగతిశీలుడైన మానవతావాదికీ, కేవల మానవతా వాదికీ గల భేదం. అప్పారావుగారి కవిత్వంలో అంతటా ఉన్న మానవ ప్రేమతో వొప్పిన ప్రగతిశీల మానవత్వం తొణుకులు ఉంటుంది." [1]

మానవోద్యమ ప్రభావంతో రచనలను కొనసాగించిన గురజాడ మానవతావాద సంకుచితత్వానికి లోబడలేదు. ' పాత కొత్తల మేలు కలయిక ' న రూపుదిద్దు సాహిత్యాన్ని [illegible]ంతంగా ముందుకు నడిపించిన మార్గదర్శి. ఈ ఆధునిక కాలంలోనే మానవోద్యమంతో బాటు హైందవ జాతీయోద్యమం విజృంభించింది. దయానంద సరస్వతి నేతృత్వంలో ' ఆర్య సమాజం ' ఉజ్జ్వలంగా ప్రారంభమయి హిందు మతాన్ని పునరుద్ధరించాలని ప్రయత్నించింది. రామకృష్ణ పరమహంస , వివేకానందుల బోధనలు, ద్విజేంద్రలాల్ రాయ్ బంకిం చంద్రులు ఈ ఉద్యమాన్ని సుస్థిరపరచారు. వంగసాహిత్య క్షేత్రంలో ఉత్తమ ప్రతినిధులుగా నిలిచిన ఈ ఇరువు నవ్యాంధ్ర [illegible] [illegible] స్థాపితం చేసారు.[2] ఆంధ్రదేశంలో ఈ ఉద్యమానికి ఉత్తమ ప్రతినిధులుగా నిలిచారు. రాయప్రోలు [illegible]రావు, విశ్వనాథ సత్యనారాయణ

---

1 డా. గంధం అప్పారావు, ప్రగతిశీల మానవత్వం, ప్రగతిశీల సాహిత్యం ప్రథమ ముద్రణ 1976 పే. 1

2 [illegible] కృష్ణశాస్త్రి, పాతిక సంవత్సరాల తెలుగు కవిత్వము, భారతి [illegible], 1949

3 కడియాల రామమోహనరాయ్, తెలుగు కవితా వికాసం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాదు , 1982

'' కవిత్వ తత్త్వ విచారము '' తో ఉత్తమ విమర్శకునిగా పేరుపొందిన కట్టమంచి రామలింగారెడ్డి ఉత్తమ కవిగా పలువురి దృష్టిలో గణనకెక్కక పోవడానికి కారణం వారి పరిమిత పద్య రచనలే 'కవిత్వతత్త్వ విచారము' అనే విమర్శ గ్రంథాన్ని, 'వ్యాసమంజరి' 'పంచమి' అనే వ్యాస సంపుటాలని, 'ముసలమ్మ మరణము' అనే లఘు కావ్యాన్ని రచించారు. వీరి రచనలు ప్రతిభావ్యుత్పత్తులకు నిదర్శనాలు.

సాంఘిక ప్రయోజనాన్ని ఆశించి రచించిన కావ్యం 'ముసలమ్మ మరణము' 'ముసలమ్మ మరణము' స్త్రీ పాత్ర ప్రధానమయినది. ఈ స్త్రీ బాహ్య సౌందర్యంతో ఆకర్షించలేదు. తన సత్ప్రవర్తనతో త్యాగనిరతితో మనస్సునాకట్టుకుంది. లోక కళ్యాణార్థం ఆత్మార్పణం చేసిన ముసలమ్మ కథ కరుణరస ప్రధానమయినది. వీరు ఈ కవిత్వంతో స్త్రీ పాత్రకి ఉన్నతస్థానాన్ని, గౌరవాన్ని పొందింపజేసారు. స్త్రీని భోగవస్తువుగా భావించే కవుల భావపరంపరకి స్వస్తి చెప్పి స్త్రీ పాత్రని ఉద్ధరించిన ఆధునిక కవులలో పేర్కొనదగిన వ్యక్తి కట్టమంచి రామలింగారెడ్డి.

సర్వ శ్రేయస్సు కోసం, లోక కళ్యాణం కోసం తన ప్రాణాన్ని అర్పించిన ముసలమ్మ మానవతామూర్తిగా భాసించింది. తన త్యాగశక్తి గ్రామ ప్రజల పాలిట ముక్తిగా సార్థకపర్చింది.

'' అయిన నా చేయు కార్య మీ యఖిలజనుల
వారికిని, వీరికిని, శుభం బారచేయు
వేరి ఇడునక యేను వెంచి వెంచి
యెమి చేయంగ బోయితోన సిడనెయంచు ''[1]

అని గ్రామ [illegible]కోసం క్షుద్రదేవతని ఆహ్వానించింది. కాపుబిడ్డ ముసలమ్మ. జనసంఘాన్ని ఉపలక్షించి ఏదోవిధంగానయినా ఋణాన్ని తీర్చుకునే అవకాశం లభించినందుకు చిరునవ్వుతో ఆత్మబలికి అంగీకరించి గ్రామ ప్రజలకి శుభప్రదమయిన [illegible]న్ని ప్రసాదించింది.

'' [illegible] తెల్లరు గాములు, పుడమి తనయ
తెల్ల [illegible]దర్శ, [illegible] యేమి మాకు ? ''

అని [illegible] తనవారిగా భావించిన ఆత్మహారాలను [illegible]. అఖిలజనులకోసం పరోపకారార్థం పాటుపడిన [illegible] పుణ్యస్త్రీ గిట్టనేల అని విశ్వమానవతా దృక్పథాన్ని వెల్లడించింది.

మూర్తీభవించిన కవి సృజన శక్తికి తార్కాణం ' ముసలమ్మ మరణము '.

కట్టమంచి రామలింగారెడ్డి గారు కవితావేశంతో తన యౌవన దశలో వ్రాసిన ముసలమ్మ మరణం ( 1900 ) భావుకతకు వర్ణనకు పాత్రపోషణకు ఆ కాలంనాటి కావ్యాలకు ఒరవడి అయిందనడం సత్యదూరం కాదు. ఈ కావ్యంలో

---

1 కట్టమంచి రామలింగారెడ్డి, ముసలమ్మ మరణము
ఆంధ్ర గ్రంథాలయ ప్రెస్సు, కృష్ణా జిల్లా, [illegible] ముద్రణ 1960
పు. 15

కట్టమంచి వారు పాశ్చాత్య సాహిత్యావలోకనం వల్ల సంక్రమించిన నవీన భావాలకు కూడ [illegible] అయి మార్గదర్శకంగా నిలిచారు. వర్ణనలు మొదలయినవి ప్రబంధ శైలిలో నడిచినా కథాచిత్రణంలో పాత్రపోషణలో వారి ప్రతిభా వైవిధ్యం ద్యోతకమవుతుం మరణంలో అంతమయిన ఈ కావ్యం నవీన స్ఫూర్తిని ప్రదర్శించింది. వర్ణనలు [illegible]లో నవీనతను సంతరించుకొన్నది. ఈ విధంగా కట్టమంచివారు కవిత్వ తత్త్వ విచార రచయితగా సాహిత్య జగత్తులో ఉత్తమ విమర్శక స్థానాన్ని పొందిన మానవత్వ శోభితమయిన భావ సంపత్తి కల కవిగా కూడా దీనిలో మనకు సాక్షాత్కరిస్తారు.

మానవతావాద ప్రాతిపదికపయి ఏర్పడ్డ బ్రహ్మ సమాజం దేశవ్యాప్తంగా సంఘ సంస్కరణకోసం ప్రయత్నించింది, దారి తీసింది. రాజారామమోహన రాయలు ప్రారంభించిన ఈ బ్రహ్మ సమాజం క్రైస్తవ మత ప్రచారాన్ని ఎదుర్కోవాలని ప్రయత్నించి వారు ప్రారంభించిన మానవోద్యమం బ్రహ్మ సమాజంగా తలెత్తి ఏకేశ్వరోపాసన లక్ష్యంగా ఉద్భవిల్లింది. దయానంద సరస్వతి ప్రారంభించిన ఆర్య సమాజం హిందూ ధర్మ సారంగా హైందవోద్యమంగా ముందంజ వేసింది. ఈ ఉద్యమాలు సంఘ సంస్కరణలో పాలు పంచుకుంటు భారతీయ సాహిత్యాలపయి ప్రభావాన్ని ప్రసరింపజేసాయి. గాంధీ నాయకత్వంలో జాతీయోద్యమం ప్రజలపయి సాహితీ జగత్తుపయి ప్రభావాన్ని నెరపింది. విప్లవపు రష్యాలోని విశ్వమానవతా దృక్పథం భారతీయ సాహిత్యంపయి ప్రభావాన్ని ప్రతిష్ఠించింది.

కాలానుగుణంగా దేశకాల పరిస్థితులలోనూ, మానవులలోనూ మార్పు రావడం సహజం. మానవుడు తాను పురోగమిస్తూ ఇతరుల పురోగమనానికి తోడ్పడతాడు. మానవుని దేశపు పురోగమనానికి ప్రతిబంధకాలని భావించే మూఢ విశ్వాసాలని ఖండించి దేశాన్ని [illegible] పరచాలని అనిపించడం సహజం. దేశాన్ని సముద్ధరించాలనే ఆశయం సంఘ సంస్కర్తలు భావ విప్లవాన్ని ప్రబోధించారు. ప్రతి యుగంలో ప్రముఖులయిన వ్యక్తులకు ప్రత్యేకమయిన ఆలోచనలుండడం సహజం. రాజారామ మోహన్ రాయ్ సాంఘిక మత విశ్వాసాలపయి తిరుగుబాటు చేసి మానవోద్యమ వికాసానికి దారితీసాడు. వారి మానవతా దృక్పథం కులమతాలకు అతీతంగా నిలువగలిగింది. రాజారామమోహన రాయ్ తో ప్రారంభమయిన మానవోద్యమం భారతదేశాన్ని [illegible] ప్రభావితం చేసింది. ఈ ఉద్యమానికి మానవుడే ప్రమాణం. 19వ శతాబ్ది ప్రారంభంలో ఆధునిక సమాజ

అవిర్భావానికి తగిన పరిస్థితుల్ని కల్పించింది. సమాజంలో పేరుకుపోయిన విశ్వాసాల్ని ఆచారాల్ని ప్రతిఘటించాలనే భావం ప్రధానంగా కనిపిస్తుంది. ఈ యుగాన్ని పునరుద్యమ యుగంగా భావించవచ్చు. ఈ ఉద్యమం వ్యక్తి స్వాతంత్ర్యాన్ని ఆశించింది. ఆ వ్యక్తి స్వాతంత్ర్యమే సమిష్టి మానవ శ్రేయస్సు కోసం బాటలు వేసింది. వ్యక్తిగత సమస్యలని పరిష్కరించాలనే భావం ప్రబలమయ్యింది. ఈ సమిష్టి సమస్యలని పరిష్కరించాలనే భావం ప్రబలమయ్యింది. ఈ ఉద్యమం మానవజాతి ఐకమత్యానికి దారి తీస్తుందని భావించారు.

" ప్రతి వ్యక్తికి స్వాతంత్ర్య వికాసాలు ఉంటేనే, జాతి సర్వాంగ సుందరం అయి ముందుకు నడుస్తుందని, ప్రతి జాతికి స్వాతంత్ర్య వికాసాలు ఉంటేనే మానవలోకంలో సు శాంతి, సుఖమూ ఉంటాయని ఉద్యమం అంటుంది."[1] దేవులపల్లి కృష్ణశాస్త్రి యుగాన్ని మానవతావాద యుగంగా విశ్వసించారు.

రామమోహన్ రాయ్ ఈ ఉద్యమాన్ని వంగదేశంలో ప్రారంభించగా ఇటు తెలుగు దేశంలో ప్రవేశపెట్టి ప్రబలం చేసినవారు శ్రీ వీరేశలింగం పంతులు " ఈ ఉద్యమంలో వల్ల రెండు దశలు ఉన్నాయి. ప్రారంభం నుంచి దాదాపు గాంధీయుగం దాకా ఒక గాంధీ యుగారంభం నుంచి మరొకటి. మొదటి యుగంలో విద్యాధికులైన వారిమీదనే [illegible] దీని ప్రభావం ప్రసరించింది. ఉద్యమానికి ఉత్తమోత్తమ ప్రతినిధిగా కనబడేవాడు రవీంద్రుడు. వ్యావహారిక భాషావాదం ద్వారా గిడుగు రామమూర్తి పంతులుగారూ, కావ్యాల ద్వారా గురజాడ అప్పారావుగారూ ఈ ఉద్యమాన్ని ఆంధ్ర సాహిత్యంలో ప్రవేశపెట

1. కృష్ణశాస్త్రి వ్యాసాలు, విశ్వోదయ ప్రచురణ, 1965, పే. 22

ఈ యుగంలో మానవోద్యమాన్ని ప్రవేశపెట్టి సంఘ సంస్కరణ కోసం సాహిత్యాయుధం చేపట్టిన కార్యశూరుడు వీరేశలింగం పంతులు. బ్రహ్మ సమాజాన్ని (1848 - 1919) ప్రతిష్ఠించారు. కాలాన్ని ప్రభావితం చేసి కాలంచే ప్రభావితులయినవారు. వీరేశలింగం. సాంఘిక దురాచార నివారణకోసం నడుం బిగించిన యుగపురుషులు స్త్రీల అభ్యుదయం కోసం మానసిక ఉన్నతికోసం పత్రికలను, ప్రహసనాలను చేపట్టారు. సర్వతు సంస్కరణకోసం ప్రహసనాలను రచించి, ప్రజలలోని మూఢ విశ్వాసాల్ని ఖండించా. "పంతులుగారు సాహిత్యములోను, సంఘములోను, విప్లవము తీసుకొని వచ్చి జనుల భావములలో మార్పు రావలెనని యోచించిరి. ఈ మార్పు వచ్చుటకు విజ్ఞాన శాస్త్ర జ్ఞానము ప్రజలకావశ్యకము. అట్టి జ్ఞానవంతులైన ప్రజల హృదయక్షేత్రములలోనే తాము చల్లిన భావబీజములు మొలకలెత్తునని ఆయనకు తెలియును. అందులకే ఆయన శాస్త్ర గ్రంథ రచనకు పూనుకొనెను.[1] జనులలో గల మూఢవిశ్వాసములు పోవుటకు ప్రకృతి శాస్త్రజ్ఞాన మావశ్యకమని తలచి తెలుగులో ప్రకృతి శాస్త్రము లేకుండుట విచారించి తనకు సాధ్యమైనంత వరకు పోగొట్టవలెనన్న ఉద్దేశముతో" వీరేశలింగం పంతులు శాస్త్ర గ్రంథ రచనలకు పూనుకున్నారు. వచన కావ్య బాహుళ్యానికి కృషి చేసిన వీరేశలింగం 'గద్యతిక్కన' గా పేరు పొంది సాహిత్యాన్ని ప్రజల పరం చేసారు. సాంఘిక వ్యవస్థలోని దౌర్బల్యాలను గొరావరబట్టి సంఘంలో ఒక సంస్కర్తగా సారస్వతంలో భాషా సాహిత్యవేత్తగా నిలిచి శాశ్వత కీర్తిని సంపాదించారు. కందుకూరి వీరేశలింగం పంతులు 1878 లో 'రాజశేఖర చరిత్ర' నవల రాసారు. స్విఫ్ట్ 'గలివర్స్ ట్రావెల్స్' చదివి సత్యరాజా పూర్వదేశ యాత్రలు అనే వ్యంగ్య హాస్య రచనను చేపట్టారు. సాంఘిక విమర్శలో వాడిన రచనలను తెలుగులోనికి తెచ్చారు. బ్రహ్మవివాహం

---

1 డా. కొత్తపల్లి వీరభద్రరావు, తెలుగు సాహిత్యముపై ఇంగ్లీషు ప్రభావము పి.హెచ్ డి. సిద్ధాంత గ్రంథం, 1956 పేజీ : 372 మరియు 373

వ్యవహారధర్మ బోధిని వంటి గ్రంథాలు ఆనాటి సామాజిక పరిస్థితులని తెలియజేస్తుంది. వివేకవర్ధని, చింతామణి, సతీహితబోధిని, సత్య సంవర్ధని, సత్యవాదిని మొదలయిన పత్రికలను నిర్వహించారు. విద్యార్థులకు (వసికి వచ్చే విధంగా) సులభ గ్రాహ్యమయ్యే విధంగా పాఠ్యాంశాలను సంగ్రహ వ్యాకరణాన్ని రచించారు.

ఈ విధంగా ప్రతి యుగంలో ప్రముఖులయిన వ్యక్తులను ప్రత్యేకమయి ఆలోచనలుండడం సహజం. కొందరు జాతి పునరుద్ధరణకి పాటుపడితే మరికొం సారస్వత భాషాభివృద్ధికోసం నడుంకట్టారు. కొందరు సంప్రదాయ విలువలపయి తిరుగుబాటు చేస్తే మరికొందరు సంఘ సంస్కరణకోసం జీవితాలను అంకితం చేస మార్గాలు వేరయినా సంస్కరణనే ప్రధాన లక్ష్యంగా భావించిన ఉద్దండులు కొంద మన తెలుగు జాతికి వన్నె తెచ్చారు.

శ్రీ రఘుపతి వెంకటరత్నం నాయుడు బ్రహ్మ సమాజ మత ప్రచారానికి కందుకూరి వీరేశలింగం పంతులు సంఘ సంస్కరణకి తమ జీవితాలను అంకితం 1848 నుండి 1878 సంవత్సరాల మధ్యకాలంలో జన్మించిన కొందరు ప్రముఖ సంఘ సంస్కరణకోసం భాషా సారస్వతాల కోసం తమవయిన ప్రత్యేకాభిప్రాయాల వెల్లడించారు. అటువంటి వారిలో పేర్కొన దగిన ప్రముఖులు కందుకూరి వీరేశలి పంతులు, వేదం వేంకటరామశాస్త్రి, గురజాడ అప్పారావు, పానుగంటి లక్ష్మీ నరసింహారావు, చిలకమర్తి లక్ష్మీ నరసింహం, తిరుపతి వేంకటకవులు, గిడుగు రామమూర్తి పంతులు, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి.

వేదం వేంకటరాయ శాస్త్రి ప్రముఖ నాటక కర్తగా ప్రసిద్ధులు. వా రతని నాటకాలలో పాత్రోచిత భాషగా వినియోగించి మొట్టమొదటిసారి 'ప్రతాప ర నాటకంలో ప్రవేశ పెట్టి వారి సంస్కరణ దృష్టిని వెల్లడించారు. 'ఆంధ్రాస్కాట్' గా

గుర్తింపబడిన చిలకమర్తి నవలలు, నాటకాలు విలువయినవి. పానుగంటివారి సాక్షి వ్యాసాలు, పాదుకా పట్టాభిషేకం, కంఠాభరణం, నాటకాలు అపూర్వ సృష్టికి నిదర్శనాలు.

తిరుపతి వేంకటకవులు పద్యకవితను రాజాస్థానాల నుండి ప్రజా సామాన్యంలో ప్రవహింపజేసి ఆధునికాంధ్ర కవి ప్రపంచ నిర్మాతలుగా నిలిచారు. సంస్కృతం నుంచి భారత, భాగవత, రామాయణాలను తెలుగులో అనువదించి సామాన్య ప్రజలకి పూర్వ గ్రంథాల విశిష్టతను విశదపరచి నవ్యసాహిత్య వికాసానికి తోడ్పడిన ప్రముఖులు శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, వావిలికొలను సుబ్బారావు, వనమంచి వేంకటరామయ్య. ' ప్రజ నివ్యావహారిక భాషనేగాని సంఘము వృద్ధిలోకి రాదు. '' అని గిడుగు రామమూర్తి పంతులు విశ్వసించారు. వ్యావహారిక భాషా మహోద్యమం కోసం కృషిచేసి అభివ్యక్తిలో మార్పు తేవాలని ప్రయత్నించారు. భాషా పరమయిన సంస్కారానికి కృషి చేసిన కొందరు ప్రభావులు అభివ్యక్తిలో మార్పు తేవాలని ప్రయత్నించారు. ఈ విధంగా ఆధునిక సాహిత్యరంగంలో పరిణామాన్ని తీసుకురావాలని ప్రయత్నించారు. వచన ప్రక్రియలలోన కవిత్వంలోనూ వ్యావహారిక భాషని ప్రవేశపెట్టి ప్రజలలో పఠనాభిలాషని, సాహిత్యాభిరుచిని పెంపొందింపజేయవచ్చునని ఆశించారు. క్రమక్రమంగా పండితులు కొందరు వ్యావహారిక భాషకు తిరుగులేని ఉదాహరణగా నిలిచారు. వారిలో చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి, మల్లాది సూర్యనారాయణ శాస్త్రి, వేదికాశీనాథ శాస్త్రి, తాతాసుబ్బారాయ శాస్త్రి వంటి ప్రముఖులు పేర్కొనదగినవారు. చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు తమ జీవితాను భవాలను పుంఖాను పుంఖాలుగా వ్యా[illegible]ంగా సంతరించి పత్రికలలో ప్రకటించారు. ఈ వ్యాసాలన్నీ వ్యావహారిక భాషలో ఉన్నాయి. ఒక విధంగా చూస్తే ఈ 19 వ శతాబ్ది పండితలోక చరిత్ర అనవచ్చు. ఎడనెడ ఆనాటి సామాజిక పరిస్థితులను కూడా హృదయంగమంగా వాటిలో చిత్రీకరించారు. తిరుపతి వేంకటకవులు చివరి రోజుల్లో తమ పద్య రచనల్లో

కూడా ఔచిత్యం కోసం వ్యావహారిక శబ్ద ప్రయోగాలు చేయడానికి జంకలేదు. మల్లాది సూర్యనారాయణ శాస్త్రి గారు తమ 'భాషానుశాసన'మనే వ్యాకరణంలో కవి ప్రయోగాలయిన వ్యావహారిక రూపానికి గతి కల్పించారు. తాతా సుబ్బారాయ శాస్త్రిగారి వంటి పండితులు సంస్కృత వ్యాకరణ మర్యాదల్ని అనుసరించి తెలుగులో కూడా వాడుకలో నున్న శబ్దాల్ని ప్రయోగించడం శాస్త్ర సమ్మతమని గ్రాంథిక వ్యావహారిక భాషావాదాలు చెలరేగినప్పుడు వ్యావహారిక భాషా వాదుల్ని బలపరిచారు.

ప్రబంధకవులు స్త్రీని వ్యక్తిత్వం లేని వ్యక్తిగా, భోగ్య వస్తువు భావించి స్త్రీలోక చింతా రూపాన్ని ప్రతిపాదించారు. ప్రబంధ కవుల సంప్రదాయాన్ని విముఖత చెందిన భావకవులు బాహ్య సౌందర్యాన్ని కన్నా ఆత్మ సౌందర్యం గొప్పదనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. భావకవితా రంగంలో నవ్యమార్గ ప్రవర్తకులలో రాయప్రోలు సుబ్బారావుగారు ముఖ్యులు ( 1892 - 1984 ). సామాన్య స్త్రీలను కావ్య నాయికలుగా ప్రవేశ పెట్టి స్త్రీని మాతృ మూర్తిగా, దేవతగా దర్శించి స్త్రీకి ఒక విశిష్ట స్థానాన్ని కల్పించారు.

" సందెలను దారి తప్పు మిళింద సుగుల
లేని పాలిచ్చి చేపట్టి దిరుగనీక
ఉదయమగుదాక ఒడిలోన నిదురబుచ్చు
చేరదీసిన మమతకు చిక్కి నోసి " ।

ప్రబంధకవులు పద్మానికి, తుమ్మెదకున్న సంబంధాన్ని భోగ పరాయణతగా భావించారు. సంప్రదాయసిద్ధంగా వస్తున్న ఈ వ్యాఖ్యానాన్ని విడిచిపెట్టి పద్మానికి తుమ్మెదకున్న సంబంధాన్ని మాతృవాత్సల్యంగా చిత్రీకరించి స్త్రీని మాతృమూర్తిగా దర్శించారు.

రాయప్రోలు సుబ్బారావు గారు సంప్రదాయానికి విలక్షణంగా కొన్ని ప్రయోగాలు చేసి భావకవులలో అగ్రగణ్యులనిపించుకున్నారు. కవితా రంగంలో స్త్రీ ప్రవేశించిన క వ్యవులనన్నిందిలో స్త్రీ పాత్రకి ప్రాధాన్యాన్నిచ్చి ప్రేమ భావాన్ని విభిన్న రూపాల్లో దరి మంగళాదితో ప్రారంభమయ్యే కవితా సంప్రదాయాన్ని విడిచి "ప్రలంభ శృంగారంలో కావ్యాన్ని ప్రారంభించు నవ్య కవితాన్ని ప్రకాశింపజేశారు.

---

స్వప్నకుమారము పే. 94

సుబ్బారావుగారి కావ్యాలన్నీ సందేశ కావ్యాలని చెప్పవచ్చు. ప్రతి కావ్యంలో పేరు మనకిచ్చే సందేశం ప్రేమ తత్త్వం. కావ్యాలలోని స్త్రీ పాత్రలు అమలిన ప్రేమ తత్త్వాన్ని ప్రబోధించి నాయకులలో పరిణతిని కలుగ జేస్తాయి. రాయప్రోలు సుబ్బారావు గారి కావ్యాలు, కావ్యనాయికలు, వారు ప్రతినిధులుగా నిలిచే గుణాలని, ప్రేమ స్వభావాల జి. వి. సుబ్రహ్మణ్యం గారు ఈ విధంగా వివరించారు.

| కావ్యం | పాత్ర | గుణం | ప్రేమ స్వభావం |
|---|---|---|---|
| లలిత | లలిత | ధృతి | అచంచల ప్రేమ |
| తృణకంకణం | నాయిక | క్షమ | అమలిన ప్రేమ |
| అనుమతి | అనుమతి | దయ | ఆర్ద్ర ప్రేమ |
| కష్ట కమల | కమల | శౌచం | అనాసక్త ప్రేమ |
| స్నేహలత | స్నేహలత | కారుణ్యం | ఉద్విగ్న ప్రేమ |
| స్వప్నకుమారం | స్వప్నసుందరి | వాగనిష్ఠురత్వం | వాత్సల్యప్రేమ |
| రూపనవనీతం | వకుళమాల | మిత్రులకష్టే ద్రోహం చేయకుండటం | దాక్షిణ్య ప్రేమ |

'లలిత'లో ఉదాత్త ప్రేమను, 'అనుమతి'లో త్యాగ పూరిత ప్రేమని, 'కష్టకమల'లో సోదర ప్రేమని, 'స్నేహలత'లో పితృ ప్రేమని, 'స్వప్న కుమారం'లో పరిశుద్ధ ప్రేమని, 'తృణకంకణం'లో అమలిన ప్రేమని చిత్రించారు. ప్రేమతత్త్వానికి శృంగారమనే నవ్యార్థాన్ని స్ఫురింపజేసారు.

స్నేహమే అంతరంగాలనేలికే 'అపూర్వపులంకె' అని స్నేహమే అన్నిటికి మూలమనే భావాన్ని 'తృణకంకణం' లో తెలియజేసారు.

'' కలసిన యంత మాత్రమున కాయసు మీ చెలికార మంతరం
బుల నతుకంగ జారిన అపూర్వపు లంకెయె స్నేహమికా, తప
స్ఫలిత సమస్త సాధనము జ్ఞాన విదగ్ధుల మార్గసూత్ర, మ్మే
వలతిని నైన ప్రేమ పరిపాకము లిట్టులే యన్వయించెడిన్ ''

స్నేహితుల ప్రేమబంధం అఖండమని ప్రేమని విడదీయ సాధ్యంకాదని, వలపు నశించినా కలుషితం కాని స్నేహం నిలువగలదని భావించారు.

'' కనుల నొండొరులను చూచుకొనుట కన్న
మనసు లవికారధారణన్ మనుటకన్న,
కొసరి 'యోహోయి' యని పిల్చుకొనుట కన్న,
ఎలల కిలమీద నేమి కావలయు సఖుడ '' [2]

రాయప్రోలు సుబ్బారావు గారు భావాత్మకమయిన స్నేహ యోగాన్ని అమలిన శృంగారంగా పేర్కొన్నారు. విషయేంద్రియ భోగానికి ప్రాధాన్యమివ్వక భావాత్మకమయిన స్నేహ యోగంగా [illegible]ించిన స్నేహానికి ప్రాధాన్యమిస్తూ

'' వలపు నశియించియును ప్రేమ నిలువగలద
యని, కలసిన కలుషముగాని స్నేహ
మ్మును మధురసాను భూతిని పొదలి, మనము
నేడ లిట్టుల నైక్యమందెదను గాత '' [3]

---

1 రాయప్రోలు సుబ్బారావు, తృణకంకణము, అభినవ కవిత, పే. 66

2 రాయప్రోలు సుబ్బారావు, తృణకంకణము అభినవ కవిత, పే. 68

3 రాయప్రోలు సుబ్బారావు, రూపనవనీతమ్, 1953, పే. 68

అని స్నేహ ప్రాధాన్యాన్ని పింగడిస్తూ, దీపానికి తైలమెంత ప్రధానమో సమాజానికి స్నేహమంత ప్రధానమని భావించి 'రూపనవనీతమ్'[1] అనే భావ రూపకంలో నవనీతుడనే పాత్ర మూలంగా కవి సంభాషించారు. సమాజానికి స్నేహం పోషకమని, ఇల్లు శోభిల్లడానికి దీపం, జీవితం జేగీయమానం కావడానికి స్నేహం మూలమని వీరి సిద్ధాంతం. రూపక ముఖంగా ప్రయోజనాన్ని వివరిస్తూ

" మానవత్వములో సౌకుమార్య శోభాదులున్నవి. అవి ప్రసన్నంగా పరిణతములు కావాలె, నిత్య ప్రసాదనం పొందాలె.... చాక్షుష క్రతువు వలన జనులలోని జంతుత్వము శమించుతుంది. జనులు సుజనులై, సుసంస్కృతులై, సుధారణావణులై సమాజమును వినయనీరాజనం చేయాలె ".

" కనులపొందొరులను చూచుకొను " స్నేహభావమే చాక్షుష క్రతువు. స్నేహభావం సమాజాన్ని, సంస్కృతిని ఉద్దీపింపజేస్తుంది. " సృష్టి లాస్యం ప్రేమ ఈశ్వర దాస్యం ప్రేమ. మానవులకు ఉపాస్యం ప్రేమ " ప్రేమ అంగి అని స్నేహ సరళ వాత్సల్యాలు ప్రేమకి అంగములని, మానవుడు ఉన్నతుడుగా రూపొందడానికి ప్రేమ సోపానమని భావించారు. ప్రేమ మానవులలో మానవతను మేల్కొలుపుతుంది.

" స్నేహ సరళ వాత్సల్యములీ జీవితమున
ప్రేమ రంగంబులగు, అంగి ప్రేమ యొకటె
ప్రేమ శిఖరావలోకనాభిముఖులయిన
మృదు సహృదయుల కివిగొల్ల మెట్లగును "[2]

స్నేహం, దయ మొదలయిన గుణాలని ఉపాసించుటవల్ల మానవుని మానసిక పరిణతిని తెలియజేస్తున్నారు.

---

1 రూపనవనీతమ్, లలితాకుసుమం, సికింద్రాబాదు 1953 పే. 68

2 రాయప్రోలు సుబ్బారావు, రమ్యాలోకము, అభినవ కవిత పే. 238

" మతిహీనమయి గర్వంబు పెంచిన
జాతి సంస్కృతి, మానవ మన
స్వాతంత్ర్యానుష్ఠాన జీవితి
అది క్షయింపజేయు మిట్టులో"

సౌభ్రాతృత్వం ఉజ్జ్వలంగా ఉంటుందని నారీనర సమాజం శాంతితో సుఖించే కాలం రానున్నదని ఆశించారు. విశ్వ శ్రేయస్సును కాంక్షించారు. దేవఋణాన్ని కర్పూరలిగే చెల్లింపులని తెలిసికొని సమాజానికి తెలియజేసే సమయం ఆసన్నమయిందని దేశఋణాన్ని, దైవఋణాన్ని, మాతృఋణాన్ని, మానవతను ప్రబోధిస్తున్నారు.

" దేశ ఋణమును - దేవ ఋణమును
మాతృ ఋణమును - మనిషి ఋణమును
కర్పూరలిగిన చెల్లింపుదని
తెలిసి తెలుపు సమయమాయె " [2]

స్నేహయాత్ర

స్నేహదీపం సమాజానికి పోషకమని ఆ దీపం ఆరిపోయినట్లయితే సమాజం సమస్యలపాలవుతుందని భావించారు. స్నేహ దీపం శోభింపనట్లయితే మనవారి సంస్కృతిని సంపత్తిని సౌభాగ్యాన్ని కూకటివేళ్ళతో పెకిలించినట్లవుతుంది.

" కలవిభేదము - మత విరోధము
పొటమరించెను పోటకము వలె
ఇరుగు పొరుగుల యనుబంధము
అగను పురిపడి కరిగెను " [3]

---

1 రాయప్రోలు సుబ్బారావు, మిశ్రమంజరి, అజంతా ప్రింటర్సు, సికింద్రాబాదు, ప్రథమ ముద్రణ 1963 పే. 89

2 రాయప్రోలు సుబ్బారావు, మిశ్రమంజరి, అజంతా ప్రింటర్స్ పే. 25

3 Ibid పే. 96

కులభేదం, మతవిరోధం లేక ఇరుగుపొరుగుల ఇష్టబంధాన్ని నెలకొల్పాలని ఆశించారు. వర్షపు చినుకులన్నీ గంగసందిటలో ఏకమయినట్లుగా 'నేను' అనే స్వార్థ చింతనని విడిచి పెట్టి 'మేము' 'మనం' అనే ఆదర్శ జీవితాన్ని గడిపి మానవజాతిని ఉద్దీపింప చేయాలని రాయప్రోలు సుబ్బారావుగారు కాంక్షించారు.

> "ఏను నేనని" ఇలర యెఱుగని - మనుజుడంతట "మేము మనమని నిలువబడె" [1]

భిన్న భాషలు - భిన్న మతములు
భిన్న రాజ్యాంగములు లోకుల
ముఖములుగ విభజింప, దేశ వి
దేశ భేదము లేర్పడెన్ " [2]

దేశ విదేశ భేదం ఏ విధంగా ఏర్పడిందని వర్ణించారు మానవుడను క్షణం ప్రగతిగామియై, లక్ష్యాభిముఖుడయి ఉండాలని ఆశించారు. సుబ్బారావుగారు తమ కావ్యంలో ప్రతిపాదించిన స్నేహం, ప్రేమ అనే మహత్తర గుణాలు మానవతాసిద్ధికి సాధనాలు.

---

1 రాయప్రోలు సుబ్బారావు, మిశ్రమంజరి, అజంతా ప్రింటర్సు, సికింద్రాబాదు, ప్రథమ ముద్రణ, 1963 పే 129

2 రాయప్రోలు సుబ్బారావు, మిశ్రమంజరి, అజంతా ప్రింటర్సు సికింద్రాబాదు, ప్రథమ ముద్రణ, 1963 పే. 78

" ప్రేమ మూర్తికి చండాల భేదమేల ?
బ్రాహ్మణాగ్రహారము నందు పవలు రేలు
వీసరు పవనుడు కడజాతి వీధి యందు
లాక లేక వీవనే [illegible] జడిమ "

(తెనుగుతోట)

పవనుడికి కులవివక్షతలేదు నిష్పక్షపాతి అయిన పవనుడు బ్రాహ్మణాగ్రహారాల్లో గాలి వీచినట్లే కడజాతి వీధిలో కూడా గాలిని ప్రసారింపజేస్తాడు. ఈ విధంగానే ప్రేమ మూర్తికి కూడా కుల వివక్షతలేదని అభివర్ణించారు. స్వప్న కుమారములో విశుద్ధ ప్రేమతత్వాన్ని నిరూపించారు.

" ఎంత వాసింలో దుఃఖింపు నంత చేటు
ఎంత దీపము నీడయు నంతకాదె,
పరిమితియున సంబంధంబు సరిసమంటి
ప్రేమ ... నేరవు ... విడవనేల ? " 2

(స్వప్న కుమారము)

రాయప్రోలు సుబ్బారావుగారి తృణకంకణము, స్వప్నకుమారము, స్నేహలత, అనుమతి, లలిత, కష్టకమల అనే కావ్యాలు ప్రేమ ప్రధానమయినవి. స్వప్నకుమారములో ప్రేమ కావ్య వస్తువు. ఈ కావ్యంలో ప్రతిపాదితమయిన సిద్ధాంతం విశుద్ధ ప్రేమతత్వం. కష్టకమల అనే కావ్యంలో సోదర సోదరి భావమున్న చోట కామం

---

1 రాయప్రోలు సుబ్బారావు తెనుగు తోట, స్వరాజ్య ప్రింటింగ్ వర్క్స్, సికింద్రాబాదు, పే. 193

2 రాయప్రోలు సుబ్బారావు, స్వప్న కుమారము, అభినవ కవిత పే. 96

నిషిద్ధం అనే సిద్ధాంతాన్ని విశదపరిచారు. కష్టకమల, స్నేహలత కావ్యాలు కరుణ రస ప్రధానమయినవి. వరకట్న దురాచారాని బలి అయిన స్త్రీ స్నేహలత పిత్రుగృహ పరిరక్షణ కోసం అగ్నికి ఆహుతి అయింది.

"ఎంత సాంఘిక నింద వహించి తేవు
పరిణయము గాని నాదు పాపమ్ము కతన,
గుణ గరిష్టుం డయిన భర్త, కొఱకు తండ్రి
చేసి లెన్ని యత్నములు నిష్ఫ సమ్మౌ" 1

కన్యాశుల్క నిరసనం స్నేహలత కావ్యంలోని కవి ప్రధానోద్దేశం ఆనాటి సమాజంలోని కన్యక ధర్మాన్ని, సామాజిక దురవస్థని వివరించారు. ఈ శుభోదయ కాలంలో కూడ కన్యకాపరశుల్కమని పోకులాడే వారేగాని పరశుల్కం హేయమయినదని ఓహించుకొనే సోదరుడు ఒక్కడయినా లేండని వ్యంగ్యంగా చిత్రించారు.

"ఎందు గనిన స్వార్థ త్యాగమే జ్వలింపు
నే యుదయ కాల మందును హేయమయిన
కన్యకా పరశుల్క రాక్షస కళంక
మును నిసే యని రోయడే మనుజు డొకడు" 2

( స్నేహలత )

ఒకమ సంఘ కళంకం లేనకంటు కూడదని భావించి పవిత్ర దేవా, కన్యకా పథ రక్షణ కోసం అగ్ని ప్రవేశం చేసింది. స్నేహలత వివాహమాడితే ఆమె తండ్రి పరిస్థితి దుర్భరం. వివాహమాడక పోయినట్లయితే సమాజం మోపే నింద అనివార్యం.

---

1. రాయప్రోలు సుబ్బారావు, స్నేహలత, అభినవ కవిత, స్వరాజ్య ప్రింటింగ్ వర్క్స్ సికింద్రాబాదు పే. 155
2. Ibid పే. 155

వివాహమాడినా, వివాహమాడక పోయినా తండ్రికి మిగిలేది చిత్తక్షోభ మాత్రమే. పితృ గృహ పరిరక్షణ తన ధర్మంగా భావించింది. ఆ ధర్మాన్ని మానవతా ధర్మంగా దర్శించి గురజాడ వారి పూర్ణమ్మ బాల్య వివాహమనే సాంఘిక దురాచారానికి బలయిన బాల. రాయప్రోలు వారి స్నేహలత వరకట్న దురాచారానికి బలయిన కన్య. ఈ యుగకర్త లిద్దరూ సంఘ సంస్కరణకి కవితాకళాలని సాధనాలుగా ప్రయోగించారు.

" కుల విద్వేషము కుష్ఠదోషము పాకున్ పంఘుకాయంబు, క
న్నాము మళ్ళ కుటుంబ తానురస కాసారం, బసూయా విశ్వం
బలుల్మె నిర్ధనికుల్ మహా ధనికులన్ ఘూర్ణింతు, కల్లోల సం
కులమ్మె దేశ మపాయ సంశయములన్ క్షోభించునో క్రమ్మరన్ "

(పాపమ్)

ఆదర్శ పురుషుడయిన గాంధీ మహాత్ముని నిర్యాణానికి కారకుడయిన వ్యక్తిని ఉద్దేశించి రచించిన కవితాఖండిక 'పాపమ్' మత కుల, విద్వేషాల కతీతుడయిన గాంధీ మరణం భారతీయ ధర్మాన్ని పరిరక్షించుకోలేని కిరాతక కృత్యంగా గోచరింపించి. సుధర్మ సూత్రాన్ని తెంపినట్లుగా భావించారు. కవి-ర కిరాతక కృత్యం మానవత లేని అమానుష కార్యం.

---

1 రాయప్రోలు సుబ్బారావు, మిశ్రమంజరి, అజంతా ప్రింటర్సు సికిందరాబాదు, ప్రథమ ముద్రణ, 1963 పే. 105

భావ కవిత్వంలోని ప్రకృతి ప్రణయ ప్రబోధ శాఖల విస్తృతికి పవాల కారకులయ్యారు. భావ కవులు వీరి ఒరవడిని అనుసరించారు.

" శ్రీలు పొంగిన జీవగడ్డయి పాలు పారిన భాగ్య సీమయి వరలినది
యీ భరత ఖండము భక్తి పాడరా తమ్ముడా ".

" ఏ దేశ మేగినా ఎందు కాలిడిన ఏ పీఠ మెక్కినా ఎవ్వరెదురైన
పొగడరా నీ తల్లి భూమి భారతిని ' అని దేశ భక్తిని ఉద్బోధించే గేయాలు రచించారు. " ఈ పంక్తి రెండో పదిలోనే సమగ్రాంధ్ర స్వరూపాన్ని సందర్శించ గలిగిన క్రాంతదర్శి " గా రాయప్రోలు నిలిచారు. [1]

---

1 డా. సి. నారాయణ రెడ్డి , ఆంధ్రోద్యమ కవితకు పాదులు రాయప్రోలు వారి సాహిత్య సౌందర్య దర్శనం. వంశీ ఆర్ట్స్ థియేటర్స్ ప్రచురణ 1980

మానవోద్యమంలో బాటు మధుర భక్తి సంప్రదాయానికి, కాల్పనిక మాధుర్యానికి దోహదం చేసిన వారు వేంకట పార్వతీశ్వర కవులు. బాలాంత్రపు వెంకటరావు (1880 - 1972) ఓలేటి పార్వతీశం (1882 - 1955) రచించిన 'భావసంకీర్తనము', ఏకాంతసేవ, 'బృందావనం', 'కావ్యకుసుమావళి', సంపుటాలు వీరి ఆధ్యాత్మిక రామణీయకతను చాటి చెపుతున్నాయి. ఈ సంపుటాలు భక్తి ప్రచురితాలు. వీరి 'ఏకాంత సేవ'' తెలుగు గీతాంజలిగా పేరుపొందింది.

నవ్యకవులకు స్వేచ్ఛా ప్రాణం. వీరు ప్రకృతికి బిడ్డలు. వీరికి విశ్వంలో ప్రేమింపదగనిది ఏదిలేదు '' ఘనాఘనా గర్జనము, కష్టకూత, కలకంఠ రుతము కాకి గూరవ్వ కంఠాతము, గర్దభఘోష, మృగరాజము, మూషికము - అన్నియు వీరికి సహనములే - చెప్పి విను ప్రాప్తినను వీరి హృదయముల గంభీర భావములను బుట్టించి కన్నీరు గురియింప జేయును ''. 1 ఇవి వీరి కవితకు ప్రధాన లక్షణాలు.

వేంకట పార్వతీశ్వర కవుల 'మాతృమందిరం' ప్రసిద్ధమయిన నవల. ఇందు మంచిలో అతిమంచిని చెడులో అతి చెడును చిత్రించారు. చివరకు చెడు పాత్రలందరూ మాతృమందిరంలో ప్రవేశులు కావడం ఈ నవలలో కనిపిస్తుంది. వీరి కవిత్వం ఆధునిక భావ స్ఫూర్తినీ, ఆరాధనా భావాన్ని హృదయ నిర్మలత్వాన్ని దర్శింపజేస్తుంది. లోకి మానవులని ప్రేమతో చూడలేని వాడు, మానవుని మానవునిగా పరిగణింపలేనివాడు మానవుడు కాడని భావించి వేంకట పార్వతీశ్వర కవులు 'కావ్యకుసుమావళి'లో

---

1 'ఏకాంత సేవ' పీఠిక - దేవులపల్లి వేంకట కృష్ణ శాస్త్రి, 1922

" సమత దప్పిన యాతడు మాలగాక
మాట దప్పిన యాతడు మాలగాక
అన్నమును మన్న మెఱుగని యాతడు మాల
మాలయే దేవు నెఱుగ బాలమాల గాక " [1]

అని వర్ణించారు. వంచకుడు నికృష్టుడని భావించుట వంచన అని దేశాభిమానం లేనివాడు మలినాత్ముడని, మాలవాడని భావించారు. సహోదర బుద్ధిని తలవక ఎగురాడే వాడు మాలవాడని కులం పేరుతో లేదు మలినం మనసుల హృదయాలలోనే మలినమున్నదని భావించారు.

" మానవత్వంబును మఱచిన దుష్టాత్మ
మనుజుడే కద యంటరాని వాడు " [2]

అని తోటి మనుషుల ప్రేమని చూడలేనివాడే దయాహీనుడని పేర్కొన్నారు. వాత్సల్య మర్యాదని మరచిన వరాహియే అంటరానివాడు. నిష్ఠురాచారాలని నిలిపిన మూర్ఖ ప్రధానుడే అంటరానివాడు కాని నోరులేని మానవులకి సేవజేసే దీనజనులకి అమాయకులకి అంటరాని వారిని అండగట్టడం న్యాయం కాదని ఉపదేశించారు.

ఈ విధంగా సాంఘిక దృష్టితో మానవీయ దృష్టితో తెలుగు సాహిత్యానికి కవిత్వాన్ని సృష్టించిన కొందరు రచయితలు తల్లావఝల శివశంకర శాస్త్రి, విశ్వనాథ సత్యనారాయణ, దువ్వూరి రామిరెడ్డి, అబ్బూరి రామకృష్ణారావు, నాయని సుబ్బారావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి, వేదుల సత్యనారాయణ శాస్త్రి. శ్రీ తల్లావఝల శివశంకర శాస్త్రి నవ్యకవుల సభలకు సభాపతి. హృదయేశ్వరి, వకుళ మాలిక, ఆవేదన, కావ్యావళి

---

1 వేంకట పార్వతీశ్వర కవులు, కావ్యకుసుమావళి, ద్వితీయ సంపుటి
ఆంధ్ర ప్రచారిణీ లిమిటెడ్, రాజమహేంద్రవరము, ద్వి. ముద్రణ 1943 పే.

2 Ibid

రత్నాకరము వీరి కృతులు.

లఘు కథా కావ్య నిర్మాణానికి, ప్రకృతి ప్రణయ ప్రబోధ శాఖల విస్తృతికి రాయప్రోలు సుబ్బారావు గారు అనుసరించిన మార్గాన్ని చేపట్టిన వారిలో అబ్బూరి రామకృష్ణారావు ( 1896 - 1979 ) ముఖ్యులు. 'ఊహాగానము' 'నదీసుందరి' 'మల్లికాంబ' వంటి కావ్యాలలో వీరి పద ప్రయోగ పద్ధతి విశిష్టమైనది. రకరకాల ఛందస్సులలో, అలతి అలతి పద మాలికలలో ప్రయోగాలు చేసి వారి భావనా రీతిని, అర్థగాంభీర్యాన్ని నిరూపించారు. మందార పుష్పాన్ని శిశువుగా భావించే ఈ కవి సునిశిత మనస్తత్వాన్ని విశదపరిస్తుంది కవితా ఖండిక.

' అప్పలగు వారి ప్రేమ భాగ్యమ్ము [illegible]
అనుదినమ్మును పెరిగె నాయనను మొక్క
ఆ పిజిత యంకుర [illegible] నోచికొనెను
మానవ [illegible]ంబమందు ప్రేమాను భూతి ? '

( మందార శిశువు )

మాయా మర్మాలు లేని మానవునికే దైవంగా భావించిన కళా ప్రపూర్ణ అబ్బూరి రామకృష్ణారావు 'కవిత' అనే ఖండికలో కలలో కథలలో కనిపించే ఎండమావులు సంపదలు జనువులను నిలబెట్ట లేవని, శ్రామికుల శోకాన్ని పోగొట్ట లేవని వర్ణించారు. అందరిని కవితలతో [illegible] మానవుడే ప్రమాణమని, మానవుడే దైవమని ఉద్బోధించారు.

---

1 అబ్బూరి రామకృష్ణారావు, ఊహాగానము ఇతరకావ్యాలు, ప్రథమ ముద్రణ 1973 పేజీ 128

" నీడలేని పులుగునన్నో
ఊదేరో కాంక్ష వార
పరిశోధించి భూమియుంచే
భ్రాంతులార, బంధులార

వినలేదా వినలేదా
పిల్లల శంఖారావము
హాయలేని మహిమ లేని
మానవుడే మన దైవము "

(కవిత)

---

అబ్బూరి రామకృష్ణారావు 'కవిత' నవకోశ సం. డా. యం. వి. సత్య నారాయణ, ఆంధ్ర విశ్వకళా పరిషత్తు, వాల్తేరు ప్రథమ ముద్రణ 1980 పేజి. 105

కర్షక జీవితానికి విశిష్ట స్థానం కల్పించిన కవి దువ్వూరి రామిరెడ్డి ( 1895 - 1947 ). కృషీవలుడు, 'నలజారమ్మ అగ్నిప్రవేశం, జలదాంగన, 'వనకుమారి' పేరి ప్రసిద్ధ కావ్యాలు " కృషీవలుల జీవితమును ప్రధానాంశముగ గ్రహించిన తెలుగు గ్రంథములలో నిదియే మొదటిది " అని కట్టమంచి రామలింగారెడ్డి 'కృషీవలుడు' కావ్యానికి ఉపోద్ఘాతం రాస్తూ అందు పేర్కొన్నారు. జానపదుల దైనందిన జీవితాన్ని, వారి మనోభావాన్ని బుద్ధులలో అన్వయించి 'కృషీవలుడు' కావ్యాన్ని చిరస్మరణీయ కావ్యంగా మలిచారు. గ్రామీణులు " నడవడి యందు మేలు తరమైన వారని " కవి తమ అభిప్రాయాన్ని వెల్లడి చేసారు. దేశాభ్యుదయానికి పల్లెలు ప్రధానములు అవశ్యకాలని, పల్లెలు బాగుపడితేనే దేశం సమగ్రతని సాధించగలదని విశ్వసించారు.

" నవ్య పాశ్చాత్య సభ్యత నాగరికత
పల్లెలందు నస్పష్ట రూపముల దాల్చి
కాల సమ్మానితములైన గ్రామ సద్గు
తులను విముఖత్వముం గొంత గలుగ జేసె "

అని వాపోయారు. స్త్రీ సాంసారిక జీవితంలో అనుభవించే బాధల మానసిక భావాన్ని వ్యక్తం చేసారు. కవికోకిలగా పేరు పొందిన దువ్వూరి రామిరెడ్డి వర్ణ వ్యవస్థని ఖండిస్తూ

" మాల మాదిగ వారల నుండ మతుల
గప్పి పెట్టిన మనకేమి గలుగు సుఖము ?
సర్వ జనులను బ్రోచుచు జగదీశు
డరయు చుండెడి సకలాంతరాత్మ యనుచు " [2]

---

1 దువ్వూరి రామిరెడ్డి, కృషీవలుడు, కవికోకిల గ్రంథమాల, నెల్లూరు ప్రథమ ము. 19.. ఏడవ ముద్రణ 1957 పే. 30

2 దువ్వూరి రామిరెడ్డి, నలజారమ్మ, కవికోకిల గ్రంథమాల, నెల్లూరు మొదటి ముద్రణ 1917, నాల్గవ ముద్రణ 196:

అని ' నలజారమ్మ ' కావ్యంలో వర్ణించారు. మతాల పేరుతో అజ్ఞానులు పరస్పరం కలహించుకోవడం చూసి విమర్శించారు. వివిధ మతస్థులు కలసి మెలసి పోసగినపుడే స్వాతంత్ర్యానికి అవకాశముంటుందని దాస్యం నుండి విముక్తి పొందవచ్చని భావించారు.

" భవిష్యద్దర్శనం " స్వాతంత్ర్య రథమనే కవితా ఖండికలు దువ్వూరి రామిరెడ్డి అభ్యుదయ భావాలను, వసుధైక కుటుంబ భావాన్ని మానవ సమానత్వాన్ని ప్రకటిస్తాయి. యజమాని, కూలీలనే భేద భావం తొలగిపోవాలనే అభ్యుదయ దృక్పథాన్ని ' భవిష్యద్దర్శనము ' అనే కవితా ఖండికలో విశదమవుతుంది.

" కూలీ నాలి యునర్చు కుడుము నిరుపేద
యజమాని సరిబంతి నారగించుడయ్యె
సకల మానవ జాతి సంతతులు కుల
వర్ణ భేదంబుల బాటింప బోక
యొక్క కడుపున బుట్టి యొక తనువాలు
దాపిన రీతి సౌందర్యంబు గలిగి
యన్యోన్య సాహాయ్య మర్థించువారు " [1]
(భవిష్యద్దర్శనము)

అని వసుధైక కుటుంబ స్థాపనని, లోక కళ్యాణాన్ని ఆశించారు.

---

1 దువ్వూరి రామిరెడ్డి, కవికోకిల గ్రంథావళి . ఖండ కావ్యములు, ప్రథమ ముద్రణ 1936, ద్వితీయ ముద్రణ 1956 పేజ . 117

" ఏక కుటుంబమ్మై యీ ప్రపంచంబు
స్వర్గంబు భూమి పై స్థాపింప బడియె
అభ్యుదయాంశువు లన్ని మూలలను
నవనవోజ్జ్వల జీవనంపు దీపముల
వెలిగింప చుండె, నీ విశ్వమంతయును
మానవ కళ్యాణ మందిరం బయ్యె "

అని ఉజ్జ్వలమైన భవిష్యత్తును దర్శించారు. రాజు, పేద అనే తారతమ్యం లేని సమ సమాజాన్ని సర్వమానవ సమానత్వాన్ని కోరించారు. విశ్వజనీన ప్రేమ రహస్యాన్ని 'కడపటి వీడుకోలు' అనే కావ్యంలో వర్ణించారు. కవి తమ భావాలను ఋషి కుమారుని మూలంగా వెల్లడించారు.

" విశ్వమెల్ల ఒకరిగ భావించు ప్రేమ
గలుగ, నేకాశ్రితంబైన కామమేల ? " 2

అని తనను విడబాయలేనన్న మునికన్యకు ఋషి కుమారుడు బోధించిన విశ్వమానవ ప్రేమత విశ్వమానవ ప్రేమను సాధించిన వ్యక్తిలో 'ఏకాశ్రిత ప్రేమకు తావులేదని కవి ఉద్దేశం. సం దృష్టితో సర్వజీవకోటిని ప్రేమతో వీక్షించగల మానవునికి 'ఏకాశ్రిత ప్రేమ అనే భావం స్ఫురించడం అసంభవమని విశదపరచారు.

---

1 దువ్వూరి రామిరెడ్డి, కవికోకిల గ్రంథావళి ఖండకావ్యములు, ప్రథమ ము. ద్వితీయ ముద్రణ, 1·56 పేజీ. 117

2 దువ్వూరి రామిరెడ్డి, కడపటి వీడుకోలు, కవికోకిల గ్రంథమాల, నెల్లూరు ప్రథమ ముద్రణ 1924, ఐదవ ముద్రణ 1965 పేజీ. 33

ముసలి మాలెని, బికారిని, గడికని కావ్య వస్తువులుగా స్వీకరించారు. వీరి పిశ్వజనీన దుఃఖాన్ని తెలియజేసే కవితా ఖండిక ‘ సమరతృష్ణ ’

“ దేహంబు నలుపైన దెలుపు పసుపైన
నాత్మ బంధులు గారె యఖిల జనంబు ?
కామంబు , క్రోధంబు, గర్వంబు, జాతి
దేశంబు, భాషయన్ దెరలు చింపంగ
సర్వ సామాన్యమై చను మానవత్వ
మొక్క తీరున గాక యున్నె పేర్మి ?

(సమర తృష్ణ)

జాతీయ దురభిమానాన్ని కంటే విశ్వజనీన దుఃఖం గొప్పది. ఈ భావాన్ని తెలియజేస్తూ, దురాశా వేశ వైవశ్యంలో అధికార దాసులయిన మనుజులు బలహీన జాతులను చంపుట సమంజసమేనా అని ప్రశ్నిస్తున్నారు. వారి ఐకమత్యం దేశ సౌభాగ్యానికి హేతువని భావించారు.

“ జనులకు సంఘీభావమే
ఘన శక్తిం గూర్చు ” [2]

(పిలార్య శతకం)

---

1 దువ్వూరి రామిరెడ్డి, నైవేద్యము, కవికోకిల గ్రంథావళి ఖండకావ్యములు ద్వితీయ ముద్రణ 1956 పేజి. 119

2 దువ్వూరి రామిరెడ్డి, ఖండకావ్యములు, ప్రథమ ముద్రణ 1935, తృతీయ ముద్రణ 1967, కవికోకిల గ్రంథమాల, నెల్లూరు పేజి. 59

హైందవ జాతీయోద్యమం ఆంధ్రోద్యమంగా మన తెలుగు దేశంలో వ్యాపించింది. రాష్ట్రాభిమానాన్ని గురించి కవిత లల్లిన వారిలో శ్రీ విశ్వనాథ సత్యనారాయణ స్థానం ప్రత్యేకమయినదని చెప్పవచ్చు. వీరు చేపట్టని ప్రక్రియ లేదు. వీరి నవలలు నాటకాలు, పద్య కావ్యాలు, ఖండకావ్యాలు, గేయ కావ్యాలు వీరి భావ వైశిష్ట్యాన్ని వెల్లడిస్తాయి.

విశ్వనాథ సత్యనారాయణ, రాష్ట్రాభిమానానికి 'ఆంధ్ర ప్రశస్తి' 'ఆంధ్ర పౌరుషము', ఝాన్సీరాణి' కావ్యాలు ప్రబల నిదర్శనాలు. ఒకనాడి ఆంధ్రజాతి సాధించిన ప్రశస్తిని గుర్తించిన విశ్వనాథ ఆంధ్రజాతి దుర్గతిని చూసి కుంగి పోయారు. వీరి 'ఆంధ్ర ప్రశస్తి', 'ఆంధ్ర పౌరుషము', 'ఝాన్సీరాణి, కావ్యాలు ప్రబల నిదర్శనాలు ఒకనాటి ఆంధ్రజాతి సాధించిన ప్రశస్తిని గుర్తించిన విశ్వనాథ ఆంధ్ర పౌరుషము' ఆంధ్ర జాతి దుర్గతిని చూసి కుంగిపోయారు. వీరి 'ఆంధ్ర ప్రశస్తి' 'ఆంధ్ర పౌరుషము' దేశభక్తి కవితకు దర్పణం పట్టింది. ఈ కావ్యాల్లో దేశాభిమానం, జాతీయాభిమానం స్పష్టంగా కనిపిస్తుంది. ఆంధ్రదేశం పొందిన వైభవానికి ఒక వయిపు గర్వించారు. ఆ దేశానికి పట్టిన దుర్గతికి మరో వయిపు చింతించారు. జాతీయమయిన విషయాంశాన్ని వర్ణించే ఈ కావ్యాలు ' నిజానికి శిల్పము కాని, సాహిత్యముకాని జాతీయమ్మె యుండవలయును. విజాతీయమ్మె యుండరాదు " [1]

---

1 మహతి, నేను నా సాహిత్య రచనలు, విశ్వనాథ సత్యనారాయణ

వేగి సిద్ధాంత ప్రతిపాదనకి నిదర్శనాలుగా నిలిచాయని చెప్పవచ్చు. ఆంధ్ర ప్రశస్తి లో ఆంధ్ర విష్ణువు, శాతవాహనుడు, గౌతమీ పుత్ర శాతకర్ణి, మాధవ వర్మ, వేగి క్షేత్రము, ముఖలింగము, నన్నయభట్టు, పొలరాజు వధ, కొండవీటి పొగమబ్బులు, చంద్రవంక యుద్ధము, యమదంష్ట్రిక అనే ఖండికలున్నాయి.

'' రాజ రాజాంధ్ర విష్ణుని రాజధాని
కలుషముల కెల్ల పిడుగు శ్రీకాకుళంబు
కన్నులకు గట్టి నట్లుగ గానబడెడు
వేదకాలము నాటి మహత్తుపట్టు ''

( ఆంధ్ర విష్ణువు )

అని ఆనాటి వైభవాన్ని చాటిచెప్పారు. ప్రాచ్యాంధ్ర వైభవాన్ని వర్ణించారు. శిథిల ప్రాయమయి పోయిన వేగి క్షేత్రాన్ని, ముఖలింగ మహాక్షేత్రాన్ని - ఊహించి కుంగిపోయారు.

'' ఏ పరజన్మలో గలసి యే మొక తల్లియు బిడ్డ యైతి మో
నాయమి నీ నగాస్థలికి నాటిన ప్రేమ మదెంతయో కదా '' [2]

- ముఖ లింగము

ఆంధ్రాభిమానం తనను ముందుకు సాగనీయక ప్రేమవేసిందని తమ అనుభూతిని తెలియ జేసారు. ఆంధ్రజాతి సాధించిన ప్రశస్తిని గుర్తించిన విశ్వనాథ సత్యనారాయణ 'ఆంధ్ర పౌరుషము' లో

---

1 విశ్వనాథ సత్యనారాయణ, ఆంధ్రప్రశస్తి, వి.ఎస్.ఎస్. అండ్ కో వేజయవాడ, 1970, పే. 9

2 విశ్వనాథ సత్యనారాయణ, ఆంధ్రప్రశస్తి, వి.ఎస్.ఎస్. అండ్ కో విజయవాడ పే. 29

'' ఒకనాడు గల యాంధ్ర యువకులు చూపు
కనుమ దుర్గముల నేలిన దినంబు
ఒకనాడు కలదు శిల్పకళా సరస్వతి
అమరావతిని నృత్యమాడు దినము ''

- ఆంధ్ర పౌరుషము

అని ప్రశంసించారు. 'ఝాన్సీరాణి' కావ్యంలో ఝాన్సీరాణి పరాక్రమాన్ని ధర్మాన్ని వేగాన్ని వర్ణించారు. ధర్మ ప్రేరితయయి సాహసంతో పోరిన ఝాన్సీరాణి పరాక్రమాన్ని వివరించారు.

'' మృతి భయము లేదు ధర్మాని కళేబరమునకు '' [2]

విశ్వనాథ సత్యనారాయణ 'విశ్వనాథ పంచశతి' లో సాంఘిక సమస్యల్ని తూర్పారబట్టారు. ఆనాటి పాఠకుల అవగాహనాశక్తిలోపాన్ని విమర్శిస్తూ

'' తొలినాటిల పద్యార్థము
తెలియనిచో పాఠకునిది తెలియమి, యూనా
ఘుల వ్రాసిన కవి దోషము
కవి ముదిరిన కొలది విశ్వాసులను నడమన్ '' [3]

- విశ్వనాథ పంచశతి

---

1 విశ్వనాథ సత్యనారాయణ, ఆంధ్ర పౌరుషము, కొండపల్లి వీర వెంకయ్య అండ్ సన్సు, రాజమండ్రి, రెండవ ముద్రణ 1952 పేజి. 2

2 విశ్వనాథ సత్యనారాయణ, ఝాన్సీరాణి, వి.ఎస్.ఎస్.అండ్ కో 1970, పే

3 విశ్వనాథ సత్యనారాయణ, విశ్వనాథ పంచశతి, వి.ఎస్.ఎస్. అండ్ కో విజయవాడ, 1970 పే. 44

అని  అధిక్షేపించారు. నేటి సమాజంలో పత్రికలను, అందులోని విషయాలను విమర్శించారు. పత్రికలు, పత్రికల అధిపతులు ఏ విధంగా దిగజారి పోయాయోనని వర్ణించారు. స్వాతంత్ర్యానంతరం మన భారత దేశంలో ప్రజలకు అనుకూలమయిన విద్యావిధానాన్ని ప్రవేశ పెట్టక నాటి ఇంగ్లీషు చదువునే అనుసరిస్తుందని విమర్శించారు. ఆప్పటి విద్యావిధానం భారతీయులకు అనుకూలమయినది కాదని, భారతీయులకు ఆమోదకరమయిన విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టాలని భావించారు.

'' వెన స్వరాజ్యము వచ్చిన పిదప కూడ
సాగి యింగ్లీషు చదువునే చదువునట్టు,
అంగనామణి వెండిలి యాడికూడ
పాత చుట్టరికమునే రాపాడు మండె ''

– విశ్వనాథ పంచశతి

స్వరాజ్యం వచ్చినా పాత విధానాన్ని విడిచి పెట్టలేదని చమత్కారపూర్వకంగా విమర్శించారు.

విశ్వనాథవారి ' కిన్నెర సాని పాటలు ' గేయ కావ్యాలలో మణిపూసవంటిది. ఇందు కథాకల్పన మనుష్య జీవనపరంగా మలచబడింది. కిన్నెర ' ఉద్విగ్న హృదయయైన తెలుగు ఆడపడుచు ' కిన్నెర తెలుగు స్త్రీ. కిన్నెరలో కనిపించే ఉద్విగ్న హృదయం, పవిత్ర మైన కిన్నెరలోనూ కనిపిస్తుంది. మనుష్య పరంగా చిత్రించిన విశ్వనాథ సత్యనారాయణ ' శ్రీ కుమారాభ్యుదయము ' అనే కావ్యంలో గ్రామీణ జీవిత విధానాన్ని గురించి వర్ణించారు. ఈ కావ్యంలో వీరు భారత ధర్మాన్ని, సాధు మార్గాన్ని ప్రోత్సహించారు. ప్రజల ప్రగతి

---

విశ్వనాథ సత్యనారాయణ, విశ్వనాథ పంచశతి, వి.ఎస్.ఎస్. అండ్ కో విజయవాడ పేజి. 48

' సాధు మార్గమున నేగుటొకటె ధర్మంపు టెక్కు ' [1] అని సాధు మార్గాన్ని ప్రోత్సహించారు. సంఘంలో భవిష్యత్తు మానవుడే కాక వర్తమాన మానవుడు కూడా సుఖపడాలని, శ్రేయస్సు కలగాలని ఆశించారు. భవిష్యత్తుని స్వర్గంగా మలచడానికి వర్తమానాన్ని అశాంతి పాలు చేయరాదని విమర్శించారు.

" సుమనస్స్మిత సంఘంబు చొచ్చి చెఱిపి
యె భవిష్యత్తునందో స్వర్గ సృష్టి చేయు
వారలై వర్తమానంబు ప్రళయ కాల
ఝుం ఝగా మారుచున్నా రసాధు జనులు " [2]

భారత ధర్మాన్ని ప్రశంసిస్తూ స్వధర్మాచరణం సంఘానికి క్షేమాన్ని, శ్రేయస్సుని కలిగిస్తుందని భావించారు.

" ఒక సమిష్టి కుటుంబమ్మై యున్నయూరు
వ్యష్టి బ్రదుకులుగా నయి వారు దొరలు
వేరు పాలేరులైరి కల్పించినట్టి
భేదములు పెరిగి పొలాన బీట్లు గాగ " [3]

---

1 విశ్వనాథ సత్యనారాయణ, శ్రీ కుమారాభ్యుదయము పే. 43

2 విశ్వనాథ సత్యనారాయణ, శ్రీ కుమారాభ్యుదయము పే. 33

3 విశ్వనాథ సత్యనారాయణ, శ్రీ కుమారాభ్యుదయము పే. 29

సమష్టి కుటుంబంలా ఉన్న ఊరులోని ప్రజలంతా సంకుచిత స్వభావం ఏర్పడి వ్యష్టి జీవితం కోసం పాకులాడారు. శ్రమ దోపిడీ వచ్చి గ్రామ జీవితంలో అమానుషత్వం పెరిగి పోయిందని ఈ కారణంగా పేదరికం వచ్చిందని భావించారు.

> " నంద మంది పేదవారి నెత్తురు గడ్డ
> కట్టి నీవు మేడ కట్టినావు
> వారి యుసురు తీవ్ర వాయువు నీవగా
> కూలి - మేడ నేల గూలిపోవు "

పేదల శ్రమ దోపిడీతో ధనవంతులు ధనాన్ని ఆర్జించారని పేదల ఉసురు తగిలి ఐశ్వర్యం నేలమట్టమయినదని వర్ణించారు. అసుర నాగరికతను విమర్శించారు. భూమి ఉన్నవాళ్ళ భూమి లేనివాళ్ళకు భూములను పంచిపెట్టాలని, దున్నేవాడిదే భూమి అని పేర్కొన్నారు.

దయాగుణం సర్వగుణాలకు శ్రేయమయినదని దానవులను దేవతలుగా మార్చగలిగే శక్తి దయాగుణానికున్నదని తెలియజేసారు. మానవతని సాధించడానికి దయాగుణం అవసరమని పేర్కొన్నారు.

> ' దయ ప్రేమ యొక్క రూపము
> దయ పుటంగబాల దవ్వు తో వృగవలయున్
> . దయ పుట్టినేని రాక్షస
> దయెమ్మైన వేల్పులగుట నమకూడు గదా " 2

---

1 విశ్వనాథ సత్యనారాయణ, శ్రీ కుమారాభ్యుదయము, పే. 31

2 విశ్వనాథ సత్యనారాయణ, శ్రీ కుమారాభ్యుదయము పే. 10

విశ్వనాథ వారికి పేరు తెచ్చిన కావ్యం 'శ్రీ మద్రామాయణ కల్పవృక్షము'[1] విభిన్న మానవ ప్రవృత్తులను ప్రతిబింబింపజేసింది కావ్యం. విశ్వనాథ సత్యనారాయణ వాల్మీకి రామాయణంలోని కథా సంవిధానాన్ని అనుసరించినా రసపాత్ర పోషణాదులలో కొంత స్వతంత్రించి పోషించారు. ఇంద్రశాప వృత్తాంతం, సీతాపహరణ వృత్తాంతం వీరి స్వేచ్ఛా ప్రవృత్తికి నిదర్శనాలు. రామాయణ కల్పవృక్షంలో విశ్వనాథ వారు కైకేయిని మలచిన తీరు నిరుపమానం. కైకేయికి రాముని పయి అపూర్వమయిన ప్రేమను వెల్లడిస్తుంది. దశరథుడు కైకేయితో సంతాన ప్రాప్తిని గురించి ముచ్చటించగా ఆమె '[illegible]నే యగు నాం కోసల భూనాయక సుతకు మొదట బుట్టగవలయు' అని పలికింది. [illegible] కైకేయి సమర కౌశలం విశదపరుస్తుంది. రామునికి చాపవిద్య నేర్పింది 'వజ్రపుంఖశరమైన వాలుటమ్ము' ను భిక్షగా పెట్టింది.

> 'మొగమున నింతయ్యె మెరసిపోయెను రాముడ కైక కన్నులం
> దిగము మరింత యింతయయి యేడ్చులు వాడె దదంతరంతర
> స్థగిత రథూద్వహ ప్రపిల సచ్చితుమూర్తి మరింత యింతయ్యె
> జగములు పట్టరాని యొక సాహస దీర్ఘతనుత్వ మొప్పగన్''

ఈ రాముడు భవిష్యత్తులో దైత్యసంహారగాథా పాండిత్య సముద్ర మూర్తి కాగలడని కైక విశ్వాసము. ఆ విశ్వాసములోనే అడవికి పంపించినది. ఆ రామునకు కూడా నావలసిన దదియే[2] అడవికి పోవాలన్న రాముని వాంఛను సఫలీకృతం చేసేందుకు అవసింద పాలయ్యింది.

---

1 విశ్వనాథ సత్యనారాయణ, శ్రీ మద్రామాయణ కల్పవృక్షము

2 విశ్వనాథ సత్యనారాయణ కవితా వైభవము, యువభారతి, 1976 పే. 22

విశ్వనాథ సత్యనారాయణ కులపాలికా ప్రణయ సిద్ధాంతంలో మానవతా దృక్పథం ప్రదర్శితమవుతుంది. 'దాంపత్యమే ''ముక్తి'' కి దారి తీస్తుందనే విశ్వాసంతో ఈ సిద్ధాంతాన్ని' గిరి కుమారుని ప్రేమ గీతాలలో ప్రతిపాదించి, ఆ భావాలనే కిన్నెరసాని పాటలలో కూడా ప్రతిఫలింప జేసారు. కులపాలికా ప్రణయ తత్వాన్ని వాగైన కిన్నెరకు ఆపాదించడం ఇందులోని విశేషం. విశ్వనాథ కిన్నెరసాని పాటలలోనూ గిరికుమారుని ప్రేమగీతాలలోనూ కులపాలక ప్రణయాన్ని ప్రబోధించారు.

వేదుల సత్యనారాయణ భావకవులలో ఉత్తమ కవిగా పేరు పొందాడు. వేదుల సత్యనారాయణ శాస్త్రి 'దీపావళి' అనే కవితా సంపుటిలో సుమజన్మల ప్రయోజకత్వాన్ని గురించి ఎంచినారు. శ్రమజీవుల కష్టంతో పుష్పించి ధనవంతుల పెద్దరికం కోసం పనికి వచ్చే కుసుమాలు నిమిష మాత్రానికయి రాతి బొమ్మల పయి నిలిచే కుసుమాల కయి విచారించా

పేదల రక్తమాంసముల బెంపు వహించి దయా సుధారసా
స్వాద దరిద్రులైన ధనవంతుల పెద్దరికమ్ముకై మతో
న్మాదము పెంచు దేవునికి మారుగ నిల్పిన రాతి బొమ్మలం
మారగ నేను పాడు బ్రదుకొక్క నివేశము చేప నా యెదన్ ''

- కాంక్ష [1]

కులపాలికా ప్రణయ సిద్ధాంతాన్ని ప్రబోధించిన తెలుగు కావ్యాలలో నండూరి సుబ్బారావు (1895 - 1957) యెంకి పాటలు నాయని సుబ్బారావు (1899 - 1978) సౌభద్రుని ప్రణయ యాత్ర ముఖ్యమైనవి.

---

1 వేదుల సత్యనారాయణ శాస్త్రి, దీపావళి, శేషాచలం అండ్ కో. ప్రథమ ముద్రణ 197
పే. 8

యెంకి నాయుడు బావల దివ్య ప్రణయాన్ని, ఐక్యతని, ఆదర్శ దాంపత్య జీవితాన్ని తెలియజేస్తుంది నండూరి సుబ్బారావుగారి 'యెంకి పాటలు', పరిపూర్ణతని సాధించిన ప్రణయ జీవితంలో కేవల సుఖం మాత్రమే కాదు కష్టాలు కూడా ఉంటాయని, కష్ట సుఖాల తాకిడికి నిలబడే సంసారిక జీవితం ఆదర్శప్రాయమయినదని సూచించారు.

ఎంకెవ్వరని లోక
మెప్పుడన్న కదిపితే
వెలుగు నీడల వెపు
వేలు సూపింతు ''[1]

- ఎంకి పాటలు

నాయని సుబ్బారావు 'సౌభద్రుని ప్రణయ యాత్ర' లో ప్రణయ జీవితంలో ఎన్ని కష్టాలొచ్చిన వాటిని ఎదుర్కొని ప్రణయ జీవితాన్ని సాగించాలని బోధించారు.

వహ్నిగ్రాగక కమ్మని వాసనలకు
పుట్టినిల్లగు నేయు కాబోదు లెన్న
ఆపదల పేరు విన్న భయమ్ము నెందు
పసితల పలివ్ర తాత్వమ్ము వాసిగనునే '' 2

- సౌభద్రుని ప్రణయ యాత్ర

---

1 నండూరి సుబ్బారావు, ఎంకి పాటలు, ఉదయ భాస్కర పబ్లిషర్స్
విజయవాడ, పే. 49

2 నాయని సుబ్బారావు, సౌభద్రుని ప్రణయ యాత్ర పే. 11

అని కులపాలకా ప్రణయతత్వాన్ని తెలియజేసారు. ప్రణయం మూలంగా మానవ ఔన్నత్యాన్ని, తద్వారా మానవతాభావాన్ని పెంపొందింప జేయవచ్చునని కులపాలికా ప్రణయ సిద్ధాంత ప్రయోజనాన్ని సూచించారు.

భూతదయని, అహింసని, ప్రబోధించిన బుద్ధ దేవుడు జన్మించిన ఈ భూమిపయినే పుట్టిన మానవులు కులజాతి మతవిభేదాలు మానవులు. మానవులు స్వార్థపరులయి కీర్తి కోసం సమస్త సంపదలకోసం సిచ్చెనలు వేస్తుంటారు. విశ్వ సంపద కోసం వారసులయిన సిసుపులను సమతా దృష్టితో చూడనిలేని మానవులు మానవులేనా ? అది వసుధైక కుటుంబమేనా ? అని ప్రశ్నిస్తున్నారు.

'' ఏ యుగమందు లేని వసుధైక కుటుంబము మాది
పిచ్చెనల్ ''
వేయుమనుందు మెల్లప్పుడు విశ్వవిభుత్వ సమస్త సంపదల్
మేయగలంగి, సిచ్చెనల మెట్లయి మా మృదుపాదఘట్టన
స్రయుగాన్ని, తరించిన నిక్షప్తులు వారెవరో యెఱుంగమున్ '' '

- బుద్ధ సంబుద్ధి

---

నాయని సుబ్బారావు, భాగ్యనగం కోకిల,

నాయని సుబ్బారావు కవిత్వానికి హృదయం గీటురాయి. వీరి సౌభద్రుని ప్రణయ యాత్ర, ఫలశ్రుతి, మాతృగీతాలు భాగ్యనగర కోకిల దీనికి నిదర్శనం.

మెట్ట వేదాంతంలో, స్వార్థ బుద్ధితో, దుశ్చింతనలో వర్తకులు, పండితులు పెంపెసగిస్తున్న సమయంలో 'సత్యమత వర్ష శుభాగమ శీతలుండ వయి మానవతను అంకురింప జేసిన చిన్మయమూర్తిని స్మరించారు.

'' చెప్పెడు మాటకున్ మఱియు చేసెడు చేతకు లేక పొంతన .
మ్మెప్పు రసమ్ము మత్త పహసించెడు మాటల మత్తు బుద్ధికిన్ ''

- బుద్ధపంచకము

మాటకు, ఆచరణకు పొంతన లేదు. చెప్పే మాటకు చేసే చేతకు సమన్వయం లేనపుడు ఆ వ్యక్తి మాటలు మత్తావహించిన మూఢుని మాటలలో సమానం. అటువంటి మూఢులకు అన్యబలాన్నిచ్చి, సత్యమే జయమని చాటి చెప్పి లోకానికి మార్గ దర్శకుడయ్యాడు. చిన్మయుమ

లోకంలో ఒక సమస్య పుట్టి ఉత్పన్నమయ్యేలోపున మరో సమస్య తలెత్తుతుంది. లోకమంతా సమస్యలుగా పరిణమిస్తుంది. సుబ్బారావుగారికి మానవులందరూ నష్టజన్మ పతాకలుగా కనిపించారు.

'' జనతానాథులు మేక వన్నె పులులై శాంతి ప్రియంభావుక
త్వ నిరాఘా ద్భుత భంగి సత్సభలలో భాషింతురే గాని '' [2]

- సమస్యాపురాణము

నాయకులు సభలలో సంభాషించడమే గాని దానివల్ల ఏ సమస్యా తీరిపోదని వ్యంగ్యంగా చిత్రించారు.

---

1 నాయని సుబ్బారావు, భాగ్యనగర కోకిల, త్రిలింగ ప్రింటర్స్ ప్రథమ ముద్రణ 1966 పే. 53

2 నాయని సుబ్బారావు, భాగ్యనగర కోకిల, త్రిలింగ ప్రింటర్స్ ప్రథమ ముద్రణ పే. 40

గురజాడ అప్పారావు గారి మార్గాన్ని అందుకున్న ప్రముఖుడు బసవరాజు అప్పారావు ( 1894 - 1933 ) తమ అనుభూతులను గేయ ప్రక్రియగా మార్చిన ఘనత బసవరాజు అప్పారావు ది. వీరి రచనలో ఆవేశం, జాతీయాభిమానం, సంప్రదాయాభిమానం వెల్లడవుతాయి. ' నన్నెవ్వరాప లేరే వేళ ' నాధుడి కోపలేరేవేళ ', ' కొల్లాయి గట్టితే నేమి మాగాంధి ' అనే గీతాలు వీరి భావనాపటిమను చాటి చెబుతాయి.

'' ప్రేమ కన్నను యెక్కు
వేముందిరా యెల్ల
కామ్య పదవుల కన్న
ప్రేమే యెక్కువరా ''

అని బసవరాజు ప్రేమ తత్వాన్ని వర్ణించారు. సుఖానికయినా, ముక్తికయినా ప్రేమే మూలమని ఉద్ఘోషించారు.

తెలుగు దేశంలో ఆధునిక దృక్పథాన్ని కోరే సాహితీ సమితిని స్థాపించారు. శ్రీ తల్లావఝ్ఝుల శివశంకర శాస్త్రి ( 1897 - ) ఆ సంస్థకు సభాపతి శివశంకర శాస్త్రి. వీరి పద్యగేయ మిశ్రాలయిన కృతులు హృదయేశ్వరి కావ్యం. పదుంపూల కావ్యం, సాధకుడు, వ్రతభంగము, రత్నాకరము, ఆవేదన ఖండ కావ్య సంపుటి.

' నాకు కవిత్వం ప్రాణం, సంగీతం ప్రాణాధికం, మనిషి ఈ రెంటికన్నా

---

1 బసవరాజు అప్పారావు, బసవరాజు అప్పారావు గీతాలు, ఉదయభాస్కర్ పబ్లిషర్స్, విజయవాడ పే. 1

అధికం'[1] అనే మాటలు కృష్ణశాస్త్రి (1897) మానవతా దృక్పథాన్ని విశదపరుస్తుంది. స్వాతంత్ర్యప్రవృత్తి, ప్రకృతి ప్రీతి, ప్రేమారాధన కృష్ణశాస్త్రిని ఆకర్షించాయి. ఆత్మ వేదన వీరి కవిత్వంలో సాక్షాత్కరిస్తుంది.

'' క్షుద్ర తిత్తిరి కుటిల వృశ్చిక క్రూర మక
రుద్ర మారణ యంత్ర రుగ్మతలు తాల్చిన
మనిషిలోనే పెద్ద మడతుంది
మనిషిలే వెడబుద్ధి పుడుతుంది'' [2]

అని మానవునిలోని వెడబుద్ధిని, క్రూరబుద్ధిని విమర్శించారు.

'' బీడులో ప్రేమనే పాలు పోయడు కాని
మోడు మందారాలు పెడతుంది
అటు చాపి ఇటు చాపి అభయ హస్తాలల్లి
జగమంత పందిరిని కడతుంది'' [3]

- అయ్యోమనిషీ

అని జగతి గతిని విమర్శించారు. మానవ స్వభావాన్ని వేలెత్తి చూపారు. మోడుకున్న విశ్వప్రేమని మానవునికి లేదని చింతించారు. మోడుకు పాలు పోయకున్నా మందారాలు పూస్తుంది. స్నేహ భావంతో పందిరల్లుతుంది కాని

---

1 దేవులపల్లి కృష్ణ శాస్త్రి, పల్లకీ కృష్ణశాస్త్రి పద్యాలు, కృష్ణశాస్త్రి సన్మాన సంఘ ప్రచురణ, 1975 పే. 13

2 దేవులపల్లి కృష్ణశాస్త్రి పల్లకీ, కృష్ణశాస్త్రి సన్మాన సంఘం ప్రచురణ, 197 పే. 13

3 దేవులపల్లి కృష్ణశాస్త్రి పల్లకీ, కృష్ణశాస్త్రి సన్మాన సంఘం ప్రచురణ పే. 8

మనిషి కుటిల చిత్తుడయి తేలులా, తోడేలులా, శత్రువులా ప్రవర్తిస్తున్నాడని మానవ స్వభావాన్ని విమర్శించారు. ఈ లోకం తీరును ' సంక్రాంతి ' అనే ఖండికలో వర్ణిస్తూ,

" సహోదరాస్థి ఫలలమ్ముల్ విందురే యెందు ? త
త్మేలా లాసవ పాన లాలస మదాంధ భూతుల్కె మానవుల్ " 1

- సంక్రాంతి

లోకం విలయా ఖిల స్థితిన్ మాయునేమో అని బాధ పడ్డారు. ఈ రణ వ్రణ అణ్వస్త్ర ఘనగర పరంపరలని ' గగన వాజి స్వని వేవీ నివహ వాహ దారా, వళులన్ ' విని మనః విదళనము వికలమౌతుందని పేర్కొన్నారు. ' నాలోని స్నేహాక్షర మొక్కింత ఒక్కింత ఒలక లోని " అనుగు సోదరా మరలిరానా " అని సెలవడిగి సాగిపోయే చిరపథికుడు కావాలనే కోరికని వెల్లడించారు.

" కర్కశ హృదయ జాంగలముల శీతల
స్నేహ దుగ్ధమ్ము వర్షింపగలదు,
విరచింప గలను విద్వేషి వైతరణికి
అడ్డుగా గాఢ సౌహార్ద్ర సేతు, " 2

- స్నేహాక్షరము

స్నేహం సాధించే సౌహార్ద్రాన్ని వర్ణిస్తూ, జగమంతా స్నేహంతో నిండినట్లయితే మానవుడే గర్వ నూతిక్ష కోటీర ధారి నేడు ' మరి ఈ భువిలో బానిస లేనేలేదని భావిస్తూ,

---

1 దేవులపల్లి కృష్ణశాస్త్రి, పల్లకీ, కృష్ణశాస్త్రి సన్మాన సంఘం ప్రచురణ 1975
2 దేవులపల్లి కృష్ణశాస్త్రి, పల్లకీ, కృష్ణశాస్త్రి సన్మాన సంఘం ప్రచురణ 1975

' ఈ నాడే భువి వాసిసేదు మరి లేనేలేడు ' ఒక్కొక్క ఫో
లానన్ పావక నేత్ర మున్నది పగల్ కాల్చంగ - ఒక్కొక్క డెం
వానన్ క్షీర సముద్ర మున్న దవధుల్ వాటంగ - ఈ మానవుండే
నిర్మాత విధాత నేత హరి తానే భోక్త లోకమ్మునన్ ''[1]

- స్నేహాక్షరము

స్నేహమును జగత్తుకి శుభం, శాంతి కలుగునని విశ్వసించారు. కులం, మతం, స్వా లోభం ఈ నేలను బీదిపాలు చేస్తుందని భావించారు. ద్వేషమున్న చోట దేవుడుండని, మతాలు గతులు తప్ప మతంలేదని, ఒక్క కంట ప్రేమ, ఒక కంట సత్యం వెలిగితే జగతిలో శాంతి నిలుస్తుందని ప్రేమ, సత్యాలు వెలుగు బాటలు కాగా ఎల్ల ఎల్లలు కరిగిపోగా ఎల్ల జనులు చల్లని కుటుంబమయి విశ్వమానవతా వికసిస్తుందని ఆశించారు. గాంధీ, రవీంద్రులు ఆవహించినట్లయితే, వారి అండదండలు తోడయితే

'' ఒక కడుపు పొలిమేర నెకలు రగలగ నేను -
ఒక్క నను కొలికి నొక చుక్క నిలుపగ నేను '' 2

- ఆగస్టు 15

అని ' ఎగుడు దిగుడు లేని నొగస్న నేడుగా, మూడు పదికోట్ల మననాడు నిర్మింతు ' అని సర్వ మానవ సమానతకి గాంధీ రవీంద్రులు పునాది రాళ్ళుగా భావించి వారి ఆదర్శాలంట సమతని సాధిస్తానని చాటి చెప్పారు.

---

1 దేవులపల్లి కృష్ణశాస్త్రి పల్లకీ, కృష్ణశాస్త్రి సన్మాన సంఘం
ప్రచురణ, 1975 పేజీ. 20

2 దేవులపల్లి కృష్ణశాస్త్రి పల్లకీ, కృష్ణశాస్త్రి సన్మాన సంఘం
ప్రచురణ, 1975 పేజీ. 58

శ్రామికుని పట్ల కరుణని ప్రదర్శిస్తూ, శ్రామికుని దీన స్థితికి ఈ సమాజమే కారణమని ఉద్ఘోషించారు. 'వంగిన వాని భుజంలో కాలపురుషుడు రచించిన దుఃఖాంత నాటకం కనబడుతుంది' అని వ్యక్తం చేసారు. ద్వేషాలను రోషాలను తెచ్చేది మతమయితే కలహాలు కక్షలూ కలిగించేది గతమయితే మతం గతం వద్దని మతమన్నది లోకానికి హితమయితే హిందువులు ముస్లింలందరూ మానవులని సోదరులని పలికారు.

'' మతమన్నది నా కంటికి మసకైతే
మతమన్నది నా మనసుకు మబ్బైతే
మతం వద్దు, గతం వద్దు, మాయా మర్మం వద్దు' 1

కుల వ్యవస్థని ఖండించి గుణమే ప్రధానమని తెలియజేసారు. గుణవంతులయిన వారు మాలలయినా శ్రీ లలితేశ్వర గళాన నవమాలాకుసుమాల వంటి' శ్రీ విశాల మానవతా సమతా వారని వివరించారు.

'' సాధనమే మా మనోరథం
భావిలోక కల్యాణ సుస్థిర
స్థాపన యే మా దృఢ శపథం'' 2

- ఆంధ్రగేహాళి

ఈ గేయం కృష్ణశాస్త్రిగారికి మానవతపట్ల ఉన్న దృఢ విశ్వాసాన్ని తెలియజేస్తుంది. నయ మార్గాన సదా నడచి ఖ్యాతినందని హెచ్చరించారు.

---

1 దేవులపల్లి కృష్ణశాస్త్రి, మంగళ కాహళి, రాజహంస ప్రచురణలు
మద్రాసు, ప్రథమ ముద్రణ 1982 పే. 27

2 దేవులపల్లి కృష్ణశాస్త్రి, మంగళకాహళి, రాజహంస ప్రచురణ
మద్రాసు, ప్రథమ ముద్రణ, 1982 పే 56

అస్పృశ్యతని, కులవ్యవస్థని ఖండించారు. 'మాలల మేమో . పనికి మాలిన వారమో ఏమో ' శ్రీ లలితేశ్వర గళ నవమాలా కుసుమాల మేమో '' [1] 'రానున్న సింహాసనంలో సాధారణ మానవుడే మకుటధారి ' అని భావించిన కృష్ణశాస్త్రి మానవుడిని ఉత్తమునిగా, ప్రేమ సామ్రాజ్యానికి ఏకైక చక్రవర్తిగా, అమృతమూర్తిగా దర్శించారు.

ఓ మానవోత్తమా, ఓ వీర మూర్ధన్య
ఓ యమృత భానమా
నోన్నత ప్రేమ సామ్రాజ్యైక చక్రవర్తీ,
స్నేహశీలి
నీ హృదంతికములో నిరుపమానాభాత
రత్నాకరా మూల్య రాగ సంపద మెరయు '' [2]

– కృష్ణ పక్షము

అసూయలు, రొదలు, సొదలు – వీటిని తట్టుకునే శక్తి మానవుని కున్నదని, ఈ పాపి బ్రతుకు మానవుని కేపాటిదని ప్రశ్నించారు. మానవుని ఔన్నత్యాని వర్ణించారు.

కృష్ణశాస్త్రి గారు కావ్య నిర్మాణాన్ని గురించి వివరించారు. నిందించడానికి, కీర్తించ డానికి కాదు, మానవుని మానవునిగా చేయడానికే కావ్య నిర్మాణం. ఈ అనుకంప ఎంత లోపల ఉంటే అంత మానవత్వం మానవుల్లో ఉన్నదన్న మాట. దానిని పాత ప్రభవింపజేసే,

1 దేవులపల్లి కృష్ణశాస్త్రి అమృతవీణ గేయ సంహిత, రాజహంస ప్రచురణలు మద్రాసు ప్రథమ ముద్రణ 1982 పే. 105

2 దేవులపల్లి కృష్ణశాస్త్రి ' కృష్ణపక్షము, రాజహంస ప్రచురణలు మద్రాసు 1983 పే. 87

అంత గొప్పదన్నమాట ఆకాశం, అంత దివ్యత్వానికి తీసుకొని వెడుతుందన్న మాట [1]

కావ్య నిర్మాణంలో ప్రేమ తత్వాన్ని వివరించారు. కరుణ కావ్య నిర్మాణానికి విశ్వప్రేమ కారణమవుతుందని తెలియజేసారు. ఈ విశ్వప్రేమను, కరుణను ఇతరుల హృదయాలలో కలిగించడమే కావ్యానికి ముఖ్యోద్దేశమని కూడా తత్వవేత్తలంటారు. [2]

'' ఏకో రసః కరుణ ఏవ, నిమిత్త భేదా
దిభిన్న ః పృథక్ పృథ గివాశ్రయతే వివర్తాన్ ''

వేదుల సత్యనారాయణ శాస్త్రి ( 1900 - 1975 ) సంప్రదాయబలంతో భావకవితాభి అభివ్యక్తికి ఎన్నుకున్న మార్గం నూతనమే. కేవలం భావానికే కాక శబ్దానికి కూడా ప్రాముఖ్యమిచ్చి సంప్రదాయ పదజాలం [illegible] చేపట్టారు. 'దీపావళి' 'ముక్తఝ [illegible] సంతరించుకున్నాయి. 'దీపావళి' ఖండ కావ్య సంపుటి [illegible] 'కవిత్వపు లోతులు తెలిసినవాడు, భావాన్ని [illegible] భావను తొంగిన [illegible] జీవితం దుర్భరంగా [illegible] పాడుకుని ఓదార్పు చెందాడు '' [3]

---

1 [illegible] కృష్ణశాస్త్రి, వ్యాసావళి - 2 , రాజహంస ప్రచురణలు
మద్రాసు, 1982 పే. 17

2 దేవులపల్లి కృష్ణశాస్త్రి వ్యాసావళి - 2 , రాజహంస ప్రచురణలు
మద్రాసు, 1982 పే. 17

3 ముద్దుకృష్ణ, వైతాళికులు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ
మొదటి ముద్రణ, 1935 తొమ్మిదవ ముద్రణ 1978 పే. 296

బుద్ధుని కాలంలో విశ్వవ్యాప్తమయిన అహింసా సిద్ధాంతం విశ్వమానవతా దుఃఖానికి సంబంధించినది. అశ్వఘోషుని బుద్ధ చరితము, సౌందరనందము తదనంతర కవులని ఉద్దీపితులనిగావించినవి. మన ఆంధ్ర సాహిత్యంలో తిరుపతి వేంకటకవుల 'బుద్ధచరిత్రము' పింగళి లక్ష్మీకాంతం, కాటూరి వేంకటేశ్వరరావుల 'సౌందరనందము' ప్రసిద్ధ రచనలు "విశ్వసందేశమును సాహిత్యమున వెలయించు పట్టున కవిత్వ మీశ్వరాంశము. ఇట్టి వైశిష్ట్యమును ఆంధ్ర కావ్య ప్రపంచమున తొలకరింపినది సౌందరనందము" [1] అశ్వఘోషుని సౌందరనందములోని సుందరీ నందుల కథని ప్రధానాంశంగా స్వీకరించి వినూత్న రూపురేఖలతో భావరామణీయకంగా విరచితమయిన కావ్యమిది. ఇది ప్రణయ శృంగార ప్రధానమయిన కావ్యంలా స్థూల దృష్టికి గోచరించినప్పటికిని ఇది శృంగార కావ్యం కాదు. విశ్వమానవ ప్రేమ, జీవకారు సౌందరనందములోని సందేశాలు. సుందరీనందుల పరస్పర ప్రేమ విశ్వమానవ ప్రేమగా విశ్వమానవ సౌభ్రాత్రంగా పరిణమించింది.

ప్రజలనుద్దేశించి బుద్ధుడు బోధించిన బోధనల సారాంశమే ఈ కవితా ఖండిక

"చరింపరే ? పాప సంఘాత తిమిర ప
లాయన మంత్ర మస్తేయ పథము
పాలింపరే యపవర్గ దుర్గ కవాట
పాట నమ్మిది సత్య వాఙ్మయమము
కైకొనరే లోక కళ్యాణ కృద్ధర్మ
సారభూతం బహింసా వ్రతమ్ము
అంగీకరింపరే యరు వింటికి దురా
సదమ్మైన యీ బ్రహ్మచర్య దీక్ష" [2]

- (పునరాగమనము)

---

1 కృష్ణా పత్రిక 27 - 3 - 1937

2 పింగళి లక్ష్మీకాంతం, కాటూరి వేంకటేశ్వరరావు, సౌందరనందము, కాటూరి కవితాలత పబ్లిషర్స్, ప్రథమ ముద్రణ, 1932, ఆరవ ముద్రణ, 1972 పేజి. 10

"   తాల్పరే శాంతి దాంతి నిధానములకు
మహిత సిద్ధాంజనమ్ము సమత్వ బుద్ధి
ఆమయ జరాపమృత్యువులంట నీని
శిలకవచమ్ము దీనిగ్గె నేని కానరే ?" 3

- పునరాగమనము

గాంధీ ప్రబోధించిన సత్యాహింసల సిద్ధాంతాల్ని బుద్ధుని ధర్మోపదేశంగా మలిచారు. అస్తేయ, సత్యం, అహింస, బ్రహ్మచర్యం, సమతాబుద్ధి అనే గుణ విభూత ఉపదేశించి లోక కల్యాణానికివి ఆధారాలని ఆదేశించారు. బుద్ధుని జీవకారుణ్యం బౌద్ధుల పరమ లక్ష్యం. భవ మోక్ష సాధనం చరమ లక్ష్యం.

భార్యాలోలుడయి చరించే నందునికి బుద్ధుని ధర్మ సంవాదము -

"   ప్రేమకన్న సత్యములేదు భిక్షులకు
పరమ సత్యము కన్న సుందరము లేదు " 4

- ధర్మ సంవాదము

అని ప్రేమ తత్వాన్ని వివరించారు. కావ్యాదిలో అభివర్ణిత మయిన సుందరీ నందుల ప్రేమ తుచ్ఛమయినదని, మమత్వం దోషమని, అమలిన ప్రేమ నిత్యమని, ప్రేమకన్న సత్యము, పరమ సత్యము కన్న సుందరము మరేది లేదని బుద్ధుడు ధర్మ ప్రబోధం చేసి విశ్వమానవ ప్రేమకి మానవుడు తలమానికమని ఉద్బోధించారు.

---

3   4   పింగళి లక్ష్మీకాంతం, కాటూరి వేంకటేశ్వర రావు సౌందరనందము
కాటూరి కవితాలత పబ్లిషర్స్, ఆరవ ముద్రణ 1972
పేజీలు : 10, 64, 55

" మమతలం ద్రెంచి, కాముని మాయ గెలిచి
రాజ్యలోభమ్ము ద్రోసి, క్రూరత నణంచి
శాంతుల్మై చేరి సిద్ధి రంజిలి ఘటించి
ధర్మదేవత పాద పద్మముల చెంత " [1]

- ఉపదేశము

మమతలేని ప్రేమ శాశ్వతమయినదని, అంతు సామాన్యమయిన ప్రేమని గెలిచి, రాజ్యలోభమ విడిచి, అహింసా మార్గాను వర్తులయి శాంతి కాముకులయి నిలిచేవారు బౌద్ధ భిక్షువులని మానవ జీవిత గమ్యాన్ని సూచించారు. భిక్షుకులకు వారు వీరను భేధ భావం ఉండవని విశ్వమానవ ప్రేమని ప్రబోధిస్తూ:

" కొడుకులు లేని వారలకు కూరిమి బిడ్డవు, మాతృహీను లౌ
బుడతలకెల్ల తల్లివయి పోషణ సేయుము, 'నా' యనంగా లే
కడలెడు దీనులన్ మనవుబమార్తుల కాదరు వైభజంపు, మీ
పుడమి దివమ్ము సల్పు మిదెపో, పరమార్థము బౌద్ధ జాతికిన్ "[2]

- ధర్మ సంవాదము

అని బుద్ధుడు ఉపదేశింపగా తుదకు సుందరి కూడా బౌద్ధ మతాన్ని స్వీకరించింది. సర్వసంగ పరిత్యాగులుగా దీనజన సేవలో సహధర్మచర్య మారంభించారు. సుందరీనందులు విశ్వమానవతా వృద్ధికోసం వ్యష్టి నిష్ఠమయిన ప్రేమని సమష్టి నిష్ఠమయిన విశ్వప్రేమగా

---

1 పింగళి లక్ష్మీకాంతం, కాటూరి వేంకటేశ్వరరావు, సౌందరనందము, కాటూరి కవిరాజిత పబ్లిషర్స్, ఆరవ ముద్రణ, 1972 పేజీ 55

2 సౌందరనందము - పేజి. 67

రూపొందించుటే 'సౌందరనందము' లోని సారాంశం.

అస్పృశ్యతని ఖండిస్తూ, కాటూరి వెంకటేశ్వరరావు 'గుడిగంటలు' అనే కావ్యాన్ని రచించారు. హరిజనులకి దేవాలయ ప్రవేశార్హతని ప్రసాదించుమని వారియు కరుణా కటాక్షాలని వహించుమని శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించారు. అగ్ర కులస్థు ఆలయ ప్రవేశానికి అర్హులు. అన్యకులస్థులు అనర్హులనే భావాన్ని విస్మరించి మానవుల సమానమే భావాన్ని స్ఫురింపజేసారు.

హరిజనుల దైన్య జీవితాన్ని, నిస్వార్థ సేవని వర్ణించారు. తాను తిండి తిన్నా పస్తులున్నా, విలువ కట్టినా కట్టకపోయినా, నేల నెరాడినా ధూళి పొరాడినా, ఎండలో ఎండినా వానలో తడిసినా, నీకు మూడు పొద్దులా కుడువబెట్టి, వలువలు ఇచ్చి, సుగంధి నీరము లార్చి, గుళ్ళు గోపురాలు కట్టి తన భక్తి ప్రపత్తిని, నిస్వార్థ సేవని నిరూపించు చున్నాడు. అటువంటి హాలవానికి దర్శనమీయవెందుకని వ్యాజస్తుతి గర్భితంగా నివేదించారు.

" నేడు కాదు గదా యితం డూడిగమ్ము
సలుపు, టొకనాడు గోరిక దెలియనడుగ
వడుగ వచ్చిన గుడి దూరి గడియ వైచి
కూరుచుండివి కొండెక్కి గొప్పదొరవు " ।

- గుడిగంటలు

దేవుని స్వరూపాన్ని ఎరుగని హరిజనులకి దైవదర్శనం లభించి చరితార్థులయిరి. కవి వెంకటేశ్వర స్వామికి చేసిన విన్నపం మానవజాతికి చేసిన మానవతా ప్రబోధం.

---

కాటూరి వెంకటేశ్వర రావు, పౌలస్త్యహృదయము, గుడిగంటలు, త్రివేణి పబ్లిషర్సు, మచిలీ పట్టణము, పే. 28

సంఘ సంస్కరణ దృష్టితో మానవతా మూల్యాలను పెంపొందింప చేయాలనే ఆధునిక భావాలున్న గాంధేయవాది శ్రీ తుమ్మల సీతారామమూర్తి, "సంప్రదాయము మీద భక్తి, ఆధునికత మీదనను రక్తి, తుమ్మల వారి తత్త్వము యొక్క స్థూలమయిన సమాహార స్వరూపము" [1] భారత జాతీయత, విశ్వజనీనత వీరి కవితాదర్శాలు. పఱిగ పంట, ధర్మజ్యోతి, ఆత్మార్పణము, రాష్ట్రగానము, ఉదయగానము, సర్వోదయ గానము, రాష్ట్ర నేను, నా కథలు, ఎక్కట్లు మొదలయిన కావ్యకృతులు వీరి కవితా వైశిష్ట్యాన్ని తెలియజేస్తాయి.

కులమత భేదాలు లేక మానవతా దృక్పథంతో మానవులందరూ ఒక్కటేనన్న సమతాభావాన్ని కలిగి ఉండాలని భేదభావాలు తగవని హెచ్చరించారు.

> "సోదరుల మాలలను దయాశూన్య వృత్తి,
> నణగ ద్రొక్కుట పాడిగాదయ్య మనకు
> నరయ మన మెల్లరము వేల్పునకుగుబిడ్డ
> లము గదా, మనకిన్ని భేదములు తగునే" [2]

అని మాలలను అస్పృశ్యులుగా భావించరాదని అస్పృశ్యతా దోషాన్ని ఖండించారు. అందరూ దేవుని బిడ్డలే. అన్యులెవరూ లేరని ఐకమత్య భావాన్ని నెలకొల్పాలని వాంఛించారు.

"రాష్ట్రోదయము" లో తెలుగు వారికిచ్చిన సందేశం.

---

1 తుమ్మల సీతారామ మూర్తి, నా కథలు, సమీక్ష - తుమాటి దోణప్ప 1973

2 తుమ్మల సీతారామ మూర్తి, సర్వోదయగానం.

'' అది సర్వోదయ పౌరభూత మదిహింసాలీల, మన్వోన్నసునా
హృద మూలంబది సత్యశీల మది, సాహిత్యంబు, నిత్యంబు, ధ
నదనుల్ మెచ్చిన గాంధి ధర్మమది, తచ్ఛాయల్ బ్రియాశించుచో
నెదిరింపం గలవాడు లేడొకడు నిన్నే విశ్వంబులన్[1] '' ।

అని గాంధీ ధర్మ మార్గంలో నడిచినవారిని ఈ విశ్వంలో ఎదిరించగల వ్యక్తి మరొక డుండడని వీరి ఉద్దేశం. గాంధీ గారి సత్యాహింసల మార్గం దేశానికి శాంతిపథమని విశ్వసించారు. తుమ్మల సీతారామ మూర్తి 'కరుణ' అనే ఖండికలో జీవహింస చేయరాదని ఉద్బోధించారు. గడ్డి మేసే మేక కండ కంటే నేతి కూడ తినే మానవుడి కోసం తోటి మానవుడిని మోసపుచ్చి జీవించాలని చూస్తారు. కత్తిని చూసి అంగలార్చే మానవుడి లాగే మేక కూడా కత్తిని చూస్తే ఇటువంటి దుఃఖమే కలుగుతుందని జీవహింస మానవకృత్యం కాదని, అది దనుజ వ్యాపారమని విమర్శించారు.

'' ఆత్మ వత్సర్వ భూతాని '' యన్న పలుకు
నెఱగవా మానవతా కెల్ల నిదియె ప్రాణ '' [2]

- కరుణ

నిన్ను నీవు అర్చించుకున్ననాడు దేవతలు తృప్తి చెందుతారు కాని అన్యజీవుల నర్పించుటం వల్ల మానవుడికి ఒరిగేదేమీ లేదని హెచ్చరించారు. జీవరాశులపయి కరుణ కలిగి ఉండాలని బోధించారు.

---

1 తుమ్మల సీతారామమూర్తి, ఉదయగానము, వెంకట్రామ అండ్ కో, విజయవాడ, జయ సంక్రాంతి, పే. 17 (రాష్ట్రోదయము) .

2 తుమ్మల సీతారామమూర్తి, సమదర్శి, ప్రథమ ముద్రణ 1967 పేజి . 27

'కూడు లేకరాలు వాడున్న గడ్డకు శాంతి లేదు జీవకాంతి రాదు' అని దీనజనుల ఉద్ధరణ అవశ్యమని భావించారు. మానవులు మమత్వాన్ని వీడి దేశాభ్యున్నతికి పాటు పడాలని వాంఛించారు. 'నేను విడిచి, మనముష్టి నిచ్చి నిడినచో దేశమెక్కి రాలేదు లేశమేని' అని సమష్టి శ్రేయస్సు నాశించి దేశ ప్రగతికి పాటు పడవలసినదని హెచ్చరించారు.

అంటరాని వారిని గురించి, అస్పృశ్యతని గురించి మానవులలోని సంకుచిత మనస్తత్వానికి ఆలంబనగా ఏర్పడిన కుల వివక్షతని నిరసిస్తూ, వ్రాసిన ఖండిక 'అంటరాని వారా ?'

" అంటరానట్టి వారని యాడరాని
వారసియు నుందురా నరుల్ వసుధలోన
నిల్చునా సభలందిట్టి నిర్ణయమ్ము
గెల్చునా తమ్ములం ద్రోయు కృపణ బుద్ధి " 1

అని అంటరాని వారిని తన సోదరులుగా భావించారు. వారిని అణగ ద్రొక్కడం, మానవత్వానికే తీరని కళంకమని 'ఆత్మవత్సర్వ భూతాని' అనే ధర్మ సూత్రానుసారం ప్రజలందరు సమతా భావంతో మెలగాలని ఉద్బోధించారు.

" కులముల మాటకేమి యొక గోత్రమునన్ ఉనియించి యొక్క చో
నిలిచెడి వార లొక్క యెడనే మసి యయ్యెడి వార లీర్ష్యచే
మల మల మాడుచుందురతి నూత్రము, దుర్భరమ్మైన దోష మీ
తెలుగు జన్మమిట్లు కడలేటునో తీఱునో కాలు జీకటుల్ " 2

---

1 తుమ్మల సీతారామ మూర్తి చౌదరి, శబల, మొదటి కూర్పు 1955 పే. 67

2 తుమ్మల సీతారామ మూర్తి చౌదరి, రాష్ట్రగానము, ఆంధ్ర గ్రంథాలయ ముద్రణాల, బెజవాడు, తృతీయ ముద్రణ 1940 , పే. 24

ఒక గోత్రానికి చెందిన వారే ఈర్ష్యా ద్వేషాలతో సంచరిస్తున్నారు. మానవులలో ఈ సంకుచిత భావం నశించి పోయేదెన్నడని ఆవేదనని వ్యక్తం చేశారు.

ఉత్తమ కవులందరూ ఏదో ఒక సిద్ధాంతాన్ని ఆశ్రయించి కవితారచనని కొనసాగిస్తారు. సీతారామమూర్తి గారు గాంధీజీ సిద్ధాంతానుయాయి. గాంధీ సిద్ధాంతాలు వీరి కవితాశక్తికి ప్రేరణ కలిగించి హృదయాన్ని స్పందింపజేసాయి. గాంధీ, వినోబా భావే అడుగుజాడల ననుసరించిన వీరు వర్ణభేధాలని ఆక్షేపించి జాతి, మత, కులాతీత సమాజం కోసం, సర్వోదయం కోసం కలలు కన్నారు. 'సంస్కరణము' అనే ఖండికలో ఆంధ్రుల సామాజిక ఐకమత్యానికి నిరోధ కాలయిన వివిధ వ్యవస్థలని పేర్కొని 'వెధవ' గుణం వలన తెలుగు జాతి 'లేతయ్యె పోయె' నని విమర్శించారు. 'జాతికి జీవగఱ్ఱలు ప్రజా హృదయమ్ము' లని 'మాకున్ మీకును లేవు భేదము' లని చాటి చెప్పారు. కులమతాలు కల్పితాలని భావించారు.

"కులము వారికెల్ల దలపుండ్లు కడిగించి
కూడు పెట్టు మంత్రి కాడెవండు
బడిని కొల్వు బుట్టినది కులతత్త్వ మీ
తంత్ర మరయుమా స్వతంత్ర బుద్ధి" [1]

కులాలు పదవుల కోసం పుట్టాయని, మంచి మనసున్న వ్యక్తి ఏ కులానికి చెందినవాడయినా 'పెత్తనం' ఇవ్వొచ్చునని 'పదవులు' అనే ఖండికలో అభివర్ణించారు.

"దొడ్డ తలుపులున్న రెడ్డి కైనను మాల
బిడ్డ కైన నిమ్ము పెత్తనమ్ము
కులము లింక నిల్వగలవటోయీ" [2]

---

1 తుమ్మల సీతారామ మూర్తి, ఉదయగానం, వెంకట్రామ అండ్ కో, విజయవాడ, జయ - సంక్రాంతి, పే. 11 పదవులు

2 తుమ్మల సీతారామమూర్తి, ఉదయగానం, వెంకట్రామ అండ్ కో, విజయవాడ జయ - సంక్రాంతి, పే. 10 పదవులు

సమాజాభ్యుదయానికి శ్రమపడే రాజయినా, బంటయినా చరిత్రలో దాఖిల్వుతాడని. జాతి మత కులాతీత సమాజం వర్ధిల్లుతుందని విశ్వసించారు.

" తన జాతిన్ దన పల్కును
దన సంస్కృతి నుద్ధరించు తగులము వలయున్
పిను మన్యుని బాధింపవి
"తన" యిది, చేకొన్ము సముచితం బీ సూన్ " 1

తనజాతి, తన పలుకు, తన సంస్కృతి అనే 'తన' మిది. అన్యులని బాధింపని తనలో తనం. నేను అనే స్వార్థ చింతన విడిచిపెట్టి మనమనే భావం కలిగిన రోజు దేశం పురోగమిస్తుంది. దేశాభ్యుదయానికి కోటి కొక్కడున్నా ధర్మ దేవత నాలుగుపాదాల మీద నడుస్తుందని వినోబా వ్యక్తిత్వాన్ని వర్ణించారు.

" కోటి కొకడేని జానికి దీటు వచ్చు
పురుషుడుండిన మహికి రాచరిక మేల
శాసనము లేల యస్త్ర శస్త్రము లేల
ధర్మ దేవత నాల్గు పాదముల నడువ " 2

ప్రజలందరూ సోదరుల్లా, హృదయ సంస్కారంతో పరస్పర సహకారంతో, సమష్టి శ్రేయస్సు కోసం, దేశ సర్వతోముఖాభి వృద్ధికోసం పాటుపడాలని కాంక్షించారు.

" మన కాంధ్ర త్వం ప్రాణము
తనువు సుమీ భారతీయ ధర్మము యావ
న్మను జాభ్యుదయ ప్రవణత
దనుజా విను వజ్రకవచమ్మై దిట వాసగున్ " 3

---

1 తుమ్మల సీతారామ మూర్తి, ఉదయగానం వెంకట్రామ అండ్ కో, దక్షిణాంధ్ర
2 ప్రకాశకులు : డా. వెంపటి సూర్యనారాయణ సర్వోదయ గేయములు సర్వ సేవా సంఘ ప్రచురణ, తెనాలి, ప్రథమ ముద్రణ, 1963 పే. 3
3 తుమ్మల సీతారామ మూర్తి, ఉదయగానము, వెంకట్రామ అండ్ కో విజయవాడ, జయ సంక్రాంతి, పే 77 శ్రీ కదంబము

తెలుగు భాషయు ప్రత్యేకాభిమానమున్న సీతారామ మూర్తి, రచించిన 'ఎక్కట్లు' మానవతా దృక్పథానికి పతాక. సమాజంలోని కోవిద సద్వ్యార్థి, ధర్మబద్ధమయిన మార్గాన్ని ప్రబోధించారు. ప్రజాసేవ చేసే నరుడు ధన్యుడని అని, కార్యదీక్షపూనిన వానికి అపజయం కలుగదని, ఆత్మశక్తి గల మానవుడికి క్షీణం కాని దేదీ లేదని వీరి అభిప్రాయం.

"ఎంతగ చదివినంత నెరుగ నహంత స
మత్వ దృష్టి యొదవు మానవునకు,
శంకరుండు నమ్ము చండాలునిన్ ద్విజు
నొక్క రీతి జూచె నిక్క మౌన " 1

సంపూర్ణ జ్ఞానమున్న మానవుడికి అహంకార ముండదు. అందరూ ఒక్కటేనన్న సమతాదృక్పథం ఏర్పడుతుంది. శంకరాచార్యులు కూడ బ్రాహ్మణుని, చండాలుని ఒకే దృష్టితో చూసారు. జ్ఞానమున్న చోట అహంకారం తొలగి పోతుందని, అహంకారం తొలగిననాడు సమతాదృష్టి ఏర్పడుతుందని ఆశించారు.

"జగతి నున్న కోట్ల సకల మీశ్వరునిదే
యెసగు సంఘ మూర్తి, నీశ్వరుండు,
మనుజు సమాజ సేవనే తొలంగు " 2

సకల సంపదలు ఈ భగవంతునివి. భగవంతుడే సంఘం. అతని సంపద ననుభవిస్తున్న మానవుడు ఋణానుబంధీయుడు. సంఘసేవ చేసి మానవుడు ఋణాను బంధాన్ని తీర్చు కోవాలని ఉపదేశిస్తున్నారు. మానవసేవ యే మాధవ సేవగా భావించారు.

---

1 తుమ్మల సీతారామ మూర్తి, ఎక్కట్లు, స్రవంతి

2 తుమ్మల సీతారామ మూర్తి, ఎక్కట్లు, స్రవంతి

" కులవర్ణముల గుహ్ణి కుమిలిన నమతం
బుద్ధరింపంగ జక్కదిద్దు రతన
మాలక్ష్మి మందారమాలక్ష్మి సేసిన
దేవాలయము తల్పు తెఱచు కతన
పొగలతో సెగలతో బొగులు హిందూ ముస్లి
ముల కౌగిలింతలు వలచుకతన
పేద సాదు బెత్తు సేర్పి గట్టిన దేశ
సాహుల నదలింప సాగుకతన " [1]

- అమరజ్యోతి

వర్ణరహిత మతోద్ధరణ కోసం, హరిజనోద్ధరణ కోసం, హిందూ ముస్లిముల సమైక్యత కోసం, దీన జనోద్ధరణ కోసం, దాస్యవిముక్తి కోసం మరణించిన గాంధీని ప్రశంసిస్తూ, మతం పేరుతో కపట ధర్మాలు పలికే వారికి అమాయక ప్రజలని మోసగించే వారికి బుద్ధి చెప్పే కాలం ఆసన్నమయినదని ఆశించారు. మన సమాజ వ్యవస్థలో మార్పు రావాలని, ప్రజలందరి సంతోషమే దేశ సౌభాగ్యమని మానవతా దృక్పథాన్ని అభివర్ణించారు.

---

తుమ్మల సీతారామ మూర్తి, చౌదరి, అమరజ్యోతి, తెలుగు కవితా సరస్వతి సంకలన కర్తలు, విశ్వనాథ సత్యనారాయణ, బాలాంత్రపు రజనీ కాంతరావు నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా, కొత్తఢిల్లీ, 1973 పే. 90

ప్రకృతి ఉపాసకులయిన కవికొండ వెంకటరావు (1892 - 1966) ఆస్కార్ వైల్డ్ ప్రభావం వల్లనే సాహితీ రంగంలోనికి దిగారు.[1] నెలబాలుడు ప్రకృతి చందనము, మాతృదేశ సంకీర్తన, జనన పదములు, విలాసిని షైతేవయము, వివిధ కుసుమావళి, అనేవి వీరి కృతులు. మానవులు ఒకరినొకరు నాశనం చేసుకోరాదని హెచ్చరించారు. మానవులు సుఖపడాలి కాని ఒకరికొకరు హింసించుకోరాదని వివరించారు. కవి కొండల వెంకటరావు 'దాక్కుని ఉంటామ్' అనే ఖండికలో గుక్కెడు వాన నీళ్ళకే పక్కన నవ్వే గడ్డి పూవులను గురించి వర్ణించారు.

సంఘ సంస్కరణ దృష్టిలో వీరు కొన్ని రచనలు చేసారు. హరిజనోద్ధరణని ఆశించారు. ఆశించడమే కాదు దానికి మార్గాన్ని కూడా సూచించారు.

| | | | |
|---|---|---|---|
| " | హరి జన సోదర | - | అరయర శుభ్రత |
| | కలియర హితో | - | నిలువర మాకడ |
| | మాంసము తినకుర | - | మద్యము గొనకుర |
| | కంస ధ్వంసకు | - | నంశర మెల్ల |
| | మంచిగ నుండగ | - | ఎంచి వచింపర |
| | చండాలుండన | - | బ్రాహ్మన మనమే |
| | స్నానము సేయర | - | జ్ఞానము గనరా |
| | మానస యెందు స | - | మానము దెలిసిన |
| | మక్కువ చెందర | - | చక్క దలంచర |
| | ఒక్కటి యున్నది | - | నిక్కపు జూపు |

అస్పృశ్యతని ఖండించి మానవులంతా ఒకటేనని చాటి చెప్పారు.

---

1. ఇంద్రగంటి శ్రీకాంత శర్మ - సాహిత్య పరిచయం (1875-1975) నవోదయ పబ్లిషర్స్, ప్రథమ ముద్రణ, 1978 పే. 88

" నేను భారతీయుడను సనాతనుండను
అయినా అస్పృశ్యదోషము నాదరింపను
మానవు లందఱు ఒకటే, మాలలు బ్రాహ్మలు ఒకటే
తాకిన మాత్రాన తఱుగునె భాగ్యము
సోకిన మాత్రాన సురుగునె యోగ్యత ? "

స్త్రీకి పురుషునికి సమాన హక్కులుండాలని స్త్రీ విద్యని ప్రోత్సహించారు. బాల్య వివాహాన్ని ఖండించారు. సంఘంలో ప్రతి ఒకరికి సమాన హక్కులుండాలని ఆశించారు.

" అబలలము హక్కు లిచ్చి ఆదరింపుమా
ప్రభూ, మా యెడ ప్రభను గొలిపి పూజ్య నిలుపుమా
విద్యనిచ్చి విభవమిచ్చి బుద్ధి నిచ్చి - మ
మ్ముద్ధరింపుమో యీశా "

జంతు హింస చేయరాదని జంతువులను ప్రేమించాలని భూతదయను కలిగి ఉండాలని వర్ణించారు.

" జంతు హింస చేయరాదు
వంగగించి తోలరాదు
ముసలిదైన వెసవి రా
ఇడగ వలయు నింటి పంచ
అన్ని జంతువులును మనకు
కన్న బిడ్డలను కాదుడి

జీవితాంతం మనకు సేవ చేసే వాటిని నిర్లక్ష్య పరచ కూడదని, జీవహింస చేయరాదని ఉద్బోధించారు.

శాంతియుత జీవనానికి ప్రాముఖ్యమిస్తూ, విశ్వశాంతి ఎంత గొప్పదో వివరించారు.

" యుద్ధ మన్నది గొప్పదైనా
దాని కంటెను మెప్పుగన్నది
శాంతి - వీర శాంతి
నిబద్ధ శాంతి - విశ్వశాంతి
నష్టమున్నది మానవునకు
తోటి మానవు మండ బెట్టిన ?
ఘాత్న నొంట బాంబు విసరగ ?
ఒకరితో నొక రొద్ది కుండి
సుకపడను భువి శోక మార్చును గాని "

" ఈయన కవిత్వాన్ని స్మరించినప్పుడు శివరాత్రి ప్రభ జ్ఞాపకం రాని వారుండరు. వారి ప్రతిభకు నిదర్శనం ఈ ఒక్క రచనయే చాలు - వారి పేరు చిరస్థాయిని చేయుటకు ఆధునిక పద్య సంపుటం ఏదీ కూడా అది లేకుండా పూర్ణం కాదు " [1]

---

1 వీరభద్ర రావు - దనికొండల కవి కవిత్వం

అడివి బాపిరాజు (1895 - 1957) కాల్పనికోద్యమ కాలంలో శశికళ, గోధూళి, తొలకరి, రాగమాలిక, తరంగిణి కావ్యాలు రచించారు. కవితా స్రవంతి ఉండవలసిన తీరును వివరించారు.

" వేయి సంవత్సరాల్ వెనకాల కవినోర్యు
వేయి సంవత్సరాల్ పోయేక కవినోర్యు " [1]

- కవితా స్రవంతి

కవిత సజీవమయినదని వర్ణించారు. అడివి బాపిరాజు 'భిక్షుకులారా' అనే కవితా ఖండికలో ఎవరు భిక్షుకులు అని ప్రశ్నించారు. నిలువ నీడ లేకుండా చేసిన భూమంగులు, ధనస్వాములు భిక్షుకులు గాని మరెవరో కాదని వీరి ఉద్దేశం.

" మిమ్మల్నిలా చేసిందెవరయ్యా ఏపరయ్యా నిలువ నీడ లేక
భువి అంతా తిప్పేదే పండ పక్క కట్ల గుడ్డ తిండైనా లేకుండా
ఎవరయ్యా మిము మాయ చేసి ఈ బ్రతుకే ఇచ్చారు
ఎవరయ్యా ఆ ద్రోహులు రక్కసులూ, రక్కసులూ
ఓహో బిచ్చకులారా ఎవరయ్యా మీరు ? " [2]

- భిక్షుకులారా

---

1 నవకవిత, పే. 88

2 కల్పన పే. 295

పిలకా గణపతి శాస్త్రి (1911) గారి 'మాదాకబళం' 'వాన' 'పాపాయికి' వంటి ఖండికలు ప్రసిద్ధమయినవి. పాపాయికి అనే ఖండికలో వీరి శబ్ద చిత్రణ పేర్కొనదగింది. చిట్టి పిచికల గురించి వర్ణిస్తూ,

" శ్రీ ఉషసి చరణ మంజీరాల విడివడిన
చిన్ని బంగరు మువ్వలారా గలగలను
చిట్టి బంగరు పిచుకలారా " 1

- పాపాయికి

వీరిపయి ఇటు కాల్పనికోద్యమ ప్రభావం, అభ్యుదయోద్యమ ప్రభావం కనిపిస్తుంది.

'వాన' ఖండికలో దీనజన ఆర్త నాదాన్ని వివరించారు. అభ్యుదయ భావనని స్పృశిస్తూ వానలో 'కానిలేని దరిద్రుల కన్నీళ్ళన్నీ యీ నీళ్ళల్లో ప్రవహిస్తున్నాయని' దయనీయంగా చిత్రించారు. పట్నల్లో జోరున వాన పడితే గుడిసెల్లోని పాపల గతి ఏ విధంగా ఉంటుందోనని విచారించారు.

" చాలని బియ్యపు నూకల కోసం
కూలి జనంతో ఏర్చి కంకర
భూమి వేడిలో గర్భిణీ మే
నెలంతా వడికే దాకా " 2

- వాన

---

1 కావ్యమాల, సాహిత్య అకాడెమీ, న్యూఢిల్లీ, పే. 314

2 మహాసంకల్పం, పే. 79

జని పరంపరా జన సామాన్యం తరగని గుండెల బరువుని, వేదనని కవితలో ప్రతిబింబింప చేయాలని పల్లె పల్లెల్లో, ఇళ్ళల్లో ఆనందం విరిసే దాకా ఈ కవితాధార కొనసాగాలని ఆశించారు.

" మాదాకబళం " ఖండికలో విషాద దృశ్యాలను చిత్రించారు.

" హోరని గాలి దుమారము లెగిరెన్
ఘోరని ధారా వర్షము కురిసెన్
పేదలలో ఎవరో ఆ నీడలు
ఆకలిలో ఏవేవో ఘోషలు "

నీరస రస దరిద్ర గాత్రాల వెనుక ఉన్న ఆకటి ఘోషలని వర్ణించారు.

సర్వజనోదయ బలంతో నవయుగాన్ని ఆహ్వానించిన కవి పిలకా గణపతి శాస్త్రి

---

మహాసంకల్పం పే. 57

ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి ( 1911 ) " మొట్టమొదట బ్రాహ్మ సమాజపు ఉరవడిలో బయలుదేరి - ఆగి - వ్యక్తిగత భావుకుని పరివేదనలో రాటుదేరి - నవ్య సాహిత్య ప్రణయ ప్రకృతి ఆరాధనలలో గడుసుదేరి - అభ్యుదయ కవితా మార్గాన నాటను, మనసుకు పదును, వేడి, సంతరించుకుని రచనా వ్యక్తిత్వాన్ని శ్రీ శాస్త్రిగారు సంపాదించుకున్నారు. " [1] వీరి రచనల్లో భావకవిత, నవ్య సాహిత్యోద్యమ ప్రభావం కనిపిస్తాయి. 1950 పూర్వం చేసిన రచనల్లో అంతర్మథనం కనిపిస్తుంది 'మనిషి', ఆశ్వాసం, మానవదర్శనం, 'రవ్వలు' 'కిడ్డు' కాశీకావడి వంటి కవితలు వీరి అభ్యుదయ సాహిత్య ఉద్యమ ప్రభావంగా వచ్చిన ఖండికలని చెప్పవచ్చు. ఈ కవితలు వీరి వ్యక్తిత్వాన్ని తెలియచేస్తాయి. మానవ దర్శనం, వేలుకొలుపు వంటి ఖండికలు సంప్రదాయాల మీద తిరుగుబాటును సూచిస్తాయి.

సమాజ దర్శనం లేని కవితా ధోరణిని ఖండిస్తూ నవదర్శనయేమిటో వర్ణించారు. జీవన యాత్రా యాతనని కష్టజీవి కన్నీటిని చిత్రించారు. గత కవితాధోరణిలోని వెన్నెల సుందరాంగి, కోకిలలు మోసపు ఊసులుగా భావించి నేడు తమ కవితకి సందేశాలు కావని సమాజంలోని పశుప్రకృతి సాగుతోంది, ముసలినాడు, కుక్కల వేష భాష ఘోష లే వీరి కవితకు సందేశాలని పేర్కొన్నారు.

" నేడా
మల్లెపూవు రేకుల్లో
పల్లె బావు పిల్లలు
హరినలుల్లో
అంటుకు పోయే అభాగ్యునిల్లు
కడల వెలుగు సంధ్యా రాగంలో
కష్ట జీవి నెత్తుటి కళ్ళు "

---

1 ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, దక్షారామము, ఇతర కృతులు నేపథ్యం, షష్ఠి పూర్తి ప్రచురణ, 1971

" ఖర్మం
కనపడలాయయ్యా మాకు "

- మానవదర్శనం

ఈ భావాన్నే తెలియజేస్తూ, 'మేలు కొలుపు' అనే ఖండికలో 'వారసత్వము'గా వచ్చిన తెలుగు కవుల పటిమకు గర్వించారు. పగిలిపోయిన స్వర్ణయుగాన్ని మరచి నేటి నగ్న సత్యలోకాన్ని చూడమని నిర్దేశించారు. కొత్తకలం కొత్త కావ్యాలల్లాలని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. రైతు, కూలి, కార్మికుడు, జాతీయ హితుడు పూర్వ జీవనులు, వీరి మహత్యగాథలకు కావ్యాలలో చోటిచ్చి కొత్త కలంతో కొత్త కవనంలో కవితలల్లమని నిర్దేశించారు.

" ఇతడు మా రైతు లానెండ వానల మగ్గి
ఎవరి కోసరము పండించి పోయు
ఇతడు మా కూలి తానెవరికో సౌధమ్ము
నిలుప బండలు మోసి, నలిగిపోవు
ఇతడు మా కార్మికుండెవరి నిసిమిత్తమో
శైలాయసమ్ము పెకల్చి యూర్చు
ఇతడు మా జాతీయ హితుడేరి కొఱకునో
చేఱసాలలోనె కాపురము పెట్టె " 2

---

1 మహాసంకల్పం వచన కవితా సంకలనం (1940 - 1975) సంవత్సరము నండూరి రామమోహన రావు, ఇంద్రగంటి శ్రీకాంత శర్మ చైతన్య భారతి విజయవాడ, పే. 9

2 కావ్యమాల స్వాతంత్ర్యానంతర తెలుగు కవిత, సాహిత్య అకాడెమీ, సం. దేవులపల్లి, రామానుజారావు ప్రథమ ముద్రణ 1984 పే. 199

జీవితానికి అర్థమే తెలియని ప్రజలు నిర్భాగ్యులని భావించారు.

" ఈ ప్రపంచమ్ము పరమ యోనాంకితమ్ము
కలుష హృదయాల, గర్వాల, కాంక్షితాల
నిత్య కోలాహలాతి భుగ్న క్షతమ్ము
తీసుకొని వచ్చి నన్నిట దింపినావు "

ప్రసన్నాత్మ

ప్రపంచమొక అర్థరహిత కావ్యంగా కనిపించింది. 'జీవిత కావ్యంలో' సౌందర్య చింత కవిని ఎంతగా వెంటాడుతుందో వర్ణించారు. వీరిలోని ఆంధ్రాభిమానానికి నిదర్శనం 'మహాంధ్ర' కవితా ఖండిక ' దక్షారామము ', కీర్తితోరణము ' వీరి జాతీయాభిమానాన్ని తెలియజేస్తాయి.

---

1 ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, దక్షారామము, ఇతర కృతులు షష్ఠ్యబ్ది, ప్రచురణ, 1971, పే.

నాళం కృష్ణారావు (1889 - 1969) గారి మానవతా భావానికి దీనజనోద్ధరణ భావానికి, నిష్కల్మషమయిన దేశభక్తి భావానికి నిదర్శనం వెన్నెల వెలుగులు గోరు ముద్దలు తేనె చినుకులు, మీగడ తరగలు వీరి ఇతర కృతులు 'చిన్ని పువ్వు' 'రాలిన పూలు' 'చిన్న పురుగు' చిన్న వస్తువులు వంటి ఖండికలు వీరు ప్రకృతిలోని వస్తువులను ఆర్ద్రహృదయంతో వీక్షిస్తారనే విషయాన్ని తెలియజేస్తాయి.

హేయమయిన యత్నాలు, పాపకార్యాలు దుష్టచింతన లేని హృదయ వర్తనుడే నిర్మల వర్తనుడని ఈ వినయ వర్తనమే సంతృప్తిని సమకూరుస్తుందని వీరు భావించారు. మానవునిలోని ప్రేమ తత్వానికి వివశులయ్యారు. విశ్వవ్యాప్తమయిన ప్రేమకు లోనుకానిది చరాచరము లేదని భావించారు. సకల చరాచర జాలంలో నిబిడీకృతమయిన ప్రేమ విశ్వవ్యాప్తమయినదని వర్ణించారు.

"ప్రేమ దేవుండు, ప్రేమ యే విశ్వమెల్ల
ప్రేమ యే సృష్టి కంతకు ప్రేరణంబు,
ప్రేమయను వస్తు వొకటి లోపించెనేని
లోకమంతయు నల్ల కల్లోల మగును"

- ప్రేమ

సమాజాన్ని ఉద్యమ పరచి పునరుద్ధరింప జేయాలని కర్మవీరులయి జీవితమనే ప్రస్థాన సీమ వయి నిలిచి పోరాడాలని కర్తవ్యాన్ని తెలియజేసారు. మానవుడు ఈర్ష్యా ద్వేషాలతో స్వార్థచింతనతో కూడిన జీవితాన్ని విడిచి సంఘ సంస్కరణ కోసం పాటుపడమని ఉపదేశించారు. కాకిలా బ్రతికి ప్రయోజనం లేదని మానవుడి ఘనకార్యమే భావిజనులకు [illegible] ఉండాలని భావించారు.

---

నాళము కృష్ణారావు, వెన్నెల వెలుగులు, మధురగీతాలు - 4 ప్రథమ ముద్రణ 1949, పు. 38

" ఎన్ని మనుజుని జీవిత యేండ్ల చేత
గాక, యాతని ఘనకార్య గణనము చేత
గణన సేయగ జెల్లును, కాకి వోలె
ఇలను నూరేండ్లు బ్రతికిన ఫలము కలదె ? "

మంచివారు జీవించి ఉన్న స్వల్ప కాలంలోనే వారి సుగుణ సౌరాభాలను వెదజల్లుతారని తెలియజేసారు. స్వల్పకాలంలో మెరిసి మాయమయ్యే పువ్వులను దేవుడు ఎందుకు పుట్టించాడని రాలిన పువ్వుల కోసం పరితపించారు. మనిషిని పుట్టించిన ఆ దేవుడే ఈ పువ్వుని దిక్కుమాలిన పురుగును సృష్టిచేసాడని ప్రకృతి గత జీవులపయి అనంత కృపామృతధారని ప్రసరింపచేసాడని వర్ణించారు. ప్రకృతి వైభవాన్ని తిలకించారు.

హరిజనాభ్యుదయాన్ని ఆశిస్తూ, 'హరిజనసోదరా' అనే ఖండికను రచించారు. దేవుని సృష్టిలో అందరూ సమానులేనని కొందరు మానవులే మానవత్వాన్ని కోల్పోయి అస్పృశ్యుడని [illegible] హరిజనుడిని నీచంగా చూస్తున్నారని గాంధీ మహాత్ముడు తన జీవితాన్ని ధారపోసి సమతా కోసం పాటుపడే వేళ వచ్చిందని హరిజన సోదరుడికి మంచి రోజులు వచ్చాయని [illegible]ంచారు. హరిజనుని సోదరునిగా గుర్తించమని ప్రబోధించారు.

---

1 మధురకవి నాళము కృష్ణారావు, వెన్నెల వెలుగులు, మధురగీతికలు 1949, పే. 17

గడియారం వేంకట శేష శాస్త్రి ( 1897

ఆధునిక యుగంలో వెలువడిన చారిత్రక మహాకావ్యం ' శ్రీశివ భారతము దుర్భాక రాజశేఖర శతావధాని వీర రసావేశంతో కల్పించిన కావ్యమే. 'రాణా ప్రతాప సింహ చరిత్ర'. చరిత్ర నుండి ఇతివృత్తాన్ని స్వీకరించి దేశభక్తులందరికీ ఉత్సాహాన్ని కలిగించారు. రాణా ప్రతాప సింహ చరిత్ర, రాణా ప్రతాపుని చరిత్రని ప్రతాపుని స్వాతంత్ర్య కాంక్షని వర్ణించారు. గడియారం వేంకట శేష శాస్త్రి శివభారతంలో మహోన్నతమయిన శివాజీ కథను చారిత్రాత్మకంగా వివరించారు.

మానవ జీవితం సుకుమారమయినదని, స్వార్థపరార్థ సౌఖ్య సంధానంలో కూడినదని వర్ణించారు. మునులు ముక్తి కోసం నడిచే మార్గం స్వార్థమయినదని వివరించారు 'జగము నటించి తపశ్చర్య స్వార్థ' మని ఈ ప్రపంచంలో తానూ ఒక మనిషిగా జీవించి తనలాగే ఇతరులు కూడా వికాసమొందాలని, అది చూసి మానవుడు మురిసి పోవాలని అదే మానవత్వానికి సంకేతమని పరమార్థమని భావించారు.

" తన్ను కోరిన నరుల భూతములు దనియ
దాను మురియుటే మానవత్వంపు గుణము
దాని సాధించుటే పరార్థమగు "
- శ్రీశివభారతము

---

1 గడియారం వేంకట శేషశాస్త్రి, శ్రీశివభారతము, (తెలుగు కావ్యమాల, సాహిత్య అకాడెమి, న్యూఢిల్లీ, పేజి. 282 )

చలం (1894 - 1975)

స్వేచ్ఛా ప్రణయాన్ని సమర్థించిన చలం ఆనాటి పాఠకుల్లో సంచలనాన్ని కలిగించారు. వీరు రచించిన వచన గేయ కవిత 'సుధ' కవిగా గౌరవాన్ని తెచ్చింది. 'విన్నపాలు' 'యశోద గీతాలు' విగ్రహారాధనకు చోటులేని భక్తి కావ్యాలు. కవి దేవుడికి చేసిన విన్నపమిది.

"నేనే నువ్వు. నిన్నెట్లా విడుస్తాను ?
హృదయంలో కట్టేసుకున్నావుగా, ఎట్లా వెడలాను ?
అంటే నమ్మాను, నీ దొంగ మాటలు
ఎక్కడ ఉన్నావు" [1]

— విన్నపాలు

ఈ ఖండికలో పరమాత్మ దర్శనానికి అల్లాడే కవి మనస్సు, ప్రయత్నం స్పష్టమవుతుంది. కష్టాలకు లోనైన మానవులు పరమాత్మ దర్శనానికి అల్లాడే వ్యక్తిని చూసి నవ్వుతున్నారు.

స్వయం కృత దుఃఖంలో ఈ మాయా ప్రపంచంలో చిక్కుకున్న మానవులు అజ్ఞానాంధులు. వారిలోని మూసుకునే కంటి రెప్పల్ని విప్పడానికి ఎందరో ప్రవక్తలు కాలానికి అధికారానికి ఎదురొడ్డి నిలిచి బోధించారు, దివ్య సందేశాల్ని అందించారు. కాని ప్రజలు వారిని రాళ్లతో కొట్టి, శిలువవేసి శవవాదులు వేసి ఖైదుల్లో బంధించారు.

"దుఃఖితులారా, రండి
మీ ఆర్తి నార్పుతాము
దీనులారా, కుంగిపోకండి
మీరు ధన్యులు
దీనులారా, సాధులారా, రోదించకండి
స్వర్గ రాజ్యం మీది

---

1 నవకవిత, ఆంధ్రా యూనివర్సిటీ ప్రెస్సు, విశాఖపట్నం, 1980, పు.73

గర్వాంధులారా, పరహింసా ఉన్మత్తులారా
ఐశ్వర్య పదవీ వ్యామోహ పాషాణ హృదయులారా
క్షేమమున్నాదని మరువకండి. '' 2

దుఃఖితులు, దీనులు, పేదలు, సాధులు ఉన్న లోకంలోనే గర్వాంధులు, పరహింసా ఉన్మత్తులు, పదవీ-వ్యామోహ పీడితులు ఉన్నారని హెచ్చరించారు.

శ్రీ కృష్ణుడు, బుద్ధుడు, జీసస్, మహమ్మద్ వంటి యోగుల దివ్య సందేశాలు నేడు 'మతాలలో కలహాలలో కన్నీళ్ళలో వ్యర్థమైపోయాయి' అని వ్యంగ్యంగా విమర్శించారు. అహింసా తత్వాన్ని బోధించిన గాంధీ, హృదయ కవాటాన్ని తెరిచిన రవీంద్రుడు, మౌనంగా జ్ఞానాన్ని పంచిన రమణ మహర్షి, వెళ్ళిపోయిన జాడలు నేడు లోకంలో కనిపించడం లేదని వాపోయారు.

'' లోకం సత్యం లోక మనసత్యం లోక మసత్యం
ఇదంతా అణువు, ఇదంతా శక్తి,
జన్మలున్నాయి, జన్మలు లేవు
మానవుడు ముఖ్యం, మానవత్వం శాశ్వతం '' 3

- సుధ

అని బోధించుకుంటూ వాదించుకుంటూ వెళ్ళిపోతున్నారు కొందరు. ఈ భూమి సామ్రాజ్యమని దేశాభిమానమని, మత ప్రచారమని, సత్యప్రతిష్ఠాపనమని, ప్రేమ అని, పగ అని తమ జీవితాలను ధారపోసిన వారి రక్తంలో తడిసి ఎండింది. అటువంటి భూమిలో పుట్టిన మానవులకు చేతకాని తనం ఎక్కడినుండి వచ్చిందని ప్రశ్నించారు. స్వసౌఖ్యమే పరమార్థంగా భావించి దీనుల్ని దోచుకుంటున్నారు ధూర్తమానవులని విమర్శించారు మాయా ప్రపంచంలో మానవులు చిక్కుకున్నారని వేదనను వ్యక్తం చేశారు.

2 చలం, సుధ, శ్రీరమణ స్థాన్ పబ్లికేషన్సు, మద్రాసు ప్ర. ము. 1961 ద్వి. ము. 1967 పే. 17

3 చలం, సుధ పే. 23

కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరిగారి విశాలదృష్టి, సమతాభావం సంఘ సంస్కరణోద్యమానికి దారితీసిందని చెప్పవచ్చు. సంఘ సంస్కరణనే మౌలికాంశంగా భావించి సూతపురాణం, ధూర్త మానవ, భగవద్గీత, సుతాశ్రమ గీతాలు, వివాహవిధి వంటి ఉత్తమ గ్రంథాల్ని రచించారు.

మత వ్యవస్థని కూకటి వేళ్లతో పెకళించాలని, అగ్రవర్ణంగా భావించబడే బ్రాహ్మణులలో ఆత్మ పరివర్తన కలగాలని, మూఢ విశ్వాసాలు తొలగిపోవాలని వాంఛించారు. సూతపురాణంలో బ్రాహ్మణుల జన్మాధిక్యాన్ని విమర్శిస్తూ,

" కాని తాను మాత్రము యుండరాని వాండ్రు
మునుల రామాళ్లను బ్రవేశ పెట్టరాదు
పొమ్మను చునుండ మాలలు బోధపడదు
లండ్రు, నేటి బ్రాహ్మణుని చిత్త వృత్తి " [1]

అని అగ్రజాతి సంఘంలో బ్రాహ్మణుల చిత్త ప్రవృత్తిని వెల్లడించారు. మాలలు అస్పృశ్యులనే చిత్తప్రవృత్తిని శూద్రులు సంస్కృత భాషని చదవకూడదు భూసురులు తెలుగు భాషని చదవకూడదు అనే సంకుచిత చిత్త ప్రవృత్తిని విమర్శించారు. చౌదరిగారు మానవతా దృక్పథంతో సర్వమానవ సమతాధర్మాన్ని నెలకొల్పాలని మరో ప్రపంచాన్ని సృష్టించాలని ఆశించారు 'భగవద్గీత' లో పల్నాటి చరిత్రను జోడించి బ్రహ్మనాయుడుని శ్రీకృష్ణునిగా మలచి మానవులందరూ ఒక్కటేనన్న భావాన్ని అభివర్ణించారు.

---

1 త్రిపురనేని రామస్వామి చౌదరి, సూతపురాణం.

బ్రహ్మనాయని పల్నాటి కృష్ణునిగా, నాగసానిని ద్రౌపదిగా పల్నాటి వీరులని భారత వీరులుగా పోల్చి చూపారు.

హేతువాద దృష్టికి దర్పణం వంటిది భగవద్గీత. గీతాన్ని చారిత్రక దృష్టితో పరిశీలించి సత్యదృష్టితో వీక్షించి మానవతా విలువలు పెంపొందించాలని ఆశించారు. శాస్త్రాలననింటిని చదివి శాస్త్రీయ దృక్పథంతో నిజానిజాలని మథించి సత్యాన్వేషణ కొనసాగించాలని అది లేనినాడు ప్రజలు మౌఢ్యాంధకారంలోకి దిగజారి పోతారని సంఘవ్యవస్థని అధిక్షేపించారు.

వర్ణ ధర్మాల నాశ్రయించి పుట్టుకతో వచ్చిన అధికులని అనాధికులని నిర్ణయించడం అధర్మమని సంఘాభివృద్ధికి ఆటంకాలుగా నిలిచే సంఘవ్యవస్థని, వర్ణ వ్యవస్థని ధిక్కరించి సర్వ మానవ సమతా ధర్మాన్ని నెలకొల్పాలని కాంక్షించారు. ఈ భావాలనే వ్యక్తపరుస్తూ, బ్రహ్మనాయుడు బాలచంద్రుని యుద్ధోన్ముఖుని కమ్మని ప్రోత్సహించాడు. రామస్వామి హేతువాద దృక్పథానికి నిదర్శనం బ్రహ్మనాయడి ఉపదేశాలు.

" ఒక్క జాతియం దుద్భవ మొంది కూడ
స్పర్శ దోషంబు దృష్టి దోషం బటంచు
బతికెమ్మె పోషుచుండె బ్రాహ్మణ్య మగుచు
వెలుగు జాతి ప్రవృత్తి వలదే చెప్పుమ " 2

- భగవద్గీత

---

2 త్రిపురనేని రామస్వామి చౌదరి, భగవద్గీత, నవోదయ పబ్లిషర్స్ విజయవాడ, ప్రథమ ముద్రణ 1941, ద్వితీయ ముద్రణ 1959 పే. 86

అని విశ్వరూపసందర్శన సందర్భంలో ఆనాటి వ్యవస్థలోని సంకుచిత మనస్తత్వాన్ని మెచ్చు బుద్ధిని, జీవచ్ఛవాలా బ్రతుకుతున్న మానవజాతిని నేలమట్టం చేసి సరికొత్త పునాదులతో వెలుగు బాటని పునస్సృష్టించాలని కలలుగన్నారు. మతం మోసమని, ధర్మవేదనకు మూలమని భావించారు. కులమత వివక్షత లేనివాడు మారణ కరములుండవని అరదరి కులమొకటేనని మానవులందరూ ఒకటేనని ఉద్ఘాటించారు.

" సూతాశ్రమ గీతాలు " లో యాంత్రిక నియమానరణ వల్ల చిత్తశుద్ధి కలుగదని హెచ్చరించారు.

" పొద్దు పొడవకుండ నిద్దురం మేల్కొంచి
బుడిగి బుడిగి నీట మునిగి మునిగి
మొగము నిండ బూది పూసిన మాత్రాన
గుమట బడునె మనసు కుప్పుసామి " 3

కుప్పుసామి శతకము

నీట మునిగినా శరీరానికంటిన బాహ్య మలినం పోవచ్చు గాని మనస్సులోని మలినం నీట మునగదని వాటిలో జీర్ణించిన న్యూనతాభావాలని, మూఢ విశ్వాసాలని నిర్మూలించి మానవత్వపు విలువలు పెంపొందింపచేయాలని ఆశించారు. భావ విప్లవాన్ని ప్రోత్సహించిన రామస్వామి జీవహింసని, అసూయద్వేష గుణాలని ఖండించారు. జీవహింస చేసి నైవేద్యమును కంటె, సత్యమందు గూడ బుట్టు పోరు జీవహింసమని జీవింపరాదికో" అని అహింసాతత్వాన్ని ప్రబోధించారు.

---

3 త్రిపురనేని రామస్వామి చౌదరి, శతకాలు - గీతాలు, సరళ సాహిత్యసరాలు సరళా పబ్లికేషన్స్ తెనాలి, 1971 పే. 7

గుడిగోపురాలని దర్శించే మానవులు చెప్పు పాపమేదో చేసియుంటారని, భగవద్భక్త వేషభూషణంగా ధరించి తిరిగేవారు పాతకులని, నుదుటిపయి వింత వింత బొట్టులతో తిరిగే మానవులు వింత మానవులని, మనస్సాక్షి సన్నగిల్లిన జనాళి అని భావించే రామస్వామి చౌదరి భావనిష్ఠాగ్ని స్పష్టమవుతుంది. " కవిరాజుగారు విప్లవ భావములను బ్రదర్శించినను బూర్వమహాకవులు రచనలు బఠించుట యందు మాత్రముపేక్ష ప్రదర్శించి యుండలేదు "

జీవకారుణ్య సిద్ధాంతాన్ని సమర్థించిన మానవతావాది త్రిపురనేని రామస్వామి చౌదరి. వీరి గీతాలు వేమన నీతి పద్యాల్ని తలపింపచేస్తాయి. 'మానవా' అనే మకుటంతో రచించిన మరో శతకం 'ధూర్త మానవా' మూఢ విశ్వాసాలని మూర్ఖంగా నమ్మించే మానవులు మరబొమ్మల వంటి వారని దేవుని పేరిట జరిగే అన్యాయాల్ని వ్యంగ్యంగా నిరసించారు. జాతి భేదాలు మానవకల్పితాలని, కుల వివక్ష దోషాన్ని మానవులు దేవునికి అంటగడుతున్నారని ఆ దేవుడే ధూర్త మానవుడిని హెచ్చరిస్తున్నాడు

" ఏ నాడు జాతికూడు భువి
యుంచను మిక్కిలి తక్కు వాటులన్
హీనముగాగ జాతునని
యెవ్వరు చెప్పిరి నీకు నంచకా "

మానవులందఱన్ సరిస
మానులుగా రొకో నాకు ? నాయురే
మానక నేవ యిట్టి యవ
మానము చేసెదే ధూర్తమానవా " 4

---

4. త్రిపురనేని రామస్వామి చౌదరి, కవిరాజు - శతకాలు గీతాలు, సరళ సాహిత్య సరాలు - 7 సరళా పబ్లికేషన్స్, తెనాలి 1971 పే. 33

సమాజంలోని మూఢ విశ్వాసాల్ని, దురాచారాల్ని ఖండించి దేశపురోగతికి, నవ సమాజ నిర్మాణానికి పూనుకున్న రామస్వామి గారి మానవతావాద దృక్పథం, హేతువాద దృక్పథం, సేవకార్య భావం, స్వేచ్ఛా ప్రయత్నం వ్యక్తమవుతాయి.

చెట్లు చేమల్ని క్రిమికీట కాదుల్ని తాకినంతనే లేని మైలతన జాతి మానవుడిని తాకినంతనే మైలపడిపోయినన్న తలంపు మానవుని సంకుచిత మనస్తత్వానికి నిదర్శనం.

" పసులను, చెట్లు చేమలను
పక్షితతిన్, గ్రిమి కీటకాదులన్.
బుసుకున దాకినంత దల
పోయవు స్నానము మాట, కాని, మా
నిసి నిను దాకినంత దల
పింపగ స్నానము ధర్మ మార్గమే " [5]

- ధూర్త మానవా

" నీ పదముసోద నా బ్రతుకు
నిల్పెనె చెప్పుమ ధూర్త మానవా " [6]

దేవుని పేరుతో మానవుడు చేస్తున్న మోసాలని వర్ణించి మానవులు, దేవుడికి భిన్నరూపాలని శ్రీదశావతారాలుకి అంటగట్టి పుట్టించి పురాణాలని, గాథలని అంటగట్టి తనను పరాభవిస్తున్నారని దేవుడు మానవుడిని సంబోధించాడు. వ్యంగ్య గర్భిత రచనా చమత్కృతి కవిరాజు కవితలో అడుగడుగునా స్ఫురిస్తుంది. హేతువాద దృక్పథమున్న మానవతావాది కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి.

---

5, 6 త్రిపురనేని రామస్వామి చౌదరి, కవిరాజు - శతకాలు - గీతాలు, సరళ సాహితీ సరాలు - 7 సరళా పబ్లికేషన్స్, తెనాలి, 1971 పే. 34 మరియు 38

'మరణం లేని మానవత్వాన్ని కామించు కవితా తృష్ణే నేను మోయించిన వ్యధా తంత్రులే ఖండకావ్యాలు' అని నవయుగ కవి చక్రవర్తి, గుర్రం జాషువా తన కవితకి పట్టుకొమ్మగా నిలిచినది మానవత అని పేర్కొన్నారు. జాషువలోని ఆత్మకథ ఆవేదనా స్రవంతి జీవితంలో తానెదుర్కొన్న తిరస్కృతులు పురస్కృతులు వీరి కవితా వికాసానికి ప్రేరకాలు. అస్పృశ్యత అసమానత లేని సమ సమాజ నిర్మాణానికి తన కవితని సాధనంగా చేసుకున్న మానవతావాది జాషువా.

కరుణరస ప్రధానమయిన జాషువా కవిత్వం 'కరుణ వీరరస' ప్రధాన మయినదని డా. సి. నారాయణరెడ్డి పేర్కొన్నారు.

సమతకు సంకేతంగా స్మశాన వాటిని పేర్కొన్నారు. అస్పృశ్యత లేని చోటు స్మశానమని, స్మశానంలో సమాధులపయి వెలుగుతున్న దీపాలు ఏ అభాగ్యులో మరణించిన తమ పుత్రులకోసం విడిచిన హృదయావేదనలని కవి అభివర్ణించారు. ఎంతటి మహాను భావులయినా ప్రకృతిలో కలిసిపోవలసిన వారేనని వెల్లడించారు.

" ఇట నస్పృశ్యత సంచరించుటకు దావేలేదు, విశ్వంభరా
నటనంబున్ గమనించి గర్భమున విన్యాసంబు గావించి, యు
త్కటపుం బెబ్బులి గూడ మేకనొక ప్రక్కన్ జేర్చి జోకొట్టి యా
జటు గల్పించె నభేద భావమును, ధర్మం బిందు గారాడెడిన్ "

– శ్మశాన వాటి

స్మశానంలో సమానతకి తావులేదు. అసమానతలని తనలో ఇముడ్చుకొని సమానతని చేకూరుస్తుంది. స్మశానవాటిక. క్రూరమయిన పులిని, సాదుజంతువయిన మేకని

---

జీ. జాషువా, ఖండకావ్యము మొదటి భాగము, హేమలతాలవణం
విజయవాడ, 1982, పే. 28

పక్షి, పశువు నీ ఆకొట్టి ఊరట కలిగిస్తుంది. విశ్వంభరలోని నటనలన్నిందిని తనలో దాచుకుంటుంది. హెచ్చుతగ్గుల కిక్కడ చోటు లేదు. అస్పృశ్యత మరి లేనేలేదు. అసమానత లేని సమాజానికి, సమతాధర్మానికి ఇది నెలవు. ఈ సమతాన్ని మానవ జగత్తులో కూడా సాధించడం మన ఆదర్శం, కర్తవ్యం.

జాతీయోద్యమ సమయంలో కులవ్యవస్థల పట్టింపులు సమసిపోలేదని 'పూర్వపుం బెద్దరికంబు మెచ్చుకొని పిల్లలతో సుఖింతునందునా' అని భరత భూమిని ప్రశ్నిస్తున్నారు. భారతభూమి కుల వ్యవస్థని ఇంకా అంటిపెట్టుకొని ఉందని కులమత భేదాలు సమసిపోలేదని కవిగను కూడా కులంతో కొలిచే దుస్థితి ఏర్పడిందని సమతాదృష్టి లోపించిందని 'సమదృష్టి' అనే కావ్యఖండికలో తమ ఆత్మ సంక్షోభాన్ని వ్యక్తం చేసారు. 'పంచముడనే ఖండికలో'

'' ముసలివాడైన బ్రహ్మకు బుట్టినారు
నలువురు కుమారులనుట విన్నాముగాని
పసరము కన్న హీనుడ భాగ్యుడైన
హైందవ కులస్థు డెవ్వరమ్మా, సవిత్రి '' [2]

\- పంచముడు

అని పసరముకన్న హీనుడయిన పంచమకులస్థుడెవడని హేతువాద దృక్పథంలో భారత మాతని ప్రశ్నిస్తున్నారు. నాలుగు వర్ణాలుగా చీలిన హిందూవర్ణ ధర్మంలో ఈ పంచమ హైందవ కులస్థుడెవడని కులవ్యవస్థలోని సంకుచిత దృష్టిని విమర్శించారు. హరిజనోద్ధరణ కార్యక్రమంలో పెద్దతలలు వెనుక ముందాడుతున్నాయని వ్యంగ్యార్థాన్ని

---

2 జి. జాషువా, ఖండ కావ్యము, రెండవ భాగము, హేమలతా లవణం, విజయవాడ 1979, పే. 35

స్ఫురింపజేసారు. 'గుసగుసలు' 'ఇందిగుట్టు' అనే కావ్యఖండికల్లో, పంచమకులంలోని ఉపజాతులని, అభిప్రాయభేదాన్ని ఖండించారు.

"దేవుడొకడు, మాకు దేవళంబులు రెండు,
దేశమొకటి, మాకు తెగలు రెండు
మాటవరుస కొక్క మతమందుయే కాని
కుల సమస్య వచ్చు కుమ్ము దుమ్ము" [3]

ఇందిగుట్టు

వేదోపనిషత్తులలో, బ్రాహ్మణారణ్యకాలాలో మాదిగలున్నారా అని ప్రశ్నిస్తూ, పంచముడు ఎక్కడి వాడని అడుగుతున్నారు. పంచమ జాతిలో మాల మాదిగ అనే రెండు తెగలవారున్నారని ఒకే మతం, ఒకేజాతి అని మాటవరుసకే అంటాంగాని కుల సమస్య తలెత్తినప్పుడు కుమ్ములాట తప్పదని వ్యంగ్యంగా పలికారు. హిందూ మహమ్మదీయుల మతకలహాలకు కలతచెంది 'లోపము' అనే కవితాఖండికను రచించారు. విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని ఆశించారు.

"గాంధీ కర్మంది బ్రహ్మపదాను వర్ములెటు నిర్వర్తించి సంధింతురో పొందే రెండు మతాల వారలపు ?" అని జాత్యాభివృద్ధికి పునాదిరాయిగా నిలిచే సౌభ్రాతృ దృక్పథాన్ని ప్రబోధించారు. కుల మతాలు గీచుకున్న గీతల పంజరాన పట్టుబడని విశ్వనరుడు జాషువా. కులాతీత మతాతీత విశ్వంకోసం, మానవతా లక్ష్యం కోసం, మానవతా ధర్మ సంస్థాపన కోసం త కలం పట్టిన కవిసార్వభౌముడు జాషువా.

---

3 జి. జాషువా, ఖండకావ్యము, నాల్గవ భాగము, హేమలతా ముద్రణం
విజయవాడ, 1980, పే. 36

" కులమతాలు గీచుకొన్న గీతల జొచ్చి
పంజరాన గట్టువడను నేను
నిఖిలలోక మెట్లు నిర్ణయించిన, నాకు
తరుగులేదు. విశ్వనరుడ నేను " [4]

నేను

'సంస్కృతి', 'సంఘము', 'సదాచారము' వ్యంగ్య ప్రధానంగా రచింపబడిన కవితా ఖండికలు హైందవ సంస్కృతి పేరుతో జరుగుతున్న దురాచారాల్ని, దోపిడీ వ్యవస్థలో జరుగుతున్న సంపన్నుల సదాచారాలనబడే దురాచారాల్ని, సంఘ సంస్కరణ కార్యాల్ని నిరోధించే సంఘ విద్రోహక శక్తుల్ని ఖండించారు. జాషువా తన కవితాతత్వాన్ని గురించి ఈ విధంగా తెలియజేసారు.

" తలిదండ్రి లేని బిడ్డల జూచి కన్నీరు
దానంబు చేయు నేత్రములు నావి
జంపు కోవిది గల్గు స్వామిభక్తిని మెచ్చి
తృప్తినందెడు నవ్యదృష్టి నాది

సకల కార్మిక సమాజముల శోషిత కథా
నవను లాలించు కర్ణములు నావి
చెరిన చిన్నల దురాగతములు ఖండించి
కనికార మొలికించు కలమునాది " [5]

---

4 డా. జాషువా, ఖండకావ్యము - ఐదవ భాగము, హేమలతా లవణం విజయవాడ 1979 పే. 2 మరియు 3

మానవతా దృక్పథానికి ఈ ఖండిక మచ్చుతునక. మానవతా దృక్పథాన్ని జీవకారుణ్యాన్ని సూచించారు. మతమౌఢ్యాన్ని, వర్ణ వ్యవస్థని నిరసిస్తూ, అంటరాని తనమనే అడుసులో దిగబడ్డ సోదరులకి చేయూతనివ్వాలని, సర్వభూములూ సౌఖ్య సౌగంధ్యంతో నిండి పోవాలని, మానవతాధర్మ నెలకొన్న సార్వభౌమిక వ్యవస్థ విలసిల్లాలని ఆశించారు.

లైకా, జాకి, గోవు అనే కవితా ఖండికలు జాషువాలోని జీవకారుణ్య తత్వానికి నిదర్శనాలు. రష్యన్ శాస్త్రజ్ఞులు రోదసీయాన ప్రయోగంలో 'లైకా' అనే శునకం యంత్రమానుల అజ్ఞని 'శిరాస మల్లెపూదండగ దాల్చి' జగతికి అఖండ ఘనతని చేకూర్చి అసువులు కోల్పోయింది. మానవులకు గుండెలు లేవని, మానవత లేదని విమర్శించి లైకాకి నివాళులర్పించారు.

" ఆకసపు బాటసారి
లైకా నీ మరణ మొక యలంకృతి, రష్య
రాకెటు సృష్టి చరిత్రకు
నీ కిదె మా నేడి కంటి నీటి నివాళుల్ " 6

- లైకా

'మృత్యువు' అనే ఖండిక 'స్మశానవాటి' ని తలపింపచేస్తుంది 'నరజన్మంబను వ్యాధి బాధల కఖండంబైన దివ్యౌషధంబు మృత్యువు' అని తరతమ భేదాలకు తావులేదని వ్యక్తపరచారు. నిత్యం కుమ్ములాడే నరులని చూసి 'పుచ్చెలు' నవ్వుతున్నాయని హేళన చేసారు.

---

6 జి. జాషువా, ఖండకావ్యము - ఆరవ భాగము, హేమలతా లవణం, విజయవాడ, 1980 పే. 36

" ఆరడుగుల్ ధరాశకల మాస్తి గడించి అనంత దీర్ఘ ని
ద్రారతులైన వీరిది యథార్థ నివాసమటంచుం చెప్పుచు
న్నారు. నిరక్షరంబున నినాద విహీన విచిత్ర భాష వే
మారును విశ్వమానవ సమాజముతో చితి నగ్ని జిహ్వలన్ " 7

- మృతులు

మృతుల చితిపయిన అగ్ని జిహ్వలు మానవులందరికీ స్మశానమే యథార్థ నివాసమనే సత్యాన్ని మానవ సమాజానికి నిత్యం సూచించే యథార్థ సత్యం.

విశ్వప్రేమకి, మహిత శాంతికి స్వాగతం పలికి విశ్వ మానవ కల్యాణాన్ని ఆశించారు. జాషువా తన కావ్య ఖండికల్లో పురాణ ప్రతీకలని ఆలంబనగా చేసుకొని వర్ణ వ్యవస్థని ధర్మాధర్మాలని విమర్శించారు. హేతువాద దృక్పథంలో భారతవీరుడు, రాజ రాజు, భీష్ముడు, శ్వసారథ్యము, పశ్చాత్తాపము, ఆశ్వాసము, చనవు వంటి కావ్యఖండికల్ని అభివర్ణించారు.

సాంఘిక దురాచారాలకి బలయిన పడతి మృత్యాంతాన్ని ‘ స్వప్నకథ ’ లోని కవితా వస్తువుగా, దారిద్ర్యం, అస్పృశ్యతలకి ప్రతీకగా అనాథ స్త్రీ మృత్యాంతాన్ని ‘ అనాథ ’ కావ్యంలోని కవితా వస్తువుగా స్వీకరించారు. ‘ అనాథ ’ కావ్యంలో దోపిడీ వ్యవస్థని, అస్పృశ్యతా దోషాన్ని అధిక్షేపించారు. ‘ కష్టాలలో ఉన్న సోదరమానవుని చూచి ఒక కన్నీటి బొట్టును రాల్చడమే మానవత్వమని అన్ని మతాలు ఉద్ఘోషిస్తున్నవి. అదే పరమధర్మమని ఎలుగెత్తి చాటుతున్నవి. మాధవ సేవకన్నా మానవసేవే సర్వోత్కృష్టమన్న భావాన్ని ఈ ఖండకృతిలో ప్రతిపాదించినాడు. ఆ జీవకారుణ్యమే ఈ ఖండ కావ్యానికి

---

7 జి. జాషువా, ఖండ కావ్యము - ఏడవ భాగము, హేమలతా లవణం, విజయవాడ 1980, పే. 12

ప్రాతిపదిక '' [8]

కాళిదాసుని మేఘసందేశాన్ని మనస్సులో దంచుకొని ' గబ్బిలము ' నే కావ్య రచనకి పూనుకున్నారు. కాళిదాసుని మేఘసందేశంలోని నాయకుడు మేఘాలని రాయబారిగా తలచి ప్రణయ సందేశాన్ని తెలియజేస్తాడు. గబ్బిలం కావ్యంలోని నాయకుడు సమాజంలోని అసమానతలని చవిచూసిన కవియే తన హృదయ ఆవేదనని, అస్పృశ్యతా సందేశాన్ని గబ్బిలాన్ని రాయబారిగా తలచి ఈశ్వరునికి విన్నవింపుమని అర్థిస్తాడు. అరుంధతీ సుతుడు పంచముడు గబ్బిలానికి ప్రతీక. గబ్బిలం ఏ విధంగా అటు పక్షి జాతికి ఇటు మృగజాతికి చెందదో, ఆవిధంగానే పంచముడు కూడా సమాజం నుండి వెలి వేయబడ్డ అస్పృశ్యుడని, భారత హైందవ సంప్రదాయంలోని చాతుర్వర్ణ్యాలకు చెందని పంచముడని భావించవచ్చు.

సమత, సఖ్యమనే మాటలు పెదవిజారిన మాటలు. కట్టుబాట్లు, చట్టాలు, బంధనాలు, ధర్మాలు, దయారసాలు, మొసలికన్నీళ్ళు, మతస్వభావం విచిత్రమయినదని సర్వసమత్వం కేవలం భ్రాంతి పూరితమయినదని వీరి భావం. మత వైషమ్యాలు ఐకమత్యానికి అవరోధాలు.

'' ధర్మ సంస్థాపనార్థంబు ధరణి మీద
అవతరించెద నసే నబ్జనాభుని తండ్రి
మునుపు జన్మించి నెన్ని కెత్తినది లేదు
నేడు జన్మింపకున్న మునిగినది లేదు '' [9]

---

8 డా॰ బి॰ భాస్కర చౌదరి , జాషువా కృతుల సమాలోచన, ప్రథమ ముద్రణ 1982 పే॰ 171

9 జి॰ జాషువ, గబ్బిలము - రెండవభాగము, వేములలా లవణం, విజయవాడ 1982 పే॰ 71

సాధు రక్షణార్థం, దుష్టవినాశనార్థం, ధర్మ సంస్థాపనార్థం దేవుడు ప్రతియుగంలోనూ అవతరిస్తాడనే భగవద్గీత శ్లోకానికిది వ్యంగ్యార్థ రచన. మునుపు అవతరించి చేసిందేమీ లేదని నేడు జన్మించి చేసేదేమీ లేదని - ఆనాడెటులో - ఈనాడట్లేనని వ్యంగ్యార్థాన్ని స్ఫురింపజేసారు.

భారతంలో పంచమునికన్న హీనమయిన జీవి మరొకటి లేదని హృదయావేదనని వ్యక్తం చేసారు. మనిషిలోని మానుషత్వం జంతుత్వమయి పరిణమించిందని ఆక్రోశించారు. మనుష్యుని పీల్చి పిప్పి చేసే దురాచారాల్ని నేలమట్టం చేయని చదువులెందుకని ప్రశ్నిస్తున్నారు. మానవత్వాన్ని నేర్పలేని చదువులు అజ్ఞానాన్ని పారద్రోలలేని చదువులు రిక్త చదువులేనని విమర్శించారు.

'గబ్బిలము' కావ్యం మానవతా దృక్పథానికి ప్రతీక. హృదయంలేని లోకంలో శక్తిగలవానిదే పైచేయి. కర్మ సిద్ధాంతాన్ని బోధించి గర్భదరిద్రుల నోరు కట్టివేస్తున్నారని, సమతలేని సమాజాన్ని శ్రీమంతునికి గర్భ దరిద్రునికి మధ్యనున్న తారతమ్యాన్ని వేలెత్తి చూపించి సనాతన భారత హైందవ సంప్రదాయాన్ని విమర్శించారు. పాముకు పాలు చీమకు పంచదారనిచ్చే కర్మభూమిలో పుట్టిన పురాతన ధర్మదేవత కూడా పంచముడి ఉనికికి ఉలికిపడటుందని వ్యంగ్య ప్రధానంగా చిత్రించారు.

రెక్కల కష్టంతో సస్యరమను పండించి లోకానికి కూడు పెట్టేవాడు, భారత వీరుల పాదాలు కందకుండ చెప్పులు కుట్టి జీవించే గర్భదరిద్రుని నెత్తురుని పీల్చి దరిద్రదేవత జీవిస్తుంది. అస్పృశ్య జీవికి భారత భూమి ఋణపడి ఉందని భావించారు. సహనం గల సనాతన సంప్రదాయ ధర్మదేవత కూడా హరిజనుని గాలి సోకితే ఉలికి పడే జబ్బున్నదని

---

1. జి. జాషువ, గబ్బిలము - రెండవ భాగము, హేమలతా లవణం, విజయవాడ, పే 7

" ఆ యభాగ్యుని రక్తంబు నాహరించి
యినుప గజ్జెల తల్లి జీవనము సేయు
గసరి బుసకొట్టు నాతని గాలిసోక
నాల్గు పడగల హైందవ నాగరాజు " 10

భారత హైందవ సంప్రదాయంలోని చాతుర్వర్ణాలు నాల్గుపడగల నాగరాజుగా కవి భావించారు. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులనే చాతుర్వర్ణాలవారు హరిజనుని గాలిసోక గానే బుసకొట్టెదరని, ధర్మ దేవతకూడా అసహనాన్ని ప్రదర్శిస్తుందని వర్ణించారు.

" ఏ నాడు మా కావ్య సృష్టి కర్తల నిహార
విశ్వసౌఖ్యము నాలపింపగలదో
ఏనాడు మా జాతి దృష్టి మాంద్యము వాసి
చుట్టు పక్కల దేరి చూడగలదో " 11

మానవతా దృక్పథంతో విశ్వ సఖ్యాన్ని ఆలపించే కవిసృష్టి కర్తల కోసం, సంకుచిత స్వభావంలేని జాతి కోసం, హేతువాద దృక్పథంగల చదువుల కోసం నిరీక్షించారు. కావ్య సృష్టికి కులమతాలు, అవసరం లేదని అసమానత లేని జాతి ఆవిర్భవించాలని ఆశించారు మతాలు అనైకమత్యానికి కారణాలని భావించారు.

" మనుజులార మాది ఘనమైన మతమని
ఒకరి నొకరు దూరి యుగ్గడింప
వెర్రి మతము లిట్లు వేవేలు సాగిరా
మార్గమేది యైకమత్యమునకు " 12

---

10. డా. జాషువ, గబ్బిలము - 1, హేమలతా లవణం, విజయవాడ 1982 పే. 10
11. డా. జాషువా గబ్బిలము, రెండవభాగ, హేమలతా లవణం, విజయవాడ 1982 పే. 56
12.

శివునికి విన్నవింపుమని సర్వదరిద్రుడు అర్థించాడు 'వాని సందేశ ఫలితంగా నాల్గు మూలలనుండి ప్రసన్న వాయువులు వీవసాగినవి. దేవాలయ ప్రవేశ, హరిజనోద్ధరణ మని గాంధీజీ చరకార్యాంకరణము శ్రవణ శుభగంగా గానము చేసినది. సర్వ సమత్వం సర్వ సమతను మంగళారావాని భరతదేశం వెళ్ళ వేయసాగింది.''[13] కులమతాల కతీతమయిన మానవతని ప్రదీపింపజేస్తూ, సంఘసంస్కరణ కోసం కలంపట్టిన జాషువా 'గబ్బిలంబులను శాశ్వంబుగ్ ప్రబోధించు' మానవతా స్రష్ట.

పేల పాంథులకి జరిగిన సంవాదమే 'కాందిశీకుడు' కావ్యంలోని కథావస్తువు. ప్రేమ, శాంతి అహింస ధర్మ సత్యదయాల ఉన్నతిని తెలియజేస్తుంది కావ్యం. ప్రేమతత్వం దివ్యమయిన శక్తి, వసివాడని ప్రేమ రసవాహినులు వెల్లివిరిసే చోట సమత ఉంటుందని వీరి భావం. మానవులలో విశ్వసౌభ్రాతృత్వం, ఐకమత్య భావం, సమతా దృష్టి కొరవడిందని విశ్వసించారు. ప్రతిదానితో సరిపుచ్చుకొనే గుణమున్నవారు చిత్రమయిన వ్యక్తులని చిత్రమయిన మనస్తత్వానికి బానిసలవుతున్నారని భావించారు. శాంతి సత్యధర్మ దయాగుణాలు విశ్వమానవ కల్యాణానికి దోహదాలని అభినుతించారు.

'' పంచ భూతాత్మకంబైన ప్రకృతి సుఖము
ననుభవించెడు హక్కు మర్త్యునకె కాదు
కలదు ప్రతి చిన్ని ప్రాణభృత్తులకు గూడ
బలము గలదంచు దోచి నలుపదగదు '' [14]

ప్రకృతిలోని సుఖాన్ని కేవలం మానవుడికే కాదు ప్రతి జీవికి అనుభవించే హక్కుందని బలముందని దోచి చెయ్యడం సమంజసమయినది కాదని జీవకారుణ్య దృక్పథాన్ని వెల్లడించారు

---

13 జి. జాషువా, గబ్బిలము - రెండవభాగము - [illegible], 1982

14 జి. జాషువా, కాందిశీకుడు, వేములా లేఖనం, విజయవాడ 1980 పు. 43

" కులముల వారిగా ప్రజలకున్ మరియాదలు పంచి పెట్టినం
గలహము లుండబోవని యొకానొక వర్గము వారు పాయముల్
బలుకుదు రైకమత్య బలవద్ఘనరజ్జువు నుండి భిన్నమై
కలిగిన నూలుపోగులకు తీరవు చిక్కులు రాకపోవునే " [15]

వివిధ మతాలకి నెలవయిన ఈ దేశం ఐకమత్యంతో ప్రవర్తించాలని ఆశించారు కవి. కులాలవారిగా ప్రజలకి మర్యాదలు పెంచిపెట్టి ప్రవర్తించినట్లయితే కలహాలుండవని అందరూ సుఖంగా ఉంటారని భావించడం జాషువాగారికి సమ్మతంకాదు. మత సామరస్యం లేక మతంపేరుతో మానవులు తమతోటి మానవులతో కలవక ఎడంగా బ్రతుకుతున్నారు. మానవత్వాన్ని హృదయంలో బంధించి సంకుచిత స్వభావంతో మెలగుతున్నారు.

స్వచ్ఛందత, దయాగుణం, ప్రత్యుపకార దివ్యగుణం, పరిపూర్ణ మానవత్వంలో ప్రస్ఫుటమయ్యేటట్టి జయింపే గొప్ప దివ్యత్వాన్ని మానవునికి ప్రసాదించి 'కొత్తలోకాన్ని' సృష్టించుమని వేడుకున్నారు. గాంధీ మహాత్ముని వలన సృష్టిలో కొంత సాధించెయి మానవత సిద్ధింపదని భావించారు.

" జారిపెర చేత నీ కడ
జారిని పీడింపు నంటూ బాధ్యం బేదో
కలిగ నయమ్మె స్వరా
రాత సుఖం బనరె మానవత సిద్ధించెన్ " [16]

---

15 జి. జాషువా, స్వయంవరము, డి. వేంకటేశ్వర అండ్ కో, తెనాలి 1950
16 జి. జాషువా, ముసాఫరులు, హేమలతా లవణం, విజయవాడ, 1982 పే. 17

సత్యాహింసలు గాంధీజీ ప్రతిపాదించిన ప్రధాన సిద్ధాంతాలు. ఈ రెండు తత్వాలు లోకంలో దివ్యజ్యోతులుగా వెలిగి విశ్వ మానవ సౌభాగ్యాన్ని సర్వమత సామరస్యాన్ని జాతి శాశ్వత సఖ్యాన్ని ఉద్ధరిస్తుందని ఆశించారు.

" నిజమునకు కులమతంబులు
సృజించలే దీశ్వరుండు హిందూసఖుడే
గజిబిజికి కారణంబని
గుజగుజలు పురాణ శాస్త్ర కవి ధ్వంసంమున్ " [18]

ఆదినుంచి కులమతాల ప్రసక్తిలేదని పురాణ శాస్త్రాలు ఈ వివక్షతను కల్పించాయని ఉద్ఘోషించారు. త్రిపురనేని రామస్వామి చౌదరి 'ధూర్త మానవా' అనే కవితాఖండికలో ఈ భావాన్నే స్ఫురింపజేసారు. కులవివక్షగ మానవ కల్పితాలని ఆ దోషాన్ని దేవునికి అంటగట్టి సృష్టిలోపంగా భావిస్తున్నారని, ఈ కారణంగా దేవుడిని దూషిస్తున్నారని గర్హించారు. చౌదరిగారు 'జీవరహితంబగు బొమ్మకు సింధువాకిళుల్ పొలమును బోటునిచ్చెడి పాబుద్ధవదాన్యుల' ని విమర్శించారు. ఈ భావాన్నే జాషువాకూడా ఉద్ఘాటించారు. 'గబ్బిలము' కావ్యంలో 'ప్రతిమల పెండ్లి సేయుటకు వందలు వేలు వ్యయించు గాని దుఃఖితమయున్నైన పేదల ఫకీరుల శూన్యములైన పాత్రలనే మెతుకు విదల్పదీ భరతమేదిని', అని ప్రతిఘటించారు. ముప్పది మూడుకోట్ల దేవతలు ఎగబడ్డ దేశమని, ఈ దేవతలు శ్రమజీవుల రక్తధారలనుండి ఉత్పన్నమయిన సంపదని అనుభవిస్తున్నారని ఆక్షేపించారు. 'ఈ సంస్కృతి ధ్వంసమయి భాగ్యవిహీనుల కన్నీటి సేరదములు పెనుగున్నై దేశమును కాల్చివేయునని' హెచ్చరించారు. త్రిపురనేని రామస్వామి చౌదరిగారికి, జాషువా

---

18 జి. జాషువ, బాపూజీ, హేమలతాలవణం, విజయవాడ, 1983 పే. 25

కవికి హేతువాద దృక్పథం అలోచనాపరోకి మూలం. సంఘ సంస్కరణ వీరిరువురి లక్ష్యం.

" ఎంతటి దాస్యమేని సహియింతును గాని సహింపజాలనీ
స్వాంత సహోదర ప్రబల బంధుర దాస్యము గబ్బిలాలకు
ధ్వాంతములైన వేల్పుల సుధా భవనాలకు దూరమైన నా
సంతతి నుద్ధరింపగల సత్పురుషుండుదయింపకుండినన్ " 19

స్వాంత సహోదర దాస్యాన్ని సహించలేమని తమ జాతి నుద్ధరింపగల సత్పురుషుడు ఉదయించాలని ఆశించారు. కులవాహినే ప్రళయం నవ ఖండంలో ఉండకూడదని బడుగువర్గాల వారికి కూడా ఉన్నతస్థానాన్ని కల్పించే మరోప్రపంచం కోసం సముజ్జ్వల భవిష్యత్తు కోసం కాంక్షించారు. కవిజాషువ.

" కులమత విద్వేషంబుల్
కలహాపని తావులే కళారాజ్యంబుల్ " 20

పంచమవారిని హేయంగా పరిగణించే అగ్రకులస్థులని వారి సంకుచితదృష్టి కళారాజ్యంలో కూడా అవరోధకాంగా నిలిచాయని సంకుచిత భావం నశించిననాడు కళారాజ్యం జీవంల పోసుకొని స్వర్గ సామ్రాజ్యంగా వెలుగొందుతుందని భావించారు. సమతకి ప్రతీక స్మశానవాటిక అని భావించిన జాషువ కులమతభేదాలు ఎన్నటికీ నశించిపోవని ఆక్రోశించారు. " నలుపు తెలుపు రంగు భేదాలు ఘరానా చచ్చియున్ ' పాలరాతి గద్దలలో తెల్లవారి సమాధులు ఘాదేవిని కంచుకోరాలా నోరి నిలిచి ఉన్నాయని, సర్వసమత్వానికి ప్రతీక కావలసిన స్మశానవాటిక కూడా తారతమ్యాన్ని సూచిస్తుందని ఉదాహరించారు.

---

19 జి. జాషువ, నేతాజీ, వేగులజా లవణం, విజయవాడ 1978 పే. 20

20 జి. జాషువ

జాషువ సార్థక న్యాయాన్ని, కవిత్వ ప్రయోజనాన్ని ఆశించిన కవి. జంపు బలిని, అస్పృశ్యతని, కులమతాల కుమ్ములాటని ఖండించిన మానవతావాది. 'విశ్వమానవ సౌభ్రాతృ, నిర్మల, నిర్భాతి సంఘం నా ఆదర్శం'' [21] అని విశ్వనరుడు జాషువ మానవతా సిద్ధాంతాన్ని ఘోషించారు.

జాషువ కవి కానే జి. జోసఫ్, కవి కూడ అస్పృశ్యతని గురించి విమర్శించారు. వసంతకుమారి, కన్నీటి కబురు, కటిక్కమంచి అనే కావ్యాలు వీరి ముద్రిత కృతులు. అస్పృశ్యత నివారణని, సంఘ సంస్కరణ భావాన్ని ప్రబోధించారు.

'ఆధునికాంధ్ర కవితాతత్త్వము' అనే ముద్రిత పియెచ్ డి., 1980 సిద్ధాంత వ్యాసంలో 'వసంతకుమారి' కన్నీటి కబురు' అనే కావ్యాలని జాషువా రచించినట్లుగా పేర్కొన్నారు.[9] ఉపయుక్త గ్రంథముల సూచికలో పిరదౌశి, స్వయంవరం, కన్నీటి కబురు, ముంటాజ్ మహల్, గబ్బిలము, బాపూజీ, కాందిశీకుడు, వసంతకుమారి, నా కథ మొదలయిన కృతులని జి. జోసఫ్ కృతులని సూచించారు[9]. జి. జాషువా, జి. జోసఫ్ కవులిద్దరూ ఒకరేనని భావించారు. ఈ కవులిద్దరూ వినుకొండ తాలుకా, గుంటూరు జిల్లాకి చెందినవారు గుర్రం జాషువ (1895 - 1971), గద్దల జోసెఫ్ (1910 - 1970) సమకాలికులు. వీరిరువురూ అస్పృశ్యతాభావ నిర్మూలనని ఆశించారు.

---

21 ఆంధ్రప్రభ సచిత్రవార పత్రిక 13-3-1963

9 డి. లలితకుమారి, ఆధునికాంధ్ర కవితాతత్త్వము, ముద్రిత సిద్ధాంత వ్యాసం విశాఖపట్టణము, 1980, పే. 203

బెజవాడ గోపాలరెడ్డి ( 1907 ) 'కాలవాహిని' కావ్యంలో 'కాలము' అనే ఖండిక మానవుడు దివ్య మానవుడుగా రూపొందాలనే భావం స్పష్టమవుతుంది ఈ భావం శ్రీ అరవిందుల దివ్య మానవావతరణ భావాన్ని తలపింపజేస్తుంది.

మానవత ఏ విధంగా పరిణమిస్తుందో ఊహా నేత్రంతో చూడాలని కాంక్షించారు. సమాజంలో వచ్చే మార్పుల్ని సూచించారు. మానవత్వపు స్వర్ణయుగాన్ని చూసారు. పదివేల ఏళ్ళకు మానవులలో మానవత్వం ఏ విధంగా ఉండాలో వర్ణించారు.

'' మానవత్వపు శత పత్రము
శత దళాలను విప్పాలే
మానవులే దేవతల్లె పోవాలె
అసురత్వము అడుగంటలె
ఉదార ఉదాత్త భావాలె స్థిరమ్మె పోవాలె
అదే మానవత్వపు స్వర్ణయుగం ''

- కాలము

భవిష్యద్దర్శనాన్ని ఊహా నేత్రంతో దర్శించిన వీరు మానవత ఏ విధంగా పెరిగిందో చిత్రించారు. మానవత్వానికి శైశవ నాటినుంచి ఎన్నో సోపానాలను ఎక్కుతూ క్రమేణ పెరిగిందని 'కాలపు ఆత్మకథ' లో చిత్రించారు.

---

1 బెజవాడ గోపాలరెడ్డి. కాలవాహిని, ఆంధ్ర సారస్వత పరిషత్తు. 1979 - పే. 26

శతాబ్దాల నుండి నిద్రమత్తులో ఉండి నేడు మేల్కొన్న సమాజం ముందడుగు వేయాలని మూఢాచారాలు, అస్పృశ్యతా భావం నశించి పోవాలని వాంఛించారు. 'మానవత కు బలహీనత కల్పించే విశ్వాసాలు నశిస్తాయని సర్వజన సమానత్వం రావాలని ఆశించారు.

జందెం సమానత్వపు సూచన కాదని హెచ్చు తగ్గుల కొలిచే కొలత బద్ద కాదని అది ఆగ్రహితమయినదని పురాతన భగ్నశేషమని ఖండించారు. నేటి సమాజంలో కుల తత్వాలు పోవాలని ఆశించారు. 'జందెం' గురించి విమర్శిస్తూ,

" శిథిల దుర్గము పై ఎగిరే జీర్ణ పతాక మది
బెజ్జము పడిన పడవ తెరచాప పేలి కది " 1

- జందెం

" హెచ్చుల ప్రకటించేదే
హెచ్చు తగ్గుల భేదము పోతేనే
హిందూ మతము పటిష్ఠమయేది " 2

జాతీయత కన్నా మతాని కన్నా భాష కన్నా కులమే గెలిచి తీరుతుందని ఎంత చదువు కున్న వారయినా కులానికి తలొంచుతారని వ్యంగ్యంగా వర్ణించారు.

---

1 బెజవాడ గోపాలరెడ్డి, ప్రసూన మంజరి, ఆంధ్ర సారస్వత పరిషత్తు, 1981 - పే. 4

2 బెజవాడ గోపాలరెడ్డి, ఆమె తళుకులు, ఆంధ్ర సారస్వత పరిషత్తు, - 1982 పే. 46

నది ప్రవహిస్తుంది. అది ప్రవహించని నాడు చెరువౌతుంది జనం కూడా అంతే. సమాజం ఒక జీవనది. ఆదర్శాలతో ఉత్తేజంతో ముందుకు సాగిపోవాలి.

"పాతకాలపు ఆచారాలను
గుడ్డి నమ్మకాలను విడువకపోతే
శైవాలదామ శృంఖలాలతో
పంకపూర్ణమై, దుర్గంధపూరితమైన
మడుగౌతుంది" [31]

\- మడుగు

పాతగోడలను కొత్త రంగులు వేసినట్లుగా గతాన్ని గురించిన ఊహాగానమే తప్ప ఈ శతాబ్దం ఏమి చేసిందన్న ఆలోచన లేదని విమర్శించారు. విశ్వవిద్యాలయాలలోని పరిశోధనా వ్యాసాలు సిద్ధాంత వ్యాసాలు బిరుదులే గాని ఏ కొత్త సృష్టిని చేసిందని ప్రశ్నించారు. విజ్ఞాన పరిశోధనలతో బాటు సృజనాత్మక సాహిత్యం కూడా వర్ధిల్లాలని స్పష్టీకరించారు.

31 బెజవాడ గోపాలరెడ్డి, సాహిత్య సుందరి, ఆంధ్ర సారస్వత పరిషత్తు, 1980 పే. 45

కవితానిర్మాణ వికాసగమనంలో నన్నయ నుండి నేటి వరకు మనమనేక కవితా ప్రక్రియల్ని, ఉద్యమాల్ని పరిశీలించాం. అందులో ముఖ్యంగా 'మానవతావాదం - విభిన్న ధోరణులు' ఏదో ఒక రూపంలో ప్రతిబింబించడం గమనించదగింది. ఏ యుగంలోనయినా ప్రత్యేకించి ఈ మానవతా ధోరణే ఉందని చెప్పటం కష్టసాధ్యం. మానవతావాదంలో ఎన్ని ధోరణులున్నా అన్ని యుగాల్లోనూ మౌలికంగా కనిపించేది మానవత్వ దృష్టియే. కవులు తమ పరిసరాలకు, ఆ కాలం నాటి సమాజ స్థితి గతులకు చారిత్రాత్మక ఉద్యమాలకు ప్రభావితులయి రచనలను కొనసాగించారు. ఉదాహరణకు ఆధునిక యుగ తొలిదశలో మన భారతదేశ సాహిత్యోద్యమంచేత ప్రభావితులయిన కవులు కొందరు వరకట్నం, బానిసత్వం, వంటి సామాజిక దురాచారాలను ఖండించారు. స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, మానవుని ఉన్నతి, బానిసత్వాన్ని ఎదిరించటం, స్త్రీ సమానత్వం, సామాన్య మానవుని హక్కులు - ఇటువంటి విషయాలకు ప్రాముఖ్యమిచ్చారు. మరికొందరు సంఘ సంస్కర్తలు విద్యా ప్రాముఖ్యాన్ని సామాన్య మానవునికి వివరించారు. అహింసా మార్గాన్ని ఆదర్శ మార్గంగా చిత్రించారు. కొందరు సంప్రదాయంలో ఉన్న దురాచారాల్ని ఖండించగా మరి కొందరు సంప్రదాయాన్ని పూర్తిగా ఖండించారు. ఆధునిక కవులలో కొందరు - ముఖ్యంగా అభ్యుదయ కవులు మానవతా దృక్పథంలో పెట్టుబడి దారీ వ్యవస్థ పయి తిరుగుబాటును ప్రకటించారు. ఈ కవులు కార్యాన్ని సాధించటానికి అవలంబించే మార్గానికంటే ఫలితాలకే ఎక్కువ ప్రాముఖ్యమిచ్చారని చెప్పవచ్చు. ఆధునిక యుగ తొలిదశ లో కవులు చరిత్ర కి అధిక ప్రాముఖ్య మిచ్చారు. కాల్పనికోద్యమ కవులు వ్యక్తిగత ప్రేమకి విశ్వ [illegible] ప్రాముఖ్యమిచ్చారు. ఈ కవులు ఆదర్శవాదులుగా భవిష్యత్తును గురించి కలలు కనేవారుగా కనిపిస్తారు.

అభ్యుదయ కవులు మార్క్సు వాదం ప్రభావితులై కేవలం పోరాటాన్నే కాక విప్లవాన్ని, తిరుగుబాటును సమర్థించారు. వీరు సామాన్య మానవులను దృష్టిలో పెట్టుకొని మానవతావాదాన్ని

కొందరు 'మానవతావాదానికి పరాకాష్ఠ కమ్యూనిజం'[1] అని 'మార్క్సు మానవతావాది'[2] అని మరికొందరు మార్క్సిజం, మానవతావాదం అనేవి భిన్న దర్శనాలని భావిస్తున్నారు. మార్క్సిజం అందరికీ ఆమోదయోగ్యం కాకపోవచ్చు కాని అన్ని దర్శనాల్లోనూ అంతసూత్రంగా కనిపించేది మానవతావాదం.

ప్రజాభ్యుదయాన్ని కాంక్షించే సంస్కరణలన్నింటిని మానవతావాదం ఆదరిస్తుంది. అంటే సంస్కరణ మానవతావాదానికి ప్రాణం అన్నమాట.

---

1

2 ఆంధ్రప్రభ 29 మార్చి, 1983

3 'మానవతావాదం యొక్క పరాకాష్ఠయే మార్క్సిజం' - కె.వి. రమణారెడ్డి, సృజన 1966 పే. 53

నిజాం పరిపాలన నుండి విముక్తి, నాశించిన ప్రజలు స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించారు. ఖాసిం రజ్వి నాయకత్వంలో నడిచిన ఇత్తెహాదుల్ముసల్మీన్ మత సంస్థాన ప్రభావంతో నిజాం రాజు ఇండియన్ యూనియన్ తో కలిసేందుకు నిరాకరించాడు. నిజాం ప్రాపకంలో రజాకార్ల దురాగతాలు తెలంగాణ ప్రాంత మంతటా వ్యాపించగా హిందువులు కొన్ని ఉద్యమాల ప్రోత్సాహంతో ముందుకు నడిచారు. పండిట్ నరేందర్ జీ నాయకత్వంలో ఆంధ్ర మహాసభ, రామానంద తీర్థ నాయకత్వంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెసు వారి ప్రోద్బలంతో నైజాం పాలనకు నిరసించారు.

ఇటువంటి రాజకీయ పరిస్థితులలో కొందరు కవులు, రచయితలు దేశభక్తి భావంతో రచనలు కొనసాగించి సమాజాన్ని చైతన్యవంతం చేసి ఒక నవయుగానికి, నూతన వ్యవస్థకి నాంది పలికాలని ప్రయత్నించారు. భూస్వామ్య వ్యవస్థపయి తిరుగబడుతున్న కమ్యూనిస్టుల సహాయంతో రజాకార్లను ఎదుర్కోవాలని యత్నించారు. ఈ పోరాటంలో రచయితల రచనల్ని వెలుగులోనికి రానీయక వాటిని నిషేదించారు. కొందర్ని క్షేత్రపాలు చేసారు. ఈ సమయంలో కవుల రచనకి స్ఫూర్తిని కలిగించిన కారణాలు రెండు. మొదటిది నిజాం పాలనని నిరసించటం రెండవది భూస్వామ్య వ్యవస్థని ఎదుర్కోవటం.

తెలంగాణను జాగృతం చేసే సమయంలో ప్రజా సాహిత్యాని కున్న శక్తిని నిరూపించిన వారిలో కాళోజి ఒకరు. మధ్య యుగాల బర్బర పాలనలో తెలంగాణ నుసి అయిననాడు స్వంత గొంతుతో పాలకుల మోసాలను ఖండించిన ప్రజాకవి కాళోజి. నిరంకుశత్వం నిలువదని '' అయ్యా దానిస '' ను అనిన వారుడే అయ్య గొంతుక నట్టి అదుము '' నని ప్రజల గొడవను తమ గొడవగా భావించి రజాకార్లను, బూటకపు సంస్కరణ వాదులను ఎదురించారు.

" నవ యుగంబున నా జీవ తృష్ణల
నగ్న నృత్య మింకెన్నాళు ?
పోలీసు అండను దౌర్జన్యాలు
పోషణందొందె దెన్నాళ్ళు " ?

- ఇంకెన్నాళ్ళు ?

శాంతి భద్రతల పేరుతో జరిగే దుష్ట చర్యల్ని సమర్ధించే ఈ ప్రభుత్వ పాలన ఇంకెన్నాళ్ళు కొనసాగాలని కాళోజీ కవి కృతలు విని ప్రజలు కదలక పోతారా అని ప్రతిఘటించక పోతారా అని ఆశను వ్యక్తం చేసారు.

'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని పలికిన శ్రీ దాశరథి కృష్ణమాచార్య కవిత్వం తెలంగాణా ప్రజల స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రతిబింబం. నైజాం ప్రభువు పాలనలోని దమననీతిని, ఆ ప్రభువు అండదండలను చూసుకొని నిక్కినట్టి రాక్షస కృత్యాలని వర్ణించారు. విషము గుప్పించినాడు, నొప్పించినాడు మా నిజాం రాజు, జన్మ జన్మాలబూజు అభిమానమును ప్రజలు నాగ సర్పాలయి తలెత్తారు.

" నాడు మానవతీ నయనమ్ములందు
నాగ సర్పాలు తలలెత్తి నాట్యమాడె
నాడు మానవతా నవ నాగరకత
నన్ను తిన్నది రాక్షసత్వమ్ము తోడ " [2]

-ముక్తభూమి

---

1 కాళోజి, నాగొడవ, మిత్రమండలి, హనుమకొండ, ప్రథమ ముద్రణ, 1953 తృతీయ ముద్రణ, 1967, పే. 13

2 దాశరథి, దాశరథి కవిత, రుద్రవీణ, మహాంధ్ర ప్రచురణలు, ప్రథమ ముద్రణ 1977 పే. 127

నిదాఘమయిన తెలంగాణను మేల్కొల్పిన వైతాళికుడు దాశరథి '' విశ్వశాంతిని, విశ్వ శ్రేయస్సును జపించిన కవి స్వాతంత్ర్యాభిలాషను సూచిస్తూ, ;

'' ఉచ్చు త్రెంచుకొనెను జింక
ఇక స్వేచ్ఛా ప్రయాణము
ఇదే తెలంగాణము '' [1]

- తెలంగాణం

ఆరుద్ర (భాగవతుల శంకరశాస్త్రి) (1925) ( రచించిన 'త్వమేవా హం' ఒక ప్రయోగ కవిత. ఈ కవిత మానవ చైతన్యానికి ప్రతీక తెలంగాణ పోరాటం సమయంలో భూస్వామ్య వ్యవస్థపయి తిరుగుబాటును ప్రోత్సహించి సమాజంలో చైతన్య స్రవంతిని ప్రవహింపజేసిన ప్రయోగ కవిత.

కాలాన్ని, భౌతిక జీవితానికి అన్వయించి 'ఇసుక గడియారం' నీటి గడియారం' అని నాగరికతా వికాసాన్ని కొలవడానికి చేసిన ప్రయత్నం.

'' నువ్వు ఎక్క ,దలచుకొన్న రైలు
ఎప్పుడూ ఒక జీవిత కాలం లేటు '' [2]

- నీటి గడియారం

ఒక వ్యక్తి ప్రగతిని సాధించాలని అనుకుంటాడు కాని పాత సంప్రదాయాలు, ఆదరాలు కట్టుబాట్లు, వీటిని విడిచి ముందుకు పోలేడు. ప్రగతిని సాధించలేని బ్రతుకు వ్యర్థం. అందుకే కొంతమందికి చైతన్యం ఉండదని విమర్శించారు. స్వభిమానవుడు చైతన్యవంతుడు

---

1 దాశరథి, దాశరథి కవిత, పునర్నవం, పే. 207

2 ఆరుద్ర, త్వమేవా హం, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, చతుర్థ ముద్రణ, 1981 పే 27

కావాలని సూచించారు. ప్రపంచ గమనాన్ని హెచ్చరించారు.

" నేటి అత్యున్నత శిఖరము
రేపు పెన్నల్లుము నిఖరము " [1]

- ఇసుక గడియారం

అత్యున్నతంగా కనిపించే భూస్వామ్య వ్యవస్థ నేలమట్టం కాకపోదని దాని గోప్యదనాన్ని వర్ణించడానికి కొలమానాలు, ఉపమానాలు వార్థమని వివరించారు.

1 ఆరుద్ర, త్వమేవా హం, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, చతుర్థ ముద్రణ 1981, పే. 27

ఆవంత్స సోమసుందర్ ( 1924 ) వజ్రాయుధం తెలంగాణలో జరిగిన విప్లవ పోరాటానికి అద్దం పట్టిన కవిత. సమాజ చైతన్యం నవయుగానికి దారితీస్తుందని వర్తమాన వ్యవస్థను మారుస్తుందని ఆశించారు. నైజాం పైశాచిక నిరంకుశాల నుంచి తెలుగు జాతిని విముక్తం చేయడానికి శ్రమించిన వీరుల గాథను తెలియజేస్తుంది.

బూర్జువా వర్గం వారు స్వలాభం కోసం సర్వ జనానీకం పయి సాగించిన పీలుబడిని విమర్శించారు. అందుకే చైతన్యం - జన హృదయం అని ' ఉన్నదొక్క జీవితమే మానవునిగ, వీరునిగా బ్రతుకుము నరుడా చరిత్ర నీకోసం ఎదిగాపులు పడుతున్నది త్యాగం మృధా కాదు ''[1] అని వర్ణించారు. బూర్జువా వ్యవస్థ పయి ప్రజలు చేసిన పోరాటాన్ని విప్లవోజ్జ్వల గాథగా రచించారు.

'' దానిసత్వ విముక్తి కై
రాక్షసత్వ నాశము కై
హిందూ ముస్లిం పీడిత
శ్రమ జీవులు ఏకమైరి ''[2]

- దాసిసల దండయాత్ర

యుగధర్మాన్ని , ప్రజా కాంక్షని గుర్తించలేని అధికారం అవసరంలేదని నరులంతా సౌఖ్యంగా జీవించే వ్యవస్థ రావాలని సమధర్మం కావాలని ఆశించారు. ' మధ్యజగతి సమాధిపై సమ ధర్మం ప్రభవించాలని కంఠమెత్తి చాటారు.

---

1 సోమసుందర్, వజ్రాయుధం, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ప్రథమ ముద్రణ 1949 తృతీయ ముద్రణ, 1979 పే 8 మరియు 9

2 ఇబిడ్ పే. 44

కుందుర్తి ( 1922 ) తెలంగాణ కావ్య తెలంగాణ ప్రజల జీవితేతిహాసం ' వెట్టిబడిదారీ భూస్వామ్య వ్యవస్థనుండి, బానిసత్వం నుండి విముక్తి చెంది స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను పొందేందుకు సామాన్య జనులు సాగించిన విప్లవ పోరాటం తెలంగాణ పోరాటం. కుందుర్తి చూపు నరుణ్ని వదిలి ఏ నాడూ దూరంగా పోలేదు. బ్రతుకు బాధల సమరాంగణంలో భయంతో ఏనాడూ వెన్నిచ్చి పారలేదు.

ఆనాటి దేశ పరిస్థితిని కవి వర్ణించిన తీరు నాటి పరిపాలనలో స్వదేశ సంస్థానాల వైఖరిని తెలియజేస్తుంది.

'' దేశ పటాన్ని కొరికేసిన్న
సామంతుల చిట్టెలుకలు '' [1]

- ప్రస్తావన

సమాజంలోని సామాన్యుల బాధలు జీవిత గాథలు కాలాన్ని కోచేందుకు చాలని వర్ణించారు. భూస్వామ్య వ్యవస్థలో ప్రజల బాధలని చిత్రించారు. ' మనదేశం కడుపులో పుట్టిందొక మహోగ్రం ' అని మూడు శతాబ్దాల బానిసత్వం తరువాత ' సమాజ సమిష్టి ప్రయోజన నిశ్చితాలు ' యి ప్రజలు ముందడుగు వేసారని వర్ణించారు.

'' ఒక్క మనిషి నిద్రలేచి లక్ష మందిని లేపుతాడు
ఒక్క అణువు కడుపు పగిలి మహాశక్తి జనిస్తుంది '' [2]

- దీక్షోత్పన్న

---

1 కుందుర్తి, కృతులు, తెలంగాణ, ప్రథమ ముద్రణ, 1956 పే. 39

2 ఇబిడ్ పే 46

నిజాం ప్రభువు పాలనలో ప్రజల కష్టాల్ని వివరించారు. ప్రగతి శిశువు జననంతో ఆ ధర్మానికిక చోటుండదని చిత్రించారు. ప్రజలు చేసే పోరాటం మానవ సౌభాగ్య తరువుకు విత్తులా భావించారు. ఈ పోరాటం భవిష్యత్తు సౌభాగ్యాన్ని సూచిస్తుందని ఇది తుది సత్య ధర్మ విజయ ప్రాప్తికి హేతువని ఊహించారు. సంఘోదయం రావాలని సమతను వరించాలని వాంఛించారు.

<u>కె. వి. రమణా రెడ్డి (1928)</u>

అడవి, భువన ఘోష కావ్యాలు తెలంగాణ పోరాటంలో పాల్గొన్న త్యాగధనుల స్మృతికి చిహ్నాలు. అధర్మాన్ని ఎదుర్కొమ్మని ప్రజలను ఉత్సాహపరచారు.

"
నెత్తుటి చిత్తడిలో లేచిన
త్యాగుల శిరాలు పూచిన
కిరాతక పాతకం పండిన అడవి
నాయనా ఇది అడవి " 1

---

1 కల్పన, పే. 192

అభ్యుదయ కవిత్వం రెండు దశాబ్దాల పాటు (1935 - 55) సాహిత్య రంగాన్ని సు సంపన్నం చేసింది. ఏది అభ్యుదయ రచన అనే అంశం పయి వాదాలు బయలుదేరాయి. అభ్యుదయాన్ని గురించి శ్రీ శ్రీ ఈ విధంగా పేర్కొన్నారు.

> " అభ్యుదయ రచయితలు తెచ్చిన విప్లవం రసా విష్కరణకు రసాస్వాదనకు సంబంధించినది. సాహిత్యం ఒక భోగ వస్తువుగా పరిగణించే దృక్పథం మీద వేరు తిరుగబడు తున్నారు. నేటి రచయితకు ప్రజలే ప్రమాణము. కొన్ని కారణాల వల్ల సాహిత్యానికి దూరమై పోయిన ప్రజల జీవితాలను మళ్ళీ సారస్వతోన్ముఖంగా తిప్పటానికి నేటి రచయితలు పాటు పడుతున్నా "[1] రని శ్రీ శ్రీ అభ్యుదయాన్ని గురించి వివరించారు.

ప్రతి కవి మానవాభ్యుదయాన్ని కాంక్షిస్తాడు. కొందరు భావ కవులు కూడా అభ్యుదయ భావాలను వెల్లడించారు. దువ్వూరి రామిరెడ్డి, త్రిపురనేని, తుమ్మల, వేదుల, జాషువా, కృష్ణశాస్త్రి వంటి కవులు ఛందోబద్ధమయిన రచనలు చేసినా అభ్యుదయ దృక్పథాలను తమ కవితా రంగంలో వెదజల్లిన వారే.

> " పీడింపబడేవాళ్ళు, పీడించే వాళ్ళు వున్న యీ వర్గ సమాజం ఉండాలని ఎవరూ కోరరు. గానున్న విధానంలో సాధారణ మానవుడే మకుటధారి. పురోగమిస్తున్న లోకాన్ని ప్రతిఘటించేవారు ఎప్పుడూ అభ్యుదయవాదులు కాజాలరు. ఈ ధనిక సమాజం పోవాలను కోవటమే అభ్యుదయం. ఇది మనసులో పెట్టుకొని వ్రాసేది అభ్యుదయ రచన."[2]

---

1 అభ్యుదయ రచయిత - విప్లవదృష్టి, తెలుగు తల్లి, - 1946

2 దేవులపల్లి కృష్ణశాస్త్రి, తృతీయ అభ్యుదయ రచయితల మహాసభ, అధ్యక్షోపన్యాసం, 1946, తెలుగు తల్లి

అని కృష్ణశాస్త్రి గారు పేర్కొన్నారు.

1930 తరువాత ప్రపంచంలో ఆర్థిక మాంద్యం దాని మూలంగా దేశ పరిస్థితులు మారిపోయి ప్రజల జీవితం దుర్భరంగా తయారయ్యింది. విలువలు తారుమారయ్యాయి. నూతన ఉద్యమాలు తలెత్తాయి. ఫ్రాన్స్‌లో కళా సంబంధమయిన ఉద్యమాల్లో పేర్కొనదగినవి క్యూబిజం, ఇంప్రెషనిజం, సింబాలిజం. ఇటలీలో ఫ్యూచరిజం, బ్రిటన్‌లో సర్రియలిజం, ఫ్రాన్స్‌లో డాడాయిజం శక్తివంతమయిన ఉద్యమాలుగా బయలుదేరి కవితారంగాన్ని ప్రభావితం చేసాయి. ఇవి అభ్యుదయ కవిత్వానికి బలాన్ని చేకూర్చాయి. శ్రీ శ్రీ 1929 లో 'సుప్తాస్థికలు' గీతం అభ్యుదయ కవిత్వానికి పాదులు వేసింది. పేదరైతులను కూలీలను పీడించటాన్ని నిమర్శిస్తూ, జమీందారీ వ్యతిరేకోద్యమం ప్రారంభమయ్యింది. ఆ కాలంలో రైతు కూలీలకు సంబంధించిన కవిత్వం విరివిగా వెలువడింది. ఆనాటి ఆర్థిక మాంద్యాన్ని వర్ణిస్తూ, విద్వాన్ విశ్వం, తుమ్మల సీతారామమూర్తి, కవితలల్లారు. త్రిపురనేని, నార్ల వారు మతంపయి తిరుగుబాటును ప్రకటించారు

1935 లో భారత అభ్యుదయ రచయితల సంఘం ఏర్పడింది. ఆంధ్రదేశంలో తెనాలి లో ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘం ప్రథమ మహాసభ ను జరుపుకుంది. 1930 - 40 మధ్య కాలంలో శ్రీ శ్రీ, శిష్ట్లా, నారాయణ బాబు, పఠాభివంటి కవులు భావకవిత్వాన్ని ఛందస్సుని తిరస్కరించారు. నవ్యత కోసం సరికొత్త ప్రయోగాలు చేసారు.

శిష్ట్లా ఉమా మహేశ వచన కవితకు ఆద్యుడని చెప్పవచ్చు. విష్ణుధనువు, నవమి చిలుక [illegible] వచన కావ్యాలు. వీరు తమ వచన గీతాలను ప్రాహ్లాద కవిత్వమని పేర్కొన్నారు.

> " ప్రాహ్లాద కవిత్వం పూర్వ కవిత్వం కాదు, భావ కవిత్వం కాదు,
> నూతనయుగ బహు నూతన కవిత్వం " [1]

---

1 శిష్ట్లా ఉమా మహేశ, నవమి చిలుక మున్నుడి, ప్రథమ ముద్రణ 1938

అని కవితా రూపాన్ని వెల్లడించారు. ప్రాహ్లాద కవిత్వం ఆరిపోయే దీపాన్ని రగుల్చుతుంది పరుగెత్తే పామరుణ్ణి నిలేస్తుంది. ''[1] అని కవితాతత్వాన్ని విశదీకరించారు.

అడ్డం, శంక, అధైర్యం, అస్థిమితం హిరణ్య కశిపుడని వాటిని సమూలంగా తెంచి వేసేది ప్రాహ్లాద కవిత్వమని వర్ణించారు.

'' మూలము సమూలముగా తెంచి హృదయ
సభామంటప స్తంభము పగిల్చి మనస్సు
విజృంభించి నరసింహ మూర్తిత్వము తాల్చును
అప్పుడే ప్రాహ్లాద కవిత్వ మాహ్లాదముగా
ఉద్భవిస్తుంది. ''

\- నవమి చిలుక మున్నుడి

శిష్ట్ల ఉమామహేశ్వర రావు భావకవిత్వాన్ని విమర్శిస్తూ, కొన్ని కవితా ఖండికలను రచించారు. మహాలయ అమావాస్య అనే కవితా ఖండికలో ఇటు వెన్నెల అటువెన్నెల, ఎటు చూసినా కనువెన్నెల కనిపిస్తుంది. కొందరికి, కాని తన మనసుకు మాత్రం అమావాస్యలా మహాలయ అమావాస్యలా కనిపిస్తుందని వర్ణించారు.

'' పరుగెత్తే నా మనసున
వెన్నెల్లో ప్రేయసి లేక
అమావాస్య అమావాస్య అమావాస్య
\- మహాలయ అమావాస్య ''[2]

---

1 శిష్ట్ల ఉమామహేశ, నవమి చిలుక మున్నుడి, ప్రథమ ముద్రణ 1938.

2 కల్పన

'విష్ణుధనువు' లో ప్రేమ సిద్ధాంతానికి నిర్వచనాన్ని ప్రతిపాదించారు. 'ఆత్మ నిర్వాణముచే ఆరాధించుటయే' ప్రేమ అని భావించారు.

అభ్యుదయ కవితా వికాసానికి శ్రీ శ్రీ నారాయణ బాబులతో పాటు కొత్త, ప్రయోగాలు చేసిన కవి పఠాభి (1919). సంప్రదాయ కవిత్వం పయి, ఛందస్సు పయి తిరుగుబాటును ప్రకటించారు.

"నా ఈ వచన పద్యాలనే దుడ్డు కర్రలతో,
పద్యాల నడుముల్ విరుగగదంతాను
చిన్నయ సూరి బాల వ్యాకరణాన్ని
దాల దండిస్తాను" [1]

\- ఆత్మకథ

"అనుసరిస్తాను నవీన పంథా, కానీ
భావ కవి న్యాత్రము కాన్నే, నే
నహంభావ కవిని" [2]

\- ఆత్మకథ

పేరు నగర జీవితాన్ని ఇతివృత్తంగా తీసుకొని జాబిల్లి, వసంతం, భోగం దాన, మరో నా నష్ట స్వర్గ అనే కవితల్ని రచించారు. ఈ కవితా సంపుటిలో శబ్ద వైచిత్రి, ప్రయోగదుష్టి, నూతనతా ప్రదర్శనం కనిపిస్తాయి.

"సమాజములోని 'మడ్డి' మటుకు
అన్నం ముద్దకయి కక్కుర్తి పడి
శరీరాన్ని నవారికిచ్చే జవరాళ్ళు" [3]

\- మరీనా

---

1, 2 పఠాభి, ఫిడేలు రాగాల డజన్, వర్ధమాన సమాజము, నెల్లూరు, 1939 రెండవ ముద్రణ 1973 పే. 6

3 ఇబిడ్ పే. 11

చీకటి జీవితాల వాస్తవాన్ని తెలియజేసే కవితా ఖండికలివి ' ముసుగులేని నిష్ఠురమగు నిజానివి నేడ పడనుముందటి నిర్మల మగు నిజానివి '' అని వడుపుమ్మత్విని గురించి ' భోగందాన ' అనే కవితా ఖండికలో చిత్రించారు.

అంధకార అసురశక్తి నుండి విముక్తి పొందాలని భావించారు. ఈ అజ్ఞాన పరిసమాప్తికి మార్గాన్ని నిర్దేశించారు. బుద్ధిని వికసింపజేసి అజ్ఞానాన్ని పారద్రోలి విజ్ఞాన విపుల వ్యాప్తికి దోహదం చేసిన నాడు సకల కల్మషాలు నాశనమవుతాయని ఆశించి ఉషస్సునే విజ్ఞాన పుటంచులను చవిచూసారు.

'' సకల కల్మషములు, సర్వ
నాశమవుగాత గర్వ
రహితం బగు గాత శుభ్ర
వంత మగుత శారదాభ్ర
మటుల, ఇపుడు నా మనస్సు
నిడిచి పోవగన్ తమస్సు '' [2]

\- ఉషస్సు

వీరి దృష్టిలో కవిత అనేది ' దివమోహిని ' ' ఏ నాటికి కాదు గేహిని ' కవిత అనేది జన్మ జన్మల సాధన.

' బండి ' అనే మరో కవితా ఖండికలో బ్రతుకు ముళ్ళ బాటలలో ప్రయాణం చేసి బండి పగ్గాలను భగవంతుని చేతిలో పెట్టాడు. భగవంతుడు సారథ్యం వహించగా నిర్భయంగా విశ్రమించి పసిడి కలలు కంటున్నాడు. అడవి దాటాక అందమయిన పురానికి తాను పోతూ

---

1 వలాభి. కిడేలు రాగాల డజన్ , నెల్లూరు, 1978, పే. 6

2 వలాభి. కయిత నాదయిత, వర్ధమాన సమాజం, నెల్లూరు 1978 పే 50

పోగోరిన వారిని తనతో రమ్మంటున్నాడు.

'' విడిపోయిన రిపుడు నిద్ర
శబ్దించును సమర శంఖ
భావమ్ముల ప్రోయ రుద్ర
దుర్దాంత నినాంతరింఖ '' [1]

అని అభ్యుదయ భావాల్ని పలికించారు. సంప్రదాయంపయి తిరుగుబాటును సూచించారు. వీరి కవితల్లో ప్రయోగ పరత, మానవీయ దృష్టి గోచరమవుతుంది. సంప్రదాయ కవితా ధోరణిపయి తిరుగుబాటును ప్రకటించే మరో ఖండిక ' మృణాళిని '. ప్రబంధ కాలం వరకు స్త్రీమూపులు చంద్ర కిరణాలుగా, నవ్వులు తాపహరణాలుగా భాసించాయి. కాని నేడవి పావక కణాలుగా శోకభరణాలుగా కోకిల కంఠధ్వానం కఠోరంగా కవికి కనిపించాయి. నేడు మనమంతా సిద్ధి వంచితులమని, బతుకంతా నాటకమని వర్ణించారు.

'' విధాత విప్పు గానుగలం
మనమే మనకు పీనుగలం
విషాద రసము నేడ్పుగలం
కానీ - ఇంకేం చేయగలం '' [2]

- మృణాళిని

ఈ బోగా పాటలు శ్రోత్రాల సవిగాపిని తలిపింప చేస్తాయి [3]

---

1 పఠాభి, కయిత నాదయిక, వర్ధమాన సమాజం, నెల్లూరు, 1978 పే. 101

2 కల్పన, ఆధునిక కవితా సంపుటి, చేతన సాహితి, విశాలాంధ్ర ప్రచురణాలయం తొలి ముద్రణ 1953, పే. 66

3 మనమంతా బానిసలం, గానుగలం, పీనుగులం
- ' చేదుపాట '

నవీన కవితా వికాసానికి మేలు చేసిన వ్యక్తి, శ్రీరంగం నారాయణ బాబు (1906 - 1952) వ్యక్తి ప్రధాన మయిన కవితా సంప్రదాయాన్ని వ్యతిరేకించి సంఘ ప్రధానమయిన కవితా సంప్రదాయాన్ని చేపట్టారు. "ఎన్ని మార్గాల నుండి వెళ్ళినా కొసకి మానవాభ్యుదయం విశ్వ శ్రేయస్సే కవి కోరుతాడు. ఇప్పటికి ఎప్పటికీ జాతి పురోగమనానికి సాంఘిక చైతన్యం వాంఛనీయమని ఏకైక మానవ కుటుంబంగా వర్ధిల్లి ఈ కాశ్యపిని భూతల స్వర్గం చేసుకుందామని కవికీ, సాధారణ మానవునికి కూడా ఏకైక లక్ష్యం"[1] అని నారాయణబాబు తానెన్నుకున్న కవితా మార్గానికి మౌలికాంశం మానవతాంశం అని వ్యక్తం చేసారు. కవిత్వానికి అనర్హమయినది ఏదీ లేదని, వాడకూడని భాష లేనే లేదని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. పదాలకి ఒక కొత్తరకపు మంత్రశక్తి ఉంటుందని భావించారు.

భావకవిత్వం పట్ల తిరుగుబాటును ప్రదర్శించారు. ఆకాశంలోని చుక్కలు కవికి భయంకరంగా కనిపించారు.

"నల్లని త్రాచు కోరలు
తెల్లని మశూచి కుండలు
గగనమ్మున చుక్కలు"[2]

\- కవి

---

1 శ్రీ రంగం నారాయణబాబు, రుధిరజ్యోతి - ప్రచురణ, నవోదయ పబ్లిషర్స్ ద్వితీయ ముద్రణ - 1976, పే. 32

2 ఇబిడ్ - పే. 35

చులకనగా చూసే గడ్డిపరకకి కూడా ఒక ప్రత్యేకత ఉందని 'గడ్డిపరక' అనే కవితా ఖండికలో కవి నిరూపించారు. గడ్డిపరకని పూజా సమయాల్లోనూ, పితృ కార్యం నాడు ఉపయోగిస్తాం. అయినప్పటికీ గడ్డి పరకని చులకనగానే భావిస్తారని విమర్శించారు.

" పల్లకీ
దిగి నట్టి
పెద్ద కొడుకులు మీరు
పుట్టు శివాసిని నేను "

- గడ్డిపరక

దేవాలకి కవితాల ఆధారంగా సాగిపోతున్న ధనికులు - పేద మధ్య అనాదిగా జరుగుతున్న సంఘర్షణని తెలియజేస్తుంది 'గడ్డిపరక'. మానవుని దృష్టిలో గాడిద హీనమయినది. కాని గాడిద మంచి [illegible] ఎవరేసినా [illegible] కవికి అది గార్దభ స్వామిగా గోచరించింది [illegible] [illegible] సహించని శునకం కవికి శునాథుడిలా కనిపించింది. ఈ విధంగా శ్రీ రంగం నారాయణబాబు సమస్తం తమ జీవిత కాలంలో సమస్త విషయాలనూ పరిశీలించుకొన్న అనుభూతి శకలాలు మొత్తం పేర్చి మూడకట్టు కొన్నట్టు"[2] గా ఉంటుంది

---

1 శ్రీ రంగం నారాయణబాబు , రుధిరజ్యోతి, పే. 54

అభ్యుదయ కవితా వికాసానికి ప్రసిద్ధి శ్రీ శ్రీ (1910 - 1983)

శ్రీ శ్రీ పూర్వ కవుల లాగే గ్రాంధిక సంప్రదాయంలో ప్రకృతి, ప్రణయ, ప్రకర్ష గీతాల రచనకు పూనుకున్నారు. 1928 లో 'ప్రభవ' పద్య సంపుటిని, 1929 లో 'సుప్తాస్థికలు' పద్య రచనని చేపట్టారు. ఈ రచనలు శ్రీ శ్రీ కవితా ప్రౌఢిమని సమాస బంధురతని తెలియజేస్తుంది. తొలితరం కవుల ప్రభావం వీరిపయి కనిపించినా వీరు కోరుకునే స్వేచ్ఛలోనూ, పాడుకునే గీతంలోనూ, నుయూర నర్తనంలోనూ విలక్షణమయిన ప్రబోధం కనిపిస్తుంది. ప్రతి కవితలోనూ మానవ జీవిత రహస్యం సుబోధమవుతుంది.

"ఆ మహోన్నత దివ్య నగాగ్రమందు
నూత్న చైతన్య రాగ సన్నుతములగుచు
గదలి యాడెడు పత్ర సంఘముల నడుమ
నేను స్వేత మొక్కాకునై యెనయు దేని." [1]

అని ప్రకృతితో తాదాత్మ్యాన్ని సూచించారు. మానవలోకంలో తోడి మానవుల నడుమ జీవించి ఉన్నంత కాలం ఆట పాటలతో గడపాలని ఆశించారు. ఇంతటి ప్రకృతి తాదాత్మ్యం వెనుక ఏదో ఒక ఘోష, ప్రబోధం గొంతెత్తి పాడుతుంది.

"నా కనారత మానంద శోక గతులు
కలుగు చుండును నా కింత తెలియరాక
నా చరిత్రము నాకే యన్వయము కాదు
నేను దుఃఖింతు మానవాజ్ఞానమునకు
నేను హర్షింతు మానవ జ్ఞానమునకు" [2]

— సముద్ర ఘోష

---

1 శ్రీ శ్రీ ప్రభవ, శ్రీ శ్రీ సాహిత్యం - 1, శ్రీశ్రీ షష్ఠిపూర్తి సన్మాన సంఘం 1970 పే.

2 ఇబిడ్ పే. 34

ప్రకృతిని వంచించాలని వ్యర్థ ప్రయత్నం చేసే మానవుని నిస్సహాయ స్థితిని గుర్తించారు మరో కవితా ఖండికలో

'' ఈ మదీయ కరాళ జిహ్వికల యందు
జీవ సముదయ మెప్పుడైన జిక్కవలయు ''

- మృత్యు ప్రబోధము

మృత్యువాత పడని మానవుడు లోకంలో లేడని ప్రకృతి శక్తిని తెలుసుకొని స్వార్థాన్ని, దుఃఖాన్ని అజ్ఞానాన్ని పారద్రోలి ఇకనుంచైనా తెలివిగా మెలగమని ప్రబోధించారు.

మతాన్ని గురించి తెలియచేస్తూ 'మతస్తుతి' లో

'' మతము లెన్నియు దైవ సమ్మతము లగును
మతములన దైవ పూజకు మార్గము లగు
అన్ని మతముల యందున ననుసరింప
దగిన నీతులు గలవు వందలకొలంది ''

అని మత ప్రాముఖ్యాన్ని వివరించారు. మతాలన్నీ సమానమయినవని వర్ణించారు.

భావకవితా ధోరణిలో సాగిన శ్రీ శ్రీ కవిత్వం మరో మలుపునందుకొంది. ఈ మార్పు 'సుప్తాస్థికలు' ఖండికలో కనిపిస్తుంది.

'' అవి ధరా గర్భమున మానవాస్థికా ప
రంపరలు - సుప్త నిశ్శబ్ద సంపుటములు
నాకనుంగవ కన్పించె కరంగు
నవి యొనర్చెడు నీరవాహ్వాన మెరిగి
ఇంత శోషిల్లు నేలో నా హృదయపుటము

---

1 శ్రీ శ్రీ సాహిత్యం. ఒకటి. పే. 35

2 ఇబిడ్ పే. 52

వణకు నేనికో నా అస్థిపంజరమ్ము'' [1]

- సుప్తాస్థికలు

మన సాహిత్య సంప్రదాయం, పాశ్చాత్య సంప్రదాయం శ్రీ శ్రీ నవ్య మార్గానికి నాంది పలకాయి సాంఘిక వ్యవస్థలో మానవుడిని గురించిన సమాలోచనం తలెత్తింది. సంఘ చైతన్యంలో వ్యక్తి చైతన్యానికున్న ప్రాముఖ్యాన్ని తెలియజేసారు.

'' నేను సైతం
ప్రపంచాగ్నికి
సమిధ నొక్కటి ఆహుతిచ్చాను [1]

నేను సైతం
విశ్వ వృష్టికి
అశ్రు వొక్కటి ధారపోశాను'' [2]

- జయభేరి

చరిత్రలో గుర్తింపులేని శ్రామికుడు గుర్తింపు కోసం చేసే ఘోష ఇది. అందరి బాధని తమ బాధగా భావిస్తారు శ్రీ శ్రీ [3] ప్రపంచాభ్యుదయానికి ప్రపంచాబ్జపు తెల్లరేకయి, విశ్వ వీణకు తంత్రినయి భువన భవనపు బావుటానయి పైకి లేస్తానని పీడిత జనం కోసం భవిష్యత్తులో జయభేరి మోగిస్తానని మరో ప్రపంచాన్ని చూపిస్తానని గానం చేసారు.

'' భవిష్యత్తులో విశ్వాసం లేని వారు, గతంలో విశ్రాంతి తీసుకుంటారు. వెనకటి కంటే యిప్పుడు మానవజాతి ముందంజ వేసిందని ఇక మీద ఇతోధిక వేగంతో

---

1 శ్రీ శ్రీ సాహిత్యం, ఒకటి, పే. 89

2 శ్రీ శ్రీ మహాప్రస్థానం, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, తొలికూర్పు 1950 15వ కూర్పు 1975, పే. 21

3 యోగ్యతా పత్రం, చలం, మహాప్రస్థానం

పురోగమిస్తుందనీ, నమ్ముతున్న వారిలో నేనొక్కణ్ణి. ఇదే అభ్యుదయ రచయితల విశ్వాసాల్లో ఒకటని " [1] విశ్వసించారు. అందుకే గత వైభవం మరి రాదని గుర్తించారు. ఈ భావాన్ని తెలియజేస్తుంది 'సుప్తాస్థికలు'. గతించిన మానవులకు, జడత్వానికి ప్రతీక సుప్తాస్థికలు. సుప్తమయి పోయిన జీవితాల సమాధులు అతనిలో సంఘర్షణకు కారణమయింది. అభ్యుదయ కవితా వికాసానికి జయభేరిని మ్రోగించి ప్రపంచాభ్యుదయానికి నాంది వచనం పలికారు. మానవాదర్శాలు నెరవేరే భవిష్యత్తు కోసం, సుఖం, సౌభాగ్యం నిండిన భవిష్యత్తు కోసం, ఈ శాంతిని స్వర్ణాక్షరాలతో లిఖిస్తున్న భవిష్యత్తు కోసం ప్రయాణించాలని శ్రీ శ్రీ వాంఛించారు.

శ్రీ శ్రీ దృక్పథంలో పురోగమనానికి దారితీసే సాహిత్యాన్ని సృష్టించడమే అభ్యుదయ రచయితల ధ్యేయం. 'అందరూ ఆనందమయ జీవితం గడిపే అటువంటి విధానంలోనే మానవత్వం నిత్యంగా వికసిస్తుందనే విశ్వసించే వాళ్ళూ ఆ మార్పుని ఆహ్వానిస్తారు " [2]

"
ఇదే నిజం దస్సి
ఎటువంటి, నాటుగా
ఎన్నో ఉన్నాయి ఇజాలు
లెనినిజం, కమ్యూనిజం, హ్యూమనిజం
నిజంగా నిజాలు " [3]

---

1 కె.వి. రమణారెడ్డి, శ్రీ శ్రీ సాహిత్యం, మూడు వచన విభాగం, 1945 - 1969, శ్రీ శ్రీ షష్టి పూర్తి, సన్మాన సంఘం, 1970 పే. 198

2 కె.వి. రమణారెడ్డి, శ్రీశ్రీ సాహిత్యం, మూడు వచన విభాగం, శ్రీశ్రీ షష్టిపూర్తి, సన్మాన సంఘం, 1970, పే. 219

3 ఇబిడ్ పే. 394

మానవత్వం మీద శ్రీశ్రీ కున్న విశ్వాసాన్ని దృఢపరుస్తుంది. ఈ ఖండిక. శ్రీ శ్రీ కి మానవుడే అత్యున్నత జీవి. పీడిత మానవుడి ఉన్నతి వీరి లక్ష్యం. మానవుడా అనే కవితా ఖండిక స్థూలదృష్టికి సంబోధనలే కనిపించినా ఆ సంబోధనలలోనే మానవ ప్రశంస కూడా కనిపిస్తుంది.

" అవిభక్త కుటుంబీ
ఒక రక్త బంధూ
మానవుడా మానవుడా " [1]

- మానవుడా

మానవజాతికి మంచికాలం వస్తుందని దానవత్వం నశించి మానవత్వం నెలకొంటుందని ఆశించారు.

" మానవాళికి నిజంగానే మంచి కాలం రహిస్తుందా ?
దారుణ ద్వేషాగ్ని పెంచే దానవత్వం నశిస్తుందా ?
సాధుసత్వపు సోదరత్వపు స్వాదుతత్వం జయిస్తుందా ? " [2]

- నిజంగానే

ద్రోహాల్ని , దోపిడీ, [illegible] స్వాతంత్ర్యం, సమభావం, సౌభ్రాత్రం, సౌహార్దం [illegible] పతితులు, భ్రష్టులు, బాధాసర్పదష్టులు, దగాపడిన తమ్ములు ఏకమయినప్పుడు, ఒక్కొక్క [illegible] లేచి జగన్నాథ రథ చక్రాలను కదలించినప్పుడు ఆ చైతన్య రథం కింద మహాశక్తులయినా నాశనం కావలసిందేనని కవి అభిప్రాయం.

---

1 శ్రీ శ్రీ మహాప్రస్థానం, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ , ప్ర.ము. 1950
15వ కూర్పు - 1975, పే. 86

2 శ్రీ శ్రీ మహాప్రస్థానం, పే. 89

బూర్జువా వ్యవస్థకు వ్యతిరేకంగా శ్రీశ్రీ కవిత్వంలో రాయికులూ, పరిశ్రమలూ, తిరుగుబాటూ కనిపిస్తాయి. తిరుగుబాటును సూచించే కవితా ఖండికలు 'చేదుపాట' 'నేడలు' 'వాడు' మిథ్యావాదులు సమాజ ప్రగతికి ప్రతిబంధకాలని, స్వార్థపూరిత మయిన దౌర్జన్యాన్ని సాయుధ విప్లవంతోనే ఎదుర్కొగలమని శాసించారు.

ఇతిహాసప్పు చీకటికోణాలలో అట్టడుగున పడిపోయిన సామాన్యుని చరిత్ర కావాలిప్పుడు. సామాన్య మానవుడే నేటి కథానాయకుడు అని సామాన్య మానవుడిని మకుటధారిగా చేసారు. తాజ్‌మహల్ నిర్మాణానికి రాళ్ళెత్తిన కూలీలను గురించి ప్రభువెక్కిన పల్లకిని మోసిన లో బోయీలను గురించి తెలుసుకోవాలని వర్ణించారు. పెట్టుబడి దారీ వర్గం, శ్రామిక వర్గం అని వేరే వేరే జాతులుగా మనగలగడం ఇకపయి కుదరని, పీడించే సాంఘిక ధర్మం నిలవదని భావించారు.

శ్రీ శ్రీ 'ఖడ్గసృష్టి' లో కుళ్ళిపోతున్న సమాజ వృక్షాన్ని సమూలచ్ఛేదం చేయడానికి కల్పా కపటాన్ని వధించడానికి, బాధపడిన భావాలకి పునర్జయం ఇవ్వడానికి కలంతో సృష్టిస్తున్న ఖడ్గం ఈ కత్తి. ఇది సమాన ధర్మాన్ని నవీన మార్గాన్ని చూపిస్తుందని ఆశించారు.

" అందుకే సృష్టిస్తున్నాను
అధర్మ నిధనం చేసే ఈ ఖడ్గాన్ని
కలంతో సృష్టిస్తున్న ఖడ్గం ఇది
జనంతో నిర్మిస్తున్న స్వర్గం ఇది " 1

---

1 శ్రీ శ్రీ ఖడ్గసృష్టి, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, మొ. ముద్రణ - 1966 నాల్గవ ముద్రణ - 1982, పే. 9

మనిషి మనిషికీ షి షి ఎన్ని భేదాలున్నా ఎంత స్వాతిశయం పెరిగినా ఎంతధనం బలం ఉన్నా అంతరంగం అట్టడుగున అందరూ మానవులేనని వర్ణించారు. మానవులలోని సమానత్వాన్ని, మానవత్వాన్ని తెలియజేస్తుంది ఈ ఖండిక.

"
అంతరంగం అట్టడుగున మాత్రం
అంతమంది మీ మానవులమే "

- శరచ్చంద్రిక

'ఎ పి.ఐ.ఒ.ఓ.ఔ.' అనే ఖండికలో ఐకమత్యమే అన్నిటికీ మూలమని అభావమే ప్రగతికి పతాక అని భావించారు. వ్యక్తికి బహు వచనం శక్తి అని చమత్కారంగా వర్ణించారు.

---

1 శ్రీ శ్రీ ఖడ్గసృష్టి పే. 14

విముక్తి కోసం మానవుడు కవితాసి ప్రధాన యంత్రంగా భావించి దాని మూలంగా ప్రచండ ఘోషలను ప్రచారం చేస్తున్నాడని భావించారు. రెంటాల గోపాలకృష్ణ (1923) నవకవి ఉజ్జ్వలమయిన భవిష్యత్తుని దర్శించి, మానవ జీవన మార్గాన్ని క్షాళితం చేసి మానవ జాతిని పునరుజ్జీవితం చేస్తాడని కవి కర్తవ్యాన్ని గుర్తించారు.[1]

నిజాం ప్రభుత్వం ప్రజలపయి కొనసాగించిన అత్యాచారాలను ఎదుర్కోనమని ప్రజలను పోరాటానికి సిద్ధంకావాలని ఆవేశంతో ప్రజాశక్తిని ముందుకు నడిపించారు. 'పగబట్టిన త్రాచులా, పసిగట్టి రేచులా పదండి విరుచుకొని' అని ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయటానికి యత్నించారు.

"మానవతా మందిరాన
మంటలు రగిలించకమ్మ
పుడమి తల్లి పురిటి యిల్లు
బూడిదగా మార్చకమ్మ"[2]

- తల్లి చల్లని శాంతి

---

1 కల్పన, చింతన, ఆధునిక కవితా సంపుటి, చేతన సాహితి, విశాలాంధ్ర ప్రచురణాలయము, తొలి ముద్రణ, 1953, పే. 11 - 14

2 మహాసంకల్పం, వచన కవితా సంకలనం, పే. 59

గంగినేని వెంకటేశ్వర రావు ( 1929 ) తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. తెలంగాణలో ప్రజల అనుభవాలను ' ఉదయిని ' అనే విప్లవ కవితా సంకలనంలోనూ ' ఎర్రజండాలు ' అనే కథా సంపుటిలోనూ వర్ణించారు.

ప్రజల అనుభవాలను తెలియజేస్తూ, ' గెరిల్లాలతో ఒక నిమిషం ' అనే ఖండికలో మరణం, కన్నీళ్ళు, హత్యలు, మృత్యువు ఉన్న ఈ భూస్వామ్య వ్యవస్థని భూస్థాపితం చేయాలని వాంఛించారు. ఈ ఉద్యమంలో తనయులను బాసిన తల్లుల వేదని ' తల్లి తనయునికి ' అనే కవితా ఖండికలో వర్ణించారు. మానవతను పరిరక్షించే వ్యవస్థను సుస్థాపితం చేయాలని ఆశించారు.

'' తడబడకుండా నడవండి
గమ్యం చేరండి, కాంక్షను సాధించండి
ప్రపంచాన్ని వెలిగించే
పతాకను నిలబెట్టండి '' 1

\- అర చేతిలో మృత్యువు

' అరణ్య హృదయంలో గెరిల్లా దళ రక్షణ కేంద్రం. దళం మీద యమ్.ఎ.పి క్రూరమైన దాడి ' ని సూచిస్తుంది ఖండిక ' దయా ధర్మం ఉరికేనే ఉదయం ఒక్కనాటికైనా వద్దు. అని అమానుష ఉషస్సును భరించలేనని తెలియజేసారు.

---

1 కల్పన, ఆధునిక కవితా సంపుటి, చేతన సాహితి, విశాలాంధ్ర ప్రచురణాలయం తొలి ముద్రణ, 1953, పే. 276

ప్రపంచానుభూతిలో స్వీయానుభూతి పరమయినప్పుడే ఉత్తమ కవిత ఆవిర్భవిస్తుందన్న విశ్వాసంలో ప్రపంచపు బాధనంతా తనకంఠంలో పలికించిన కవి ఆలూరి బైరాగి (1926 - 1978) 'నాలో లోకం కొరకు, లోకంలో నా కొరకు, ఒక్కొక మహోద్రేకం ఉరికించాలని' విశ్వమానవ సమస్యలని తన సమస్యలుగా భావించిన సహృదయులు.

ప్రగతి మార్గాన నడవదలచిన మానవాళికి అడుగడునా సమస్యలే.

"
వివరాల్లో, విషయాన్నో, విషయంలో
వివరాన్నో కోల్పోవడం జరుగుతోంది,
ప్రతి నిమిషం భూతిరేగి చెరుపుతోంది గడచిన అడుగుల జాడలు
ప్రతి పగటి వెలుగు వెల్లువ నిన్నటి చీకటి నీడలు " [1]

వెలుగు వెల్లువ వెనుక చీకటి, భవిష్యత్తు వెనుక గత అడుగు జాడలుండడం సహజం కాని అవి చీకటి నీడలుగా ప్రగతికి అవరోధాలుగా పరిణమించకూడదు.

ఇలియట్ 'వేస్ట్‌లాండ్' తో ప్రభావితుడయిన బైరాగి సంశయ ప్రధానమయిన కావ్యాన్ని 'నూతిలో గొంతుకలు' అనే పేరుతో ఆధునిక తెలుగు కవితా రంగంలో ప్రవేశ పెట్టారు. ఈ సమాజంలోని సామాన్య మానవుని పరిస్థితి నూతిలో దిగజారిపోయిన మానవుని పరిస్థితిలా, నూతి నుండి పైకి రాలేని నిస్సహాయుని పరిస్థితిలా అగమ్యగోచరంగా కనిపించింది. సామాన్య మానవుల వేదనాభరిత కంఠాలే నూతిలో గొంతుకలు. వారి అంతరంగ ఆవేదనే ఇందలి కవితా వస్తువు. పీడిత తాడిత ప్రజల జీవితాలని చీకటి నీడలుగా, వారి ఆవేదనని నూతిలో గొంతుకలుగా చిత్రించారు.

---

1 ఆలూరి బైరాగి, నూతిలో గొంతుకలు, ఏ.బి.సి. ప్రచురణలు ముద్రణ 1978 పే. 47

సామాన్య మానవునికి చేయూత నివ్వాలని, మనిషిలోని మానవతను వెలోలిపే కంఠమొక్కటే చాలునని ఆశించారు.

'' చల్లగా, వెల్లగా కరిగి పోయేవేళ
కంఠం, ఒక కంఠం కావాలి నాకు,
పుంఖాను పుంఖ శంఖాలమంటల ఘంటలా పలుక గల ఒక కంఠం,
కంఠం, నా కొక కంఠం,
మానవ గీత ఆలపించే ఒక కంఠం '' 2

'' నూతిలో గొంతుకలు ' సంశయ కావ్యం. పరస్పర భావ సంఘర్షణకు హేతువు సంశయం. దీనిలో మానవుడు ' ఏది తోవ ? ' అనే అడుగుతున్నాడు, ' నాన్య : పంథా విద్యతే 2 యనాయ ' యని చెప్పగలిగే స్థితిలో లేడు. చీకటిలో ప్రారంభమైన ఈ కావ్యం, ' ఆవేదనల అనంతంలో అంతమైన జీవితాలను ' చర్చిస్తున్నది. '' 3

బైరాగి నిరాశావాది అని, పలాయన వాది అని, అరాజక వాది అని పలువురి అభిప్రాయం. చీకటి వెంట వెలుగులా ఆశ వెంట నిరాశ ఉండుట సహజం కావ్యంలో ఆశా నిరాశా భయ సందేహాదులని కవికి అన్వయించేందుకు వీలులేదు సమస్యల పరిష్కార మార్గాన్ని, శాంతియుత మార్గాన్ని చేపట్టిన బైరాగి పలాయనవాది కాడని చెప్పవచ్చు. ' మానవ హృదయ పిపాసకు చావు లేదు జీవితంలో నిరాశకు తావులేదు ' అనే బైరాగి నిరాశావాది అని చెప్పడానికి వీలులేదు.

---

2 ఆలూరి బైరాగి, నూతిలో గొంతుకలు, ఏ.బి.సి. ప్రచురణలు, హైదరాబాదు ముద్రణ, 1978 పే. 47

3 బైరాగి, నూతిలో గొంతుకలు , తొలిపలుకు

బాహ్య నియమాలతో, ప్రభుత్వంతో అవసరం లేకుండా స్వచ్ఛంద నైతిక జీవనాన్ని గడిపే సామాజిక వ్యవస్థని అరాజక మంటాడు గాంధీజీ. అసమానత లేని సమాజాన్ని స్వచ్ఛంద నైతిక జీవితాన్ని ఆశించిన బైరాగి అరాజకవాది అని చెప్పవచ్చు. సాధారణ దృష్టికి అరాజకవాది - ఏ నియమాన్ని పాటించని, వ్యవస్థిత నియమాల్ని ఉల్లంఘించడమే జీవితాశయంగా పెట్టుకున్న వాడని, ప్రపంచంలో ఏదీ కూడా పూర్ణంగా తృప్తి కలిగించేది లేదని, ఉన్నవాటిని నాశనం చేయ్యడమే పనిగా పెట్టుకున్న వానినిగా కనిపిస్తుంది. ఇందువల్లనే రష్యాలో జార్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విధ్వంసక చర్యలకి పాల్గొన్న వ్యక్తులను - ధ్వంసమే గాని వేరే ఆశయం ఏదీ నివారని - అరాజక వాదులను జార్ ప్రభుత్వాన్ని కూలద్రోయాలని బయలుదేరిన కమ్యూనిష్టు ఉద్యమం మొట్టమొదట్లో బలపరిచి వారి సాయాన్ని తీసుకొన్నా క్రమక్రమంగా వారి నిర్దిష్ట కార్యక్రమం వారికి లేకపోవడం వల్ల తమ ఉద్యమం నుండి బహిష్కరించారు.

బైరాగి మానవతా భావానికి ప్రాతినిధ్యం వహించే కవితలు అనేకం. మానవతా జ్యోతిని దర్శించడానికి ప్రయత్నించారు. ' ఒకే జ్యోతి ' అనే ఖండికలో వ్రాసిన బ్రతుకులకి స్వస్తి చెప్పి మారణ యుద్ధాల్ని నిలిపి శాంతిని నెలకొల్పమని, మానవకోటి భవితవ్యాన్ని సంరక్షించమని [illegible]ధించారు. ఎందరో తమ రక్తాన్ని చమురుగా చేసి ప్రాణాల్ని దివ్వెగా చేసి శాంతి సామ్రాజ్యాన్ని స్థాపించాలని ప్రయత్నించారు. శాంతి కోసం అనాదిగా ఎందరో మహానుభావులు అన్వేషణ సాగిస్తున్నారు. వీతరాగుడయిన గౌతమ బుద్ధుడు, శిలువెక్కిన ఏసుక్రీస్తు, మత ప్రవక్తలు, విప్లవకారులు, మేధావంతులూ తమ ప్రాణాల్ని దివ్వెలగా చేసి భూతల స్వర్గం కోసం తమ ప్రాణాల్ని త్యాగం చేసి మానవతా జ్యోతిని వెలిగించాలని ప్రయత్నించారు. ఆ జ్యోతిని కోరే వారు జ్యోతిని వెలిగించి వెలుగుని ప్రసాదించమని ప్రబోధించారు.

“ ఈ జగ జీవిత నిశలో
నూతన మార్గం కొరకై
భూతల స్వర్గం కొరకై
వెదకే విప్లవకారులు
మీ ప్రాణ దివ్వె చేసి
మీ నెత్తురు చమురుపోసి
జ్యోతిని వెలిగించండి ” [4]

జీవిత హరితోపవనంలో దావాగ్నులు రగిల్చి పాడు వల్లకాడని చేసేదేముందని ప్రశ్నిస్తూ, హింసాత్మక చర్యలని విమర్శించారు. యుద్ధ విముఖతని సూచించారు.

“ ఈ ఆహవ హోరామంలో నయనీతులు నిగు తగ్గి
స్నేహం, ధర్మం, సఖ్యం అన్నీ అవుతాయి బుగ్గి ” [5]

స్నేహం, ధర్మం, సఖ్యం మొదలయి భావాల సమాహారమే మానవత. కాలం కరాళమయితే ఆత్మశాంతి అనేది ఉండదని మానవత తిరోగమన మార్గాన్ని వహిస్తుందని హెచ్చరించారు.

“ తిరిగి యివ్వబడని దాన్ని గైకొనగల హక్కెవనికి
హింసే ధర్మం అయితే ఎవడిక్కడ దిక్కెవనికి ? ” [6]

తోటి మానవుని పయి విశ్వాసంలేని మానవుడు స్వేచ్ఛగా బ్రతకలేకపోతున్నాడు. విశ్వాసం కలిగిననాడు తాను ఏ కార్యానికయినా సంసిద్ధుడననే భావంతో

---

4 ఆలూరి బైరాగి, చీకటి నీడలు, ఏ.బి.సి. ప్రచురణలు, హైదరాబాదు, ముద్రణ 197
పేజీ. 51 మరియు 52

5 బైరాగి, నూతిలో గొంతుకలు, ఏ.బి.సి. ప్రచురణలు, 1978 పే 26

6 ఇబిడ్ పే. 28

" నాక్కొంచెం నమ్మక మివ్వు
కొండలు పిండి కొట్టేస్తాను
నిస్సహాయ మానవులని నేను కన్న
ఒక్క కలం పోటుతోటి కొట్టేస్తాను,
జీవిత సభా భవన ద్వారం నుంచీ
అన్యాయాన్ని, అక్రమాన్ని మెడబట్టి గెంటేస్తాను
ఇంకా ఎన్నో ఎన్నెన్నో చేసేస్తాను " 7

అని ఆత్మవిశ్వాసాన్ని కోరుకున్నారు. మానవుని మానసిక సంఘర్షణకి, వివేకానికి హృదయానికి మధ్య ఉన్న సంఘర్షణని, జీవుని సహజవేదనని తెలియజేసే ఖండిక ' ఒక సమష్టి ప్రార్థన ' ' శ్రుతి మించని విద్యామోదులని ' వ్యంగ్యంగా చిత్రించారు. అవాస్తవిక జీవిత విధానానికి నిదర్శనం ఈ ఖండిక.

" గొల్ల భామ మార్కు డబ్బా పాలతో పెరిగాం మేం
దుప్పటిలో కలలు కనటం నేర్చుకున్నాం "

జీవితమొక సందేహాడోల అనే భావాన్ని స్ఫురింపజేస్తూ,

" మేము వేళ్లు చీకటంలో సెక్సు ఉందంటాడు ఫ్రాయిడ్
మేము కాలు చాపటమే ఆర్థిక విపర్యాస మంటాడు మార్క్సు
గంట కొట్టగానే చొంగ కారుస్తూ,
ఎలుకల మీద ప్రయోగాలు చేసి చేసి
మీరే ఎలుకలన్నా డొక శాస్త్రవేత్త
అనుమానం వేస్తున్నది, మేమెవర ఓ దేవా ? " 9

7 ఆలూరి బైరాగి ఆగమగీతి, ఆలూరి బైరాగి సంస్మరణ సంచిక కమిటి, మద్రాసు, 81, పే

8 ఆలూరి బైరాగి, నూతిలో గొంతుకలు పే. 40

9 ఇబిడ్ పే. 41 మరియు 42

అని ప్రశ్నిస్తున్నారు. బ్రతుకుబ చేదు మాత్రమైన పంచదారు అబద్ధాలతో జీవితాన్ని గడుపుతుంది ' వేశ్య ' అని, హృదయపు మెత్తని చోటుల గీరే జంతువు ' ఆకలి ' అని అతి సహజంగా చిత్రించారు.

షాజహాన్ ప్రణయ స్మృతి చిహ్నంగా నిలిచిన తాజుమహల్ కవి దృష్టిలో కుళ్ళిన విలాస చిహ్నంగా, రాతి గుండెకల సౌందర్య సాగరపు అలగా కనిపించింది. పీడిత హృదయాలని చీల్చి మానవులని చులకన చేసి హేళన చేస్తూ, ఆకాశం వయిపు చూస్తూ, కాలాన్ని వెక్కిరిస్తుంది. శిల్పులని విస్మరించి ప్రభు స్తుతులని వరించింది., తాజ్‌మహల్. మానవ శ్రమని మింగిన తాజ్‌మహల్ మాకెందుకని ప్రశ్నిస్తున్నారు. తాజమహల్ నిర్మాణానికి రాళ్ళెత్తిన కూలీలెవ్వరని మథనపడిన శ్రీశ్రీ లాగే భైరాగి కూడా శ్రమజీవుల కోసం ఆవేదనని వ్యక్తం చేసారు.

" మా కెందుకు షాజహాన్ ప్రణయం
మానవ శ్రమ మింగిన ప్రణయం
ఈ కుళ్ళిన విలాస చిహ్నం
కర్మయ మోహ పాశ చిహ్నం
తాజమహల్ పడగొట్టండోయ్
రాయి రాయి విడగొట్టండోయ్ " 10

మానవుడిని ఉన్నతంగా భావించి రేపన్నది బూటకాదని మాపన్నది పాచి కాదని భావించి నేటిని వెలుగు బాటగా దర్శించారు మనిషికి మనిషికి మధ్య సంఘర్షణ, అమర్షం, సంకుచితత్వం ఉండదని వేటికి బదులుగా సహ [illegible] పావన హర్షం, సహజ సులభ స్నేహాకర్షణ ఉంటాయని సమాజంలోని అన్యాయాలని అరికట్టే రోజులు వచ్చాయని మానవులంతా ఒక్కటే నని ఆగమ గీతిని ఆలపించారు ఆలూరి భైరాగి.

---

10 ఆలూరి భైరాగి, చీకటి నీడలు, ఏ.పి.సి. ప్రచురణలు, హైదరాబాదు 1978 పే. 39

"
ఒక్కొక్కడు అందరి కొరకు
అందరు ఒక్కొక్కని కొరకు
చెలిమిలోనే జనుల కలిమి " [11]

మానవజాతి ప్సాణం, గానం, ధ్యానం ఒక్కటేనని మానవులంతా సమానమని 'వాగ్దత్త వసుంధర' అనే ఖండికలో అభివర్ణించారు.

ఎడతెగని సంశయాలతో నిండి ఉన్న మానవుని మనస్సుకి ముక్తి మార్గాన్ని సూచిస్తాను రండని తోబుట్టువులని ఆహ్వానిస్తున్నారు. 'శాంతి పథం' అనే కావ్య ఖండికలో మానవతా లక్షణాలుగా పరిగణింపబడే ప్రేమ, కరుణలు మానవునికి మూల మంత్రాలు వంటివని కవి భావించారు.

'నరునికి మూల మంత్రం ప్రేమ. నరునికి గుహ్య తంత్రం కరుణ
ప్రతి హృదయం శివ నిలయం, ప్రతి మానవుడొక తీర్థం' [12]

త్యాగం వల్ల, జీవితానురాగం వల్ల, స్వేచ్ఛిత కష్టభోగం వల్ల మానవుడు జీవించాలని ప్రతి మానవ హృదయం దైవ భావనకి నిలయమయి ఉండాలని, భావితరానికి మార్గదర్శియయి ఉండాలని ఆశించారు. క్షమాగుణం మానవునికి సంకేతమని శాంతమే జగతికి గమ్యమని ప్రబోధించారు.

బైరాగికి ఏకాంతత అంటే భయం. అందువలన మానవుడు ఏకాకి కావడానికి రాగం సమాజం. ఏకాకిత్వానికి ప్రాధాన్యమిచ్చారు.

---

11 ఆలూరి బైరాగి, ఆగమ గీతి, ఆలూరి బైరాగి సంస్మరణ సంచిక కమిటి మద్రాసు 1981 పే. 131

12 ఆలూరి బైరాగి, ఆగమగీతి, ఆలూరి బైరాగి సంస్మరణ సంచిక కమిటి, మద్రాసు 1981, పే. 51

శ్రీ కాళోజి నారాయణరావు (1914) ప్రజాగొడవనే తమ గొడవగా భావించి కవితని వెలువరించారు. వీరి కవిత్వంలో అడుగడుగునా మానవతా సిద్ధాంతం గోచరిస్తుంది. వీరికి సాంఘిక సాహిత్య రాజకీయ రంగాలలో ప్రవేశముంది. ఆంధ్ర మహాసభలు తెలంగాణను జాగృతం చేస్తున్న శుభ సమయంలో ప్రజాకవి కాళోజి కావ్య రంగంలో ప్రవేశించారు. '' కాళోజి అంటే మానవుడు. ఆయన కవిత మానవత వైవిధ్యాల విలువ కట్టడం మానవతను కొలవటం దుస్సాధ్యమైనట్టే కవితా వైవిధ్యాన్ని కొలతలలో కొలవటం విలువలతో నిర్ధారించటం కుదరదు. కవిత్వం వ్యక్తిత్వం వేరు వేరు కాని మానవుడు కాళోజి. '' [1]

సామాజిక శ్రేయస్సుని ఆశించే ప్రజాకవి కాళోజి మమతని గురించి 'నరుడ నేను, నరుడ నేను' అనే కవితా ఖండికలో:

'' మాయ మమత లేని వట్టి
కాయము కట్టెల చేటు
మమత యున్న మనసులోనే
సమతా భావము కలుగును.

మనుష కానె కాను నేను
మనసున్న మానవుడను
మమత లేని బ్రతుకు బ్రతుక
విమనస్కుడనే గాను '' [2]

---

1 కాళోజి నారాయణరావు, నా గొడవ - మనవి మాటలు, మిత్రమండలి, హనుమకొండ తృతీయ ముద్రణ 1967

2 ఐబిడ్., పె. 65

అని సమాజంలో సమతాభావం సిద్ధించాలంటే మమత నిండిన మనసున్న మనుషులు ఉండాలి. మమతలేని మానవుడు కట్టెతో సమానం. కృత్రిమాల బరువులతో నిండిన హృదయ భారాన్ని భరించలేనని అంటున్నారు. అనుభూతి లేని అమరత్వాన్ని, చనిపిలేని బ్రతుకుని విమర్శించారు. మనసులోని కోరికలని, బాధలని దాచుకొని 'చావురాక మున్నె పిరికి చావు చావలేను నేను' అని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. కోరికలు తీరిననాడే మానవుని జీవితానికి పరిపూర్ణత సిద్ధిస్తుంది. కోరికలు తాకికాలని వెనుకంజ వేయనవసరం లేదు. ఇతరులకి కష్టం కలిగించకుండా సంతోషంగా జీవించడానికి నిత్యం యత్నిస్తానని వ్యక్తం చేసారు. ఎంతటి సౌఖ్యానికయినా ఇతరులని పీడించరాదని భావించారు.

మైత్రితో సాధించరాని కార్యమంటూ ఈ లోకంలో ఉండదని భావించారు. దాన కర్తకి గ్రహీతకి భేదభావం ఉండ నవసరంలేదని చెలిమి మహిమలో ఇవన్నీ సమసి పోతాయని వివరించారు. చెలిమికి కులాల పట్టింపులు కలిమి లేములు వ్యత్యాసాలు అడ్డుగోడలు కావని నేది నాదనే భావానికి తావులేదని అభివర్ణించారు.

> " సంపూర్ణ సహకార సంఘంబు మైత్రి
> స్వార్థ రహితంబైన చరితంబు మైత్రి "

> " క్రుంగు యెదలకు శాంతి గుడ్డి బ్రతుకుకు కాంతి
> మానవత్వము మెరుగు మర్త్యలోకపు వెలుగు
> దేవతలె యెరుగని దివ్యానుభవము " [3]

(దేవత లెరుగని దివ్యానుభవము)

3 కాళోజి, నా గొడవ, పే. 37

స్నేహం మండు వేసవిలో మలయమారుతంలో, నిరాశా నిస్పృహలతో కృంగి పోయేవారికి కాంతిరేఖలా భాసిస్తుంది. మానవత్వం మర్త్యలోకానికి వెలుగువంటిది. మానవుల పాలిట మహోన్నతంగా నిలిచే వరం మానవత్వం. ఆ మానవతా భావం దేవతలకు లేదని భావించిన కాళోజీ దేవత లెరుగని మానవతా దివ్యానుభవాన్ని మానవులు అనుభవిస్తున్నారని అభివర్ణించారు. మానవునిలోని హృదయ మాలిన్యం మానవుడిని మానవుడిగా గుర్తించలేనంతగా పతనమయి పోయింది. ఆధునిక ఆరాటంలో ఆత్మ చచ్చి ఆడవిగా మారిపోయిందని శాశ్వతంకాని సందలని సమకూర్చి స్వార్థపరాయణులుగా పరిణమించారని విమర్శించారు.

" స్వార్థ భావము వీడి సకల మానవ సేవ
యొనరించు యోగులే ఉర్వి దేవతలయి " [4]

(అల్పాత్ములు - మహాత్ములు)

భూలోక సంపదలు, స్వర్గలోక సంపదలు తమకు శాశ్వతంగా ప్రాప్తించాలని ప్రాకులాడే ప్రాణులు అల్పాత్ములు. నిస్వార్థ పరులయి మానవ సేవని చేపట్టి ప్రజల పూజల నందుకొనే వారు మహాత్ములు. కలిమిగల వానికి బ్రహ్మరథం పడుతుంది లోకం. పేదవాని తప్పులు చూపించి ధన విహీనుడని కించపరుస్తుంది.

" కలిమి లేమి చేత వేలయుగాదె లోకము
మంచి చెడ్డ జంట పేర్చు మాయ లోకము " [5]

(లోకం)

---

4 కాళోజీ, నా గొడవ, మిత్రమండలి, హనుమకొండ, ప్రథమ ముద్రణ 1953
తృతీయ ముద్రణ 1967 పే. 6

5 ఇబిడ్ . పే .3

కలిమి లేములున్న మాయలోకంలో మంచి చెడ్డలు రెండే కులాలని కవి భావించారు. కుటిల మతులు దేబె మొగాలు జగత్తులో రెండే రెండు రకాలు. ఈ రెండూ మంచి చెడ్డలకి సంకేతాలు. 'మంచి చెడ్డలు మనుజులందున యెంచి చూడగ రెండె కులములు' అని పలికిన గురజాడ అప్పారావు గారి పలుకులు ఈ భావానే స్ఫురింపజేస్తాయి. కలిమి లేములున్న మాయలోకంలో మంచి చెడ్డలు రెండే కులాలని కాళోజి భావించారు.

"మనిషి మనిషి వేరైనను ఉనికి స్థాయి వేరైనను
మనసు మాత్రమొకటేనని కనిపించును కలయజూడ" 6

{ అద్వైతం }

'ద్వైత జగత్తు' లో కుటిలమతులు, దేబె మొగాలు జగతిలో రెండే రెండు రకాలు అని పలికిన కవి అద్వైత జగత్తులో మనిషి మనిషి వేరయినా ఉనికి స్థాయి వేరయినా అందరిలో ఉండే మనసు మాత్ర మొకటేనని వర్ణించారు.

సౌజన్యాలకు సామరస్యాలకు సహకారాలకు సహజీవనానికి రక్షగా నిలిచేది ప్రజా స్వామ్యమని భావించి ప్రజా స్వామ్యం ప్రజారాజ్యం ఏ విధంగా ఉండాలో ఉదాహరించారు.

"మానవత్వానికి మనుగడ, దానవత్వానికి ఎదురెడ
గుండా తనానికి దగడు, గూడుపుఠానికి బెదడ" 7

{ ప్రజాస్వామ్యమంటే }

దానవత్వానికి, గుండాతనానికి, గుడుపుఠానికి, కుట్రదారులకి శాసన బద్ధ వ్యవస్థకి

---

6 కాళోజి, నా గొడవ, యువభారతి ప్రచురణ, సాహితీ సాంస్కృతిక సంస్థ సికింద్రాబాదు, 1974 పే. 38

7 కాళోజి, నా గొడవ, యువ భారతి ప్రచురణలు, 1974 పే. 36

ముఠాబందికి అవినీతికి చోటులేని రాజ్యమే ప్రజా రాజ్యం. న్యాయానికి ప్రతిభకి నిజాయితీకి స్నేహానికి నీతికి విలువనిచ్చి ప్రోత్సహించే రాజ్యమే ప్రజారాజ్యం. అదే ప్రజాస్వామ్యం.

'సర్వేజనా సుఖినోభవంతు' అని పలికే మహామేధావుల్లో కూడా స్వార్థం, స్పర్ధ, ఈర్ష్య ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయని విమర్శించారు.

" వ్యక్తిత్వము చచ్చి మనిషి
శక్తినంత కోలుపోయి
కీటు కెరిగిన వాని చేత
కీలు బొమ్మ అయి ఆడును " [8]

(దేబెల దౌర్భాగ్యం)

దినదినాభి వృద్ధి చెందుతున్న విజ్ఞాన రంగాన్ని కవి విమర్శిస్తూ,

" విజ్ఞానాంబుధి మథనము
వికటంబై ఫలియించెను
అమృతము హాలాహలమ్ము
అణుశక్తిగ తలసూపెను
అడుకొనగ హరిహరులకు
అవకాశము లేదిప్పుడు
హరిహరుడై మానవుడే
అవనిని కాపాడవలెను " [9]

(మానవుడే హరిహరుడై)

---

8 కాళోజి, నా గొడవ - 4 పరాభవ వర్షం 1966 పే. 11

9 కాళోజి, నా గొడవ - 5 పరాభవ హేమంతం, ప్రథమ ముద్రణ 1966 పే. 33

ఆధునిక యుగంలో అణుశక్తిని అదుకొనే అవకాశం హరిహరులకి కూడా లేదు. మానవుడే హరిహరుడయి ప్రపంచాన్ని కాపాడాలి. మానవుడు దిన దినం చేసే ప్రయోగాలనుండి ఈ ప్రపంచాన్ని మానవుడే కాపాడగలుగుతాడని కవి వ్యంగ్యంగా చిత్రించారు. ఏకతా భావం లేనినాడు ఫలితం శూన్యమని వర్ణిస్తూ,

"తలకొక దారితంటా తెచ్చుట
తెలిసి యుండియు తెలియని యట్లే
ఏకత లేక యెవరికి వారే
పడే పాటునకు ఫలితము శూన్యము" 10

{ దేశపు గోడు }

అని భారతీయుల బానిస భోగాల కడచే యోగం కనిపించుటలేదని ఆక్రోశించారు. మనిషి మనస్తత్వం విచిత్రమయినది, చనిపోయినవాని చెడుని మరచి అతనిలోని మంచిని గుర్తించే మానవుడు బ్రతికి ఉన్న మనిషిలోని మంచితనాన్ని గుర్తించక అతనిలోని చెడుని వెదకి ఉన్నాడని కవి భావించారు. బ్రతికున్న మానవుడిలోని మంచితనాన్ని గుర్తించిన మానవుడు వింతమానవుడు. మంచి చెడు గుణాలు వ్యక్తిలో నిక్షిప్తమయి ఉన్నాయి. అవి మానవులోని మానవత్వానికి, దానవత్వానికి నిదర్శనాలు.

---

10 కాళోజి - నా గొడవ - 6 పరాభవ హేమంతం, ప్రథమ ముద్రణ 1966 పే. 33

" మనిషి ఎంత మంచివాడు
చనిపోయిన వాని చెడును
వెనువెంటనే మరుస్తాడు
కని మంచినే తలుస్తాడు

మనిషి ఎంత చెడ్డవాడు
బ్రతికివున్న వాని మంచి
గుర్తించడు కాని వాని
చెడుని వెతికి కెలుకుతాడు " 11

{ మనిషి }

---

11 కాళోజి - నా గొడవ - 7 పరాభవ శిశిరం ప్రథమ ముద్రణ 1967 పే. 20

" ప్రతికవితలో ఒక జ్వలిత చేతన ఉండాలి. అది పాఠకునిలో ఒక కల్లోలం కలిగించాలి. ఆ కల్లోలం సమాజంలోని విషమగతులకు ప్రతిద్వంద్విగా ఉండాలి. ప్రగతి శక్తులకు బాసటగా రూపొందాలి " [1] అనే దృక్పథంతో కవితలల్లే డా. సి. నారాయణ రెడ్డి గారి లక్ష్యం స్వీయశ్రేయం కాదు. జగదీయ శ్రేయం. అదే విశ్వమానవతా దృక్పథం. ' జలపాతం ' నుండి ' విశ్వంభర ' వరకు నారాయణ రెడ్డి కవిత్వంలోని కావ్య నాయకుడు మానవుడు. ప్రకృతి రంగస్థలం. ఇతివృత్తం మానవత్వం.

" మానవతా " అనే ఖండిక జలపాతంలోనిది. 'జలపాతం' నారాయణ రెడ్డి తొలి ముద్రిత కావ్యం.

" పరిణామాగ్ని జ్వలనం ఫలితంగా
మొన్న మొన్ననే పశుత్వపు
పొలిమేరలు దాటగలిగినావు
మానవతా " [2]

\- మానవతా

అని పరిణామ క్రమంలో మానవుడు పశుత్వపు పొలిమేరలు దాటి మానవత్వాన్ని సంతరించుకున్నాడని భావించారు.

" మనిషి మనిషికి మనస్సు మనస్సును
పరస్పరంగా పరిశీలించుకున్నవాడే
విశ్వమానవాంతస్సుల వెలిగించినాడే
అణు జాలం నుండి అమృతం పిండినాడే " [3]

\- మానవతా

---

1. తేజస్సు నా తపస్సు, ముఖా ముఖీ.
2. జలపాతం, సి. నారాయణరెడ్డి, అరుణశ్రీ గ్రంథమాల, సికింద్రాబాదు, ప్రథమ ముద్రణ, 1953, పే. నెం. 30.
3. జలపాతం, డా. సి. నారాయణరెడ్డి, ప్రథమ ముద్రణ, 1953, పే.నెం. 32.

మానవలకి వినుక్తి అని విశ్వమానవ దుఃఖాన్ని ప్రబోధించారు. 'బ్రతుకు లోతులు' అనే ఖండికలో జీవితాల విలువల్ని పరిశోధిస్తే మంచిదని భావిస్తూ:

" సమతాపాఠం నేర్చుకోవాలంటే
శ్మశానమే సహజ కావ్యం సుమా "[1]

(బ్రతుకు లోతులు)

శ్మశానంలో సమత పాటింప బడుతుందని, భౌతికమైన ఈ తనువు అశాశ్వతమని, మనిషి జీవించి ఉన్నప్పుడు తలెత్తే ఈ అసమానతలు మరణించిన తరువాత ఉండవని, ఏ వ్యక్తి అయినా మరణించిన తరువాత మిగిలేది బూడిద మాత్రమేనని, కాబట్టి సమతా పాఠం నేర్చుకోవాలంటే శ్మశానమే సహజమైన కావ్యమని అంటున్నారు కవి. వర్గ సంఘర్షణని తెలియజేస్తూ ' భూరి మక్కం జారి పడ్డప్పుడే లేత మొక్క షికి లేస్తుంది., పసిడి మేడ ప్రక్కనొరిగినప్పుడే , అడుగు గుడిసెనడువ నేరుస్తుంది , సమర శక్తులు మూత పడ్డప్పుడే శాంతి కపోతం శ్వాస పీలుస్తుందని అప్పుడే యుగ ప్రగతి సంభవిస్తుందని శాంతియుత మార్గంలో సామ్యవాదాన్ని ఆశిస్తున్నారు ఈ ప్రజాకవి. శాంతి ప్రియత్వాన్ని నవ్య ప్రబోధంగా తలచారు. ' మేమూ మానవులమే, ఓ మనిషీ, మానవుడా! అనే ఖండికలో మానవుడే నాయకుడుగా భాసించాడు.

" రేపటి ఉదయంలో " మానవుడి భవిష్యత్తుని మహోజ్జ్వలంగా దర్శించారు. మానవుల్లో పరిణామాన్ని ఆశిస్తూ యుద్ధ విముఖతని, శాంతి ప్రియత్వాన్ని వ్యక్తం చేశారు. మానవుని లోని చంచల స్వభావాన్ని సూచిస్తూ

" సాధారణ మానవుడు
స్ఫటికం లాంటి వాడు
ప్రక్క రంగులకు లోబడి
వ్యక్తిత్వం కోల్పోతాడు "[2]

(శోక : శ్లోకత్వమాగతః)

---

1. జలపాతం , పే. 38.
2. నారాయణరెడ్డి గేయాలు, కొండా శంకరయ్య, సికింద్రాబాదు, ప్ర.ము.1955 ద్వి. ము. 1960 ,

బలమైన వ్యక్తిత్వం గల మానవుడు ఎటువంటి ప్రభావానికి లొంగి, తన వ్యక్తిత్వాన్ని కోలుపోడు. కాని సాధారణ మానవుడు స్ఫటికం లాంటి వాడు. ప్రక్క రంగులకు లోబడి తన వ్యక్తిత్వాన్ని పోగొట్టుకుంటాడు అని చెప్తూ, కవులు ఉదాత్త గుణాలు కలిగిన సమతా సిద్ధాంతాల వంటివారని, కవి రవిలాంటివాడని, బ్రహ్మవంటి వాడని, ఏడు వన్నెలు జీర్ణించుకుని ఒక వర్ణం చిమ్మే కవి పరుల బాధకి తన బాధగా భావిస్తాడని, కవిలోని ఉదారతని, మానవతని అభివర్ణించారు. వింత మనస్తత్వమున్న మానవుని వింత మానవునిగా పరిగణించారు.

> "సత్యానికి విలువ సిలువ
> ప్రేమకు లోకం రక్త పతాకం" [1]
>
> (సిన్నటి చీకట్లు)

మోసం, ద్వేషం, కుట్ర, కసి, మొదలైన దానవ లక్షణాలు నిండిన ఈ లోకంలో సత్యానికి విలువ సిలువ అని, ప్రేమకు లోకం రక్త పతాకమని, జీర్ణమయిన గతాన్ని నెమరువేసు కొమ్మని, గతంతో నాకేం పని అని కళ్ళు మూసిన వ్యక్తిని హెచ్చరిస్తున్నారు.

నారాయణ రెడ్డి కవితారంగంలోని క్రమ పరిణామాన్ని మనం గమనించి చూడవచ్చు. నారాయణరెడ్డి కవితారంగంలో ఆదినుంచి అంతం వరకు మానవుడే కవితా వస్తువు. మానవతా సాధనే మౌలికాంశం. విభిన్న మనస్తత్వ చిత్రీకరణ, వివిధ ఛందో రీతుల నాశ్రయించిన కవిత్వం వీరిలోని క్రమ పరిణామానికి నిదర్శనం.

నారాయణ రెడ్డిది విశ్వజనీనమైన మానవతా దృక్పథం. మానవులందరూ ఒక్కటే. సౌభ్రాతృత్వం, సమత, సంస్కరణ, భావాలు వీరి కవిత్వంలో అడుగడుగునా వ్యక్తమవుతాయి. లోకంలోని మానవులలో నిండి ఉన్న అజ్ఞానమనే చీకటిని తొలగించి, జ్ఞానమనే జ్యోతిని వెలిగించి లోక కల్యాణం కోసం కర్పూరంలా జీవితార్పణ చేయటం తనకు ప్రియమని అంటున్నారు కవి.

---

1. నారాయణరెడ్డి, గేయాలు, కొండా శంకరయ్య, సికింద్రాబాదు, ప్రథమ ముద్రణ 1955 రెండవ ముద్రణ 1960 పే. 77.

" నా చుట్టూ భ్రమించెడు అం
ధ లోకమును వెల్గించగ
బ్రతుకును కర్పూరమువలె అ
ర్పణ సేయుట ప్రియము నాకు " 1

(దివ్యమానవుడు)

మానవుడిని దేవతగా మార్చే మార్గం కనుగొన మంటాడీ కవి.

" నేను దానవుని స్మృతము
నిర్మించిన మానవుడను
కాని మానవుని జయించ
లేని లోని మానవుడను " 2

(దివ్య మానవుడు)

అని కులమతాతీతమైన మానవతను గురించి :

" ఏ కులము నెన్నెలది ? తెమ్మెర
లెట్టి జాతికి చెందినట్టివి ?
అట్టిదే కద మానవత్వము
అన్నిటికి ఎత్తైన సత్యము " 3

(లోకాలోకము)

" మనుషులందరు అన్నదమ్ముల
మాదిరిగ జీవించ గల్గిన
మర్త్యలోకమే దివ్య పదవికి
మారుపేర్చు పరిణమించును " 4

(లోకాలోకము)

---

1. దివ్వెల మువ్వలు - డా. సి. నారాయణరెడ్డి, క్వాలిటీ పబ్లిషర్స్, విజయవాడ - 2 ప్రథమ ముద్రణ - 1959 పే. 48

2, 3, 4, దివ్వెల మువ్వలు, ఖండ కావ్య సంపుటి, డా. సి.నారాయణ రెడ్డి క్వాలిటీ పబ్లిషర్స్, విజయవాడ - 2, ప్ర.ము. 1959 పే. 47, 16, 17

అని స్నేహం, సమత, సౌభ్రాతృమనే విశిష్ట గుణాలన్నీ కలిగి ఉన్ననాడు మర్త్యలోకం దివ్యలోకంగా ప్రవర్తిల్లుతుంది. స్నేహాన్ని సౌరభంగా స్నేహరాగామృత భావమున్న యెదదని సురభిళాత్మగా భావిస్తున్నారు.

మానవుడు మందిర మెరుగని దేవుడని మానవుడిని మకుటాలంకృతుడిని చేసి మానవునిలోని మానవతను ఎవ్వరూ అవరోధించలేరని ' మానవ గీతం ' అనే ఖండికలో వర్ణిస్తూ,

" పసిమాటల నెవడాపును
వేరగాలి నెవడాపును
ఎవడాపును మానవతా
కవిరుక్కును, కవివాక్కును "

(మానవ గీతం)

అని మానవుడు స్వభావ సిద్ధంగా మంచి వాడయినప్పటికిని పరిస్థితుల ప్రభావానికి లోనై మానవతలోని మనిషిగా ప్రవర్తిస్తున్నాడు. ఈ భావాన్నే, మానవుని జయించలేని లోని మానవుని ' అని వర్ణించారు. సామాన్య మానవుని కష్టఫలిని చెమటను శ్రీ గంధముగా ధరింపుమని, మానవత మానవ ధర్మమని మానవతా దృక్పథాన్ని వెల్లడించారు.

మానవతా దృక్పథానికి పరకాష్ఠగా నిల్చిన మరో కావ్య సంపుటి ' మధ్య తరగతి మందహాసం ''. నిజాయితీ లేని భారతదేశ దుస్థితిని వర్ణిస్తూ,

" ఒక్క గొడుగు క్రింద నిలిచిన భారతాలే
కుక్కలు చింపిన విస్తరిలా అవుతుంటే
నిజాయితీకి పాదులువేసే పాలనా వ్యవస్థ
దృష్టిహీనతకు రూపాంతరంగా వుండే
ఎంత తీయగా నవ్వుతుంది న్యాయం " 2

(ఎంతఅందంగా వు( జీవితం)

---

1. అక్షరాల గవాక్షాలు.
2. మధ్య తరగతి మందహాసం, సి.నారాయణరెడ్డి, ఎం.శేషాచలం అండ్ కో, 1968 పే.36.

అని నిజాయితీకి, న్యాయానికి, నిర్మలత్వానికి ప్రాధాన్యమిచ్చారు.

మానవజాతిలో మేకవన్నెపులులు, గాడ్సేలు, మానవతను అవరోధించే వికృత శక్తులని అవి నశయ్యే రోజు మానవులలో స్నేహదీపాలు వెలుగుతాయని మానవతా సిద్ధాంతాన్ని ప్రబోధించి

'' మనిషి కింక పొలిమేర లేదు
మంచి కింక చెరసాల లేదు '' [1]
(తెల్ల వెలుగు : )

అని మనిషికి, మానవతకి అవరోధాల్లేవని మానవత సిద్ధిస్తుందని భవిష్యత్తు ఉజ్జ్వలంగా ఉంటుందని తెలియజేస్తున్నారు. సామాన్య మానవుడికి ప్రాధాన్యమిచ్చి, మానవునిలో మానవతని దాని సౌహార్ద్ర లక్షణాన్ని మానవ లక్ష్యంగా భావించారు.

'' సామాన్య మానవుడే ఈ నాటి మనువు
సౌహార్ద్రమే ఇతని ఏకైక ధనువు '' [2]
( ఎక్కడికి పోతున్నాం మనం )

మధ్య తరగతి జీవితాలకి, సమాజంలోని సమస్యలకి దర్పణం మధ్య తరగతి మందహాసం. మానవుల నవ్వులు ప్లాస్టిక్ నవ్వుల్లా, జీవితాలు నైలాన్ బతుకుల్లా ఉన్నాయని కవి తనలోని ఆవేదనని వ్యక్తం చేశారు.

మానవతా 'దృక్పథాన్ని ' మానవుడు ' అనే ఖండికలో వర్ణిస్తూ,

'' మనిషి నశించినా
నశించదు మానవత్వం '' [3]
(మానవుడు .. )

---

1,2 మధ్య తరగతి మందహాసం, సి.నారాయణరెడ్డి 1968, పే. 70,13,
ఎం.శేషాచలం అండ్ కంపెనీ, 1968

3 మరోహరివిల్లు, సి.నా.రె. సరోజా ప్రచురణలు, 1969 పే. 23

అని అశాశ్వతమైన మానవుడు నశించినా, మానవతా నశించదని, మానవతా క్షీర సాగరం మహోజ్జ్వలంగా శోభిస్తాన్ని, సమతని సందర్శించిన కవికి అమానుషత్వం మన్నలా స్ఫురించింది.

> '' తనయుల మెందరమైనా
> తల్లి నేల ఒకటే '' [1] (ఇది సమరం - . . )

అని సమైక్య భావాన్ని, మానవతా దుఃఖాన్ని లోకానికి మణి సోపానంగా భావించారు. మనిషికి, మనిషికి అనుబంధం నిత్యం. అనుబంధం లోపించిన నాడు అమానుషత్వం నిత్యం. మానవుని మనస్తత్వాన్ని చిత్రిస్తూ:

> '' మానవుని అంతరంగం
> విభిన్నశక్తుల రణరంగం '' [2] (మానవుడా - . . )

అని 'విశ్వంభర' లో మానవుని సృష్టి విచిత్రమయినదని విశ్వసించారు.

'' మానవత్వంలో వున్న పరిమళాన్ని పైకి తీసి పంచి ఇచ్చే గంధవహుడు ఈయన. నిజంగా '' ఇజా '' లకు అందని పూజా కవి. ఈయనది ' ఇజం '' ఏమన్నా ఉన్నదంటే అది మానవతానిజం '' [3] ఏ ఇజాలకూ కట్టుబడక అనిర్వచనీయంలో రచనా ప్రక్రియని చేస్తున్న డా. సి. నారాయణరెడ్డి మానవుడినే కావ్య నాయకునిగా, మానవతావాన్ని, ఇతివృత్తంగా స్వీకరించి, 'మానవుడు' అనే మకుటంతో ప్రారంభించారు. మానవులు సానుభూతిని, భాతృత్వాన్ని అప్పుగా పెట్టుకొని తమలోని విశిష్టతని గుర్తించలేకపోయినంతసేపు కింద నేలలా యథాతథంగా పోతున్నారని సున్నితంగా చిత్రించేటువంటి సుకవుల్ని పరమహంస లారా! అని సంబోధించారు. గోరంతలో కొండంత తృప్తిని పొందే నాటిని ఉత్త, ఉపసర్గలతో ఉప్పొంగి పోయే ఉదాత్తగుణ ' పరమహంసలారా! అని సంబోధించారు.

---

1,2 మరో హరివిల్లు, సి.నారాయణరెడ్డి, యువభారతి ప్రచురణలు, 1969 పే. 104, 21

3 మంటలూ మానవుడు, ఉపోద్ఘాతం. డా. గోపరాజు వేంకటధుర్రావు

'అనగనగా ఒక రాజుగారు' అనే ఖండికలో చెట్టు చైతన్యానికి చిహ్నంగా, పచ్చదనానికి, పీడిత ప్రజలకి ప్రతీకగా ప్రయోగించారు. నిరంకుశ పాలనకి సంకేతంగా రాజు చేసే విధ్వంస చర్యల్ని చిత్రించారు. నరక బడ్డ చెట్టు విజృంభించి పాపాల భూపాలుణ్ని నేలమట్టం చేసిందని ప్రజాశక్తిదే తుది విజయమనే భావాన్ని స్ఫురింప చేశారు.

" నరకబడ్డ చెట్టే ఒక
నవ విప్లవ విరాట్టుగా
విజృంభించింది "[1]

(అనగనగా ఒక రాజుగారు-)

మానవ జాతికి వరంగా సంప్రాప్తించిన చిరునవ్వు అంతరాలను వెలిగించే భాస్వరం వంటిదని, అంతర్జ్ఞానేయనిధి అని మానవునికి అలంకార ప్రాయమైన చిరునవ్వుని వర్ణించారు.

విప్లవ వీరుల నినాదాలతో శ్రుతి కలప లేకున్నా, విప్లవ పంథాని అనుసరించక పోయినా ఆ మార్గాను వర్తులయిన తమ్ములను, వారి దమ్ములను మెచ్చుకునే సహృదయులు నారాయణరెడ్డి.

" తమ్ముని గొంతుకతో శ్రుతి కలపలేకున్నా
దమ్మును మాత్రం మెచ్చుకొంటున్నాను "[2]

'లక్ష రూపాయల బహుమతి' అనే ఖండికలో " రాక్షసుణ్ని పట్టుకున్న వారికి లక్ష రుపాయల బహుమతి " అనే పత్రికా ప్రకటనను పరికించి పట్టుకోదామని పయనించారు. రాక్షసుడు పురాణాల్లో కాదు మానవలోకంలోనే ఉన్నాడనే సత్యాన్ని తెలుసుకున్నాడు కవి.

---

1 మంటలూ మానవుడు పే. 12.

2 మంటలూ మానవుడు పే. 55.

" ప్రతి ఇద్దరిలో ఒక రాక్షసుడు
ప్రతి ఒక్కరిలో ఒక రాక్షసుడు
అంతరంగంలోకి తొంగి చూడగా
అక్కడా ఒక రాక్షసుడు "

(లక్ష రూపాయల బహుమతి -

అని ప్రతి వ్యక్తిలో రాక్షసుడున్నాడనే సత్యాన్ని మానవ స్వరూపాన్ని తెలియచేశారు.

కవి తన దేశం ఏ విధంగా ఉండాలని కలలు కంటున్నారో క్రింది ఖండికలో విశదమవుతుంది.

" శ్రమ జీవుల చెమట బిందువులను
జాతి రత్నాలుగా తలచేది
మంచికి నిబద్ధ మనిషిని
మహర్షిగా కొలిచేది " 2

(నా దేశం కనిపించింది - )

తన దేశమని గర్వించారు. తన దేశం వెండికొండలా, అరవిందంలా, ఉండాలని ఆశించారు. ఈ విశ్వంలో కాంతి నిచ్చేదివ్వెలు అనేకం. కాని ఆ దీపాలని మించిన దీపం మానవుడు.

" మహోజ్జ్వల చైతన్యమూర్తి
మనిషే ఆ దీపం " 3

( ఒకేఒక్క దీపం - )

---

1 మంటలూ మానవుడు, పే.నెం. 17

2 ముఖాముఖి, సి.నారాయణరెడ్డి, ఆంధ్రప్రదేశ్, బుక్ డిస్ట్రిబ్యూటర్స్ ప్ర.ము.1971 పే.1

3 ముఖాముఖి, సి.నారాయణరెడ్డి, ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, ప్ర.ము.1971 పే.4

అని సూర్య చంద్రులు, తారలు వెలుగునిచ్చే దీపాలు కాని అవి అసలు దీపాలు కావు. వీటికి మించిన దీపం మనిషి. ఆ మనిషి నీటికి గొరే కడితే సహించదు. కామందులని, కామాంధులని, రాబందులని, అవినీతిని సహించదు. నిర్భీద్రంగా, నిస్సైలంగా ప్రజ్వరించే ఆ దీపం మానవుడే అని మానవతా దృక్పథాన్ని ప్రబోధిస్తున్నారు.

మనిషి పరిస్థితుల ప్రభావానికి లోబడి నిత్యం ఎదుర్కునే సమస్యల్ని చిత్రిస్తూ, మనిషి మంచితనంలో, మానవత్వంలో పచ్చగా ఉండాలని ఆశిస్తున్నారు.

'' మంచి తనం పచ్చగా ఉండాలి
మనిషితనం పచ్చగా ఉండాలి
మంచినే మనిషినే కాజేసే
వంచన మాత్రం చచ్చగా ఉండాలి '' 1

సామాజిక పరిస్థితులకు లోనయిన వ్యక్తిపయి జాలి ప్రకటిస్తూ,

'' పరిస్థితుల విషమ పంజరంలో
పలవరించే మామూలు చిలకే '' 2

(మనిషి - చిలక -

మానవుడిని దేవతగా మలచాలనే విశ్వ ప్రయాత్నానికి అవరోధాలుగా నిలిచే అసుర శక్తులు ఆ ప్రయత్నాన్ని కొనసాగనివ్వటం లేదని ఆవేదన పడుతున్నారు కవి.

'' మనసు ఆరాలు పడుతుంది నిత్యం
మనిషిని దేవతగా మలచాలని
ఆరాలు పడే ఆ పేద మనసును
అసుర శక్తులే అడ్డగిస్తాయి '' 3

---

.,2,3 మనిషి - చిలక, డా. సి.నారాయణరెడ్డి, ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ ప్ర.ము.19
పే. ..., 42, 50

1. మనిషి - చిలక, పే.

చెట్టు గగనాలను అందుకోలేదు. ఆ విధంగానే మానవుని మనస్సు దివ్యత్వాన్ని పొందలేని స్థితిలో ఉందని భావించారు. చెట్టుకు గొడ్డలి వేటులు, తీగలకు కత్తిరింపులు, కొండ వాగుకు ఆనకట్టలు అడ్డు. మానవుని మనస్సుకు అసుర శక్తులు అడ్డు. చెట్టు చెంతో మనిషి కూడా అంతే. జడీభవించిన జీవితాలలో చైతన్య బిందువు మొలుస్తుందని, భవిష్యత్తు ఉజ్జ్వలంగా ఉంటుందని ఎదురు చూస్తున్న ఆశావాది నారాయణ రెడ్డి.

" ఎక్కడున్నావు మానవతా
మరి ఈ మధ్య బొత్తిగా కన్పించటం లేదు " [1]

(ఎక్కడో ఎప్పుడో - )

అని కనిపించని మానవత కోసం వెతుకుతూ విశ్వజనీనతని సాధించాలని ప్రయత్నిస్తున్నారు. పరివర్తనం నవచైతన్యం వీరి ఆశయం. హృదయంలో ఉదయాన్ని, మానవత్వాన్ని నింపుకున్న అభ్యుదయవాది నారాయణరెడ్డి.

" శిశిరం నుంచి వసంతానికి
చీకటి నుంచి ప్రభాతానికి
నిరాశ నుంచి ఆశాశిఖరానికి
అశ్రుజలధి నుంచి ఆనంద తీరానికి నడిపించే మార్పు
నేనిచ్చే తీర్పు " [2]

(మార్పు నా తీర్పు - )

మొరటు గుండె శిశిరానికి చెరసాల, దగుల్బాజీ నిశీథానికి మరణశిక్ష., పట్టుకు వేలాడే నిరాశకు నిండు పాతర, చల్లారే కన్నీళ్ళకు లోకాంతర వాసం, నడిపించే మార్పు

---

1 ఉదయం నా హృదయం, సి.నా.రె. ము. 1973 పే. 42

2 మార్పు నా తీర్పు (కవితా సంపుటి) డా.సి.నారాయణరెడ్డి, ప్ర.ము.1974 ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, సికిందాబాద్ - మద్రాసు పే. 2

నేనిచ్చే తీర్పు అయున్నారు సి. నారాయణరెడ్డి గారు.

" దేశం ముందడుగు వేయాలి " అనే ఖండికలో మత మౌఢ్యాలు, వర్ణ భేదాలు యుగయుగాలుగా, తరతరాలుగా మానవుల నరనరాల్లో జీర్ణించుకు పోయి బ్రతుకుతున్న ఈ గానుగెద్దు వ్యవస్థ నుంచి దురవస్థనుంచి దేశం ముందడుగు వేయాలని ఆశిస్తూ, దేశ ఉజ్వల భవిష్యత్తును సూచిస్తున్నారు కవి.

" ధన స్వామ్యం విరిగేదాకా
జన స్వామ్యం వెలిగేదాకా "

(తేజస్సు నా తపస్సు)

తన తపస్సు కొనసాగాలని ప్రగతి ఎదగాలని ఎదురు చూస్తున్నారు. కవి లక్ష్యం స్వీయ శ్రేయస్సు కాదు. జగద్శ్రేయం.

సమత, సౌహార్దం, మానవతా దృక్పథానికి ప్రధాన లక్ష్యాలు. సమతని తల్లిగా సౌహార్దాన్ని తండ్రిగా భావిస్తున్నారు.

" సమత నా తల్లి
సౌహార్దం నా తండ్రి "
విశ్వం నా ఊరు
శాంతి నా పేరు " [2]

(ఎవరు నువ్వు - : - )

శాంతి ప్రియత్వాన్ని విశ్వజనీన దృక్పథాన్ని వ్యక్తం చేశారు. మానవులు హేతువాద దృక్పథంతో,

---

1. తేజస్సు నా తపస్సు, సి. నారాయణరెడ్డి, శ్రీభారతి పబ్లికేషన్, 1975 పే. 7
2 తేజస్సు నా తపస్సు, సి. నారాయణరెడ్డి, శ్రీభారతి పబ్లికేషన్, 1975 పే. 12

మొలగాలని ఆ శుభ ముహూర్తం కోసం ఎదురు చూస్తున్నారు.

"ఉన్ముక్త మానవతా విహంగం
ఉత్తాల గగనాల నందుకోదా ?"

(ii) ఎందుకీ మూకానుకరణం -

మననం, జ్వలనం, ఉద్గమనం, ఉన్మీలనం, అనే నాలుగు కావ్య ఖండికలు మథనం పేరుతో సంగ్రహించారు.

| | |
|---|---|
| విత్తనం | జననం |
| మొలక | బాల్యం |
| మొగ్గ | కౌమారం |
| పువ్వు | యౌవనం |
| పండు | వార్ధక్యం |
| వాడిపోవు | వల్లకాడు [2] |

(iii) ఉన్మీలనం -

చెట్టయినా మనిషయినా ఇంతేనని చెట్టును మనిషితో పోల్చి మానవ జీవిత తత్వాన్ని బోధించారు.

"మానవుల మనస్సులలో మరుగు పడిన ప్రమత్తులన్నీ
పువ్వుల రూపములో వెలువడినట్లు కనిపించును" [3]

---

1 ఇంటి పేరు చైతన్యం, డా. సి. నారాయణరెడ్డి, ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ 1976 పే 17.

2 మథనం, డా. సి.నారాయణ రెడ్డి, మనస్విని ప్రచురణలు, హైదరాబాదు ప్ర.ము. 1978

3 ఋతుచక్రం, డా. సి.నారాయణ రెడ్డి, కొండా శంకరయ్య, సికింద్రాబాదు, ప్ర. ముద్రణ 1964 పే. 34.

వసంత గ్రీష్మ, వర్ష, శరత్, హేమంత, శిశిర ఋతువులని వర్ణిస్తూ, వర్షా ఖండంలో మబ్బులు - కారు మబ్బులు, తెలి మబ్బులు, నీలి మబ్బులు - అనేక రీతులుగా వర్షిస్తున్నదని మానవుని చిత్తవృత్తి, కూడా అనేక విధాలుగా రూపొందుతుందని కవి భావన.

'' . తనలోతాను నెమరు వేసుకుంది
వైజ్ఞానికత
తనలోతాను నవ్వేసుకుంది మానవత ''[1]

(ఖండ మృత్యువు - )

వైజ్ఞానిక శాస్త్రం పురోగమిస్తుంది కాని జనంలో నాగరికతని మసిచేసే ఆ విజ్ఞానాన్ని చూసి మానవత పరిహసిస్తుంది.

వైజ్ఞానిక శాస్త్రం ఒక వైపు నుండి పురోగమిస్తున్నా మరొక వైపు నుండి అది నాగరికతని మసిచేస్తుందని విఫలమయిన విజ్ఞానాన్ని చూసి మానవత పరిహసిస్తుందని కవి భావించారు. ' నలుపు తెలుపు భేదాలేని సమ వర్ణం సంపాదించుకో ' ని వర్ణ భేదాలు లేని సమతని స్వాగతించమని కవి ఆదేశించారు.

'' భూతలాన్ని స్వర్గీకరించుకుంటూ
స్వర్గాన్ని వర్ణాతీత
సమాజంగా అనుభవించుకుంటూ ''[2]

(నా తలలో - )

సమ
అన్ని సమాజాన్ని ఆశిస్తున్నారు కవి. భూమినే భూతల స్వర్గంగా, కుల విచక్షణలేని వర్ణాతీత

---

1 మృత్యువు నుండి బ్రతుకులోకి, డా. సి. నారాయణరెడ్డి, మనస్విని ప్రచురణలు హైదరాబాదు, 1979 పే. 39.

2 రెక్కలు, డా. సి.నారాయణరెడ్డి, వంశీ ఆర్ట్ థియేటర్స్, సాహితీ సాంస్కృతిక సంస్థ రాజమండ్రి శాఖ - 1982.

సమాజంగా మార్చటానికి నిరోధక శక్తులుగా ఎదురయ్యే అసహనాన్ని, అజ్ఞానాన్ని పిసికి ముగ్గగా చేస్తానంటున్నారు.

'' అహింసా పరమోధర్మః
సత్యమేవ జయతే
అపకారికి ఉపకారము
ఒక చెంప కొడితే మరో చెంప ''

( సూక్తులు - )

ఈ సూక్తుల్ని అను నిత్యం స్మరించే వాళ్ళం ఆ మధ్యకాని నేడవి వినిపించటంలేదు. మానవులలో కనిపించటం లేదు. మానవునిలో మానవత్వానికి బదులు అమానుషత్వం రాజ్యం చేస్తుందని వ్యంగ్యంగా నేటి పరిస్థితిని విమర్శిస్తున్నారు.

'' సర్వే జనాః సుఖినోభవంతు
ఇది శ్రుతి మించిన ఉక్తి,
సర్వే సుజనాః సుఖినోభవంతు
ఇది ప్రగతి చెప్పిన సూక్తి ''

( సౌదామిని - 2 )

ఆయుధాలు అంగాంగాలంటిన వాయువు పీల్చాయని, మానవత్వం, జయిస్తుందని శాంతి తంత్రి నినదిస్తుందని భావించేదని భవిష్యద్దర్శనానికి నిదర్శనం '' విశ్వగీతి '' కావ్యం.

---

1, 2 దిక్కులు, డా. సి. నారాయణరెడ్డి, వంశీ ఆర్ట్ థియేటర్స్, సాహితీ సాంస్కృతిక సంస్థ, రాజమండ్రి శాఖ, 1982.

పద్దెనిమిది ఖండాల్లో ప్రసరించిన కవితాత్మక మానవత ఈ భూమిక.

భూమిక      సుదీర్ఘ కావ్యం. 'భూమిక' అనే సుదీర్ఘ కావ్య గీతికి మానవుడే స్రష్ట. మానవుడు నిత్య ప్రకంపనంగా, నిత్య ప్రజ్వలనంగా, [illegible] స్వయంభువుగా భాసించారు.

మనిషికి ఆశావాదం ఆరోప్రాణమని

"   నీతికొరకు, నిజం కొరకు
నిలిచే వ్యక్తిని, మంచిని
కొలిచే శక్తిని సంఘం
కోటి గొంతులెత్తి అభినుతిస్తుంది" [1]

అని నేటి విజయాలకు మకుటం పెట్టారు. శాంతి, సహన గుణాలు మానవునికి ఆభరణాలని.

"   సహనమన్నది అవధిదాటితే
సర్వమూ విలయాత్మకం
శాంతమే ఫాలాక్షి విప్పితే
సాంతమూ దహనాత్మకం" [2]

(భూమిక -  )

శాంత సహన గుణాలు అవధిదాటినప్పుడు విలయ తాండవం తప్పదని, సహనానికి తొలి పాఠం క్షమాగుణమని ఉద్బోధిస్తున్నారు కవి. సహన క్షమా గుణాలకు

---

1, 2 భూమిక, మనోజ్ఞ ప్రచురణలు, 1977 పే. 55, 59.

వారసులయిన నౌకర్లను, ఏసుక్రీస్తులని గుర్తించని సమాజం వారికి ఇచ్చిన బహుమతి ఆత్మాహుతి. మానవుని మనస్సు ప్రగతికి, తిరోగతికి పతనోత్థానస్థితికి మూలధాతువుగా నిలుస్తుందని భావించారు. మానవతకు గీటురాయిగా నిలిచే మానవుని మనస్సును గురించి వ్యాఖ్యానించారు. పరిణామానికి చైతన్యానికి సంస్కృతికి మానవుడే భూమిక.

మంచు గడ్డలో విహ్వలించిన మానవతకు ఆది పునాది ఏదని ప్రశ్నిస్తున్నారు. 'జన జల నిధి' లో ప్రతి వ్యక్తి, ఒక తరంగమని వ్యష్టియే సమష్టి అని అందరిలో ఉన్న ఆత్మ ఒకటేనని - అదే మానవత అని ప్రకటించారు. 'విశ్వంభర' కావ్యానికి నాయకుడు మానవుడు. మనిషిలోని వివిధ శక్తుల ప్రవృత్తులు, వాటిని ఆలంబనగా చేసుకొని వివిధ భూమికలను ధరించే మానవులు - ఈ కావ్యంలోని ఇతి వృత్తం. ఆదిమ కాలం నుండి నేటి వరకు మానవుని ప్రస్థానం ఈ 'విశ్వంభర' కావ్యంలోని ప్రకరణం.

వండును తినరాదన్న శాసనాన్ని ధిక్కరించారు ఆడమ్, ఈవ్, . ఆ తిరస్కృతిని పురస్కరించుకొని, మానవ అహంకృతి నుండి మొదలవుతుంది, మానవ సంస్కృతి, అని నారాయణ రెడ్డిగారు అహంకృతి మానవ సంస్కృతికి ఆలంబనగా పేర్కొన్నారు.

"ఒక దేహం మట్టిలో
ఒక జీవం మట్టి పైకి
ఇది క్రమం ప్రకృతికి"

(విశ్వంభర - )

ఒక దేహం మట్టిలో కలిసి పోతే, మరొక జీవం మట్టి పైకి ఉద్భవిస్తుందని జనన మరణ మనే మానవ జీవిత చక్రాన్ని సూచించారు కవి.

---

1 డా. సి. నారాయణరెడ్డి, విశ్వంభర, ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, రాష్ట్రపతిరోడ్డు, సికిందరాబాద్, పే. 15

''మానవ సంస్కృతి'' మానవునికి ప్రకృతి నేర్పిన పాఠం. గుహ నుండి గుడిసె - గుడిసె నుండి ఇల్లు - ఈ విధంగా మానవుడు ప్రకృతి విలాసాలకు లోనయి క్రమేపి దాన్ని పరిష్కరించుకొంటూ

'' కాలాన్ని తొడుక్కున్నాడు మనిషి
కత్తిరించి కుట్లువేసి
పృథివిని కప్పుకున్నాడు మనిషి '' 2

ఆత్మ సంరక్షణ కోసం, సమస్యా పరిష్కారం కోసం ప్రకృతితో పోటీపడుతున్నాడు.

'' ఋషిత్వానికీ పశుత్వానికీ
సంస్కృతికీ దుష్కృతికీ
సౌజన్యతకూ నిర్బంధతకూ
సమార్ద్రతకూ రౌద్రతకూ
తొలి బీజం మనస్సు
తుది రూపం మనస్సు '' 3

మానవుని దానవత్వానికి, దైవత్వానికి, నిర్మలత్వానికి, నిర్బంధతకీ, సంస్కృతికీ దుష్కృతికీ మానవుని మనస్సే అన్నింటికి కారణం. పశుత్వం, ఋషిత్వం, దుష్కృతి సంస్కృతి, నిర్బంధత సౌజన్యంగా, సమార్ద్రత రౌద్రత లనేవి దీనివి వెలుగులువంటివి. ఈ వివిధ ప్రవృత్తులకీ మనసే మూలకారణం. 'మనస్సు తొడుగు మనిషి, మనిషి ఉడుపు జగతి' ఇదే 'విశ్వంభర' కావ్యసారం.

ప్రకృతిలో చలన శీలానికి, జగతిలో భ్రమణ గుణానికి ప్రతి రూపం మానవుడు. మానవునిలో పరిణతిని ప్రకటించటమే కవితా ప్రయోగంగా భావించిన నారాయణరెడ్డి గారి విశ్వంభర మానవతా దృక్పథాన్ని ఆవిష్కరించిన మహాకావ్యం. సమకాలీన సాహిత్య పరిణామాలను సమీక్షిస్తూ మానవతా వాదాన్ని మూర్తీకరించటమే వారి సాహిత్యవ్యక్తిత్వం.

---

1 విశ్వంభర . పే.

2 Ibid పే.

శ్రీ కుందుర్తి ఆంజనేయులు (1922 - 1982) వచన కవితా పితామహులు. '' శ్రీ శ్రీ మహా ప్రస్థానం సంపుటి లో సమస్త దేశములకు, ప్రపంచ మానవులకు సంబంధించిన సంఘటనలను, అనుభవములను మాత్రమే వర్ణించినాడు. ప్రత్యేకముగా కొన్ని దేశములలోని ఉద్యమముల నతడు స్వీకరించలేదు. శ్రీ శ్రీ వదలిన ఈ యంశమును తరువాతి అభ్యుదయ కవులు స్వీకరించిరి. 1944 లో వెలువడిన '' నయాగరా '' కవితా సంపుటి ఈ ధోరణికి ప్రసిద్ధి వందిది. '' [1]

బెల్లంకొండ రామదాసు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం కుందుర్తి ఆంజనేయులు కలిసి నయాగరా కావ్యాన్ని వెలువరించారు. అల్లూరి సీతారామరాజు సాగించిన విప్లవోద్యమం, ఠాకూర్ చంద్రసింగ్ చరిత్ర, ప్రజలు సాధించిన వీర విజయం వీరికి కవితా వస్తువులయ్యాయి. సామాన్య మానవుడు వీరి కవితలో కావ్య నాయకుడు. అభ్యుదయ దృక్పథం వీరి ప్రగతి మార్గం. గతకాలపు సమాజం వీరికి శవ సామ్రాజ్యంగా కనిపించింది. కార్మిక కర్షక జన శక్తి విలువను గుర్తించారు. '' సకల మానవుల సౌఖ్యం కోసం పోరే సమరంలో జయించి మీరే నిర్మాతలు - నవ జీవన నిర్ణేతలు '' [2]

బూర్జువా వ్యవస్థని నిరసించారు. ఒక దేశంలో అధికోత్పత్తి, మరొదేశంలో ఆకలితో అల్లాడే ప్రజలు ఈ తారతమ్యం అంతరించాలని పెట్టుబడి దారీ సమాజం నశించాలని ఈ అభ్యుదయ కవి ఆశించారు.

---

1 డా. సి. నారాయణ రెడ్డి, ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు, ప్రయోగములు, ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, ప్రథమ ముద్రణ 1967 ద్వితీయ ముద్రణ, 1977 పే. 564.

2 నయాగరా, ఫ్రీవర్స్ ఫ్రంట్ హైదరాబాదు, ప్రథమ ముద్రణ 1944 ద్వితీయ ముద్రణ 1975 పే. 45

'' ఒక వేపున
అధికోత్పత్తి,
మరో వేపు డొక్కల కరువూ
కట్టిన ఆర్థిక సోపానాలూ
సాధనాల వ్యక్తిగతత్వం
చాలన్నది సాగవంది. ''

- తరువాత

నవీన కవితా ప్రస్థానంలో నయాగరా కవుల కొక ప్రత్యేక స్థానం కల్పింపబడింది. వీరి కవితలో 'వాస్తవికత కనిపిస్తుంది. సమాజ పరమయిన కవి ఆవేశం వీరి కవితకి ఆయువు పట్టు. సగటు మానవుడు వీరి కావ్య నాయకుడు.

'' ఇది నా కవిత్వం గీత, వినేవాడు నరుడు
చదువూ సంధ్యలు రాని రోడ్డు మీద పామరుడు ''

- 6 ( నేను ) యుగే యుగే

వీరి కవితా విర్భావానికి మూల కారణం 'కోటి కోట్ల నరులకు దిన దినం పెరిగే వగే' సమ సమాజం వీరి ఆదర్శం. 'కుందుర్తి గుండె కొండ శిఖరాల నుండి పరుగులెత్తిన భావ జల పాతం' వీరి కవితాసారం.

' మహాత్ముడిక మనకు లేడు, 'శాంతి' 'జగజ్జ్యోతకం' కుందుర్తి, శాంతి ప్రియత్వాన్ని చాటే కవితా ఖండికలు. 'బుద్ధి తెలిసిన వాళ్లెవరూ యుద్ధాలోచన చెయ్యరు' అని యుద్ధ నినాదాలను అణు బాంబులను మరచిపోతామనే వీరి అభిప్రాయాలు. శాంతి

---

1 నయాగరా , ఫ్లవర్స్ ఫ్రంట్ హైదరాబాద్ , ప్రథమ ముద్రణ, 1944
ద్వితీయ ముద్రణ 1975 పే. 55

2 కుందుర్తి, కుందుర్తి కృతులు, కుందుర్తి సన్మాన సంఘం, ప్రథమ ముద్రణ 1975 పే. 205

కాముకతకి నిదర్శనాలు. మానవుగా మానవుడు మనసారా ప్రేమిస్తాడని ఆగ్రహాలకు ఆవేశాలకు తావుండదని దానవులంగా నశించి మానవులే మిగులుతారని, ఒక వసుధైక స్వయం ప్రభుత్వం వర్ధిల్లుతుందని ఆశించారు.

'' రెండు లోకాలు '' ఖండికలో కవి సూచించిన లోకాలలో ఒకటి వర్తమాన లోకాన్ని తెలియజేస్తుంది. నేటి సమాజంలోని మానవుని దుర్భర జీవన విధానాన్ని వర్ణించారు.

'' నీతిని ఇంట్లో కట్టేసి అధికార్లు ఆఫీసుకు రావచ్చు '' [1] అని నేటి సమాజంలో అవినీతిని నిరసించారు. భవిష్యత్తులో అవినీతిని అరికడతారని 'చీకటి వేళ బలవంతాన ఉద్యోగానికి రాజీనామా పెడతారని '' [2] హెచ్చరించారు. మానవుడిలో పగకు కారణం అనైక్యత అని కులమత కట్టుబాట్లు అని భావించారు. 'కడుపు కొరకు క్రూర జంతువునని గర్జించి చెప్పే సింహం మనిషి కంటె నయం' అని భావించారు.

'' రా తమ్ముడా, పోదాం, మనకు చోటులేదిక్కడ
అప్పుల్లేని అరణ్యంలో హాయిగా కాలం గడుపుదాం '' [3]

అప్పుల్లేని నేటి సమాజాని కంటే అప్పుల్లేని అరణ్యం మేలని, మనిషి కంటే క్రూర మృగం మేలని సమాజంలో విలువలు దిగజారిపోతున్నాయని వర్ణించారు.

నగర జీవితానికి నిలువుటద్దం 'నగరంలో వాన' అచేతనాలను సచేతనాలుగా రూపు కట్టి సామాజిక వాస్తవికతని ప్రతిబింబింప జేసిన మానవతామూర్తి, కుందుర్తి. '' నగరంలో వాన' అనే గేయం వ్రాయడానికి కారకులు గురుతుల్యులు కృష్ణశాస్త్రిగారు " [4]

---

1, 2 కుందుర్తి, కృతులు, యుగే, యుగే, పే. 228 మరియు 230

3 ఇబిడ్ పే. 283

4 ఉరుములూ మెరుపులూ, నగరంలో వాన, కుందుర్తి, కవిత, ఫ్రీవర్స్ ఫ్రంట్, హైదరాబాదు, ప్రథమ ముద్రణ, 1967

ఈ గేయంలోని సూక్ష్మ పరిశీలన, నిశితత్వం వీరు విశ్వనాథ సత్యనారాయణ గారి శిష్యులనే విషయాన్ని గుర్తింపజేస్తుంది.

నగరంలోని వానకున్న దయా ధర్మాలను గురించి వర్ణించారు. ఆస్పత్రి నుండి మూడు రోజుల పాపను తీసికొని వచ్చే బాలింతరాలిప్పై పెద్దగా వాన కురవదని వానకు కూడా దయా గుణముందని తెలియజేస్తారు. జెండా వందన సమయంలో రెండు మూడు గంటల సేపు నుంచున్న పసిపిల్లలు మీద సన్నని తుష్పర పడతుంది కాని వర్షం కురవదని వర్ణించారు. పసిపిల్లల పట్ల వానకున్న జాలిని చమత్కారంగా వివరించారు.

> " ఆగస్టు పదిహేనో తేదీన జెండా వందన సమయంలో
> పండు వెడతారనో, పిదుదిండి పంచుతారనో
> రెండు మూడు గంటల సేపు
> బారులు తీరి నుంచున్న పసిబాలబాలికల మీద
> జాలిగా సన్నని తుష్పర పడుతుంది గాని
> జలజలా వర్షం కురవదు " [1]

- నగరంలో వాన

కుందుర్తి ',నాలోని నాదాలు ' ఆత్మాశ్రయ రచన. కవి కాలాన్ని గురించి, కవిత్వాన్ని గురించి జీవితాన్ని గురించి తమ అభిప్రాయాల్ని వెల్లడించారు. భవిష్యత్తు ఉజ్జ్వలంగా ఉంటుందని ఆశించారు.

> " కష్టాల వర్తమానంలో గడిపే వారు గడపండి
> ఆనందపు ఆగామి మీద ఆశవుంటే నాతో రండి " [2]

---

1 కుందుర్తి, కృతులు, నగరంలో వాన, పే. 338

2 కుందుర్తి, కృతులు, నాలోని నాదాలు, పే. 483

' కాళరాత్రి గర్భం నుండి దూసుకు పడిన ఉషశ్శిశువు తొలి వెలుగు రేఖల మూలుగు' వినిపించింది ఆత్మజ్ఞాన కిరణ మార్గం కనిపించింది.

కవి కరుణ పిచ్చే ప్రాధాన్యాన్ని తెలియజేస్తుంది., ఈ ఖండిక. '' నేను లేక కవిత లేదు. నేను లేక కరుణ లేదు. '' [1] దైవాంశం కవిని ప్రేరేపించింది. మనసు కనునంత మేర కరుణను సారించమని ప్రేరణను కలిగించింది.

కుందుర్తి, మానవతా వాగాన్ని చాటి చెప్పే ఖండిక ఇది.

'' మళ్లీ నర జన్మ ఎందుకంటే
మనుషులంటే యిష్టం నాకు
దేవుడి కంటే మనిషి యిష్టం '' [2]

- నా లోని నాదాలు

' నేలగూడ ' అనే ఖండికలో కుందుర్తి, విశ్వశ్రేయస్సును ప్రకటించారు. నానాటికి దిగజారిపోతున్న మానవత, మానవత లేని మానవులు, వీరిలో కనిపించే సామాన్య ధర్మం., నిజానికి మనిషికంటే క్రూర జంతువులే నయమని భావించారు.

స్వార్థానికి, అజ్ఞానానికి, శత్రుభావానికి, అవినీతికి, దురభిమానానికి నిలయం మానవుడు. ' స్వార్థం సూర్యుడి చుట్టూ గుండ్రంగా తిరుగుతున్న భూలోక వాసులు మానవులు మనిషిలోనూ మనసులోనూ చీకటి. అనాది కాలంలోని అనాగరిక మానవుడి పోకడలే, నేడూ కనిపిస్తుంది.

---

1 కుందుర్తి, కృతులు . నాలోని నాదాలు, పే. 486

2 కుందుర్తి, కృతులు, నాలోని నాదాలు, పే 489

కులమతాల అడ్డుగోడలు, భాషాభిమానాల స్తంభాలు ఇవే మానవునిలో కనిపించే సామాన్య ధర్మాలు

" అందరం ఒకటి
మనమెక్కి పోతున్న అందలం ఒకటి
అదొక్కటే సామాన్య ధర్మం
ఆ తరువాత ఎవరికి వారే "

- అందరం ఒకటి

అందరూ ఆదర్శాలు వల్లించే వారే గాని ' నడవడి మాత్రం సముద్రంలో మునిగిపోతున్న ఓడలా వుందని ' కవి చిత్రించారు. అందలం ఎక్కడంలోనే కాదు సామాన్య ధర్మం. గడ్డి తినే సామాన్య ధర్మం మరొకటుందని గుర్తించారు. మనిషికి, జంతువుకి సామాన్య ధర్మముందని భావించారు.

" ఆకలి పేరుతో అవి, అవినీతి పేరుతో మనమూ
గడ్డి తినే సామాన్య ధర్మం ఉభయులకూ వుంది గదా " [2]

- మనిషి కంటే

మనిషి కంటే జంతువులే నయం ఆకలి వేసినపుడే జంతువు మరో జంతువుని హింసిస్తుంది. మనిషి అవ్యాజంగానే తోటి మానవుడి నోటి ముందరి కూడుని దొంగిలిస్తాడు ఎదుటివాడు బాగుపడుతున్నాడంటే విషవాయువుల్ని ప్రయోగిస్తాడు.

---

1 కుందుర్తి, కృతులు, మాతృగీతం, పే. 567

2 కుందుర్తి, కృతులు, మాతృగీతం, పే. 581

దేవుడి దృష్టిలో అందరూ సమానమే. పాలసీ ప్రకారం కూడా అందరూ సమానమే.. కాని దాన్ని ఆచరణ లో పెట్టేసరికి అంతా అస్తవ్యస్తంగా మారుతుందని సమాజంలోని కుళ్ళును నిర్భయంగా ఛేదించే దేవరని నేటి సమాజంలోని అవినీతిని, స్వార్థాన్ని వేలెత్తి చూపారు. 'ఇదే నా దేశం' అని దేశ పరిస్థితిని చూసి కుంగిపోయారు. మానవుడు అవినీతి నృత్యం చేస్తున్నాడని విమర్శించారు. దేశం ముందడుగు వేయాలని జాతీయభావాన్ని ప్రకటించారు. అందరి కోసం, ఉజ్జ్వల భవిష్యత్తు కోసం స్నేహగీతిని ఆలపించారు. 'సహనంలో సమ్యగాత్మంతో అవగాహనతో ఆదరణతో పరస్పర స్నేహాంజలి పట్టండి' అని స్నేహవారధికి సేతువు కట్టారు.

కవిత్వంలో నవత్వం, మానవత్వం ఉండాలని భావించే కవి ఆరుద్ర (1925) కవిగా ప్రముఖ స్థానాన్ని నిలబెట్టుకున్నారు.

'త్వమేవాహం' తెలంగాణ పోరాట సమయంలో సాంఘిక రాజకీయ వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపి కాలాన్ని భౌతిక జీవితానికి అన్వయించి కవిత్వంలో ప్రయోగ వైచిత్రిని ప్రవేశ పెట్టారు. తన ఎదలోని గాయాలను గేయాలుగా మలిచారు. 'గాయాలూ - గేయాలు' వీరి రాష్ట్రాభిమానానికి చక్కని నిదర్శనం.

> "వేదంలా గోదావరి ప్రవహిస్తోందే చెల్లీ
> విశాలాంధ్ర నలుమూలల
> వైవాహిక వైభోగం"
>
> - వేదంలా గోదావరి

'సినీవాలి' అమావాస్య చీకటిలాంటి సమాజంలో జీవన విధానాన్ని తెలియజేసారు. కొందరు వర్తమాన కాలాన్ని తలచి మా రాతలు నేతలు తాగారని మేను వాలుస్తున్నారు. కొంతమంది గబ్బిలాలా గళాన్ని పట్టుకొని వేలాడుతున్నారు. మానవునిలో అవగాహనా లోపమే సమస్యలకు కారణమని భావించారు.

> "మానవుడు సహజంగా చాలా మంచివాడు
> కానీ అవగాహన అటూపోటుల మధ్య పడ్డాడు" [2]

---

1

2 ఆరుద్ర, సినీవాలి, యం. శేషాచలం అండ్ కంపెనీ, ప్ర.ము. 1960 - పే. 10

సమాజం పట్ల కవికున్న బాధ్యతని తెలియజేస్తూ, ముందు చూపున్న కవి ఒక్కడు చాలు దొగిష్టి మానవుడిని మేల్కొల్పడానికి అని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు.

'' ప్రజల్ని సాయుధుల్ని చేసే రివల్యూషనర్ నేటి కవి ''

అని భావించారు.

'' మానవుడు ప్రతి ఒక్కడూ మమతకు పుట్టినవాడే ''[1] నని మానవుడు ప్రపంచంలో ఎన్ని విజయాలు సాధించినా ' అతని కలడే ప్రభువని '[2] భావించారు ఆరుద్ర.

---

1,2 ఆరుద్ర, ఆరుద్ర రచన, క్వాలిటీ పబ్లిషర్స్, ప్ర.ము. 1985 - పే. 211 మరియు 214

దాశరథి ( 1927 ) తెలంగాణ కవులలో అగ్రగణ్యుడు. ఆగర్భ శ్రీనాథునికి అనాథునికి మధ్య చిరకాలంగా జరుగుతున్న పోరాటమే దాశరథి కవితావస్తువు. ' నా తెలంగాణ కోటి రత్నాల వీణ ' అని జన్మభూమిని తలచి ఉప్పొంగి పోయారు. దున్నేవానిదే భూమి అనే సిద్ధాంతాన్ని వీరి కవిత్వం ప్రతిపాదిస్తుంది. పతిత ప్రజానీకం వీరి కవితా ఆదర్శం. నవయుగం వీరి భవిష్యద్దర్శనం.

'' అనాదిగా సాగుతోంది
అనంత సంగ్రామం
అనాథుడికి, ఆగర్భ
శ్రీనాథునికి మధ్య '' 1

- అనంత సంగ్రామం

పీడ ధనిక వర్గాల మధ్య అనాదిగా జరిగే పోరాటమే వీరి కవితావస్తువు. ఆర్థిక, సాంఘిక పరిస్థితుల మూలంగా జరిగే సంఘర్షణని వర్ణించారు. మానవులలోని ఈ అలజడికి, దానవత్వానికి కారణం మానవత్వం లేకపోవటమే.

'' మానవుల నెత్తురులు త్రాగు మానవులును
దానవులె గాక మానవత్వంబు కలదే ? '' 2

- అంతర్నాదము

---

1 దాశరథి, దాశరథి కవిత, అగ్నిధార, మహోంధ్ర ప్రచురణలు, 1977 - పే. 104

2 ఇబిడ్ . పే. 82

సమాజంలోని అసమానతలు తొలగటానికి సోషలిజమొకటే మార్గమని భావించారు.

'' రానున్నది యేది నిజం
అది ఒకటే, సోషలిజం ''[1]

- రానున్నది

సామ్యవాదంతో బాటు శాంతికాముకతకి కూడా ప్రాముఖ్యమిచ్చారు. విశ్వశ్రేయస్సు కోసం శాంతి భద్రత కోసం రక్తపాతం కూడదని, హృదయ చైతన్యంతో శాంతిని నెలకొల్పాలని ఆశించారు.

'' ప్రతిపక్షి గెలిచినప్పుడు
ఘనుడగు పేరుండెవ్వడు ?
మెత్తని హృదయం దాడికి
తుత్తునియలు కానిదెవడు ?
అజ్ఞానపు అడుసు కడిగి
అసలు విషయ మెరుంగుడీ
ఘర్షణలో ఏనాటికి
హర్షం లభియింపబోదు ''[2]

- నా పేరు ప్రజా కోటి

దాశరథి వాదం మానవతావాదం. ధ్యేయం ప్రపంచ శాంతి యుద్ధాలు, కక్షలు, కాలుష్యాలు లేని మానవ సమాజం వారి కవితా సిద్ధాంతం.[3]

---

1 దాశరథి, దాశరథి కవిత, రుద్రవీణ, పే. 134

2 దాశరథి, దాశరథి కవిత, పునర్నవం, పే. 217

3 శ్రీ దాశరథి ముఖాముఖి, సాధన మాసపత్రిక, సంచిక - 5 జులై - 1983

తిమిరం అజ్ఞానానికి ప్రతీక అటువంటి తిమిరంతో సమరం నేటి సామాజిక దుర్గతిని రూపుమాపడానికి చేసే పోరాటమని భావం. వీరి కవిత్వంలో విశ్వమానవవాదం అంతర్వాహిని గా ప్రవహిస్తుంది. అజ్ఞానపు చీకటిని మటుమాయం చేసే జగజ్జ్యోతి మానవత్వమని ' మానవతా వాదం మీద మనిషి ప్రీతి ' ఒక్కటే చీకటిని పటాపంచలు చేయగలదని భావించారు.

'' దానవుడు గెలిచేటి తరము గడిచింది
మానవుడు వర్ధిల్లు వేళ వచ్చింది
విశ్వ మానవ వాద విజయ శంఖాలు
సమ సమాజాలయ ద్వారాల మ్రోగు '' [1]

- విశ్వమానవ విజయ గీతిక

జ్ఞాన కాంతి కిరణాలు శాంతి సుమాలను కురిపిస్తాయని విశ్వమానవ వాదంతో జగతి వర్ధిల్లుతుందని ఆశించారు. లోకంలో నానాటికి పెరిగిపోతున్న పార్టీలు, సిద్ధాంతాలు ప్రజా క్షేమానికి పనికి వచ్చేలా లేవని ఈనాటి సమాజంలో జరిగే మోసాన్ని, ప్రజాసేవ పేరుతో ఇజాల పేరుతో నానాటికీ ప్రబలిపోతున్న అరాజకత్వాన్ని ఖండించారు. ఇది మానవతకే అవమానమని భావించారు. హింసనుండి సమ సమాజం ఉద్భవిస్తుందన్న ఆశ అసత్యమని పొచ్చరించార

1 దాశరథి, తిమిరంతో సమరం, ఆంధ్ర ప్రచురణలు, ప్రథమ ముద్రణ, 1973 ద్వితీయ ముద్రణ - 1975, పే. 61

" గుండెను రెండుగ చీల్చే
మొండితనం పనికిరాదు
మనసులనేకం చేసే
మంచితనం కావాలి " [1]

- నవంబరు ఒకటి

మానవజాతి శ్రేయస్సుకోసం మనసులనేకం చేసే మానవత్వం కావాలని మనిషి మనిషిని ద్వేషించని మార్గం వెతకాలని ప్రేమతో, మంచితనంతో ఈ ప్రపంచాన్ని సుఖశాంతులు గల స్వర్గంగా మార్చాలని అన్నారు.

ప్రజాస్వామ్య సామ్యవాదాన్ని విశ్వసించారు. మనిషికి మనశ్శాంతి, స్నేహ సుధలు అవసరమని మనిషి తనను తాను తెలుసుకొన్నప్పుడే ఆత్మజ్ఞానం పెంపొందుతుందని అదే విప్లవమని భావించారు. ' మనిషి మాధవ దేవుడై ' విహరించాలని ప్రబోధించారు. విప్లవమంటే మృత్యువు కాదు, బాంబుల పికటాట కోసం కాదు. రక్తం వెదజల్లటం కాదు. హృదయాల్లో విప్లవాలు ఎదగాలి. అవి మానవుడిని చైతన్యవంతునిగా చేయాలి. వ్యష్టి చైతన్యం సమష్టి చైతన్యంగా భాసిల్లి ఐకమత్యాన్ని చేకూర్చాలి. ' ప్రపంచమే ఒకటి ' అని వసుధైక కుటుంబ భావాన్ని ప్రబోధించే ఈ కవి ప్రజాస్వామ్య సామ్యవాద ధ్వజం ఎగరాలని ఎలుగెత్తి చాటారు. క్రాంతి వేద సామ్యవాద కాంతి రేఖ వెలగాలని మానవతావాద మొలకలే మహిలో విలసిల్లాలని విశ్వసించారు. అసమానత మాసిపోవాలని కలవాడు, లేనివాడు అనే

---

1 దాశరథి, తిమిరంతో సమరం, పే. 95

మాట పనికిరాదని సమాజంలో ఆర్థిక అసమానతలు సమసిపోవాలని కాంక్షించారు. 'మారనివాడు, మార్పుకోరని వాడు మనిషేకాడు' అని తన దేశంలో తిండీ గుడ్డా ఇల్లూ లేనివాడు ఉండరాదని

"ప్రజాస్వామ్య పథం మీద
సామ్యవాద రథం మీద " [1]

- నా దేశం ఆ దేశం

తాను ఆశించినవన్నీ సంఘ సఫలమవుతాయని భావించారు. సామ్యవాదం రావాలంటే శ్రమ జీవులు ముందుకు కదలాలి. అందరిలోనూ పరివర్తన కావాలి. ఈ దేశమేసే ముందడుగును తన అడుగుగా భావించి శాంతియుత మార్గంలో నడవాలని తమ నిశ్చలాభిప్రాయాన్ని వెల్లడించారు.

"తిరిగే భూగోళాన్ని ఆపేయండి
దిగిపోతాన్నేను
మానవత వసించవలసిన చోట
దానవత సహించలేను" [2]

-చక్రభాష్యాలు

---

1 దాశరథి, ఆలోచనా లోచనాలు, మహాంధ్ర ప్రచురణలు, ప్ర. ము. 1975 - పే. 40

2 దాశరథి , ధ్వజమెత్తిన ప్రజ, యం.శేషాచలం అండ్ కంపెనీ, ప్ర.ము. 1981 పే. 64

నేటి ధనస్వామ్య వ్యవస్థని రూపుమాపాలని ఆశించారు. క్రూర కౌనిల్యాలను సర్వనాశనం చేసి శాంతి కోకిలను పలికిద్దామని శాంతి కోకిలలను పలికిద్దామని శాంతి పథానికి మార్గాన్ని సూచించారు. మారణాయుధాలు లేని భవిష్యత్తును ఊహించారు.

'' నా జాతిలో చైతన్యం కలిగించడానికి
నా జాతిని జాగృతిలో వెలిగించడానికి
వ్రాస్తున్నాను కవిత్వాన్ని
వినిపిస్తున్నాను కవితాధ్వనిని ''

- కవిత నా సంపద

---

1 దాశరథి, జ్వాలా లేఖిని, పే. 41

కరుణశ్రీకి ( జంధ్యాల పాపయ్య శాస్త్రి - 1912 ) సృష్టి అంతా ప్రేమ యుంగానూ, కరుణామయంగానూ కనిపిస్తుంది. వీరి కవిత్వంలో కొన్ని ఖండికలు భావ కవితాఛాయలోనూ మరికొన్ని అభ్యుదయ కవితా ఛాయలోనూ నడిచాయి. సంప్రదాయ కవులలో కరుణశ్రీ ఒకరు. అభ్యుదయ భావాలతో వెలువడిన కవితా ఖండికల్లో, అస్పృశ్యతను ఖండించారు. జాతీయభిమానం దేశభక్తి, ప్రబోధం వీరి కవిత్వంలో కనిపించే ముఖ్యాంశాలు.

' తెనుగు తల్లి ' మాతృశ్రీ, ' విశాలాంధ్ర ' ' ఆనందలహరి ' కవితా ఖండికలు కరుణశ్రీ దేశాభిమానానికి మచ్చుతర్కాణం. పుష్పవిలాపము ' ఖండిక వీరి హృదయ కోమలత్వాన్ని, సనిశితత్వాన్ని తెలియజేస్తుంది.

' నర జాతికి నీతి ఉందా అని ప్రశ్నించాయి పుష్పాలు. బుద్ధదేవుని భూమిలో పుట్టిన మానవునికి సహజమయిన ప్రేమ చచ్చెనా అని మానవజన్మ మ్మైలపడిపోయిందని, ఆడవాడు దయలేని వారని మానవులు స్వార్థపరులని పుష్పాలు విలపించాయి. ప్రకృతి ప్రాణంపోసి ప్రకృతి విలాసాన్ని విలాపాన్ని చిత్రించారు.

' పాకీపిల్ల ' నిస్వార్థంతో సమాజానికి చేసే సేవని గుర్తించలేని ప్రజలు జన్మ జన్మలకు బాకీ తీర్చలేరని విమర్శించారు.

" తన సుఖము వీడి తోడి సోదరుల సౌఖ్య
ముకై జీవిత సర్వస్వమును వ్యయించి
సేవ మెఱుగని నీ యమాయికపు ప్రేమ
లో తెలుగ జాల దీ స్వార్థ లబ్ధ జగతి "

- పాకీ పిల్ల

---

కరుణశ్రీ, ఉదయశ్రీ, రెండవభాగం, న్యూ స్టూడెంట్స్ బుక్ సెంటర్, 1979 - పే. 14

అభ్యుదయ మార్గంలో ముందడుగు వేసి నడవాలని హెచ్చరించారు. విశాలాంధ్ర సమైక్య సంరక్షణ కోసం కంకణం దాల్చాలని ద్వేషాలు రోషాలు ఆవేశాలు మాని నీతిగా నిజాయితీగా బతకటం నేర్చుకోవాలని గుర్తు చేసారు. నీతి నిజాయితీ అభ్యుదయానికి ప్రతీక అని ఐకమత్యానికీ అనురాగానికి విజయ పతాక అని భావించారు.

" నీవూ నేనూ కలిస్తే మనం
మనం మనం కలిస్తే జనం
జనమంతా ఒకటైతేనే ప్రయోజనం "

- ప్రగతి పథంలో సమతా రథం

సమతా రాజ్య స్థాపనకి జనులంతా కలసి ఉండాలని కేవలం నీతులు వల్లిస్తే సరిపోదు ఆ సిద్ధాంతాలను, ఆదర్శాలను ఆచరణలో పెట్టగలిగిన నాడే వసుధైక కుటుంబం నెలకొంటుందని అసలైన మానవత్వం, అంటే అందరికీ అభిమానమే కాని ఆ ' అసలు ' కి అర్థం ఏమిటో ఎందరికి తెలుసని ప్రశ్నించారు. ఐకమత్యం, ధర్మం, అంతరంగంలో యదార్థం తరిగిపోతున్నాయని ఇకనయినా మానవుడు మేలుకొని సమతా సౌధానికి వసుధైక కుటుంబ నిర్మాణానికి, సుస్థిర శాంతి పథానికి సిద్ధ కమ్మని హెచ్చరించారు.

---

1 కరుణశ్రీ, ఉదయశ్రీ, ఐదవ భాగం పే. 439

విద్వాన్ విశ్వం పెన్నేటి పాట రాయలసీమ కన్నీటి పాట. రాయలసీమ క్షేమాన్ని ఆశించిన కవి. రాయలసీమలో ప్రజల నిజాయితీని దర్శించిన కవి. కరుణరస కావ్యం విద్వాన్ విశ్వం 'పెన్నేటి పాట'. వీరి కవిత్వం మానవతకు పతాక.

" మున్నూరు మంది మిన్నేల
కొన్నేళ్ళముల్లెల్ల, దీని కొత్త యరుగులం
దన్నగ తే విది యొకటే
ఉన్నది యూరెల్ల మ్రింగి యుబ్బినట్టుగన్ "

- పెన్నేటి పాట

అని ఉన్నవారి సంగతి, లేని వారి సంగతిని అభివర్ణించారు.[1] వీరి కవిత్వంలో అభ్యుదయ భావాలు కనిపిస్తాయి.

సాంఘిక దురాచారాలపయి పంజావిసిరిన పులిపండా అప్పలస్వామి (1904 - 1982) పులి పంజా' అనే కావ్యంలో సనాతన సంప్రదాయాన్ని ఛేదించాలని యత్నించారు.

" బురుజు మీద బొల్లి గద్ద
బురుజు క్రింద కృకలాసం
చిర్ర పాము తలపాగా
ఊరి నిండ పులిపంజా "[2]

- పులి పంజా

---

1 ఆంధ్రప్రభ 1978

2 కల్పన, పే. 38

బ్రిటిషువారి పరిపాలనని ఆ పాలనలో వారికి అండగా నిలుచున్న జమీందార్లు, అధిపతులు. నిరంకుశత్వం పరిపాలిస్తుంది. ఆ సమయంలో సైనికులను కర్తవ్యోన్ముఖులు కమ్మని విప్లవాన్ని సూచించారు.

సమానత్వాన్ని ప్రబోధిస్తూ, ' ఆకిపాస్తులందరివే - ఆనందం అందరిదే, సమానత్వమే అందరి సౌఖ్య సాధనం ' అని మానవతావాదాన్ని చాటి చెప్పారు. పుట్టుకతో అందరూ అన్నదమ్ములే అందరూ ఒకే కుటుంబానికి చెందిన వారే కాని స్వార్థమే మానవులలో అసమానతను కల్పిస్తుందని భావించారు.

యుగయుగాల మానవ కథనం స్వర్గానికి రోడ్డేస్తున్నదని ' తెన్నేటి సూరి శ్రామికులను ఓదార్చారు. శ్రామికుల పక్షాన నిలిచి ' కూలి మాటడగండిరా - , అన్నాలు చాలవని చెప్పండిరా అని ప్రజల బాధను హృదయం ద్రవించేలా వెల్లడించారు.

'' కీలు గుఱ్ఱము మీద
బాలీసు నానుకొని
ప్రాణాలు లేనట్టి
భగవంతుడొచ్చాడు
ఊరంత ఊరేగుతూ
ఉత్సవము సాగించుతూ
కూలి మాటడగడింగా - అన్నాలు
చాలవని చెప్పండిరా ''

- కీలుగుఱ్ఱం

---

1 మహా సంకల్పం, పే 122

సోమసుందర్ ' వజ్రాయుధం ' తెలంగాణ పోరాటాన్ని తెలియజేస్తుంది. [?] నిజాం పరిపాలనలో మానవజాతి విముక్తి కోసం శ్రమించిన శ్రమజీవుల చరిత్ర

' జగతి చిరస్వప్న సాఫల్య గీతిగా ' కవికి వినిపించింది. మానవోత్సవ సౌందర్య కాంతిగా కనిపించింది. అందరూ కలసి సోదరులయి మమతతో మెలుగు దామని ' వసుధైక సౌందర్యాన్ని ' శిలకించారు.

'' మంచికి మానవతకు నీకు
అనల కిరీటం తొడిగాడు నరుడు
వాడు దానవుడికీ వానరుడికీ వారసుడు '' [1]

- అనల కిరీటం

దేశంలో సౌజన్యాన్ని మమత పెంచి ఉద్ధరించమని ' శాంతి ' ని కోరుకున్నారు. మానవతా శత్రువు వికటాట్టహాసాలు చేస్తుందని భావించారు.

'' ఎల్లలోక మొక ఇల్లయి
ఎల్లలగడ్డలు సమయగ
ఎద ఎదలో స్నేహ దీప్తి
ప్రిదులెని సమయము రావలె '' [2]

- స్నేహదీప్తి

---

1 సోమసుందర్ , అనల కిరీటం, కళాకేళి ప్రచురణ, 1977 పే. 11
2 సోమసుందర్, వెన్నెలలో కోనసీమ, కళాకేళి ప్రచురణలు, 1977, పే. 27

పరపీడన తొలగిపోగా మానవతాద్యుమణి వెలిగి లోకం నవతారుణ్యారుణ జీవనహాసముగా ' భాసిల్లాలని కాంక్షించారు.

అనిసెట్టి సుబ్బారావు అభ్యుదయ కవుల్లో ఒకరు. మన నాగరికతకు సుస్థిర మయిన ప్రాతిపదికి లేదని భావించారు. శాంతి, స్వేచ్ఛ జీవనానికి ప్రాతిపదిక అని అవి నేడు తమ కవిత్వాదర్శానికి మార్గదర్శ కాలని వెల్లడించారు.[1] ' అహా పుటిల్లలు దాటివచ్చాను వ్యాస సంతతి వాణ్ణి ' అనే కవితా ఖండికలో వివరించారు.

' జననమరణ పర్వతాల కనుమలలో పడి నడిచే నీడలు [2] మానవులు అని భావించారు మానవాభ్యుదయ చరిత్రను కళంకితం చేసే హక్కు మానవునికి లేదని ' అను సంగీతం ' సమాజానికి నవకాంతిని నవశక్తిని కలిగించే నవశాస్త్రాలు ఏర్పడిననాడు మానవ చరిత్రలో మానవుడికి ప్రముఖస్థానం ఏర్పడుతుందని ఆశించారు. ఇంతకు ముందు మానవ చరిత్రలో మరఫిరంగి కంటే మల్లెమొగ్గకే ఎక్కువ విలువ ఉండేది. అది భావకవితా దశ.

బిచ్చగాడి పాట ' ఏడుపెందుకు '

' శాస్త్రీయ దృక్పథాన్ని జీవితానికి అనువర్తింప చేసి చిరతరమైన ఒక మానవతా రాజ్యాన్ని సాధించడం ద్వారా నేటి జీవితాన్ని ఉదాత్తరీతిలో వ్యక్తం చేయడానికి, నేటి కవిత్వానికి మానవత్వ ప్రయోజనం సిద్ధింపజేయడానికి కృషి చేస్తున్నారు.[3]

---

1 కల్పన, చింతన పే. 11

3 కల్పన, చింతన, పే. 13

రెంటాల గోపాలకృష్ణ 'సంఘర్షణ' 'సర్పయాగం' ఉత్తమ కావ్యాలుగా పరిగణించారు. 'ప్రతిజ్ఞ' 'పల్లకీ బోయీలు' 'గుడిగంటలు' 'నవ్వండి' అనే కవితా ఖండికలు

'' మానవ హృదయాలను
వ్యసనం పీడిస్తున్నది
మానవ జీవితాలను
స్వార్థం ఈడుస్తున్నది ''[1]

-గుడిగంటలు

'' కూలిన భవనాల మీద
గుడిసెలు లేస్తున్నవి
చీలిన గోడలపై
దీపాలు వెలుగుతున్నవి ''

- గుడి గంటలు

అని కవి ఉజ్జ్వలమయిన భవిష్యత్తును దర్శించారు. మానవ జీవన సారాన్ని వ్యాఖ్యానం చేసి మానవజాతిని పునరుజ్జీవితం చేయాలని యత్నిస్తున్నాడు.

---

1 కల్పన పే. 265

'మానవతా మందిరాన మంటలు రగిలించకమ్మ' 'పుడమితల్లి పురిటి యిల్లు బూడిదగా మార్చకమ్మ' అని శాంతి చల్లని తల్లి, అని శాంతి ధరిత్రి నిండా నిండాలని ఈ లోకాన్ని సుందరలోకంగా మార్చాలని కాంక్షించారు.

గంగినేని వెంకటేశ్వరరావు ఉదయిని కావ్య సంకలనం అభ్యుదయ కవిత్వ యుగంలో గణనీయమయింది. 'అరచేతిలో మృత్యువు' 'ఓ రాత్రి' 'గెరిల్లాలతో ఒక నిమిషం' అనే కవితా ఖండికలు ప్రసిద్ధమయినవి.

'' దయా ధర్మం
ఉరితీసే ఉదయం
ఒక్క నాటిక్కైనా వద్దు. '' [1]

- ఓ రాత్రి

అని వీరు ప్రబోధించిన సిద్ధాంతం మానవతావాదం.

అజంతా రచించిన గీతాల్లో 'పరిత్యాగి పరివేదన', 'రోజూ చూస్తునే వున్నాను' 'చెట్లు కూలుతున్న దృశ్యం' అనేక కావ్య సంకలనాలలో చోటు చేసుకున్నాయి.

''నన్ను నేనే పోల్చుకోలేక నాకు నేనే సహస్రయోజనాల దూరంలో ఉన్నాను. నా వాతావరణం మీద నేనే పొగలాగ వ్యాపించుకపోయాను'' అని మనిషి భయపడితుడని మానవుడు తనను తాను తెలుసుకోలేక పోతున్నాడని మనిషి నిస్సహాయతను గుర్తించారు.

---

1 కల్పన, పే. 290

" చరిత్ర మానవతా మధుపాత్ర[1] " అని 'మానవత అరుణారుణ సంక్రాంతి పుంజాల తోరణాలలో ఆవిష్కరిదిమ'[2] నని ' సామాజిక స్పృహతో కవిత్వాన్ని రమణీయంగా వచన కవిత రీతిలో వ్రాయగల్గిన కొద్దిమందిలో ఎల్లూరా ఒకరు.[3] అని ఆచార్య కొత్తపల్లి వీరభద్రరావు గారు పేర్కొన్నారు.

" నిలబడు నేలి కోసం నిజాయితీ కోసం
వెలుగులు పంచే కొవ్వొత్తిలా
నిలబడు నిరుల నిస్వార్థంలా "[4]

- కొత్తగారి

ఎటువంటి పరిస్థితుల కయినా ఎదురొడ్డి నిలవమని సాహిత్యాన్ని చీకటి నుండి వెలుతురు నయిపు వచ్చే మార్గాన్ని అన్వేషించమని కాంక్షించారు. సమస్త ప్రాణకోటికి నీడ నివ్వాలనేది వీరి ఆశయం.

' స్వాతంత్ర్యం కాపాడుకో ' ప్రతిజ్ఞ అనే కవితా ఖండికల్లో స్వాతంత్ర్యం కథలు చెప్పడం గాదు నేటి కర్తవ్యం దాని ఫలితాల సంరక్షణే ప్రధాన కర్తవ్యమని బోధించారు.

ఎల్లూరా కవిత్వంలో అభ్యుదయ కవిత్వం, కొంత, భావకవిత్వం కొంత వీటి మిశ్రమ సంప్రదాయం గోచిస్తుంది. అభ్యుదయ కవిత్వాన్ని కూడా అందంగా చెప్పాలని ఆరాటపడ్డారు

---

1, 2 ఎల్లూరా, మినీ కవిత, దీప్తి పబ్లికేషన్స్, 1982, పే. 58, 59

3 ఎల్లూరా, జ్వాలాతోరణాలు, దీప్తి పబ్లికేషన్స్, హైదరాబాదు, 1981

4 ఎల్లూరా, జ్వాలాతోరణాలు, పే. 38

తిలక్ కవితా వరవడిని అనుసరించారని చెప్పవచ్చు.[1]

'మానవతే నా మతం' అని పలికిన నార్ల వేంకటేశ్వరరావు నేటి సమాజ వికాసానికి మానవతే మూలమని భావించారు. మతాన్ని నిరసించారు. మత విశ్వాసాలు పోయిన నాడే వ్యక్తి, సంఘవికాసాలకు అవకాశముందని భావించారు.

"ఎన్ని పేర్ల తోడ నే యే మతాములున్న
మానవతను మించు మతము లేదు
మానవత ఫలితం, మాధవుడె తరించు
వాస్తవమ్ము నార్ల వారి మాట" [2]

"మతమూ వద్దు, దేవుడూ వద్దు, నీతి బోధలూ వద్దు. మానవుణ్ణి మానవుడుగా గుర్తిద్దాం. అందరికీ సుఖవంతమైన మార్గంలో ముందుకు సాగుదాం. సాముదాయక మానవ శ్రేయస్సునే దైవంగా ఆరాధిద్దాం." [3] అని హెచ్చరించిన కవి బోయి భీమన్న కొందరు మతం నల్లమందన్నారు. కాని అది విషంతో సమానమని భావించారు బోయి భీమన్న

"మానవ భావన నుంచి
మతాన్ని తొలగించ గలిగితే చాలు
విశ్వమానవ శ్రేయస్సు
సర్వమానవ సమతోషస్సు" [4]

---

1 ఎల్లోరా, నిశ్శబ్ద తరంగాలు, రచన కవితా ప్రక్రియ, శ్రీనివాస పబ్లికేషన్స్ మద్రాసు, 1976, పే 14, 15

2 నవమేధావి నార్ల, ప్ర.ము. 1975, రెండవ ముద్రణ 1976 పే 103

3 బోయి భీమన్న, ప్రగతి, 1979 పే. 5

4 బోయి భీమన్న, గుడిసెలు కాలిపోతున్నై, ప్రగతి ఆర్ట్ ప్రింటర్స్, ప్ర.ము. 1973 ద్వి. ము. 1977 పే. 9

మతం నుండి బైట పడినప్పుడే మానవుడు బాగుపడతాడని కులమత వృత్తి విభేదాలకు అంత్యక్రియలు జరిపి మానవుడొకడే, మానవత ఒకటేనని ప్రకటించారు. మనిషికి మనిషే మార్గదర్శకుడు కావాలని కాంక్షించారు.

ఏకనీతిష్ఠ జాతిని నడిపించగలిగి తే భారతీయతకు రక్షణ కలుగుతుందని విశ్వసించారు. వీరి కవిత్వంలో హరిజన సమస్య ఒక ప్రత్యేక సమస్యగా కనిపిస్తుంది.

మనిషిని మించిన మహాశక్తి లేదని భావించే బాపురెడ్డి 'మనిషిలో మనిషిని చూసి పూర్ణానందం పొందుదాం.'[1] అని మానవుడికి మానవుడే కొలమానం అనే మానవతా సిద్ధాంతాన్ని గుర్తించారు. 'మనిషినే ఆరాధిస్తున్న మనిషిని నేను'[2] అని 'భిన్న శక్తుల కేంద్ర బిందురూపం మనిషి'[3] భావించారు.

గజ్జల మాల్లారెడ్డి రాజకీయ వ్యవస్థను విమర్శించి శక్తివంతమయిన రీతిలో ప్రజలకు అందించి అభ్యుదయ కవిత్వానికి దోహదం చేసారు.

---

1 జె. బాపురెడ్డి, అనంత సత్యాలు, సుషేలానికేతన్ , హైదరాబాదు, ప్రథమ ముద్రణ, 1979 పే. 10

2 ,3 ఇబిడ్ పే. 16 , 17

సమ సమాజ స్థాపనే మార్క్సిస్టుల ధ్యేయం సర్వమానవ సౌభాగ్యం కోసం, సమానత్వం కోసం మార్క్సిజం యత్నిస్తుంది. సర్వజనుల సౌఖ్యమే మానవతావాద మౌలిక సూత్రం. కాబట్టి మార్క్సిజంలో మానవతావాదం ఒక అంశం మాత్రమే.

కొందరు 'మానవతావాదానికి పరాకాష్ఠ కమ్యూనిజం''[1] అని 'మార్క్స్ మానవతావాది''[2] అని మరికొందరు మార్క్సిజం, మానవతావాదం అనేవి భిన్న దర్శనాలని భావిస్తున్నారు. మార్క్సిజం అందరికీ ఆమోదయోగ్యం కాకపోవచ్చు కాని అన్ని దర్శనాల్లోనూ అంతస్సూత్రంగా కనిపించేది మానవతావాదం. మానవతావాదాన్ని సంస్కరణ వాదంగా భావించవచ్చు.

---

1, 2 ఆంధ్రప్రభ 29 మార్చి, 1983

3 'మానవతావాదం యొక్క పరాకాష్ఠయే మార్క్సిజం' - కె.వి. రమణారెడ్డి. సృజన - 1966 పే. 53

## దిగంబర కవులు:

1965 లో ఆంధ్ర దేశంలో మొట్టమొదటి సారిగా దిగంబర కవిత్వానికి నాంది పలికారు దిగంబర కవులు. నగ్నముని, నిఖిలేశ్వర్, జ్వాలాముఖి, చెరబండరాజు, భైరవయ్య, మహాస్వప్న అనే ఈ ఆరుగురు దిగంబర కవితోద్యమానికి అండగా నిలిచి సాహితీ లోకంలో సంచలనాన్ని రేకెత్తించారు. అభ్యుదయ కవిత్వం ఆంధ్ర సాహిత్యాన్ని ప్రభావితం చేసిన తరువాత తెలుగు సాహిత్యంలో దిగంబర శకం ప్రారంభ మయ్యింది. దిగంబర కవులు అభ్యుదయ కవితా ధోరణి పయి తిరుగుబాటు చేసి దిగంబర కవితోద్యమకర్తలుగా నిలిచారు. దిగంబరకవులకి మతాలలో, ఇజాలలో నిమిత్తంలేదు. యాంత్రిక జీవిత విధానంపట్ల, నాగరికత పట్ల, క్షీణిస్తున్న విలువల పట్ల, రాజకీయ వ్యవస్థపట్ల వీరు తమ విముఖతని వ్యక్తం చేశారు.

వ్యక్తి వ్యక్తిగా పరిణతి పొందాలని, వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని సంపాదించాలని, మానవుడిలో జీర్ణించుకుపోయిన జడత్వాన్ని వదిలించాలని, మానవుడు చైతన్యవంత మయిన ఆత్మ సంతృప్తిని సాధించాలని వీరు ఆశించారు. ఈ విధంగా దిగంబర కవులు తమ కవితా ప్రక్రియలోనూ, ప్రతీకల ప్రయోగంలోనూ, శిల్పంలోనూ, భావంలోను భాషలోనూ విలక్షణమయిన మార్గాన్ని చేపట్టారు. మానవత్వపు విలువలు అడుగంటుతున్న నేటి ఆధునిక సమాజంలోని మానవునిలో మానవత్వాన్ని పునఃప్రతిష్ఠితం చేయడం వీలుకాదని భావించి ఆధునిక సమాజాన్ని నాశనం చేయాలని విశ్వసించారు ఈ కవులు గాబట్టి దిగంబర కవులు అనేక సందర్భాలలో జుగుప్సావహాలయిన ప్రతీకల్ని, ప్రయోగాల్ని ప్రవేశ పెట్టారు. కవి చేపట్టిన మార్గం బహుజనోపయోగకరమైనదైతే సాహితీ లోకంలో చిరస్థాయిగా నిలుస్తుంది. ఈ కవులు తమ కవిత్వ లక్ష్యాన్ని కొన్ని సందర్భాలలో విస్మరించి తత్సిద్ధాంతాలకి అస్పష్టతనేర్పరచారు.

దిగంబర కవులు తమ కవితా ఖండికల్ని దిక్కులని వ్యవహరించారు. '' బుబ్బు పొరల్ని చీల్చి కాస్మిక్ మార్గాన్ని నిర్దేశించేవి యీ దిక్కులు. మానవత్వపు విలువలు పేటి హద్దులు. '' [1] '' మానవుడి కష్ట దశయే అతని మానవత్వానికి అగ్నిపరీక్ష యీ దశలో కూడా, అంచుష్ట కూడా మానవత్వాన్ని మరిచిపోనివాడు, అంతర్గత సంగీతాన్ని వింటూ వుండేవాడు యదార్థమానవుడు ''[2] ఇది దిగంబర కవుల తాత్త్విక దృక్పథం. మానవుడికి వ్యక్తి స్వేచ్ఛ, చైతన్యవంతమయిన ఆత్మ సంతృప్తి ఉండాలి. సంప్రదాయ భీరువు, భయపీడితుడు కాని మానవుడే యథార్థమానవుడు. సమకాలీన శాస్త్రీయ యుగంలో మానవుడు తన నీడని చూసి తానే భయకంపితుడయి పోతున్నాడు. ఈ అణు యుగ అభ్యున్నతిలో '' మానవుడు ధరాతలంలో తప్పిపోయాడు. తప్పి పోయిన అతను పట్టియిచ్చి మనిషిని మనిషిగా చూడాలని మా కోరిక '' [3] అని దిగంబర కవులు ఈ నాటి జీవిత సత్యాన్ని, వారి కవితా తత్వాన్ని వర్ణించారు.

'' మానవత మసిపాతలా మారిపోయినప్పుడు
మాసిపోయినప్పుడు
నేను వస్తున్నాను దిగంబర కవిని
మానవత రెండు కళ్ళూ మూసుకు పోయినప్పుడు
విప్పుకుంటున్న మూడోకన్నునై '' [4]

( గ్నానిర్ఘాత భారత )

దిగంబర కవుల కవితోద్దేశాన్ని సూచిస్తున్నారు. 'మానిషాద శోకంలోంచి వేదనా వల్మీకంలోంచి ' రాత్రి ఉదయిస్తున్న రవి దిగంబర కవి. వీరి కవిత్వానికి ఆవేదనే అలంబన.

---

1, 2 దిగంబర కవులు - సంపుటి 2, దిక్కులు - సూచిక మూడు కవితా సంకలనాల ఒక్కొక సంపుటి, యం. శేషాచలం అండ్ కంపెని, మద్రాసు, 1971, పే. 70.

3 ఇబిద్ పే. 68.

4 దిగంబరకవులు - మహాస్వప్న - గ్నానిర్ఘాత భారత సంపుటి పే. 23.

అంధకారబంధురమయి పోయిన గత చరిత్ర నిస్తేజమయినదని మానవులి చీకటి నుండి వెలుగులోనికి నడిపించాలని వీరు సంకల్పించారు. 'మంచి కోసం, మనిషిలోని నిప్పులాంటి నిజమైన మనిషికోసం, కపటంలేని చిరునవ్వులు చెందే సమాజం కోసం, అహోరాత్రులు ఆరని అగ్నిలో నడచిన ఆత్మలలోంచి' వీరి కవిత్వం పుట్టింది.

'' మనిషిలా మంచిగా ఆకాశంలా అవనిలా
బతుకు
తెరచిన కళ్ళు యింక మూయకు '' [1]

మనిషి మనిషిగా, వ్యక్తిత్వమును వ్యక్తిగా గత సాహిత్య చరిత్ర సృష్టించిన యాంత్రికతనుండి వేరు కొమ్మని వీరి భావం. రాజకీయ వ్యవస్థ, దైనందిన జీవిత సమస్యలు, నాయకుల నటనలు వీరి విమర్శకు ప్రధానాంశాలు. మానవత అసలు రూపు మాసిపోకుండా చూపే భవితవ్యం మనిషిని మనిషిగా '' [2] చేయలని వీరి ప్రయత్నం. మానవ జాతి ప్రాచీనత్వానికి పతాక నెత్తుతూ నైతిక పతనానికి దారి తీసింది. మానవతని విస్మరించి దానవులుగా ప్రవర్తిస్తున్నారు. సంకుచిత సంప్రదాయాన్ని జీర్ణించుకున్న మానవుడు అభివృద్ధి సాధించలేడు. మానవత మరణించిన మానవులందరూ నిర్జీవులని చిత్రించాడు జ్వాలాముఖి.

'' సంకుచితత్వాన్ని మనమంతా
సాంప్రదాయబద్ధం చేశేసుకున్నాం
కాబట్టే మనకింకా అర్థం కానిది
సర్వమానవకల్యాణం '' [3]

---

1 దిగంబర కవులు - నగ్నముని - సుఖరోగి - సంపుటి I పే. 25

2 దిగంబర కవులు - నగ్నముని - శ్మశాన సముద్రం - సంపుటి I పే. 63

3 దిగంబర కవులు - జ్వాలాముఖి - అవలోకన - సం. I పే. 30

మనిషిని నాశనం చేసిన మతాన్ని నాశనం చేస్తేగాని మానవ కల్యాణానికి మార్గం లేదంటారు. మానవునిలోని మూర్ఖత్వం, అర్భకత్వం, పిరికితనం సూచిస్తూ, మానవుల్లో ఏర్పడిన స్తబ్ధతని చిత్రిస్తూ, నగ్నముని

''
అటంబాంబు లో లేదురా ప్రమాదం
ఆడవి జంతు సునస్తత్వంలో వుందిరా ప్రమాదం
పదవుల్లో లేదురా ప్రమాదం
రాజకీయనాయకుల మోసాల్ని నమ్మే ప్రజల అజ్ఞానంలో ప్రమాదం
వుందిరా ప్రమాదం ''

మనం దేన్నయితే ప్రగతి మార్గంగా భావిస్తున్నామో, కవిదాన్ని ప్రగతి నిరోధకంగా భావిస్తున్నాడు. మానవుని మనస్సుకి మేధస్సుకి మధ్య సంబంధం లేకుండా పోయింది. మానవుడు తన మేధాశక్తితో ఆధునిక విజ్ఞాన సముపార్జనలో విజయాన్ని సాధించి మానవతని పోగొట్టుకుంటున్నాడు. పురోగతి స్తంభించిపోయిందని, మానవుడింకా ఎదగలేదని తమ ఆవేదనని వ్యక్తం చేశారు. జ్వాలాముఖి 'పునర్యోనీ ప్రవేశం' అనే ఖండికలో వర్ణరహిత సమాజం కోసం, పాప పుణ్యాతీతలోకం నాడు వెలిసాయని నేడు మానవతా కమలాలు వాడిపోయాయని భావించారు.

''
నాడు
మానవతాఝురులు పారాయి
మ[illegible]తనం తీరాలు వెలిశాయి
పాప పుణ్యాతీతలోకం శాంతి వెన్నెలను సాకింది
వర్గాలు లేని మానవ స్వర్గాలు
నదుల నా[illegible]కతల్లో తీర్థాలుగా వెలిశాయి '' 2

---

1 దిగంబర కవులు - నగ్నముని - అణుదిక్ - సంపుటి - 3 పే. 170.

2 దిగంబర కవులు - జ్వాలాముఖి - పునర్యోనీ ప్రవేశం సంపుటి - 2 పే. 99.

గడుస్తున్న చరిత్ర అంతా దోపిడీ విధానంతో నడుస్తుందని మనిషికీ మనిషికి మధ్య చీకటి కోణాల్ని కాల్చివేయాలని వీరు విశ్వసించారు. మానవతని, ధ్వంసం చేసే వ్యవస్థని చిత్రిస్తూ, జ్వాలాముఖి ' సూర్యస్నానం ' అనే ఖండికలో

'' యుద్ధ తిమింగలాల రంపపు పళ్ళ మధ్య
తోయబడ్డ ' శాంతి మూకబాల ' చరమ ఘోషను
కనురెప్పలు ఊడబెరికి చూపాలనుంది '' [1]

అని అంటున్నారు. అంతర్జాతీయ రాజకీయపు సుడిగుండాలని అంటున్నారు. ఛేదించి రాజకీయరంగానికి అతీతంగా నిలిచి మనిషిలోని నిజాయితీని గుర్తించమని కవి తమ ఆవేదనని ఆవిష్కరించారు.

జాతిని జాగృతం చేయాలని బ్రతికింది ఒక్క క్షణమయినా అర్థవంతమయిన జీవితాన్ని గడపమని భైరవయ్య ' కేకలు ' అనే కవితా ఖండికలో

'' మనిషివై
కాకుంటే కనీసం మనిషివై
ఎర్ర గులాబీలా - నిప్పులా '' [2]

కృత్రిమ జీవితాన్ని ఛేదించి మార్తాండునిలా, యాంత్రికమయిన ఆలోచనల నుండి సర్వ స్వతంత్రుడిగా పరిణమించాలని మానవతని ప్రతిష్ఠించే మనిషిగా రూపొందాలని ఆశించారు.

భైరవయ్య దృక్పథంలో మానవత్వమును మానవుడే మాధవుడు. పూజ అందుకునేవాడు కాదు దేవుడు. మనిషిని మనిషి దోపిడీ చేసే ఈ విధానంపయి తిరుగు

---

1 దిగంబర కవులు - జ్వాలాముఖి - సూర్యస్నానం - సంపుటి - 1 పే. 9

2 దిగంబర కవులు - భైరవయ్య - కేకలు - సంపుటి - 1 పే. 55

అని స్వచ్ఛమయిన మనస్సుతో సర్వమానవ కల్యాణాన్ని ఆశించారు.

దిగంబర కవులు తమ గీతాల్ని 'దిక్' లని కాలాన్ని దిగంబర శకం అని పేర్కొన్నారు. క్షీణిస్తున్న విలువలపట్ల తిరుగుబాటు వీరి కవితా తత్వం. రాజకీయ మత సాంఘిక వ్యవస్థ మారాలని వీరి తీవ్ర వాంఛ. వీరి కవితోద్దేశం లక్ష్యం మంచిదే అయినప్పటికీ దిగంబర కవిత్వంలోని అశ్లీల పద ప్రయోగాల మూలంగా వీరి కవిత్వం అనేక విమర్శలకు గురయ్యింది. కొన్ని సందర్భాల్లో వీరు కవితా లక్ష్యాన్ని విస్మరించి తీవ్రమయిన ఆవేశంతో కవితా మార్గాన్ని దారి మళ్ళించారు. అభ్యుదయ రచయితలపయి తిరుగుబాటు చేసిన ఈ సాహిత్య దిగంబర శకం 1965 లో ప్రారంభమయి 1968 వరకు మూడు సంపుటాల్లో వెలువడి మధ్యే మార్గంలో ఆగిపోయింది. దిగంబర శకానికి పూర్వం 1964 లో నగ్నముని, నిఖిలేశ్వర్, మహాస్వప్న లతో బాటు మరికొంతమంది యువకవుల రచనలతో 'రాత్రి' అనే కవితా సంకలనం వెలువడింది. మానవుడిని, మానవలోకాన్ని ప్రధానంగా భావించి ఈ కవులు కవితావేశాన్ని ప్రకటించారు.

<u>షడ్గంబర కవులు</u>:

దిగంబర కవుల ప్రభావంతో షడ్గంబర కవులు మరో సాహిత్య ప్రక్రియని ఆరంభించారు. షడ్గంబర కవులు ఐదుగురు. ఎం.కె. సుగమ్‌బాబు, కమలాకాంత్, కిరణ్‌బాబు, వోల్గా, దేవిప్రియ. పీడిత మానవుడు వీరి నాయకుడు. పోరాటాలే వీరి కవితా వస్తువు మానవతావాదం తమ కవితా లక్ష్యమని ప్రకటించుకొన్నారు. యుగ చైతన్యం అనే పేరుతో రెండు కవితా సంపుటాల్ని వెలువరించారు.

" మా మానవతా సంక్షేత్రంలో
కలుపు మొక్కల్ని వారు ఉండనివ్వరు " 1

- కమలా కాంత్ - యుగచైతన్యం

మానవతా క్షేత్రంలో కుటిలనీతి విషవృక్షాల్ని పెరికివేస్తామని కలుపు మొక్కల్ని ఉండనివ్వమని అంటున్నారు. కలుపు మొక్కలు పంటనిచ్చే మొక్కలకు అరిష్టాన్ని కలుగ చేస్తాయి. ఈ విధంగానే సమాజంలోని ధనవంతుల సామాన్య మానవుని మూలం తాము లాభాన్ని పొందుతూ అధిక సంఖ్యాకుల్ని అన్యాయానికి గురిచేస్తున్నారు.

" మీ ధ్వంస మనస్తత్వంలోంచే
మిమ్ము సర్వనాశనం చేసే
మహోగ్ర మానవతా విషవశక్తి జనిస్తుంది " 2

- దేవ్ ప్రియ - యుగచైతన్యం

సమాజంలోని దుష్టవ్యవస్థని కూకటి వేళ్ళతో పెకిలించాలని సూచిస్తూ, మానవ మనస్తత్వ వైవిధ్యాలని వ్యక్తం చేస్తున్నారు. దుష్ట మనస్తత్వానికి బదులుగా మానవత జనిస్తుందని విశ్వసిస్తున్నారు.

తి రు గ బ డు  క వు లు:

దిగంబర కవుల తరువాత 'తిరుగబడు' కవులు సమాజంలో అన్యాయానికి గురి అయినవారు సాయుధ పోరాటానికి సంసిద్ధులు కావాలని ప్రోత్సహించారు. కొత్త వ్యవస్థని నిర్మించాలంటే పాత కొత్తల సంఘర్షణ తప్పదని, నిరాయుధ పోరాటం అసంభవమని విప్లవం సమాజానికి శాంతిని చేకూరుస్తుందని వీరు భావించారు. తిరగబడు కవులు పదిమంది.

---

1 , 2 యుగ చైతన్యం, వచన కవితా సంపుటి - 2, గుంటూరు.

(వరవరరావు, అశోక్, లోచన్, కిషన్, ఎక్బాల్, వి. సంజీవరావు, సుధాకర్, సుదర్శన్, యాదగిరి రావు) ఈ కవులలో ముఖ్యునిగా పరిగణింపదగిన వరవరరావు భావుకత 'ఆడ్ అవర్స్' అనే కవితా ఖండికలో వ్యక్తమవుతుంది.

>   "    పక్షం రోజులు వస్తున్న నిరుద్యోగి చేతుల్లోకి
>        చంద్రునిలో వచ్చిన నాణెం
>        ద్వారంలో బిచ్చగాడు తోరణమ్మై వేళ్ళాడిన లీల '
>
>                          - ఆడ్ అవర్స్

అర్ధరాత్రి పన్నెండు గంటల సమయంలో భూమి చేసే దగాని వివరించారు. అతి సహజంగా చిత్రించి తమ భావనా శక్తిని వెల్లడించారు. సామాజిక ప్రయోజనం గల సాహిత్యాన్ని పరమావధి వయిపు పురోగమింపజేయాలని ఉద్దేశంతో 1958 నుండి 1964 వరకు వెలువడిన కవితల్ని 'చలినెగళ్ళు' అనే స్వచ్ఛంద కవితా సంకలనంగా రూపొందించారు. చలి సమాజ స్తబ్ధతకి సంకేతం. నెగళ్ళు స్తబ్ధతని తొలగించడానికి కవి ప్రయోగించిన ప్రతీక.

>   "    రేపు పాపాల క్షితి ఎఱ్ఱగా మండుతుంది
>        రేపు వసుధైక శాంతి ఎల్లెడల నిండుతుంది "   2
>
>                          - భళ్ళున తెల్లవారు నింక భయం లేదు

తెల్లవారడంలో వెలుగు లోకాల నేలుతుందని, స్తబ్ధమయిన జగత్తు యావత్తూ మేలుకుంటుందని ఈ ఖండికలో సూచిస్తున్నారు.

---

1 వరవర రావు, రాత్రి కవితా సంకలనమ్, అమర సాహితి, హైదరాబాదు 1964 పే. 6 - 8

2 వరవర రావు, చలినెగళ్ళు స్వచ్ఛంద కవితా సంకలనం, సృజన సాహితి హనుమకొండ 1968 పే. 21.

'' మా అల్పత్వం నుంచి వసుధైక కుటుంబం కొరకు అరుస్తున్నాను
వర్గ రహిత సమాజం కొరకు రాస్తున్నాను
వర్గ రహిత మహిత సూర్యోదయం కొరకు చూస్తున్నాను ''

నేను [1]

<u>వి ప్ల వ క వు లు :</u>

వర్గరహిత సమాజం కోసం, వసుధైక కుటుంబం కోసం సాహిత్యాన్ని సాధనంగా మలచి ఆలోచనా పరులకు కర్తవ్యబోధ చేస్తున్నారీ కవి. తిరుగబడు కవుల కవితా వేశానికి ప్రముఖ కవుల సహకారం లభించింది. వీరు విప్లవకవులతో గొంతు కలిపారు. దిగంబర శకానంతరం కొంతమంది దిగంబర కవులు విప్లవ కవులుగా పరిణమించారు. వారిలో చెరబండరాజు, నగ్నముని, నిఖిలేశ్వర్, జ్వాలాముఖి ప్రముఖులు. నగ్నముని 'తూర్పు గాలి' 'కొయ్య గుర్రం', చెరబండరాజు పల్లవి, జన్మహక్కు, ముట్టడి, గమ్యం అనే కావ్య సంపుటాలు, జ్వాలాముఖి రచించిన 'ఓటమి తిరుగుబాటు' అనే కావ్యం, నిఖిలేశ్వర్ రచించిన 'మండుతున్న తరం' అనే కావ్యం, వీరిలోని పరిణామ క్రమాన్ని సూచిస్తుంది. దిగంబర కవులుగా పేరు పొందిన వీరు విప్లవ కవులుగా పరిణమించారు.

1962 లో నగ్నముని 'ఉదయించని ఉదయాలు' రచించి తిరుగుబాటు దారుడయి తిరుగుబాటు ప్రకటించారు. వచన కవితా కళానైపుణ్యమే నగ్నముని గీతాలను నినాదాల దశదాటించి కవితా విహాయసంలో విహరించేటట్లు చేస్తుంది. [2] తూర్పుగాలి కవితా సంపుటిలో అణచబడిన పీడిత ప్రజా వేదనని వెల్లడించారు. మనిషిగా వర్గచైతన్యంతో ముందుకు పోవాలని ఈ కుష్ఠువ్యవస్థపయి తిరగబడాలని, మనిషికీ మనిషికి అడ్డుగోడలు లేని, ఆర్థిక అసమానత్వం లేని ప్రపంచాన్ని, ప్రమాణాల్ని ప్రభుత్వాన్ని నిర్మించాలని

---

1 వరవరరావు, చలినెగళ్ళు, స్వచ్ఛంద కవితా సంకలనం, సృజనా సాహితీ హనుమకొండ, 1968 పే. 72.

2 తూర్పుగాలికి స్వాగతం - శ్రీ శ్రీ - తూర్పుగాలి కావ్యానికి ముందుమాట విముక్తి ప్రచురణ, హైదరాబాద్, 1972.

ఆరాటపడుతున్నారు. 'డాలర్ వెన్నెల' 'షెల్లో సముద్రం' 'ఈతరం బాధ్యత' అనే ఖండికలు మానవతకు పరాకాష్ఠగా నిలిచి కవితా విలువల్ని తెలియజేస్తున్నాయి.

నగ్నముని కొయ్యగుర్రం రచించి అనాది సామాజిక వ్యవస్థపయి తిరుగుబాటుని ప్రకటించారు. రాజకీయపు ఇనుపడెక్కల క్రింద నలిగే అమాయక ప్రజల్ని ఉద్దేశిస్తూ ప్రభుత్వ వ్యవస్థని కొయ్యగుర్రం అనే ప్రతీక మూలంగా తమ తిరుగుబాటు ధోరణిని ప్రదర్శించారు. ఈ కొయ్యగుర్రం స్తబ్దతకే, మూర్ఖతకి, అజ్ఞానానికీ, అహంకారానికీ, అసమర్థ పరిపాలనకీ, ప్రతీకగాభావించి అనాదిగా మానవుడు బలవంతుల చేతుల్లో మోసపోతున్నాడని

" నాగలి బుజాను వేసుకొని
పొలం వెళ్ళే ప్రతిరైతూ నాకు
శిలువ మోస్తున్న జీసస్‌లా కనిపిస్తాడు " [1]

అని కవి తమ ఉద్దేశాన్ని వ్యక్తం చేసారు. నిత్యం మోసపోతున్న సామాన్య మానవుడు అన్యాయానికి గురయిన క్షణం విధి కారణమనుకొని స్తబ్దతకి అలవాటు పడిపోయి మూర్ఖత్వంతో ప్రవర్తిస్తున్నాడు. సామాన్య మానవుడు తానెవరివల్ల వంచింపబడు తున్నాడో ఆ యదార్థాన్ని గ్రహించమని కవి సూచిస్తున్నారు. ఆడంబరాల ముసుగులో జీవిస్తున్న మానవుడ్ని, మేరి ముసుగులతో నటిస్తున్న రాజకీయ నాయకుల్ని విమర్శిస్తున్నారు. ఇటువంటి సమాజంలో మానవత్వం ఇంకా బతికి ఉందనడం పొరపాటు. మనిషిలోని జడత్వానికి కారణం స్వార్థం.

" మానవత్వం మాత్రం
ప్రతిరోజూ ప్రతి క్షణం పుట్టిచ్చే
వెలుగు కిరణం " [2]

---

1 నగ్నముని, కొయ్యగుర్రం, సృష్టి ప్రచురణ, హైదరాబాద్ 1978. పే. 4.

2 ఇదిది. పే. 6.

నా రక్తం లోంచి దూసుకొనివస్తున్న ప్రపంచమంతా కవిత్వమే' అని విప్లవ భావాలతో కలాన్ని చేపట్టిన కవి శివారెడ్డి. విప్లవ రచయితల సంఘ సభ్యుడు కాకపోయినా విప్లవ భావాలతో రక్తం సూర్యుడు, చర్య, అసుపత్రి గీతం, నేత్రధనస్సు, భారతమిత్ర కవితా సంపుటాల్ని వెలువరించారు.

> '' మనిషి సృజించిన చరిత్ర మనిషి చేసిన యుద్ధాలే
> మనిషికూల్చిన రాజ్యాలే '' [1]

మనిషిని సమస్త వస్తుజాలానికి కేంద్రంగా నిలిపి చరిత్ర సృష్టి ప్రళయాలకి మనిషే మూలమని భావిస్తున్నారు. రేపును సమతాకాంతి లోకంగా తీర్చిదిద్దాలి అని " సమగ్ర ఆర్థిక స్వాతంత్ర్యం సాధించటం' తనకెంతో ఇష్టమని వ్యక్తం చేసారు. కర్మ సిద్ధాంతాన్ని విమర్శిస్తూ క్రియా శూన్యతని కర్మసిద్ధాంత లక్షణంగా చిత్రిస్తూ,

> '' సు. సంఘటిత సమ సామాజిక వ్యవస్థ స్థాపనకు
> సామూహిక బాధ్యతా ప్రేరణాత్మక క్రియను వెల్లడిద్దాం '' [2]

అని సమ సమాజం కోసం, సమత కోసం 'అగ్నిపుల్ల గియ్యరా' అని 'డిక్లరేషన్' అందరికోసం అని విశదీకరించారు. ప్రజలని గురువులుగా, శిష్యులుగా, పరిశుద్ధాంతరంగ దీప్తి స్తంభాలుగా భావిస్తూ,

> '' జనం కోసం
> సృజనాన్ని విడుస్తాను
> సమ ధర్మం కోసం
> దేహాన్ని విడుస్తాను '' [3]

---

1 కె. శివారెడ్డి, మనిషి పెదవులు రెండు పే. 77.

2 కె. శివారెడ్డి, రక్తం సూర్యుడు, ఝరీ ప్రచురణ , పే. 64.

3 కే. శివారెడ్డి, చర్య, ఝరీ పోయట్రీ , 1975 పే. 74.

అని జనధర్మమే తన ధర్మంగా భావించారు. 'ఆసుపత్రి గీతం' అనే కావ్యంలో ఆసుపత్రిని కేవలం ఒకే ప్రతీకగా చిత్రించి ఆసుపత్రిలోని రోగుల స్థితిని, అక్కడి పరిస్థితిని, ప్రభుత్వ ఆసుపత్రిలోని అసమానతని విమర్శించారు.

సజీవులయిన మానవులు నిర్జీవులయి బ్రతుకుతున్నారనే భావాన్ని 'కంట్లోని నదులు నన్నే'' అనే ఖండికలో వివరించారు. నిర్జీవ వస్తువులు 'చాక్‌పీస్, కలము' వస్తుగా బక్కికి మానవులకు ఉపకరిస్తాయి. కాని మానవులు నిర్జీవులని నిరుపయోగులని నిందించారు.

'' వ్యవస్థాగత జాడ్యాల మధ్య
ఆర్థిక అసమానతల మధ్య
ముళ్ళు తప్ప ఇంకేమీ మొలవ్వని '' [1]

ఇద్దరు వ్యక్తుల మధ్య సంకుచితత్వం తప్ప స్నేహభావమన్నది కానరాదని ఈ వ్యవస్థలో ఆర్థిక అసమానతల మధ్య ముళ్ళు తప్ప ఇతర భావాలకి తావులేదని విశ్వసించారు. శాంతికి కూడా కత్తి అండ కావాల్సిన రోజులివి, మంచికూడా జేబులో బాంబుతో తిరగాల్సిన రోజులివి అని సాయుధ విప్లవాన్ని, సంఘర్షణ చైతన్యాన్ని కోరుకుంటున్నారు.

---

1 కె. శివారెడ్డి, నేలంధనస్సు, ఝరి పొయిట్రి సర్కిల్ 1978, పే. 47

ఆధునిక భావ చైతన్యమే చేతనావర్త కవులలో దృక్పథం. " ఆధునిక చేతన ఒక నిరంతరాన్వేషణ స్వప్నలోకం నుండి యథార్థం వైపు, ఆదర్శం నుండి ఆత్మానుభవం వైపు ఈ ప్రస్థానం "[1] ఆధునిక తెలుగు కవితా రంగంలో వీరి కవిత్వం ఒక నూతన ప్రయోగమని భావిస్తున్నారు. చేతనా వర్తం సంకలనంలోని కవితలన్నిటిలో కాలం యొక్క అఖండత్వ భావన కనిపిస్తుంది.

నరుడి గుండెల అడుగున నలిగిపోయే మానవత్వం, హిరణ్యాక్షుడులా దేశాన్ని దాచుకుని చంకనబెట్టే అమానుషత్వాన్ని మన్నించి త్యాగంలో సౌందర్యాన్ని చూపించమని వేడుకున్నారు. కవి సుప్రసన్న (1936) ఆదర్శాల పూలవాన కురిపించి అంతరాత్మకు ఆలోచనకూ మధ్య అడ్డుగోడని ఛేదించమని జీవిత కావ్యానికి త్యాగమే రసధ్వని అని, త్యాగం హృదయంలో మండే జీవజ్వాల అని వర్ణించారు.

" మంచితనం ఏ వ్యవస్థ గుత్త స్వభావం కాదు
అది మనిషి ఆత్మలో వెలుగుతుంది కనుక "[2]

- ఆవేళ

మంచితనం ఏ ఒక్కడి సొమ్ము కాదని అది మనిషి ఆత్మలో ఉండేదని, మానవత ఉన్న మానవుడు సంపూర్ణ మానవుడుగా ఎదిగి దివ్య మానవుడిగా రూపొందే వేళ ఆసన్నమయిందని భావించారు.

---

* సుప్రసన్న, జగన్నాథం, సంపత్కుమార, నరసింహారెడ్డి - చేతనావర్తకవులు.

1 చేతనావర్తం - భూమిక, సాహితీ బంధు బృందం

2 చేతనావర్తం - 2 పే. 102

మనస్సు పొందే పరిణతిని తద్వారా మానవుడి క్రమ పరిణామ వికాసాన్ని తెలియ జేసారు. సుప్రసన్న కవిత్వంలో శ్రీ అరవిందుల దివ్య మానవ సిద్ధాంతం ప్రస్ఫుటమవుతుంది

'' ఉన్న భూమిక నుండి ఉన్నత భూమిక మీదికి
అధిరోహించు నిశ్రేణిక
మానవుడా దిగిపోకు ఎగిరి వస్తానని
ఎదిగిపో, మానవుడా దిగిపో ఎదిగిపో '' [1]

- ఎదిగిపో

ఈనాటి సమాజంలో ప్రతి పౌరుడూ దోషిగానే పరిగణింపబడుతున్నాడు. ఆ పౌరుడికి స్వధర్మం లేదు కాని ఇతరులను నిందించడంలో ఘనుడు. ఇటువంటి సమాజంలో మార్పు కావాలని, కార్పణ్యదోషోపహతుడైన నరుడే నారాయణుడని భావించారు.

'' వాడికి వాడు నిందించే కౌరవులకి భేదం లేదు
గాండీవం ధరించే ధైర్యం లేదు
ఇప్పుడు రావాలి శ్రీ కృష్ణుడు ''
ఇప్పుడు వాడే
నరుడే నారాయణుడు '' [2]

- నరుడే నారాయణుడు

---

1 చేతనావర్తం - 1 పే. 20

2 సుప్రసన్న, ఋతంభర, సాహితీబంధు బృందం ప్ర.ము. 1974, పే. 41

పర్వారం జగన్నాథం ( 1934 ) చేతనావర్తం వచన కవితా సంకలనంలో సామాజిక పరిస్థితులను వ్యంగ్యంగా చిత్రించారు. జగన్నాథ కవిత్వంలోనూ సంపత్కుమార కవిత్వంలోనూ బింబ సంయోజనమెక్కువ. ' ఒక ప్రతీకను చూపిస్తూ వర్తమాన సాంఘిక స్వరూపాన్ని స్ఫురింపజేస్తూ, గీతాన్ని సాగదీయడం '[1] ఈ కవుల ప్రత్యేకత. జగన్నాథం వర్తమాన రాజకీయ పరిస్థితులను తీవ్రంగా ఖండించారు.

'' అల్లాఉద్దీన్ దీపంతో
ఆడుకుంటున్నారు ప్రభువులు
అధికారుల హస్త ముద్రలు
అమ్ముడు పోతున్నాయి అంగట్లో
కూలుతున్న వంతెనల్లో
మేడలు నిర్మితమవుతున్నవి ''[2]

- శ్రీముఖం

సమాజంలో హేతుబద్ధంగా నిజాయితీగా ఏమీ జరగడంలేదని స్పష్టం చేసారు. ప్రజల్ని రక్షించాల్సిన ప్రభువులు ఉచితానుచిత వివేచన లేక ప్రవర్తిస్తున్నారని తెలియజేసారు. ' ప్రజలు చైతన్యవంతులై అన్యాయాల మీద తిరగబడాలని ' ' ఈ చైతన్యం సామూహిక సాధన కాదని, కేవలం వ్యక్తిగతమైనదని చేతనావర్త కవుల విశ్వాసం.[3]

---

1 సుప్రసన్న, సాహిత్య వివేచన, సాహితీబంధు బృందం తొలి ముద్రణ 1971, పే. 82

2 చేతనావర్తం - 1 పే. 25

3 ఆంధ్ర సచిత్రవార పత్రిక టి.యల్. కాంతారావు, 29-4-1983

మంచికయినా చెడుకయినా మానవుడే కేంద్ర బిందువని మానవతా దృక్పథాన్ని వెల్లడించారు. మనిషిలో మానవత వికసించాలని, మంచితనం చిగురించాలని ఆశించారు.

'' మానవతను మట్టిలో పారేసి
మంచితనాన్ని మరు భూమిలో పాలేసి
అభ్యుదయం తెస్తామనడం
ఆకసాన్ని కోస్తామనడం
ప్రజావంచనకు మెత్తని మార్గం '' [1]

- ఉగాది పాట

మానవత మరెక్కడో కాదు మనిషిలోనే పుట్టి వికసించాలని అది భవితవ్యానికి మార్గదర్శకం కావాలని వాంఛించారు.

' జాతికోసం, జనుల కోసం, నీతి కోసం, నిజం కోసం, శాంతి కోసం, సమత కోసం, ప్రగతి కోసం, గతి కోసం, భక్తి కోసం, ముక్తి కోసం ' [2] ఆహుతి అయిపోతానని తమజాతిపట్ల కవికున్న అభిమానాన్ని వెల్లడించారు.

---

1 పేర్వారం జగన్నాథం, ఈ వృషభ పురాణం సాహితీ బంధు బృందం, వరంగల్లు, 1984 పే. 67

2 పేర్వారం జగన్నాథం, సాగర సంగీతం సాహితీ బంధుబృందం, ప్ర.ము 1960 ఓ ద్వి. ము. 1981, పే. 1

సంపత్కుమార (1933) 'ఛాయారోపం'[1] వల్ల ఆధునిక జీవన పరిస్థితులపయి వ్యాఖ్యానించారు. ఆనంద భావన, అనుభూతి ప్రసారణ, అనంత జగచ్చేతన్యావగాహన వీరి కవితకు ప్రేరణాలు. దేశకాల సమాజాల కన్నింటికి మానవుడే కేంద్రమని భావిస్తున్నారు. ఈ భావన మానవతా వాదానికి పునాది.

> "వ్యక్తికీ వ్యక్తికీ మధ్యగల సంబధాన్ని
> నిర్దాక్షిణ్యంగా విచ్ఛిన్నం చేస్తూ
> వసుధైక కుటుంబ సంయోజనకు
> సగర్వంగా పాటుపడుతున్నా"
> నాకు తెలుసు, ఇది ఆదర్శం మాత్రమేనని
> నాకు తెలుసు, ఇది ఆచరణలో అసంభవమని"
>
> – వసుధైక కుటుంబకుడు

ఒక వ్యక్తికీ మరొక వ్యక్తికీ మధ్య ఉన్న సంబంధాన్ని మానవుడే విచ్ఛిన్నం చేస్తున్నాడు. ఆ మానవుడే దేశ సమైక్యత వసుధైక కుటుంబమని నినాదాలు పలుకుతున్నారు. ఈ నినాదం ఆదర్శవంతమయినదే కాని ఆచరణయోగ్యమయినది కాదని ఏనాడూ సఫలం కాని సిద్ధాంతమని భావించారు.

సమాజమన్నది ఎక్కడా రూపుకట్టలేదని మానవులు అధైర్యాన్ని, పాశవికతను కప్పుకొని లేని మనుష్యత్వాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. 'మనిషిని మనిషిగా రూపొందించి మమతా సమతా పెంపొందించే సమాజం ఎక్కడా కన్పించలేదని నిరాశని వెల్లడించారు.

---

1 చేతనావర్తం - 2 పే. 13

వేగుంట నరసింహా రెడ్డి (1939) కవిత్వంలో సమాజాన్ని సంఘటితం చేయాలనే తపన కనిపిస్తుంది. కవికి రాజకీయ సాంఘిక చైతన్యం విధిగా ఉండవలసిన లక్షణాలని పేర్కొన్నారు.

మానవతను ప్రేమించిన కవి సౌందర్యాన్ని దర్శించి విశ్వ శ్రేయస్సుని ఆశించాడు. ఆ కవే సమాజంలో అసమానతని అధర్మాన్ని ఎదుర్కోనాల్సి వచ్చినపుడు ఆవేదనతో ఆక్రోశించాడు. సమాజంపట్ల కవికుండవలసిన కర్తవ్యాన్ని వివరించారు. కిరాయి స్వరాలతో పాడవద్దని కవి హెచ్చరించారు. కులగోత్రాలను వదలిపెట్టి చీకటిని ఛేదించుకు రమ్మని కృత్రిమత నుండి స్వేచ్ఛ కావాలని తమ నిశ్చితాభిప్రాయాన్ని వెల్లడించారు. సమతకోసం స్వేచ్ఛాగీతిని పాడమని స్పష్టీకరించారు.

"స్వాతంత్ర్యం - స్వాతంత్ర్యం కలిసిననే
సమతా సౌందర్యం విరియును
స్వచ్ఛమైన స్వేచ్ఛాగీతిని వినిపిస్తూ,
కవితా పరిమళాలు కురియును"

- కవి కవీ మానవుడా

---

1 చేతనావర్తం - 1, పే. 96

వచన కవితా రచనలో సిద్ధహస్తులయిన శ్రీ దేవరకొండ బాలగంగాధర తిలక్ ఆధునిక ఆంధ్ర సాహిత్యంలో తానొక స్వతంత్ర కవితా మార్గంలో పయనించి శబ్దమాధుర్యానికి ప్రాముఖ్యం ఇచ్చారు. భావకవిగా సాహిత్య జగత్తులో ప్రవేశించిన తిలక్ స్వాప్నిక జగత్తుతో బాటు వాస్తవిక జగత్తును కూడా దర్శించగలిగారు. దీనికి కారణం లేకపోలేదు. భావ కవిత్వం, అభ్యుదయ కవిత్వం విస్తృత రూపం దాల్చి ఆంధ్ర సాహిత్యాన్ని పాలిస్తున్న సంధి యుగం లో తిలక్ సాహిత్య రంగంలో ప్రవేశించారు. అభ్యుదయ కవులు తమ రచనలో నిప్పుల్ని కురిపిస్తూ ఉంటె తిలక్ అమృతాన్ని వర్షించారు. భావకవితా సంప్రదాయంతో వాస్తవిక జగత్తును సాక్షాత్కరింపజేయాలని ప్రయత్నించారు. సామాజిక వ్యవస్థలో కవి దర్శించిన కొన్ని సంఘటనల్ని కవితా వస్తువుగా స్వీకరించి భావకవితా సంప్రదాయంలో దృశ్య ప్రధానంగా చిత్రించ డానికి కృషిచేశారు.

తిలక్ కవిత్వంలో స్పష్టంగా వ్యక్తమయ్యే మౌలికాంశం అందం, ఆనందం. అందం ఆనందం కవితా పరమార్థమనే ఆదర్శమే తిలక్ కవితాతత్త్వం.

“ విస్తరించాలి చైతన్య పరిధి
అగ్ని జ్వలించినా, అమృతం కురిసినా
అందం, ఆనందం దాని పరమావధి ”

(130 నవత - కవిత)

అని ‘ నవత - కవిత ’ అనే ఖండికలో తన కవితాతత్త్వాన్ని గురించి చర్చిస్తూ ‘ కవిత్వం అంతరాంతర జ్యోతిస్సుముల్ని బహిర్గతం చేయ్యాలి ” అని మానవ చైతన్య పరిధి విస్తరించాలని అందం ఆనందం కవితా పరమావధి అని తన దృక్పథాన్ని వ్యక్తం చేశారు.

ఖండ కావ్యాల్ని రచించారు. కాని భావ, అభ్యుదయ కవితా సంధి యుగంనాటికి వీరి కవిత్వంలో పరిణామం పొడ చూపింది. 'తిలక్ కవిత్వంలో ఒక నిర్దిష్ట కవితావగాహన కనిపించదు'' [1] అని తిలక్ ఏ ఒక్క భావానికి అంకితం కాలేదని [2] చేసిన విమర్శలు అనాదరణీయాలు మనిషిలో మార్పు రావడం సహజం. పరిణామం మానవుడి అస్తిత్వానికి నిదర్శనం తిలక్ ఏ కవితా మార్గాన్ని చేపట్టినా, ఏ కావ్య వస్తువుని స్వీకరించినా వారి కవిత్వానికి అందం ఆనందం పరమావధి అంతరాంతర జ్యోతిస్సుమల్ని బహిర్గతం చేయాలన్నదే ప్రధానోద్దేశం. అనుభూతిని అక్షర బద్ధం చేయడం ఆతని ఆదర్శం.

'' భావ కవిత్వం ఆనందం ద్వారా ప్రమత్తతాపర్యవసాయి , అభ్యుదయ కవిత్వం ఉత్తేజం ద్వారా క్రియాశీలతా పర్యవసాయి.[3] '' అనే సిద్ధాంతానుసారం మార్క్సిస్టుల దృక్పథం లో తిలక్ అభ్యుదయ కవి కాకపోయినప్పటికీని ఆతనిలో కొన్ని అభ్యుదయ భావాలు లేకపోలేదు. మార్క్సిస్టు దృక్పథం ఉన్న కవి మాత్రమే అభ్యుదయ భావాలున్న కవి అనుకోవడం అంగీకార యోగ్యంకాదు. భావకవి కూడా అభ్యుదయ భావాలు కలిగి ఉండవచ్చు. మానవుని మనస్సు ఎప్పుడు ఒకే విధంగా ఉండదు. ఆశ వెంట నిరాశ సుఖం వెంట దుఃఖం ఉండడం సర్వ సాధారణం. కవి నిరాశని వ్యక్తం చేసినంత మాత్రాన నిరాశా వాది అని చెప్పడానికి వీలు లేదు. నిరాశ వెంట ఆశ అనేది ఉండే ఉంటుంది. ఎన్నో భావాల్ని కలబోసుకొని ఉంటుంది. మానవుని మనస్సు.

ఆర్థిక అసమానతలవల్ల, సమాజంలో జన బాహుళ్యానికి సుఖం కంటె దుఃఖం అధికంగా ఉంది. ఇది వాస్తవమే. దీనికి కారణం బహుజన హితాయ బహుజన సుఖాయ ' అన్న విషయంలో అభిప్రాయ భేదాలు లేవు. సమాజం మారాలని బాగుపడాలని కాంక్షించని ఉత్తమ కవి ఉండడు. వచ్చిన చిక్కల్లా సాధనా మార్గాల్లోనే ఉంది. ఒక వర్గం హింసాత్మకంగా

---

1 భారతి జూన్ 1971 పే.34 తిలక్ కవిత్వ తత్త్వం, కాళూరి హనుమంతరావు

2 భారతి ఆగస్టు 1969 పే. 26 తిలక్ కవితా తత్త్వం, డి.ఎల్. కాంతారావు

3 రాచమల్లు రామచంద్రారెడ్డి, సారస్వత వివేచన, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ విజయవాడ 1976 పే. 112

ప్రవర్తించి బలప్రయోగంతో మార్చేస్తేనే గాని సమాజం బాగుపడదని భావిస్తున్నారు. ఇంకో వర్గం ప్రజాస్వామ్య పద్ధతిలో చట్టరీత్యా సమాజంలో ఉన్న లోపాల్ని సంస్కరించవచ్చని నమ్ముతుంది. సమాజంలో సంఘర్షణ ఈ రెండిటికీ. కోమల విషయాల్ని హృదయంగమంగా చెప్పడం వాస్తవికతకి విరుద్ధమనే వర్గం వారికి, అసమానతల్ని వర్ణించనిదే కవిత్వం కాదనే వర్గంవారికి - కవిత్వంలో సంఘర్షణ ఈ రెండిటికీ. పూర్వకాలంలో అలంకార శాస్త్రానికి విరుద్ధంగా రచనలుంటే ఏ విధంగా ఖండింపబడేవో అదే విధంగా మార్క్సి దృక్పథం లేనిదే ఆ రచయితకి సమాజం మీద అభిమానం లేదనే దృష్టి ఏర్పడి ఈ కాలపు కవిత్వానికి కూడా ఒక నిర్దిష్ట పద్ధతి - ఆనాడు అది ఈనాడు ఇది - ఉంటేనేగాని అది ఉత్తమ రచన కాదనే భావం ప్రబలింది. ఈ భావం కూడా ఒక చట్రంలా తయారయి రచయిత స్వేచ్ఛని అరికట్టుతుందని భావించవచ్చు.

తిలక్ కవిత్వంలో ప్రధానంగా కనిపించేవి సానుభూతి, కరుణ, మానవత. వీరి కవిత్వంలో కసి, కర్కశత్వాలు గాని, దారుణ మారణహోమాలు గాని మనకు కనిపించవు. కనిపించేదల్లా దీన జనులపట్ల సానుభూతి మాత్రమే. ప్రస్తుత సమాజాన్ని తన కవిత్వంలో ప్రతిఫలింపజేసి 'ఇందిసున్న కిటికీలన్నీ తెరచి అన్ని పవనాల్ని ఆహ్వానించు' అని కవితా మార్గమేదయినా అన్ని కోణాల నుండి జీవితాన్ని సామాజిక వ్యవస్థని వీక్షించాలనే సమగ్ర దృష్టి గల కవితా మూర్తి తిలక్.

తిలక్ అనేక సందర్భాలలో మనకు నిరాశావాదిగా గోచరిస్తారు. గతస్మృతుల సంస్మరణకే ప్రాధాన్యమిస్తూ,

"ముసలిదైపోయింది భూమి
మూర్ఖులైన తన కొడుకుల్ని నమ్ముకుని"

(ముసలిదైపోయింది భూమి. పే. 183)

అని నిరాశని వ్యక్తం చేశారు. మరొక ఖండికలో

" మానవునకు చివరి రోజు
చరిత్ర యిక లేదు లేదు "

(ప్రళయ గీతం - పే. 99)

అని అణుబాంబులు కల్పించబోయే భయంకర పరిణామాన్ని ఊహించి భవిష్యత్తు ఇక లేదని ఉజ్జ్వల ఆశయానికి మరిక తావులేదని 'మనిషి మేధ మనిషి గుండె విడిపోయిన ఆనవాలని' అతిరమ్యంగా తన భావపరంపరని వ్యక్తంచేసారు మేధా సంపత్తి తో మానవుడు సాధించిన విజ్ఞాన విజయం మానవుడి పరాజయంగా భావిస్తున్నారు. ఈ విధంగానే 'ప్రకటన' మరో ఖండికలో

" అణు బాంబు యుగాంతాన్ని నిరూపిస్తున్నది
ఆ ముహూర్తం త్వరలోనే వస్తున్నది "

(ప్రకటన - పే. 48)

అని యుగాంతాన్ని సూచిస్తున్నారు. వీరికి 'కాలం పాడు నుయ్యిలా' కనిపిస్తుంది. భరతధాత్రి వీరి కళ్ళకు అసహాయ స్థితిలోని ముసలి తల్లిలా కనిపించింది.

" ముగ్గు బుట్ట లాంటి తలమీద కొండంత బరువుతో
మూల్గుతున్న ముసలిది నా తల్లి అనుకోవడం
మరో నిజం అదో దుఃఖం "

(నా భరధాత్రి - పే. 135)

తిలక్ కవిత్వంలో దగాపడిన దీనుల పట్ల సానుభూతి వ్యక్తమవుతుంది. అస్వతంత్రత, అలవాటు అనేవి మానవుని బద్ధ శత్రువులని భావించారు. మధ్య తరగతి జీవితాలకు అద్దంపట్టే కవిత 'గొంగళి పురుగులు' వీళ్ళ జీవితాలని బల్ల పరుపు జీవితాలుగా చిత్రించారు. జీవించడానికి మరో మార్గం లేక ఆత్మహత్య చేసుకుందామన్నా వీలులేని పరిస్థితుల్లో జీవించేవారు గొంగళి పురుగుల వంటి వారని వారి జీవితాలు ఎదుగు బొదుగు లేనివని కవి అభిప్రాయం. మధ్య తరగతి మానవుల భానిసత్వానికి, మనస్తత్వానికి మచ్చుతునక 'నీడలు' అనే ఖండిక, మధ్య తరగతి ప్రజలు

" సంఘపు కట్టుబాట్లకి రక్షకభటులు
శ్రీమంతుల స్వోత్కర్షకి నైతిక భాష్యకారులు
శిథిలాల యాలకు పూజారులు "

(నీడలు - పే. 111)

అని సానుభూతిని ప్రదర్శించి ఈ ప్రజలు గతించిన కాలపు నీడలని, సంప్రదాయ భీరవులని భయపడితులని ధ్వనిపూరితంగా చెప్పిన మాటలు.

మధ్య తరగతి ప్రజలంతా నీడల వంటివారని నీడలు నిర్జీవ మయినవి గాబట్టి ప్రజలు కూడా నిర్జీవులని వ్యంగ్యంగా చిత్రించారు. మధ్య తరగతి మానవుల మానసిక చిత్తవృత్తిని దర్శింప చేశారు. అస్వతంత్రత, అలవాటు మనిషిలో ఎంతగా జీర్ణించుకొని పోయాయన్న సత్యాన్ని 'కఠినోపనిషత్' అనే ఖండికలో సూచించారు.

" కోరికలకీ, సంతృప్తికీ మాటకీ ఆచరణకీ మనిషికీ మనసు కీ
మధ్య అగాధాలు నిలిచి ఆవులించే క్షణాన
జీవితపు మైదానం మీద ఒడంబడిక చేసుకున్న రోజున "

(కఠినోపనిషత్ - పే. 72)

ఈ భావాన్నే 'అమృతం కురిసిన రాత్రి' అనే కవితా ఖండికలో ప్రదర్శించారు. అనంత చైతన్యాన్ని దర్శించలేని వారు అధైర్యంతో ముడుచుకొని పడుకున్నారని అలవాటున, అస్వతంత్రతని విడిచిపెట్టలేక పోతున్నారని వర్ణించారు. తిలక్ తమ కవిత్వంలో సామాజిక వ్యవస్థలో నిత్యం ఎదురయ్యే కొన్ని సమస్యల్ని, సంఘటనల్ని కవితా వస్తువుగా స్వీకరించి ఆ పరిస్థితులకి తాను సానుభూతి చూపిస్తూ, మనలో ఆ సానుభూతిని కలిగిస్తాడే కాని ఆ సమస్యల పరిష్కారానికి మార్గాన్ని సూచించడు. ఆ సమస్యలకి ఆద్యంతాల్ని గురించి ప్రస్తావించడు.

తిలక్ కవిత్వం కరుణరస ప్రధానమయినదని చెప్పడానికి 'నా కవిత్వం' అనే ఖండికలో

" నా అక్షరాలు కన్నీటి జడులలో తడిసే దయపారావతాలు
నా అక్షరాలు ప్రజాశక్తులవహించే విజయ ఐరావతాలు "

(నా కవిత్వం - 5)

దైనందిన జీవితంలోని సామాన్యుల బాధల్ని వ్యక్తం చేస్తుంది. మొదటి పాదం. ఇది కరుణకి నిదర్శనం. సామాన్య జనులు బాధలనుండి విముక్తి పొందటానికి ప్రజాశక్తి ఎదురించి సాధించే విజయానికి నిదర్శనం రెండవ పాదం తిలక్ కవిత్వంలో మనకు కనిపించేది కరుణ, సానుభూతి మాత్రమే. తిలక్ తన కవితాతత్వాన్ని గురించి 'నా కవిత్వం' అనే ఖండికలో

" అగాధ బాధా పాథః పతంగాలూ
ధర్మవీరుల కృతరక్త నాళాలూ
త్యాగశక్తి, ప్రేమ రక్తి, శాంతి సూక్తి,
నా కళా కరవాల ధగద్ధగ రవాలు "

(నా కవిత్వం - 5)

అని అపూర్వంగా వ్యక్తం చేసారు. త్యాగం, ప్రేమ, శాంతి అనే భావాలు తిలక్ కవితారావాలు. ఈ భావ పరంపరలో తిలక్ భావనా స్రవంతి మానవతావాదం వయిపు మళ్ళింది.

" మనని మనం పోగొట్టుకొన్న దినం మహాలయ అమావాస్య "

{ పోయిన వజ్రం - 118 }

అని మానవతని పోగొట్టుకొన్ననాడు అంతా శూన్యమని సూచించారు. మానవుని అచలిత మనస్తత్వానికి తార్కాణంగా ' ఈ రాత్రి ' అనే ఖండికలో

" యుద్ధం మీద యుద్ధం వచ్చినా
మనిషి గుండె పగలలేదు
మనిషి మీద మనిషి చచ్చినా
కన్ను తుదల జారి లేదు "

{ ఈ రాత్రి - 33 }

అని తన ఆవేదనని తెలియజేసారు. యుద్ధమొచ్చినా, మనిషి చచ్చినా వ్యక్తిలో చలనం లేకపోవడం మానవుని యాంత్రిక జీవిత విధానానికి నిదర్శనం . ఈ నాగరికత మ్రోలపడిన దుస్థితిలా కనిపించింది కవికి. మానవ ప్రవృత్తిని మార్చివేసేది స్వార్థం, మనుష్యులు మహాత్ములని అపూర్వంగా వర్ణిస్తూ, దాస్యం శాస్త్రం పరపీడన పరాయణత్వం మాకు లేదని లోకాన్నే ప్రమాణంగా, కరుణనే ప్రధానంగా భావించారు. ధానిసత్వాన్ని నిరంకుశత్వాన్ని సహించమని విప్లవరహిత మార్గాన్ని సూచిస్తున్నారు.

'' మాకు లోకం ఒక గీటు రాయి
మాకు కరుణ చిగురు తురాయి ''

{ మాగ్నా కార్టా - 14 }

'' వెతికి తీసుకురండి పరారీ అయిన శాంతి దేవతని

మన జాతిని మనం
కాపాడు కోవాలంటే ఒక్కటే మార్గం
వెతికి తీసుకరండి పరారీ అయిన వ్యక్తిని ''

{ ప్రకటన ౹ పే. 47 }

పరారీ అయిన వ్యక్తి కోసం చేసిన ప్రకటన ఇది. వ్యక్తి మరెవరో కాదు. ప్రపంచంలో నుండి అదృశ్యమయిన శాంతి దేవత. ఆ శాంతి దేవతని అన్వేషించాలని పునః ప్రతిష్ఠించాలని చేసిన గంభీరమయిన ప్రకటన ఇది. మనిషిలోని ద్వేషాన్ని స్వార్థాన్ని క్రౌర్యాన్ని రూపు మాపాలంటే శాంతి దేవతని పునః ప్రతిష్ఠించాలంటే మానవతని నెలకొల్పవలసిందే మరి.

'' మానవతలేని లోకాన్ని స్మరించలేను
మానవునిగా శిరసెత్తుకు తిరగలేను
ఈ నాగరికతారణ్యవాసం భరించలేను ''

{ అర్థ గీతం - 51 }

అని మానవత లేని లోకాన్ని గురించి స్మరించలేనని, మానవతలేని మానవునిగా సగర్వంగా తలెత్తుకు తిరగలేనని, మానవత లేని నాగరికత అరణ్యవాసం వంటిదని కవి విమర్శించాడు.

మానవతా దృక్పథానికి పరాకాష్ఠ తిలక్ రచించిన 'ఆర్తగీతం' ఈ ఖండికలో కవి తాను దర్శించిన ఆర్థిక అసమానతని, మూర్తీభవద్దైన్యాన్ని చిత్రించారు.

" నేను చూశాను నిజంగా నిరంధ్ర వర్షాన వంతెన కింద
నిండు చూలాలు
ప్రసవించి మూర్ఛిలిన దృశ్యాన్ని
నేను చూశాను నిజంగా ఆకలిలో అల్లాడి మర్రి చెట్టు
కింద మరణించిన ముసలివాణ్ణి "

(ఆర్త గీతం - 50)

కవిలో కలిగిన తీవ్రానుభూతి కారణంగా ఆ దీన జనులపయి సానుభూతిని ప్రకటించారు. ఈ పరిస్థితులు కల్పించబడ్డానికి గల కారణాల్ని అన్వేషించసాగారు. జీవకారుణ్యానికి ప్రమాణంగా నిలిచిన ఈ బుద్ధదేవుని భూమిలో ఈ దారిద్ర్య మేమి మేమిటి ? సమతావాదానికి గటురాయిగా నిలిచిన ఈ దేశం ఏ నాగరికతకు ఫలశ్రుతి ? విజ్ఞాన మెంతగా అభివృద్ధి చెందినా ఈ సమస్యలు తీరవెందుకు ? ఈ ఆర్తి ఏ సౌధాంతరాలను తాకగలదు ? ఏ రాజకీయవేత్తని స్పృశించగలదు ? ఏ భగవంతుడిని చలింపజేయగలదు అని ఆవేదనాపూరిత హృదయంతో కవి మన కళ్ళకు ప్రత్యక్షమవుతాడు. మధ్య తరగతి జీవితాల్ని దయనీయంగా చిత్రించగల సమర్థుడు తిలక్. తపాలా బంట్రోతుని కావ్య వస్తువుగా స్వీకరించడంలోనే వారి మానవతా దృక్పథం వ్యక్తమవుతుంది. అరరిక ఆప్తమిత్రుడు తపాలా బంట్రోతు. అతని మనసులోని మథనాన్ని ఎవరూ గుర్తించరనే భావాన్ని అపూర్వంగా చిత్రిస్తూ,

" నీ గుండె బరువు దింపుకోవడానికి ఒక్క గడప లేదు
ఇన్ని కళ్ళు పిలిచినా
ఒక్క నయనం నీకోటు వాటి లోపలకు చూడదు
ఉత్తరం యిచ్చి నిర్లిప్తుడి లాగ వెళ్ళి పోయే నిన్ను చూసినపుడు
తీరం వదలి సముద్రంలోకి పోతున్న ఏకాకి నౌక చప్పుడు "

{ తపాలా బంట్రోతు - 69 - 70 }

తపాలా బంట్రోతు గురించి కవి వ్యక్తం చేసిన 'ఏకాకి నౌక' అనే పద చిత్రంలోని భావగంభీరత వ్యక్తమవుతుంది. మానవతా దుఃఖంతో గానించిన 'తపాలా బంట్రోతు' వర్ణన మనోజ్ఞమయినది.

' మనస్వైక గీతం ' అనే ఖండికలో మానవతా దుఃఖం విస్తృతంగా స్ఫురిస్తుంది. సకల సృష్టికి సూత్రధారిగా, దేశ చరిత్రకు స్నేహసేతువుగా, సర్వం సహా చక్రవర్తిగా నేడు నిలిచాడు మానవుడు.

" సంకుచితమైన జాతి మతాల సరిహద్దుల్ని చెరిపివేస్తున్నాను చూడు
అకుంఠితమైన మానవీయ పతాకను ఎగురవేస్తున్నాను చూడు "

{మనస్వైక గీతం - 80 }

సంకుచిత మనస్తత్వానికి మూలమయిన జాతి మతాల్ని విడిచి, భిన్న దేశాలకి జాతులకి మధ్య స్నేహ సేతువుని నిర్మించాలని, సమస్త జాతుల సమైక్యతని స్థాపించాలని, మానవుని పరిపూర్ణత కోసం విశ్వ ప్రయత్నాన్ని కొనసాగించాలని తిలక్ ఆశించాడు. కవి భావన ఆపాతరమణీయం. మానవుడు తాను సృష్టించుకున్న చక్రవర్తి పదవికి గర్విస్తున్నాడు. అన్నింటికి మానవుడే ప్రమాణమనే అంశాన్ని స్ఫురింపజేసి వసుధైక కుటుంబ భావాన్ని

ప్రతిభావంతంగా చిత్రించారు. మానవుడు, దేవుడు ఈ రెండు పరస్పర శక్తులని భావిస్తూ,

> " తాను లేనిదే దేవుడిని తలచేవాడెవడూ లేడంటాడు మానవుడు
> తాను లేనిదే మనిషికి ఆలంబన ఏదంటాడు సదరు దేవుడు "
> దేవుడిని తిరగేస్తే, మానవుడు, మానవుణ్ణి తలక్రిందుచేస్తే, దానవుడు "

(ప్లస్ యింటూ మైనస్)

అని దేవుడి నుండి మానవుడిని మానవుడి నుండి దానవుడు రూపొందే పరిణామక్రమాన్ని సూచించారు. మానవుడికి దేవుడికి సరిపడని అనుబంధాన్ని అపూర్వంగా చిత్రించారు. మానవుడు దానవుడుగా, పశువుగా దిగజారిపోతున్న ఈ రోజుల్లో, మానవుడు మానవుడుగా ప్రవర్తించలేక పోతున్నాడనే ఆవేదన కవిలో స్పష్టంగా కనిపిస్తుంది. అందుకే మానవుడు మానవుడిగా దేవుడిగా పరిణమించే రోజులు అనంత దూరమని వర్ణించారు.

> " అందుకే మానవుడు మానవుడిగా దేవుడిగా రూపొందే ఈ ప్రయాణం
> అనంత దీర్ఘం పునఃపునర్ఘర్షం బహుయుగ విస్తృతం "

(మైనస్ యింటూ ప్లస్)

మానవుడికి స్వార్థం ఒక ప్రాథమిక శక్తి. అంగ వస్త్రాల వంటి ఆశయాలూ ఆదర్శాలూ [illegible] పరిణామానికి తొలగిపోతాయి అందుకే మానవుడు అడ్డదారినే పడి గుడ్డిగా పోతాడు.

తన దేశం నిజమయిన ప్రాణం ఉన్న మనుష్యులతో నిండి ఉన్నదని మానవత్వమే వారికున్న అలంకారమని మానవతా భావానికే పరాకాష్ఠగా నిలిచిన 'ప్రార్థన' అనే కవితా ఖండికలో కవి వ్యక్తం చేశారు. సామాన్య మానవుని కోరికలు పరిమితమయినవి.

మధ్య తరగతి జీవితాలకు కనీసపు కోర్కెలు నెరవేరితే చాలని దేవునికి విన్నవించుకుంటున్నారు. వీరి విన్నపం విశ్వజనీనమై మానవతను చాటుతుంది. మానవత కెప్పుడైనా ఫలితం దక్కుతుందని ఆశించారు.

> " మంచి గంధం లాగ పరిమళించే మానవత్వం
> మాకున్న ఒకే ఒక అలంకారం "
>
> ( ప్రార్థన - 108 )

ఏదో ఒక సిద్ధాంతానికి కట్టుబడి ఉంటే కవికి లాభదాయకము కాదని ఉత్తమ కవితా సృష్టికి అది సరిపడదని అందులో సిద్ధాంతపు నినాదాలే ఉంటాయి కాని కవిత్వము ఉండదని తిలక్ అభిప్రాయం.[1]

తిలక్ భావకవితా సంప్రదాయానికంటే ఒక అడుగు ముందుకువేసి భావకవితా సంప్రదాయానికి వాస్తవిక జగుత్తును జోడించి తన మనస్సులోని భావాలకి, అనుభూతులకి అక్షర రూపకల్పనలో విజయం సాధించిన సాహితమూర్తి.

తిలక్ భావవాది అని , అభ్యుదయ వాది అని, అనుభూతివాది అని పలు విమర్శలు వెల్లడి అవుతున్నాయి. ఏ వాదానికయినా మానవత అన్నది ప్రధాన లక్షణం. తిలక్ ఏ కవితా మార్గాన్ని అవలంబించినా అందం, ఆనందం కవితా పరమావధి అనే ఆదర్శాలతో పాటు మానవత్వాన్ని కూడా మౌలికాంశంగా ప్రతిఖండికలోనూ చొప్పించిన మానవతావాది అనే వైశిష్ట్యాన్ని సంతరించుకున్నారు.

---

1 నవత తిలక్ తో ఇంటర్వ్యూ, సంచిక 7 పే. 34
ప్రధాన సంపాదకులు, శ్రీ శ్రీ 1968

కొందరు విమర్శకులు తిలక్‌ని మానవతావాదిగా పేర్కొన్నారు.[1] కొందరు భావకవి అని అభ్యుదయ కవి అని అనుభూతివాది అని వ్యాఖ్యానించారు. ఇది విమర్శకుల దృష్టిలోని తారతమ్యానికి నిదర్శనం. తిలక్ భావ కవితా సంప్రదాయాన్ని, అభ్యుదయ భావాల్ని, మానవతా ప్రకాశాన్ని అనుభూతిని సమ పాళ్ళలో మేళవించి సమన్వయబుద్ధితో దర్శించిన సమగ్రవాది. ఇంద్రగంటి శ్రీకాంత శర్మగారు తిలక్ కవితా స్వరూపాన్ని గురించి ఈ విధంగా విమర్శించారు. '' కాల్పనిక శరీరం, అభ్యుదయ ఆత్మ సగానికి సగం ఆయన కవితలో కనిపిస్తే, మిగతా సగం, గొప్ప అనుభూతి అగరుధూమంలా పరిమళ భరితంగా, పరమ అర్థంగా ఆయన భావనలో కనిపిస్తుంది. ''[2] మానవతావాదమన్నది కేవలం ఏదో ఒక సంప్రదాయానికి సంబంధించిన కవులకు మాత్రమే పరిమితమయినది కాదు. కవి ఏ కాలానికి సంబంధించినవాడయినా ఏ సంప్రదాయానికి సంబంధించిన వాడయినా అతనిలో ఉండవలసిన మౌలికాంశం మానవత్వం. సామాజిక ప్రగతిని కోరే అభ్యుదయ భావాలకు నిదర్శనంగా తిలక్ 'దాపులేని పాట కవితా ఖండికలో

---

| | | |
|---|---|---|
| 1 | సృజన - నవంబరు 1966 | కుందుర్తి, (పే. 17) విశేషంగా మానవతావాది |
| | ఆధునిక సాహిత్య వేదిక | వరవర రావు (పే. 47) |
| | సాహితీ మిత్రులు హనుమ | కె.వి. రమణా రెడ్డి (పే. 53) |
| | కొండ, నవంబరు | నిడమర్తి ఉమా రాజేశ్వర రావు (పే. 55) |
| | (ప్రథమ సంచిక) | |

2 ఇంద్రగంటి శ్రీకాంత శర్మ సాహిత్య పరిచయం, నవోదయ పబ్లిషర్స్ విజయవాడ, 1979 పే. 124

" ఒక్క దుఃఖితుడు నిట్టూర్చినప్పుడు
ఒక్క పతితుడు కన్నీరు కార్చినప్పుడు
అక్కడ నా అడుగుజాడ గుర్తించ గలవు " [1]

అని విశ్వమానవ కల్యాణాన్ని ఆశించారు.

" కాలం విరిగిన బండి చక్రంలా కదలలేక పడిపోతే
మొండి చేతుల మానవత్వం తెల్లబోయిన దీన దృశ్యం " [2]

(పిలుపు)

కవికి కనిపించిన దీన దృశ్యాలు యుద్ధాలు, సైనికులు, దరిద్రులు 'యుద్ధపు కొరకంచుల ఎర్రని రవ్వలు, సైనికుల ఊడిపడిన కనుగుడ్ల అద్దాలలో ప్రతిఫలించే నిజాలు, దరిద్రుని నాలుక బూడిదలో వ్రాసుకున్న మాటలు - కవిలో యుద్ధ విముఖతని, సైనికుల పట్ల సానుభూతిని, దరిద్రుని పట్ల కరుణని కలుగజేస్తాయి కాలం విరిగిన బండి చక్రంలా, మానవత్వం మొండి చేతులతో తాండవించింది.

" మానవుడే దానవుడై తిరగబడినప్పుడు
పాపం పెద్దవాడు - కన్న కడుపు - ఏం చేస్తాడని " [3]

(నిన్న రాత్రి)

అని దేవుని పట్ల జాలిని ప్రకటించారు. దేవుని దీనావస్థని చిత్రించి ఈ అవస్థలకి కారణం మానవుడేనని తేల్చివేసారు. మానవతా ధర్మాన్ని ప్రతిపాదించారు.

---

1 దేవరకొండ బాలగంగాధర తిలక్, అమృతం కురిసిన రాత్రి పే. 115
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ నాల్గవ ముద్రణ 1984

2 ఇబిడ్ పే. 37

3 ఇబిడ్ పే. 136

" నే నెప్పుడు గొంతెత్తినా నా కోసం కాదు, ఐదుకోట్ల మంది కోసమూ కాదు, యాభై కోట్ల మంది కోసం గొంతెత్తాను, నేను పడుతున్న బాధలే నా దేశమంతా పడుతోంది, నా మానవ జాతి అంతా పడతోంది కనుక నే నా జ్వాలిక నా దేశపు నాలిక' ఇదే ' నా దేశం నా ప్రజలు "[1] - అని గుంటూరు శేషేంద్ర శర్మ ( 1927 ) తమ భావాన్ని దేశం పట్ల తమకున్న అభిమానాన్ని వెల్లడించారు. ' మానవ జీవిత పొలాలన్నీ దున్నుతా ' నని వర్తమాన సామాజిక జీవన విధానాన్ని చిత్రించారు. ప్రేమ అగాధ లోతుల్లో మానవ పదవే గౌరవాన్ని పొందాలని మానవతా విజయాన్ని సూచించారు.

గుంటూరు శేషేంద్ర శర్మ గారు మానవతా విశిష్టతన్ని విశ్వమానవ ప్రేమను గురించి దానికో నిర్వచనాన్ని అందజేసారు. " ఏ ప్రేమ మానవతకు రూపాంతరమో, చిత్త శుద్ధికీ, నీతికీ, ధైర్యానికి మారు పేరుతో ఏ ప్రేమ ఇద్దరు పరస్పర అజ్ఞాత వ్యక్తుల్ని విలీనం చేసి, సృష్టి అనంతతను ఆవిష్కరిస్తుందో ఏ ప్రేమ సర్వ మానవ జాతినీ ఒక్క చరిత్ర మూసలో వేసి మానవతా హిరణ్యంగా మరిచివేస్తుందో, ఏ ప్రేమ చేత మనిషి అన్యాయం మీద దౌర్జన్యం మీద తన ఇనుప పిడికిల ఝుళిపిస్తాడో, ఏ ప్రేమవల్ల మనిషి న్యాయాన్ని నిరోధించే శక్తుల్ని తన పవిత్ర కర్కశ పరశువుకి బలిచేస్తాడో, గాయపడ్డ మానవతకి రక్తంతో తర్పణం చేస్తాడో ఆ యుగ యుగాల శిక్షా ఫలితంగా మానవుడు సాధించి రక్త కణాల్లో నిక్షిప్తం చేసుకున్న సంపద " విశ్వమానవ ప్రేమను, మానవతను అభివర్ణించారు. శ్రమజీవి కార్మికుడు కర్షకుడు వీరి కావ్యాల్లో నాయకులు, సూర్యుడు ప్రగతికి విజ్ఞానాభివృద్ధికి ప్రతీక, మండే సూర్యుడు మానవ శక్తికి ప్రతీక.

" నేను చెమట బిందువుని  
కండల కొండల్లో ఉదయించే లోక బంధువుని  
గుండెలతో నాకు దోస్తీ  
నే నుండేది బాధల బస్తీ "[2]  
- మండే సూర్యుడు

---

1 గుంటూరు శేషేంద్ర శర్మ, నా దేశం - నా ప్రజలు , యం.శేషాచలం అండ్ కం. ప్ర.ము.1 పే.9

2 గుంటూరు శేషేంద్ర శర్మ, మండె సూర్యుడు, ది ఇండియన్ లాంగ్వేజెస్ ఫోరమ్ హైదరాబాదు ప్రథమ ముద్రణ, 1974 పే. 1

శ్రమజీవుల శ్రమశక్తిని, మానవతా దుఃఖాన్ని, సామాజిక స్పృహని తెలియజేస్తుంది కవితా ఖండిక మానవతా భావంతో నూతన వ్యక్తీకరణ కోసం ఎదురు చూస్తున్నారు కవి.

'' మానవతా సూర్యుడు జ్వలత్ జ్వాలా గుళుచ్ఛమై
వేలాడుతున్నాడు
భాషలు ఆరవేసిన వలువల్లా ఎగిరిపోతున్నాయి
దేశాల సరిహద్దులు ఈ ఝంఝామారుతాల ధాటికి
గజగజ వణికి పోతున్నాయి
మానవత నగ్నంగా ఉద్విగ్నంగా
నూతన వ్యక్తీకరణ కోసం చూస్తోంది
దిశాంచలాల్లోకి ''

- శేష జ్యోత్స్న

మానవతని విభజించే ఇనుపతెరల్ని తెంచి భాషలు, దేశాలు అనే సరిహద్దులను తుడిచి మానవత్వానికి విలువనిచ్చే నూతన యుగం ఆసన్నమయిందని ఆశించారు.

'' 'బలవంతాన చేతికిచ్చిన విష పాత్రిక
ఈ జగం
ఇది మానవతా లహరి
దారికోల్పోయిన ఎడారి '' 2

- మండే సూర్యుడు

---

1 గుంటూరు శేషేంద్ర శర్మ, శేషజ్యోత్స్న, యం.శేషాచలం అండ్ కో.1975 పే. 88

2 గుంటూరు శేషేంద్ర శర్మ, మండే సూర్యుడు యం.శేషాచలం అండ్ కో, 1975 పే. 56

ఈ యుగం, ఈ జగం అంధకార బంధురమని దేశ ప్రజల జీవితాలు అసంపూర్ణంగా నిలిచిపోయాయని, తాము కన్న కలలు కలలుగానే, ఆశలు ఆశలుగానే మాసిపోయాయని కవిచేసిన ఆర్తనాదం, సూర్యుడనే ఆత్మబంధువు ఒకడొస్తాడని స్వార్థపరుల స్థూలాధానికి బలమయిన లక్షలాది ప్రజలకు జీవనదానం చేస్తాడని ఆశను వ్యక్తం చేసారు.

ఈ నాటి సమాజంలో జరిగే వర్గ సంఘర్షణను తెలియజేస్తుంది. ఈ కవితా ఖండిక శ్రమకు గుర్తింపు లేదని వర్ణించారు. పొలాల్లో పనిచేసే కూలీలు పట్టెడన్నమయినా లేకుండా భూస్వాములకోసం శ్రమించి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నాడు అటువంటి శ్రమజీవికి ధాన్యం దక్కలేదని బాధను వ్యక్తం చేసారు.

''   కాని తల్లీ
నీ పొలాల్లో
ధాన్యం కూలీల కోసం
ఏడుస్తోంది ''[1 2]

- మండే సూర్యుడు

వర్గ సంఘర్షణ సిద్ధాంతాన్ని గొరిల్లాలు కావ్యంలో ప్రతిపాదించారు. వర్గ సంఘర్షణ కోసం చేసే హింసను అమలిన హింసగా భావించారు. మానవతా రక్షణ కోసం ప్రయోగించే హింస కాదని

''   గొరిల్లాలో రాక్షసుడు కరుణామయ రాక్షసుడు, ఆకలి
పీత రాక్షసుడు, తనకు మానవతా నిర్మాణ శిల్పమే ధ్యేయం
తన మార్గానికి ద్రోహులు అడ్డువచ్చినప్పుడే చూపిస్తాడు తన రెండో
ముఖం అమలిన హింస పవిత హింస ''[2]

- గొరిల్లా

---

1 గుంటూరు శేషేంద్రశర్మ, మండే సూర్యుడు, యం.శేషాచలం అండ్ కో. 1975 పే 58

2 గుంటూరు శేషేంద్రశర్మ, గొరిల్లా, ప్రథమ ముద్రణ, 1977 పే. 38

మానవత గత చరిత్ర పేజీల్లో కలిసి పోతుందని మానవత్వ విద్రోహ స్వేచ్ఛా పతాకాలను విచ్ఛేదం చేస్తుందని మానవత దిగజారిపోయి నైతిక శక్తి, ధైర్యస్ఫూర్తి, లేని ఈ దశలో మానవుడు పరిణతి చెందే సందేశాన్ని ఇచ్చారు. మానవుడు తానెవరో గుర్తించి విశ్వ మూర్తి అయి నిలవాలని ధర్మ సంరక్షణార్థం పాటుపడాలని ఆశించారు.

> ''దానవ సందోహ శిక్ష, ధర్మ సేవతారక్ష,
> వరింప ధరింపిన ప్రజా భుజాదండానికి
> సముద్దండ గాండీవం సంసిద్ధ చేయండి''[1]
>
> - పక్ష్ములు

కవి విశాల మానవతకు బాధ్యుడు, సమగ్ర మానవ జీవితానికి బాధ్యుడు. ఒక చిన్న రాజకీయ భాగానికి మాత్రమే కాదు. భాషలు దాటి, రాజకీయ సరిహద్దులు దాటి కొండలు దాటి సముద్రాలు దాటి ఎక్కడెక్కడ మనిషి ఉన్నాడో అక్కడక్కడి కంటా పరుగులెత్తే మన స్వదే కవిత''[2] అని కవికి సమాజం పట్ల ఉన్న బాధ్యతని గుర్తించారు.

ఆత్మ కళాభ్యాసానికి జీవితానుభూతులే మూలపాఠాలు. కవిత్వం ప్రయోజనాన్ని చేకూర్చాలన్నదే వీరి ఆశయం.

కవిసేన కవులు 'కొమ్మలు చేల్చుకుని వస్తున్న పూలు' అనే వచన కవితా సంకలనాన్ని వెలువరించారు. ఈ కవితలు కవుల ఊహా వైచిత్రికి నిదర్శనాలు.

---

1 గుంటూరు శేషేంద్ర శర్మ పక్ష్ములు, యం శేషాచలం అండ్ కో, ప్ర.ము. 1975 పే 130

2 గుంటూరు శేషేంద్ర శర్మ, కవిసేన మేనిఫెస్టో, ఇండియన్ లాంగ్వేజస్ ఫోరం, ప్రథమ ముద్రణ, 1977, పే. 19

'' జెండాలు, నినాదాలు, సిద్ధాంతాలు, సంకెళ్ళతో నిమిత్తం లేకుండా కేవలం కవిత్వం కోసం కలం పట్టిన సరికొత్త తరం ప్రతినిధి ''[1] ఇంద్రగంటి శ్రీకాంత శర్మ మనస్సులోని అనుభూతులకు అక్షర రూపకల్పన చేసి 'అనుభూతి గీతాల' ను రచించారు. అనుభూతి వాదాన్ని ఒక ప్రత్యేక సిద్ధాంతంగా ప్రతిపాదించారు.

'క్షితిజరేఖ పై ఇద్దరు' అనే కవితా ఖండిక కవి అనుభూతిని, కవి కల్పించిన ఊహాచిత్రాన్ని తెలియజేస్తుంది. ఈ ఖండికలో అవని నుండి ఆకాశానికి, ఆకాశం నుండి అవనికి సాగిపోతున్న ఇద్దరు వ్యక్తుల విభిన్న మనస్తత్వం స్పష్టంగా విశదమవుతుంది.

'' స్వప్నకాల పరిణామంలో స్వాంత శోధన పై ఒకడూ
జన జీవన వేదనాకీలల మధ్య మానవతా
సాధనకై వేరొకడూ, తరలిపోయారు ''[2]

- క్షితిజ రేఖపై ఇద్దరు

ఒకడు వేదనని పరిహరించుకోవడానికి భువి నుండి దివికి ప్రయాణమయ్యాడు. వేరొకడు

ఒడిసి నుండి '' భావి ' నా ఉజ్జ్వల నేత్రమంటూ ' సమతావిపంచి నంటూ ' శూరుణ్ని నరుణ్ని సమతా వారుణ్ని అంటూ మానవ వికాంతి కోసం అవనికి బయలు దేరాడు.

మనస్తత్వ చిత్రీకరణకి మబ్బులు అనే కవితా ఖండికే నిదర్శనమని చెప్పవచ్చు.

---

1 అనుభూతి గీతాలు, పరిచయం - అజంతా నవోదయ పబ్లిషర్స్, 1976

2 అనుభూతి గీతాలు, ఇంద్రగంటి శ్రీకాంత శర్మ పే. 12

" మబ్బుల వలెనే మనుష్యులంతా
మనో ధర్మాలు వెల్లడిస్తారు " [1]

- మబ్బులు

మబ్బుల్లోని రకాల్ని మానవుల్లో వివిధ మనస్తత్వాలున్న వారున్నారని వీరి భావం మబ్బుల్ని చూసినపుడు కవికి మనిషి, కవి, జ్ఞాని, విశ్వదాత, దనుజమూర్తి, గురువు కన్పిస్తారు. మనిషి లోని అంతరార్థాన్ని గుర్తు పట్టలేం. మనుషులు తొడుగులు మనుషులు తొడుగువంటి ముసుగుల్లో బ్రతుకుతూ నటిస్తారు అని కవి లోకంలో కనిపించే వాటిని గురించి తన హృదయాన్ని కదిలించే అనుభూతిని కావ్యంగా మలిచారు.

---

1 ఇంద్రగంటి శ్రీకాంత శర్మ, అనుభూతి గీతాలు - పే. 60

# ఉపసంహారం

' ఆధునిక తెలుగు కవిత్వంలో మానవతావాదం విభిన్న ధోరణులు ' అనే సిద్ధాంత వ్యాసంలో ఆధునిక సాహిత్యాన్ని తత్త్వ శాస్త్రాన్ని ఆధారంగా చేసుకొనిమానవతావాదం దానికి సంబంధించిన కొన్ని ముఖ్యధోరణులను పరిచయం చేసేందుకు ప్రయత్నించాను. తెలుగు కవిత్వంలో ప్రస్తుత సామాజిక పరిస్థితుల ఆధారంగా మానవతావాదంలో విభిన్న ధోరణులను వర్గీకరించటం జరిగింది. తత్త్వ శాస్త్రాన్ని సాహిత్యంతోనూ, సాహిత్యాన్ని జీవితం లోనూ సమన్వయపరచటం కష్టసాధ్యం. ఆధునిక కవులు తమ కవిత్వంలో మానవతావాదాన్ని ప్రతిఫలింపజేయాలని ప్రయత్నించారు కాని కొందరిలో ఆ భావస్రవంతి లోనూ, ఆలోచనా సరళిలోనూ కొద్దిపాటి అవగాహనాలోపం వల్ల క్రమలాభాన్ని పాటించ లేకపోయారు. అయినప్పటికిని వీరి కవిత్వంలో మానవతావాదానికి జీవకారుణ్యవాదానికి సంబంధించిన భావాలే అత్యధికంగా కనిపిస్తున్నందువల్ల ఆ భావాల్లోని సిద్ధాంతాలని విశ్లేషించడం పరిశోధకుల కర్తవ్యం, మానవతావాదం లేని కవిత్వం మనకు కనిపించదు కాని ఈ సమాజానికి మానవతావాద ప్రాముఖ్యాన్ని వివరించే కవిత్వం అరుదని చెప్పవచ్చు.

పశ్చిమ దేశాల్లో, మానవతావాద ఆవిర్భావానికి మూలం పోసిన గ్రీకుకి సంబంధించిన ప్రోటాగోరస్ ప్రతిపాదించిన ' హోమోమెన్సుర '' అనే సిద్ధాంతం మానవుడే అన్నింటికి మూలమనే భావం వీరి నిర్ణయాన్ని స్థిరీకరించింది. మన దేశంలో బౌద్ధులు ముఖ్యంగా మహాయానశాఖకు చెందినవారు ఆధ్యాత్మిక జీవకారుణ్యవాదాన్ని బలపరచారు. బోధిసత్వునకు రూపకల, చేశారు. ఈవాదం ఈ ప్రపంచంలోని ప్రతిజీవి ముక్తిని పొందాలని ఆశించింది. ఈ ప్రపంచంలోని ప్రతిజీవి ముక్తిని పొందాలని ఆశించింది. ఈ ప్రపంచంలోనే స్వార్థరహితులయిన మానవులు తమ తోటి మానవులకు సేవచేయుటవల్ల ముక్తిని సాధించవచ్చుని, ఈ ప్రపంచంలోనే జీవన్ముక్తుడు కావచ్చునని భావించారు. ఆధునిక తెలుగు కవిత్వంలో ఈ భావాలు

ప్రత్యక్షంగానో పరోక్షంగానో ప్రతిబింబిస్తున్నాయి. 'ప్రవేశిక' లో ఈ విషయాన్ని చర్చించడం జరిగింది.

మానవతావాదంలో ముఖ్య తాత్విక సిద్ధాంతాల్ని, మానవతావాదంలో విభిన్న ధోరణులను గురించి పేర్కొన్నాను. మానవతావాదంలోని కొన్ని ముఖ్య తాత్విక దృక్పథాల్ని సిద్ధాంతాలుగా పేర్కొనడం జరిగింది. మానవుడే సర్వ విజ్ఞానానికి మూలమని, మానవ వికాసం ప్రకృతిలోని ఇతర జీవరాశుల కంటే విశిష్టమయినదని ఈ విశ్వప్రేమలో మానవప్రేమ అతీతమయినదని చర్చించారు.

మానవతావాదంలోని విభిన్న ధోరణులను గురించి పేర్కొన్నాను. మానవతావాదంలోని విభిన్న ధోరణులు అంతకు పూర్వం పేర్కొన్న తాత్విక సిద్ధాంతాల కంటే భిన్నమయినవి కావు. మానవతావాదంలోని ప్రతి ఒక్క సిద్ధాంతాన్ని మానవతావాదంలోని ప్రత్యేక ధోరణిగా పేర్కొన వచ్చు. ప్రతి ఒక్క మానవతావాద ధోరణి వెల్లడించే ఉద్దేశాలు లక్ష్యాలు మానవతా వాదంలోని తాత్విక సిద్ధాంతాలను సుష్టీకరిస్తుంది. ఈ కారణం వలన మానవతా వాదంలోని ధోరణులు పరస్పర ఆధార జనితాలు. అధ్యయన సౌలభ్యం కోసం సిద్ధాంతాలను విభిన్న రూపాలను వేరువేరుగా వర్గీకరించడం జరిగింది.

భారత దేశంలో మానవతావాద ప్రాముఖ్యాన్ని వివరించాను. వేదోపనిషత్తులలోనూ, భగవద్గీతలోనూ, షడ్దర్శనాలలోనూ మానవతావాదం ఏ రూపంలో సాక్షాత్కరించిందో తెలియచేసాను. సంస్కృత సాహిత్యంలో కనిపించే ఈ శాస్త్రీయ భావాలు తెలుగు సాహిత్యంలోని మానవతాభావానికంటే భిన్నమయినవి కావు. పాశ్చాత్య మానవతావాదం ప్రాచ్య మానవతావాదానికంటే భిన్నమయినది కాదు. ప్రపంచంలో నేటి స్వరూపం, స్వభావం ఒక్కటే కాని అవి పారే దేశాలు వేరు. అవి పారే ప్రదేశాలను బట్టి నామాలు

స్థిరపడ్డాయి. ఈ ప్రపంచంలో మానవుడు ఎక్కడ ఉన్నా మానవుడుగానే పరిగణింప బడుతున్నాడు మానవుడు భిన్న ప్రాంతాలలో భిన్న సంస్కృతులతో మనగలిగినా మానవుడు మానవుడే. మనిషిని మనిషిగా గుర్తించడం మానవత్వం. మానవుడికి సంబంధించిన తత్త్వశాస్త్రమే మానవతావాదం. టాగూరు రచనల్లో కనిపించే మానవతా దృక్పథం కాళిదాసు రచనల్లో కనిపించే మానవతావాదానికి కంటే భిన్నమయినది కాదు. ఆ విధంగానే తెలుగు సాహిత్యంలో కృష్ణశాస్త్రి కవిత్వంలో కనిపించే మానవత శ్రీకృష్ణదేవరాయలు తన కాలంలో ప్రతిబింబింపజేసిన మానవతా కంటే వ్యతిరిక్తమయినది కాదు.

మానవతావాదమొక మహాసాగరం. సాహితీవేత్తలు కొందరు తమ వ్యక్తిగతాభిప్రాయాలను వెల్లడించాలని యత్నించారు. పాత్రల ఆకారాన్ని బట్టి నీటి ఆకారాన్ని నిర్ణయించినట్లుగా కవులు మానవతావాదాన్ని ఏ కోణంలో నుండి దర్శించారో ఆ రూపంలోనే అది అవగతమ యిందని చెప్పవచ్చు.

ప్రాచీనాంధ్ర సాహిత్యంలో మానవతా దృక్పథం ' అనే అధ్యాయంలో మానవతా దృక్పథం కేవలం ఆధునిక తెలుగు కవిత్వంలోనే కాదు అది మానవుడు పుట్టినప్పటి నుండి ఉన్న తత్త్వమని ప్రాచీనాంధ్ర సాహిత్యంలో నన్నయ నుండి దక్షిణాంధ్ర యుగం వరకు సూచనాప్రాయంగా మానవతా దృక్పథాన్ని స్పృశించటం జరిగింది. ప్రాచీనాంధ్ర సాహిత్యంలో మనకు అధికంగా మతపరమయిన మానవతావాదమే కనిపిస్తుంది. వీరు మానవ ప్రేమను విస్మరించలేదు.

ఆధునిక తెలుగు కవిత్వంలో మానవతావాదం విభిన్న ధోరణులను వివరించే సందర్భంలో ఏకరూపతను సాధించాలని ప్రయత్నించాను. ఆధునిక తెలుగు కవిత్వంలో భావ కవిత్వం నుండి అనుభూతి కవిత్వం వరకు పేర్కొనబడిన కవుల కవిత్వంలో మానవతాంశ ఏ విధంగా

స్పృశింపబడిందనే విషయాన్ని చర్చించాను. భావకవులు తమ కవిత్వంలో సుతిమెత్తని భావాలను లలితపదజాలంతో వ్యక్తీకరించారు. వీరి కవిత్వం మానవతా దృక్పథంతో కూడి ఉందని చెప్పవచ్చు. వీరికి మానవుడే మకుటధారి. క్రియాలాలిత్యం ఉంటుంది గనుక భావకవిత్వాన్ని ''లలిత కవిత్వం' అని కూడా వ్యపదేశించవచ్చు.

తెలంగాణ పోరాట కవిత్వం మానవతా దృక్పథాన్ని సంతరించుకుందని చెప్పవచ్చు. తెలంగాణ పోరాటం, తెలంగాణ ఉద్యమ మనేవి భిన్నమయినవి. తెలంగాణ పోరాటకవులు నిజాం పాలననుండి విముక్తిని ఆశించినవారు. తెలంగాణ ఉద్యమ కవులు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సంఘర్షణ సలిపిన వారు. తెలంగాణ పోరాట కవులు నైజాం పైశాచిక చర్యలను ఖండించారు. ప్రజలకు బానిసత్వపు సంకెళ్ళను సడలించాలని యత్నించారు. రజాకార్ల అమానుష చర్యలను దుయ్యబట్టారు. వీరి పోరాటం ఒక ప్రాంతానికే సంబంధించినది కావచ్చు. అంతమాత్రాన ఈ కవులను విశ్వజనీన దృక్పథం లేదని చెప్పడానికి వీలు లేదు. వీరు ఆ కాలంలో అత్యవసర సమస్యల పరిష్కారానికి మార్గాన్ని అన్వేషించి మానవ విముక్తి కోసం, మానవతా విముక్తి కోసం తమ కవితని సాధనంగా ప్రయోగించి ప్రజల్లో ఆవేశాన్ని ఉత్సాహాన్ని కలిగించి ప్రజలలో జాగృతి రావాలని ఆశించారు. మానవ సమైక్యతని కవితని వాడుకున్నారు.

అభ్యుదయ కవులు తమ రచనల్లో విప్లవాన్ని తిరుగుబాటుని వెలసించారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ సమస్యలపయి ఒక దృఢమయిన అభిప్రాయం ఉన్నవారు., సామాన్య ప్రజల్లో జాగృదావస్థ రావాలనే ఉద్దేశంతో మానవతాంశతో కూడిన కవిత్వాన్ని వీరు చేపట్టారు. భావకవుల్లో, అభ్యుదయ కవుల్లో, తెలంగాణ పోరాట కవుల్లో, కొంత భేద సాదృశ్యమున్నా సామాజిక వ్యవస్థను గురించి వీరికి మౌలికమయిన అవగాహన ఉందని చెప్పవచ్చు.

కాని సాహిత్యరంగంలో వీరు తమ ప్రత్యేకతని నిలుపుకున్నారు. ఉదాహరణకు : మానవతా ప్రాతిపదికపయి భావకవులు విశ్వప్రేమని తెలంగాణ పోరాట కవులు దేశ భక్తిని, అభ్యుదయ కవులు భూస్వామ్య వ్యవస్థపయి తిరుగుబాటుని ప్రదర్శించి సామాన్య మానవుడి కోసం ధర్మపోరాటాన్ని [illegible]చారు. ఈ కవితా రూపాల్లో మానవతా వాదంలోని విభిన్న ధోరణులు ఏదో ఒక రూపంలో ప్రదర్శితమవుతుంది. అన్ని కవితా ప్రక్రియలు ఆయా కాలపరిమితిని ఆశ్రయించుకొని మానవతావాద భావాలని, పరహిత భావాలని సంతరించుకున్నాయి.

(దిగంబర కవుల * కవిత్వంలో కూడా మానవతావాదం ఏ రూపాన ఉన్నదో చర్చించటం జరిగింది. ఈ కవులు పాలక వ్యవస్థను పెట్టుబడిదారీ వ్యవస్థను భూస్వామ్య వ్యవస్థను తీవ్రంగా ఖండించారు.) ఆలంకారికుల దృష్టిలో, సంప్రదాయ వాగుల దృష్టిలో ఈ కవిత్వం కవిత్వం కాకపోవచ్చు. వీరు కవిత్వానికి ఉండవలసిన నియమాలను ఉల్లంఘించి సమాజంలోని అవినీతిని రాజకీయ అత్యాచారాలను విమర్శించారు. (వీరు తమ కవిత్వంలో సామాజిక వాస్తవికతతో బాటు సామాజిక ప్రతిఘటనను కూడా ప్రస్ఫుటీకరించారు.) కవిత్వంలో రాజకీయ సామాజిక వ్యవస్థను తీవ్రంగా ఖండించినందు వల్లనే కొన్ని సందర్భాలలో ప్రభుత్వం వారు వీరి కవిత్వాన్ని నిషేధించారు. (వీరి కవిత్వం కొన్ని సందర్భాలలో జుగుప్సని కలిగించినా దాని వెనుకనున్న కవి అంతర్యం మానవతా

---

* ప్రాచీన భారతదేశంలో క్రీ.పూ. 6వ శతాబ్దం నాటికి జైనమతంలో జైనమత ప్రబోధకులు రెండు శాఖలుగా వర్గీకరింపబడ్డారు. దిగంబరులు, శ్వేతాంబరులు. శ్వేతవస్త్రాలని ధరి[illegible]ని శ్వేతాంబరులని వస్త్రవిహీనులను దిగంబరులని పేర్కొన్నారు. మన తెలుగు సాహిత్యంలో దిగంబర కవులు సమాజంలోని కుళ్ళును నిస్సంకోచంగా, సమాజాన్ని నగ్నంగా చిత్రించారు.

దృక్పథంతో కూడిందే. వీరు సామాన్య మానవుడికి ప్రాముఖ్యమిచ్చారు.[1]

దిగంబర కవుల ననుసరించినవారు షిగంబర[2] కవులు. సమాజంపయి తిరుగుబాటును ప్రబోధించిన వారు తిరుగబడుకవులు. సాయుధ విప్లవాన్ని ప్రేరేపించిన వారు విప్లవ కవులు, సమాజానికి కేంద్రం వ్యక్తి, అని వ్యక్తి చైతన్యం సమాజ చైతన్యంగా రూపొందాలని ఆశించే వారు చేతనా వర్త కవులు. అనుభూతిమూలక ఆత్మ కళాభ్యాసమే అనుభూతి కవుల లక్షణం. ఈ కవులందరూ వ్యక్తి ప్రాముఖ్యాన్ని సామాజిక ప్రగతిని ఆశించినవారే. మానవతావాదం, మానవతావాదంలోని ఐ విభిన్న ధోరణులు సమాజంలోని లోటుపాట్లను వేలెత్తి చూపిస్తాయి. సమాజంలోని లోటుపాట్లను విశ్లేషించే దృక్పథంలో కొన్ని మార్పులు కనిపించవచ్చు. కాని సామాజిక పునర్వ్యవస్థీకరణ విషయంలో స్థూల దృష్టికి సర్వ సామాన్యంగా కనిపిస్తుంది. ఈ మానవతావాదంలో విభిన్న ధోరణులకు నిర్దిష్టమయిన పరిమితిని ఏర్పరచలేం. కాల పరిమితి వ్యాసపరిమితి వల్ల ఆధునిక తెలుగు కవిత్వంలో మానవతావాదం విభిన్న ధోరణులు అనే సిద్ధాంత వ్యాసంలో విభిన్న ధోరణులను

---

1 పాశ్చాత్య సాహిత్య సంప్రదాయంలో వర్జీనియావుల్ఫ్ హెన్రీబర్గ్‌సన్ 'జీవశక్తి' ELAN VITAL సిద్ధాంతంతో ప్రభావితుడయిన ఆధునిక రచయిత ఆల్డస్ హక్స్లే 'చైతన్య స్రవంతి' STREAM OF CONSCIOUSNESS అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ఈ సిద్ధాంతంలో కూడా సామాన్య మానవుడే ప్రముఖ స్థానాన్ని వహించాడు.

2 ముస్లిమ్ యతులు వారి ఆలోచనే దైవాలోచనగా, వీరు తమ కర్తవ్యమే దైవకర్తవ్యంగా భావిస్తారు. వీరిని షిగంబరులు అని అంటారు. ప్రవక్తలు అని మరో అర్థంకూడా ఉంది. కాని మన తెలుగు సాహిత్యంలో షిగంబర కవులు సామాజిక పరివర్తనని ఆశించారు.

పరిశీలనా దృష్టితోనే సూక్ష్మంగా విశ్లేషించటం జరిగింది. కాని ప్రతి ప్రత్యేక కవిలోను ఏదో ఒక ప్రత్యేక మానవతా ధోరణే ఉందని చెప్పడం న్యాయం కాదు.

మానవతా దుఃఖంతో కవి రచించిన కవితా ఖండికని ఆధారంగా తీసుకొని కవిని ఒక చట్రంలో బిగించాలనుకునే ప్రయత్నం కొనసాదు. మానవతా దుఃఖం ప్రతి కవిలోను కనిపిస్తుంది. కొందరు కవుల్లో ప్రముఖంగానూ, మరికొందరిలో గౌణంగానూ కనిపించవచ్చు. యుగపరంగా చూసినట్లయితే ఆధ్యాత్మిక, నైతిక, విశ్వజనీన మానవతా దుఃఖాలు భావకవుల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి.

అభ్యుదయ కవులకు సమాజ ప్రగతి ప్రధాన లక్ష్యం. వర్గ సంఘర్షణ వీరి సిద్ధాంతానికి జీవం, భావకవుల్లో కనిపించే విశ్వజనీన దుఃఖంలో వర్గ సంఘర్షణ కనిపించదు. 'సర్వేజనా సుఖినోభవంతు' అన్న సిద్ధాంతమే వీరిది. అభ్యుదయ కవుల్లో వర్గ సంఘర్షణ మూలంగా సమాజ ప్రగతి, వ్యక్తి చైతన్యం మూలంగా సమాజ చైతన్యం సాధ్యమని భావిస్తారు. ఈ అభ్యుదయ కవుల్లో కొందరు సాయుధ పోరాటాన్ని, కొందరు నిరాయుధ పోరాటాన్ని సూచించారు. కొందరు శాంతిమార్గాన్ని సూచించారు. కొందరు శాంతిమార్గానురక్తులు. కొందరు విప్లవ మార్గానుగాములు.

అభ్యుదయ కవుల్లో ఆధ్యాత్మిక దుఃఖం అరుదుగా కనిపిస్తుంది. వీరి కవిత్వంలో శాస్త్రీయ, నైతిక, మౌలిక మానవతా ధోరణులు ప్రముఖంగా కనిపిస్తాయి.

వేదనా వర్గ కవులకి వ్యక్తి చైతన్యం ప్రధానం. కాని సుప్రసన్న కవిత్వంలో కనిపించే వ్యక్తి చైతన్యాని కంటే భిన్నమయినది. సుప్రసన్న పద్యాల వ్యక్తి చైతన్యం ఆధ్యాత్మిక పరమయినది. అభ్యుదయ కవుల వ్యక్తి చైతన్యం ఆవేశ పూరితమయినది.

సంపత్కుమార, జగన్నాథం, నరసింహారెడ్డి కవితల్లో శాస్త్రీయ దుఃఖం, నైతిక దుఃఖం కన్పిస్తాయి.

మానవుని అనగావనాశక్తి, అంతులేనిది. అది భావి తరం భవిష్యత్తరానికి అందించే భావ స్రవంతి. అది భవిష్యత్ విజ్ఞానానికి పునాదిరాయి. 'ఆధునిక తెలుగు కవిత్వంలో మానవతావాదం - విభిన్న ధోరణులు' అనే దృక్పథం ఈనాటితో ఆగిపోయేదికాదు. అది భవిష్యత్తులో కూడా శాశ్వతంగా నిలిచే అంశంగా భాసిల్లుతుంది. మానవ చైతన్య పరిధి వికాసంతో బాటు కవితా రంగంలో కూడా జాగ్రదావస్థను ఆశిస్తుంది. భవిష్యత్తులో ఈ చైతన్య వికాసం నూతన విజ్ఞానాభివృద్ధిన జీవిత సత్యాలను నూతన పద్ధతిలో బహిరంగ పరుస్తుంది. కవి అన్నవాడు వినూత్న విషయాలను నూతన విజ్ఞానాన్ని సంపూర్ణ నైపుణ్యాన్ని సంతరించుకుంటాడు. అందుకే కవిని ఋషిగా, ద్రష్టగా భావిస్తున్నాం. వీటి ఆధారంగా కవితా భవిష్యత్ ధోరణిని నిర్ణయించేందుకు ప్రయత్నం చేయవచ్చు. భవిష్యత్ విజ్ఞానంలో సమగ్ర మానవతావాదం ఒక ముఖ్యాంశంగా నిలుస్తుంది. సాంకేతిక విజ్ఞాన శాస్త్రాలు ఎంతగా పురోగమించినా భవిష్యత్ కవిత్వం మానవతా దృక్పథాన్ని కోల్పోదు.

సాంకేతిక విజ్ఞాన శాస్త్రాల పరిణామం వలన కలిగే లోపాలు సమాజాన్ని, మానవతావాదం వయిపు మళ్లేలా చేస్తాయి. మానవతావాదంలోని మరికొన్ని ధోరణులు సామాన్య మానవుని జీవన విధానాన్ని ప్రభావితం చేస్తాయి. భవిష్యత్తులో కవిత్వం వర్ణనాత్మకం కాకపోవచ్చు. అలంకార ప్రాయంగా లేకపోవచ్చు. కాని భవిష్యత్తులో కవిత్వం ప్రతిభావంతంగా ఉద్దీప్తిని కలిగి ఉంటుంది. స్పష్టంగా పరిపూర్ణతని సంతరించుకుంటుంది.

కవి జీవితమే కవితాత్మ. మానవుడికి మానవుడు సృష్టించిన కళలకి మధ్య వ్యత్యాసముండదు. కవి జీవితానికి కవిత్వానికి మధ్య అగాధముండదు.

ఇదే విధంగా చిత్రకారుని కుంచె నుండి వెలువడ్డ కళాఖండానికి తారతమ్యముండదు.

భవిష్యత్తులో సాంకేతిక విజ్ఞాన శాస్త్రాలు సాహిత్యంలో చోటు చేసుకొని ఆదర్శ సమన్వయాన్ని ప్రదర్శిస్తాయి. భవిష్యత్కవితలో మార్మిక భావాలు కాని అధి భౌతిక భావాలు గాని ఉండవు. వాస్తవికంగా, ఆచరణయోగ్యంగా, వానిని మలచవచ్చు. నూతన పదాలతో సరికొత్త భావాలతో భవిష్యత్కవిత్వం సహజమయిన భావాలతో మార్మికి లోనయి కొత్త ఉపయుక్త పదాలతో కూడి ఉంటుంది. కవితా భావ వ్యక్తీకరణలో సాంకేతిక విజ్ఞానశాస్త్రాలు ఉత్కృష్టంగా చోటు చేసుకొని ఉంటాయి. గేయ కావ్యాలు వచన కవిత్వానికి చోటిస్తాయి. ఎన్ని మార్పులు వచ్చినా కవిత్వంలో అంతర్గర్భితంగా ఉండే తత్త్వం మానవత్వం. భవిష్యత్ మానవుడు సాంకేతిక విద్య వలన సత్ఫలితాలను అవగతం చేసుకుంటాడు. సాంకేతిక విద్యని విస్మరించుట వలన జీవిత సమస్యలు పరిష్కారం కావు. ఇవి నిత్యజీవితంలో సదుపాయాలని, సౌఖ్యాలని చేకూర్చవచ్చు. కాని ప్రశాంతతని, ఆత్మతృప్తిని, మానసిక సంతృప్తిని ఇవ్వవని గుర్తిస్తారు. లలితకళలు, కవిత్వం మొదలయినవే మానవునికి ఉపశమనాన్ని కలిగిస్తాయి. ఈ సందర్భంలో ఆధునిక కవిత్వం నూతన పదజాలంతో నూతన రూపాల్లో సామాన్య మానవునికి సంతృప్తిని, ఉపదేశాన్ని ఇచ్చేదిగా ఉంటుందని చెప్పవచ్చు. భవిష్యత్తులో సాంకేతిక విజ్ఞాన శాస్త్రాల వలన సాహిత్యానికి భంగం వాటిల్లదు. కాని సాహిత్యంపయి మరింత అభిమానాన్ని, ఆదరణని కనబరుస్తారు. నేటి కవిత్వంలా భవిష్యత్కవిత్వం కొంతమందికే పరిమితం కాదు. విశ్వజనీన కవితావిర్భావానికి అవకాశముంది. ఇది లేని మానవ జీవితం అసంపూర్ణంగా కనిపిస్తుంది.

20 వ శతాబ్దంలో ఆధునిక కవిత్వం ఒక నవీన పంథాలో అభివృద్ధి చెందుతుంది కాలాన్ని బట్టి ప్రతిభావంతంగా ఉంటుంది. అమూర్త విషయంకంటె అప్పటి సమస్యలకే ఎక్కువ ప్రాముఖ్యమిస్తుంది. భవిష్యత్కవిత మానవ సమైక్యతపయి దృష్టిని కేంద్రీకరిస్తుంది. భవిష్యత్‌లో మానవతావాదం రెండు రూపాల్లో కనిపిస్తుంది. ఒకటి వ్యక్తిగతమయినది మరియొకటి విశ్వజనీనమయినది.

భవిష్యత్తులో యుద్ధం, ప్రపంచ వినాశనం అనే భావాలు మానసిక అశాంతికి గురిచేస్తాయి అనుకూల సాంకేతిక విజ్ఞానశాస్త్రాల వలన ప్రతికూల సాంకేతిక విజ్ఞాన శాస్త్రాల వలన ప్రపంచయుద్ధం జరగకపోవచ్చు. కాని యుద్ధాన్ని గురించి ప్రజలు భయపడితులు కావచ్చు. భవిష్యత్ రచయితలు, కవులు ఈ సత్యాన్ని గుర్తించి మానవునిలోని శక్తిని మానవులోని, మానవతా భావాన్ని తమ రచనల్లో ప్రస్ఫుటీకరించేందుకు గాను ముందంజ వేస్తారు.

దీని ఆధారంగా భవిష్యత్కవిత నూతన మానవతావాదాన్ని నూతన పరిహిత భావాలని ఆశ్రయించుకొని ఉంటుందని చెప్పవచ్చు.

కాలానుగుణంగా పోను పోను జనాభా పెరుగుదల కంటే విజ్ఞానమే అధికంగా వృద్ధిచెందుతుంది. జనాభా పెరుగుదల కంటే విజ్ఞానాభివృద్ధి వల్లే అపాయం వాటిల్లవచ్చు. ఈ నూతన విజ్ఞానం రెండంచుల కత్తివంటిది. ఒక వయిపు సాంకేతిక విజ్ఞానం, మరో వయిపు సాహిత్యం. ఈ కత్తిమీద సాము లేకపోయినట్లయితే భవిష్యత్ నాగరికత లో సమత్వం పాటింపబడదని చెప్పవచ్చు.

భవిష్యత్ విజ్ఞానంలో మానవతావాదంలోని కొన్ని కొత్త ధోరణులు ప్రాముఖ్య స్థానాన్ని వహిస్తాయి. భవిష్యత్ మానవతావాదం, భవిష్యత్ కవిత భిన్నంగా కనిపించవు.

కొన్ని సరికొత్త ధోరణులు రూపు దిద్దుకోవచ్చు. కాని మానవతావాద ధోరణులు విభిన్న రూపాల్లో కనిపించినా మానవతావాదంలోని వతాలికాంశంలో మార్పులేకపోవచ్చు.

భవిష్యత్ సమాజం సమగ్ర సమాజంగా కనిపిస్తుంది. ఆ సమాజం పారిశ్రామిక సాంకేతిక, అణు యుగానికి మరిదశగా స్థిరపడవచ్చు. భవిష్యత్ మానవుడు ఈ సాంకేతిక విజ్ఞానశాస్త్రాలపయి అత్యధికంగా ఆధారపడి ఉంటాడు. కాని మానవుడు ఈ భౌతిక విషయాలకంటే మానసిక ఆధ్యాత్మిక మూర్తిమత్వాలకి ప్రాముఖ్యమిస్తాడు. వీటిక్కి అంతర్గత అన్వేషణ కొనసాగిస్తాడు. ఈ సందర్భంలో భవిష్యత్ మానవుడు కూడా మానవతావాదంలోని కొన్ని నూతన ధోరణులపయి ఆధారపడి ఉంటాడు. ఎల్లకాలం ఈ ధోరణులు నిత్యజీవితంతో ముడిపడి ఉండవచ్చు.

భవిష్యత్ వాదానుసారం 20వ శతాబ్దంలో సమగ్ర సమాజం పరిపూర్ణ మానవుల ఆవిర్భావం కొనసాగుతుందని భవిష్యత్ సాహిత్యం వారికి దోహదం చేస్తుందని ఆశిద్దాం.

మానవతావాదం భవిష్యత్ విజ్ఞానంలో విభిన్నధోరణులు మానవ జీవితానికి సన్నిహితంగా ఉంటాయి.

విజ్ఞానశాస్త్రం, సాంకేతిక విజ్ఞానశాస్త్ర రంగాల్లో మానవతావాదం 'విజ్ఞాన శాస్త్రం - ఆధ్యాత్మికత' అనే ప్రస్తుత ప్రపంచోద్యమంగా ప్రవర్తిల్లుతుంది. ఆయా రంగాల్లో మానవతావాదం ప్రబలమయిన ఆలోచనా ప్రక్రియగా పరిణమించింది. ప్రస్తుత కాలంలో మానవతావాదాన్ని ముఖ్యాంశంగా నిర్ణయించినట్లయితే, శక్తివంతమయిన పరిణామాలను సాధించే ప్రధాన సాధనంగా ఇది అనుకూలిస్తుంది. ఉదాహరణకు మానవతావాదాన్ని విద్యా విధానంలో ప్రవేశపెట్టగలిగితే సామాజిక స్వరూపంలో ఎన్నో

విప్లవాత్మక మార్పులను సాధించవచ్చును. ఇది ఆధునిక ప్రపంచంలో మానవ సమైక్యతా దర్శనానికి ప్రమాణంగా, ఆదర్శంగా నిలుస్తుంది. ఇదే విధంగా మానవతావాదాన్ని భవిష్యత్‌వాదంతో సమన్వయపరచి చూసినట్లయితే సమకాలీన మానవతావాద స్థితిని, మానవుని లక్ష్యాలని ఉన్నత పథాలకు కొనిపోవచ్చును. శాస్త్ర విజ్ఞానానికి సంబంధించిన ఏ రంగంలో నయినా సమకాలీన రచయితలు ఈ సత్యాన్ని గుర్తించ గలిగితే మానవైక్యతా దర్శాన్ని గురించి చిరకాలంగా కంటున్న కలలు నిజమై . త్వరలో కాకపోయినా, సుదూర భవిష్యత్తులో ఏనాడో ఒకనాడు మనం సాధించ గలమని భావిస్తున్నాను.

## పారిభాషిక పద కోశం

| | |
|---|---|
| Absolute knowledge | కేవల జ్ఞానం |
| Absolutism | కేవల వాదం |
| Aesthetic Humanism | సౌందర్యాత్మక మానవతావాదం |
| Altruism | పరహిత వాదం |
| Apriori | అనుభవ పూర్వవాదం |
| Axiology | మూల్యశాస్త్రం |
| Christian Humanism | క్రైస్తవ మానవతావాదం |
| Classical Humanisism | సంప్రదాయ మానవతావాదం |
| Critical Humanism | విమర్శనాత్మక మానవతావాదం |
| Crude Humanism | ధూర్త మానవతావాదం |
| Cultural Humanism | సాంస్కృతిక మానవతావాదం |

| | |
|---|---|
| Dynamic Humanism | గతిశీల మానవతావాదం |
| Ethical Humanism | నైతిక మానవతావాదం |
| Elan Vital | జీవశక్తి |
| Essentialism | సారాంశవాదం |
| Extreme Intellectualism | అతిప్రజ్ఞావాదం |
| Evolutionary Humanism | పరిణామాత్మక మానవతావాదం |
| Fascism | ఏక నాయక పరిపాలనా పద్ధతి |
| Hedonism | సుఖవాదం |
| Homomensura | మానవుడే అన్నింటికి ప్రమాణం |
| Humanism | మానవతావాదం |
| Humanitarianism | జీవకారుణ్యవాదం |
| Homodeconomicus | మానవ విలువలకు మానవుడే ప్రమాణం |

| | |
|---|---|
| Integral Humanism | సమగ్ర మానవతావాదం |
| Integralism | సమగ్రవాదం |
| Natural Selection | ప్రాకృతిక వరణం |
| Natural Theology | ప్రాకృతిక ధర్మం |
| NeoPlatonism | నవ్యం ప్లేటోనిజం |
| Novum Organam | నూతన పద్ధతి |
| Optimism | ఆశావాదం |
| Panentheism | జగద్దైవ వాదం |
| Pantheism | జగదభిన్నవాదం |
| Philosophical Anthropology | తాత్త్విక మానవ శాస్త్రం |
| Positivism | అనుకూల వాదం |
| Pragmatism | వ్యావహారికవాదం |
| Psychichisation | మానసీకరణ |

| | |
|---|---|
| Radical Humanism | మౌలిక మానవతావాదం |
| Realism | యథార్థవాదము |
| Refined Humanism | సుశిక్షిత మానవతావాదం |
| Renaissance Humanism | పునరుజ్జీవన మానవతావాదం |
| Revealed Theology | పరమధర్మం |
| Scholasticism | పాండిత్యవాదం |
| Scientific Humanism | శాస్త్రీయ మానవతావాదం |
| Sub-Conscious | ఉపచేతన |
| Spiritual Humanism | ఆధ్యాత్మిక మానవతావాదం |
| Stream of Consciousness | చైతన్య స్రవంతి |
| Superman | అన్యమానవుడు |
| Supermind | అధిమనస్సు |
| Survival of the fittest | యోగ్యాలి జీవనం |
| Technology | సాంకేతిక శాస్త్రం |

| | |
|---|---|
| Theism | దైవవాదం |
| Theology | దైవశాస్త్రం, ధర్మం |
| Theory of Induction | ఆగమనాత్మక సిద్ధాంతం |
| Theory of Knowledge | జ్ఞాన సిద్ధాంతం |
| Trans Humanism | అతీత మానవతావాదం |
| Tribal Egoism | అనాగరిక అహంకారం |
| Universalism | విశ్వజనీనవాదం |
| Utilitarianism | ఉపయోగితావాదం |

# ఉపయుక్త గ్రంథసూచి


ALBERT SCHWEITZER — "The Decay & Restoration of Civilization " Unwin Books 1061

AMIYA CHAKRAVARTHY — ' A Tagore Reader ' Macmillan New York 1961

BENTHEM — " Principles of Morals and Legislation "

DIOGENES LAERTIUS — Lives of Eminent Philosophers, Haevard University Press - 1925

FRANK THILLY — A History of Philosophy - Central Book Depot, Allahabad - 19(

HOLT, RINEHART WINSTON — The Modern Age Literature - New York 1981, Fourth Edition

JESS STEIN — The basic Every-day Encyclopedia' Random House, New York, 1954

JULIAN HUXLEY — New Bottles for New Wine, Chatto and Windus - London 1957

JULIAN HUXLEY — 'The Humanist Frame ' New York 1961

KEITH A.B. — 'History of Sanskrit Literature' Osfor University Press, London 1953

KUNHAN RAJAH — 'Survey of Sanskrit Liteature' Bharatiya Vidya Bhavan - Bombay 1962

KYLE M. YATES — ' Preaching from the Prophets '
Harper and Brothers Publishers
New York - 1942

LAMONT CORLISS — ' Humanism as a Philosophy '
Philosophical Library
New York 1949

MAURICE A. CANNEY — ' An Encyclopedia of Religions'
George Routledge & Sons Ltd.
London 1921

Narvane — ' Modern Indian Thought '
Asia Publishing House
1964

PAUL ARTHUR SCHILLPP ED — ' The Philosophy of Sarvepalli Radhakrishnan '
Judar Publish Company
NEW YORK 1952

PITIRIM A SOROKIN — ' Sane Sex Order '
Bharatiya Vidya Bhavan
Bombay 1961

RABINDRANATH TAGORE — ' 1. Sadhana '
Machmillan & Company Ltd.
London 1957

' 2. The Religion of Man '
Allen & Unwin
London 1931

' 3. Personality '
Macmillan & Company
London 1961

RADHAKRISHNAN SARVEPALLI ' 1. History of Philosophy ' Volume I, George Allen & Unwin - London 1957

REDDY .V ' Eastern and Western Philosophy ' Bharatiya Vidya Parakasam

RONSSEAU J.J 'Emila'

Trans W boyd, Heimann W. New York 1958

ROY M.N ' Principles of Radical Democracy ' Renaissance Publishers Ltd Calcutta 1953

Sri AUROBINDO ' 1. The Life Divine ' Indian Library Society New York 1965

' 2. Letters on Yoga ' Pondicherry 1970

' 3. The Supramental, Manifestation ' Pondicherry 1971

' 4. Social and Political Thought ' Pondicherry 1971

SWAMI VIVEKANANDA ' Complete works of Swami Vivekanand Advaita Ashram Almore 1950

SYMPOSIUM ' The future of Man' Seagram, New York 1959

THE INDIAN SOCIETY ' One hundred poems of Kabir '
London 1914

UNESCO REPORT ' Humanism and Education '
in East and West'

1957

WILBUR MARSHALL URBAN ' Humanity and Deity '
George Allen & Uniwin Limited
London 1951

## ఉపయుక్త గ్రంథ సూచి


| | |
|---|---|
| అప్పారావు గంధం | ప్రగతిశీల మానవత్వం |
| ఆరుద్ర | సమగ్రాంధ్ర సాహిత్యం |
| కృష్ణశాస్త్రి దేవులపల్లి | కృష్ణశాస్త్రి కృతులు |
| కృష్ణారావు కే.వి | కావ్యజగత్తు |
| గంగప్ప. ఎస్ | సాహిత్య సుధ |
| గోపాలకృష్ణమూర్తి, ఆవుల | హ్యూమనిజం |
| గోపీచంద్ | తత్వవేత్తలు |
| జోగారావు యస్.వి | శారదా విపంచి (సం) |
| భాస్కర చౌదరి, చెన్నయ (సం) | జాషువా కృతుల సమాలోచన |
| దక్షిణామూర్తి, పోరంకి | అడుగుజాడలు (సం) |
| నారాయణరావు వెల్చేరు | తెలుగులో కవితా విప్లవాల స్వరూపం |
| నారాయణరెడ్డి. సింగిరెడ్డి | ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు ప్రయోగములు |
| | సమీక్షణం |
| నాగయ్య. జి | ఎఱ్ఱన శ్రీనాథుల సూక్తి వైచిత్రి |

| | |
|---|---|
| యువభారతి | కవితాలహరి |
| | చైతన్య లహరి |
| | ప్రతిభా లహరి |
| | నవోదయ లహరి |
| రంగనాథాచార్యులు కె.కె | ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు |
| | ( సం ) |
| | తెలుగు లో తొలి సమాజ కవులు |
| రామకృష్ణ మిరియాల | శ్రీ శ్రీ కవిత్వం వస్తువు సంవిధానం |
| రామచంద్రా రెడ్డి రాచమల్లు | సారస్వత వివేచన |
| రామానుజరావు దేవులపల్లి | తెలంగాణాలో జాతీయోద్యమాలు |
| రామమోహన రావు అద్దేపల్లి | విమర్శ వేదిక |
| రామమోహన రాయ్ కడియాల | తెలుగు కవితా వికాసము |
| లలిత కుమారి డా | ఆధునికాంధ్ర కవితాతత్వం |
| వీరభద్రయ్య ముదిగొండ | అధునిక కవిత సాంఘిక సిద్ధాంతాలు |
| | అనుభూతి కవిత్వం - కొన్ని వ్యాసాలు |

| | |
|---|---|
| వీరభద్రరావు కొత్తపల్లి | తెలుగు సాహిత్యం పయి ఇంగ్లీషు ప్రభావము |
| వెంకటరామ నరసింహము కాకర్ల | ఆధునికాంధ్ర కవితా సమీక్ష |
| వెంకటావధాని దివాకర్ల | కావ్యలహరి |
| | తిరుపతి వెంకటకవులు |
| వెంకటేశ్వర రావు నార్ల | వే మ న |
| సంపత్కుమారా కోవెల | ఆధునిక తెలుగు సాహిత్య విమర్శ |
| సుప్రసన్న కోవెల | సాహిత్య వివేచన |
| సుబ్రహ్మణ్యం జి. వి. | పురాణ వాఙ్మయ |
| | ఆంధ్ర సాహిత్య విమర్శ - ఆంగ్ల ప్రభావము |
| | సమాలోచనము ( సం ) |
| | మహతి ( సం ) |
| | చైతన్య శిఖరం ( సం ) |
| | సారస్వత వ్యాసములు ( సం ) |
| శివప్రసాద్ ముదిగొండ | పాల్కురికి కవితా వైభవం |
| శేషేంద్ర శర్మ గుంటూరు | కవిసేన మేనిఫెస్టో |
| శ్రీకాంత శర్మ ఇంద్రగంటి | సాహిత్య పరిచయం |

శ్రీనివాసాచార్య తిరుమల

ఆధునిక కవిత అభిప్రాయ వేదిక

నారాయణ రెడ్డి సాహితీ మూర్తి

## కావ్యాలు - కావ్య సంకలనాలు

| | |
|---|---|
| అప్పలస్వామి పురిపండా | పురి పంజా |
| అప్పారావు గురజాడ | ముత్యాల సరాలు |
| అప్పారావు బసవ రాజు | బసవరాజు అప్పారావు గీతాలు |
| ఆంజనేయులు కుందుర్తి | కుందుర్తి కృతులు |
| ఆరుద్ర | త్వమేవాహం |
| | సినీవాలి |
| | గాయాలు - గేయాలు |
| | వెన్నెల వేసవి |
| | షెలా పస్పుసు |
| | ఆరుద్ర రచన |
| ఉమామహేశ శిష్ట్లా | నవమి చిలుక |
| ఎర్రన | ఆంధ్ర మహాభారతము |
| కృష్ణమాచార్య దాశరథి | దాశరథి కవితా |
| | ఆలోచనాలోచనాలు |
| | తిమిరంతో సమరం |
| | ధ్వజమెత్తిన ప్రజ |
| | జ్వాలా లేఖిని |

| | |
|---|---|
| కృష్ణశాస్త్రి దేవులపల్లి | పల్లకి |
| | మంగళ కాహళి |
| | అమృతవీణ |
| | కృష్ణ పక్షం |
| కృష్ణారావు నాళము | వెన్నెల వెలుగులు |
| గోపాలకృష్ణ రెంటాల | సంఘర్షణ |
| గోపాలరెడ్డి బెజవాడ | కాలవాహిని |
| | ప్రసూన మంజరి |
| | ఆమె నవ్వులు |
| | సాహిత్య సుందరి |
| చలం | సుధ |
| చెరబండ రాజు | పల్లవి |
| జగన్నాథం పేరాలం | వృషభ పురాణం |
| | సాగర సంగీతం |

| | |
|---|---|
| జాషువా | ఖండ కావ్యములు 1 - 7 |
| | గబ్బిలము |
| | కాందిశీకుడు |
| | స్వయం వరం |
| | ముసాఫిరులు |
| | బాపూజీ |
| | నేతాజీ |
| జ్వాలాముఖి | ఓటమి - తిరుగుబాటు |
| తిక్కన | ఆంధ్రమహాభారతము |
| దేవ ప్రియ | అమ్మచెట్టు |
| నగ్నముని | సూర్పు గాలి |
| | కొయ్య గుర్రం |
| నన్నయ | ఆంధ్ర మహాభారతం |
| నిఖిలేశ్వర్ | మండుతున్న తరం |
| నారాయణబాబు శ్రీరంగం | రుధిర జ్యోతి |
| నారాయణరావు కాళోజి | నా గొడవ |
| నారాయణరెడ్డి సింగిరెడ్డి | తేజస్సు నా తపస్సు |
| | జలపాతం |
| | నారాయణరెడ్డి గేయాలు |
| | దివ్వెల మువ్వలు |
| | అక్షరాల గవాక్షాలు |

| | |
|---|---|
| నారాయణరెడ్డి సింగిరెడ్డి | మధ్యతరగతి మందహాసం |
| | మరో హరివిల్లు |
| | మంటలు మానవులు |
| | ముఖాముఖీ |
| | మనిషి - చిలుక |
| | ఉదయం నా హృదయం |
| | ఇంటి పేరు చైతన్యం |
| | మథనం |
| | ఋతుచక్రం |
| | మత్స్యపు నుంచి బ్రతుకులోకి |
| | రెక్కలు |
| | భూమిక |
| | విశ్వంభర |
| | నాగార్జునసాగరు |
| | నడక నా తల్లి |
| సత్యాన్షి | ఫిడేలు రాగాల డజన్ |
| | క్షయిత నా దయిత |
| పాపయ్య శాస్త్రి జంధ్యాల | ఉదయశ్రీ 1 - 5 |
| పింగళి కాటూరి | సౌందర నందము |
| బాపిరాజు అడివి | శశికళ |
| | తొలకరి |

| | |
|---|---|
| బాపురెడ్డి జె | అనంత సత్యాలు |
| బాలగంగాధర తిలక్ దేవరకొండ | అమృతం కురిసిన రాత్రి |
| బైరాగి ఆలూరి | నూతిలో గొంతుకలు |
| | చీకటి నీడలు |
| | ఆగమ గీతి |
| బ్రౌన్ సి.పి. | వర్సెస్ ఆఫ్ వేమన |
| భాస్కర రావు గోదావరి, (ఎర్సీరా) | జ్వాలా తోరణాలు |
| | మిన్ కవితా |
| | నిశబ్ద తరంగాలు |
| భీమన్న బోయి | ప్రగతి |
| | గుడిసెలు కాలిపోతున్నై |
| మల్లారెడ్డి గడ్డం | మల్లారెడ్డి గేయాలు |
| రామకృష్ణారావు అబ్బూరి | ఊహాగానము ఇతర కృతులు |
| రామమోహన రావు నండూరి | మహా సంకల్పము (సం) |
| రామలింగారెడ్డి కట్టమంచి | ముసలమ్మ మరణం |
| రామస్వామి చౌదరి త్రిపురనేని | సూతపురాణం |
| | భగవద్గీత |
| | శతకాలు - గీతాలు |
| | సూతాశ్రమ గీతాలు |

| | |
|---|---|
| రామిరెడ్డి దువ్వూరి | కృషీవలుడు |
| | నలజారమ్మ |
| | కవికోకిల గ్రంథావళి |
| | కడపటి వీడుకోలు |
| వరవరరావు | చలినెగళ్ళు |
| విశ్వం విద్వాన్ | పెన్నేటి పాట |
| వేంకటేశ్వర రావు కటూరి | పన్నీటి జల్లు |
| | గుడి గంటలు |
| | పౌలస్త్య హృదయము |
| వేంకటపార్వతీశ్వర కవులు | కావ్యకుసుమావళి |
| | ఏకాంత సేవ |
| వేంకటరావు కవికొండల | కవికొండల గేయాలు |
| వేంకటేశ్వర రావు గంగినేని | ఉదయిని |
| వేంకటశేష శాస్త్రి గడియారం | శ్రీ శివభారతం |
| సత్యనారాయణ గుం.వి | నవ కవిత ( సం ) |
| సత్యనారాయణ విశ్వనాథ | ఆంధ్ర ప్రశస్తి |
| | ఆంధ్ర పౌరుషం |
| | ఝాన్సీరాణి |

| | |
|---|---|
| సత్యనారాయణ విశ్వనాథ | విశ్వనాథ పంచశతి |
| | శ్రీ కుమారాభ్యుదయము |
| | శ్రీమద్రామాయణ కల్పవృక్షము |
| సీతారామమూర్తి తుమ్మల | నా కథలు |
| | సర్వోదయ గానం |
| | ఉదయ గానం |
| | రాష్ట్ర గానం |
| | శబల |
| | సముద్రి |
| సుప్రసన్న కోవెల | ఋతంభర, |
| | తేజశ్శక్రం |
| | పాండిచ్చేరి గీతాలు |
| సుబ్బారావు నండూరి | ఎంకి పాటలు |
| సుబ్బారావు నాయని | సౌభద్రుని ప్రణయ యాత్ర |
| | భాగ్యనగర కోకిల |
| | నాయని సుబ్బారావు కృతులు |

| | |
|---|---|
| సుబ్బారావు రాయప్రోలు | తృణకంకణము |
| | స్వప్న కుమారము |
| | రమ్యాలోకము |
| | మిశ్రమంజరి |
| | తెనుగు తోట |
| | స్నేహలత |
| సూరి తెన్నేటి | కీలు గుర్రం |
| సోమనాథుడు నాచన | ఉత్తర హరివంశం |
| సోమనాథుడు పాల్కురికి | బసవపురాణం |
| సోమసుందర్ ఆవంత్స | వజ్రాయుధం |
| | అనల కిరీటం |
| | వెన్నెలలో కోనసీమ |
| శివశంకర శాస్త్రి/ తల్లావఝ్ఝల | శివశంకర కృతులు |
| శివారెడ్డి | నేత్రధనస్సు |
| | రక్తం సూర్యుడు |
| | చర్య |

శేషేంద్ర శర్మ గుంటూరు — నా దేశం నా ప్రజలు

మండే సూర్యుడు

శేషజ్యోత్స్న

గొరిల్లా

శ్రీ కృష్ణ దేవరాయలు — ఆముక్త మాల్యద

శ్రీనివాసరావు శ్రీ రంగం — మహా ప్రస్థానం

ఖడ్గసృష్టి

శ్రీ నాథుడు — కాశీ ఖండం

శృంగార నైషధం

<u>కా వ్య  సం క ల నా లు</u>

దిగంబర కవుల సంపుటాలు 1 . 2 3

యుగచైతన్యం 1 . 2

చైరాశికులు

శరం లేదం

కల్పన

యుద్ధ కవిత 1971 - 80

తెలుగు కావ్యమాల 1 . 2

నవకవిత

మానవుడే మా సందేశం

చేతనావర్త కవుల కవితా సంపుటి 1 . 2

రాత్రి

నయాగరా

## సంచికలు

వైరాగి సన్మాన సంచిక

తిక్కన తిరునాళ్ళ స్మృత్యంక సంచిక

## పత్రికలు

వేద

ఆంధ్రప్రభ

ఆంధ్ర పత్రిక

భారతి

స్రవంతి

నవత

సాధన

తెలుగు రేఖ

కృష్ణా పత్రిక

విమర్శిని

సృజన

అభ్యుదయ

## సంస్కృత గ్రంథాలు

భర్తృహరి సుభాషితము

భగవద్గీత

భారతము

రామాయణము

ఛాందోగ్యము

కౌషీతక్యుపనిషత్

బృహదారణ్యకము

కఠోపనిషత్

పద్మపురాణం